# శ్రీ రమణ జ్యోతి
జనవరి 2016
ఈ సంచికలో ...

# Sri Ramana Jyothi
January 2016
IN THIS ISSUE ...


| | | | |
|---|---|---|---|
| 1. | శ్రీ గణేశ వందనం | | 2 |
| 2. | సంపాదకీయం | | 5 |
| 3. | సదా నిన్నే స్మరించాలి భగవాన్ | శ్రీ తాడిమేటి సత్యనారాయణ | 6 |
| 4. | రమణతత్త్వం | శ్రీ జి.వి. రామకృష్ణ మూర్తి | 11 |
| 5. | ఆదిశంకరులు | శ్రీ సీతంరాజు వెంకట రాజేశ్వర్ | 16 |
| 6. | శ్రీ శంకరాచార్య - సనందనుడు ఆచార్యుని కలుసుకోవడం | శ్రీ పింగళి సూర్యసుందరం | 20 |
| 7. | ఆత్మసాక్షాత్కార సూత్రాలు | శ్రీ దోనెపూడి వెంకయ్య | 24 |
| 8. | భగవాన్ శ్రీరమణమహర్షి బోధనలు... | శ్రీమతి కాట్రావులపల్లి సుబ్బలక్ష్మి | 26 |
| 9. | హాస్యరమణీయం | శ్రీ పురిఘెళ్ల వెంకటేశ్వర్లు | 28 |
| 10. | శ్రీ రామదర్శనము ప్రసాదించిన శ్రీరమణులు | శ్రీ జి. శ్రీహరిరావు | 30 |
| 11. | **Obeisance to Vighneswara** | Editorial Panel | 33 |
| 12. | **Flood of Love** | Dr. K. Subramanian | 36 |
| 13. | **The role of Sadguru** | Sri V. Krithivasan | 38 |
| 14. | **Walking with Bhagawan in the company of his Devotees-1** | Vimal Balasubrahmanyan | 42 |
| 15. | **Caught in the Tiger's Jaws** | Sri Kunjuswamis.... | 45 |
| 16. | **The tear drops in my eyes** | Dr. G.H. Mees | 48 |


సూచన: పాఠకులు రమణజ్యోతి పై తమ స్పందనలు తెలియజేస్తే ప్రచురింపగలం.


Address of Sri Ramanasramam: Tiruvannamalai, Tamilnadu-606 603.
Ph.04175-237200, Office No.: 04175-236624
email: ashram@sriramanamaharshi.org
For Accommodation: email: stay@gururamana.org
Mobile: 09244937292, website: www.sriramanamaharshi.org

# శ్రీ గణేశ వందనం

2016 జనవరి నుంచి పూర్తిస్థాయిలో శ్రీ రమణజ్యోతి ప్రచురణ బాధ్యతను స్వీకరించిన నూతన సంపాదక వర్గము తొలుత సర్వవిఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరునికి ప్రణమిల్లి కర్తవ్యానికి పూనుకోవాలని అనుకుంది. గణేశునిపై భగవాన్ శ్రీ రమణ మహర్షి రచించిన పద్యాలు, జరిగిన సంఘటనలు అందుకు తగినవి.

1912లో భగవాన్ విరూపాక్ష గుహలో నివసిస్తున్నపుడు వారితో పాటు ఈశ్వరస్వామి అనే ఒక తమిళ కవి ఉండేవారు. ఆయన తరచుగా ఏదో ఒక పద్యాన్ని వ్రాసి 'మీరుకూడా వ్రాయండి చూద్దాం' అని భగవాన్‌తో అంటూండేవారు. ఒక వినాయకచవితి రోజు, ఒక కుమ్మరి మట్టితో గణేశుని విగ్రహం చేసి తీసుకుని వస్తే దానిని అక్కడే ఒక చిన్న గూటిలో ఉంచారు. ఈశ్వరస్వామి గణేశుని మీద ఒక పద్యాన్ని వ్రాసి 'మీరుకూడా అట్లే ఒక పద్యాన్ని వ్రాయండి' అని భగవాన్‌ను కోరారు. అప్పుడు భగవాన్ గణేశుని ఉద్దేశించి తమిళంలో ఒక పద్యం వ్రాశారు. తెలుగులో దాని భావం

ఓ గూటిలోని వినాయకుడా బిడ్డగా కన్నవానిని
బిచ్చగానిగా చేసి ఒక్కడివే పెద్దపొట్టను పెంచుకున్నావు.
నేను కూడా బిడ్డనే వెనుక వచ్చిన వానిని తమ్మునిగా పొందిన
రాతిగుండె! నన్ను కంట జూడుము. (శ్రీ రమణ కథాసుధ)

దానికి అనుసంధానముగా భగవాన్ భక్తులు శ్రీ కె.నటేశన్, శ్రీ కావ్యకంఠ గణపతిముని వివరించిన ఒక సంఘటన రమణులు సుబ్రహ్మణ్యావతారమని తెలియచేస్తుంది. 1908లో జనవరి నుంచి మార్చి వరకు గణపతిముని (నాయన) మహర్షితో కలిసి పచ్చైయమ్మాళ్

కోయిల్‌లో ఉండేవారు. ఒకనాడు ఉషోదయవేళ నాయన, ఇతర భక్తులు, మహర్షి సన్నిధిలో ధ్యానంలో ఆసీనులై ఉన్నారు. అప్పుడు ఒక మిరుమిట్లు కొలిపే కాంతిగోళం ఆకాశం నుంచి దిగివచ్చి మహర్షి ఫాలాన్ని ఆరుసార్లు తాకింది. సుబ్రహ్మణ్యస్వామికి ఆరుగురు తల్లులు. అవే కృత్తికా నక్షత్రాలు. వెంటనే నాయనకు శ్రీ రమణులు స్కందుని అవతారమేనని స్ఫురించి ఆ భావాన్ని కవి పుంగవులు నాయన రమణాష్టకం అనే ఎనిమిది పద్యాలద్వారా వ్యక్తం చేశారు. అవి 1936లో నాయన నిర్యాణం తర్వాత రమణుని స్తుతిస్తూ రచింపబడ్డ 40 పద్యాల కూర్పులో శ్రీ భగవాన్‌చే చేర్చబడ్డాయి.

భగవాన్‌తో సాన్నిహిత్యం ఏర్పడిన కొన్ని సంవత్సరాల తర్వాత ఒక సంధ్యాసమయంలో నాయన ''భగవాన్ మీరు స్కందుని అవతారమేనా'' అని అడిగారు. మహర్షి ఏమీ జవాబివ్వలేదు. ఒకసారి మనస్సులో రేపు తన ప్రశ్నకు సమాధానం ఇవ్వమని వేడుకొన్నాడు. మరుసటిరోజు మహర్షి ఆయనను చూచి విరూపాక్ష గుహ గూటిలో కూర్చుని ఉన్న గణేశుని ప్రతిమను గురించి ఈశ్వరస్వామి కోరికపై తాను ఒక పెద్ద పద్యాన్ని వ్రాశానని చెప్పి దాని అర్థాన్ని వివరించారు. తాను గణపతికన్న చిన్నవాడుకనుక తన్ను చూసుకోమని దానిలో గణపతిని వేడుకొన్నాడు మహర్షి. అప్పుడు నాయనకు భగవాన్ స్కందుని అవతారమని రూఢి అయింది. (మహర్షి న్యూస్‌లెటర్, మే/జూన్ 2009) భగవాన్ మరొక పద్యం గూడా గణేశుని పై వ్రాశారు. దానిలో వ్యాసమహర్షికి గణపతి ఎలా లేఖకుడుగా ఉండి మహాభారతం వ్రాశారో వివరించబడింది. వేదాంతాన్ని పరిరక్షించడానికి గణేశుని ప్రార్థించడం జరిగింది.

అక్షరమణమాలలో ఉన్న గణపతి ప్రార్థనాశ్లోకం మనకు తెలిసిందే.

**సాక్షాదరుణ గిరీశ్వర వరార్హమగు**
**నక్షరమణమాల నమరించుటకును**
**కరుణాకరుండగు గణపతి యొసగి**
**కరమభయకరము, కాపాడుగాక ॥**

మరొక ఆసక్తికరమైన విషయమేమిటంటే నాయన భగవాన్‌ను మొట్టమొదట దర్శించుకొన్నప్పుడు (అంటే మహర్షి నుంచి నాయన తపస్సును గురించి ఉపదేశాన్ని పొంది, అంతవరకు బ్రాహ్మణస్వామిగా పిలువబడుతున్న రమణులకు భగవాన్ శ్రీ రమణ మహర్షి అని నామకరణము చేసినప్పటి కంటే ముందుగా) భగవాన్‌కు గణేశుని తో పోలికలు కొట్టవచినట్లు ఆయనకు కన్పించాయి. అక్కడేవున్న జటాస్వామి తదితరులతో శుక్లాంబరధరం విష్ణుం..............అనే శ్లోకాన్ని రమణులకు అన్వయించి విశదీకరించారు. గణేశుని వలె బ్రాహ్మణస్వామి కూడా తెల్లని వస్త్రములు ధరించి వున్నారు. (శుక్లాంబరం); అంతటా వ్యాపించి వున్నాడు (విష్ణు); చంద్రునివలె ధవళవర్ణము గలవాడు (శశివర్ణం); ప్రసన్నమైన ముఖం కలవాడు (ప్రసన్నవదనం)చతుర్భుజం అనే పదానికి నాయన ఇచ్చిన వివరణ అద్భుతం. సామాన్యార్ధం నాలుగు భుజములు కలవాడు గణపతి అని -కాని భుజ్ అనే పదాన్ని క్రియగా తీసుకుంటే తిను లేక మ్రింగు అని అర్థం-ఇక్కడ నాలుగు భుజములు అంటే మనస్సు, బుద్ధి, అహంకారం, చిత్తం అని అర్ధం చేసుకోవాలి. వాటిని మ్రింగిన వాడు అంటే జయించిన వాడు.

శ్రీ రమణ జ్యోతి మాసపత్రిక ప్రచురణ నిరంతరాయంగానూ, అద్వితీయంగానూ, విజయవంతంగానూ కొనసాగాలని ఆకాంక్షిస్తూ

విఘ్నేశ్వర - రమణులకు అనేక ప్రణామములు.

***- శ్రీ రమణజ్యోతి నూతన సంపాదక వర్గం***

# సంపాదకీయం

భగవాన్ శ్రీ రమణులు మానవాళిని మేల్కొలిపి, అజ్ఞానాంధ కారంలో పడి లోపభూయిష్టమైన ప్రపంచంలో ఈతి బాధలు అనుభవిస్తున్న అందరినీ 'అజ్ఞానం నుంచి జ్ఞాన మార్గంలోకి' నడిపేందుకు అవతరించిన అరుణాచలేశ్వరుడే.

అపారమైన కరుణతో ప్రతి మనిషిని తన అక్కున చేర్చుకొని, కష్టముల సముద్రంలో తాము లేమని, ఇది అంతా స్వకపోల జనిత మాయ అని తెలియజేసిన జ్ఞానమూర్తి.

ఆయన దరిజేరిన ప్రతి భక్తుడికి, ఆయన సందేశం ఒకటే "నిన్ను నీవు తెలుసుకో". ఆయన బోధనలో ప్రస్ఫుటమయ్యేది ఒక్కటే. మానవులు కష్టములు, దుఃఖములు అనుభవించుటకే తాము జన్మించామని భావిస్తారు. ప్రతి మానవుడి సహజస్థితి "ఆనందమే" నని, అది చేరుకోటానికి చేయవలసినది ఆత్మవిచారణే నని, తన జీవితం ద్వారా తెలియజేశారు.

ఆయన జీవన శైలి ఆయన సందేశం. ఆయన పెద్ద ప్రవచనాలు చేయలేదు. దేశాలు, ఊళ్ళు తిరగలేదు. అరుణాచలాన్ని వదలి వెళ్ళలేదు. ఆయనను దర్శించిన వారు అందరూ, దర్శన మాత్రాన తరించి, జ్ఞాన మార్గంలోకి చేరుకొన్నారు. ఆదిశంకరుల తరువాత దాదాపు పదకొండు, పన్నెండు శతాబ్దాలు, భక్తి మార్గంలో మునిగిన మానవులకి జ్ఞాన మార్గమే జన్మరాహిత్యానికి దారితీస్తుందని తెలియజేసిన మహర్షి వీరు.

మోక్షం అంటూ వేరేలేదు, ఆత్మ జ్ఞానంతో దేహ భ్రాంతిని వదిలి జీవించటమే జన్మరాహిత్యానికి దోహదం చేస్తుందని గ్రహించారు

భక్తులు. ఆయన సన్నిధిలో కొద్దిసేపే కూర్చున్నా కూడ, తమ సందేహాలకు సమాధానం దొరికి, సందేహాలు దేహానికి సంబంధించి నవని, ఆత్మ వాటికి  అతీతమని అర్థం చేసుకొని, భగవాన్ సర్వత్రా వ్యాపించివున్నారని,  ఒక్క అరుణాచలానికే పరిమితము కారని ఎఱుక కలిగి, భక్తులు  భగవాన్‌ను తమ హృదయంలో నింపుకొని స్వస్థలాలను చేరుకొనేవారు.

ఈ శ్రీ రమణజ్యోతి భగవాన్ గాధల్ని, భోధల్ని భక్తులు స్మరించు కొనేందుకు ప్రచురింపబడుతున్న మాసపత్రిక. ఇది భగవాన్ భక్తులందరిది.

అరుణాచల శివ! అరుణాచల శివ! అరుణాచల శివ!

శ్రీ సీతంరాజు వెంకట రాజేశ్వర్,
రమణజ్యోతి సంపాదకులు

# సదా నిన్నే స్మరించాలి భగవాన్!

ఆంగ్ల మూలం: డా॥ కే.యస్. గారి 28వ ప్రవచనం

తెలుగు అనువాదం: శ్రీ తాడిమేటి సత్యనారాయణ

మహాభారతంలో ఒక కథ ఇది. పాండవులు, ఒక చోట ఉన్నప్పుడు ఒకపెద్ద అపురూపమైన పుష్పం గాలిలో తేలుతూ ద్రౌపది దగ్గర పడింది. దానిని చూసి ఆశ్చర్యపడింది ద్రౌపది. ప్రక్కనే ఉన్న భీముణ్ణి ఆ పుష్పాలను కొన్ని తీసుకొని వచ్చి యివ్వమని అడిగింది. ఆమె కోర్కెను తీర్చడానికి అరణ్యమంతా వెదకటానికి బయలుదేరాడు భీముడు. ప్రయాణం సాగిస్తూండగా పుష్పములు ఉన్న స్థలమునకు చేరువలో ఒక కోతి కనబడింది. అతని ద్రోవకు అడ్డంగా నిలబడింది ఆ వృద్ధకోతి. తన ద్రోవ నుండి తప్పుకోమన్నాడు భీముడు. “నేను వృద్ధకోతిని,

అలసిపోయాను, నిద్రముంచుకొని వస్తోంది. నన్ను ఎందుకు తప్పు కోమంటావు?'' అని పలికింది ఆ కోతి. భీముడు కోపంగా ''నాకు అవసరమైన కార్యమొకటి ఉంది. నిన్ను దాటి వెళ్ళలేను. కనుక నా దారికి అడ్డంగా ఉండక మరొక చోటకు వెళ్ళు'' అని అన్నాడు. ''సరే నన్ను దాటి పోవడం నీకు యిష్టం లేదు. కనీసం నా తోకను కొంచెం జరిపి వెళ్లు'' అని అడిగింది కోతి. ''కోతికి యింత ధైర్యమా?'' అని ఆశ్చర్యపోయాడు భీముడు. అట్లు అనుకొని కోతి తోకను జరపటానికి ప్రయత్నించాడు. తోక ఎంతో బరువు అనిపించింది. కనీసం పైకి కూడా ఎత్తలేక పోయాడు. ''ఇదేమిటి? నేను భీముణ్ణి, అత్యంత శక్తివంతుణ్ణి, నేను ఒక కోతితోకను ఎత్తలేక పోయానే'' అని ఆశ్చర్యపడ్డాడు. కొన్ని మార్లు ప్రయత్నించి విఫలుడయినాడు. ''ఇది సామాన్యమైన కోతి కాదు'' అని తలచి ''నీవెవరు? నీ తోక నేను ఎత్తలేక పోయానే నాతో సమాన మయిన శక్తివంతుడు నా సహోదరుడు హనుమాన్. నేను నీ తోకను ఎత్తలేకున్నాను అంటే నమ్మలేక పోతున్నాను'' అన్నాడు భీముడు కోతితో.

''హనుమాన్ అని అన్నావే, ఆ హనుమాన్ ఎవ్వరు? అతని గురించి చెప్పు'' అని ప్రశ్నించింది కోతి. విషయమేమంటే ఆ కోతి ఎవరో కాదు, హనుమంతుడే. ఆ హనుమంతుడే హనుమంతుని గురించి చెప్ప మన్నాడు. తన గురించి తానే తెలుసుకోవడం కాదు. ఒక సారి హనుమంతుని గురించి చెప్పవలసి వస్తే శ్రీరాముని గురించి తప్పక చెప్పాలి. కనుక భీముని నోటి ద్వారా రాముని గురించి వినాలని హనుమాన్ కోరిక. భీముడు రాముని గురించి చెప్పగానే హనుమ భక్తి పారవశ్యంతో ఆనంద బాష్పాలు రాల్చాడు.

యత్రయత్ర రఘునాథకీర్తనం తత్రతత్ర కృతమస్త కాంజలిమ్
భాష్పవారి పరిపూర్ణలోచనమ్ మారుతిం నమత రాక్షసాంతకమ్

ఎక్కడయితే రాముని నామం ఉచ్చరిస్తారో, రాముని కీర్తించి భజిస్తారో, అక్కడే హనుమంతుడు ఎంతో భక్తి వినయంతో ఆనంద భాష్పాలు రాలుస్తాడు. అట్టి హనుమంతుని మనం శిరస్సు వంచి నమస్కరిద్దాం అని పై శ్లోక భావం.

భీముడు చెప్పిన రామ కథ వినగానే హనుమంతుడు కన్నీరు కార్చడాన్ని భీముడు చూసి, ఈ కోతి ఎవరో కాదు తన సోదరుడే యని అతన్ని కౌగలించుకున్నాడు. వారిద్దరూ అట్లాగ కలుసుకోవడం, ఒక గొప్ప సన్నివేశం. భీముడు తనకంటే హనుమంతుడు శక్తివంతుడు అని గ్రహించాడు. రామాయణం అంతా చదివితే హనుమంతుడు తన కోసం ఏదీచేసుకున్నట్లు కనబడదు. అదీ హనుమంతుని గొప్పదనం. మనకోసం మన కుటుంబం కోసం ఏదో చేసుకోవాలని జీవితమంతా శ్రమిస్తాము. నానా తంటాలు పడతాము. ఇతరులకోసం కాస్త సమయం కూడా వెచ్చించము. అది వృధాయని భావిస్తాము. హనుమంతుని చూడండి. తన కోసం ఏదీ చేసుకోలేదు. అంతా రాముని కోసమే చేశాడు. రాముని సేవయే అతనికి ప్రధానం. అతడు రామదాసుడు. హనుమంతుడు ఎన్నో అడ్డంకులను ఎదుర్కొని సముద్రాన్ని దాటాడు. రావణుడు అతని తోకకు నిప్పు అంటించాడు. అయినా ఒకసారి కూడా ''అయ్యో! రామచంద్రుడు నన్ను ఇలా కష్టపెడుతున్నాడే'' అని చింతించలేదు. ఎవ్వరితో చెప్పుకోలేదు. ఆనందంగా తన కష్టాలను ఎదుర్కొన్నాడు. చివరకు విజయం సాధించాడు. శ్రీరాముని వద్ద నుండి ఏదీ ఆశించలేదు. ఆశించింది ఒక్కటే. అదే శ్రీరాముని సేవించడం.

అలాగే మనకు భగవంతునిపై, మన గురువుపై, లేదా మన ఇష్టదైవంపై శ్రద్ధ, భక్తి, నమ్మకం ఉన్నప్పుడు మనకు ఎటువంటి సమస్యలుండవు అనే నమ్మకం కలుగుతుంది. కాని అలాగ జరుగదే!

మన గురువు మనకు ఇచ్చేది ఏమిటి? మన సమస్యలను, కష్టాలను ఎదుర్కొనే శక్తిని, మనోధైర్యాన్ని ఇస్తాడా? అని ఆలోచిస్తాము. మనం సమస్యలను ఎదుర్కొని విజయం సాధించామా అని కాదు. మనం నిమత్తమాత్రమని కూడా భావించి కేవలం భగవానుని చేతిలో కీలుబొమ్మలము అనే దృఢమైన అభిప్రాయం ఏర్పరచుకోవాలి. సమస్యలు కలగడం సహజం. వాటిని పరిష్కరించుకోవాలి. కాని, సమస్యలు కలిగాయని మరొకరితో తమ అసంతృప్తిని వెల్లడించటం కాదు. చేయవలసినది మనస్ఫూర్తిగా చేయాలి. అది మన ధర్మం. జయాపజయాలు ఈశ్వరుని చేతుల్లో ఉన్నాయి. సమస్య పరిష్కార మయినదంటే అది మన వల్లనే అని గాని, మన తెలివితేటల వల్ల అని గాని అనుకోకూడదు. కేవలం ఈశ్వరానుగ్రహం వల్లనే అని భావించాలి. ఆయన అనుగ్రహం వల్లనే మనం ప్రయత్నం చేశాము అని భావించాలి. కర్మ ఫలితాలకొరకు ఎన్నో కర్మలను ఆచరిస్తాము. ఎన్నో క్షేత్రాలను దర్శిస్తాము అలాగ చేసినట్లయితే మన సమస్యలు తీరుతాయని ఆశిస్తాము. విచిత్రమేమంటే ఈ విధంగానైనా భగవంతుని స్మరిస్తాము. భగవంతుడు మనకిచ్చేది ఒకటే. సమస్యలు తీరినా, తీరకపోయినా, వాటిని ఎదుర్కొనే శక్తిని, శాంతిని ఇస్తాడు. అట్టి మనశ్శాంతితో, శక్తితో సమస్యలను ఎలా పరిష్కరించుకోవాలో తెలుసుకోగలుతాము. ఫలితమేమయినప్పటికీ చలించకుండా ఉండగలుగుతాము.

అచంచలముగా ఉండటము అనేది ఒక అసాధారణమయిన మానసిక స్థితి. అంతా ఆయన సంకల్పమని, ఎట్టిపరిస్థితినైనా స్వీకరించే మనోబలం అది. భగవంతుని ప్రార్థించేటప్పుడు 'ఓ భగవాన్ నాకు సమస్యలను ఇవ్వవద్దు' అని ప్రార్థించక, బలాన్ని ప్రసాదించమని ప్రార్థించాలి. అంతేకాక, అనుకూల, ప్రతికూల పరిస్థితులు

అన్నిటియందు "సదా నిన్నే స్మరించాలి" అని ప్రార్థించాలి. మనకు శాంతిని ప్రసాదించేవారు ఇద్దరే ఇద్దరు: ఒకరు భగవంతుడు, మరొకరు నిత్యమూ శాంతిగా ఉండేవారు. వీరిద్దరే మనకు శాంతి ప్రదాతలు. జ్ఞానులు శాంతిని గురించి ప్రవచనాలు ఇవ్వరు. కాని వారి సమక్షము లో ఎంతో శాంతి లభిస్తుంది. వారి కృప ఉంటే చాలు, శాంతి లభిస్తుంది.

మనకు సంపదలు ఎన్నో ఉండవచ్చు. బంధువులు, స్నేహితులు ఎందరో ఉండవచ్చు. కాని అశాంతి కలిగితే మనం ఈ ప్రపంచంలో ఒంటరి వాళ్లమేనని భావిస్తాము. మన బాధలను పంచుకోటానికి ఎవరుంటారని బాధపడతాము. మన సమస్యలను ఎవరూ పరిష్కరించలేరు. ఇటువంటి పరిస్థితుల్లో భగవంతుడు ఒక్కడే మనకు శాంతిని ప్రసాదించగలడు. భగవంతుడు సచ్చిదానందస్వరూపుడు. ఆయనే శాంతిని ఇవ్వగలడు. హనుమంతుని గొప్పతనము అదే. అతని బలం, శక్తి అతనిది కాదని సర్వము శ్రీ రామునిదే నని గ్రహించాడు. తన వలనే కార్యము సఫలమయిందని ఎప్పుడూ చెప్పుకోలేదు. చేయవలసిన కార్యము శ్రద్ధగా చేశాడు. సమస్యలు ఎన్ని కలిగినా శాంతిగానే ఉన్నాడు. కారణం శ్రీరామునిపై గల అపారమైన భక్తిశ్రద్ధలే. మనము కూడా హనుమంతుని వలె మన మనస్సును భగవంతునిలో లీనంచేసినపుడు మనకూ అట్టి శాంతి లభిస్తుంది. సమస్యలను కూడా హనుమంతుని వలె ఎదుర్కొనగలుగుతాము. అట్టి హనుమంతుని స్మరిస్తేచాలు, బుద్ధి, బలం, యశస్సు, ధైర్యం, నిర్భయత్వం, ఆరోగ్యం, వాక్పటుత్వము కలుగుతాయి. అతని గుణములు కలుగుతాయి. ఎందువలన? అతను రామదాసు కాబట్టి. రాముడే అతనికి అంతటి భక్తిని, శక్తిని అనుగ్రహించాడు. *(సశేషం)*

అరుణాచల శివ! అరుణాచల శివ! అరుణాచల శివ!

**శ్రీ తాడిమేటి సత్యనారాయణ, రచయిత, హైదరాబాదు**
**రమణకేంద్రంలో సీనియర్ భక్తులు**

# రమణతత్త్వం

శ్రీ జి.వి. రామకృష్ణ మూర్తి

బ్రహ్మానందం పరమసుఖదం కేవలం జ్ఞానమూర్తిం
ద్వంద్వాతీతం గగనసదృశం తత్త్వమస్యాది లక్ష్యం
ఏకంనిత్యం విమల మచలం సర్వధీ సాక్షి భూతం
భావాతీతం త్రిగుణ రహితం రమణం తం నమామి!

శాస్త్రములలోని రహస్యములను తాను గ్రహించి, ఆచరించి, లోకహితమును ఆకాక్షించి, నలుగురికి బోధించేవాడే ఆచార్యుడు. ''కృష్ణం వందే జగద్గురుం'' జగత్తుకు గురువుగా తన ''భగవద్గీతా'' ప్రబోధంతో ప్రసిద్ధికెక్కిన శ్రీ కృష్ణపరమాత్మ, ధర్మసంకటంలో ఉన్న అర్జునునకు తాను ప్రసాదించిన సాంఖ్యయోగ సారాన్ని, సామాన్యుడు సైతం అర్థం చేసుకొని ఆనందించాలన్న సంకల్పంతో 'భగవాన్ రమణులుగా అవతరించారు' అని రమణుల జీవితాన్ని పరిశీలించిన వారికి అవగతమవుతుందనటంలో అతిశయోక్తి లేదు. నిజానికి రమణుల జీవితమే ''రమణతత్త్వం''. తనను తాను తెలుసుకున్న మరుక్షణం నుండి వ్యక్తి జీవిత గమనం అంతా ''రమణతత్త్వం' గా ప్రతిపాదించవచ్చు.

''అహమపేతకం నిజవిభానకం మహదిదంతపో రమణవాగియం''

'' నేను అనునది లేని స్వస్వరూపానుభవమే ఉత్కృష్టమైన తపస్సు'' అని రమణుని దివ్యవాణి తెలియచేస్తున్నది. ''ఉపదేశసారం'' అని ప్రసిద్ధికెక్కిన కర్మ, భక్తి, రాజ, జ్ఞాన యోగ సమాహారానికి నిజానికి భగవాన్ ''అనుభవసారం'' అని నామకరణం చేశారు. రమణుల అనుభవసారంలోని కర్మయోగం ప్రతి సాధకుడు తెలుసుకోవాల్సిన జీవనవేదం.

కర్తు రాజ్ఞయా ప్రాప్యతే ఫలం   కర్మము ఫలము నొసగు గర్త్రాజ్ఞ వలన
కర్మ కిం పరం కర్మ తజ్జడం   కర్మము దైవమా? కర్మము జడమే.

జరిగే సంఘటన ఏదీ యాదృచ్ఛికము కాదు. అంతా దైవనిర్ణయమే. పదహారవ ఏట ఆత్మానుభవం పొంది ఇల్లు వదలి అరుణాచలం చేరిన రమణులను తిరిగి ఇంటికి తీసుకువెళ్ళాలన్న ఆరాటంతో భగవాన్ వద్దకు వచ్చిన తల్లి నుద్దేశించి రమణులు ఇదే సందేశాన్ని ఇసుకలో రాసి చూపించారు.

"కర్త వారి వారి ప్రారబ్ధమును అనుసరించి జీవులను ఆడించు చున్నది. జరుగవలసినది ఎవరెంత అడ్డుపెట్టినను జరుగును. జరుగకూడనిది ఎవరెంత ప్రయత్నించినను జరుగకయే యుండును" కనుక మౌనమే శ్రేష్ఠము.

యుధిష్ఠిరా! ప్రపంచంలో గొప్ప మూర్ఖుడెవరు? అని యక్షుడు ధర్మరాజుని ప్రశ్నిస్తాడు భారతంలోని అరణ్యపర్వంలో. "నాస్తికునికి మించిన మూర్ఖుడు ప్రపంచంలో మరొకడుండడని" యుధిష్ఠిరుడు సరియైన సమాధానమిస్తాడు. అద్భుతమైన ఈ సృష్టిని చూస్తూకూడా భగవంతుని విశ్వసించని వాడు ఎంత మూర్ఖుడో అలానే శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదని తెలిసీ జరిగేదంతా మన ప్రయోజకత్వం అని భావించడం అంతే మూఢత్వం.

రైలులో ప్రయాణిస్తున్న ఒక వ్యక్తి తన సామానంతా నెత్తిన పెట్టుకొని నిలబడ్డాడట. చూస్తున్న ప్రయాణీకులు పైన పెట్టమంటూ సలహా ఇస్తే, "ఈరైలు ఇంతమంది ప్రయాణీకులను మోస్తున్నది. నా బెడ్డింగ్స్ కూడా దానిచే మోయించటం మానవత్వం కాదంటూ" పేచీ పెట్టుకున్నాడట. ఆ ప్రయాణీకుడి లాగానే జీవన ప్రయాణంలో మనం చేస్తున్న పనుల వల్లే మనం విజయాలు సాధిస్తున్నామని భావిస్తున్నాం

తప్పితే  అంతటా నిండి ఉన్న ఆత్మ చైతన్యమే మనలో ఉన్నదన్న సత్యాన్ని గ్రహించలేక పోతున్నాం. సకల చరాచర సృష్టి కార్యకలాపాలకు పరమాత్మే మూలమన్న నిజాన్ని విస్మరిస్తున్నాం. నిజానికి, మనం చేస్తున్న ఏ పని మన నియంత్రణలో లేదు. పుట్టుక, మరణం చివరకు మన శ్వాస కూడా మన ప్రయత్నం లేకుండానే జరుగుతున్నది. కనుక ''పరమేశ్వరుడే అన్నింటికి కారణభూతుడన్న సత్యాన్ని గ్రహించి, ఆచరించే కర్మలు జడమని గుర్తించమంటూ'' మొట్టమొదటి శ్లోకంలో వివరించారు భగవాన్.

కర్మణ్యేవాధి కారస్తే మా ఫలేషు కదాచన
మాకర్మఫలహేతుర్భూ: మాతే సంగోస్త్వకర్మణి.

''అర్జునా! కర్మను ఆచరించే అధికారం మాత్రమే నీకున్నది. ఫలితాన్ని ఆశించే అర్హత నీకు లేదు. కర్మ ఫలమునకు హేతువు కాకుండా కర్మలను ఆచరించమంటూ'' భగవద్గీతలో కృష్ణ పరమాత్మ చెప్పిన మాటలకు  వ్యాఖ్యానంగా పై మొదటి శ్లోకాన్ని భగవాన్ అర్థవంతంగా వివరించారు.

ఈ విషయాన్ని అర్థం చేసుకున్న మనం

''ఓ భగవంతుడా! నేను చేయగలిగిన పనిని సక్రమంగా నెరవేర్చే సామర్థ్యాన్ని నాకివ్వు. నేను చేయలేని పనిని తెలుసుకోగలిగే ఆలోచనా పటిమను నాకు ప్రసాదించు. ఈ రెండింటి మధ్య గల వ్యత్యాసాన్ని గ్రహించే వివేకాన్ని నాకివ్వు'' అని భగవంతుని ప్రార్థించాలి.

ఈ విధమైన భావంతో కర్మలను ఆచరిస్తే అవి బంధములుగా గాక భవబంధములను వదిలించుకోవడానికి అవసరమైన సాధనాలుగా పరిణామం చెందుతాయి. లేనట్టయితే కర్మానుచరణ గతి నిరోధకమై సంసార సముద్రంలో పడదోసి మన ముక్తిమార్గానికి ఆటంకమవుతుంది.

**కృతిమహోదధౌ పతన కారణం కర్మఫలము చెడి కారణంబగుచు**
**ఫల మశాశ్వతం గతినిరోధకం కర్మాబ్ధి బడద్రోయు గతి నీయ దయ్యె.**

కర్మఫలము అనిత్యమై తిరిగి కర్మసముద్రము నందు పడుటకు కారణమగుచున్నది. అందుచే పరమగతిని కర్మానుచరణ నిరోధించు చున్నదని సంసారసముద్రంలో తలమునకలైన ఒక గృహస్థు అన్నాడు.

When I was  a child I was always dying to grow up

When I was young I was always dying to earn my bread and butter

When I got married I was always dying to look after my family

At the end of my life I realised that I was always dying in life instead of living peacefully.

అనుక్షణం చస్తూ బతకటం కాదు జీవితమంటే. కర్మానుచరణలో పడి జీవిత పరమార్థాన్ని విస్మరిస్తే అద్భుతమైన మానవజన్మ నిరర్థక మవుతుంది.  ఒకసారి ఒక శిష్యుడు "భగవాన్! మీరు మాలానే నిత్యము లౌకిక కర్మలలో  నిమగ్నమై ఉంటారు కదా! మరి మీరు కర్మలను ఆచరించనంటారేమిటి" కర్మానుచరణ లేకుండా జీవితముంటుందా? అని భగవాన్‌ను  ప్రశ్నించాడు.

భగవాన్ "నాయనా! నీవు ఎప్పుడైనా రేడియోని చూశావా. దాని నుండి మాటలు, పాటలు, వార్తలు వస్తుంటాయి. మరి దానిలో ఎవరైనా వుంటారా? నేనూ అంతే. ఈ కర్మలన్నీ జరుగుతున్నాయి. నేను వాటి పట్ల ఆసక్తి చూపను. అందుకే అవి నన్ను బంధించలేవు" అని సమాధానం చెప్పారు. శ్రీకృష్ణుడు భగవద్గీతలో పై విషయాన్ని ఈ క్రింది శ్లోకం ద్వారా తెలియ చేస్తాడు -

**న మాం కర్మాణి లింపంతి న మే కర్మఫలే స్పృహా**
**ఇతి మాం యో భిజానాతి కర్మభిర్న స బధ్యతే**

"నేను కూడా కర్మను ఆచరిస్తాను. కాని నాకు కర్మఫల స్పృహ

లేని కారణం చేత నాకు కర్మ బంధంగా పరిణమించదు. కర్మఫల స్పృహ లేక పోవటం అంటే అహంకారము, మమకారము, ఆసక్తి, ఫలాపేక్ష లేక పోవటమే. అవి లేక పోతే కర్మ బంధం కాదు, కర్మయోగ మవుతుంది'' అని కృష్ణ పరమాత్మ స్పష్టం గావిస్తాడు.

ఆనందంగా ఉండాలంటే ఏమి చేయాలని ప్రశ్నిస్తే సమాధానం ఏమీ చేయకవుండటమే. కాని ఏమీ చేయకుండా వుండటం సాధ్యమా?

''న హి కశ్చిత్ క్షణమపి జాతు తిష్ఠత్యకర్మకృత్'' అని కృష్ణ పరమాత్మ అన్నట్లుగా

ఒక క్షణం కూడా మనం ఏమీ చేయకుండా వుండలేము. మరి మనం ఆనందంగా ఉండాలంటే ఏంచెయ్యాలి? *(సశేషం)*

**శ్రీ జి.వి. రామకృష్ణ మూర్తి, వృత్తి: సైంటిఫిక్ ఆఫీసర్, ప్రవృత్తి: రామకృష్ణగా ఆధ్యాత్మిక వేత్త, టి.వి.లో ఆధ్యాత్మిక ఉపన్యాసకులు.**


## నూతన సంపాదక వర్గం - New Editorial Board

**తెలుగు**

1. శ్రీ సీతంరాజు వెంకట రాజేశ్వర్ – సంపాదకులు
2. శ్రీ పామరాజు వెంకట లావణ్య రావు
3. శ్రీమతి కాట్రావులపల్లి సుబ్బలక్ష్మి

**English**

1. Sri V. Krithivasan - Editor
2. Sri Nanduri Sri Ramamohan
3. Smt Sneha Chowdary



## మనవి

రమణజ్యోతి పత్రికలో ప్రచురితమయ్యే రచనలలో వ్యక్తమయ్యే అభిప్రాయాలు కేవలం రచయితల సొంతవి మాత్రమే. పత్రిక యాజమాన్యం, సంపాదక వర్గాలకు వీటితో ఎలాంటి సంబంధం లేదు.

# ఆదిశంకరులు

- శ్రీ సీతంరాజు వెంకట రాజేశ్వర్

శ్రీ శంకరాచార్యులు సనాతన ధర్మము నుద్ధరించుటకు భారత దేశములో ఉద్భవించిరి. వీరి జీవిత కాలము గురించి పలు సిద్ధాంతములు, అభిప్రాయములున్నవి. వీటిలో ముఖ్యమైనవి.

1. శృంగేరి పీఠం వారు క్రీ.పూ 36 ప్రాంతాల్లో జీవించి ఉంటారని
2. కంచి మఠం వారు క్రీ.పూ 508 ప్రాంతాల్లో జీవించి ఉంటారని
3. జగన్నాథ మఠం వారు క్రీ.పూ 516 ప్రాంతాల్లో జీవించి ఉంటారని
4. ద్వారకామఠం వారు క్రీ.పూ 541 ప్రాంతాల్లో జీవించి ఉంటారని

కానీ గత రెండు శతాబ్దాలుగా జరిగిన పరిశోధనలు విశ్లేషణలను అధారంగా చేసుకొని, ఆయన జీవితకాలం బహుశ క్రీ. శ. 788 నుండి ఉండవచ్చునని పండితుల అభిప్రాయం.

అలాగే ఆయన జన్మస్థలం కేరళలోని 'కాలడి' అనే గ్రామమని చాలా మంది ఉద్దేశ్యం - కానీ కొందరు చారిత్రకులు మాత్రం ఆయన తల్లి గారి పుట్టిల్లు అయిన "ఇలామ్" అనే గ్రామాన్ని వీరి జన్మస్థలంగా చెప్పారు. ఇది సహజమే. భారతదేశంలో స్త్రీలు తమ ప్రసవానికి పుట్టింటికి వెళ్ళుట సర్వ సాధారణము.

ఏది ఏమైనా అందరూ 'వైశాఖ శుద్ధ పంచమినే' వీరి జన్మతిథి అని అంగీకరించి, ఆరోజుననే 'శంకర జయంతి' జరుపుతున్నారు.

అలాగే వీరి జీవితం మొదటి భాగం అంతా "కాలడి" తోనే ముడిపడి ఉంది.

ఏది ఏమైనా శంకర భగవత్పాదులు కాలాతీతులు. వీరి జీవితంలో సనాతన ధర్మ పునరుద్ధరీకరణకు చేసిన కృషి, వీరి బోధనలు, వీరు

రచించిన భాష్యములు ఆయనను పూర్తిగా కాలానికి, దేశానికి అతీతుడిని చేశాయి. ఆది శంకరులకి సన్యాసదీక్ష తీసికొని ధర్మప్రచారణ చేయాలని సంకల్పం కలిగింది. కాని తన మాతృమూర్తి అనుమతి ఇవ్వనందున, తన ఎనిమిదవ ఏట పూర్ణానది లో స్నానం చేస్తున్నప్పుడు ఒక మొసలి తన కాలు పట్టుకు ఈడుస్తున్నట్టు భ్రమకల్పించి తల్లి అనుమతి పొందారు. ఇల్లు విడిచి ఉత్తరదిశగా పయనిస్తున్న శంకరులకు, ఒకానొక ప్రదేశంలో అంతా సుభిక్షంగాను, శాంతంగాను ఉండటంతో అక్కడ మహాత్ముడు జీవిస్తుంటాడని అనిపించింది. ఆయన ఊహని నిజం చేస్తు, అక్కడ ఒక గుహలో నివసిస్తున్న గౌడపాదుల శిష్యుడు గోవింద భగవత్పాదులతో సంగమం జరిగి ఆయనకు శిష్యుడయ్యాడు.

శ్రీమన్నారాయణుని అంశ అయిన వేదవ్యాసులు అవతరించి మహాభారతం, పురాణాలు, బ్రహ్మసూత్రాలు వంటివి రచించారు. ఆయన తరువాత కాలప్రభావం వల్ల పండితులకు ఆయన ఉద్ఘాటించిన సూత్రాలు పూర్తిగా అర్థం చేసుకోలేనందున, బ్రహ్మవిద్యా సంప్రదాయం మెల్లగా భ్రష్టుపట్టింది. వేదవ్యాసులు వేదాలను విభజించి, సామాన్య మానవులకు అందుబాటలోకి తెచ్చినటుల పరమశివుడు శంకరులు గా అవతరించి తమ అద్వైత బోధనతో అజ్ఞాన అంధకారంలో మునిగిపోయిన జీవులను ముక్తులను చేశారు.

శ్రీ శంకరులు ప్రస్థానత్రయ భాష్యాన్నే కాకుండా వేదాంత సారమంతా తేలికగా అర్థమయ్యే విధంగా ''అపరోక్షానుభూతి, తత్త్వ వివేకము, ఆత్మబోధ'' మొదలైన అనేక గ్రంథాలు రచించారు.

వీరిది సర్వవిలక్షణమైన ప్రజ్ఞాశక్తి అని, అది అపారమని, అప్రతిహతమని అంటారు. వీరు చేసిన  మహోపకారాన్ని ఈ లోకం వెల కట్టలేదని వీరిని  జగద్గురువుగా భావించటం కంటే మించిన

వేరే ప్రత్యామ్నాయం ఏమీ లేదని లోకం అంగీకరిస్తుంది.

శ్రీ శంకరాచార్యులు శివ, కేశవ అభేదం బోధించారు. ఉన్నది ఒక పరబ్రహ్మమేనని అదే సర్వవ్యాపకం సర్వ చైతన్యం అయి లోకాన్ని నడిపిస్తున్నదని అద్వైత సిద్ధాతం ప్రతిపాదించి వ్యాప్తి చేశారు. భరత భూమి నాలుగు వైపులా నాలుగు మఠాలను స్థాపించి, వాటికి తన నలుగురు ప్రధాన శిష్యులను నియమించి తన తదనంతరము 'సనాతన ధర్మ పరిరక్షణ' కొనసాగేటట్లు ఏర్పాటు చేశారు.

జీవించినది 32 సంవత్సరములు మాత్రమే అయినా ఆ సమయంలోనే ఆయన భారతావని అంతా పలుమార్లు దర్శించారు. మహాపండితులైన కుమారిలభట్టు, మండనమిశ్రునిగా ప్రఖ్యాతిగాంచిన విశ్వరూపుడు, అతనితో పాండిత్యములో సరితూగగల అతని భార్య ఉభయభారతి మరియు వీరేగాక భారత దేశంలో ఉన్న ప్రముఖ విద్యాకేంద్రములన్నింటిలోని పండితులతో సహేతుకంగా వాదించి వారిని అద్వైత మార్గంలోనికి మార్చగలిగారు. శంకరుల జీవిత కాలంలో వేదవ్యాసుని, వారి శిష్యుడైన జైమిని మహర్షిని గూడా ప్రత్యక్షం కావించుకొని వారితో ఆధ్యాత్మిక సంభాషణలను సాగించారు.

అన్నింటికన్నా శంకరులు ఆశువుగా చెప్పిన 'భజగోవిందం' మానవులందరిలో ఆధ్యాత్మిక చింతనను కలుగజేసి జ్ఞానమార్గంలో పయనించేందుకు దోహదం చేసింది. శంకరుల జీవిత చరిత్రను శ్రీ మాడుగుల ఇందుశేఖర శాస్త్రి గారు ఆంగ్లంలో రచించారు. ఆ గ్రంథ రత్నాన్ని శ్రీ పింగళి సూర్యసుందరంగారు తెలుగులో సరళమైన భాషలోకి అనువాదం చేశారు. వారు మనపట్లగల అపారమైన వాత్సల్యంతో ఆ గ్రంథాన్ని శ్రీ రమణజ్యోతి మాసపత్రికలో ప్రచురించేందుకు అనుమతిని ఇచ్చారు. ప్రతినెలా కొంత భాగాన్ని రమణ భక్తులకి అందజేయగలము.

ఈ రచనలో ఉన్న ప్రత్యేకత ఏమిటంటే, ఇది అంతా శంకరుల శిష్యుడైన 'పద్మపాదుల' దృష్టి కోణంలోంచి చెప్పబడింది. రచనాశైలి వినూత్నంగాను, భాష సరళంగాను ఉండి, ఆది శంకరుల జీవితం లోని ముఖ్యఘట్టాలను చదువరులకు తేలికగా అర్థమై, హృదయానికి హత్తుకుపోయేట్లు చేయబడింది. పద్మపాదుడి జన్మతః పెట్టబడిన నామం 'సనందనుడు'. ఆయన ఆచార్యుల ముఖ్యశిష్యులలో ప్రథముడు. గురుదేవుల చేత పద్మపాదుడుగా నామాంకితుడై ఖ్యాతి పొంది వారి కృపను సంపూర్ణంగా పొందాడు. ఆచార్యుల మహాసమాధి తరువాత 'పూరి మఠాధిపతిగా' బాధ్యతలు స్వీకరించారు.

**ఓంప్రజ్ఞానం బ్రహ్మ !**
**ఓం అయమాత్మ బ్రహ్మ !**
**ఓం తత్త్వమసి !**
**ఓం అహం బ్రహ్మాస్మి !**

శ్రీ శంకర భగవత్పాదులు మనకు వేదవ్యాసుల నుంచి మొదలైన గురుశిష్య పరంపరలో కలికితురాయి. ఆదిశంకరుల తరువాత దాదాపు పదకొండు, పన్నెండు శతాబ్దాలు, భక్తి మార్గంలో మునిగిన మానవులకి జ్ఞాన మార్గమే జన్మరాహిత్యానికి దారితీస్తుందని తెలియజేసింది శ్రీ రమణమహర్షి.

శ్రీ రమణమహర్షి భక్తులైనవారందరికి శ్రీ శంకరులవారి చరిత్ర పూజనీయం. వారు వివరించిన ఆధ్యాత్మిక సూత్రాలు శిరసా వహనీయాలు.

అందరం చదివి తరిద్దాం.

జై శ్రీ శంకర జై శ్రీ రమణ

**- శ్రీ సీతంరాజు వెంకట రాజేశ్వర్, రమణజ్యోతి సంపాదకులు**

# శ్రీ శంకరాచార్య - సనందనుడు ఆచార్యుని కలుసుకోవడం

ఆంగ్ల మూలం: మాడుగుల ఇందుశేఖర శాస్త్రి
తెలుగు అనువాదం: శ్రీ పింగళి సూర్యసుందరం

## ప్రస్తావన

ఆదిలో అంతా మౌనమే. ఆ మౌనానికి తన గురించి పూర్తిగా ఎరుకే. అది శక్తిమంతము, సచేతనము, నిరాకారము. అందువల్లే ఒక రూపాన్ని ఊహించుకొంది. నిరాకామైనది పురుషుడు. నలుదెసలా పరికించి, ఆ నాలుగు వైపులకూ వ్యాప్తి చెందుతున్నట్లు గ్రహించింది. పురుషుడు నిదురించి తన గురించి కలగన్నాడు. అంతర్ముఖుడై తనని తాను గుర్తుపట్టాడు. పురుషుని సంపూర్ణంగా ఆవహించింది నిశ్శబ్దం. ఆ మౌనమే ఆత్మ. సర్వ వ్యాప్తమవటం వల్ల అదే పరబ్రహ్మం.

కల్పాంతరాలకు పురుషునికి తన నుండి ఎన్నో అంశలుత్పన్నమవాలని అనిపించిది. ఆ మౌనం నుండి, ఆ ఆత్మనుండి, ఆది పదార్థాన్ని కల్పించి విడిచాడు. అందుండే కొండలూ, కోనలూ, నదులూ, సాగరాలూ, ఆకాశమూ, విద్యుల్లతా, పక్షులూ, మృగాలూ, మానవులూ ఉద్భవించారు. మౌనం సజీవమయింది.

మరికొన్ని కల్పాంతరాలకు తమకూ ఆ ఆదిమ మౌనానికి, తమ ఆత్మకూ పరమాత్మకూ గల సంబంధాన్ని మరచారు జనం. ఆత్మే పరబ్రహ్మమనీ, తామే పరబ్రహ్మమనీ విస్మరించారు జనం. వారికి పునరావాసం కల్పించవలసిన అవసర మేర్పడింది. వారెవరో వారికి తెలియపరచటానికి అసాధారణమైన, నిరుపమానమైన, జగద్గురు వనదగ్గ ఆచార్యుని అవసరమేర్పడింది. అట్టి పరమాచార్యుడు ఆదిశంకరుడు.

## సనందనుడు ఆచార్యుని కలసికోవటం

నిన్న జరిగిన ఉదంతం వలె అంతా స్పష్టంగా గుర్తున్నది నాకు. ఇరవై వసంతాలు గడచినా, ఆ వసంతోదయవేళ తేజోవంతమైన మీ ముఖాన్ని చూచి, మీ పాదాక్రాంతుడనైన సంఘటన నాకు ఎంతో ప్రస్ఫుటంగా కనబడుతోంది. మణికర్ణిక ఘట్టం దగ్గర నిర్మలమైన జలాలలో ప్రతిబింబించిన ఆ ముఖవర్చస్సు పాదకమలాలని వికసింప చేసినట్టుంది! గంగా జలాలలో విహరిస్తున్న హంసలు మోసపోయాయి కదా- తూండ్లు లేక పోవడం వల్ల! కమలాలే ఉండెనాయే! అవి నీటిలో తలదించగానే ఆ సుమాలూ అదృశ్యమైనాయి. అవి ఇంకా అయోమయపడ్డాయి. ఎంత మనోహరదృశ్యమది! అసంఖ్యాక మయిన ఆలయ శిఖరాలొక వంక, అరుణసిక్తమై అనంతమైన జలప్రవాహ మొకవంక. ఆ శిఖరాలనన్నిటినీ అధిగమించి, విశ్వనాధుని అలయ గోపురమదిగో- ప్రాజ్ఞునికీ, పామరునికీ ఒకే రకపు పవిత్రపుటాలోచనలతో హృదయాలు నిండిపోయాయి. అందరూ అంతర్ముఖులైనారు.

ఆత్మసంచలనాన్ని కలిగించే కాశీపుర ఔన్నత్యాన్ని, సౌందర్యాన్నీ మీ వలె ఎవరు కొనియాడగలరు? దేవేంద్రుని నగర శోభను మించినది కదా కాశీనగర శోభ! కానీ రెంటికీ ఒక తేడా ఉంది - భవబంధ విమోచ నానికి దారి తెరిచే ద్వారం కాశికాపురి. భోగప్రియత్వాన్ని అధికం చేసుకోవటానికి దోహదకారి దేవేంద్రుని నగరం. ఆ నగర వాసులకు భోగాలే బంధాలు. మీరు అతి మనోహరంగా వర్ణించినట్టు, మన అంతరాంతరాలలో ఉండే జీవశక్తే కాశీ. స్వచ్ఛమై, నిర్మలమై ప్రవహించే జ్ఞానవాహినే జాహ్నవి. అందరూ కాశీకి ఆకర్షితులవటానికి కారణాలు రెండు: అక్కడ బ్రతికి ఉన్నన్నాళ్లూ వారికి తమ నిజాంతరంగంతో సాంగత్యముంటుంది, అక్కడ బ్రతుకు చాలించిన తరువాత పునరావృతి నుండి, ఈ సంసారం నుండి విముక్తి లభిస్తుంది.

మీ పలుకులెంత మధురం, ఎంత నాద భరితం!

**"కాశ్యాంతుకాశతే కాశీ - కాశీ సర్వప్రకాశికా**
**సా కాశీ విదితా యేన - తేన ప్రాప్తాహి కాశికా"**

చోళమండలానికి చెందిన నేను బాల్యంలోనే చతుర్వేదాలనూ తత్సంబంధ శాస్త్రాలనూ అభ్యసించాను. కాని కేవలం పుస్తకాలలో ఉన్న జ్ఞానాన్ని సంపాదించటమే వ్యర్థమని బాధపడుతూండేవాడిని. ఆత్మసాక్షాత్కారాన్ని పొంది, ఆ విజ్ఞతతో అనుక్షణం జీవించే గురు సమ్ముఖంలోనే అసలైన జ్ఞానం లభిస్తుందని నేనెఱుగుదును. స్వానుభవహీనమైన పరిజ్ఞానం గల ఎందరో గురువులను నేను కలసికొన్నాను. కాని వారు నన్ను ప్రభావితం చేయలేదు. నా అదృష్టదేవత రూపం వహించినట్టు మీరు - ఆచార్యులకు ఆచార్యులు - నాకగుపడ్డారు.

"ఎవరు నీవు" అన్న మీ స్వరమెంత ఆదరపూరితం

"మానవ హృదయాలలో విశ్వాసాన్నీ, భక్తినీ ప్రేరేపిస్తూ ప్రవహించే కావేరీ తీరవాసిని. జన్మతః బ్రాహ్మణుడను. ఆధ్యాత్మిక ప్రగతినన్వేషిస్తూ పయనిస్తూన్న వాడిని. ఒంటరి వాడిని. నాకు ఏ బంధాలూ లేవు. నన్ను సనందనుడంటారు".

"సరేకాని, నీవెవరవు?"

"ఆచార్యవర్యా! ఆ ప్రశ్నకి సమాధానాన్ని మీ శిక్షణతో, అనుగ్రహంతో తెలుసుకుందామనే నా ఉద్దేశం. నేను ఇందుకు అర్హుడననే నా భావం. అవిద్యా, మోహమూ వల్ల కలిగే అరిశక్తులు - కామము, కాంక్ష, ఈర్ష్యలతో నిండిపోయిన ఈ జీవితము నిష్ప్రయోజనమని నాకు తోస్తుంది. విషయవాంఛల వల్ల ఇంకా ఊబిలోకి ఇంకి పోవడమే తప్ప వేరేమీ లేదు. నాకా వాంఛల పట్ల ఆసక్తి లేదు. నాకున్న వాంఛల్లా ఒక్కటే. అది మీ సేవచేసుకొని మీ సాంగత్యం వల్ల కలిగే అనిర్వచనీయ

మైన పరమానందాన్ని అనుభవించటం. ఒంటరిగా కూర్చుండి రాజ దర్పంతో సాగిపోయే మేఘాల పంక్తులను చూచినప్పుడూ, గ్రుడ్డును చీల్చుకొని వెలికి వచ్చిన పక్షి కిలకిలారవము విన్నప్పుడూ, నాకు తెలియని భావాలేవో నన్ను ముంచేస్తాయి.

అన్నీ నాలో ఉన్నట్లూ, నేను అన్నిట్లో ఉన్నట్లూ అనిపిస్తుంది నాకు. నిజమేమిటో తెలియదు, నాకేమీ అర్థంకాదు. నేను భౌతిక దేహానికే పరిమితుడనా? లేక మనస్సుకా? లేక బుద్ధికా? ఇంత శక్తివంతంగానూ ఇంత నిస్సహాయంగానూ ఉన్నట్లు నాకేల తోస్తుంది? ఇంత ఆనందభరితంగానూ, ఇంత శోకమయంగానూ ఎందుకుంటోంది? జీవితానికి అర్థమేమిటి? దయామయా - నిజమైన జ్ఞానానికి సంబంధించిన శిక్షణను అనుగ్రహించు. మీ యత్నం వృథాకాదనీ, నేను కృతఘ్నుడను కాననీ మీరే గ్రహిస్తారు. మిమ్ములను శంకరులంటారు కదా అంటే ''సమాశ్వాసం కలిగించే వారనీ, అవిద్యను రూపుమాపే వారనీ అర్థంకదా''. *(సశేషం)* - **శ్రీ పింగళి సూర్యసుందరం,**

రచయిత, హైదరాబాదు రమణకేంద్రంలో సీనియర్ భక్తులు, అనువాద
రచయితగా సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత

## రచనలకు ఆహ్వానం

శ్రీ రమణజ్యోతిలో ప్రచురణార్థం రచనలను ఆహ్వానిస్తున్నాం. రచనలు వ్యవహారిక భాషలో ఉండాలి. భగవాన్ శ్రీరమణ మహర్షికి సంబంధించినవై ఉండాలి. గద్య,పద్య రూపములలో ఉండవచ్చు. రచనలకు ఎట్టి పారితోషికము లభించదు. ప్రచురణకు అంగీకరింపబడని రచనలను తిరిగి పొందగోరువారు తగినంత పోస్టేజి (స్టాంపులు) అంటించిన కవరును జత చేయవలెను.

# ఆత్మసాక్షాత్కార సూత్రాలు

ఆంగ్లమూలసంకలనం: శ్రీ నండూరి శ్రీ రామ మోహన్

(గత సంచిక తరువాయి)     తెలుగు అనువాదం: శ్రీ దోనెపూడి వెంకయ్య

**అనుదినము రమణులతో, 17-06-1946:**

టెన్నిసన్ గురించి నిన్న జరిగిన సంభాషణ కొనసాగింది. ఉపదేశ సారము యొక్క ఇంగ్లీషు అనువాదములోని ఒక అధోజ్ఞానికలో సంబంధిత గ్రంథభాగము లభ్యమయింది. అది ఒక పద్యములో లేదు; బి.పి. బ్లడ్‌కు వ్రాసిన ఒక లేఖలో ఉంది. భగవాన్ దానిని చదవ వలసిందని నన్ను అడిగారు. నేను చదివాను "నేను ఏకాంతంగా ఉన్న క్షణాలలో, బాల్యం నుండి కూడా, నాకు తరచు ఒకానొక వింత అనుభవం కలుగుతుండేది. దానిని జాగ్రత్ సమాధి అనవచ్చు నేమో. నా పేరును నాలో నేను ఒకటి రెండు పర్యాయములు స్మరించుకోగానే, ఒక్కసారిగా నాలోని జీవచైతన్యావధారణము నుండి జీవభావం విడివడి ఒక అమేయసత్ స్వరూపంలో విలీనమై పోయినట్లు తోచేది. అదియేదో ఒక మిథ్యానుభవం కాదు. భ్రాంతికాదు; స్పష్టాతిస్పష్టము, శుద్ధమై, బుద్ధమై, పరమ యథార్థము నిత్యము, ముక్తమై, అధిమాను షము, పరమాద్భుతమై, మనోవాచామగోచరమయినట్టి స్థితి అది. అక్కడ మృత్యుచ్ఛాయలే లేవు, ఆ చోట మృత్యువన్న మాటే హాస్యాస్ప దంగా, అసంభవంగా తోస్తుంది. జీవత్వనాశము (అది అలాంటిదే అయితే) నాశముగా తోచక, అమరమైనట్టి సత్యజీవముగా తోస్తుంది."

భగవాన్ అన్నారు : ఆ స్థితిని ఆత్మ నిష్ఠ అని పేర్కొంటారు.

**మనో నైశ్చల్యముతో కూడిన చైతన్యమే సాక్షాత్కార స్థితి :**

**సంభాషణము, 348 :**

కొన్ని కొన్ని సమయాలలో మనుషులు, వస్తువులు అస్పష్టంగా,

పారదర్శకంగా ఉన్నట్లు తోచేరూపాలతో, అంటే స్వప్నంలో మాదిరిగా కన్పించటం ఉన్నది. వానిని వెలుపలి నుండి చూస్తున్నట్లుగా ఉండదు. అలా చూడటం అగిపోతుంది. ఊరక వాని యొక్క ఉనికిని గురించిన సాక్షిమాత్రమయిన ఎఱుక ఉంటుంది; ఎట్టి ఆత్మతత్త్వానుభవ జ్ఞానమూ ఉండదు. మనస్సులో మాత్రము గంభీరమయిన నైశ్చల్యము నెలకొని ఉంటుంది. అట్టి సమయాలలో అది ఆత్మలో మునుగుటకు ఉద్యుక్తమయి ఉన్నదని చెప్పవచ్చునా? లేక అది ఆత్మ సమ్మోహనక్రియా ఫలముగా ఏర్పడిన దుర్బలస్థితియా? తాత్కాలిక శాంతిని పొందుటకు సాధనముగా దానిని ప్రేరేపించవలయునా?

మ: మనస్సులో నైశ్చల్యముతో బాటు చైతన్యము ఉన్నది. లక్ష్యముగా పెట్టుకొనవలసిన స్థితి సరిగా ఇదే. అయితే అది ఆత్మయే అని గ్రహించకుండా, ఈ అంశం మీద ప్రశ్నను లేవనెత్తటం చూస్తే, ఆ స్థితి నిలుకడ లేనట్టిదనీ యాదృచ్ఛికంగా వచ్చినట్టిదేననీ తెలుస్తోంది.

మనస్సును మరల్చి, వెనుకకు త్రిప్పి, బాహ్యాకారముల క్రిందికి మునుగునట్లు చేసేటప్పుడు, బహిర్ముఖవృత్తులకు 'మునుగుట' అనే పదం ఉచితంగానే ఉంటుంది. కాని గంభీరమగు నైశ్చల్యము నెలకొనియుండి, (ఆత్మ) చైతన్యమును అడ్డగింపకుండా ఉన్నప్పుడు, మునుగవలసిన అగత్యము ఏమున్నది? ఆ స్థితి ఆత్మ అని అనుభూతము కానప్పుడు, అట్లు అనుభవగోచరము కావించుకొనుట కొరకు చేసే ప్రయత్నమును 'మునుగుట' అని పిలువవచ్చు. ఆవిధంగా ఆ స్థితి సాక్షాత్కారమునకు, లేక 'మునుగుట'కు అనుకూలమయినట్టి స్థితి అని చెప్పవచ్చు. ఆ రీతిగా ఆ పేరాలోని చివరి రెండు ప్రశ్నలు అనావశ్యకములు. *(సశేషం)*

- శ్రీ దోనెపూడి వెంకయ్య, రచయిత, హైదరాబాదు
రమణకేంద్రంలో సీనియర్ భక్తులు

# భగవాన్ శ్రీరమణమహర్షి బోధనలు

- శ్రీమతి కాట్రావులపల్లి సుబ్బలక్ష్మి

భగవాన్ శ్రీ రమణమహర్షి 1879 డిశంబరు 30 న తమిళనాడు రాష్ట్రంలోని తిరుచ్చుళి లో జన్మించారు. ఏదో ఒక అదృశ్యశక్తి ప్రోద్బలంతో లోపలి ప్రేరణ వలన పదహారేళ్ళ వయస్సులో ఇంటిని విడిచి 'అరుణాచలాన్ని' (తిరువణ్ణామలైకు) చేరి అప్పటినుంచీ దేహం చాలించేవరకు అంటే 54 సంవత్సరములు అక్కడే గడిపారు. అక్కడికి రావడానికి కొన్ని వారాలముందే 1896 వేసవికాలంలో ఒకరోజు అకస్మాత్తుగా మరణభయం కలగడంతో ఆ భయాన్ని జయించడానికి అంతర్ముఖసాధన చేసి మరణ రహస్యాన్ని తెలుసుకొని శాశ్వతం కాని దేహం నుండి శాశ్వతమైన ఆత్మను అరగంటలోనే విడదీయగలిగారు. ఇలా చిన్న వయస్సులోనే ఆత్మసాక్షాత్కారం పొందిన వీరు 'శుక మహర్షి' మాదిరిగా పరిపక్వతను సంతరించుకున్న కారణజన్ములుగా ప్రసిద్ధి పొందారు.

వీరు అధికాంశం మౌనంగానే ఉండటంతో మౌనస్వామిగా పిలిచే వారు. వీరిబోధన మౌనంతోను, అవసరం అయినప్పుడు మాటలతోను ఉండేది. మహాకవి, సాహితీవేత్త, సామాజిక సంస్కర్త అయిన కావ్యకంఠ వాసిష్ఠ గణపతిముని, తపస్సాధనలో తృప్తి కలుగక విరూపాక్షగుహలో ఉన్న వీరిని కలసి విన్నవించుకోవడంతో వీరు 'ఆత్మవిద్యను' బోధించారు. ఆత్మవిచారణే తపస్సని ఉపదేశించడంతో గణపతి ముని ఆ గుహలో ధ్యాననిమగ్నులై కృతార్థులైనారు. ఆ ఆనందంతో మౌనస్వామిని భగవంతుని అంశగా గుర్తించి 'భగవాన్ శ్రీరమణమహర్షి' అని ప్రస్తుతించి గురుదక్షిణగా 'రమణ పంచకం' రచించి వినిపిస్తే వీరు దానిని స్వీకరించి "సరే నాయన" అని సమాధానం ఇచ్చారు.

నాటి నుండి వీరిని 'భగవాన్ రమణ మహర్షి' అని, గణపతిమునిని 'నాయన' అని భక్తులు పిలవసాగారు. అప్పుడే భగవాన్ శ్రీ రమణాశ్రమం ప్రారంభం అయింది. క్రియాయోగాన్ని ప్రపంచం అంతటా వ్యాపింపచేసిన పరమహంస యోగానంద, ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ప్రపంచానికి అందజేసిన హిమాలయయోగి స్వామిరామ, సనాతన హిందూ ధర్మాన్ని గుడివాడ నుంచి ఆంధ్రరాష్ట్రం అంతటా వ్యాప్తి చేసిన గుడివాడ ప్రణవానంద స్వామి మొదలగు మహాను భావులు వీరిని కలిశారు. శ్రీ రమణాశ్రమానికి వచ్చిన భక్తులందరూ ఎలాంటి లోటు లేకుండా సొంత ఇంట్లో ఉన్నట్లుగా వుంటూ తల్లి ప్రేమను మరిపించేలా వీరి ఆప్యాయత అనురాగాలను పొందేవారు.

మాటలలో చెప్పగలిగినంత వరకు ఉన్నదల్లా 'చైతన్యమేనని' అభ్యాసం అంతా 'ఆత్మవిచారణే' నని (నేనెవరు? నేనెక్కడనుంచి వచ్చాను?) నొక్కి చెప్పారు. ఎప్పుడూ 'ఆత్మనిష్ఠలో' మునిగి ఉండి తమ ఆధ్యాత్మిక ప్రకాశంతో ప్రపంచంలోనే అందరి దృష్టినీ ఆకర్షించిన భగవాన్‌ని 'జీవన్ముక్తులుగా' భక్తులందరూ చెప్పుకుంటారు. మహర్షి అపారమైన భూతదయ గమనిస్తే సమస్త జీవులయందు పరమాత్మ తత్వాన్ని దర్శిస్తుండేవారని అవగతం అవుతుంది. వీరి బోధనలలో నేనెవరు? (ఆత్మవిచారణ) అభ్యాసం గురించి ఎక్కువగా చెప్తుండేవారు. 1. మనస్సును ఎలా శుద్ధిచేసుకుని ఏకాగ్రతతో ఉంచుకోవాలో, 2. ఆలోచనలను (తలంపులను) ఎలా రహితం చేసుకోవాలో, 3. ధ్యాన విధానాన్ని, దాని ఫలితాలను , 4. వర్తమానం లోనే ఉన్న ఆనందాన్ని ఎలా స్వంతం చేసుకోవాలో, 5. జీవితం ఒక నాటకరంగం మొదలగు అనేక విషయాలపై ఆధాత్మిక సాధనను ఎలాచేయాలో బోధిస్తుండేవారు. వీటిని సాధనలో పెట్టి లోతుగా అంతర్ముఖం కావడానికి ప్రయత్నం చేయడం వలన 'ఆత్మ విచారణ'కు

(నేనెవరు?) సూటి ప్రశ్నలు కలుగుతాయి. మనస్సు యొక్క బద్ధకాన్ని పోగొట్టి శోధన చేయిస్తుంది కావున ఈ అభ్యాసం వలన జీవితంలో నా లక్ష్యం ఏమిటి? నేనెవరు? ఎక్కడనుంచి వచ్చాను? జీవితం అంటే ఏమిటి? మరణించిన తరువాత జరిగేది ఏమిటి? మొదలగు అనేక ప్రశ్నలు, సందేహాలు కలిగే స్థాయికి సాధకుడు చేరుకుంటాడు. ఈ స్థాయికి చేరుకోవడానికి భగవాన్ పైన చెప్పిన విషయాలు ఎంతగానో ఉపయోగపడతాయి. కావున ముందు వాటిని గురించి క్లుప్తంగా తెలుసుకుందాం. వాటి తరవాత ''ఆత్మ విచారణ అభ్యాసం'' (నేనెవరు?) గురించి తెలుసుకుందాం . *(సశేషం)*

**- శ్రీమతి కాట్రావులపల్లి సుబ్బలక్ష్మి, ఆధ్యాత్మిక రచయిత్రి**

# హాస్య రమణీయం

**- శ్రీ పులిఘెళ్ల వెంకటేశ్వర్లు**

ఆత్మానంద సాగరంలో అనుక్షణం తేలియాడుతూ ఉండే భగవాన్‌కి ప్రతి పనీ ఒక లీల. ప్రతి ఘటనా ఒకహేల, ఒక ఖేల. శ్రీ రమణులకు హాస్యమంటే మక్కువ, ఎన్నో సందర్భాల్లో వారి హాస్య ప్రియతత్వం ప్రకటితమయ్యేది. ఒకసారి భగవాన్ జయంతి నాడు పెద్ద సంఖ్యలో జనం వచ్చారు. సాధువులు, భిక్షగాళ్లు కూడా అధికంగా ఉన్నారు. సాధువులకు ఒంటిగంటకు భోజనమని చెప్పి పంపిచేస్తున్నారు. భోజనం హాల్లో భోజన సమయంలో భగవాన్ కనిపించలేదు. అందరూ వెతుకుచున్నారు. ఓ చెట్టుకింద సాధువుల మధ్యలో కూర్చుని కనిపించారు భగవాన్. ఏంటి భగవాన్ అని ఆశ్రమాధికారి అడిగారు. మీ ఆజ్ఞమేరకే ఇక్కడ కూర్చున్నా అన్నారు భగవాన్. నేనెప్పుడు చెప్పానని, అతడు అన్నాడు. సాధువులకు ఒంటి గంటకు భోజనం అన్నారు. నేనుకూడా సాధువునే కదా! అందుకే ఇక్కడ కూర్చున్నా, అన్నారు. ఈ

చమత్కారంతో ఆశ్రమాధికారులపై చురక కూడా వేశారు. ఒక భక్తుడు తనకు తుంటి దగ్గర స్పర్శజ్ఞానం పోయిందని చెప్పాడు. శరీరమంతా అలా అయిపోతే బాగుంటుందని హాస్యమాడారు. అంటే శరీరపు ఎరుక లేకుండా ఉండాలనే బోధ దాగుంది ఈ మాటల్లో.

ఒక పెద్దాయన వచ్చి "నా సందేహాలన్నీ మీరు తీర్చాలి" అని అడిగారు . అమ్మో అని భగవాన్ పారిపోబోయి భయం నటిస్తూ "ఈయన ప్రశ్నలకు జవాబులు చెప్పలేక మధుర వదిలి పారిపోయాను. మళ్లీ వెతుక్కుని ఇక్కడికి వచ్చారని" అన్నారు. ఇంతకీ వచ్చినవారు మధురలో భగవాన్‌కి పాఠాలు చెప్పిన మాస్టారు.

రమణుల బాల్యమిత్రుడు రంగన్ ఆశ్రమానికి తరచుగా వచ్చేవాడు. ఆయనకు బహు సంతానం. ఆడపిల్లలెక్కువ. పిల్లలతో రంగన్ వచ్చి భగవాన్ దర్శనం చేసుకునేవాడు. ఒకసారి రంగన్‌ని చూపిస్తూ భగవాన్ "వీడొస్తుంటే నాకు భయం వేస్తుంది. వీడి కూతుళ్ళలో ఒకదాన్ని నాకిచ్చి బలవంతంగా పెళ్ళిచేస్తాడేమో నని" అంటూ బిగ్గరగా నవ్వారు. అప్పుడు అక్కడున్న అందరూ భగవాన్‌తో శృతి కలిపారు.

ఒక వితంతువు భగవాన్ దర్శనానికి వచ్చింది. ఆమెను అందరికీ చూపిస్తూ "ఈమె ఎవరో తెలుసా! మా చిన్నప్పుడు పక్క పక్క ఇళ్లల్లో ఉండేవాళ్లం. ఈమె పెద్దలు ఈమెను నాకిచ్చి పెళ్లి చేస్తామనే వారు. వీళ్లమ్మగారు మాత్రం గోచీ పెట్టుకుని అమ్మకు వంట సాయం చేసే ఇతనికి పిల్ల నివ్వను అనేది. అదృష్టవంతుణ్ణి పెళ్లి తప్పించుకున్నాను. లేకుంటే ఈమె జాతక ప్రభావం వల్ల నేను చచ్చిపోయుండేవాణ్ణి" అని దిగులు నటిస్తుంటే ఆమెతో పాటు అందరూ పకపకా నవ్వేశారు.

ఒకసారి భగవాన్ లేవబోతుంటే కాళ్లు సహకరించలేదు. హనుమంతుడి నాన్నగారు కాళ్లు పట్టుకుని వదలట్లేదు అన్నారు. వాతం (వాయువు) వల్ల కాళ్లు పట్టేశాయి. హనుమంతుడి తండ్రి వాయుదేవుడు కదా అని భగవాన్ వివరించగా అందరూ హాయిగా

నవ్వుకున్నారు. రమణులకు ఎంతోకాలం మోకాళ్లనొప్పులు. భక్తులందరూ కాళ్లు పిసకడానికి పోటీపడేవారు. ఒకసారి 'ఏమయ్యా, పుణ్యమంతా మీకే దక్కాలా? నాకాళ్లను పిసుక్కుని కాస్త నేనుకూడా పుణ్యం తెచ్చుకుంటాను' అన్నారు. అక్కడంతా నవ్వులు విరిశాయి. ఒకసారి చలంగారు "ధ్యానంలో ఊపిరి ఆగి ఉక్కిరిబిక్కిరి అవుతోంది" అన్నారు. ఆ ఊపిరి పూర్తిగా ఆగిపోతే సరి, ఏగొడవా ఉండదు అని భగవాన్ చమత్కరించారు.

ఒక పిల్లవాడు భగవాన్ కాళ్లు గట్టిగా పట్టుకుని "నాకు ముక్తి ఇచ్చాను. అంటే కానీ కాళ్లువదలను"అన్నాడు. భగవాన్ నవ్వుతూ "బాబూ, ఇపుడు నాముక్తి నీచేతుల్లో ఉంది. ముందు కాళ్లు వదిలి నాకు ముక్తి ఇవ్వు లేకపోతే పడిపోతా" అన్నారు.

భగవాన్ శ్రీ రమణులను ఆదర్శంగా తీసుకుని, వారి బాటలో నడుస్తూ, ప్రతి సంఘటననూ తేలికగా తీసుకుని అందులో నుండి హాస్యం పిండుకుని మనం ఎప్పుడూ నవ్వుతూ, అందర్నీ నవ్విస్తూ ఆనందంగా జీవిద్దాం.

- శ్రీ పురిఘెళ్ల వెంకటేశ్వర్లు, వృత్తి: రైల్వే ఉద్యోగి, ప్రవృత్తి: రచనలు చేయడం

# శ్రీరామదర్శనము ప్రసాదించిన శ్రీరమణులు

ఆంగ్లమూలం: సుందరేశ అయ్యర్

తెలుగు అనువాదం: శ్రీ జి. శ్రీహరిరావు

శ్రీరమణ మహర్షితో పరిచయ భాగ్యము నాకు 1908 వ సంవత్స రములో కలిగింది. ఆ రోజుల్లో వారు విరూపాక్ష గుహలో వుండేవారు. నేను పన్నెండేళ్ళ కుర్రవాడిని. వారిని చూచిన వాళ్ళకు ఆయన సామాన్య మానవుడిలాగా గోచరించే వారు కాదు. వారి ముఖవర్ఛస్సు మెరుగు పెట్టిన బంగారము లాగా ధగధగా మెరిసిపోయేది. చాలా అరుదుగా మాట్లాడేవారు. అలా నిశ్చలంగా కూర్చుండేవారు. సందర్శకులందరినీ

వారి దృక్కులు సమ్మోహితులను చేసేవి. వారి సన్నిధి పరమాద్భుతము. నిర్జీవులను పునరుజ్జీవులను గావించునట్టి విద్యుత్తు వారి నుండి ప్రవహించేది. నక్షత్రాల వంటి వారి కళ్ళు, వారి సన్నిధిలో వున్న వారి హృదయాలను ముంచెత్తివేసేవి. శాంతి. శాంతి. శాంతి. దర్శకుల వ్యక్తిత్వము పూర్తిగా వారిలో మిళితమయిపోయేది. నాకు గుర్తున్నది ఒక్కటే! నన్ను వారిలో కలిపి వేసుకునే వారు. నా సర్వస్వమూ వారే. ప్రపంచమంతయూ వారే. వారి ముందు పాడిన మొదటి పాట నాకెంతో బాగుగా గుర్తుండిపోయింది. ఎంతో ప్రసిద్ధి కెక్కిన మహా ఋషి శ్రీ సుందర మూర్తి స్వామిగారు రచించిన నమః శివాయ పదికము. అప్పటి నుండి శ్రీ భగవాన్ నన్ను తనతో కట్టి వేసుకున్నారు. నాకు తెలిసినదల్లా ఒక్కటే. వారొక్కరే దివ్య సత్యముగా ప్రకాశిస్తున్నారు. మిగిలినదంతా అసత్యము, అశాశ్వతము, ఊహామాత్రమే. నా 19వ సంవత్సరము తరువాత నాకు తిరువణ్ణామలై వదలి వెళ్ళాల్సిన అవసరము రాలేదు. ఆ రోజుల్లో శ్రీ కావ్యకంఠ గణపతి ముని అరుణాచలంలో వుండేవారు. వారి 'వైదిక సభ' కార్యక్రమాలు చాలా చురుకుగా సాగుతూ వుండేవి. వేదముల పై వారు అనేక ప్రవచనాలు చేసేవారు. వారి ఆకర్షణా శక్తీ, శ్రీ రమణుల వైభవాన్ని వారు కీర్తించు తీరూ నన్నెంతో ఉత్తేజ పరిచాయి. వారి పాదముల చెంత వేదములు నేర్చుకోవాలని నిర్ణయించుకున్నాను. గణపతి ముని నన్ను సాదరంగా శిష్యుడిగా స్వీకరించారు. ఆ రోజుల్లో వారు అరుణాచలం మీద, విరూపాక్షగుహ కింద మామిడి తోపు గుహలో ఉండేవారు. వారి వద్ద ఎనిమిది సంవత్సరాలు నేను వేదాలు అభ్యసించాను. ప్రతిరోజూ, యిద్దరమూ శ్రీ భగవాన్ దర్శనము చేసుకొని వారి సన్నిధి భాగ్యాన్ని పొందేవారము.

శ్రీ భగవాన్ మాతృమూర్తి అళగమ్మ తల్లి కాలం చేసిన తరువాత, వారు కొండదిగి, ప్రస్తుత ఆశ్రమ ప్రాంతానికి వచ్చేశారు. శ్రీ కావ్యకంఠులు వారి శిష్య బృందముతో ఆశ్రమానికి వచ్చేవారు. అప్పుడు

జరిగే చర్చలు, సంభాషణలు బహు ఉత్తేజ పూరకముగానూ, ఒళ్ళు పులకరించేవి గానూ వుండేవి. శ్రీ గణపతి ముని హాలులో ఉన్నప్పుడు శ్రీ భగవాన్ వదనము దేదీప్యమానంగా వెలిగిపోయేది. సంభాషణలు చర్చలూ అనేక విషయాల గురించీ, అనేక ఆధ్యాత్మిక మార్గాల గురించీ జరిగేవి. ఆ రోజుల్లో సాహిత్య పరమయిన కార్యక్రమాలు ఆశ్రమంలో విస్తృతంగా జరుగుతుండేవి. కావ్యకంఠుల తో పాటు, సర్వశ్రీ కపాలి శాస్త్రి గారు, మురుగనార్, లక్ష్మణశర్మగారు, 'మద్రాసు గీత' వల్ల బహు ప్రాచుర్యం పొందిన అరుణాచలశాస్త్రిగారు, మునగాల వెంకట రామయ్యగారు (శ్రీరమణ సంభాషణలతో ప్రసిద్ధికెక్కిన స్వామి రమణానంద సరస్వతి), శివ ప్రకాశం పిళ్ళైగారు, యింకనూ యెంతో మంది ఉండేవారు. హాలు రాత్రింబవళ్ళు తెరిచే ఉండేది. శ్రీ రమణులు అనుగ్రహించిన ఒక స్వతంత్ర లోకంగా వుండేది. వారే మా గురువు, మా దైవము, మా సర్వస్వమూ. వారే కేంద్రంగా మా అందరి జీవితాలూ తిరుగుతూ వుండేవి. వారి సన్నిధిలో నివసించడమూ, వారు ఆదేశించిన ప్రకారము నడుచుకోవడమూ తప్ప మాకు అంతకు మించిన ఆనందము లేదు.

1929 దాకా కాలం యిలా గడిచి పోయింది. తిరువణ్ణామలై నుండి వెళ్ళిపోతూ గణపతిముని నన్ను శ్రీ భగవాన్‌కు అప్పగించి వెళ్ళి పోయారు. శ్రీ భగవాన్‌కు వ్రాసిన తన మొదటి ఉత్తరంలోనే నన్ను జాగ్రత్తగా చూసుకోమని ప్రార్థించారు శ్రీ గణపతిముని. ఆ ఉత్తరం వచ్చినప్పుడు నేను స్కూలులో ఉన్నాను. శ్రీ భగవాన్ ఆ ఉత్తరాన్ని తన దిండుక్రింద భద్రపరిచారు. నేను స్కూలు నుంచీ రాగానే ఆ ఉత్తరాన్ని తీసి నాకు చదివి వినిపించారు. "చూడు! నువ్వు యిక్కడి నుండి యెక్కడికీ పారిపోకూడదు. శ్రీ గణపతి మునికి నేను జవాబు చెప్పు కోవాలి. ఆయన యెప్పుడైనా వచ్చి నీ కోసం అడగవచ్చు" అన్నారు శ్రీ భగవాన్. (సశేషం)

**శ్రీ జి. శ్రీహరిరావు,** రచయిత, హైదరాబాదు రమణకేంద్రంలో సీనియర్ భక్తులు

# OBEISANCE TO VIGHNESHWARA

The new editorial panel of Sri Ramana Jyothi would like to begin its activity with obeisance to Lord Vighneshwara, the remover of obstacles. What better way can there be than to use Sri Bhagavan's verses on Ganesha?

It was the year 1912 and Sri Bhagavan was living in Virupaksha cave. There was another sadhu with him called Easwara Swami, who was a Tamil poet. Often, Easwara Swamy would compose a poem and playfully challenge Sri Bhagavan to do the same. On the Vinayaka Chaturthi day that year, a potter had brought a clay idol of Ganesha, which was installed in a small niche in the cave. Easwara Swamy composed a verse on Ganesha and requested Sri Bhagavan to do the same. This is what Sri Bhagavan wrote:

"Him, who begot you as a child, you made
Into a beggar; as a child yourself
You then lived everywhere just to support
Your own huge belly. I too am a child.
Oh Child- God in that niche! Seeing one
Born after you, is your heart made of stone?
I pray you look at me."

(In Tamil, Ganesha is popularly known as Pillayar or Child-God)

There is an interesting follow up of this incident, related by K.Natesan, a great devotee of Sri Bhagavan and also Kavyakanta (Nayana). He says, "In 1908, from January to March, Nayana lived with the Maharshi at the Pachaiamman Temple. One early morning Nayana and other disciples were all sitting in front of the Maharshi who was, as usual, indrawn. The Muni saw a sparkling light come down from the sky and touch the forehead of the Maharshi six times. The Maharshi also was aware of

what was happening. Immediately the Muni had the intuitive realization that the Maharshi was none other than an incarnation of Lord Skanda. The seer-poet, Nayana, gave expression to this revelation through his famous eight verses, "Ramana Asthakam," beginning with "Yanayatra . . ." This was later included in the "Forty Verses in Praise of Ramana" that was compiled by Bhagavan himself after Nayana's passing in 1936.

When Nayana had known Bhagavan for some years he questioned him one evening as to whether he was correct in recognising him as Skanda and extolling him in the Ramana Gita as Lord Subramanya. Though the Maharshi heard the question he remained silent. Nayana then mentally prayed to Bhagavan to answer his question at least by the next day. Consequently, when Nayana went to him the following day, the Maharshi looked at him and said, 'Easwara Swami wrote a verse in praise of this Ganesha image sitting in a niche in the Virupaksha Cave. At his request I also wrote a venba verse on that Pillayar (Ganesha).' Then Bhagavan explained the meaning of that venba to Nayana. In the verse, Bhagavan entreats Lord Ganesha to look after him, because he is a younger brother who has come after him. Nayana was much gratified to hear this as he felt it was a confirmation that the Maharshi was an avatar of Skanda." (*Maharshi Newsletter, May/June 2009)*

Sri Bhagavan has written another verse on Ganesha, where reference is made to the Puranic story that Ganesha served as a scribe to Vyasa and wrote down the Mahabharata. Ganesha's grace is invoked for the protection of the Vedanta philosophy:

"O Vinayaka, who wrote on a scroll (i.e., the slopes of Mt. Meru) the words of the Great Sage (i.e., Vyasa) and who presides at the victorious Arunachala, do remove the disease (i.e., maya) that is the cause of repeated births, and protect graciously the great Noble Faith which brims with the honey of

the Self" *(Collected Works of Sri Ramana Maharshi- Stray Verses).*

And we are all well versed with the Invocatory verse in AksharaManaMalai:

"Gracious Ganapati! With Thy (loving) hand bless me that I may make this, a marital garland of letters, worthy of Arunachala, the bridegroom!"

It is interesting to note that, on his very first visit to Sri Bhagavan (earlier to the visit where Nayana received the Upadesa from Sri Bhagavan on Tapas, prompting him to bestow the name Bhagavan Sri Ramana Maharshi on the Brahmana Swami), Nayana observed the striking similarities between Sri Bhagavan and Lord Ganesha. On that occasion Nayana said to all those gathered in Sri Bhagavan's presence. "The verse in praise of Ganesha, Shuklambaradharam Vishnum……is appropriate for this Swami too", and explained why he felt so. Like Lord Ganesha, the Swami is also clothed in white; Omnipresent (Vishnu); has a complexion like the moon (Sasivarnam). The Swami is also a Chaturbhuja, and has an ever pleasant demeanor (PrasannaVadanam). Nayana's explanation of Chatur bhuja is characteristically brilliant! Bhuja in Sanskrit, as a noun means shoulder. Ganesha is depicted as the four-shouldered one. How can we call the Swami as having four shoulders? Nayana said that bhuj as a verb means to eat; chatur-bhujam, taken in this sense would mean 'the one who has eaten or swallowed the four things…..the four things being mind, intellect, egoity and memory (manas, budhi, ahamkaram and chitham)! The Swami, as a Jivanmuktha, has swallowed what is collectively called ego.

Our obeisance to Vighneshwara – Ramana !

- *The new editorial panel*

# FLOOD OF LOVE

Dr.K.Subramanian

When we are in love, we are possessed by it, we are obsessed with it. We don't choose to love, we are taken by storm. Reason melts away and we lose control of ourselves. While in love, we seek the company of the person we love. There is joy even at the mention of the name of the person we love. In that state, we are not me-centred, we are 'other'-centred. Love is an infatuation, a madness, a joyous madness. We are acted upon rather than act. Love comes into being unawares. We don't plan it, we don't move gradually towards it. We *fall* in love.

Sri Bhagavan has not said even once that he loved Arunachala. It is Arunachala who 'made him mad for Him'. The following are from *Aksharamanamalai*:

Out of my house you enticed me, into the chamber of my heart you entered, and then little by little, you revealed the many mansions of your house, your infinite freedom, O Arunachala (97)

You aimed at me and sped the arrow of your grace and now you are devouring me alive, O Arunachala! ( 92)

Unknown to all, stupefying me, who was it that ravished my soul, O Arunachala !( 89)

My Arunachala, you have driven out of me the evil spirit of worldliness and possessed me so that I can never shake you off, and have made me indifferent to the world. (71)

With madness for you, you have freed me of madness ( of the world) ; grant me now the cure of all Madness, O Arunachala! ( 66)

In my unloving self You created a passion for You, therefore forsake me not, O Arunachala! (60)

Unless You join me, O Arunachala, this body will melt away in a river of tears and I shall die. (34)

In all these verses, Sri Bhagavan begs for the Love of Arunachala. Drawn by Arunachala, Sri Bhagavan went to Arunachala. He never left the place even for a single day. He was in the company of the Beloved all the time. He never asked for anything. The only thing he prayed for was that he should always love Arunachala. In the seventh stanza of *The Necklet of Nine Gems* , Sri Bhagavan addressing Arunachala says :

Do what you will, my darling but grant me a flood of love for your Lotus Feet.

We can't love God. Only He can make us love Him. We can only pray that He grant us a flood of Love for Him. In the flood of Love, our individuality will be washed away. Our sense of 'me' and 'mine' will be gone. We can't drive out our ego. It can only be drowned in His flood of Love.

*( Dr.K.Subramanian was the founder President of Sri Ramana Kendram, Hyderabad. This article appeared in the Jayanthi issue of Mountain Path, 1992.)*

* * *

**D.: Emerson says, "Soul answers soul by itself - not by description or words."**

**M.: Quite so. However much you learn, there will be no bounds to knowledge. You ignore the doubter but try to solve the doubts. On the other hand, hold on to the doubter and the doubts will disappear.**

**( Talks with Sri Ramana Maharshi, Talk 238 )**

# THE ROLE OF A SADGURU

V.Krithivasan

The Sadguru is one who tirelessly and relentlessly teaches you to snap out of the dream called life in this world. His main 'goal' – if such a thing can be attributed to him – is to make us realize our own true nature. It is to point out to us that we have put on limitations due to ignorance and believe ourselves to be separate individuals and in the process invite suffering. When our very nature is unalloyed happiness, the Sadguru says that strangely, we end up experiencing the opposite.

Bhagavan Ramana's sole mission in life was to teach this great truth, orally where required and mostly through silence emanating from his Sahaja Nishta. He was always established in the primal, non-dual state, witnessing the drama of our lives and with compassion as the sole motive, kept inviting us to cross over to his side. His central teaching has always been this: we are totally unaware of who we are. We live on the surface forgetting our true nature and so miss our mission in life. And Bhagavan's mission has been to remind us of this need to awaken to our true nature.

The following fascinating episode in Bhagavan's life is mentioned by Brahmasri Nochur Venkatraman in one of his speeches :

A group of peasants came to meet Bhagavan. One of them was relating the problems he was facing in life, the poverty, illness in the family, crop failure and so on. Bhagavan listened to all this patiently. In the end he said to the poor peasant, "All right. Your problems are clear. You must have slept last night, have you not? Were there these problems during deep sleep?" The peasant replied they were not there. "The same 'you' must have existed in deep sleep, but devoid of all problems. Find out

who is it that has the problems now. When you find out, your sufferings will end", said Bhagavan to him. Maybe the peasant understood what Bhagavan was telling him or maybe he did not. The group stayed in his presence for some more time and then they dispersed.

Nayana was there in the Hall when this conversation took place. He commented to some devotee later, "I am very much surprised that Bhagavan gave this most advanced Vedantic teaching to that illiterate peasant ! I was expecting a more down to earth solution from Bhagavan for his problems, like prayers, puja etc." This devotee apparently reported back to Bhagavan what Nayana said. Bhagavan seemed to have said on hearing this, " What can I do ? This is all I know ! I tell people what in my experience is the only truth."

This does not end here. Next day, without anyone prompting him, Bhagavan started telling a story in the Hall when Nayana was present : " Once two travellers were going on a pilgrimage. On the way they took shelter in a choultry to spend the night. One of the travellers went to sleep but the other one could not sleep. He remained awake. The one who went to sleep had a bad dream. He dreamt that he earned a huge sum of money in a far off place. In the dream he locks up his earnings in a safe. Some robbers enter the house, break open the safe and start running away with the booty. He sees them running and shouts, 'Thieves! Thieves! Help me catch them! Run, run….'"

Bhagavan paused at this stage of the story. He posed this rehetorical question, " The one who was awake, what should he do ? Should he run after the thieves to help his companion or should he just wake him up ?" Of course this was an answer meant for Nayana's comment the previous day about Bhagavan giving his stock reply to the peasant. In his characteristically un-

offensive manner Bhagavan is telling Nayana (and all of us too), about the only effective role of the Awakened One!

In the story of the two travellers, the one who is awake knows that the theft and the thieves belong in his companion's dream. There is no question of his running after them! They do not exist as far as he is concerned. The only solution to his companion's suffering is to wake him up. And this is precisely what Bhagavan the Sadguru is doing all the time. Running with us to solve our imaginary problems is for ordinary gurus. The Awakened One constantly tries to wake us up to our true nature. In fact, this is the 'only thing that he knows!'

Bhagavan's teaching is not any elaborate, mentally worked out philosophy. It is perhaps the briefest teaching in spiritual history. Know your true nature by this introspection, " Who am I ?" This quest is designed to shake the foundations of our routine existence.

All our questions, doubts and pleas are from the state of our 'waking-dream'. His replies are from the stand point of the underlying, non-dual awareness. He is somehow able to reach out to our 'waking-dream' while being anchored in his transcendent state and constantly urge us to snap out of our stupor.

Sri Balarama Reddy has related the following incident in his reminiscences : an American by name Guy Hague was staying in Palakkothu, near the Ashram. Bhagavan was in the habit of walking up to this place after lunch. This person asked Bhagavan during one such visit, "Bhagavan, can I help others after Self-Realisation?" Bhagavan's reply was illustrative of the role of the Sadguru. He replied with this counter question, "After Self-Realisation, will there be 'others' to help ?"

The notion which the American held about Self-Realisation is a very common notion ; we all think that Self-Realisation is a

goal that an individual achieves, like any other worldly achievement. We miss out the fact that the necessary condition for Self-Realisation is the disappearance of the individual! As long as the individual exists, 'others' will also exist. Can the notion of 'others' survive after Self-Realisation ? While the common dictum of any religion is, ' Service to humanity is service to God', Bhagavan boldly states, " Knowing the Self is knowing God ; and this Self-knowledge alone is the greatest service rendered to humanity."

(The author can be contacted at kvasan17@gmail.com)

* * *

**A TRUE DISCIPLE:** Desur Akhilandamma sent a young man from her village to Tiruvannamalai to have darshan of Bhagavan. This young man was a Muslim and so, he climbed the Hill with hesitant steps and reached the Virupaksha Cave. In those days, all the devotees would go to the town every morning to beg for alms, leaving Bhagavan alone in the Cave. That day too, Bhagavan was alone in the Cave when the young man reached the place. The visitor looked in and saw Bhagavn sitting motionless inside the Cave. Bhagavan also saw the young man. No words were exchanged, but the visitor stood transfixed, deep in ecstasy.When the devotees returned with the food they had collected, they saw the young stranger standing motionless at the entrance, while Bhagavan sat motionless within the Cave. When the Muslim young man came out of his deep absorption, he realized that seven hours had passed! What happened between the Master and the disciple is beyond the understanding of any ordinary person. Sometime later, upon hearing about this young man's death, Bhagavan sent Kunjuswami to the village with instructions to inter the body according to the rules prescribed in Thirumandiram, a Saivite scripture. The day of the young Muslim's Samadhi ceremonies, there was a large gathering of people of all religious beliefs. It was raining heavily, but the crowds were undeterred. The management of the village temple gave the temple cart for the young man's last journey. The 'vahanam' which had so far carried only the Deity, now carried the mortal remains of a Muslim! To this day, this young man is worshipped as 'Mastan Swami' in the village of Desur. *(Translated from 'Ramana Thiruvilayadal Thirattu', a Tamil publication of Sri Ramanasramam)*

# WALKING WITH BHAGAVAN, IN THE COMPANY OF HIS DEVOTEES -1

Vimal Balasubrahmanyan

The teachings of Bhagavan Sri Ramana Maharshi come to us eloquently, and in a very practical form, from the reminiscences of those who went to him during his physical lifetime. Some lived in his presence, others visited him often. Though their stories were written many years later, they recalled their conversations with Bhagavan and their experiences in his presence with so much freshness that we find Bhagavan speaking to us when he is speaking to them.

The following are some ideas gathered from the available written accounts. Through these we get an idea of how to apply Bhagavan's teachings in our own day-to-day situations.

**Bhagavan's Love**

We know from her autobiography (*My Life at Ramanasramam,1975*) that SuriNagamma was a child widow who came to Bhagavan in 1941 when she was 39 years old. Having lost husband and both parents by age 12, free from the usual ties of worldly life, she writes that even at that early stage she knew that the spiritual path alone would lead her to salvation.

In her writings (including her *Letters from Sri Ramanasramam*) she is careful not to sound critical of the norms and traditions of society. But she does mention that she faced community pressure to shave her head— and might have given in to it but for her brothers who were very much against such a custom. She also drew courage from the example set by two women from her own Andhra region, who had resisted this practice and who had pursued a spiritual path.

Nagamma is unusual for her times. Her brothers were well-to-do, affectionate and encouraging. It would have been

easy for her to get immersed in family life and consider that alone to be her 'dharma'. My point is, considering the plight of so many Brahmin widows of those days, her own 'samsara' wasn't too oppressive. She chose not to sink into it.

Self-taught to read and write(again unusual), she read books on the epics supplied by her brothers. She recalls reading over and over again, Pothanna's Bhagavatham and being fascinated by the story of Kapila imparting the Highest Truth to his mother Devahuti. And she would long to find such a guru, one who would teach her with love and kindness, the way Kapila taught his mother.

I am convinced that though Nagamma had 'spiritual' reasons for seeking a guru and 'spiritual' criteria for deciding that Bhagavan was that guru, it was the 'love and kindness' that bound her to him.

Reading the narratives of so many other devotees, I am again and again struck by this factor. Those who came to Bhagavan were all so very different from each other. Some wanted comfort and solace, some came out of curiosity, some came seeking knowledge and instruction. The only common factor I can find, which drew them to him repeatedly, or made them decide to live in his presence, was this: they felt loved and accepted. They experienced from him Pure Love, unconditional and equal in expression to all. Something they had not(even those who came from loving families) ever experienced in any human relationship.

The same phenomenon is there in the lives of the disciples who came to Sri Ramakrishna. They revered him for he was pure and holy. They found his teachings convincing. But what 'bound' them to him was his Love. "No-one ever loved us the way he did," was what they said in later years when asked what had drawn them to the Master.

( An abridged form of Smt.Vimal Balasubrahmanyan's articles had appeared in Sri Ramana Jyothi in 2010. We are presenting her entire set of articles in a serial form now. The author who was an active member of the Hyderabad Kendram is at present settled in Ahmedabad.)

---

**The New Editorial Board takes over**

It has been decided to appoint a new editorial Board for Sri Ramana Jyothi from this issue onwards. The magazine's size has also been increased to 48 pages. The governing council of Sri Ramana Kendram, Hyderabad would like to take this opportunity to convey its heartfelt gratitude to :

**Prof. Laxmi Narain,** who served as the Chief Editor of Sri Ramana Jyothi till now. All these years, he dedicated himself whole heartedly to the task of editing the English section of Sri Ramana Jyothi. We offer our prayers to Sri Bhagavan, to bestow his Grace on Prof. Laxmi Narain for a long and healthy life.

**Sri J Yadaiah,** who served as the editor for the Telugu section. Sri Yadaiah has been a true asset to the Kendram for over three decades, handling various posts in the governing council and finally taking up the task of editing the Telugu section of the magazine. We seek Sri Bhagavan's blessings for this outstanding devotee of Sri Bhagavan.

**Smt.G Jayalakshmi,** the Managing Editor, who has been tirelessly working for bringing out this magazine on time every month in the last few years, in spite of having to handle the demands of running a household. Her entire family has been associated with this task. The Kendram is very grateful to them. May Sri Bhagavan shower his Grace on this Griddaluru family, known for its dedication to Sri Bhagavan and Sri Ramanasramam.

**Sri C.V.K. Murthy,** who has been the Publisher of Sri Ramana Jyothi for several decades. We are indeed grateful to this octogenarian devotee, who makes it a point to attend the important Kendram satsangs, unmindful of his infirm health.

*- M. Venugopal, President, Sri Ramanakendram*

# CAUGHT IN THE TIGER'S JAWS

Malayalam Kuppandi Swami was a spiritual teacher who had a young disciple by the name of Kunju Swami. One day, Malayala Swami brought Kunju Swami to Bhagavan and said, "This boy's father was a very pious man. He left this boy in my care and asked me to train him. I have taught him Vedanta and given him some basic training in spirituality. Due to unavoidable circumstances, I have to undertake a long journey. This boy is deserving of the best teacher. As I cannot take care of his further education, I am entrusting him to your care. I am leaving him with you. From this moment onwards, he is your responsibility." So saying, Malayala Swami placed Kunju Swami's hand in Bhagavan's hand and went away.

In the early days, the Ramanasram administration was the responsibility of Dandapani Swami. Bhagavan and Dandapani Swami would grind the chutnies and other accompaniments for the meals daily. As a result of the constant grinding work, Bhagavan developed a painful swelling on his finger. Kunju Swami and the other devotees went to Dandapani Swami and requested him to avoid including chutnies and other ground preparations in the daily menu. Kunju Swami even went to Bhagavan and told him, "Please do not undertake any grinding. If you do, I will not eat any of those preparations." But as luck would have it, the very next day somebody brought some greens that had to be ground into a paste. That day, Kunju Swami did not eat any of the chutney prepared by Bhagavan. When Bhagavan came to know about this, he sent for Kunju Swami and asked him, "Can I eat today?" Kunju Swami was puzzled by this question and did not know how to answer. Bhagavan continued, "I have to do as these people tell me. If I don't do as they say, they will protest by not eating. In the beginning,

everyone is quiet and docile. But as days go by, each one starts dictating terms. Swami has to obey their every command. Swami does not have any freedom." Kunju Swami was completely taken aback. His eyes filled with tears and he just stood there silently, unable to defend himself against Bhagavan's obvious anger.

The next few days were full of instances when Bhagavan would ask Kunju Swami, "Can I have a bath? Can I have some food? Can I go to the bathroom? Can I relieve myself?" Kunju Swami could not take it any longer. He could only think of running away from there. So he said to Bhagavan, "I want to go to Tirupathi." Bhagavan did not respond to this statement.

The next afternoon, Bhagavan set out for Giripradakshinam. Ramakrishna Swami requested Kunju Swami to walk with them upto a point and then proceed to the station. So Kunju Swami took his bag and joined the others. That day, Bhagavan walked very, very slowly. As overtaking one's guru is considered a sign of disrespect, Kunju Swami was forced to walk slowly and stay behind Bhagavan.

When they were close to Kubera Lingam, they saw the Tirupathi train passing in the distance. Bhagavan said, "There goes your train! Run, run! Hurry up and catch your train!" Bhagavan laughed and everybody joined in the laughter. Kunju Swami was thoroughly embarrassed and frustrated. But there was nothing he could do, but follow the party back to the ashram. That night, Dandayudha Swami took Kunju Swami to Bhagavan and said, "Bhagavan, Kunju Swami wants to apologise to you for acting in such a way as to incur your anger."

Bhagavan replied, "What has he done to incur my anger? He felt bad when he saw the swelling on my finger and his concern

for me made it difficult for him to eat. What is there to feel angry about? Why should he think that I am angry and the only solution is for him to run away to Tirupathi?

He cannot eat spicy food. Even here, he dilutes the sambar and rasam with water and swallows the food with difficulty. Do you know how spicy the food will be, in Tirupathi? What will he eat there? How will he survive?

And moreover, when his guru comes and asks me about him, what am I to say? His guru put his hand in mine and entrusted him to my care. Am I not responsible for his welfare? How can I allow him to run away from the ashram?" In that instant, Kunju Swami realized the high regard Bhagavan had for Malayala Swami and the concern Bhagavan had for the wellbeing of his ward.

Just as the tiger's prey cannot escape from the tiger's jaws, the disciple cannot get away from the Master. Once the disciple gets caught in the guru's net of Grace, there is no escape.

*(From Sri Kunjuswami's Reminiscences)*

## జనవరి 2016 లో శ్రీ రమణకేంద్రంలో కార్యక్రమాలు

సత్సంగం: ప్రతి ఆదివారం ఉ॥ 9.00 నుండి 10.45 వరకు

11 సోమవారం: డా॥ కె.యస్. గారి మెమోరియల్ డే

సత్సంగం సా॥ 6.00 నుండి 8.00 వరకు

17 ఆదివారం: మూడవ ఆదివారం - మౌనం

**Programmes in January 2016 at Sri Ramana Kendram**

Satsang : Every Sunday - 9.00 a.m. to 10.45 a.m.

11 Mon. : Dr. K.S. Memorial Day, Satsang 6.00 to 8.00 p.m.

17 Sun : 3rd Sunday - Meditation

## THE TEAR-DROPS IN MY EYES, I OFFER

There's little left here, Bhagavan,
To offer Thee — too poor am I:
There's nothing left at all to give,
For all achievements vanish at Thy Feet
And all things dwindle to mere nothingness,
— So trivial are all forms of life —,
There's one thing only that with faltering heart
I dare to offer Thee —,
If Thou wilt graciously accept:
It is the tear-drops in my eyes
Which ever manifest themselves
In silent contemplation of Thy Grace.
They spring from Thee:
They are the Elixir of Bliss — Let them return to Thee,
Their Source, the Ocean of Pure Love,
As a symbol of my heart. — Sadhu Ekarasa.

(Dr. G. H. Mees, M.A., LL.D.)

Reproduced fom the Golden Jubilee Souvenir, 1946

Editor (Telugu): **Sri S.V. Rajeswar,** Editor (English): **Sri V. Krithivasan,** Production Manager : **Sri P.L.N. Sharma,** Editorial Board: **Sri N.S. Ramamohan, Sri P.V. Lavanya Rao, Smt. Sneha Chowdhary, Smt. K. Subbalakshmi**

**Life Subscription (15 years): Rs.500/-** (Cash/M.O./ D.D. only), Add Rs.15/- for outstation cheques. **Annual Subscription: Rs. 50/-**
Outside India **U.S.$125. U.S. $ 10.**
Cheques/D.Ds. to be drawn in favour of **Sri Ramana Kendram, Hyderabad.**

Printed and Published by **Sri P. Kesava Reddy** on behalf of **Sri Ramana Kendram,** 2-2-1109/A, Batakammakunta, Hyderabad - 500 013, and printed at Reddy Printers, 1-9-809, Adikmet, Hyderabad - 500 044.

**శ్రీ రమణ జ్యోతి** **Sri Ramana Jyothi**

ఫిబ్రవరి 2016 February 2016


ఈ సంచికలో ... IN THIS ISSUE ...


| | | | |
|---|---|---|---|
| 1. | **సంపాదకీయం** | | **2** |
| 2. | **ఆత్మసాక్షాత్కార సూత్రాలు - సమీక్ష** | శ్రీ సీతంరాజు వెంకట రాజేశ్వర్ | **3** |
| 3. | **త్యాగే నైకే అమృతత్వమానసుః** | శ్రీ తాడిమేటి సత్యనారాయణ | **7** |
| 4. | **రమణతత్త్వం** | శ్రీ జి.వి. రామకృష్ణ మూర్తి | **12** |
| 5. | **శ్రీ శంకరాచార్య - సనందనుడు ఆచార్యుని కలుసుకోవడం** | శ్రీ పింగళి సూర్యసుందరం | **15** |
| 6. | **ఆత్మసాక్షాత్కార సూత్రాలు** | శ్రీ దోనెపూడి వెంకయ్య | **18** |
| 7. | **భగవాన్ శ్రీరమణమహర్షి బోధనలు...** | శ్రీమతి కాట్రావులపల్లి సుబ్బలక్ష్మి | **22** |
| 8. | **శ్రీ భగవాన్ పాద సన్నిధిలో** | శ్రీ జి. శ్రీహరిరావు | **26** |
| 8. | **రమణ తాత** | శ్రీ పామరాజు వెంకట లావణ్య రావు | **29** |
| 9. | **రమణకేంద్రం వార్తలు** | | **30** |
| 10. | **Let what comes come ....** | Vimal Balasubrahmanyan | **33** |
| 11. | **Silence** | Dr. K. Subramanian | **35** |
| 12. | **Is deliverance reserved only for humans?** | .. | **37** |
| 13. | **The ultimate goal** | Sri V. Krithivasan | **42** |
| 14. | **Separation from the master is no more possible** | .... | **45** |
| 16. | **Guru's grace is the best medicine** | .... | **47** |


**శ్రీ రమణజ్యోతి వ్యవస్థాపకులు : కీ॥శే॥ డా॥ కె. సుబ్రమణియన్**
**(వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీరమణకేంద్రం)**


Editor (Telugu): **Sri S.V. Rajeswar,** Editor (English): **Sri V. Krithivasan,** Production Manager : **Sri P.L.N. Sharma,** Editorial Board: **Sri N.S. Ramamohan, Sri P.V. Lavanya Rao, Smt. Sneha Choudhury, Smt. K. Subbalakshmi**

# సంపాదకీయం

జనవరి 2016 నుంచి కొన్ని మౌళిక పరిణామాలు 'శ్రీరమణ జ్యోతి' ప్రచురణలో జరిగాయి. 'శ్రీ భగవాన్' వర్ణ ముఖచిత్రం జనవరి సంచికకు శోభనిచ్చిందని తలుస్తాము. పత్రిక పరిమాణం 32 పేజీల నుంచి 48 పేజీలకు పెంచడం జరిగింది. గతంలో శ్రీరమణ కేంద్రం నిర్వహించిన సర్వేలో పాఠకుల కోర్కె మేరకు 32 పేజీలు తెలుగు, 16 పేజీలు ఆంగ్లంగా నిర్ణయింపబడింది.

ఈ సంచిక నుంచి శ్రీరమణ కేంద్రం, హైదరాబాదులో జరిగిన కార్యక్రమాలు గురించిన వార్తలు ప్రచురిస్తున్నాము. 'బాలల కొరకు' ఒక శీర్షిక నిర్వహింపదలిచాము. భక్తులు తమ పిల్లల చేత శ్రీరమణ మహర్షి కథలు, బోధనలు వ్రాయించి పంపితే ప్రచురణార్హమైన వాటిని తదుపరి సంచికలో ప్రచురించగలము.

శ్రీ భగవాన్ రమణమహర్షి, స్వయంగా 'దక్షిణామూర్తి' అవతారం. ఆయన భక్తుల సౌలభ్యం కొరకు తన మౌనస్థితిని వీడి బోధించడం మొదలు పెట్టారు. ఆ బోధనలను, శ్రీ భగవాన్ కథలను మరియు శ్రీ భగవానుల కృపాసాగరంలో తమ అనుభవాలను భక్తులు తమదైన శైలిలో రచించి శ్రీరమణకేంద్రమునకు పంపితే ప్రచురణార్హమైన వాటిని తదుపరి సంచికలలో వీలునుబట్టి ప్రచురించగలము.

ఈ శ్రీరమణజ్యోతి పత్రిక భక్తులందరిదీ భక్తుల కొరకే. భక్తులందరూ పాల్గొంటారని ఆశిస్తూ.

**శ్రీ సీతంరాజు వెంకట రాజేశ్వర్,**

**రమణజ్యోతి సంపాదకులు**

# ఆత్మ సాక్షాత్కార సూత్రాలు - సమీక్ష

శ్రీ సీతంరాజు వెంకట రాజేశ్వర్

శ్రీకృష్ణభగవాన్ ఉపనిషత్తుల సారమైన భగవద్గీతలో ఆత్మ స్వరూపము గురించి, అర్జునునకు బోధిస్తూ ఇలా అంటారు.

నైనం ఛిన్దన్తి శస్త్రాణి నైనం దహతి పావకః

న చైనం క్లేదయన్త్యాపో న శోషయతి మారుతః.

- శ్రీమద్భగవద్గీత - అ 2, శ్లో. 23

ఆత్మను శస్త్రములు ఛేదింపజాలవు. అగ్ని దహింప జాలదు. నీరు తడుపజాలదు. వాయువు ఆరిపోవునట్లు చేయజాలదు.

ఆత్మ నిత్యము. దానికి పుట్టుక లేదు, నాశము లేదు అని చెప్పు శ్లోకములలో ఇది ముఖ్యమైనది.

ఆత్మ గురించి ఉపనిషత్తులు ఇంకా ఏమి చెప్తున్నాయో పరిశీలిద్దాం.

తై. 3.1. యతోవా ఇమాని భూతాని జాయంతే. యేన జాతాని జీవన్తి, యత్ప్రయన్త్యభి సంవిశన్తి, తద్విజిజ్ఞాసస్వ, తద్బ్రహ్మేతి.

దేనివలన నీ భూతములు పుట్టుచున్నవో, పుట్టినవి దేనిచేత జీవించుచున్నవో, దేనిలో తిరిగి ప్రళయమందు ప్రవేశించుచున్నవో, దానిని గురించి తెలియగోరుము. అదియే బ్రహ్మము.

ముం. 1.12. పరీక్ష్యలోకాన్ కర్మచితిన్ బ్రాహ్మణో నిర్వేద మా యాతా నాస్త కృతః కృతేన ఇత్యాదిః

బ్రాహ్మణుడు కర్మవలన సంపాదించెడు లోకములన్నియు (స్వర్గాదులన్నియు) అనిత్యములని నిశ్చయించి (అకృతః) మోక్షము కర్మముచే సాధ్యము కాదని, కర్మల నుండి వైరాగ్యమును బొందు చున్నాడు. ఇట్టివి శ్రుతులు.

తై. 2.1. బ్రహ్మవిదాప్నోతి పరం

బ్రహ్మమును తెలిసినవాడు పరమైన మోక్షమును బొందుచున్నాడు.

బృ. 6-5-6. ఆత్మావారే ద్రష్టవ్యః శ్రోతవ్యా మన్తవ్యా నిధి ధ్యాసి తవ్యః

ఆత్మయే చూడదగినది, వినదగినది, చింతింపదగినది, ధ్యానింప దగినది.

ఈ విధముగా ఉపనిషత్తులన్నియు ఆత్మ యొక్క తత్త్వమును అదియే సత్యమని, నిత్యమని ఘోషించుచున్నవి.

కానీ ఈ శ్రుతులు, శాస్త్రములు దేశ, కాల పరిస్థితుల వల్ల సాధారణ మనుష్యులకు అందుబాటులో లేక ఆత్మజ్ఞానము, ఆత్మ విచారము యొక్క విశిష్టత పండితులు, యోగులు మొదలైన వారికి మాత్రము పరిమితమైయున్నది.

భగవాన్ శ్రీరమణ మహర్షులు ఈ ఆత్మవిచారమును సామాన్య మానవుల పరిధిలోనికి తీసికొని వచ్చేందుకు తమ భౌతిక జీవిత కాలంలో, తమ జీవనశైలితోను, తమ బోధనలతోను ప్రస్ఫుటం చేశారు.

ఆయన తన అపారమైన కృపాసాగరము లోంచి, తన వద్దకు వచ్చిన వారందరికి ఇచ్చిన క్లుప్తమైన, సులభమైన సందేశము ఒకటే

''నిన్ను నీవు తెలుసుకో'', నిన్ను నీవు ఆత్మగా నెరుంగుము, నీ సహజ స్థితిలో వుండుము.

ప్రతి జీవి ఆత్మస్వరూపమే. ప్రతి జీవియొక్క సహజస్థితి ఆనందమే. కాని ఆత్మజ్ఞానమును పొందుటకు, మానవుడు తన సహజ స్థితిని చేరుకొనేందుకు సాధన ముఖ్యము. శ్రీ భగవాన్ ఆత్మ విచారము చేసేందుకు తన దగ్గరకు వచ్చిన భక్తులకు, జిజ్ఞాసువులకు చిన్న, చిన్న సులభమైన సూచనలు ఇచ్చారు.

ఈ సూచనలను ఆ కాలములో భగవాన్ సమక్షంలో జీవించి యున్న భక్తులు రచించిన గ్రంథములనుండి శ్రీ నండూరి శ్రీరామ మోహన్‌గారు కొన్ని ముఖ్యమైన సూచనలను సేకరించి ఆంగ్లంలో Pointers to self realization అన్న పుస్తకములో పొందుపరిచారు.

ఇప్పుడు తెలుగు భక్త కోటి సౌలభ్యం కొరకు అదే గ్రంథాన్ని వారే శ్రీ దోనెపూడి వెంకయ్య, శ్రీ పింగళి సూర్యసుందరం గార్ల సంపూర్ణ సహకారంతో తెలుగులోకి అనువదించారు. అపారమైన సాగరం వంటి శ్రీ భగవాన్ బోధనలను ఒక్క చిన్న గ్రంథములో పొందుపరచడం ఒక బృహత్తరమైన కార్యమే. దీనిని విజయవంతంగా నిర్వహించిన శ్రీరామ మోహన్ గారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను.

ఈ పుస్తకములో నాలుగు విభాగాలు వున్నాయి. అవి (1) సంతోషానికి మూలం ఆత్మే (2) ఆత్మసాక్షాత్కారము (3) ఆత్మ సాక్షాత్కార స్థితి - అవగాహన - సాధన (4) కర్మ - క్రియ - కర్తృత్వము. ప్రతి విభాగంలోను ప్రవేశిక వుంది.

మొదటి విభాగంలో శాశ్వతము అయిన సంతోషాన్ని శోధించుట వుంది. రెండవ విభాగంలో ప్రశాంతత, ఎఱుకలకు అధిష్ఠానమైన ఆత్మను అనుభవించే స్థితి (ఆత్మ సాక్షాత్కారం) గురించిన అంశాలు వున్నాయి. మూడవ విభాగంలో ఆత్మసాక్షాత్కార స్థితి అంటే అవగాహన-సాధన గురించిన అంశాలు చర్చించబడ్డాయి. నాలుగవ విభాగంలో కర్మ-క్రియ కర్తృత్వములను గురించి వివరించారు. కర్తృత్వ భావం నశిస్తే కర్మ ఉండదు. అప్పుడు అతడు బాహ్య ప్రపంచ విషయాల నుంచి నిష్క్రమించిన సన్యాసి అవుతాడు. చర్యలన్ని భగవంతుని చర్యలుగా భావించినప్పుడు మనస్సు శూన్యస్థితి పొందు తుంది లాంటి భావనలు వివరింపబడ్డాయి.

ఈ సంభాషణలలో శ్రీ భగవాన్ తరచూ ఇట్లా అంటుంటారు ''ఉన్నదల్లా ఆత్మే. నీవా ఆత్మ కన్నా భిన్నమా? ఆత్మ లేకుండా పని

జరుగగలదా? లేక దేహం ఆత్మకన్నా వేరా? ఇవేవి ఆత్మకి వేరు కాలేవు'' ఇక్కడ ''ఆత్మ'' అనే మాటకు బదులు ''చైతన్య'' మన్నామంటే ఈ వాక్యం పూర్తిగా అర్థమవుతుంది. చైతన్యమే లేకపోతే తానుండలేడు. చైతన్యం లేకపోతే ఏమి చేయలేడు. ఇది అందరికీ తెలిసిందే.

ఆత్మసాక్షాత్కార స్థితి - 'పరమ మౌన స్థితి' దానిని వర్ణించలేము. పీఠికలో శ్రీ శ్రీరామమోహన రావు గారు అంటారు ''మహా అయితే ఆ స్థితిని అందుకోవడానికి మార్గాన్ని మాత్రమే సూచించగలము'' అని. అందుకే ఈ గ్రంథాన్ని ''ఆత్మసాక్షాత్కార సూత్రాలు'' అని అనడం జరిగింది. వారందరికి శ్రీరమణ మహర్షి భక్తజనుల తరపున మనం కృతజ్ఞతలు తెల్పుకొందాము.

ఈ పుస్తకం వల్ల శ్రీరమణ భక్తుల ఆత్మ విచార ప్రస్థానం సుగమం అవుతుందని, వారు ఆత్మజ్ఞాన మార్గంలోకి సులభంగా ముందుకు వెళ్ళగలరని ఆశిద్దాం.

## రచనలకు ఆహ్వానం

శ్రీ రమణజ్యోతిలో ప్రచురణార్థం రచనలను ఆహ్వానిస్తున్నాం. రచనలు వ్యవహారిక భాషలో ఉండాలి. భగవాన్ శ్రీరమణ మహర్షికి సంబంధించిన గద్య/పద్య/గేయ రూపాలలో 2 లేక 3 ఏ4 పేజీలకు పరిమితమైన స్వీయ రచనలుగా ఉండాలి. రచనలకు ఎట్టి పారితోషికము లభించదు. ప్రచురణకు అంగీకరింపబడని రచనలను తిరిగి పొందగోరువారు తగినంత పోస్టేజి (స్టాంపులు) అంటించబడి తమ అడ్రసు వ్రాయబడిన కవరును జత చేయాలి. రచయితలు తమ విద్యార్హతలు, వయస్సు, అడ్రసు, రచనా వ్యాసంగంలో తమ అనుభవం, తదితర వివరాలను క్లుప్తంగా తెలియపరచాలి.

# త్యాగేనైకే అమృతత్వమానసుః

ఆంగ్ల మూలం: డా॥ కే.యస్. గారి 29వ ప్రవచనం

తెలుగు అనువాదం: శ్రీ తాడిమేటి సత్యనారాయణ

ఏదో ఒక పనిచేయకపోతే మనకు తోచదు. మనస్సుకు శాంతి కావాలి. మనస్సు యొక్క స్వభావం బాహ్యం లోనికి పోతూండటమే. కొంచెం తీరిక దొరికితే ఏమి చేయాలని ఆలోచిస్తాము. వార్తాపత్రిక, ఒక పుస్తకం చదవడం, లేదా టి.వి. చూడటం, లేదా బయటికి పోయి స్నేహితులతో కబుర్లు చెప్పుకోవడం ఇలాగ ఎన్నో మార్గాలనుసరించి చేస్తూంటాము. క్షణం పనిలేక కూర్చోడం చాలా కష్టమయిన పని.

సమస్యలు కలిగితే వాటిని పరిష్కరించుకోగలము. అందు మన స్నేహితులు, బంధువులు సహాయం చేయగలరు. కాని నన్ను నేను పరీక్షించుకోవాలంటే ధైర్యం చాలదు. కనుక మన జీవితమంతా మనలను మనం ఎదుర్కొనలేక బయటకు పారిపోతూంటాము. వ్యసనాలకు బానిసలవటానికి కారణమూ ఇదే. కొందరు పుస్తకాల పురుగులైపోతారు. తన్ను తాను ఎదుర్కోవటం కంటె పుస్తకాలు చదువుతూ కాలాన్ని గడిపేస్తుంటారు. వ్యసనాలకు బానిసలవటం ఆరోగ్యానికి హానికరం. కాని గ్రంథ పఠనం కాదు. దీని వెనుక ఉన్న విషయం ఒకటే. నన్ను నేను పరీక్షించుకోవటం కంటె పుస్తకాలు చదవటం సులభం. మనస్సు అశాంతిమయమైతే దానికి పరిష్కారం మద్యపానం ఒకటే సులభం అని భావిస్తాము. కాని ఒక క్షణం కూర్చొని మన మనస్సులోని ఆలోచనలేమిటో, ఎటువంటివోయని చూడలేము. అవి మంచి తలపులా, చెడు తలపులా యని నిర్ణయించుకోలేము. ఇది చాలా కష్టమయిన పని. అది చేయలేక నిస్సహాయులై బయటికి వెళ్లిపోతాము. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ఒక గురువు నాశ్రయించి

వారి సహాయం కోరుతాము. కర్మలాచరించవలసి వస్తుంది. కర్మలా చరించుట వలన మనకు శాంతి లభించదు.

న కర్మణా న ప్రజయా ధనేన

త్యాగే నైకే అమృతత్వమానసుః

అమరత్వం ఒక్క త్యాగం చేతనే సాధ్యం. సత్కర్మలచే, సిరి సంతానములచే గాదు.

నా వాళ్లు దగ్గర ఉంటే సంతోషంగా ఉంటుందని కోరతాం. నా వాళ్ళు అంటే కుమారులు, కుమార్తెలు. వాళ్లను మంచి మార్గంలో నడిపించి బాధ్యతగల వ్యక్తులుగా తీర్చిదిద్దాలని ప్రయత్నిస్తాము. వారి క్షేమం కోరి చేస్తున్నామని, తద్వారా ఆనందం కల్గుతుందని ప్రయత్ని స్తున్నాము. పెరిగి పెద్దవారయినా, ఒకే కుటుంబంలో పెరిగినా ఒక్కొక్కరి స్వభావం వేర్వేరుగా ఉంటుంది. చివరకు మనం ఆశించినట్లు వారు నడచుకోవటం లేదని తెలిసి ఎంతో అసంతృప్తికి లోనవుతున్నాము. మనం ఆశించినట్లు వారు ప్రవర్తించటం లేదు. వారు చేసే పనులు సరియైనవి కావు అని తెలుసు. వారిని అట్లాగే వదిలేస్తే వారి భవిష్యత్ ఎట్లాగుంటుందో యని చింతిస్తాము. వారు పెద్దవారయితే, మన ఆధీనంలో ఉండరని గ్రహిస్తాము. వారిపై మన కెట్టి అధికారము ఉండదని గ్రహిస్తాము. ఇక వివాహం జరిగితే, వారు మన మాట వినరు, చెల్లదు అనే నిరుత్సాహం కూడా కల్గుతుంది.

కనుక సంతానం మనకు సంతోషాన్నివ్వదు.

అందరూ ధనముంటే చాలు అది ఎంతో ఆనందాన్నిస్తుందని భావిస్తారు. ధనముంటే దేనినైనా సాధించ వచ్చును. ఎందరో మనకు దాసోహం అంటారు. అయినా సంపద మనకు శాంతిని, సుఖాన్ని ఇవ్వలేదనే వాస్తవాన్ని ఏదో ఒకనాడు గుర్తిస్తాము. ధనం ఉంటే ఒక

సమస్య. ఉన్న కొద్దీ ఇంకా సంపాదించాలంటారు. ఇక చాలు అనే సంతృప్తి, ఆలోచన రాదు. ఎందరో ధనవంతులున్నారు, వారు అందరి గౌరవాన్ని, ఆపేక్షలను పొందలేరని తెలుసుకొంటారు. కోట్లకొలది స్టాక్ ఎక్స్ఛేంజ్ లో సంపాదించాలనుకొంటారు. అయినా వారికి శాంతి లేదు. రోజువారి కూలిపని చేసుకొని బ్రతికే వానికి ఉన్న శాంతి కూడా ఆ ధనవంతునికి ఉండదు. ధనవంతులు చివరకు సాధువులు, గురువులు, జ్ఞానులను వెదకి వారినాశ్రయిస్తారు. వారి ద్వారా మనశ్శాంతి లభిస్తుందని వారి నమ్మకం. ఎన్నో కర్మల నాచరించే వారు, సంతానం కలిగినవారు, ధనవంతులు వీరందరూ ఒక పడవలో ప్రయాణించేవారే. వీరందరికీ సుఖశాంతులు లేవు, అప్పుడప్పుడు తప్ప.

మనం ఆశ్రయించే గురువులకు వారి సొంతమనేవి ఏమీ లేవు. అయినా శాంతికాముకులు వీరి వద్దకు వస్తారు. దీని రహస్యమేమిటి?

న కర్మణా న ప్రజయా ధనేన త్యాగేనైకే అమృతత్వ మానసుః అని ఉపనిషత్ వాక్యము. అమరత్వం సర్వ త్యాగము వల్లనే కల్గుతుందని భావం. త్యాగమంటే? త్యాగమనగా దేనినో, మరొక దాన్నో, ధనమునో త్యాగం చేయటం కాదు. ఒక ధనికుడు ఒక సంస్థకి కొన్ని కోట్ల రూపాయల విరాళం ఇస్తాడు. అంతటితో ఊరుకుంటాడా? కని పించిన వారితో చెప్పుకొంటాడు. ఇలా తన గొప్పను చెప్పుకోవటంలో ఉద్దేశ్యం ఒక్కటే. అందరూ తనను మెచ్చుకోవాలి, ప్రశంసించాలి. తద్వారా అతనికి ఆనందం కలగాలని. వాస్తవానికి ఏ లాభం ఆశించ కుండా, ఐచ్ఛికంగా ఇచ్చేదే నిజమైన త్యాగం.

భగవాన్ శ్రీరమణమహర్షి అహంకార త్యాగమే గొప్ప త్యాగ మంటారు. మనం కర్మలు చేయడం మానవద్దు. మరేది త్యాగము చేయనక్కర లేదు. కాని "నేను చేశాను" అనే భావాన్ని వదలి పెట్టాలి.

కర్తృత్వ భావం పోవాలి. ప్రతి ఒక్కరు ఒక కర్మను చేయడానికే ఈ భూమిపై పుట్టారు. ఆ కర్మను ఎంతో భక్తి, శ్రద్ధలతో, ఎటువంటి లాభాన్ని ఆశించక చేయాలి. బదులుగా ఎవరైనా మంచి పని చేస్తే ప్రశంసించాలి. "వారు మన పని మెచ్చుకొనక పోయినా ఫరవాలేదు, నేను మాత్రం వారిని ప్రశంసిస్తాను" అని భావిస్తే చాలు. ఇతరులు బాగుండాలనే ఉద్దేశ్యం కనబరచాలి. అప్పుడు వారి కంటే నేను ఉత్తముడననే భావం ఉండదు. ఎంతో నమ్రతగా ప్రవర్తిస్తాము. ఈ నమ్రత భగవంతుని అనుగ్రహం వల్లనే కల్గుతుంది. అహంకార త్యాగం కూడా ఈశ్వరుని అనుగ్రహం వల్లనే ప్రాప్తిస్తుంది. నేను కర్తను గాను, ఆ భగవంతుడే నా చేత ఈ కర్మను చేయిస్తున్నాడు. నేను కేవలం ఆయన చేతిలో ఒక పనిముట్టును మాత్రమే అని భావించాలి. అంతా ఆయన సంకల్పమేయని తలంచాలి. ఇట్లు వర్తించినట్లయితే, ఎటువంటి అశాంతి, మానసిక ఒత్తిళ్లు ఉండవు. ఎటువంటి పరిస్థితినైనా ఆమోదించి కర్మనాచరిస్తాము. "ఇట్టి స్థితికి చేరినట్లయితే, ఇక మంచి, చెడులు లేవు" అని శ్రీ భగవాన్ బోధించారు. సర్వమూ భగవంతుని సంకల్పమే యని తలొగ్గితే ఇక సమస్యలు ఉండవు. అట్టి త్యాగం కేవలం మనస్సును త్యాగం చేయుట వల్లనే సాధ్యమవుతుంది. మనస్సు పూర్తిగా నశించిన స్థితిలో "నేను-నాది" అనే భావం ఎక్కడుంటుంది? అప్పుడే "శాంతి" లభిస్తుందని శ్రీ భగవాన్ బోధిస్తారు.

స్థిత ప్రజ్ఞుడయిన జ్ఞాని సదా శాంతిస్వరూపుడై యుంటాడు. బాహ్యంలో ఆనందం ఏమీ లేదంటారు. బాహ్యంలో లభించే సుఖ సంతోషాలు శాశ్వతం కావు. అవి వస్తాయి, పోతాయి. ఆనందం మనలోనే ఉంది. అది బయట లేదు. దేవాలయాల్లో, మరొక చోట, ఏ పరమేశ్వరుని వెదకుతామో, ఆయన మనలోనే ఉన్నారు. ఆయనను

ధ్యానించాలి, సదా స్మరించాలి. ఆయనే మన అజ్ఞానాన్ని తొలగిస్తాడు. మన అహంకారాన్ని పారద్రోలుతాడు. ఒకానొక అట్టి దశలో ఆయనే నేను అనే నమ్మకం ఏర్పడుతుంది. అంటే అహంకారరహిత స్థితిలో మనం భగవంతునితో ఏకమైనట్లే.

మనం దేవాలయంలోనికి ప్రవేశిస్తాము. గర్భగుడి బయట ఎన్నో దేవతా విగ్రహాలుంటాయి. వారందరికీ నమస్కరించి ప్రార్థించిన పిదపే గర్భగుడి లోనికి ప్రవేశిస్తాము. ఇట్లాగ ప్రార్థించగా మనస్సు నిలకడ చెందుతోంది. గర్భగుడిలోనికి ప్రవేశించడానికి ముందు, ప్రవేశించే సమయానికి మనస్సు ప్రశాంతంగా ఉంటుంది. గర్భగుడిలో మినుకు మినుకు అంటూ వెలిగే ఒక చిన్న నూనె దీపం ఉంటుంది. ఆ కాస్త దీపపు వెలుగు తప్ప అంతా చీకటిగానే ఉంటుంది.ఆ చిన్ని దీపపు వెలుగులో నిదానించి చూస్తే స్థలదేవతా స్వరూపుని విగ్రహం కనబడుతుంది. పురాతన దేవాలయాల్లో ఈనాటికీ మనం చూడవచ్చును. దేవాలయంలో అట్లాగ ఉండటానికి కారణం భక్తులు ధ్యానమగ్నులై ఉండాలనే. హారతి అర్పిస్తున్నప్పుడు ఆ జ్యోతి ముందు ఇంకాస్త స్పష్టంగా దేవతా విగ్రహాన్ని చూడగలుగుతాము. ఇది మనందరి అనుభవమే. ఆ హారతి వెలుగులో మంగళ స్వరూపుని దర్శించిన మాత్రం శరీరం భక్తితో పులకరిస్తుంది. ఆ క్షణం కళ్లు మూసుకొని ధ్యానమగ్నులమై ఉంటాము. *(సశేషం)*

అరుణాచల శివ! అరుణాచల శివ! అరుణాచల శివ!

**శ్రీ తాడిమేటి సత్యనారాయణ, రచయిత, హైదరాబాదు**
**రమణకేంద్రంలో సీనియర్ భక్తులు**

**సూచన: పాఠకులు రమణజ్యోతి పై తమ స్పందనలు తెలియజేస్తే ప్రచురింపగలం.**

# రమణతత్త్వం

శ్రీ జి.వి. రామకృష్ణ మూర్తి

కర్మలనుకాదు కర్తృత్వాన్ని వదలివేయాలి. చేస్తున్న పని కర్తృత్వాన్ని తీసుకుంటే ఆ పని నేనే చేస్తున్నానన్న అహంకారం కలుగుతుంది. అహంకారం వలన మమకారం కలుగుతుంది. మమకారం, అహం కారం ఆ కర్మపట్ల ఆసక్తి, ఫలాపేక్ష కలిగిస్తాయి. అపుడు ఆ కర్మ బంధంగా మారి నీకు బాధను కలుగచేస్తుంది. కర్తృత్వాన్ని వదలి వేయటమంటే ఏమిటో, భగవాన్ ఈ క్రింది శ్లోకంలో తెలియచేస్తున్నారు.

**ఈశ్వరార్పితం నేచ్ఛయాకృతం కర్త్రర్పిత ఫల నిష్కామ్యకర్మంబు**
**చిత్తశోధకం ముక్తిసాధకం చిత్తశుద్ధినొసగి చేర్చునుదారి.**

ఈశ్వరార్పణ బుద్ధితో ఆచరించిన నిష్కామ్యకర్మలు మనస్సును శుద్ధి చేసి ముక్తి సాధకమగును.

చేస్తున్న ప్రతి పని ఈశ్వరార్పణ బుద్ధితో ఆచరించినట్టయితే, ఆ కర్మానుచరణ అహంకారాన్ని కలుగచేయదు. చిత్తశుద్ధిని అందచేస్తుంది. అలాంటి కర్మయోగం వలన ముక్తి సిద్ధిస్తుంది. భగవత్ భావన ఆహారాన్ని ప్రసాదంగా మారుస్తుంది. ఆలోచనను అద్భుతంగా పరివర్తన చేస్తుంది. భావాన్ని భవ్యంగా తీర్చిదిద్దుతుంది.

Power of love is God

Love for power is Ego

భగవంతుడిని ఆశ్రయించిన ఒక కిరాతకుడు పరమభక్తునిలాగా పూజలను అందుకుంటున్నాడు.

**మార్గావర్తిత పాదుకా పశుపతీ రంగస్య కూర్చాయతే**
**గుండూషాంబు నిశేచనం పురరిపో దివ్యాభిషేకాయతే**

**కించిత్ భక్షిత మాంస శేషకంబళం నవ్యోపహారాయతే**
**భక్తిః కింనకరో వనచరో భక్తావతాంశాయతే**

భక్త కన్నప్పకు పొదలలో శివలింగం కనపడింది. నా శివుడు మట్టి కొట్టుకు పోతున్నాడే అని బాధపడి ఆ శివలింగాన్ని తుడవడానికి ఏ సాధనం దొరకని కారణంగా తన కాలి చెప్పుతో ఆ శివలింగాన్ని శుభ్రం చేశాడు. నీరు లింగంపై పుక్కిలించి అభిషేకం చేశాడు. భగవంతుని నమ్ముకున్న వానికి కష్టం కలుగవచ్చునేమో, కానీ దుఃఖం ఒకనాటికీ దరి చేరలేదు. ప్రహ్లాదుని హిరణ్యకశిపుడు అనేక రకాలుగా బాధించాడు. శూలాలతో పొడిపించాడు, ఏనుగులతో తొక్కించాడు, పాములతో కరిపించాడు, కొండ శిఖరాలమీద నుండి క్రిందకు పడతోయించాడు. ఎన్ని రకాలుగా హింసించినా ప్రహ్లాదునిలో దుఃఖఛాయ కనపడలేదు.

**"తనను నిశాచరుల్ పొడువ దైత్యకుమారుడు మాటి మాటికీ**
**పన్నగశాయి! యో దనుజ భంజన! జగదీశ! యో మహా**
**పన్న శరణ్య! యో నిఖిల పావన! యంచు నుతించుకొని తా**
**గన్నుల నీరుదేడు, భయకంప సమేతుడు కాడు భూవరా!"**

ఎన్ని కష్టాలు కలిగినా, కంట తడి పెట్టకుండా సంయమనంతో ఉండగలిగే ధీశక్తి, కేవలం భగవదర్పిత భావంతో మాత్రమే సాధ్యమవుతుంది. అటువంటి కర్మాచరణను ఆవిష్కరించే క్రమమే ఉపదేశసారంలోని మొదటి మూడు శ్లోకాలు.

ఈ కర్మయోగం బాగా అర్థమయితే మన ఆలోచనా విధానం పూర్తిగా మారిపోతుంది.

"Strike the Iron when it is hot" అనే సిద్ధాంతం

"Strike the Iron till it becomes hot" గా మార్పు చెందుతుంది.

"ఎక్కడి మానవ జన్మంబెత్తిన ఫలమేమున్నది
వదలను సంసార సుఖము వదలను ఇంద్రియభోగము
వదిలెద గురువూ దైవము ఎక్కడి ఈ మాయా"

అని చెప్పిన అన్నమయ్య పలుకులు జ్ఞాపకం వచ్చి, భగవన్నామ స్మరణ ఎపుడో జీవితచరమాంకంలో చేసే ప్రక్రియ కాదని, నిరంతర సాధన ద్వారా మాత్రమే నిత్యం ఆనందంగా మనగలిగే అవకాశం సిద్ధిస్తుందన్న ఆలోచన కలుగుతుంది.

"Since I cannot increase the enjoyment of life by increasing its duration, I want to increase its intensity" అనే తలంపు కలిగి నిరంతరం జీవితాన్ని ఒక యజ్ఞంలా కొనసాగించే విధంగా మనల్ని ప్రేరేపిస్తుంది. కలిగిన ఆలోచన ఆచరణగా మారాలంటే ఎలాంటి సాధన కావాలో, చంచలమైన మనసును స్థిరంగా మార్చుకోవాలంటే ఏమి చెయ్యాలో, భగవత్ భక్తి అంటే ఏమిటో, దాని వలన ప్రయోజన మేమిటో, ఆఖరుగా "నేను"ను తెలుసుకునే ఆత్మజ్ఞానం వివరమేమిటో మిగతా 27 శ్లోకాల లో వివరించారు. *(సశేషం)*

**శ్రీ జి.వి. రామకృష్ణ మూర్తి, వృత్తి: సైంటిఫిక్ ఆఫీసర్, ప్రవృత్తి: రామకృష్ణగా ఆధ్యాత్మిక వేత్త, టి.వి.లో ఆధ్యాత్మిక ఉపన్యాసకులు.**

## సంపాదక వర్గం - Editorial Board

**తెలుగు**

1. శ్రీ సీతంరాజు వెంకట రాజేశ్వర్ – సంపాదకులు
2. శ్రీ పామరాజు వెంకట లావణ్య రావు
3. శ్రీమతి కాత్రావులపల్లి సుబ్బలక్ష్మి

**English**

1. Sri V. Krithivasan - Editor
2. Sri Nanduri Sri Ramamohan
3. Smt Sneha Choudhury

# శ్రీ శంకరాచార్య - సనందనుడు ఆచార్యుని కలుసుకోవడం

ఆంగ్ల మూలం: మాడుగుల ఇందుశేఖర శాస్త్రి

తెలుగు అనువాదం: శ్రీ పింగళి సూర్యసుందరం

నా వేడికోలును మీరు అంగీకరించారని మీ దరహాసం వల్లనే గ్రహించాను. నాకళ్లల్లోకి, నా హృదయాంతరాళంలోకి, మీరు తీక్షణంగా వీక్షించారు. ఆ మౌనంతోనే నాకు సన్యాసజీవితంలోకి, ఆత్మ జ్ఞానాధ్య యనంలోకి ప్రవేశం కలిగించారు.ఆ చూపులోనే, ''నాయనా, నీవు సనందుడవు కావు. కావేరి తీరవాసియైన బ్రాహ్మణకుమారుడవు కావు. నీవు వేదపండితుడివి కావు. నీవు బుద్ధీ, మనస్సూ, దేహమూ కానేకావు. నీవు నీవే. నీవు 'అదే'. అదొక్కటే ప్రధానమైనది. సర్వాంతర్యామియైన చైతన్యానివి నీవే. పుణ్యమూ పాపమూ, సుఖమూ, దుఃఖమూ, ఉష్ణమూ, శీతలమూ, మంత్రమూ, తంత్రమూ, ఇవేవీ నిన్ను సోకవు. నీకు మిత్రులులేరు, బంధువులు లేరు. గురువుకూడా లేడు. నీవు చైతన్య స్వరూపుడివి'' అని పలికినట్లనిపించింది.

నా అసలు జీవితానికి అదే నాంది. ఆనాటి నుండి దేహంతో ఈ భూతలాన్ని మీరు పునీతం చేసినంత కాలమూ మీ వెంటనే ఉన్నాను. మీరు పదార్థమైతే నేను నీడను. మీ దివ్య సమ్ముఖాన గడిపిన మధురక్షణాలని మాత్రమే ఇప్పుడు నెమరువేయగలను. మీ జననమే ఒక అద్భుతాంశమనీ, జన్మత: మీరు ఆచార్యవర్యులనీ అంటారు లోకులు. మీరు మాతో ఇంకా కొంతకాలం గడిపి ఉంటే బాగుండేదని ఎంతగా అనుకొన్నానో! అసలు మీరు బోధించిన పాఠాలు నాకు ఒంటపట్టినట్టయితే, మీరు దేహాన్ని విడవటం గురించి నేను చింతించకూడదేమో! కాని మానవ సహజమైన దౌర్బల్యానికి నేను ఎప్పుడైనా వశుడనైతే మీరు నన్ను క్షమిస్తారు కదూ. మీరు రూపం వహించిన మానవతే కదా!

కేరళ ప్రాంతపు నడిబొడ్డులో ఉన్న ఆ చిన్న గ్రామం అతి ప్రశాంత మయం. పూర్ణానది కౌగిటిలో, పోషణలో భూములూ, తోటలూ కల కాలడి గ్రామానికి దప్పిక అంటే తెలియదు, దుర్భిక్షమంటే కూడా తెలియదు. ఆ గ్రామ బ్రాహ్మణుల ప్రార్థనలనూ, బ్రాహ్మణేతరులు సక్రమ విధి నిర్వహణనూ మెచ్చిన ఏ దేవతో ఆ గ్రామానికి రక్షయై నిలచింది. ధనికులు నిరుపేదలనూ, బలాఢ్యులు బలహీనులనూ ఆదుకొనేవారు. తండ్రిని తనయుడు గౌరవించేవాడు, అతడు తన తండ్రిని గౌరవించేవాడు, మూడు తరాలవారూ ఒకే పంచన జీవించేవారు. ప్రతి యొక్కడూ తన కర్తవ్యాన్ని ఇతరుల ప్రయోజనానికై నిర్వహించేవాడు - వ్యక్తికీ, సమిష్టికీ తేడాలేనే లేదుకదా! ఔను! అందరి ధ్యేయమూ సౌఖ్యమే. అందరూ సాధించిందీ అదే. తన ఏలుబడిలో ఉన్న ఈ విశిష్టమైన గ్రామమంటే గర్వపడేవాడు రాజశేఖర భూపాలుడు. తరచూ ఆ గ్రామాన్ని సందర్శించేవాడాయన. సామాన్యునకూ, వణిక్ప్ర ముఖునకూ, పండితునకూ, పామరునకూ, సన్యాసికీ, గృహస్థుకూ - అందరికీ ఆయన స్నేహపాత్రుడే.

ఆ గ్రామమంతటిలోనూ ప్రసిద్ధుడు విద్యాధిరాజనే బ్రాహ్మణుడు. దైవభక్తిలోనూ, పాండిత్యములోనూ అతడే మిన్న. గార్హ్యస్థ జీవితం పట్ల ఆసక్తి లేకపోయినా, నిత్యాగ్ని హోత్రాది అనుష్ఠానాలను నిర్వహించ టానికి కొడుకు అవసరం కాబట్టి, అతడు గృహస్థుడయినాడు. కొంత కాలానికి అతనికి కొడుకు కలిగాడు. అతడు శివగురువు. ఒక్క సత్పుత్రుడు పదితరాల పాపాలను పోగొట్ట గలడంటారు. పవిత్రతలో శివుని, పాండిత్యంలో బృహస్పతిని పోలినవాడు శివగురువు.

గురుకులంలో తన విధులను శ్రద్ధాభక్తులతో నిర్వహించేవాడు బాలశివగురువు. కాని, శబ్ద సౌందర్యానికీ, మంత్రమహిమకీ మాత్రమే చేసే వేదాధ్యయనం చాలక - వేదార్థాలను తెలిసికోవలెననే అభిలాష

కలిగింది ఆ బాలునికి. ఆ వేదాల గంభీరార్థాలను తెలిసికోకుండా పఠించేవారు చందనపు చెక్కలను తన మూపుపై వేసుకొని, ఆ సుగంధాన్ని ఏ మాత్రమూ ఆస్వాదించలేని గార్ధభాల వంటివారు. అందువల్లనే ఆ బాలుడు ఋక్కులను సరియైన శబ్దోచ్చారణతో బాటు, అర్థగ్రాహ్యంతో కూడా అధ్యయనం చేసేవాడు. గురుకులం నుండి తిరిగి యింటికి వెళ్ళవలసిన సమయం దగ్గరపడింది. కాని ఆ బాలునికి ఆ తొందరే లేకపోయింది. ఒకనాడు గురువుగారు అతనిని చేరదీసి ''నాయనా, నీ విద్య సమాప్తమయింది. నేనెఱిగినదంతా, నీవూ ఎఱుగుదువు. నీ కోసం ఎదురు చూచే వారిని కలిసికోవటానికి నీవు ఇంటికి తిరిగి వెళ్ళాలి. విద్యాభ్యాసం పూర్తికాగానే వివాహం చేసుకోవటం ఆచారం. ఇదే సరియైన సమయం కూడా. మీ నాయనగారు నీ వివాహ ప్రయత్నాలు చేస్తున్నారేమో కూడా'' అన్నారు.

దానికా బాలుడు, ''గురువర్యా, వేదోక్తమైన జీవనపద్ధతి గురించి మీరు చెప్పినది కొంతవరకే సత్యము, విద్యాభ్యాసం తరువాత బ్రహ్మ చారి సన్న్యాసి కాదలచుకొంటే, దానిని కూడా సమ్మతిస్తుంది శాస్త్రం. నేను సంసారాన్ని త్యజించి, మీ గురుకులంలోనే ఉండిపోయి వేదాలను పఠిస్తూ కాలం గడపాలనుకుంటున్నాను. జ్ఞానమొసగే గురుసేవ కంటె ఉత్కృష్టమైన దేదీ లేదు ఈ లోకంలో. సంసార జీవితం నాకక్కర్లేదు. కొంతకాలం మాత్రమే గార్హ్యస్థ జీవితం ఆకర్షవంతంగా ఉంటుంది. ఆ తరువాత వచ్చే సమస్యలకి అంతేలేదు. ఈ సంగతి అందరూ ఎఱిగినదే. కుటుంబపోషణకీ, అతిథి సత్కారానికీ, గృహస్థుకు ధన మవసరం. భాధ్యతలు పెరిగిన కొద్దీ డబ్బు అవసరమూ ఎక్కువవు తూంటుంది. ఎంతో వ్యయప్రయాసలతో ఒక క్రతువుని నెరవేర్చినా, అది సక్రమంగా నిర్వహించానా అన్న అనుమానం అతనికి కలుగుతూనే ఉంటుంది. సక్రమంగా నిర్వహించని యాగం, హానికరం కదా. నన్ను పంపేసి, పెళ్ళి చేసుకోమని మాత్రం అనకండి'' అన్నాడు.

ఆ బాలుని ఒప్పించే మార్గమేమిటా అని గురువుగారు చింతిస్తున్న సమయంలో, కుమారుని తోడ్కొని పోవటానికి విద్యాధిరాజు గురుకులానికి వచ్చాడు. బాలుని ఒప్పించవలసిన పని ఇప్పుడు తండ్రిదయింది. ఎట్టకేలకు ఒప్పించాడు. శివగురుని తల్లీ, ఇతర బంధువులూ అతనికి ఇంటివద్ద ఘనమైన స్వాగతమిచ్చారు. తల్లి సంబరానికి అవధులు లేవు. తన చిట్టితండ్రి ఎంత ఎదిగాడో, ఎంత విద్యాధికుడయాడో అని మురిసిపోతూ ఒకటే కబుర్లు! తండ్రికి మాత్రం తనయుడే మాత్రం పాండిత్యం సంపాదించాడో తెలిసికోవాలని ఆత్రుత. వేదాంత విషయాలలో, సాహిత్య విసయాలలో క్లిష్టమైన ప్రశ్నలు వేశాడు. అతనికి శీఘ్రమే తెలిసిపోయింది తన తనయుడు వినయశీలే కాక, విజ్ఞుడుకూడానని. *(సశేషం)*

- శ్రీ పింగళి సూర్యసుందరం, రచయిత, హైదరాబాదు రమణకేంద్రంలో సీనియర్ భక్తులు, అనువాద రచయితగా సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత

# ఆత్మసాక్షాత్కార సూత్రాలు

ఆంగ్లమూలసంకలనం: శ్రీ నండూరి శ్రీ రామ మోహన్

(గత సంచిక తరువాయి) తెలుగు అనువాదం: శ్రీ దోనెపూడి వెంకయ్య

**ఆత్మ నిస్సంగము, శుద్ధము అయిన సద్వస్తువు :**

భ: ఆలోచనలకు మూలాన్ని అన్వేషించేటప్పుడు 'నేను' యొక్క అనుభవం కలుగుతుంది. కాని అది నన్ను సంతృప్తి పరచలేక పోతూంది.

మ: అవును నిజమే. 'నేను' యొక్క భావన ఒక రూపములో, బహుశా శరీరంతోటి కూడి ఉండవచ్చు.

"శుద్ధాత్మకు దేనితోనూ సంసర్గము ఉండరాదు. ఆత్మ నిస్సంగము, శుద్ధము అయిన సద్వస్తువు. దాని వెలుగులోనే, దేహము, అహంకారము మొదలయినవన్నీ ప్రకాశిస్తున్నాయి. తలపులన్నింటినీ నిశ్చలమొనర్చినట్లయితే శుద్ధచైతన్యమే మిగిలి ఉంటుంది.

**సాక్షాత్కారము సహజస్థితి - అది 'సుషుప్తి సమము'**

**సంభాషణము, 413:**

దర్శనార్థము వచ్చిన ఒక వ్యక్తి ఇలా అడిగాడు: నామ జపము చేసేటప్పుడు దానిని ఒక గంట గానీ, అంతకుమించిగానీ కొనసాగించినప్పుడు, నేను నిద్ర వంటి స్థితిలోనికి జారిపోతున్నాను. మరల స్పృహలోకిరాగానే, జపము ఆగిపోయిందని గుర్తుకు తెచ్చుకుంటాను. మరల జపం కొనసాగిస్తాను.

మ : 'నిద్ర వంటిది అనే మాట సరియైనదే. అదే సహజస్థితి. నీవు ఇప్పుడు అహంతతో కూడియున్న కారణముగా సహజస్థితిని నీ పనులకు ఆటంకము కలిగించెడి ఒకానొక దశగా నీవు భావిస్తున్నావు. అది నీ సహజస్థితి అని అనుభవగోచరము కావాలి. అంతవరకు నీవు ఆ అనుభవమును మరల మరల పొందాలి. అప్పుడు జపము మొదలైనవన్నీ నీకు బాహ్యములయినట్టివని తెలిసివస్తుంది. అయినా, అది అప్రయత్నంగా కొనసాగుతూనే ఉంటుంది. నీ ఇప్పటి సందేహానికి కారణం నీ మిథ్యా తాదాత్మ్యమే. జపము అంటే ఇతరములయిన తలంపులనన్నింటినీ వదలిపెట్టి, ఒకే ఒక తలంపుకు అంటిపెట్టుకొని ఉండటం. జపము యొక్క ప్రయోజనము అదే. అది ధ్యానమునకు దారి తీస్తుంది. ధ్యానము సాక్షాత్కారముగా పరిణమిస్తుంది.

## సాధన

**శరణాగతికీ, విచారణకూ గల పరస్పర సంబంధము**

**సంభాషణము, 462:**

భ : శరణాగతిని 'భక్తి' అని చెప్పారు. కాని శ్రీ భగవాన్ ఆత్మ విచారము వైపు మొగ్గు చూపుతారన్నది విదితమే. ఈ విధముగా ఈ శ్రోతలో సంభ్రమము ఉంది.

మ : సంపూర్ణ జ్ఞానముతో చేసినప్పుడే శరణాగతి సఫలీకృతమవుతుంది. అట్టి జ్ఞానము విచారణ ద్వారా లభిస్తుంది. అది శరణాగతిగా

పరిణమిస్తుంది.

భ : జీవాత్మను అధిగమించినప్పుడే పరమాత్మ జ్ఞానము కలుగుతుంది. అదే జ్ఞానస్థితి. ఇక శరణాగతి యొక్క ఆవశ్యకత యేముంది?

మ : నిజమే. జ్ఞానానికీ, శరణాగతికీ భేదమే లేదు. (నవ్వు)

**బుద్ధి తన నిస్సహాయతను తెలుసుకొని, తన వ్యాపారములను ఉజ్జగిస్తే, సాక్షాత్కారము సిద్ధిస్తుంది:**

**సంభాషణము, 502 :**

భ : మనస్సును స్థిరముగా సన్మార్గములో నిలుపటం ఎలా?

మ : సకల ప్రాణులకు తమ పరిసరముల యొక్క జ్ఞానము ఉన్నది. అందువలన వానిలో బుద్ధి ఉన్నట్లు ఊహించాలి. అయితే మనిషి బుద్ధికీ, జంతువుల బుద్ధికీ నడుమ వ్యత్యాసం ఉంది. ఎందు వల్లనంటే, మనిషి జగత్తును ఉన్నదానిని ఉన్నట్లు చూస్తాడు; దానికి అనుగుణంగా నడుచుకుంటాడు; అంతే కాకుండా, తన కోరికలను తీర్చుకొనేందుకు ప్రయత్నిస్తాడు; ఉన్న పరిస్థితులతో తృప్తి పడడు. తన కోరికలను తీర్చుకొనే ప్రయత్నంలో, అతడు తన దృష్టిని బహూదూర పర్యంతము విస్తరింపజేసుకుంటాడు. అయినా గాని, అతనికి సంతృప్తి అనేదే ఉండదు. అసంతృప్తితో అతడు వెనుకకు మరలి, ఆలోచించటం తర్కించటం ఆరంభిస్తాడు.

సుఖశాంతులు శాశ్వతంగా ఉండాలన్న అతని కోరికయే అతని నిజస్వరూపములోని శాశ్వతత్వమును తెలియజేస్తున్నది. అందువలన అతడు తన స్వస్వరూపమయిన ఆత్మను కనుగొని, తిరిగి పొందాలని ఆకాంక్షిస్తాడు, ప్రయత్నిస్తాడు. దానిని కనుగొంటే సమస్తాన్నీ కనుగొన్నట్లే అవుతుంది. ఇట్టి అంతరాన్వేషణమే మనిషి బుద్ధి చేత పొందదగినట్టి మార్గం. నిరంతరాభ్యాసానంతరము తాను ఒకానొక మహాశక్తి యొక్క

ప్రేరణతో పనిచేయగల్గుతున్నట్లు బుద్ధి తెలుసుకొంటుంది. ఆ శక్తిని బుద్ధి స్వయముగా చేరుకోలేదు. అందువల్ల అది ఒక దశ తరువాత తన వ్యాపారానికి స్వస్తి చెబుతుంది. అది అలా నిర్వ్యాపారముగా ఉన్నప్పుడు ఇంకా ఆ పరమశక్తి అక్కడ ఏకైకముగా మిగిలే ఉంటుంది. అదే సాక్షాత్కారము, అదే తుది మెట్టు, అదే అంతిమ ధ్యేయము. అంటే తాను ఒక పరమ శక్తిపై ఆధారపడి ఉన్నాననీ, ఆ శక్తిని చేరుకొన టానికి తాను అసమర్థుడని తెలుసుకొనుటకు బుద్ధి యొక్క ప్రయోజనం అంటే అది ధ్యేయ ప్రాప్తికి ముందు తనను తాను నశింప చేసుకోవాలన్నమాట.

సద్బుద్ధి అంటే బుద్ధి అని తన అభిప్రాయము కాదని శ్రీ జె.బి. స్పష్టం చేయటానికి ప్రయత్నించాడు. సద్బుద్ధి అంటే మేలు చేసేది, ధర్మబద్ధమయినది అని భావించి, ఎన్నుకున్న మార్గాన్ని దృఢంగా అవలంబించే బుద్ధి అని తన అభిప్రాయము చెప్పాడు. అట్టి నిశ్చల బుద్ధిని ఎలా పొందగలనని అతడు అడిగాడు.

మ : అత్యున్నతమయిన లక్ష్యాన్ని చేరుకోవాలంటే జీవత్వనాశనము అవసరము. బుద్ధి జీవభావముతో పాటే కలిసి ఉంటుంది. బుద్ధి - అది మంచిదైనా, చెడ్డదైనా - నశించినప్పుడు మాత్రమే జీవత్వము నశిస్తుంది. కనుక ఆ ప్రశ్నయే తలెత్తదు. *(సశేషం)*

- **శ్రీ దోనెపూడి వెంకయ్య, రచయిత, హైదరాబాదు**
**రమణకేంద్రంలో సీనియర్ భక్తులు**

## మనవి

రమణజ్యోతి పత్రికలో ప్రచురితమయ్యే రచనలలో వ్యక్తమయ్యే అభిప్రాయాలు కేవలం రచయితల సొంతవి మాత్రమే. పత్రిక యాజమాన్యం, సంపాదక వర్గాలకు వీటితో ఎలాంటి సంబంధం లేదు.

# భగవాన్ శ్రీరమణమహర్షి బోధనలు

- శ్రీమతి కాట్రావులపల్లి సుబ్బలక్ష్మి

## భగవాన్ బోధనలలో

**1. మనస్సు:-**

సహజంగా మనసు పూర్తి నిర్మలము, శుద్ధము, ఎలాంటి మలినాలు లేనిది. కాని గతంలోని అనుభవాలు, వాసనలు, సంస్కారాలు, అలవాట్లు దాన్ని బలహీన పరుస్తున్నాయి. నువ్వు చేసే కర్మలు అన్నింటినీ ఈశ్వరార్పితం చేయడం, కర్మలను విధులుగా నిర్వర్తించి ఎలాంటి ఫలితాలనూ ఆశించకుండా ఉండటంవంటి కర్మాచరణ వలన మనస్సు శుద్ధమై సరైన విచారణ చేయగలుగుతుంది. ప్రతివ్యక్తిలోను మనశ్శాంతి సహజంగా ఉంటుంది. అశాంతి మాత్రమే నువ్వు కల్పించుకున్నది లేదా ఊహించుకున్నది. మనసును అవగాహన చేసుకోవడం చేతనే సహజంగా ఉన్న మనశ్శాంతిని గుర్తించగలవు. మనసును అర్థం చేసుకోవాలి అనే విషయాన్ని నువ్వు ఒక బాధ్యతగా తీసుకుంటే మనసును అవగాహన చేసుకోగలవు. ఇలా మనసంటే ఏమిటో తెలుసుకునే సాధనే (ప్రయత్నమే) మనోనిగ్రహానికి సూటి అయిన మార్గం. ఏకాంతం మనసులోని సంగతి కావున నిత్య జీవితంలో జనాల మధ్యన ఉంటూ కూడా అంటే ఎన్నో వ్యాపకాలలో నిమగ్నమై ఉన్నా మనశ్శాంతితో ఉండవచ్చు. సామానును తీసివేస్తే గది ఖాళీఅయి ఎలా విశాలంగా ఉంటుందో అలా ఆలోచనలు తీసివేస్తే మనస్సు, స్వేచ్ఛగా విశాలంగా ఉండి తేజోవంతమైన శాంతితో నిండిఉంటుంది. శాంతంగా ఉన్న మనస్సుతో నువ్వు చేయవలసిన పనులను శ్రద్ధగా సక్రమంగా చేయగలుగుతావు.

మనసు సహజస్థితి మౌనంగా ఉండటమే. మనసు చలిస్తూ ఉంటే, నోరు మెదపకుండా ఉన్నందువల్ల ప్రయోజనం ఏమీ లేదు. కావలసింది మనసును, మాటను రెంటినీ నిగ్రహించగలగడం. ఏమీ ఆలోచించ కుండా కూర్చుంటే (మౌనంగా) సర్వవ్యాప్తమైన మౌనం అనే భాషలో మనిషి ఇతరులను అర్థం చేసుకుంటాడు. మౌనం ఎప్పుడూ పలుకుతూనే ఉంటుంది. మౌనమే అన్నింటికన్నా బిగ్గరగా చేసే ప్రార్థన. కొన్ని సంవత్సరాల తరబడి సంభాషించడం వలన తెలియని విషయం మౌనం వలన ఒక్క క్షణంలో తెలుస్తుంది. మానసిక వికాసం అనగా సంకుచితం కానిది, భ్రమలుపోయినది, పరిపక్వం చెందినది కావున అలాంటి మనస్సు ఎప్పుడూ ప్రశాంతంగా ఉంటూ దేనికీ పరుగులు తీయక పూర్తి నిశ్చలంగా ఉంటుంది. ఇలాంటప్పుడు మనస్సును బాహ్యప్రపంచంలోని ఒడిదుడుకులు ఏవీ ప్రభావితం చేయలేవు. తినే ఆహారం కూడా మనిషి మనస్సును ప్రభావితం చేస్తుంది. కావున, సాత్వికాహారానికి పరిమితమై ఉంటూ, మిత పరిమాణంలో ఆహారాన్ని భుజించటం ప్రవర్తనా నియమాలన్నింటిలోకి ఉత్తమమైనది.

## 2. ఆలోచనలు (తలంపులు)

ఆలోచనలు ఎన్నెన్నో రకాలుగా భయపెట్టేవిగా ఉన్నా, నిజానికి అవన్నీ పేకమేడలలాంటివి మాత్రమే. వాటికి పునాది ఏమీ లేదు. వాటిని నువ్వు నిర్లక్ష్యం చేస్తే ,పట్టించుకోకపోతే నిలుచోడానికి వాటికి ఎలాంటి కాళ్లూ లేవు. అందువల్ల నీ దృష్టిని వాటిపైనుంచి తప్పించితే అవి మాయమైపోతాయి. ఎప్పుడు ఏ పనికి ఏ ఆలోచన రావాలో అది వచ్చి పని అయిపోగానే మనసు మౌనమైపోతుంది. మౌనంగా ఉన్న మనసులోనుంచి వచ్చిన శక్తితో చేయవలసిన అన్ని పనులు, విధులు, కర్తవ్యం ఎంతో సక్రమంగా నైపుణ్యంగా జరుగుతాయి. బాహ్య విషయాలను తలంచేవాడి ఆసక్తివలన తలంపులు క్షణం కూడా

ఆగకుండా అంతం లేనివిగా పుడుతూవుంటాయి. ఈ తలంచేవాడిని పట్టుకుంటే, అంటే అన్ని ఆలోచనలను నడిపించే 'నేను' అనే ఆలోచనను పట్టుకుంటే, తక్కిన ఆలోచనలు నిన్ను ఏమాత్రం కలత చెందించవు. ఆలోచనలకు బదులు ఆలోచించే వానిమీద దృష్టి మరల్చు. ఇలాంటి సాధన ఒకటే మనసును ఆలోచనాబంధం నుండి విముక్తి పరచగలదు. ఆలోచనలచేత మనసు కలత చెందక ప్రశాంతంగా ఉండే సమయాలు కొన్ని సాధనా కాలంలో చోటుచేసుకొని చాలా ఆహ్లాదకరంగా, ఆనందదాయకంగా ఉంటాయి. తోటమాలి కాపలాగా ఉండి గమనిస్తూంటే ఏ జంతువూ తోటలోకి ఎలా ప్రవేశించదో అలానే నువ్వు మనసును గమనిస్తుంటే ఏ ఆలోచనా లోపలికి ప్రవేశించదు. ప్రతిక్షణము కడుజాగ్రత్తలో ఉంటూ ఎలాంటి ఆలోచనలు వస్తున్నాయి అని విశ్లేషణ చేసుకుంటుంటే పుడుతున్న ఆలోచనలు పుడుతునట్లుగా మాయమైపోతుంటాయి.

**3. ధ్యానము:-**

ధ్యానం కోసం కొంత కాలాన్ని కేటాయించడం వలన ఆ రోజుకు కావలసిన మనోస్థితిని క్రమబద్ధం చేసి నిలకడగా ఉంచుతుంది. నువ్వు ఏ కార్యక్రమంలో నిమగ్నమై ఉన్నప్పటికీ మానసిక శక్తి నీలో పనిచేస్తున్నట్లు తెలుసుకుంటావు. ధ్యానం అనేది 'నేను ధ్యానం చేస్తున్నాను' అనే తలంపు కూడా ఉదయించనంతటి తీవ్రంగా ఉండాలి. మనసు యొక్క బలహీనత వలన మనసు అటు ఇటు పరిగెడుతుంది. కాబట్టి ధ్యానం చేయడంవలన మనసుకి బలం పెరుగుతుంది. మనశ్శాంతి అనేది ధ్యానం వలనే కలుగుతుంది. మనసును లోపలికి మరల్చి అన్వేషణ చేసుకుంటూండనీయాలి. ధ్యానం వలన ఇంకా పరిశుద్ధమైన నిశ్చల స్థితిలో మనసు ఉండి పోతుంది. ధ్యానంలో నానా రకాలైన ఆలోచనలు లేవడం సరైనదే.

ఎందుకంటే లోపల దాగినదే బయటికి వచ్చి నాశనం అవుతుంది. ధ్యానం చేయడానికి అవసరమైన మనోబలాన్ని ఎడతెగని అభ్యాసమే చేకూరుస్తుంది. హృదయంపై దృష్టిపెట్టి ధ్యానం చేసినప్పుడు చల్లగా ఉత్సాహంగా ఉంటుంది. ధ్యానాన్ని పట్టుబట్టి మొండిగా సాగించకూడదు. ఒక్కసారే ఎక్కువకాలం చేయడం కంటే విరామంతో చేస్తూ మనసును సహజంగా మృదువుగా ఉండేటట్లు చూడాలి. ధ్యానం స్వల్పకాలమైనా గమ్యం చేరడానికి సహాయపడుతుంది. మనసును ఆత్మపైనే (ఆ ఒక్క భావం పైనే) లగ్నం చేయడం వలన ఇతర ఆలోచనలను రానివ్వకుండా చేస్తుంది. గట్టి పట్టుదలతో ధ్యానం చేయడం ద్వారా సూక్ష్మము, నిశ్చలము కావించబడినట్టి మనసులో మాత్రమే ఆత్మానందం వ్యక్తమవుతుంది.

ధ్యానం వలన ఒక్కొక్కసారి అద్భుతమైన పరిణామాలు సంభవింప వచ్చు. అనగా దేవతల దర్శనం, అతీంద్రియ శక్తులు సంప్రాప్తించడం, దివ్యదృష్టి మొదలైన అనేక సిద్ధులు లభించడం జరుగుతుంది. ఇవన్నీ 'ఆధ్యాత్మిక ప్రగతికి' నిదర్శనాలు మాత్రమే కాబట్టి అక్కడితో ఆగకుండా 'ఆత్మసాక్షాత్కారదిశ'గా ముందుకు సాగాలి. ధ్యానంలో ఆఖరి స్థితిలో కలిగే ఆనందానికి వశంకాక ఆ తరువాత స్థితి అయిన ప్రశాంతతకి వెళ్ళడం వలన అది సమాధిలో విలీనం అవుతుంది. సమాధిస్థితి సఫలం అయినపుడు మెళుకువలోనే నిద్రావస్థని కలిగించి ఆ స్థితిలో నీవు 'చైతన్యవంతుడవని' ఎఱుకను కలుగజేస్తుంది. ధ్యానం చేసుకునే టప్పుడు తాను ఆత్మసాక్షాత్కారదిశగా పురోగమిస్తున్నాను అనడానికి తార్కాణం అనవసరమైన ఆలోచనలనుండి విముక్తి కలగడమే.

### 4 వర్తమానంలోనే ఆనందం:-

వర్తమానాన్ని తీసుకుని జాగ్రత్తగా చూసుకంటే భవిష్యత్తు దాని సంగతి అది చూసుకుంటుంది. సుఖానుభవానికి వర్తమానమే

ముఖ్యం. పూర్తి శ్రద్ధ అంతా వర్తమానం పైనే ఉంచితే చాలు. అంటే ప్రస్తుత క్షణం మీద నిలపడం ముఖ్యం. భూతభవిష్యత్తులు లేవు. ఉన్నది 'వర్తమానం' ఒక్కటే. భూతభవిష్యత్తులలో నీకున్న సంబంధాన్ని తెంచుకొని వర్తమానంలో జీవించడం నేర్చుకోవాలంటే నువ్వు పూర్తిగా కడు మెళకువతో జాగరూకుడవై ఎఱుకతో ఉండాలి. ఈ సాధన వలన వర్తమానంలో ఉన్న ఆనందం పూర్తిగా అనుభవంలోకి వస్తుంది. ఇలా నువ్వు వర్తమానంలో మాత్రమే ఉంటూ దాని అందాన్ని ఆస్వాదిస్తూ ఉంటే పరమానందంగా ఉంటుంది. గతం, భవిష్యత్తు రెండింటికీ దూరంగా, అతీతంగా వస్తూవున్న ప్రతి క్షణం లోను అవిచ్ఛిన్నంగా నిరంతరం జీవిస్తుంటే అదే మహత్తరమైన 'తపస్సు'. దృష్టి అంతా ప్రస్తుత క్షణం పైనే లగ్నమయి, దేనిపైకీ ఒక్కక్షణం కూడా మరలక కేంద్రీకరింపబడి ఉంటుంది. అలాంటి చుఱుకైన జీవితంలో లేశమైనా మానసిక అలసట, బద్ధకం నీదగ్గరికి రానే రావు. *(సశేషం)*

**- శ్రీమతి కాట్రావులపల్లి సుబ్బలక్ష్మి, ఆధ్యాత్మిక రచయిత్రి**

# శ్రీ భగవాన్ పాద సన్నిధిలో (At the feet of Bhagawan)

ఆంగ్లమూలం: సుందరేశ అయ్యర్

తెలుగు అనువాదం: శ్రీ జి. శ్రీహరిరావు

శ్రీ భగవాన్ సన్నిధిలో మేము పొందిన ఆనందము కైలాసములో పరమశివుని సాన్నిధ్యంలో ప్రమథ గణాలు అనుభవించిన తన్మయత్వముతో పోల్చవచ్చును. శ్రీ భగవాన్ అంటుండేవారు, "శ్రీ శివుని నివాస స్థలము కైలాసము. ఇక అరుణాచలము సాక్షాత్తూ శివుడే. కైలాసములో యెలా వుంటుందో, మనకూ యిక్కడ అలాగే వున్నది. భక్తులు శివుని సన్నిధికి వెళ్ళి వారిని పూజించి, సేవించి, వారి నుండి వేదములు వేదాంతమూ, నిరంతరమూ నేర్చుకుంటూ

వుంటారు'' అని. ఆ విధంగా, అరుణాచల పర్వత మొదలులో వున్న ఆశ్రమమే మా కైలాసము. దేహధారి యైన అరుణాచల పరమాత్ముడే శ్రీరమణ భగవానుడు.

1933 మే నెలలో, నా పుట్టిన రోజు, స్నానమూ పూజలూ ముగించు కుని, శ్రీ భగవాన్ సన్నిధిలో, దిగులుగా కూర్చొని వున్నాను. తమిళ వృత్తములో ఒక ప్రార్థన, శ్రీ భగవాన్‌ను ఉద్దేశించి మారాముతో యిలా రాశాను, ''ఓ! భగవాన్, మీతో ముప్పై అయిదు సంవత్సరాల సహచర్యము ముగిసినది. అయిననూ, మీ నిజస్వరూపానుభవము యింతవరకూ కలగలేదు. ఈ రోజు అయినా మీ కరుణానుభవము కలిగించండి'' అని. ఇది రాసిన కాగితము శ్రీ భగవాన్‌కు అందచేసి, వారికి సాష్టాంగ నమస్కారము చేశాను.

శ్రీ భగవాన్ నన్ను కూర్చోమని చెప్పి, నా కళ్ళల్లోకి తదేకంగా చూశారు. నేనొక విధమయిన చింతాక్రాంతమయిన స్థితిలో ధ్యానము చేసుకుంటూ వుండి పోయాను. ఉన్నట్లుండి నా దేహ స్మృతి కోల్పోయాను. శ్రీ మహర్షిలో నిమగ్నమయి పోయినట్లుగా అనుభవం కలిగింది. పూర్తిగా అంతర్ముఖుండనై పోయాను. నేనెవరిని చూడాలని వుందో కోరుకోమన్నట్లు శ్రీ భగవాన్ వాణి వినిపించింది. శ్రీరామదర్శనం లభిస్తే నా జన్మ ధన్యమవుతుందని భావించాను. నాకు శ్రీరాముడంటే మహాభక్తి, వెంటనే సీతా, లక్ష్మణ, భరత, శతృఘ్ను, హనుమత్సమేతు డయిన శ్రీరామచంద్రమూర్తి దర్శన భాగ్యము కలిగింది. ఆ దివ్యానందము వర్ణనాతీతము. అలా కూర్చొండి పోయాను. నాకు తెలియకుండానే శ్రీ భగవాన్ నావైపు చూస్తూ వున్నారు. ఇలా రెండు గంటలు గడిచిపోయి వుండవచ్చును. ఆ నిశ్శబ్దంలో, తన్మయత్వంలో ఆ దర్శన భాగ్యము పూర్తి అయ్యే వరకూ అలా వుండిపోయాను.

రోమాంచితుడనై, మహదానందంతో, ఆనంద భాష్పాలతో శ్రీ భగవాన్ ముందు మోకరిల్లాను. శ్రీ భగవాన్ ప్రశ్నకు సమాధానంగా రామదర్శన మయిందని బదులిచ్చాను.

శ్రీ భగవాన్ నన్ను దక్షిణామూర్తి అష్టోత్తరం పట్టుకు రమ్మన్నారు. ఆ పుస్తకాన్ని నేనింతకు ముందు చదవలేదు. ఒక పేజీ తెరిచి నన్ను చదవమన్నారు శ్రీ భగవాన్. చివరినుండి ఐదవ నామముగా "ఓం శ్రీ యోగ పట్టాభిరామాయ నమః" అని రాయబడి వుంది. శ్రీ భగవాన్ యిలా వివరించారు, "శ్రీరాముడే దక్షిణామూర్తి. దక్షిణామూర్తియే శ్రీరాముడు. అయోధ్య యెక్కడ వుందో నీకు తెలుసా? సూర్యలోకంలో వున్నదని వేదాలు చెబుతాయి. అష్టాచక్ర నవద్వార దేవా నాం పురయోధ్యః' (తొమ్మిది ద్వారాలు, ఎనిమిది మూలలూ వుండే అయోధ్య దేవ నగరము). అరుణాచలము కూడా అష్టచక్రపురి. అరుణా చలేశ్వరుడు, సాక్షాత్తూ దక్షిణామూర్తియే కాక శ్రీరామచంద్రుడు కూడా. అయోధ్యనూ, శ్రీరామ చంద్రుడనూ చూడడానికి సూర్యలోకము వెళ్ళ వలసిన పని లేదు. వారిని యిక్కడనే, యిప్పుడే చూడవచ్చును".

ఆ విధంగా శ్రీరమణులు శ్రీరాముడి రూపంలో నాకు దర్శన మిచ్చారు. అనాదిగా చెప్పబడుతున్నట్లు, మహాత్ములు యెవ్వరికి యే రూపము ప్రీతికరమో ఆ రూపంలో దర్శనము ప్రసాదించగలరు అనే విషయము యిలా నిర్ధారించబడింది. ఈ విషయము రమణగీత 18వ అధ్యాయము 26వ శ్లోకంలో కూడా చెప్పబడి వున్నది. శ్రీకృష్ణావ తారంలో, హనుమకు భగవంతుడు రామదర్శనం కలిగింప లేదా? త్యాగరాజు స్వామి చిత్రంలో ఉన్న శ్రీరాముని దివ్యస్వరూపమే నాకు దర్శనమయిందని నేను తరువాత గ్రహించాను. నన్ను నేను త్యాగరాజు స్వామితో పోల్చుకోవడం లేదు సుమా! (సశేషం)

**శ్రీ జి. శ్రీహరిరావు,** రచయిత, హైదరాబాదు రమణకేంద్రంలో సీనియర్ భక్తులు

బాలలకోసం

# రమణ తాత

- శ్రీ పామరాజు వెంకట లావణ్య రావు

అది ఒక ఊరు. ఊర్లో ఒక స్కూలు. స్కూలులో ఒక క్లాసు. క్లాసులో ఒక సార్, కొంతమంది పిల్లలు. ఆఖరి పీరియడ్ వచ్చేసింది. పిల్లలంతా అలసిపోయి ఉన్నారు. పాఠం వినే మూడ్‌లో లేరు. సార్ వాళ్ళను ఉత్తేజపరచటానికి ఏదైనా కథ చెప్తే బాగుంటుందనుకొన్నాడు. "పిల్లలూ ఇప్పుడు మీకు ఒక కథ చెప్తా వింటారా?" అన్నాడు సార్. పిల్లలంతా ఒకే గొంతుతో "సరే సార్ చెప్పండి, వింటాం" అన్నారు. వెంటనే తన వద్ద ఉన్న రమణజ్యోతి పత్రికపై ఉండే ఫోటోను చూపించాడు.

సార్ : ఈయన తెలుసా మీకు?

ఒక విద్యార్థిని: నాకు తెలుసు సార్. అలాంటి పుస్తకం మా తాత గారి దగ్గర కూడా ఉంది. ఆ ఫోటోలోని వ్యక్తి రమణ తాత అని ఆయన చెప్పారు.

సార్: సరిగ్గా చెప్పావు. నీ పేరేంటి?

విద్యార్థిని: సరళ. రమణ తాతను గురించి చెప్పండి.

సార్: రమణ తాతను అందరూ భగవాన్ శ్రీరమణ మహర్షి అంటారు. రమణతాత స్కూలులో చదివేటప్పుడు ఆయన పేరు వెంకట్రామన్. ఆ పిల్లవానిది బంగారు చెయ్యి.

ఆటలలో ఫస్టు. ఆయన వున్న జట్టు ఆటలలో ఎప్పుడూ గెలిచేది. చదువు విషయానికొస్తే ఒక్కసారి పాఠం చదివినా, విన్నా సులభంగా గ్రహించేవాడు. తను ఆత్మ స్వరూపుడు అని తెలుసుకొని తమిళనాడులో వుండే అరుణాచలం (తిరువణ్ణామలై) చేరి జ్ఞానిగా

ఎదిగి రమణ మహర్షి అయ్యాడు. ఆయన జీవన విధానం ప్రేమ, దయ, శాంతి, క్షమ, పొదుపు మొదలైన గుణాలను పెంపొందించేవిగా వుండేది.

ఆయన చాలా పొదుపరి. ఉదాహరణకు కాగితాలను వృథా చేసేవాడు కాదు. ఏదైనా వ్రాసుకోవలసి వస్తే, న్యూస్‌పేపర్‌పై అంచు వెంబడి అచ్చు వేయబడకుండా వుండే తెల్లటి భాగాన్ని కత్తిరించి పుస్తకంగా కుట్టి వ్రాసుకునేవాడు.

వంకాయ తొడిమలను పారవేయకుండా, వాటి నారతీసి, ముక్కలుగా తరిగి ఉప్మా చేయించేవాడు. అరటిపువ్వులపై ఉండే దొప్పలను తీసి వాటితో పొడి చేయించేవాడు. కనుక పిల్లలూ మీరు కూడా కాగితాలు వృథా చేయకుండా పొదుపుగా వాడ్తారు గదూ. అప్పుడు పర్యావరణ రక్షణ కూడా జరుగుతుంది.

# రమణకేంద్రం వార్తలు

**2015 డిసెంబరు 20:** కేరళ ఆనందాశ్రమం అధిపతి స్వామి ముక్తానంద భగవాన్ రమణమహర్షి బోధనల గురించి స్లైడ్ షో తో కూడిన అనుగ్రహ భాషణం ఆంగ్లంలో చేశారు. కేంద్రం సీనియర్ భక్తులు శ్రీ పి. కేశవ రెడ్డి స్వాగత వచనాలు పలుకగా, అధ్యక్షులు శ్రీ ఎమ్. వేణుగోపాల్ వందన సమర్పణ చేశారు. ఉపాధ్యక్షులు శ్రీ పి. రాఘవేంద్ర స్వామీజీకి ఫలాలను సమర్పించారు. అంతకు ముందు శ్రీ నండూరి శ్రీరామమోహన్ ఆంగ్ల మూలానికి తెలుగు అనువాదం ''ఆత్మ సాక్షాత్కార సూత్రాలు'' (తెలుగుసేత శ్రీ దోనెపూడి వెంకయ్య, శ్రీ పింగళి సూర్యసుందరం) అనే కేంద్ర ప్రచురణను కేంద్రం మూల భక్తులు శ్రీ ఎ.వి. రమణయ్య ఆవిష్కరించారు. కేంద్రం అధ్యక్షులు

శ్రీ ఎమ్. వేణుగోపాల్, సీనియర్ భక్తులు శ్రీ నండూరి శ్రీ రామమోహన్, శ్రీ కృత్తివాసన్ గ్రంథ ప్రాశస్త్యాన్ని వివరించారు.

**2015 డిసెంబరు 27:** భగవాన్ 136వ జయంతి కేంద్రంలో అత్యంత వైభవంగా విశేష భక్తజన సమక్షంలో జరిగింది. కేంద్రం సీనియర్ భక్తులు శ్రీమతి ధారేశ్వరి, సర్వశ్రీ నండూరి శ్రీరామమోహన్, తాడిమేటి సత్యనారాయణ, పి. వెంకటేశ్వర్లు, గిద్దలూరి కృష్ణమూర్తి, పింగళి సూర్య సుందరం రమణజ్యోతి తెలుగు సంపాదకులు శ్రీ ఎస్.వి. రాజేశ్వర్ తెలుగులోను, రమణజ్యోతి ఆంగ్ల సంపాదకులు శ్రీ వి. కృత్తివాసన్ ఆంగ్లంలోను ప్రసంగించారు. కార్యక్రమం చివరలో నూతనంగా రూపుదిద్దుకొని 2016 జనవరి నుంచి వెలుగుచూడబోతున్న రమణజ్యోతి మాసపత్రిక ప్రతులను పత్రిక ప్రచురణ కర్త శ్రీ పి. కేశవ రెడ్డి ఆవిష్కరించారు. కేంద్రం అధ్యక్షులు శ్రీ ఎమ్. వేణుగోపాల్ పత్రిక నూతన ఆవిర్భావానికి కృషి చేసిన వారందరినీ అభినందించారు. రమణ భక్తులు శ్రీ రాజారావు, కుమారి రసజ్ఞల రమణ భక్తి గీతాలాప నలతో కార్యక్రమం ముగిసింది. అనంతరం భోజనప్రసాద వితరణ జరిగింది. పై కార్యక్రమాలనన్నింటినీ నేర్పుగా, వైభవంగా నిర్వహించిన రమణ కేంద్రం కార్యవర్గ సభ్యులందరికి, నిర్వహణకు తోడ్పడిన, స్వచ్ఛంద రమణసేవకులకు, పాల్గొన్న భక్తగణానికి, రమణజ్యోతి కృతజ్ఞతలు, అభినందనలు తెలుపుతోంది. భగవాన్ ఆశీస్సులు అందరికీ ఉండుగాక!

## ఫిబ్రవరి 2016 లో శ్రీ రమణకేంద్రంలో కార్యక్రమాలు

సత్సంగం: ప్రతి ఆదివారం ఉ॥ 9.00 నుండి 10.45 వరకు

19 శుక్రవారం: పునర్వసు

21 ఆదివారం: మూడవ ఆదివారం - మౌనం

# శ్రీ రమణకేంద్రం ప్రచురణలు

| S.No. | Title | Author |
|---|---|---|
| | **తెలుగు** | |
| 1. | నీ సహజ స్థితిలో ఉండు | పింగళి సూర్యసుందరం |
| 2. | శ్రీరమణీయం | పింగళి సూర్యసుందరం |
| 3. | శ్రీరమణమహర్షితో ముఖాముఖి | మూలం: ప్రొ॥ లక్ష్మీ నారాయణ్ అనువాదం: పింగళి సూర్యసుందరం |
| 4. | అరుణాచల అక్షరమణమాల | మూలం: డా॥కె. సుబ్రమణియన్ అనువాదం: పింగళి సూర్యసుందరం |
| 5. | తిరువాచకం | తమిళమూలం: మాణిక్య వాచకర్ అనువాదం:తాడిమేటి సత్యనారాయణ |
| 6. | స్వీయకథలతో భగవాన్ జీవిత చరిత్ర | ముదిగొండ వీరభద్రయ్య |
| 7. | భగవాన్ శ్రీరమణుల దివ్య జ్ఞాన పారిజాతాలు | ముదిగొండ వీరభద్రయ్య |
| 8. | రమణ సన్నిధి ముఱై | తమిళమూలం: మురగనార్ అనువాదం:తాడిమేటి సత్యనారాయణ |
| 9. | మహాయోగము | పింగళి సూర్యసుందరం |
| 10. | ఆత్మసాక్షాత్కార సూత్రాలు | నండూరి శ్రీరామమోహన్ |
| | **English** | |
| 11. | Pointers to Self Realization | Nanduri Sri Ramamohan |
| 12. | Face to face with Ramana Maharshi | Prof. Lakshmi Narain |

# THE WOMEN IN BHAGAVAN'S KITCHEN

Vimal Balasubrahmanyan

The first time I read about the women who worked with Bhagavan in the kitchen was in *Ramana Smriti*, way back in 1989. At that stage I had only read K.Swaminathan's biography of Bhagavan and, perhaps, *Talks*. I had visited Ramanashram once and was still a 'tentative' devotee.

I liked the fact that Bhagavan did tasks like cutting vegetables and grinding chutney. It delighted my feminist heart and assured me that I could follow Bhagavan while being true to my belief in gender equality. I came across the women in the kitchen again when I read *Unforgettable Memories,* compiled by A.R. Natarajan. I was fascinated to know that the kitchen helpers had been interviewed by the well-known Telugu writer, Chalam. It was in 2005, that I chanced upon detailed extracts translated from Chalam's book about the women who had worked in Bhagavan's kitchen in the 1930s, and who recalled their experiences with so much freshness years later in the 1950s when they were interviewed. These accounts give us a vivid picture of Bhagavan's kitchen *leela.*

The kitchen workers don't figure in any of the biographies though Bhagavan is described as doing humble kitchen tasks and other ashram jobs to illustrate the simplicity of his life. As I see it, the women in Bhagavan's kitchen are important devotees through whom Bhagavan gives us many important teachings. The relevance of these teachings goes beyond the kitchen, they are applicable in all spheres of our life. I admire these women. They were *sadhakas* constrained by a social, cultural and economic milieu in which even coming to visit

Bhagavan was difficult. To live in his presence and receive his teachings may have been beyond their wildest dreams. It became possible only because they could cook, the ashram needed volunteer cooks and, most important, because Bhagavan chose to cook *with* them. 'With' is the operative word here. From their narratives it is clear that Bhagavan transformed the kitchen for them into a Vedanta school.

Before listing the teachings in the kitchen, it would be helpful to recall the circumstances in which they were imparted. In the 1920s and 30s, kitchen work was done by volunteers, women and men. Only Brahmins did the cooking. The available translated extracts from Chalam's book give us the stories of Shantammal, Sampoornammal, Subbalakshmammal and Lokamma. There's mention also of a Thenamma and a Venuamma. There may be others whose stories we don't know. The men who helped in the kitchen also did other ashram tasks. For the moment let's just look at the women. The photographs show that they were Brahmin widows, shaven headed, wearing white. Like other ashram volunteers they could have their food at the ashram, but there was no arrangement for them to stay the night and they would therefore leave after the evening meal. It is not clear what they did for accommodation in Tiruvannamalai town, but they seem to have managed. They would walk to the ashram every morning at dawn.

Before they left, Bhagavan would check with them what ingredients had to go into the next day's meal. Coming early they would find that Bhagavan and the male helpers had cut the vegetables, soaked the dals, ground the chutney. Raja Iyer says that making idlis was his task. We get a picture of team work, no 'high' or 'low' jobs in Bhagavan's kitchen, everyone doing

whatever needed to be done. Ashram workers were expected to stick to their jobs and not sit in Bhagavan's presence in the Hall until their tasks were done. The men could commune with Bhagavan in the hours after dinner and listen to his teachings before going to sleep.

The women were able to experience the presence of Bhagavan only because he worked alongside them in the kitchen. It's important to remember that these women did not come merely to earn their food by working as volunteers. Nor did they come thinking they could earn *'punya'* by rendering 'service'. Like everyone else, they came to Bhagavan seeking solace, knowledge, upadesa, and peace. My impression is that they did not have the means to live independently in the town, as sadhakas, like many other women devotees—Nagamma, Echchamal, Mudaliar Paati, Kanakkammal, Mrs. Talyarkhan, Rhoda McIver, and others including some foreign women. It was the availability of kitchen work and their ability to cook that made it possible for them to live in Bhagavan's presence.

We learn that Shantammal had difficulty in raising the train fare from her native Ramanathapuram to Tiruvannamalai. Lokamma's relatives would not 'allow' her to make the trip. Our knowledge of social and cultural history tells us that life at 'home' could not have been much of a picnic for these women. But their narratives tell us that they found not just a home but a haven living near Bhagavan. And, incidentally, doing the same cooking which they would have had to do in so-called 'home'. Except that there it was tedious, here it was bliss.

The irony is that the very circumstances – widowhood, economic dependence—that made life with the family and community oppressive proved to be the trigger enabling them to

live in Bhagavan's presence. One feels incredibly moved to hear Lokamma saying (when she eventually gets 'permission' to visit Bhagavan and stay a week at the ashram): 'Bhagavan, I have no-one to call my own but you.'

And Chalam is the person to thank for bringing these narratives to light. I doubt if any of these women would have themselves written their experiences in such graphic detail. Did they even have an inkling that each of them had a story waiting to be told? Chalam has ensured that this goldmine did not remain undiscovered. *(To be continued)*

* * *

## What is the need for Learning?

Asked if Sri Bhagavan had read "Kamba Ramayana", Bhagavan said, "No. I have not read anything. All my learning is limited to what I learnt before my 14th year. Since then, I have had no inclination to read or learn. People wonder how I speak of Bhagavad Gita, etc. It is due to hearsay. I have not read Gita, nor waded through commentaries for its meaning.

When I hear a *sloka* (verse) I think that its meaning is clear and I say it. That is all and nothing more. Similarly with my other quotations. They come out naturally. I realise that the Truth is beyond speech and intellect. Why then should I project

the mind to read, understand and repeat stanzas, etc.? Their purpose is to know the Truth. The purpose having been gained, there is no use engaging in studies."

Sri Bhagavan continued, "Probably, all my studies were finished in past births and I was surfeit. There is therefore no *samskara* operating now in that direction."

(Talks with Sri Ramana Maharshi: Talk No. 418)

# ANANYA BHAKTHI

V. Krithivasan

The term *Ananya Bhakthi* is used very often by followers of *Bhakthi marga* to denote an excellent form of *Bhakthi. Anya* means 'other' and *Ananya* means 'no other'. It is generally understood as devotion for the chosen god and to 'no other'. Without any distraction, one worships only one's own god and so this form of *Bhakthi* is considered as excellent.

Sri Bhagavan views *Ananya Bhakthi* totally differently. As far as he is concerned, the entity that qualifies to be called as the 'other' is only the ego, being an illusory thing. *Ananya* then is denial of a separate existence for the ego; it is refusal to accord an independent reality to the ego. The verse 8 of Upadesa Saram says, " Rather than *Anya Bhava* (or *Bheda Bhava)*, *Ananya Bhava* which is practiced with the conviction 'He is I (*Soham)*' is indeed best among all forms of meditation."

The implication of this verse is, "He is all that exists; me, the individual self, cannot exist apart from Him". As long as the *Bhaktha* subscribes to the idea of a God separate from himself, he remains separated from the highest Reality which is verily his own true nature.

This highest form of *Bhakthi* is revealed in Sri Bhagavan's outpouring of Love for Arunachala. In the third verse of *Padhigam* he says, using the *Ninda Stuti* style (the form of poetry which is praise couched as blame), "Drawing me with the cords of Your grace, although I had not even dimly thought of You, You did decide to kill me outright. How then has one so weak as I offended You that You have left the task unfinished? Why do You torture me thus, keeping me suspended between life and death? Oh Arunachala! **Fulfil Your wish, and long survive me all alone, Oh Lord!"**

Here, 'killing' refers to destruction of the ego. Arunachala, out of his abundant Grace, decides to destroy the ego of Venkatraman, whereby, only He remains in the end. The great Impersonal Being that we know as Bhagavan Ramana is Arunachala Himself, acting through him. This is the result of *Ananya Bhakthi.* One sees the fragrance of *Ananya Bhakthi* in many verses in *Akshara Mana Malai:*

***Arunachala! You do root out the ego of those who dwell on their identity with You, Oh Arunachala! (1)***

***Blazoned as the devourer of Your votaries, how can I survive having embraced You, Oh Arunachala? (24)***

***I came to feed on You but You have fed on me; now there is peace, Oh Arunachala! (28)***

***Reveal Yourself! You only are Reality, Oh Arunachala! (43)***

***When I took shelter under You as my One God, You did destroy me altogether, Oh Arunachala! (48)***

***Unite with me to destroy (our separate identities as) You and me, and bless me with the state of ever vibrant joy, Oh Arunachala! (56)***

***Have You not bartered cunningly Yourself for me (for my individuality is lost)? Oh, You are death to me, Oh Arunachala! (62)***

***The moment You did welcome me, did enter into me and grant me Thy divine life, I lost my individuality, Oh Arunachala! (95)***

***As snow in water, let me melt as love in You, Who are love itself, Oh Arunachala! (101)***

The following incident narrated by Annamalai Swami illustrates the point being made about *Ananya Bhakthi.* This took place after more than ten years that Annamalai Swami

spent with Sri Bhagavan in the Ashram, engaged in various construction activities. When Sri Bhagavan felt that it was time Annamalai Swami undertook serious *sadhana*, this is what happened. Annamalai Swami says,

"Whenever I visited Bhagavan, he would always talk to me with a lot of love and affection. Unfortunately, as I was soon to discover, this period of my life was drawing to a close. One day, when I entered the hall, Bhagavan covered his head and face with a dhoti and refused to look at me. This was very unusual. He normally greeted me with friendly words. He behaved in exactly the same way on the two nights that followed. On the third day I asked him, "Why is Bhagavan covering his face like a Muslim woman every time I come into the hall? Does this mean that I should not come here anymore?"

Bhagavan replied, rather cryptically, "I am just minding my business. Why are you talking to me?" I took this to be an indication that Bhagavan did not want me to come to see him anymore. I walked out of the hall and stood under a tree. After some time Bhagavan called me back into the hall. I noticed there was no else there at the time. "Are you an atheist who has no belief in God?" asked Bhagavan. I was too puzzled to make a reply.

"If one has no faith in God," Bhagavan eventually continued, "one will commit a lot of sins and be miserable. But you, you are a mature devotee. When the mind has attained maturity, **in that mature state, if one thinks that one is separate from God, one will fall into the same state as an atheist who has no belief in God.** You are a mature *sadhaka.* It is not necessary for you to come here anymore. Stay in Palakkothu and do your meditation there. Try to efface the notion that you are different from God."

I left the Ashram and never went back again. Although my room is only about 200 metres from the Ashram, I have not visited the Ashram even once after that fateful day in the 1940s. Bhagavan had once told me, 'Do not cling to the form of the Guru, for this will perish; do not cling to his feet for his attendants will stop you. The true Bhagavan resides in your Heart as your own Self. This is who I truly am.'" *(This is from David Godman's excellent book on Annamalai Swami, 'Living by the Words of Bhagavan')*

In the words of Arthur Osborne, 'It is not a question of whether there can be a God apart from you; rather, **it is a question of whether there can be a 'you' apart from God.'**

* * *

## On Giving up the 'I'……

Devotee: If 'I' also be an illusion, who then casts off the illusion?

Maharshi: The 'I' casts off the illusion of 'I' and yet remains as 'I'. Such is the paradox of Self-Realisation. The realised do not see any contradiction in it. Take the case of bhakti - I approach Iswara and pray to be absorbed in Him. I then surrender myself in faith and by concentration. What remains afterwards? In place of the original 'I', perfect self-surrender leaves a residuum of God in which the 'I' is lost. This is the highest form of devotion -*parabhakti*, *prapatti*, surrender or the height of *vairagya*. You give up this and that of 'my' possessions. If you give up 'I' and 'Mine' instead, all are given up at a stroke. The very seed of possession is lost. Thus the evil is nipped in the bud or crushed in the germ itself.

(Talks with Sri Ramana Maharshi: Talk No. 28)

# HEMALEKHA, THE SAINTLY PRINCESS

*'Tripura Rahasya'* is one of the greatest works of ancient India that expounds *Advaita Vedanta*. Sri Bhagavan would often quote from it to emphasise a point. This Sanskrit work is composed as a dialogue between sage Dattatreya and Parasurama. It begins with an exhortation from Dattatreya that *Atma Vichara* is the only way to attain the highest good. If once *Vichara* takes root, the highest good has been reached in this life for all practical purposes. He further adds that association with the wise, *Satsang,* must precede *Vichara.* To illustrate this point, he narrates the story of Hemalekha. Through association with this young lady saint, her husband and later through him, all his family members and the citizens and people of all classes in his land, became realized beings. It is interesting to see Hemachuda progressing gradually through the stages of *Satsang, Vairagya,* Faith-Grace-and Effort, *Atma Vichara,* Self-absorption and finally *Jivan Mukthi,* all in a life-time.

**Satsang**

There was once a prince by name Hemachuda. During a hunting expedition in a forest, he met a charming maiden of extraordinary beauty by name Hemalekha. Hemachuda fell hopelessly in love with her at first sight. With the permission of her foster father, he married her and returned with her to his capital. The loving couple passed a very happy honeymoon in a number of mansions and resorts. Many days passed and the prince noticed that his young wife was not as amorous as himself. Though she was essentially happy, she was not interested in seeking pleasure or enjoying it. She seemed to live in a world of her own, quite indifferent to whatever happened around her. The prince pressed her to reveal her state of mind.

Hemalekha smiled gently and said, "O prince! It is not that I do not love you. I am trying to find what the greatest joy in life

is; a joy that never becomes distasteful. If you notice carefully, possession of any kind is not constant in its capacity to please one always. Even the king of the land is full of worries all the time, despite his power over his land and his subjects, and the riches and resources available at his disposal. No one seems to possess everything that is sufficient for lasting happiness.

"That cannot be happiness which is tinged with misery. Misery is of two kinds; that caused by the body and the other by the mind. Mental suffering is far worse than physical pain. The whole world seems afflicted with suffering and distraction of the mind. If you analyse, you will see that desire is the cause for mental suffering. Respite gained by the fulfillment of one desire cannot be happiness because, there is another waiting to take its place. Desires push you into endless actions.

"You consider me beautiful and derive pleasure out of my beauty. The beauty that you perceive in me is only the reflection of the subtle concept already in your mind. The mind draws an image of something beautiful in conformity with its own repeated conceptions. The repeatedly drawn image becomes clearer and clearer till it appears solidly as an object. An attraction springs up in mind by constant mental association. The mind becomes restless and stirs up the senses and seeks fulfillment of its desires in the object. Oft- repeated mental pictures is the reason for infatuation. The idea of beauty lies in one's own desire innate in the mind. One whose mind is composed is not swayed by desires."

Hemachuda was astounded to receive this reply from his beautiful wife. Hemalekha continued, "My dear, consider the bodily attraction between man and woman. Shaped of fat and flesh, filled with blood, covered by skin, ribbed by bones, covered with hair, containing bile and phlegm, a pitcher for faeces and urine, generated from semen and ova and born from the womb,

such is the body! Just think of it! How can anyone find delight in this?"

### Vairagya

Hemachuda was fascinated by the logic of his wife's forceful words. As he thought more and more about Hemalekha's words, he started developing a distaste for earthly pleasures. He discussed again and again with his wife about the nature of sensory pleasures and their inability to produce lasting fulfillment. A sense of detachment or Vairagya started developing in prince Hemachuda.

Enjoyments ceased to interest him, but the force of habit still remained with him. He was therefore unable to enjoy himself or desist all of a sudden. He became repentant when he fell a prey to his old habits. His mind was swinging like a pendulum between the old habits and the wisdom gained from his wife. He became melancholic.

Hemalekha became aware of the change in him and asked him one day why he had lost his old cheer. He told his wife, "Hemalekha, what you told me on the last occasion has barred all means of pleasure for me. I find nothing that can make me happy, just as a man who is awaiting his execution feels." Hemalekha was pleased to hear this. She felt it was a good symptom and saw that Grace of the Lord was working in him.

### Faith, effort and grace

Hemalekha decided to impart further knowledge to Hemachuda. She told him that developing faith in the words of the wise, was a very important factor in achieving the Supreme goal. She told him, "People will not gain anything, either during their lifetime or after death, by endless discussions or blind acceptance. Of the two however, there is hope for the latter but none for the former. Beware of intellectual gymnastics parading as logic." Hemachuda asked his wife, "My dear! You say that

faith bestows the highest good. But on what should I place my faith?"

Hemalekha answered, "O Prince! That is best which does not yoke you again to suffering. Whatever has the impress of misery cannot be good. Discriminating zeal is what is needed in assessing the right path. You will be quickly benefited if you turn away from dry, ruinous logic and engage in purposeful discussions. Be guided by the experience of the wise, accompanied by zeal and constant efforts. More than anything else, the Lord's Grace is needed. Without it, one cannot overcome the delusion caused by the mind. Therefore worship the Primal Cause of the universe as the starting point. Be devoted to Him. He will soon enable you to succeed in your attempts to destroy the illusion. Surrender yourself directly and unhesitatingly to Him. He will ordain the best for you and you need not ask for it. Of all methods of approach to God, loving dedication to Him is the best and surest in its results. He is the Transcendent Being, formless, and out of Grace to His devotees, He assumes a form. Therefore, be wise and worship the one pure, unblemished Transcendence. If unable to comprehend this state, one may worship Him with a concrete form."

Hemachuda, on hearing the truth about the need for God's Grace in his quest for supreme knowledge, took to worshipping Him with intense devotion. By and by, the Supreme Being's Grace descended on him. He became totally indifferent to pleasure because his mind was entirely absorbed in the practical investigation of the Truth. Once more Hemachuda sought his wife for further guidance to reach the state she was enjoying. Hemalekha was pleased to see the prince in a calm frame of mind. She decided to take him to the next level in his quest. She started instructing him about the greatest path to *Moksha*, namely ***Atma Vichara.*** (From Tripura Rahasya, a publication of Sri Ramanashram) *(To be continued)*

## SHAPER SHAPED

In days gone by I used to be
A potter who would feel
His fingers mould the yielding clay
To patterns on his wheel;
But now, through wisdom lately won,
That pride has gone away,
I have ceased to be the potter
And have learned to be the clay.

In other days I used to be
A poet through whose pen
Innumerable songs would come
To win the hearts of men;
But now, through new-got knowledge
Which I hadn't had so long,
I have ceased to be the poet
And have learned to be the song.

I was a fashioner of swords,
In days that now are gone,
Which on a hundred battle-fields
Glittered and gleamed and shone;
But now I am brimming with
The silence of the Lord,
I have ceased to be sword-maker
And have learned to be the sword.

In by-gone days I used to be
A dreamer who would hurl
On every side an insolence
Of emerald and pearl.
But now I am kneeling
At the feet of the Supreme
I have ceased to be the dreamer
And have learned to be the dream.-

- Harindranath Chattopadhyaya
(Renowned Poet -Devotee of Bhagavan)

* * *

## UPADESAM

Desur Akhilandammal came to Tiruvannamalai to have darshan of Bhagavan. It was a full moon day. As per custom, Bhagavan had his head shaved on that day. One of the devotees came to Akhilandammal and told her, "Now Bhagavan will have his bath after the shaving of his head. Then he will come and sit down in the hall. You go and ask him to give you some *upadesam.* Today is a very good day for obtaining *upadesam* from one's guru. He will surely give you *upadesam* if you ask him."

Akhilandammal did not know anything about such customs and practices. She went to Bhagavan and in all innocence, she stretched out her arms and asked, "Please give me *upadesam*, Bhagavan." Bhagavan looked at her kindly and asked, "What do you want to know?"

She just stared at him speechlessly. Then Bhagavan softly said, **"Always hold on to your Self."**

(From Ramana Thiruvilayadal Thirattu, Sri Ramanashram Publication)

## AN UNEXPECTED GLIMPSE INTO REALITY

A devotee had an extra-ordinary experience while sitting in Bhagavan's presence. He was granted a taste of Bhagavan's exalted state briefly, which left him overwhelmed. Wanting to remain anonymous he says,

"I felt a pull in the region of the heart, similar to what I felt two days previously but much stronger in intensity. My mind was completely arrested and stilled, but I was wide awake. Suddenly, without any break in my consciousness, the "I" flashed forth! It was self-awareness, pure and simple, steady, unbroken and intensely bright, as much brighter than ordinary consciousness as is sunlight brighter than the dim light of a lamp. In ordinary consciousness the "I"-sense dimly remains in the back ground, as a matter of inference or intuition, the whole of the consciousness being occupied by the object. Here, "I" came to the foreground, occupied, or rather became, the whole consciousness and intensely existed as pure consciousness, displacing all objects. I was, but I was neither the subject nor the object of this consciousness. I WAS this consciousness, which alone existed. There were no objects. The world was not, neither the body nor the mind; no thought, no motion; time also ceased to exist. I alone existed and that I was consciousness itself, self- luminous and alone, without a second....

Suddenly, and again without any break in my consciousness, I was brought back to my normal, ordinary consciousness. A great miracle had been performed in broad daylight in the presence of so many people, without their knowing it. No argument of the greatest philosophers and scientists of the world will now make me doubt the possibility of experiencing the "I" in its pure state or pure consciousness, without any subject object relationship.

Of course, I myself had not the least inkling of such a state even a second earlier, and I never expected to get such an experience. I, an insignificant creature, wallowing in the mud of mundane existence, and without any *sadhana,* being granted this supreme experience! An experience which is rarely obtained even by great Yogis after austerest spiritual practices strenuously performed for ages together. Such is the wonder of His Grace! Immeasurable and unfathomable Grace! Truly has it been said "Unasked Thou givest, this is Thy imperishable fame."

(Source Golden Jubilee Souvenir, the last article)

* * *

**Among all means of liberation, Bhakthi is supreme. To seek earnestly to know one's real nature – this is said to be Bhakthi**

– Viveka Chudamani- V 31

* * *

---

**Life Subscription (15 years): Rs.500/- Annual Subscription: Rs.50/-** (Cash/M.O./ D.D./Cheque only), favouring **Sri Ramana Kendram, Hyderabad.** Add Rs.15/- for outstation cheques. Outside India **U.S.$125. (Life) U.S. $ 10 (Annual).**
Donations in favour of Sri Ramana Kendram, Hyderabad are exempt (50%) from Income Tax under Section 80G.

Address of Sri Ramanasramam: Tiruvannamalai, Tamilnadu-606 603.
Ph.04175-237200, Office No.: 04175-236624
email: ashram@sriramanamaharshi.org
For Accommodation: email: stay@gururamana.org
Mobile: 09244937292, website: www.sriramanamaharshi.org

Printed and Published by **Sri P. Keshava Reddy** on behalf of **Sri Ramana Kendram** and printed at Reddy Printers, 1-9-809, Adikmet, Hyderabad - 500 044 and published from **Sri Ramana Kendram** at 2-2-1109/A, Batakammakunta, Hyderabad - 500 013, Editor (Telugu) : **Sri S.V. Rajeswar** and Editor (English) **Sri V. Krithivasan**

# శ్రీ రమణ జ్యోతి

మార్చి 2016

ఈ సంచికలో ...

# Sri Ramana Jyothi

March 2016

IN THIS ISSUE ...


| | | | |
|---|---|---|---|
| 1. | సంపాదకీయం | | 2 |
| 2. | త్యాగే నైకే అమృతత్వమానసుః | తాడిమేటి సత్యనారాయణ | 4 |
| 3. | రమణతత్త్వం | జి.వి. రామకృష్ణ మూర్తి | 6 |
| 4. | శ్రీ శంకరాచార్య - కాలడిలో శంకరుని జననం | పింగళి సూర్యసుందరం | 11 |
| 5. | ఆత్మసాక్షాత్కార సూత్రాలు | దోనెపూడి వెంకయ్య | 14 |
| 6. | భగవాన్ శ్రీరమణమహర్షి బోధనలు... | శ్రీమతి కాట్రావులపల్లి సుబ్బలక్ష్మి | 17 |
| 7. | శ్రీరమణ-కుచేలోపాఖ్యానం | పి. వెంకటేశ్వర్లు | 22 |
| 8. | శ్రీ భగవాన్ పాద సన్నిధిలో | జి. శ్రీహరిరావు | 25 |
| 9. | రమణకేంద్రం వార్తలు | | 28 |
| 10. | రమణ తాత-2 | పామరాజు వెంకట లావణ్య రావు | 30 |
| 11. | **The women in Bhagavan's Kitchen....** | Vimal Balasubrahmanyan | 33 |
| 12. | **Ananya Bhakthi** | V. Krithivasan | 37 |
| 13. | **Hemalekha, the saintly princess** | | 41 |
| 14. | **Shaper Shaped** | .... | 45 |
| 15. | **An unexpected glimpse into reality** | .... | 47 |


శ్రీ రమణజ్యోతి వ్యవస్థాపకులు : కీ॥శే॥ డా॥ కె. సుబ్రమణియన్
(వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీరమణకేంద్రం)


Editor (Telugu): **S.V. Rajeswar,** Editor (English): **V. Krithivasan,** Editorial Board: **N.S. Ramamohan, P.V. Lavanya Rao, Smt. Sneha Choudhury, Smt. K. Subbalakshmi**

# సంపాదకీయం

ప్రతి ఒక్క వ్యక్తి తనకైతాను 'అంతరాన్వేషణ' చేసి ఆత్మను ('నేను'ను) అనుభవంలోకి తెచ్చుకోవాలని, సమస్త చరాచర జగత్తు యందు ఆత్మగా ప్రకాశిస్తున్నది 'తానే' అనే ఎఱుకను కలిగి ఉండేలా శ్రీ భగవాన్ సులువైన రీతిలో 'ఆత్మవిచారణ అభ్యాసం' ద్వారా స్పష్టం చేశారు. ఈ విషయాన్నే శ్రీ కృష్ణ పరమాత్మ భగవద్గీతలో

**అహమాత్మ గుడాకేశ సర్వభూతాశయ స్థితః ।**
**అహమాదిశ్చ మధ్యం చ భూతానామంత ఏవ చ ॥**

(భ.గీ. అ. 10, శ్లో. 20)

"ఓ అర్జునా! సమస్త ప్రాణుల హృదయముల యందున్న ఆత్మను నేనే. సకల భూతముల (ప్రాణుల) ఆదియు, మధ్య స్థితియు, అంతము నేనే. అనగా ప్రాణుల యొక్క సృష్టి, స్థితి, లయములకు కారణము నేనే" అని కృష్ణపరమాత్మ తెలియజేసెను.

భగవాన్ తన భౌతిక జీవితంలో మానవులు, జంతువులు, వృక్షములే కాక అనగా సమస్త జీవకోటిపైననే గాక జడపదార్థముల పై కూడా తన అవ్యాజమైన అనురాగాన్ని కురిపించేవారు. దీనిని వర్ణింపనలవి కాదు. మచ్చుకకు 2 చిన్న ఉదాహరణలను గమనిద్దాం:-

ఒకమారు ఒక భక్తుడు కొబ్బరికాయలు దించడానికి ఇనుప కొక్కెముతో చెట్టును కొట్టుచుండెను. అదే సమయంలో ఆ ప్రక్కనే పోవుచున్న శ్రీ భగవాన్ "చెట్టు ఎక్కి కాయలు దించు. గాయము అయ్యేట్లు చెట్టును కొట్టకు" అని చెప్పారు. అతను వినక చెట్టును అదే విధంగా కొడుతుండడంతో ఆ పరికరం చేయిజారి అతనికి గాయమైంది. అప్పుడే తిరిగి వచ్చుచున్న శ్రీ భగవాన్ "చూశావా!

చెపితే విన్నావా? దానిని (చెట్టు) బాధిస్తే అది తిరిగి కొట్టదా'' అని అన్నారు.

మరొకమారు 'పిగ్గాట్ సతి' శ్రీ భగవాన్‌ని చూడడానికి వచ్చినప్పుడు ''మొక్కలకి ప్రాణం ఉంటుంది కదా'' అని అంటే వెంటనే శ్రీ భగవాన్ ''నీవు కూర్చున్న రాతికి మాత్రం ప్రాణం లేదా?'' అని ప్రశ్నించారు.

ఆయన దగ్గరికి వచ్చిన క్రూరమృగములు, క్రూరసర్పములతో సహా అనగా జీవకోటినంతటినీ ప్రేమతో ఆదరించి కరుణతో పలకరించేవారు.

పై విధంగా భగవాన్ తన జీవితంలో ప్రవర్తించి మనకు నేర్పదలచినది సర్వమానవుల సహృదయత మాత్రమే కాక, సర్వజీవులతోను, సమస్త సృష్టితోను సమభావంతో జీవించమని తెలియజేశారు.

అంతటా ఉన్నది ఒక్క ఆత్మయే అని ఎఱుక కలిగినప్పుడు తేడాలెందుకు కనిపిస్తాయి? ఇలా అనిపించనప్పుడు, మనం ఇతరులతో సమభావంతో ప్రవర్తించినప్పుడు పరస్పర బేధాలే పొడచూపవు. అసలు అలాంటి వాటికి ఆస్కారమే ఉండదు. అప్పుడు మన సహజ స్థితియైన ఆనందము, తద్వారా శాంతి నెలకొంటుంది. అట్టి ఆనందమయ వాతావరణంలో మనం జీవించి, జ్ఞానమార్గంలోకి ప్రవేశించి, సాధన ద్వారా ప్రతి వ్యక్తి తన్నుతాను (ఆత్మస్వరూపునిగా) తెలుసుకోవాలని శ్రీ భగవాన్ తన జీవనశైలిలో బోధించారు.

భగవాన్ భౌతిక దేహంతో ఉన్న కాలంలో మనం జీవించలేదని బాధ తెలియకుండా ఇప్పటి మన శ్రీరమణ కేంద్ర వ్యవస్థాపకులైన 'కే.యస్.గారు' భగవాన్ తత్త్వాన్ని ఆచరణలో పెట్టడమే కాక మనందరి 'సాధనకు' కారకులయినారు. ఈ కేంద్రంలో మనందరమూ కె.యస్. గారి దీవెనలద్వారా 'భగవాన్ సారాన్ని' ఆచరణలో పెట్టడానికి ప్రయత్నిద్దాం.

# త్యాగేనైకే అమృతత్వమానసుః

ఆంగ్ల మూలం: డా॥ కే.యస్. గారి 29వ ప్రవచనం

*(గత సంచిక తరువాయి)* **తెలుగు అనువాదం: తాడిమేటి సత్యనారాయణ**

బహుదూర ప్రాంతాల నుండి ప్రయాణ ప్రయాసలకు ఓర్చి వచ్చినా, చివరకు దైవ దర్శన సమయంలో భక్తుల నేత్రాలు మూతబడతాయి. విచిత్రం! కారణం, దైవాన్ని బాహ్యంలో చూడక కళ్లు మూసుకొని అంతర్ముఖమై ఆయనను దర్శిస్తాము. దర్శించేవి ఆ కొన్ని క్షణాలే. మనం మంచి సంగీతం విన్నా అంతే మనకు తెలియకుండానే సంగీతాన్ని ఆస్వాదిస్తూ కళ్లు మూసుకొంటాము. ఎందుకు ఇలా చేస్తాం? కారణం ఒకటే. మనకు బాహ్యములోని విషయాలు, శబ్దాలు మనలను బాధించకూడదు. అన్యమనస్కత కలగకూడదు. ఆ క్షణంలో ఎటువంటి భంగం కలగకూడదు. ఆ క్షణం దైవాన్ని మనలో దర్శిస్తాము.

అంటే ఒక ఇంద్రియాన్ని మనం నియంత్రించినట్లయితే ఎక్కువ ఏకాగ్రత కల్గుతుంది. పంచేంద్రియాలు నియంత్రించినట్లయితే అది మహానంద స్థితి. అది వర్ణనాతీతం. తాబేలు తన అంగములను ఉప సంహరించునట్లు జ్ఞాని తన ఇంద్రియాలను తనలోనికి ఉప సంహరించుకొనును అని భగవాన్ శ్రీకృష్ణుడు బోధించాడు. ఆ కారణం చేతనే మనం కళ్లుమూసుకొని ధ్యానమగ్నులమైనప్పుడు సంగీతాన్ని ఆనందిస్తున్నాము. దైవాన్ని శుద్ధమనస్సునందు దర్శించి ఆనందంలో మునుగుచున్నాము.

ఈ ఆనందాన్ని ఆత్మవిచారణ ద్వారా గాని, సంపూర్ణ శరణాగతి ద్వారా గాని పొందవచ్చునని శ్రీ భగవాన్ బోధించారు. ఇట్టి స్థితిలో భగవంతుని సంకల్పం తప్ప మన సంకల్పమేదీ లేదని తెలుసు కొంటాము. అదే సంపూర్ణమైన స్వేచ్ఛ. అహంకారం నుండి స్వేచ్ఛ. మన మనస్సు నుండి స్వేచ్ఛ. అపుడు మనం భగవంతునికి బంధీ అవుతాము.

ఆ క్షణమే ముక్తి కల్గుతుంది. వ్యాసమహర్షి - ''ఓ ప్రభో! నా అంతట నేను ముక్తి చెందలేను. నిన్ను నేను స్మరించలేను. నీ పాదాలకు మోకరిల్లలేను. సాగిలపడి మ్రొక్కలేను. కారణం నా చంచలమైన మనస్సు. మోకరిల్లాలని అనుకొంటాను కాని చేయలేక పోతున్నాను. ఈ లోక వ్యవహారాల్లో పడి మునిగిపోతున్న నాకు నిన్ను స్మరించడానికి సమయమేది? రేపు రేపు అని వాయిదా వేస్తున్నానే, కాని పూర్తి ఏకాగ్రత సాధించలేక పోతున్నాను. నీవే నాకు పరిష్కార మార్గాన్ని చూపించు. నీవే నన్ను రక్షించాలి. నా మనస్సు చరించే స్థలమంతా నీ స్వరూపాన్ని దర్శింపచేయి. అది నీ బాధ్యత. నీవు కరుణామూర్తివి. అనుగ్రహ ప్రదాతవు. నేను నిస్సహాయుడను. ఎట్టి ఉపయోగము నా వల్ల లేని వాణ్ణి. నిన్ను స్మరించ అశక్తుడను. ఓ పరమాత్మా! నీ స్వరూప దర్శనము నాకనుగ్రహించు. ఎక్కడెక్కడ నా శిరము తిరుగుచున్నదో అచట నీ పాదాలను నా శిరముపై మోపుము. మోకరిల్లలేని నా మనస్సును నేను నమ్మను. శ్రమయని తలవక నీ పాదాలను నా శిరముపై మోపవలెను'' అని దీనంగా ప్రార్థిస్తాడు. ఏ క్షణం భక్తుడిట్లా దీనవదనుడై నిస్సహాయుడై ప్రార్థిస్తాడో ఆ క్షణమే భగవంతునిపై బాధ్యత అధికమగు చున్నది. శరణుబొంది, సర్వము ఆయన సంకల్పమేయని ఆయన పై మన భారాన్ని మోపినట్లయితే మన బాగోగులను ఆయనే చూసుకొంటాడు.

అనన్యాశ్చిన్తయన్తోమాం యే జనాఃపర్యుపాసతే
తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహమ్ ॥ (భ.గీ.9-22)

మనం భగవంతుని పరికరములము. ఫలాపేక్ష లేకుండా కర్మలా చరిస్తూ, సదా ఆయనను స్మరిస్తూ, సర్వమునకు ఆయనే కర్తయని, కర్తృత్వ భావరహితంగా, అహంకార మమకారములు లేకుండా జీవించినట్లయితే అదే ఆనందము.

అరుణాచల శివ! అరుణాచల శివ! అరుణాచల శివ! *(సశేషం)*

**తాడిమేటి సత్యనారాయణ, రచయిత, హైదరాబాదు**
**రమణకేంద్రంలో సీనియర్ భక్తులు**

# రమణతత్త్వం

(గత సంచిక తరువాయి) జి.వి. రామకృష్ణ మూర్తి

పరశువేది స్పర్శతో ఇనుము కూడా బంగారంగా మారిపోయిన విధంగా కర్మకు ఆ పరమేశ్వరుని స్పర్శ కలిగిన వెంటనే ఆ కర్మ యోగంగా పరివర్తన చెంది జీవుని బంధనముల నుండి విముక్తు చేసి భవ్యమైన స్థితికి చేరుస్తుంది. మనలో నిబిడీకృతమై ఉన్న ఈశ్వర చైతన్యాన్ని గుర్తెరగటానికి దోహదపడుతుంది. ఈ ఎరుక కలగడానికి అవరోధమైన అహంకారాన్ని అంతం చేసి అద్భుతమైన ఆనందాన్ని అందచేస్తుంది. ఒక గ్రామంలో రహదారికి అడ్డంగా పడి వున్న పెద్ద బండరాయిని చూసిన శిల్పి దానిని అందమైన కృష్ణ విగ్రహంగా మలిచాడు. ఆ శిల్పి నైపుణ్యాన్ని చూసిన గ్రామస్థులు బండరాయిలో భగవద్రూపాన్ని ఆవిష్కరించిన ఆ శిల్పికి అభినందన సభ ఏర్పాటు చేశారు. కాని ఆ శిల్పి తాను చేసిన ఘనకార్యమేమి లేదని, ఆ రాయిలో కృష్ణరూపం అంతకుముందే స్థాపితమై ఉన్నదని, తాను కృష్ణరూపాన్ని గమనించటానికి అవరోధంగా నిలిచిన అపరిశుభ్ర పదార్థాన్ని మాత్రం తొలగించానని సభికులకు సవినయంగా తెలియజేశాడు. అదే విధంగా మనలోని అహంకారమనే అపరిశుభ్రాన్ని తొలగిస్తే మిగిలేది ముకుంద స్వరూపమే.

**మమైవాంశో జీవలోకే జీవభూతః సనాతనః**

**మనః షష్ఠానీంద్రియాణి ప్రకృతిస్థాని కర్షతి** (భగవద్గీత 15-7)

ప్రాణిలోకమున ఈ దేహమునందున్న సనాతనమైన జీవాత్మ నా అంశయే. అది ప్రకృతియందు స్థితములైన మనస్సు, ఇంద్రియములను తన వైపు ఆకర్షించునని శ్రీకృష్ణ పరమాత్మ భగవద్గీతలో తెలియ జేశారు. కనుక మనమంతా ఆ భగవదంశలమే.

ఈ విషయాన్ని గ్రహించి కర్మలను భవబంధముల నుండి ముక్తుడగుటకు అనువైన అవసరమైన సాధనంగా మలచుకోవాలంటే కర్మలనన్నింటినీ ఈశ్వరార్పణ బుద్ధితో ఆచరించటమొక్కటే సరియైన మార్గం.

సర్పాన్ని చూడగానే మనం భయపడతాం. కాని అదే పాము పరమేశ్వరునికి ఆభరణమయ్యింది, పీతాంబరునికి పానుపయ్యింది. నిరంతరం శివుని ధ్యానించే కేశవుడు, కేశవుని స్మరించే శివుని తత్త్వం తెలియచేసే విషయం ఒకటే. అహంకార రహితమైన కర్మాచరణ దుః ఖములను తొలగించి దివ్యమైన అనుభూతిని కలిగిస్తుందని. అలా కొనసాగే జీవనం యజ్ఞమై నిలుస్తుంది. ''ఇదం న మమ'' అంటూ హవిస్సులను సమర్పించే యజ్ఞప్రక్రియ ''ఇది నాది కాదు'' అని ప్రతి పదార్థాన్ని దేవతలకు సమర్పిస్తూ యదార్థాన్ని గమనించమని మనకు ఉద్భోధిస్తోంది.

పదకొండు అక్షౌహిణీల సైన్యాన్ని సంహరించమని శ్రీకృష్ణుడు అర్జునునకు ఉపదేశిస్తూ ''తస్మాత్ యోగీ భవార్జున'' అంటాడు.

యోగం మనలోని కర్తృత్వ భావాన్ని అంతం చేసి కర్మలను చేయటానికి కావలసిన కౌశలాన్ని పెంపొందిస్తుంది. అదే గీతాసారం.

''కర్తృత్వమొల్లని వారికి హింసయూ సిద్ధింపదు'' అభిమానంబు బంధంబు అంటూ నారదుడు ధర్మరాజుకు కర్మాచరణ విధానాన్ని తెలియచేస్తాడు భాగవతంలో. అదే సత్యాన్ని భగవాన్ రమణులు ఈ కర్మయోగంలో మనకు వివరిస్తున్నారు.

ఉపదేశసారంలోని ఈ నాలుగు శ్లోకాలలో కర్మ యోగాన్ని వివరించిన తరువాత భగవాన్ భక్తి మార్గాన్ని గురించి విశదీకరిస్తున్నారు.

హృషీకేశ హృషికేశ సేవనం భక్తిరుచ్యతే

హృషీకములచే అంటే ఇంద్రియములచే ఇంద్రియములకు ప్రభువైన హృషీకేశుని సేవించుట భక్తిగా నిర్వచింపబడినది.

కాయ వాఙ్మనః కార్యముత్తమం పూజనం జప శ్చింతనం క్రమాత్

కాయ వాఙ్మానస కరణ క్రమమున చేయు పూజా జప చింతన మేలు. మనస్సు, వాక్కు, శరీరము ఈ మూడింటిని త్రికరణములు అంటారు. ఈ త్రికరణములు సాధనాలుగా మానవ జీవితం కొనసాగుతుంది. సాధనములు పవిత్రత సంతరించుకొన్నప్పుడు సాధ్యం సులభంగా సిద్ధిస్తుంది. కర్మయోగంలో కర్మను యజ్ఞంగా ఈశ్వరార్పణ బుద్ధితో ఆచరించమని తెలియచేసిన భగవాన్ జీవన గమనాన్ని యజ్ఞ మయం చేసుకోవటానికి అవసరమైన పద్ధతిని భక్తియోగంలో విశదీకరిస్తున్నారు.

షోడశోపచారాలతో చేసే పూజ ఇంద్రియాలను శుద్ధిచేసి శరీరాన్ని సాధనకు సంసిద్ధుడిని చేస్తుంది.

ఒక అద్దంలో నీ ప్రతిబింబం చూసుకుంటూ నీలోని లోపాలు ఎలా సరిచేసుకుంటావో అలానే ప్రార్థన ద్వారా, పూజ ద్వారా ఆ భగవత్ స్వరూపాన్ని ఆరాధిస్తూ మనసును సంస్కరించుకోవచ్చు.

దేవద్విజగురు ప్రాజ్ఞ పూజనం..... అంటూ శారీరక తపస్సుని అభివర్ణించాడు కృష్ణపరమాత్మ భగవద్గీతలో. అయితే పూజలో శరీరం కూర్చుని ఉండాలి. వాక్కు శరీరం చేస్తున్న విన్యాసాలకు అనుగుణమైన విధి విధానాలను ఉచ్ఛరిస్తూ ఉండాలి. కనుక పూజలో శరీరము, వాక్కు, మనసు మూడు చేరి ఉన్నాయి. అందుకే అది స్థూలమయింది. రోజంతా ఈ విధానాన్ని అనుసరించి ఆచరించటం కష్టం. కనుక పూజ కంటే ఉన్నతమైన స్థితి జపము. జపం వాచక సంబంధమైనది. మనసును ధ్యేయం మీద నిలిపి ఎక్కడైనా జపిస్తూనే ఉండవచ్చు.

మనస్సు, వాక్కు రెండింటి సమన్వయంతో జప ప్రక్రియను కొనసాగించ వచ్చు. శరీరంతో నిమిత్తం లేదు కనుక పూజ కంటే జపం ఉన్నతమైనది అని తెలియచేస్తున్నారు భగవాన్ రమణులు.

జపం చేస్తున్నప్పుడు మనసు చలిస్తే ఆ జపం సార్థకం కాదు. జపానికంటే ఉన్నతమైనది ధ్యానం. కేవలం మనసుతోనే పని. శరీరంతో పని లేదు. వాచకం అక్కర లేదు. కావలసినది మనసును ధ్యేయంపై స్థిరంగా నిలిపి సాధనను కొనసాగించుట. ధ్యానమనే స్థితి వస్తే మనం ఎక్కడ ఉన్నా ఏమి చేస్తున్నా అది ధ్యానమే అవుతుంది.

యే తు సర్వాణి కర్మాణి మయి సన్న్యస్య మత్పరాః
అనన్యే నైవ యోగేన మాం ధ్యాయంత ఉపాసతే
తేషామహం సముద్ధర్తా మృత్యుసంసారసాగరాత్

ఎవరైతే కర్మలనన్నింటినీ నా యందే సన్యసించి నన్ను అనన్యమైన భక్తితో ధ్యానిస్తారో వారిని వెంటనే ఈ సంసార సాగరం నుండి రక్షిస్తానని శ్రీకృష్ణ భగవానుడు భగవద్గీత భక్తియోగంలో తెలియచేశారు. మొసలి నది ఒడ్డున గుడ్లు పెట్టి నీటిలో నివసిస్తున్నా దాని ధ్యాస ఎప్పుడూ ఒడ్డున పెట్టిన గుడ్లపైనే ఉంటుంది. అమ్మ నెలల పిల్లవాణ్ణి వెంట తెచ్చుకొని వరండాలో పడుకోబెట్టి ఇంట్లో పనంతా చేస్తున్నా పిల్లవాడి కదలికలను ఉత్తర క్షణంలో తెలుసుకుంటుంది. అలానే ఈ సంసార సాగరంలో జీవుడు తన కర్మలనన్నింటినీ ఆ భగవత్ పరం చేసి ఆయన ధ్యానంలో జీవనం గడపటమే ఉత్కృష్ట సాధనా విధానం.

"యద్యత్ కర్మ కరోమి తత్తదఖిలం శంభో తవారాధనం" అన్న భావన ఉత్కృష్ట స్థితి.

దేవతా సమూహ సమానవృత్తి సంధానకరణం ధ్యానం. అందుకే దేవతా మూర్తులను ఆవాహన చేసుకునే మనఃప్రవృత్తిని ఉత్పత్తి

చేసుకునే ప్రక్రియే ధ్యానం అని నిర్వచింపబడింది.

పూజలో పరమాత్ముని కరచరణాదులతో ఉన్న వ్యక్తిగా భావించి, షోడశోపచారాలతో ఆరాధన జరుగుతుంది. జపంలో ఆ వ్యక్తిని వదలి సూక్ష్మమైన నామమనే తత్త్వం లోకి ప్రవేశిస్తాం.

ధ్యానంలో నామం లేదు, రూపం లేదు, గుణమూ లేదు. నిజమైన పరమాత్మ తత్త్వంలోకి ప్రవేశించటం జరుగుతుంది. శివరూపాన్ని స్మరిస్తూ చేసేది పూజ, శివనామాన్ని జపిస్తూ చేసేది జపం, శివతత్త్వాన్ని అవాహన చేసుకునే ప్రయత్నమే ధ్యానం. అందుకే పూజ కంటే జపం, జపం కంటే ధ్యానం శ్రేష్ఠము అంటూ తెలియచేశారు భగవాన్. దేనినీ తక్కువ చేయలేదు. ప్రారంభంలో పూజతో మొదలైన భక్తి భావన జపంతో పరిపుష్టతను సమకూర్చుకొని ఆ భగవత్ తత్త్వాన్ని ఆవాహన చేసుకోవటంతో పరిపక్వతను పొందాలి. అదే భగవాన్ రమణులు ఈ శ్లోకం ద్వారా తెలియచేసే సాధనా రహస్యం. *(సశేషం)*

**జి.వి. రామకృష్ణ మూర్తి, వృత్తి: సైంటిఫిక్ ఆఫీసర్, ప్రవృత్తి: రామకృష్ణగా ఆధ్యాత్మిక వేత్త, టి.వి.లో ఆధ్యాత్మిక ఉపన్యాసకులు.**

## సంపాదక వర్గం - Editorial Board

**తెలుగు**

1. సీతంరాజు వెంకట రాజేశ్వర్ – సంపాదకులు
2. పామరాజు వెంకట లావణ్య రావు
3. శ్రీమతి కాట్రావులపల్లి సుబ్బలక్ష్మి

**English**

1. V. Krithivasan - Editor
2. Nanduri Sri Ramamohan
3. Smt Sneha Choudhury

## శ్రీ శంకరాచార్య - కాలడిలో శంకరుని జననం

ఆంగ్ల మూలం: మాడుగుల ఇందుశేఖర శాస్త్రి

(గత సంచిక తరువాయి) తెలుగు అనువాదం: పింగళి సూర్యసుందరం

ఆ తరువాత యధా ప్రకారం ఎందరో తండ్రులు తమ తమ కుమార్తెలతో శివగురువుకి కట్న కానుకలతో సహా ఇవ్వటానికి వచ్చారు. ఆ సద్బ్రాహ్మణుడు గుణవతీ, రూపవతీ అయిన ఒక కన్యను ఎంపిక చేసి ఆమె తండ్రి మాఘపండితునకు పిల్ల కట్నకానుకలు లేకుండా వస్తేనే వివాహం జరుగుతుందని చెప్పాడు. సంప్రదాయానికి విరుద్ధంగా విధించిన ఈ ఆంక్షకి మాఘపండితుడు ఆశ్చర్యపోయాడు. సంతోషించాడు కూడా. ఉచితరీతిన శివగురువు - ఆర్యల వివాహం జరిపించారు పెద్దలు. దంపతులు ఒకరికొకరు నిశీధికి చంద్రుని వలె సరిపోయారు. శివగురువు నీలమేఘమైతే దానిని పెనవేసుకొనే మెరుపు తీగె ఆర్య. ఆతను సుమమైతే, ఆమె నెత్తావి అని కవులు కొనియాడారు.

గృహస్థుల విధికృత్యములైన అనుష్ఠానమును, ఆర్య సహకారంతో అతి శ్రద్ధగా నిర్వహించేవాడు శివగురువు. వారిరువురు ఎన్నో క్షేత్రాలను దర్శించారు, ఎన్నో పుణ్య నదులలో తానమాడారు. వారు కాలడికి సమీపమున ఉన్న త్రిచూర్‌లోని శివాలయంలో విశ్రమిస్తున్నారొక రోజున. ఆ పర్వదినాన ఉపవాసదీక్షతో ధ్యానమగ్నులై ఉన్నారు. అన్ని విధాలా సౌఖ్యంగా ఉన్నా తమకొక కొరత ఉన్నట్లనిపించింది వారికి. సంతతి లేకపోవటమే ఆ కొరత. నిస్సంతవటం కన్నా గృహస్థుకు శాపమేమిటి? అది తమ ప్రారబ్ధమో పూర్వజన్మ కృతపాపఫలమో అనుకొన్నారు. తమపై జాలినొంది, శివుడే కటాక్షించి ఒక బిడ్డ నొసగాలి. శివుడు భక్తసులభుడని ప్రతీతి. ఈ ఊహలిద్దరికీ ఒకేసారి కలగటం వల్ల శివగురువు భార్యని సంప్రదించవలసిన పనిలేకపోయింది.

ఉపవాస దీక్షని మరి రెండు దినాలు కొనసాగించవలెననుకొన్నాడు. ఫలహారం మాత్రం తీసుకొంటూ నిర్మలమైన మనస్సుతో హృదయ పూర్వకంగా శివుని ధ్యానించాడు.

మూడవ నాటి రాత్రికి, శివగురువు నీరసించి పోయాడు. అతని కల్లంత దూరాన ఆలయ మంటపంలో ఆర్య గాఢనిద్రలో మునిగి ఉంది. నిద్దురకీ మెలకువకీ మధ్యస్థితిలో అతనున్నాడు. తేజోపుంజము నడుమ నున్న శివుడు తనతో ఇట్లా పలికినట్లనిపించింది "నీ భక్తికి మెచ్చాను. నీ తపస్సుకి కారణమేమిటో నేనెఱుగుదును. అల్పాయు ష్కుడైన ప్రతిభావంతుడైన కుమారుడు కావాలా లేక దీర్ఘాయుష్కుడైన సామాన్యుడైన కుమారుడు కావాలా కోరుకో". శివ గురువుకి ఏ మాత్రమూ సందేహము కలుగక మొదటి రకం బిడ్డనే కోరుకున్నాడు. లోకం తన కుమారుని శ్లాఘించటం ప్రతి తండ్రీ కోరుకొనేదే కదా! ఎన్నో సంవత్సరాలు కాకిగా బ్రతకటం కంటె, ఆరునెలల పాటు హంసగా జీవించటం నయం కాదా? శివగురువు కోర్కెని మన్నించాడు స్వామి. అతనింకా ఆ సంభ్రమావస్థలో ఉండగానే గర్భగుడిలోని శివలింగం నుండి ఒక కాంతికిరణం తన భార్యవైపు పయనించటం గమనించాడు. వివరాలనేమీ చెప్పక తమ కోర్కె ఫలింప నున్నదని మాత్రం భార్యకి చెప్పాడు. ఆ మర్నాడు ఇంటికి తిరిగి వచ్చారు.

భగవంతుని కాంతిరేఖ ఆర్య గర్భస్థమై వృద్ధినొందజొచ్చింది. తన సంకుచిత పరిధులను దాటి ఆమె దేహమంతటా వ్యాపించింది. ఆమెకు పులుపు పదార్థాలే రుచింపసాగాయి. ఆమె నడక మందమ యింది. త్వరలో అలసిపోవజొచ్చింది. మలయ పవనాలకు కూడ ఆమె తాళలేకపోయింది. గుభాళించే మల్లెల చెండులనుకూడ ఆమె భరింప లేకపోయేది. ఆమె అతిస్వల్పమైన ఆహారాన్నే తీసుకునేది. సమస్త దేవతలూ ప్రస్తుతిస్తూండగా తెల్లని ఎద్దుపై ప్రభువు వస్తున్నట్లనిపించేది

ఆమెకు. దివ్యానందం ఆమె వక్షాన్ని నింపేది - దానినే దివ్యుడైన పసికందు తాగి, దానిగురించే లోకానికి చెప్తాడు మున్ముందు.

ఆ రోజురానే వచ్చింది. అన్ని రోజుల వంటీదీ కాదది. గ్రామ మంతటా ప్రశాంతత నెలకొంది. కాని ఆనందంతో పరవళ్లు త్రొక్కే నదీ తరంగాలు గట్టులను పదేపదే కొట్టుకొంటున్నాయి. ఆకాశం నిర్మ లంగా మేఘచ్ఛాయలైనా లేకుండా ఉన్నా నెమళ్ళు నాట్యమాడ సాగాయి. వసంతం వెళ్ళిపోయినా కోకిల రాగమాలాపిస్తోంది. కొత్త ఆశతో ప్రకృతే పరవశించిపోయింది.

ప్రసవం తల్లికి పునర్జన్మమే నంటారు. కాని ఆర్యకి ప్రసవవేదన కన్నా ఆనందమే ఎక్కువైంది. ముఖవర్చస్సులో, పొందికగల అంగాలలో శివుని పోలి ఉన్నాడు పాపడు. పసివానిని చూడటానికి అన్ని గ్రహాలూ, నక్షత్రాలూ శుభసూచకంగా గగనవీధిని సమకూడాయి. శివగురువు భగవంతుని ఆరాధించాడు. మిత్రులనూ, బంధువులనూ కానుకలతో సత్కరించాడు. అతని ప్రగాఢమైన కోరిక మహనీయమైన రీతిని నెరవేరింది. *(సశేషం)*

- **పింగళి సూర్యసుందరం, రచయిత, హైదరాబాదు రమణకేంద్రంలో సీనియర్ భక్తులు, అనువాద రచయితగా సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత**

# మనవి

రమణజ్యోతి పత్రికలో ప్రచురితమయ్యే రచనలలో వ్యక్తమయ్యే అభిప్రాయాలు కేవలం రచయితల సొంతవి మాత్రమే. పత్రిక యాజమాన్యం, సంపాదక వర్గాలకు వీటితో ఎలాంటి సంబంధం లేదు.

# ఆత్మసాక్షాత్కార సూత్రాలు

ఆంగ్లమూలసంకలనం: నండూరి శ్రీ రామ మోహన్

(గత సంచిక తరువాయి) తెలుగు అనువాదం: దోనెపూడి వెంకయ్య

**నీవు ఆత్మవే అన్న దృఢ విశ్వాసము ఉండాలి. అదే కావలసినదంతా! (స. 406)**

సంపూర్ణ జ్ఞానప్రాప్తికి సిద్ధమై ఉన్న మనిషి సాపేక్ష జ్ఞానాన్ని అంటి పెట్టుకుని ఎందుకు ఉండాలి?

మ: ప్రతిదీ అది జరుగవలసిన సమయంలో జరుగుతుంది. సంపూర్ణ జ్ఞానప్రాప్తికి అర్హుడై, అందుకు సిద్ధమై ఉన్న వాడే అయితే, అతడు ఏదో విధంగా దానిని గురించి వినటమూ, దానిని అనుసరించ టమూ జరుగుతుంది; అట్టి అవకాశము అతనికి ఏర్పడుతుంది. ఆత్మ విద్యయే సర్వోత్తమ ధర్మము అనీ, అదే మానవ జీవన యాత్రాఫలమనీ అతడు తెలుసుకుంటాడు.

పిదప బాహ్య నిర్వికల్పసమాధికీ, అంతర నిర్వికల్ప సమాధికీ గల భేదాన్ని తెలియజేయవలసిందని అభ్యర్థించగా శ్రీ భగవాన్ ఇలా చెప్పారు:

జగత్తును సాక్షి మాత్రంగా చూస్తూ, దానికి అంతరంలో ఎట్టి ప్రతి స్పందన లేకుండా, సద్వస్తువునే ఆశ్రయించి ఉంటే అది బాహ్య నిర్వికల్పసమాధి. అందులో అలలులేని సాగరము యొక్క నిశ్చలత్వము ఉంటుంది. అంతర నిర్వికల్ప సమాధిలో దేహస్ఫురణ ఉండదు.

భ: సహజసమాధి స్థితిని పొందటానికి ముందుగా శరీర జ్ఞానము నశించడం ఒక ఆవశ్యకతా?

మ: శరీరజ్ఞానం అంటే ఏమిటి? విశ్లేషించి చూడు. ఒక శరీరము,

దానికి బద్ధమయి ఉన్న జ్ఞానము - ఈ రెండూ కలిసి శరీరజ్ఞానము అవుతుంది. కేవలము, అబాధితము అయిన మరొక జ్ఞానము ఉండాలి. దానిని పట్టుకో. అదే సమాధి. దేహ చైతన్యము లేనప్పుడు అది ఉంటుంది; ఎందుకంటే శరీరజ్ఞానమునకు అది అతీతము. శరీరజ్ఞానము ఉన్నప్పుడు కూడ అది ఉంటుంది. అంటే అది ఎప్పుడూ ఉంటుందని భావము. శరీరజ్ఞానము లేకుండా పోతేనేమి, శరీర జ్ఞానము ఉంటేనేమి దానివల్ల ఏమయింది. శరీరజ్ఞానము లేనప్పుడు అది అంతరసమాధి. శరీరజ్ఞానం ఉన్నప్పుడు అది బాహ్య సమాధి. అంతే, మనిషి ఆరు రకాల సమాధులలో దేనిలోనో ఒక దానిలో ఎప్పుడూ ఉండాలి. దాని కారణంగా సహజసమాధి అతనికి సులభ ప్రాప్యము అయ్యే అవకాశం ఉంటుంది.

భ : మనస్సు ఒక క్షణకాలం కూడా ఆ స్థితిలోనికి మునగటం లేదు.

మ: 'మనస్సుకూ దృశ్యజగత్తుకూ అతీతమయిన ఆత్మను నేను', అన్న దృఢ నిశ్చయము అవసరం.

భ: అయినప్పటికీ మనస్సును అణచేందుకు చేసే ప్రయత్నాలకు వ్యతిరేకంగా ఆ మనస్సే ఒక పాశమై కూర్చుంటున్నది.

మ: మనస్సు క్రియాశీలంగా ఉంటే వచ్చిన నష్టం ఏమిటి? అది ఆత్మ ఆధారంగానే అలా ఉన్నది. మనోవ్యాపారాలలో కూడా దానిని పట్టుకొని ఉండు.

భ: నేను తగినంత లోతుకు పోలేకపోతున్నాను.

మ: అలా చెప్పటం తప్పు. ఆత్మలో కాక ఇప్పుడు నీవు ఎక్కడ ఉన్నావు? నీవు ఎక్కడకు పోవాలి? కావలసినదంతా ఒక్కటే. నీవు ఆత్మవే అన్న దృఢ విశ్వాసం. కాకపోతే నీవు ఒకటి చెప్పవచ్చు. ఇతర కార్యకలాపాలు వచ్చి నిన్ను కప్పివేస్తున్నాయి అని చెప్పవచ్చు.

భ: అవును. అదే సత్యం.

మ: అంటే విశ్వాసము దృఢంగా లేదని అర్థం.

భ: 'నేను' అనేది కృత్రిమమయినదని నాకు అర్థమయింది. అసలు 'నేను'ను సాక్షాత్కరింపజేసుకొనేందుకు నేను చేసే ప్రయత్నాలన్నీ వమ్ము అయిపోతున్నాయి; ఎందుకంటే అసలు 'నేను'ను తెలిసికొనుటలో మిథ్య 'నేను' రంగంలోనికి దించబడుతున్నది.

మ: వివేకచూడామణిలో ఇది స్పష్టీకరించబడింది: కృత్రిమ మయిన 'నేను' విజ్ఞానకోశమునకు సంబంధించినట్టిది. అది ఒక ప్రతిబింబము. అయితే దాని ద్వారానే యథార్థతత్త్వమయిన 'నేను' యొక్క వాచ్యార్థమును (విశిష్టార్థమును) తెలిసికోవలసి ఉంటుంది.

**అఖండానందములో నిలుకడగా ఉండటానికి అవరోధాలను అధిగమించు (స. 95)**

భ: అఖండానందంలో స్థిరముగా ఉండటానికి ఆటంకములు ఏవి? వానిని తొలగించుకోవటం ఎలా?

మ: ఆ ఆటంకములు ఇవి:

1. తన శుద్ధ సత్ స్థితిని మరచిపోవుట అనెడి అజ్ఞానము.

2. కలిగిన అనుభవము ఆత్మానుభవమా? కాదా అనేది సంశయము.

3. 'నేను దేహము' అను పొరపాటు మరియు జగత్తు సత్యము అని భావించడం.

సత్యమును గూర్చిన శ్రవణ, మనన, నిదిధ్యాసనముల ద్వారా ఈ ఆటంకములను అధిగమించవచ్చు. *(సశేషం)*

- దోనెపూడి వెంకయ్య, రచయిత, హైదరాబాదు
రమణకేంద్రంలో సీనియర్ భక్తులు

# భగవాన్ శ్రీరమణమహర్షి బోధనలు

(గత సంచిక తరువాయి)                    - శ్రీమతి కాట్రావులపల్లి సుబ్బలక్ష్మి

## 5. జీవితం ఒక నాటక రంగం:-

జీవితం అనే నాటక రంగంలో నీ పాత్రను నిర్వహించాలి కానీ ఆ పాత్రలో తాదాత్మ్యం చెందకూడదు. నాటకంలో స్త్రీ పాత్రను ధరించే పురుషుడు ఎప్పుడైనా తాను మగవాడినన్న విషయాన్ని మరచిపోతాడా? నువ్వు జీవితం అనే ఆటలో నీకిచ్చిన పాత్రలో ఆడుతున్నావు అని తెలుసుకుంటే నీ జీవితమెంతో మధురంగా, హాయిగా గడిచిపోతుంది. ప్రతి వారు ప్రతిరోజు ఆడవలసిన పాత్రలు అనగా ఉదా:- కొడుకుగా, భర్తగా, తండ్రిగా, తాతగా మొదలైన పాత్రలుగా మారిపోతుంటాయి. ఇవన్నీ కూడా సినిమాల్లో నటించే పాత్రల్లాంటివే అనే స్ఫురణతో ఉంటే ఏ ఆందోళన, భయం ఉండవు. ఒక్కడే మనిషి ఇలా రకరకాల పాత్రల్లో నటిస్తున్నపుడు అతడు చేసేవన్నీ ఆ పాత్రను బట్టే ఉంటాయి. అలా చేయడం వలన అతని స్వభావం ఏమీ తరగలేదు, పెరగలేదు, మారలేదు. అసలుతాను ఎవరనే స్ఫురణ ఒక్కక్షణం కూడా పోదు. జీవితంలో నువ్వు ఇదే స్ఫురణతో ఉండాలి. పుట్టేది ఏదైనా పోయేదే. ఈ కనిపించేదంతా ఎప్పటికైనా మారేదే. దీనికంతటికీ వెనుక మార్పులేని సత్యం ఒకటి ఉంది అనే ఎరుకతో ఉంటూ ప్రతీ క్షణం ఆ సత్యాన్ని అనుభవిస్తూ పొందితే అపుడు ఎవరైనా జీవితాన్ని మధురమైన ఆటలాగా సాగిస్తూ గెలిచినా, ఓడినా, పడినా, లేచినా ఆనందాన్నే చూస్తారు.

భగవాన్ బోధించిన పై విషయాలన్నింటినీ సాధనలో పెట్టడం వలన ఆత్మ విచారణ స్థాయికి ఎదగగలము. ఇప్పుడు ఈ అభ్యాసం గురించి క్లుప్తంగా భగవాన్ మాటలలో తెలుసుకుందాం.

## 6. ఆత్మవిచారణ అభ్యాసం( నేనెవరు?) :-

ఆత్మవిచారణకు శ్రద్ధ ముఖ్యం. నేనెవరు ప్రశ్నతో నేను అనే భావనపై దృష్టిని లగ్నం చేసి ప్రపంచ విషయాలవైపు పరుగులెత్తే మానసిక కదలికలను ఆపు చేయాలి. తరువాత ఈ నేను అనే భావన ఎక్కడినుంచి పుడుతున్నది అని శోధనలో అంతర్ముఖుడవై అంతః స్థావరమైన హృదయంలోకి చేర్చి లయం చేయాలి. హృదయం ఛాతీకి కుడివైపున ఉంటుంది. ఇలా మనోమూలమైన హృదయాన్ని వెతుకుతూ ప్రయాణం సాగించినట్లయితే దారిపొడవునా ఆనందానుభవాన్ని చవి చూడడంతో పాటు నిజమైన ఆనందం లోపలే కనుక్కోబడి నువ్వు ప్రశాంతంగా ఉండగలవు. ఈ పరమానందం పూర్ణమై ఆగిపోదు. మనసు హృదయంలో పూర్తి విశ్రాంతిని పొందుతుంది. అదే సమయంలో జరగవలసిన పనులు పరిపూర్ణమైన నైపుణ్యంతో లోపరహితంగా చేయబడతాయి. ఈ విచారణ సాధన వలన మనసు యొక్క బాహ్యవిహారం తగ్గి లోపల ఉండగలిగే బలం పెరుగుతుంది. అప్పుడు మనసు మౌనంగా చురుకుగా పూర్ణంగా ఉంటుంది. అలాంటి స్థితిలో అవసరమైన తలంపు వస్తుంది దాని ఉద్యేశ్యం నెరవేరగానే పోతుంది. అన్ని కోరికలు అంటే అత్యాశ, ఆస్తులు పెంచుకోవాలనే ఆరాటాలు, మనసు యొక్క అన్ని పనులు మొదలైనవన్నీ అర్థం లేకుండా పోయి ఆగిపోతాయి. ఇక ప్రతీ క్షణం జీవితాన్ని పూర్ణంగా జీవిస్తూ, అంతర్గత పరమానందాన్ని రుచి చూస్తూ, అమృతాన్ని కనుగొన్నవారవుతారు. ఇదే ఆత్మసాక్షాత్కారం అంటే. ఇలా అంతర్ముఖుడవై సాక్షాత్కారం పొందడం ఒక్కటే జీవితోద్దేశం. ఇదే మానవ జన్మయొక్క గమ్యం. ఆత్మసాక్షాత్కారం అనగా ఎల్లవేళలా నీ నిజస్థితిలో సంస్థితం అవడమే. ఈ విచారణను శ్రద్ధగా సాధన

చేస్తే మనసు రోజురోజుకీ శక్తిని పుంజుకుంటుంది. ఎందుకంటే ఇది తన సహజమైన ఆనంద స్వరూపాన్ని ఆవిష్కరించే ప్రయత్నం కాబట్టి.

జీవితంలో వ్యతిరేక పరిస్థితులు అందరికీ ఎప్పుడూ ఎన్నో ఉంటాయి. కానీ నీ కర్తవ్యం ఆత్మ విచారణ చేయడం. అంతర్శక్తి ఈ విచారణను చేయిస్తుంది అనే విషయాన్ని జ్ఞాపకం చేసుకుంటూ సంతోషంగా అంతర్యాత్ర సాగిస్తే జీవితం అర్థవంతంగా ఉంటుంది. అప్పుడు లక్ష్యం చేరిన తరువాత కలిగే ఆనందం మాత్రమే కాక ఆ లక్ష్యం చేరే వరకు ఆనందప్రభావం దారి పొడవునా అనుభవంలో ఉంటుంది. అన్ని భావాలు, చర్యల వెనుక అంతర్గత దివ్య ప్రవాహం సదా నిలిచివుండి జీవితం తొందరపాటే లేని పరమానందాన్ని ప్రతిబింబిస్తూ కొనసాగుతుంది. ఈ విచారణలో తలంపులను రహితం చేయడం, సరైన గమనం పాటించడం మొదలైన జాగ్రత్తలను తీసుకోవాలి. అంటే మనసు కొన్ని సమయాల్లో ప్రశాంతంగాను, మరికొన్ని సమయాలలో గత అనుభవాల ప్రభావం వల్ల గందర గోళంగాను ఉంటుంది. ఆ స్థితిని గుర్తించి మనసును ఎంతో జాగ్రత్తగా నైపుణ్యంతో మెలిగేలా చూడాలి. దీనికి చీమలకు, తేనెటీగలకు ఉన్నంత ఓర్పు కావాలి. ఈ విచారణకు సంబంధించిన సాధన గురి తప్పకుండా ప్రతి రోజూ కనీసం 15, 20 నిమిషాలు చేస్తుంటే అన్నివిధాల శక్తి పెరిగి నీకు తెలియకుండానే అంతర్గత ప్రవాహంగా ఈ శక్తి ఉండి బంధాలను తొలగిస్తూ అన్నింటి పైనా అందరిపైనా ప్రేమను విస్తరింపజేస్తుంది. ఈ విచారణ మూలంగా మానసిక అనుభవాలు, అభిప్రాయాలు, ఆశలు, బంధాలు, ఆరాటాలు మొదలైనవి ఉండవు కాబట్టి అందరూ, అన్నీ ఎంతో అందంగా కనిపిస్తాయి. ఇలా స్వస్వరూప విచారణతో మనసును తెలుసుకొని మనసును జయించితే నీవెవరివో తెలుసుకోగలవు. ఈ శరీరం ఒక సాధనం మాత్రమే. నువ్వు వేరు,

నీశరీరం వేరు. నీ దృష్టి శరీరం పై కాకుండా మనసుపై ఉంచి దాన్ని అర్థం చేసుకోడానికి లగ్నం చేసి కేంద్రీకరించు.

జీవిత సంఘటనలన్నీ దైవనిర్ణయం ప్రకారం జరుగుతాయి. జరగవలసింది ఏదో అది తప్పక జరుగుతుంది. జరగకూడనిది ఎటువంటి మానవప్రయత్నం వల్ల జరగదు. చివరికి చిన్నచిన్న విషయాలలో కూడా విధి నిర్ణయం ఉంటుంది. అంటే ప్రతిదీ ముందు గానే నిర్ణయింపబడుతుంది. ప్రారబ్ధకర్మను బట్టి నిర్ణయింపబడిన వాటిని అనుభవించడమే జన్మ ఉద్దేశ్యం. అన్ని అనుభవాలు, సంఘటనలు ముందుగానే నిర్ణయింపబడతాయి. అయితే నీకు గల స్వేచ్ఛ ఒక్కటే. ప్రయత్నించి దేహాత్మ బుద్ధిని తొలగించే జ్ఞానాన్ని సంపాదించడమే. అంటే తాదాత్మ్యం చెంది ఫలితాలను అనుభవించడమా, లేక కేవలం సాక్షీభూతుడిగా ఉండటమా అనేది నీ చేతుల్లో ఉన్నది. ఇది సాధన ద్వారా అలవాటు చేసుకోవాలి. నీకు వివేకం ఇచ్చాడు కాబట్టి ఆలోచన చేసి మెళకువగా ఉండాలి. ఫలితం నీకు తెలియదు. ఉదా:- పులి ఎదురుగా వచ్చినప్పుడు తప్పించు కోవడానికి ప్రయత్నిస్తావు. పులి చేతిలో పడటమా, బయట పడటమా అనేది నీకు తెలియదు. అది భగవంతుని చేతిలో ఉన్నది. పక్షి రెక్కలతో గుడ్డును పొదిగి రక్షించినట్లు భగవంతుడు నిన్ను రక్షిస్తున్నాడు. నువ్వు ఈ సత్యాన్ని హృదయపూర్వకంగా నమ్మాలి. నడిచేటప్పుడు ప్రతి అడుగు వేసేముందు ఒక కాలి తరువాత ఇంకొక కాలు ఎత్తాలా అని తర్కించుకుంటావా? జీవితం విషయంలోను అంతే. నీకు ఎరుక ఉన్నా లేకపోయినా వాటంతట అవే ఎన్నో జరిగిపోతాయి. నువ్వు చేయ వలసిందల్లా భగవంతుని పట్ల ఏకాగ్రత, విశ్వాసం కలిగి ఉండటమే.

నేను ఏవరు? విచారణామార్గంలో అభ్యాసం చేస్తున్నప్పుడు అవరోధాలు ఎదురైనా సాధనను నిర్లక్ష్యం చేయకుండా కొనసాగిస్తూ భగవాన్‌ని ప్రార్థిస్తే, స్మరిస్తే వారి వారి హృదయాలలో భగవాన్ లభించి ముందుకు నడిపిస్తారు. దేహము నేను కాదు అని భగవాన్ చాలా గట్టిగా చెప్పి దానిని నిరూపించారు. ఒకసారి భగవాన్ భుజం మీద లేచిన కురుపుకి భక్తుల కోరిక మేరకు శస్త్రచికిత్స కోసం డాక్టర్లు మత్తుమందు ఇవ్వాలి అన్నప్పుడు భగవాన్ "మీపని మీరు చేసుకోండి అక్కడి నుంచి (కురుపు ఉన్న ప్రదేశం నుంచీ) నేను కొద్దిసేపు తప్పుకుంటాను" అని అన్నారు. ఆ సమయంలో ఎలాంటి బాధ లేకుండా ప్రశాంతంగా ఉన్న భగవాన్‌ని చూచి డాక్టర్లు చాలా ఆశ్చర్యపోయారు. మనం ఈ శరీరంలో జీవించి ఉండగానే మరణం లేని అమృతత్వం పొందడం సాధ్యమేనని భగవాన్ జీవితం మనకు చాటి చెపుతున్నది. గత వాసనలు, సంస్కారాలు మనల్ని క్రిందకి తోసివేయకుండా భగవాన్ రక్ష సదా మనకు కావలసిందే. భగవాన్ అనుగ్రహం వలన ఇది సాధ్యం అవుతుంది. *(సమాప్తం)*

- శ్రీమతి కాట్రావులపల్లి సుబ్బలక్ష్మి, ఆధ్యాత్మిక రచయిత్రి

## మార్చి 2016 లో

## శ్రీ రమణకేంద్రంలో కార్యక్రమాలు

సత్సంగం: ప్రతి ఆదివారం ఉ॥ 9.00 నుండి 10.45 వరకు

18 శుక్రవారం: పునర్వసు

20 ఆదివారం: మూడవ ఆదివారం - మౌనం

# శ్రీరమణ కుచేలోపాఖ్యానము

- పులిఘెళ్ల వెంకటేశ్వర్లు

ద్వాపర యుగంలోని కుచేలుని కథ అందరికీ తెలుసు. కలియుగంలో కూడా కుచేలుడున్నాడు. అతన్ని గురించి ముచ్చటించుకుందాం. వేలాచెరి రంగయ్యర్ (రంగన్), తిరుచ్చుళి వెంకటరామన్ (శ్రీరమణ మహర్షి) తిరుచ్చుళిలో బాల్య మిత్రులు. వీరి తల్లిదండ్రులు కూడా మంచి మిత్రులు. రెండు కుటుంబాలు సన్నిహితంగా ఉండేవి. రమణ, రంగన్‌లు ఇద్దరూ కలిసిమెలిసి ఆడుకున్నారు, పాడుకున్నారు, అల్లరి చేశారు. కృష్ణుడు-కుచేలుడి లాగా బాల్యాన్ని గడిపారు. రమణులు అన్నతో కలిసి మధురైలో చదువుకుంటున్న రోజుల్లో రంగన్ కూడా తన సోదరుడితో మధురైలోనే చదువుకున్నాడు. రమణుల కంటె రంగన్ ఒక ఏడాది పెద్ద. భగవాన్ హైస్కూల్‌లో ఉండగా రంగన్ కాలేజీలో ఉన్నప్పుడు ప్రతిరోజూ సాయంత్రం రమణ సోదరులు, రంగన్ సోదరులు కలిసి ఒకటే ఆటలు, పాటలు, వైఘానదిలో ఈతలు.. ఉత్సాహభరితంగా ఉండేవి ఆ రోజులు. శ్రీకృష్ణ, బలరాముల లాగా రమణులు, అన్నగారు; కుచేలాదుల లాగా రంగన్ సోదరులు, కోలాహలమే కోలాహలం.

1896 జూలైలో వెంకట్రామన్ జీవితం మలుపు తిరిగింది. ఆడుతూ పాడుతూ తిరిగే అబ్బాయికి అకస్మాత్తుగా ఆత్మసాక్షాత్కారమైంది. ఎవరికీ చెప్పకుండా తిరువణ్ణామలై వెళ్ళిపోయాక అక్కడే తపస్సు చేస్తూ బ్రాహ్మణ స్వామిగా యశస్సు పొందారు. 1907లో రంగన్ అరుణాచలం వచ్చి రమణుల దర్శనం చేసుకున్నాడు. నాడు రమణులది విద్యార్థి దశ. నేడు రమణులది విజ్ఞానదశ. రంగన్ భగవాన్ తల్లి అళగమ్మతో

ఒకసారి ఇలా అన్నాడు " నీ కొడుకు సంపాదనలో నాకూ భాగం ఉంది" అని. రమణులు అవును తప్పక ఉంది. అతనూ మనలోనివాడే కదా అన్నారు. (ఐతే ఈ సంపద ఆధ్యాత్మిక సంపద).

కుచేలునిలాగా రంగన్ కూడా పేదవాడు. బహు సంతానవంతుడు. సరైన ఉద్యోగం కోసం చెన్నై వెడుతూ మధ్యలో రమణులను దర్శించు కున్నాడు. ఉద్యోగ యత్నాలు ఫలించక నిరాశతో తిరుగు ప్రయాణం పట్టిన రంగన్ దారిలో మళ్లీ రమణుల వద్దకు వచ్చాడు. "చూడు, నీ కుటుంబం ఎలా ఇబ్బందులు పడుతోందో" అన్నారు భగవాన్. ఆ రోజు రాత్రి భగవాన్ రంగన్ దగ్గరకు వెళ్లి "నీ ఆర్థిక సమస్యలు తీరేందుకు ఎంత డబ్బు కావాలి" అని "పదివేల రూపాయలు చాలా?" అన్నారు భగవాన్. అంతే! కొన్ని రోజుల్లో రంగన్‌కి చెన్నైలో ఉద్యోగం వచ్చి పదివేలు వచ్చాయి. అప్పులన్నీ తీర్చి ఇద్దరు కుమార్తెల పెళ్లిళ్లు కూడా చేశాడు రంగన్. ఆనాడు కుచేలునిపై కురిసిన కరుణ ఈనాడు రంగన్‌పై ప్రవహించింది కదా! రంగన్ సంపూర్ణ శరణాగతి చెందాడు. రమణుల చేతిలో తోలుబొమ్మగా మారానని అనేవాడు. అతని చెడ్డ కాలమంతా కంటికి రెప్పలా కాపాడారు ప్రేమమూర్తి రమణులు.

ఒకసారి రంగన్ పెద్దకొడుకు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడి నప్పుడు ఆ రాత్రి అతని దగ్గర్లో నల్లటి ఆకారం తచ్చాడుతున్నట్లు గోచ రించింది. రమణులు కర్రతో ఆ ఆకారాన్ని తరిమేశారట! రంగన్ మనవడికి కాలేయ వ్యాధి సోకినపుడు భగవాన్ నారింజ పళ్ళు తినిపించిన వెంటనే ఆ వ్యాధి తగ్గింది. అలాగే రంగన్ ఐదవ కూతురుకి జ్వరమొచ్చి స్పృహ కోల్పోయినపుడు భగవాన్ విభూదితో తగ్గింది. ఆమె భర్తకి వచ్చిన క్షయవ్యాధి కూడా భగవాన్ విభూదితో తగ్గింది. రంగన్ పెద్దకోడలు మతి స్థిమితం లేక నూతిలో పడి అపస్మారక స్థితిలో

ఉన్నప్పుడు రంగన్ భార్య భగవాన్ పటం దగ్గరకు వెళ్లి ''ఇంతకాలమూ నువ్వు మమ్మల్ని రక్షించినదే నిజమైతే నా కోడలు బ్రతుకుతుంది'' అని ప్రార్థిస్తూ భగవాన్ విభూతి అద్దింది. ఆమెలో చలనం వచ్చి బ్రతికింది.

రంగన్ రెండవ కొడుకును పాము కరిచింది. కాలుతీసేస్తే బ్రతికే అవకాశం ఉన్నదన్నారు. అసలే అది పల్లెటూరు. అరకొర వైద్యం! రంగన్ మాత్రం నిశ్చింతగా భగవాన్ పటం దగ్గర కొడుకుని పడుకో బెట్టాడు. తెల్లవారాక ఆ పిల్లవాడు ''రాత్రి భగవాన్ వచ్చి కాలు నిమిరి వెళ్లారు'' అని చెప్పాడు. ఇక నీకేం కాదు అని రంగన్ అన్నాడు. కొద్ది రోజుల్లో విషం విరిగిపోయింది. రంగన్ భార్యతో కలిసి మండలాభిషే కోత్సవానికి వెళ్లాడు. ఆమెకు తీవ్రమైన నడుము నొప్పి వచ్చింది. డాక్టరు విశ్రాంతి తీసుకోమన్నారు. భగవాన్ మీద నమ్మకంతో రంగన్ భార్య డాక్టరు సలహా లెక్క చేయకుండా హాల్లో భగవాన్ ఎదురుగా కూర్చుంది. కళ్లు తిరిగి ఒరిగిపోయింది. మెల్లిగా ఎవరింటికో తీసుకెళ్లి పడుకో పెట్టారు. మర్నాడు మళ్లీ ఆమె భగవాన్ దగ్గరికి వచ్చి కూర్చుంది. ''ఇప్పుడు నొప్పి అసలేమీ లేదు కదమ్మా'' అని రమణులు అడిగారు. ఆమె నొప్పి మాయమైంది. నొప్పి మళ్లీ ఎప్పుడూ రాలేదు. ఒకటా, రెండా ఇలా ఎన్నెన్ని ఉదాహరణలు....!! ఇలా ఎన్నో రకాలుగా రంగన్‌ని రమణులు ఆదుకున్నారు! బాల్యమిత్రుడైన రమణులు రంగన్‌కు పెద్దైన తర్వాత గురువైనారు, సాక్షాత్తూ దైవమైనారు. భగవాన్ పై రంగన్‌కు ఉన్న అచంచల, అపార విశ్వాసం; సంపూర్ణ శరణాగతి అసలైన కీలకం. శరణాగతిలోని రహస్యాన్ని సరిగా అవగాహన చేసుకొని మనమందరం ఆచరించి తరిద్దాం!

- శ్రీ పులిఘెళ్ల వెంకటేశ్వర్లు, రైల్వే ఉద్యోగి, ఆధ్యాత్మిక రచయిత

# శ్రీ భగవాన్ పాద సన్నిధిలో (At the feet of Bhagawan)

ఆంగ్లమూలం: సుందరేశ అయ్యర్
(గత సంచిక తరువాయి) తెలుగు అనువాదం: జి. శ్రీహరిరావు

శ్రీ భగవాన్ కొండ మీద వుంటున్న రోజులలోనే మహాజ్ఞానిగా వారి కీర్తి ప్రతిష్టలు నలుదిక్కులా వ్యాపించాయి. అనేక మతములకు చెందిన ప్రజలు యెంతోమంది వారి దర్శనార్థము వచ్చేవారు. అలాంటి వారిలో ఒకరు నాకు సరిగ్గా గుర్తులేదు - శ్రీరంగం నుంచి కానీ కాంచీపురం నుంచి కానీ వచ్చిన ఒక శ్రీవైష్ణవుడు.

ఆయన చాలా సనాతన నిష్టాపరుడే కానీ శ్రీ భగవాన్ పట్ల యెంతో గౌరవ మర్యాదలు ప్రదర్శించారు. యోగ మార్గంలో అత్యున్నత స్థాయికి చేరుకున్న మహానుభావులు శ్రీ భగవాన్ అని వారు గుర్తించారు. వైష్ణవ సాంప్రదాయానికి విరుద్ధంగా శ్రీ భగవాన్‌కు వారు ఉదయమూ, సాయంకాలమూ సాష్టాంగ ప్రణామములు చేసేవారు. మా అందరికీ ఆశ్చర్యము కలిగేది. శ్రీ భగవాన్ సన్నిధిలో మూడు రోజులు గడిపారు. జీవన్ముక్తుని లక్షణాల గురించి శ్రీ భగవాన్‌తో ముచ్చటించారు. శ్రీ భగవాన్ పట్ల వారికి అమిత గౌరవం వుండింది కానీ వారి మనస్సులో ఒక శంక మిగిలిపోయింది. గురువు ఉపదేశము లేకుండా ఒక జీవన్ముక్తుడు విష్ణుసన్నిధికి ఎలా చేరగలుగుతాడు? వారి గురువు గారికి కూడా యిదే సందేహము కలిగి ఈయనను పంపించారు. శ్రీ భగవాన్‌కు సమ్మతమై వచ్చినట్లయితే, తాను స్వయంగా ఉపదేశ మిచ్చి శ్రీభగవాన్ రెండు భుజాల మీదా వైష్ణవ చిహ్నాలు ముద్రిస్తానని ఈయన ద్వారా కబురు పెట్టారు.

శ్రీ భగవాన్ వంటి అసాధారణ వ్యక్తి శ్రేయస్సు గురించీ తమ

గురువు గారు చాలా ఆదుర్దా పడుతున్నారనీ, వారికి ఉపదేశ మొసంగ మని సాక్షాత్తూ భగవంతుడే వారిని నియమించారనీ శలవిచ్చారు.

ఈ విచిత్రమైన ప్రతిపాదనకు శ్రీ భగవాన్ ఎలా స్పందిస్తారో చూద్దామని అందరూ విభ్రాంతితో ఎదురు చూస్తున్నారు. శ్రీ భగవాన్ మాత్రము తన సహజమయిన మౌన ముద్ర వదలలేదు. తాను వచ్చిన పని సఫలం కాలేదని నిరాశగా, ఆ రాయబారి వెళ్లిపోతాడనుకున్నారేమో శ్రీ భగవాన్. కానీ ఆ వైష్ణవుడు పట్టువిడువ లేదు. మళ్ళీ తన గురువు గారు పంపించిన సందేశము ముందు పెట్టినప్పుడు, శ్రీ భగవాన్ యెటువంటి యిబ్బందీ పడకుండా యిలా అన్నారు "అదే భగవంతుడు నాకు కూడా కలలో కనిపించి ఉపదేశము పొందమని ఆదేశమిచ్చి నట్లయితే తప్పకుండా నేను అంగీకరిస్తాను".

ఈ భక్తుడు వచ్చిన మూడవ రోజున, స్కందాశ్రమానికి ఒక ముదుసలి బ్రాహ్మణుడు వచ్చాడు. తనతో ఒక మూట తెచ్చాడు. శ్రీ భగవాన్‌కు సాష్టాంగ నమస్కారం చేసిన తరువాత స్నానానికి బయటకు వెళ్ళాడు. గమ్మత్తుగా ఆయన తిరిగి రాలేదు. కొంత సేపయిన తరువాత మూటలో ఏముందో అనే కుతూహలంతో శ్రీ భగవాన్ ఆ మూటను విప్పించారు. 'అరుణాచల పురాణము' అనే తాళపత్ర గ్రంథము మూటలో కనిపించింది. ఆ గ్రంధాన్ని కట్టివున్న తాడు విప్పి శ్రీ భగవాన్ చదవసాగాడు.

ఆశ్చర్యం! ఆ గ్రంధంలో ఉపదేశము గురించి ఒక శ్లోకం కని పించింది: "అరుణాచలానికి 24 మైళ్ళ కైవారంలో వున్న యెవరైనా ఎట్టి ఉపదేశమూ లేకుండా నాలో ఐక్యమవుతారు. వారి మాలిన్యాలను తొలగించడానికి ఉపదేశము అవసరము లేదు. ఇది నా ఆజ్ఞ, నా నిర్ణయము". భగవంతుని ఆదేశాన్ని చూచిన ఆ వైష్ణవ భక్తుడు

ఆశ్చర్యచకితుడైపోయాడు. ఆ సమయంలో 'అరుణాచల పురాణము' అక్కడ ప్రత్యక్షమవ్వడమూ, ఆ వృద్ధ బ్రాహ్మణుడు అదృశ్యమవ్వడమూ ఆయనకు చాలా విచిత్రంగా తోచాయి.

ఆ వైష్ణవుని సందేహాలు తీర్చడానికి సాక్షాత్తూ అరుణాచలేశ్వరుడే ఆ శ్లోకాన్ని చూపించారని అందరూ అనుకున్నారు. జరిగినదంతా తన గురువుగారికి నివేదిస్తానని ఆ భక్తుడు శలవు తీసుకున్నాడు.

పరిపూర్ణులయిన జీవన్ముక్తులు ఇంకెవరి నుంచో యేదో స్వీకరించాలనుకోవడం యెంత చిత్రం! (సశేషం)

**జి. శ్రీహరిరావు**, రచయిత, హైదరాబాదు రమణకేంద్రంలో సీనియర్ భక్తులు

## రచనలకు ఆహ్వానం

శ్రీ రమణజ్యోతిలో ప్రచురణార్థం రచనలను ఆహ్వానిస్తున్నాం. రచనలు వ్యవహారిక భాషలో ఉండాలి. భగవాన్ శ్రీరమణ మహర్షికి సంబంధించిన గద్య/పద్య/గేయ రూపాలలో 2 లేక 3 ఏ4 పేజీలకు పరిమితమైన స్వీయ రచనలుగా ఉండాలి. రచనలకు ఎట్టి పారితోషికము లభించదు. ప్రచురణకు అంగీకరింపబడని రచనలను తిరిగి పొందగోరువారు తగినంత పోస్టేజి (స్టాంపులు) అంటించబడి తమ అడ్రసు వ్రాయబడిన కవరును జత చేయాలి. రచయితలు తమ విద్యార్హతలు, వయస్సు, అడ్రసు, రచనా వ్యాసంగంలో తమ అనుభవం, తదితర వివరాలను క్లుప్తంగా తెలియపరచాలి.

*"అహం తొలగని వైరాగ్యం నిష్ప్రయోజనం"*

# రమణకేంద్రం వార్తలు

**జనవరి 3, 10, 24:** తేదీలలో సత్సంగ కార్యక్రమాలు: డా॥ కే.యస్. గారిని గురించి భక్తుల ఉపన్యాసములతో, పాటలతో సాంప్రదాయానుసారం జరిగాయి.

జనవరి 17 మౌనం (ధ్యానం)లో భక్తులు నిమగ్నులయ్యారు.

జనవరి 11 శ్రీరమణ కేంద్రం వ్యవస్థాపకులు డా॥ కే. సుబ్రమణియన్ (కే.యస్.) గారి స్మారక దినోత్సవం సాయంత్రం 5 గం॥లకు జరిగింది. అనేక సంవత్సరాలుగా శ్రీ కే.ఎస్. స్మారక దినం జరుపుకొనే సాంప్రదాయం కేంద్రంలో ఉంది. కేంద్రం భక్తులు శ్రీ రాజారావు ప్రార్థనా గీతంతో కార్యక్రమం ప్రారంభమైంది. నగరంలో పేరు గాంచిన ఛార్టర్డ్ అకౌంటెంట్ శ్రీ కే.ఎస్. సన్నిహితులు అయిన శ్రీ సి. సురేష్ ప్రధాన వక్తగా పాల్గొన్నారు. తొలుత కేంద్రం అధ్యక్షులు శ్రీ ఎమ్. వేణుగోపాల్ తమ స్వాగతోపన్యాసం ద్వారా అతిథులను పరిచయం చేశారు. శ్రీ సురేశ్ మాట్లాడుతూ భగవాన్ శ్రీరమణ మహర్షిని గురించి అంతగా తెలియని ప్రాంతంలో అవిరళ కృషి సల్పి కే.ఎస్. గారు కొద్దిమంది భక్తులతో రమణ సత్సంగం ప్రారంభించారని, కాలక్రమేణా అది శ్రీరమణ కేంద్రంగా అభివృద్ధి చెందిందని తెలిపారు.

శ్రీ కే.ఎస్. ఒక గొప్ప త్యాగశీలి అని, ఉదార స్వభావుడనీ, జాలి, ప్రేమ, దయ, నిరాడంబరత లాంటి ఎన్నో విశిష్ఠ గుణాల్ని కలవాడని అనేక ఉదాహరణలను ఇచ్చి వివరించారు. కే.ఎస్. గారి తనయుడు ప్రొఫెసర్ ఉపేంద్రన్ మాట్లాడుతూ తమ తండ్రి కేవలం ఆధ్యాత్మిక

విషయాలలోనే కాకుండా కుటుంబ విషయంలో కూడా ఎంతో శ్రద్ధ వహించేవారనీ, తమను క్రమశిక్షణతో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారని అందుకు తాము ఎంతో ఋణపడి ఉన్నామని అన్నారు. కేంద్రం పూర్వ కార్యదర్శి శ్రీ శివకుమార్, కీలక భక్తులు శ్రీ ఎ.వి. రమణయ్య డా॥ కే.ఎస్. గారు తన నిరాడంబర జీవన విధానంతో రమణ మార్గంలో పయనిస్తూ, ఎలా సహచర భక్తులకు తగిన సూచనలిచ్చి అదే మార్గంలో తామూ నడక సాగించేలా తీర్చిదిద్దారో వివరించారు.

కేంద్రం కార్యవర్గ సభ్యురాలు శ్రీమతి కే. స్నేహా చౌదరి ప్రయోక్తగా వ్యవహరిస్తూ కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించారు. కేంద్రం ఉపాధ్యక్షులు శ్రీ పి. రాఘవేంద్ర వందన సమర్పణ చేశారు. సభ ముగిసిన తర్వాత ప్రసాద వితరణ జరిగింది. కేంద్రం ఇతర కార్యవర్గ సభ్యులు, భక్తుల సహకారంతో కార్యక్రమం విజయవంతమైంది.

శ్రీ కాట్రావులపల్లి యుగంధర్ భగవాన్ ప్రేరణతో ఒక కీర్తనను రచించి జనవరి 31 ఆదివారం మన కేంద్రంలో జరిగిన సత్సంగంలో పాడి భక్తులను ఆనందింప చేశారు.

*"మనుష్యులు నిరంతరం ఏవో ప్లాన్లు వేస్తూ ఉంటారు. నిజానికి భగవంతుడు ఒక ప్లాను ప్రకారమే ఈ విశ్వాన్ని నడిపిస్తున్నాడు. ఇదే అమలు జరుగుతుంది కనుక, వివేకవంతులై ప్లాన్లు వేయడం మాని భగవంతుని శరణాగతి చెందటమే ఏకైక సాధన."*

సూచన: పాఠకులు రమణజ్యోతి పై తమ స్పందనలు తెలియజేస్తే ప్రచురింపగలం.

బాలలకోసం

# రమణ తాత-2

\- పామరాజు వెంకట లావణ్య రావు

భగవాన్ శ్రీరమణ మహర్షుల వారి అనుచరగణంలో మనుష్యులతోపాటు జంతువులు కూడా ప్రత్యేకస్థానం కలిగి వుండేవి. అందులో కోతులు ముఖ్యమైనవి.

సరళ: సార్! రమణతాతకు కోతులు, పక్షులు, జంతువులు అంటే ఇష్టమట గదా వాటి గురించి చెబుతారా?

టీచరు: సరే! మొదట కోతుల కథ చెబుతాను.

రమణాశ్రమంలో కోతులు రమణతాతతో ఎంతో స్నేహంగా ఉండేవి. ఆయన వాటిని నిశితంగా పరిశీలించి వాటి భాషను నేర్చుకున్నారు. కోతులనుగాని, మరి ఏ ఇతర జంతువును గానీ అది, ఇది అనే వారు కాదు. తాతకు ప్రియమైన కోతి పేరు "నొండి". అది ఎలా ఆశ్రమంలో చేరిందో చెప్తాను. ఒకసారి చిన్న కోతిపిల్ల మీద కోతుల రాజుకు కోపమొచ్చి కరచింది. ఆ కోతి పిల్ల క్రింద పడి మూర్ఛబోయింది. తక్కిన కోతులన్నీ అది చనిపోయిందనుకొని దానిని వదిలి వెళ్లిపోయాయి.

సరళ: అయ్యో పాపం! అప్పుడు ఏమయింది?

టీచరు: ఆ కోతిపిల్ల నెమ్మదిగా కుంటుకుంటూ విరూపాక్ష గుహ దగ్గరికి వెళ్లింది. తాత దానిని చూచి చేతులలో తీసుకొని గాయాలకు కట్టుకట్టి రక్షించారు. నెమ్మదిగా అది కోలుకుంది కాని కాలు కుంటిదయింది. కాబట్టి దానిని ముద్దుగా నొండి (కుంటి) అని పిలిచేవారు. 'నొండి' అంటే తాతకు ఎంతో ప్రేమ.

సరళ: తర్వాత 'నొండి' తక్కిన కోతులుండే చోటుకు వెళ్లిపోయిందా?

టీచరు: కోతులలో వర్గాలుండేవి. నొండిని దాని వర్గం కోతులు తిరిగి వాటిలో చేర్చుకొన్నాయి. నొండితో పాటు అవి కూడా ఆశ్రమానికి వచ్చి మర్యాదలు పొంది వెళ్తుండేవి. నొండికి మాత్రము తాత దగ్గర చనువు ఎక్కువ. తాత తొడ మీద కూర్చొనేది. నొండికి కోపం ఎక్కువ. శుభ్రంగా ఉండేది. ఒక్క అన్నం మెతుకు కింద పడినా ఏరుకుని తింటుంది. ఒకరోజు ఎందుకనో అన్నం పారవేసింది. తాత "నొండీ! అన్నం పారవేసావా?" అని అరిచారు. నొండికి కూడా కోపం వచ్చింది. తాతను కొట్టింది. తాత దాని మీద అలిగి తన తొడ మీద కూర్చోనివ్వలేదు. నొండి కొన్ని రోజుల పాటు బతిమాలింది. తాత క్షమించి తిరిగి తన తొడ మీద కూర్చోపెట్టుకొన్నారు. ఇంకొక సారి నొండి కోసం వేడిపాలను చల్లారుస్తున్నపుడు అది తన పాలు తాత త్రాగేస్తాడనుకొని ఆయనను కొట్టింది. వెంటనే తప్పును తెలుసు కొని క్షమాపణ కోరి తొడపై కూర్చొనింది. తాత ఏమీ అనలేదు.

ఒకసారి ఒక భక్తుడు పరుగెత్తుకొని వచ్చి "పెద్ద కోతుల గుంపు వస్తోంది. ఒకవేళ వాటి పిల్లను ఇక్కడ ఉంచుకొన్నందుకు కోపంలో అవి వస్తున్నాయేమో?" అని అన్నాడు. "ఏమీ కాదు చూడండి" అన్నారు తాత. ఒక ముసలికోతి నొండిని తాత తొడపై నుండి క్రిందకు లాగి తమతో కలుపుకొంది. తాత "నొండీ! ఒకవేళ నీవు రాజయితే మమ్మల్ని మరచిపోతావా?" అన్నారు నొండిని చూచి. కొంతకాలానికి ఆ గుంపు 'నొండిని' రాజుగా చేశాయి. నొండి ఆశ్రమంలో పట్టాభిషేకం చేసుకోవాలని అక్కడకు వచ్చింది. ఆశ్రమంలో తాత లేరు. నొండికి కోపం వచ్చి అక్కడి చెట్లను ధ్వంసం చేసింది. మరునాడు తాత "నొండి యిలా ఎందుకు చేసిందా?" అని అనుకొన్నప్పుడు, నొండి ఒక చెట్టుమీదకు ఎక్కి ఒక కొమ్మ మీద నుండి క్రిందకు దూకి కూర్చొనింది. అప్పుడు ఒక ముసలి కోతి వచ్చి దానికి సలాం చేసింది. అప్పుడు నొండి పట్టాభిషేకం చేయించు కొందని తాతకు అర్థమైంది.

## Statement of Ownership and Other Particulars of Sri Ramana Jyothi
### (as per FORM—IV Rule 8)

| | | | |
|---|---|---|---|
| 1. | Place of publication | : | Hyderabad. |
| 2. | Peroidcity of publication | : | Monthly |
| 3. | Printer's Name, Nationality, and Address | : | P. Keshava Reddy<br>Indian<br>Sri Ramana Kendram,<br>2-2-1109/A, Batakamma kunta,<br>Hyderabad - 500 013. |
| 4. | Publisher's Name, Nationality, and Address | : | P. Keshava Reddy<br>Indian<br>Sri Ramana Kendram,<br>2-2-1109/A, Batakamma kunta,<br>Hyderabad - 500 013. |
| 5. | Editor's Name, Nationality, and Address | : | S.V. Rajeswar (Telugu) - Indian<br>V. Krithivasan (English) - Indian<br>Sri Ramana Kendram,<br>2-2-1109/A, Batakamma kunta,<br>Hyderabad - 500 013. |
| 6. | Name& Addresses of Indviduals, Who own the News paper and partners or share holders holding more than 1% of the Share capital | : | Fully owned by<br>Sri Ramana Kendram, Hyderabad |

I, P. Keshava Reddy, here by declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Sd/-

Date : 01-03-2016

P. Keshava Reddy

# THE WOMEN IN BHAGAVAN'S KITCHEN

Vimal Balasubrahmanyan

The first time I read about the women who worked with Bhagavan in the kitchen was in *Ramana Smriti*, way back in 1989. At that stage I had only read K.Swaminathan's biography of Bhagavan and, perhaps, *Talks*. I had visited Ramanashram once and was still a 'tentative' devotee.

I liked the fact that Bhagavan did tasks like cutting vegetables and grinding chutney. It delighted my feminist heart and assured me that I could follow Bhagavan while being true to my belief in gender equality. I came across the women in the kitchen again when I read *Unforgettable Memories,* compiled by A.R. Natarajan. I was fascinated to know that the kitchen helpers had been interviewed by the well-known Telugu writer, Chalam. It was in 2005, that I chanced upon detailed extracts translated from Chalam's book about the women who had worked in Bhagavan's kitchen in the 1930s, and who recalled their experiences with so much freshness years later in the 1950s when they were interviewed. These accounts give us a vivid picture of Bhagavan's kitchen *leela.*

The kitchen workers don't figure in any of the biographies though Bhagavan is described as doing humble kitchen tasks and other ashram jobs to illustrate the simplicity of his life. As I see it, the women in Bhagavan's kitchen are important devotees through whom Bhagavan gives us many important teachings. The relevance of these teachings goes beyond the kitchen, they are applicable in all spheres of our life. I admire these women. They were *sadhakas* constrained by a social, cultural and economic milieu in which even coming to visit

Bhagavan was difficult. To live in his presence and receive his teachings may have been beyond their wildest dreams. It became possible only because they could cook, the ashram needed volunteer cooks and, most important, because Bhagavan chose to cook *with* them. 'With' is the operative word here. From their narratives it is clear that Bhagavan transformed the kitchen for them into a Vedanta school.

Before listing the teachings in the kitchen, it would be helpful to recall the circumstances in which they were imparted. In the 1920s and 30s, kitchen work was done by volunteers, women and men. Only Brahmins did the cooking. The available translated extracts from Chalam's book give us the stories of Shantammal, Sampoornammal, Subbalakshmammal and Lokamma. There's mention also of a Thenamma and a Venuamma. There may be others whose stories we don't know. The men who helped in the kitchen also did other ashram tasks. For the moment let's just look at the women. The photographs show that they were Brahmin widows, shaven headed, wearing white. Like other ashram volunteers they could have their food at the ashram, but there was no arrangement for them to stay the night and they would therefore leave after the evening meal. It is not clear what they did for accommodation in Tiruvannamalai town, but they seem to have managed. They would walk to the ashram every morning at dawn.

Before they left, Bhagavan would check with them what ingredients had to go into the next day's meal. Coming early they would find that Bhagavan and the male helpers had cut the vegetables, soaked the dals, ground the chutney. Raja Iyer says that making idlis was his task. We get a picture of team work, no 'high' or 'low' jobs in Bhagavan's kitchen, everyone doing

whatever needed to be done. Ashram workers were expected to stick to their jobs and not sit in Bhagavan's presence in the Hall until their tasks were done. The men could commune with Bhagavan in the hours after dinner and listen to his teachings before going to sleep.

The women were able to experience the presence of Bhagavan only because he worked alongside them in the kitchen. It's important to remember that these women did not come merely to earn their food by working as volunteers. Nor did they come thinking they could earn *'punya'* by rendering 'service'. Like everyone else, they came to Bhagavan seeking solace, knowledge, upadesa, and peace. My impression is that they did not have the means to live independently in the town, as sadhakas, like many other women devotees—Nagamma, Echchamal, Mudaliar Paati, Kanakkammal, Mrs. Talyarkhan, Rhoda McIver, and others including some foreign women. It was the availability of kitchen work and their ability to cook that made it possible for them to live in Bhagavan's presence.

We learn that Shantammal had difficulty in raising the train fare from her native Ramanathapuram to Tiruvannamalai. Lokamma's relatives would not 'allow' her to make the trip. Our knowledge of social and cultural history tells us that life at 'home' could not have been much of a picnic for these women. But their narratives tell us that they found not just a home but a haven living near Bhagavan. And, incidentally, doing the same cooking which they would have had to do in so-called 'home'. Except that there it was tedious, here it was bliss.

The irony is that the very circumstances – widowhood, economic dependence—that made life with the family and community oppressive proved to be the trigger enabling them to

live in Bhagavan's presence. One feels incredibly moved to hear Lokamma saying (when she eventually gets 'permission' to visit Bhagavan and stay a week at the ashram): 'Bhagavan, I have no-one to call my own but you.'

And Chalam is the person to thank for bringing these narratives to light. I doubt if any of these women would have themselves written their experiences in such graphic detail. Did they even have an inkling that each of them had a story waiting to be told? Chalam has ensured that this goldmine did not remain undiscovered. *(To be continued)*

* * *

## What is the need for Learning?

Asked if Sri Bhagavan had read "Kamba Ramayana", Bhagavan said, "No. I have not read anything. All my learning is limited to what I learnt before my $14^{th}$ year. Since then, I have had no inclination to read or learn. People wonder how I speak of Bhagavad Gita, etc. It is due to hearsay. I have not read Gita, nor waded through commentaries for its meaning.

When I hear a *sloka* (verse) I think that its meaning is clear and I say it. That is all and nothing more. Similarly with my other quotations. They come out naturally. I realise that the Truth is beyond speech and intellect. Why then should I project the mind to read, understand and repeat stanzas, etc.? Their purpose is to know the Truth. The purpose having been gained, there is no use engaging in studies."

Sri Bhagavan continued, "Probably, all my studies were finished in past births and I was surfeit. There is therefore no *samskara* operating now in that direction."

(Talks with Sri Ramana Maharshi: Talk No. 418)

# ANANYA BHAKTHI

V. Krithivasan

The term *Ananya Bhakthi* is used very often by followers of *Bhakthi marga* to denote an excellent form of *Bhakthi*. *Anya* means 'other' and *Ananya* means 'no other'. It is generally understood as devotion for the chosen god and to 'no other'. Without any distraction, one worships only one's own god and so this form of *Bhakthi* is considered as excellent.

Sri Bhagavan views *Ananya Bhakthi* totally differently. As far as he is concerned, the entity that qualifies to be called as the 'other' is only the ego, being an illusory thing. *Ananya* then is denial of a separate existence for the ego; it is refusal to accord an independent reality to the ego. The verse 8 of Upadesa Saram says, " Rather than *Anya Bhava* (or *Bheda Bhava)*, *Ananya Bhava* which is practiced with the conviction 'He is I (*Soham)*' is indeed best among all forms of meditation."

The implication of this verse is, "He is all that exists; me, the individual self, cannot exist apart from Him". As long as the *Bhaktha* subscribes to the idea of a God separate from himself, he remains separated from the highest Reality which is verily his own true nature.

This highest form of *Bhakthi* is revealed in Sri Bhagavan's outpouring of Love for Arunachala. In the third verse of *Padhigam* he says, using the *Ninda Stuti* style (the form of poetry which is praise couched as blame), "Drawing me with the cords of Your grace, although I had not even dimly thought of You, You did decide to kill me outright. How then has one so weak as I offended You that You have left the task unfinished? Why do You torture me thus, keeping me suspended between life and death? Oh Arunachala! **Fulfil Your wish, and long survive me all alone, Oh Lord!"**

Here, 'killing' refers to destruction of the ego. Arunachala, out of his abundant Grace, decides to destroy the ego of Venkatraman, whereby, only He remains in the end. The great Impersonal Being that we know as Bhagavan Ramana is Arunachala Himself, acting through him. This is the result of *Ananya Bhakthi.* One sees the fragrance of *Ananya Bhakthi* in many verses in *Akshara Mana Malai:*

***Arunachala! You do root out the ego of those who dwell on their identity with You, Oh Arunachala! (1)***

***Blazoned as the devourer of Your votaries, how can I survive having embraced You, Oh Arunachala? (24)***

***I came to feed on You but You have fed on me; now there is peace, Oh Arunachala! (28)***

***Reveal Yourself! You only are Reality, Oh Arunachala! (43)***

***When I took shelter under You as my One God, You did destroy me altogether, Oh Arunachala! (48)***

***Unite with me to destroy (our separate identities as) You and me, and bless me with the state of ever vibrant joy, Oh Arunachala! (56)***

***Have You not bartered cunningly Yourself for me (for my individuality is lost)? Oh, You are death to me, Oh Arunachala! (62)***

***The moment You did welcome me, did enter into me and grant me Thy divine life, I lost my individuality, Oh Arunachala! (95)***

***As snow in water, let me melt as love in You, Who are love itself, Oh Arunachala! (101)***

The following incident narrated by Annamalai Swami illustrates the point being made about *Ananya Bhakthi.* This took place after more than ten years that Annamalai Swami

spent with Sri Bhagavan in the Ashram, engaged in various construction activities. When Sri Bhagavan felt that it was time Annamalai Swami undertook serious *sadhana*, this is what happened. Annamalai Swami says,

"Whenever I visited Bhagavan, he would always talk to me with a lot of love and affection. Unfortunately, as I was soon to discover, this period of my life was drawing to a close. One day, when I entered the hall, Bhagavan covered his head and face with a dhoti and refused to look at me. This was very unusual. He normally greeted me with friendly words. He behaved in exactly the same way on the two nights that followed. On the third day I asked him, "Why is Bhagavan covering his face like a Muslim woman every time I come into the hall? Does this mean that I should not come here anymore?"

Bhagavan replied, rather cryptically, "I am just minding my business. Why are you talking to me?" I took this to be an indication that Bhagavan did not want me to come to see him anymore. I walked out of the hall and stood under a tree. After some time Bhagavan called me back into the hall. I noticed there was no else there at the time. "Are you an atheist who has no belief in God?" asked Bhagavan. I was too puzzled to make a reply.

"If one has no faith in God," Bhagavan eventually continued, "one will commit a lot of sins and be miserable. But you, you are a mature devotee. When the mind has attained maturity, **in that mature state, if one thinks that one is separate from God, one will fall into the same state as an atheist who has no belief in God.** You are a mature *sadhaka.* It is not necessary for you to come here anymore. Stay in Palakkothu and do your meditation there. Try to efface the notion that you are different from God."

I left the Ashram and never went back again. Although my room is only about 200 metres from the Ashram, I have not visited the Ashram even once after that fateful day in the 1940s. Bhagavan had once told me, 'Do not cling to the form of the Guru, for this will perish; do not cling to his feet for his attendants will stop you. The true Bhagavan resides in your Heart as your own Self. This is who I truly am.'" *(This is from David Godman's excellent book on Annamalai Swami, 'Living by the Words of Bhagavan')*

In the words of Arthur Osborne, 'It is not a question of whether there can be a God apart from you; rather, **it is a question of whether there can be a 'you' apart from God.'**

* * *

## On Giving up the 'I'……

Devotee: If 'I' also be an illusion, who then casts off the illusion?

Maharshi: The 'I' casts off the illusion of 'I' and yet remains as 'I'. Such is the paradox of Self-Realisation. The realised do not see any contradiction in it. Take the case of bhakti - I approach Iswara and pray to be absorbed in Him. I then surrender myself in faith and by concentration. What remains afterwards? In place of the original 'I', perfect self-surrender leaves a residuum of God in which the 'I' is lost. This is the highest form of devotion -*parabhakti*, *prapatti*, surrender or the height of *vairagya*. You give up this and that of 'my' possessions. If you give up 'I' and 'Mine' instead, all are given up at a stroke. The very seed of possession is lost. Thus the evil is nipped in the bud or crushed in the germ itself.

(Talks with Sri Ramana Maharshi: Talk No. 28)

# HEMALEKHA, THE SAINTLY PRINCESS

*'Tripura Rahasya'* is one of the greatest works of ancient India that expounds *Advaita Vedanta*. Sri Bhagavan would often quote from it to emphasise a point. This Sanskrit work is composed as a dialogue between sage Dattatreya and Parasurama. It begins with an exhortation from Dattatreya that *Atma Vichara* is the only way to attain the highest good. If once *Vichara* takes root, the highest good has been reached in this life for all practical purposes. He further adds that association with the wise, *Satsang,* must precede *Vichara.* To illustrate this point, he narrates the story of Hemalekha. Through association with this young lady saint, her husband and later through him, all his family members and the citizens and people of all classes in his land, became realized beings. It is interesting to see Hemachuda progressing gradually through the stages of *Satsang, Vairagya,* Faith-Grace-and Effort, *Atma Vichara,* Self-absorption and finally *Jivan Mukthi,* all in a life-time.

**Satsang**

There was once a prince by name Hemachuda. During a hunting expedition in a forest, he met a charming maiden of extraordinary beauty by name Hemalekha. Hemachuda fell hopelessly in love with her at first sight. With the permission of her foster father, he married her and returned with her to his capital. The loving couple passed a very happy honeymoon in a number of mansions and resorts. Many days passed and the prince noticed that his young wife was not as amorous as himself. Though she was essentially happy, she was not interested in seeking pleasure or enjoying it. She seemed to live in a world of her own, quite indifferent to whatever happened around her. The prince pressed her to reveal her state of mind.

Hemalekha smiled gently and said, "O prince! It is not that I do not love you. I am trying to find what the greatest joy in life

is; a joy that never becomes distasteful. If you notice carefully, possession of any kind is not constant in its capacity to please one always. Even the king of the land is full of worries all the time, despite his power over his land and his subjects, and the riches and resources available at his disposal. No one seems to possess everything that is sufficient for lasting happiness.

"That cannot be happiness which is tinged with misery. Misery is of two kinds; that caused by the body and the other by the mind. Mental suffering is far worse than physical pain. The whole world seems afflicted with suffering and distraction of the mind. If you analyse, you will see that desire is the cause for mental suffering. Respite gained by the fulfillment of one desire cannot be happiness because, there is another waiting to take its place. Desires push you into endless actions.

"You consider me beautiful and derive pleasure out of my beauty. The beauty that you perceive in me is only the reflection of the subtle concept already in your mind. The mind draws an image of something beautiful in conformity with its own repeated conceptions. The repeatedly drawn image becomes clearer and clearer till it appears solidly as an object. An attraction springs up in mind by constant mental association. The mind becomes restless and stirs up the senses and seeks fulfillment of its desires in the object. Oft- repeated mental pictures is the reason for infatuation. The idea of beauty lies in one's own desire innate in the mind. One whose mind is composed is not swayed by desires."

Hemachuda was astounded to receive this reply from his beautiful wife. Hemalekha continued, "My dear, consider the bodily attraction between man and woman. Shaped of fat and flesh, filled with blood, covered by skin, ribbed by bones, covered with hair, containing bile and phlegm, a pitcher for faeces and urine, generated from semen and ova and born from the womb,

such is the body! Just think of it! How can anyone find delight in this?"

**Vairagya**

Hemachuda was fascinated by the logic of his wife's forceful words. As he thought more and more about Hemalekha's words, he started developing a distaste for earthly pleasures. He discussed again and again with his wife about the nature of sensory pleasures and their inability to produce lasting fulfillment. A sense of detachment or Vairagya started developing in prince Hemachuda.

Enjoyments ceased to interest him, but the force of habit still remained with him. He was therefore unable to enjoy himself or desist all of a sudden. He became repentant when he fell a prey to his old habits. His mind was swinging like a pendulum between the old habits and the wisdom gained from his wife. He became melancholic.

Hemalekha became aware of the change in him and asked him one day why he had lost his old cheer. He told his wife, "Hemalekha, what you told me on the last occasion has barred all means of pleasure for me. I find nothing that can make me happy, just as a man who is awaiting his execution feels." Hemalekha was pleased to hear this. She felt it was a good symptom and saw that Grace of the Lord was working in him.

**Faith, effort and grace**

Hemalekha decided to impart further knowledge to Hemachuda. She told him that developing faith in the words of the wise, was a very important factor in achieving the Supreme goal. She told him, "People will not gain anything, either during their lifetime or after death, by endless discussions or blind acceptance. Of the two however, there is hope for the latter but none for the former. Beware of intellectual gymnastics parading as logic." Hemachuda asked his wife, "My dear! You say that

faith bestows the highest good. But on what should I place my faith?"

Hemalekha answered, "O Prince! That is best which does not yoke you again to suffering. Whatever has the impress of misery cannot be good. Discriminating zeal is what is needed in assessing the right path. You will be quickly benefited if you turn away from dry, ruinous logic and engage in purposeful discussions. Be guided by the experience of the wise, accompanied by zeal and constant efforts. More than anything else, the Lord's Grace is needed. Without it, one cannot overcome the delusion caused by the mind. Therefore worship the Primal Cause of the universe as the starting point. Be devoted to Him. He will soon enable you to succeed in your attempts to destroy the illusion. Surrender yourself directly and unhesitatingly to Him. He will ordain the best for you and you need not ask for it. Of all methods of approach to God, loving dedication to Him is the best and surest in its results. He is the Transcendent Being, formless, and out of Grace to His devotees, He assumes a form. Therefore, be wise and worship the one pure, unblemished Transcendence. If unable to comprehend this state, one may worship Him with a concrete form."

Hemachuda, on hearing the truth about the need for God's Grace in his quest for supreme knowledge, took to worshipping Him with intense devotion. By and by, the Supreme Being's Grace descended on him. He became totally indifferent to pleasure because his mind was entirely absorbed in the practical investigation of the Truth. Once more Hemachuda sought his wife for further guidance to reach the state she was enjoying. Hemalekha was pleased to see the prince in a calm frame of mind. She decided to take him to the next level in his quest. She started instructing him about the greatest path to *Moksha*, namely ***Atma Vichara.*** (From Tripura Rahasya, a publication of Sri Ramanashram) *(To be continued)*

# SHAPER SHAPED

In days gone by I used to be
A potter who would feel
His fingers mould the yielding clay
To patterns on his wheel;
But now, through wisdom lately won,
That pride has gone away,
I have ceased to be the potter
And have learned to be the clay.

In other days I used to be
A poet through whose pen
Innumerable songs would come
To win the hearts of men;
But now, through new-got knowledge
Which I hadn't had so long,
I have ceased to be the poet
And have learned to be the song.

I was a fashioner of swords,
In days that now are gone,
Which on a hundred battle-fields
Glittered and gleamed and shone;
But now I am brimming with
The silence of the Lord,
I have ceased to be sword-maker
And have learned to be the sword.

In by-gone days I used to be
A dreamer who would hurl
On every side an insolence
Of emerald and pearl.
But now I am kneeling
At the feet of the Supreme
I have ceased to be the dreamer
And have learned to be the dream.-

- Harindranath Chattopadhyaya
(Renowned Poet -Devotee of Bhagavan)

*   *   *

## UPADESAM

Desur Akhilandammal came to Tiruvannamalai to have darshan of Bhagavan. It was a full moon day. As per custom, Bhagavan had his head shaved on that day. One of the devotees came to Akhilandammal and told her, "Now Bhagavan will have his bath after the shaving of his head. Then he will come and sit down in the hall. You go and ask him to give you some *upadesam.* Today is a very good day for obtaining *upadesam* from one's guru. He will surely give you *upadesam* if you ask him."

Akhilandammal did not know anything about such customs and practices. She went to Bhagavan and in all innocence, she stretched out her arms and asked, "Please give me *upadesam*, Bhagavan." Bhagavan looked at her kindly and asked, "What do you want to know?"

She just stared at him speechlessly. Then Bhagavan softly said, **"Always hold on to your Self."**

(From Ramana Thiruvilayadal Thirattu, Sri Ramanashram Publication)

# AN UNEXPECTED GLIMPSE INTO REALITY

A devotee had an extra-ordinary experience while sitting in Bhagavan's presence. He was granted a taste of Bhagavan's exalted state briefly, which left him overwhelmed. Wanting to remain anonymous he says,

"I felt a pull in the region of the heart, similar to what I felt two days previously but much stronger in intensity. My mind was completely arrested and stilled, but I was wide awake. Suddenly, without any break in my consciousness, the "I" flashed forth! It was self-awareness, pure and simple, steady, unbroken and intensely bright, as much brighter than ordinary consciousness as is sunlight brighter than the dim light of a lamp. In ordinary consciousness the "I"-sense dimly remains in the back ground, as a matter of inference or intuition, the whole of the consciousness being occupied by the object. Here, "I" came to the foreground, occupied, or rather became, the whole consciousness and intensely existed as pure consciousness, displacing all objects. I was, but I was neither the subject nor the object of this consciousness. I WAS this consciousness, which alone existed. There were no objects. The world was not, neither the body nor the mind; no thought, no motion; time also ceased to exist. I alone existed and that I was consciousness itself, self- luminous and alone, without a second....

Suddenly, and again without any break in my consciousness, I was brought back to my normal, ordinary consciousness. A great miracle had been performed in broad daylight in the presence of so many people, without their knowing it. No argument of the greatest philosophers and scientists of the world will now make me doubt the possibility of experiencing the "I" in its pure state or pure consciousness, without any subject object relationship.

Of course, I myself had not the least inkling of such a state even a second earlier, and I never expected to get such an experience. I, an insignificant creature, wallowing in the mud of mundane existence, and without any *sadhana,* being granted this supreme experience! An experience which is rarely obtained even by great Yogis after austerest spiritual practices strenuously performed for ages together. Such is the wonder of His Grace! Immeasurable and unfathomable Grace! Truly has it been said "Unasked Thou givest, this is Thy imperishable fame."

(Source Golden Jubilee Souvenir, the last article)

* * *

**Among all means of liberation, Bhakthi is supreme. To seek earnestly to know one's real nature – this is said to be Bhakthi**

– Viveka Chudamani- V 31

* * *

---

**Life Subscription (15 years): Rs.500/- Annual Subscription: Rs.50/-** (Cash/M.O./ D.D./Cheque only), favouring **Sri Ramana Kendram, Hyderabad.** Add Rs.15/- for outstation cheques. Outside India **U.S.$125. (Life) U.S. $ 10 (Annual).**
Donations in favour of Sri Ramana Kendram, Hyderabad are exempt (50%) from Income Tax under Section 80G.

Address of Sri Ramanasramam: Tiruvannamalai, Tamilnadu-606 603.
Ph.04175-237200, Office No.: 04175-236624
email: ashram@sriramanamaharshi.org
For Accommodation: email: stay@gururamana.org
Mobile: 09244937292, website: www.sriramanamaharshi.org

Printed and Published by **Sri P. Keshava Reddy** on behalf of **Sri Ramana Kendram** and printed at Reddy Printers, 1-9-809, Adikmet, Hyderabad - 500 044 and published from **Sri Ramana Kendram** at 2-2-1109/A, Batakammakunta, Hyderabad - 500 013, Editor (Telugu) : **Sri S.V. Rajeswar** and Editor (English) **Sri V. Krithivasan**

# శ్రీ రమణ జ్యోతి
ఏప్రిల్ 2016
ఈ సంచికలో ...

# Sri Ramana Jyothi
April 2016
IN THIS ISSUE ...


| | | | |
|---|---|---|---|
| 1. | సంపాదకీయం | | 2 |
| 2. | కె.యస్. గారి 30వ ప్రవచనం | తాడిమేటి సత్యనారాయణ | 4 |
| 3. | రమణతత్త్వం | జి.వి. రామకృష్ణ మూర్తి | 9 |
| 4. | శ్రీ శంకరాచార్య | పింగళి సూర్యసుందరం | 15 |
| 5. | ఆత్మసాక్షాత్కార సూత్రాలు | దోనెపూడి వెంకయ్య | 18 |
| 6. | భగవాన్ ప్రస్తుతం-భవిష్యత్తు | డా॥ వి. రామదాస్ మూర్తి | 21 |
| 7. | శ్రీ భగవాన్ పాద సన్నిధిలో | జి. శ్రీహరిరావు | 27 |
| 8. | రమణకేంద్రం వార్తలు | | 29 |
| 9. | రమణ తాత-3 | పామరాజు వెంకట లావణ్య రావు | 30 |
| 10. | Hemalekha, the saintly princess | | 32 |
| 11. | Heart and Mind | Nanduri Sri Ramamohan | 33 |
| 12. | "I am awaiting your command", says the Lord! | .... | 41 |
| 13. | Kitchen Upadesas | Vimal Balasubrahmanyan | 44 |
| 14. | Nayana's intellectual power | .... | 47 |


**శ్రీ రమణజ్యోతి వ్యవస్థాపకులు : కీ॥శే॥ డా॥ కె. సుబ్రహ్మణియన్**
**(వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీరమణకేంద్రం)**


**Editorial Board:** Telugu: **S.V. Rajeswar** (Editor), **P.V. Lavanya Rao, K. Subbalakshmi**
English: **V. Krithivasan** (Editor), **N.S. Ramamohan, Sneha Choudhury**

# సంపాదకీయం

ఒకసారి మురుగనారు తన ముందు సాష్టాంగ ప్రణామము చేస్తుండగా శ్రీ భగవాన్ ఒక ప్రశ్న వేశారు. శ్రీ మురుగనార్ అలానే నేలమీద ఉండి శ్రీ భగవాన్‌కి సమాధానం చెప్పారు. ఆయన అభిమతం, భగవాన్ అడగగానే సమాధానం చెప్పాలి, లేచే అంతటి వరకు ఆగరాదు అని.

అకుంఠిత విశ్వాసము, అచంచలమైన భక్తికి శ్రీ మురుగనార్ ప్రతీక. అందుకే శ్రీరమణ మహర్షి యొక్క అనుగ్రహాన్ని సంపాదించిన భక్తులలో అగ్రగణ్యుడయ్యాడు. అపారమైన తమిళ పాండిత్యం ఉన్న శ్రీ ముగవైకణ్ణ మురుగనార్, ఎన్నో తమిళ గ్రంథములు శ్రీరమణ మహర్షి పై రచించి, కలలోకూడ ఇతర దైవములను తలవని ఏకభక్తి స్వరూపుడు.

వారు తమ జీవితకాలంలో శ్రీ భగవాన్‌తో చేసిన సంభాషణలలో ఒక రసవత్తరమైనది పరిశీలిద్దాం.

శ్రీ మురుగనార్ ''ఆత్మ అనుగ్రహరూపంగా వరదయై నీరై ప్రవహిస్తోంది. ఆ ఆత్మానుగ్రహంలో మునకలు వేస్తున్నవాడు, అనుగ్రహం లేదే యని వాపోవడం గంగానదిలో గొంతు వరకు మునిగి నిల్చున్నవాడు ''దాహం, దాహం'' అని అలమటించి నట్లుంటుంది'' అని భగవాన్‌తో అన్నారు. దానికి భగవాన్ ''ఇది గంగలో నిల్చుండడం కూడా కాదు. గంగానది తానే 'దాహం, దాహం' అని భ్రమతో అలమటించటం. తాను గంగయే అని గ్రహించుటకు గంగ తన దాహాన్ని తీర్చుకొనటం. ఎందుకంటే గంగ

తన నుండి తాను బయటకు ఎప్పుడు వచ్చింది? అలాగే జీవుడు తాను ఆత్మయే అని గ్రహించుటకు ఆత్మదాహాన్ని తీర్చుకొనే మార్గం'' అని సమాధాన మిచ్చి వివరించారు. (మూలం: శ్రీ తాడిమేటి సత్యనారాయణ గారి ''శ్రీరమణ సన్నిధి మురై'' గ్రంథం)

అంతా ఆత్మయే. అయినా అజ్ఞానం, అహం మనల్ని కప్పి వేసి బేధ భావాన్ని కల్పిస్తాయి. అవి తాను ఆత్మయన్న ఎఱుకని అనుభవం లోకి రానీక, అన్నింటికీ కర్తృత్వాన్ని వహించేటట్లు చేస్తాయి. వీటి అన్నిటికి మనసే కారణం.

జ్ఞానమార్గంలో మొట్టమొదట జరుగవలసినది మనస్సును నాశనము చేయగల్గటం. రెండవది శ్రీ భగవాన్ నిరంతరము అందరికి చెప్పిన బోధ. ''నేనెవరు'' అని ప్రశ్నించుకో. ఈ సత్యాన్వేషణలో భారమంతా శ్రీ భగవాన్ పైనే వదలిపెట్టు. పూర్తి శరణాగతి కోరు. ఈ శరణాగతి కోరేందుకు, మనకి గురువు అనుగ్రహం కావాలి. ఈ అనుగ్రహం కోసం నిత్యం ధ్యానం చేయటం, ఏ పని చేస్తున్నా అది గురువు అనుగ్రహం వలననే అని, అది గురువు నిర్ణయానుసరంగా జరుగుతోందని, అన్న ఎఱుకను కలిగి ఉండటం.

ఇది మనం శ్రీ మురుగునార్ జీవితం, ఆయన రచనల నుంచీ నేర్చుకోవలసిన సందేశం. సర్వదా ఆచరణీయమైన సూచన.

జై శ్రీరమణ

**మనసు మౌనం వహిస్తే, తన మూలం**
**తనకు తెలిస్తే అదే ఆత్మజ్ఞానం.**

# ఏం జరగాలో అది జరిగే తీరుతుంది

ఆంగ్ల మూలం: డా॥ కే.యస్. గారి 30వ ప్రవచనం

*(గత సంచిక తరువాయి)* **తెలుగు అనువాదం: తాడిమేటి సత్యనారాయణ**

(డా॥ కే.యస్. గారు ఒక కంటిలో రక్తస్రావం వలన బాధపడుతూ తన ముంబాయి కార్యక్రమాన్ని రద్దు చేసుకొన్నారు. కంటివైద్యులు ప్రయాణం చేయవద్దని, కనీసం మూడువారాలు విశ్రాంతిగా ఉండా లని సలహా ఇచ్చారు. దానికి మందు లేదు. కేవలం విశ్రాంతి వలనే అది నయమవుతుందని వైద్యుల సలహా. ఆ సందర్భములో డా॥ కే.యస్. గారు ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ చేసిన ప్రవచనం. - అనువాదకుడు).

మనమొకటి తలిస్తే దైవం మరొకటి తలుస్తుందిట. దైవానుగ్రహం, ఆజ్ఞ లేనిదే ఒక చిన్న పని అయినా సాగదు. గత ఆరు సంవత్సరాల నుండి ముంబయి రమణకేంద్రం వారు నన్ను రమ్మని, రెండు ప్రవచ నాలు ఇమ్మని ఆహ్వానిస్తూనే ఉన్నారు. కాని నేను ఇంత వరకు వారి ఆహ్వానాన్ని మన్నించలేదు. ఈ సంవత్సరమైనా వారిని నిరాశపరచక, ముంబయి తప్పక వస్తానని చెప్పాను. రాకపోకలకు టిక్కెట్టు కూడా కొనుక్కున్నాను. ఇదంతా నా సంకల్పం ప్రకారం జరుగుతోందా? కాదు. ఆ నిర్ణయం నాది కాదు. అది శ్రీ భగవానుల నిర్ణయం. నేను వెళ్లకూడ దని ఆయన నిర్ణయించినట్లయితే నేను వెళ్లలేను. కనుక చక్కటి వైద్య సహాయం, మంచి వైద్యులు, ఈ మధ్య ఎల్.వి.ప్రసాద్ కంటి వైద్యశాలలో నేను తీసుకొన్న చికిత్స (Laser treatment), అటు తర్వాత మద్రాసులో వైద్యం, ఇవన్నీ జరగాలని ఉంది కాబట్టి జరుగుతోంది. ప్రస్తుతానికి ఎడమ కన్నుతో సరిగ్గా చూడలేక పోతున్నాను. మందులు లేవు. కేవలం విశ్రాంతి మాత్రమే కావాలని డా. నరసింహా రావుగారు

సూచించారు. డా. విశ్వనాథన్ గారు (సరోజినీదేవి కంటి వైద్యశాల) కూడా అదే సలహా ఇచ్చారు. ఇద్దరూ ఎంతో శ్రద్ధతో, నా పై ఆప్యాయతతో వైద్యం చేశారు. కాని జరిగేదేదో జరుగక మానదని తెలుసుకొన్నాను. దీనిని గురించి చింతించి ఏమి ప్రయోజనం. మనిషి అన్న తర్వాత ఇవన్నీ తప్పవు. ఒకసారి శరీరం దాల్చిన తర్వాత శరీరంలో కలిగే మార్పులను పోయే వరకు అనుభవించవలసినదే. శరీరంతో బాటు మనస్సు కూడా ఎంతో మార్పు చెందుతోంది.

ఎవరినైనా కలిస్తే ''ఎలాగున్నారని'' పలకరిస్తాము. ''బాగానే ఉన్నాను'' అని సమాధానమిస్తారు వారు. ఒకసారి తెలుగులో ''మీ వంట్లో బాగోలేదా?'' అని అడుగుతాము. మనం బాగుండవచ్చు కాని దేహం బాగోలేదు. మనస్సు బాగుంది గాని శరీరం బాగోలేదని భావం అర్థం అవుతుంది. మనస్సును, శరీరాన్ని వేరుపరచి చూపిస్తాము. మన భాషా ప్రయోగం అటువంటిది.

సామాన్యంగా మొదట శరీరం బాగోలేదంటే మనం తల క్రిందు లవుతాము. విచిత్రమేమంటే శరీరంలోని ఏ అంగం దెబ్బతిన్నా, మనస్సు శరీరమంతా నయమయ్యే వరకు ఆ గాయంపైనే ఉంటుంది. అంటే ఏ ఒక్క అంగం గాయపడినా, ఇతర అంగాలన్నీ ఆ గాయం నయమయ్యే వరకు సహాయపడతాయి. బాధ కలిగినపుడు మన ధ్యాసంతా దానిపైనే ఉంటుంది. ఈ గాయాలు, వ్యాధులు ఎటువంటి వైనా బాధ మాత్రం మెలకువలో ఉన్నప్పుడే. నిద్రలో మనస్సు హృదయంలో లయమయినపుడు బాధ తెలియదు. ఒకవేళ అది కాన్సర్ వ్యాధి అయినా సరే.

బాధను పోగొట్టడానికి రెండు నివారణ మార్గాలున్నాయి. ఒకటి బాధను నివారించే మాత్రలు తీసుకోవటం. రెండు, నొప్పి ఎంత తీవ్రమైనదైనా, నీవు అభిమానించే మిత్రుడుగాని, బంధువుగాని నీ

గదిలోనికి వచ్చి కూర్చొన్నట్లయితే నీ నొప్పిని కొంత సమయం మరువ గల్గుతున్నావు. ఇష్టం లేని వారు వస్తే నొప్పి తీవ్రత అధికమవుతుంది. ఇది మన అనుభవమే. అంటే నొప్పి నుండి మనస్సును మళ్లించాలి. అట్లాగ చేయగల్గితే బాధ తగ్గినట్లుంటుంది. లేకపోతే నొప్పి చాలా తీవ్ర మనిపిస్తుంది.

రెండు రకాల వ్యాధులున్నాయని శ్రీ శంకరులు అంటారు. ఒకటి శరీరవ్యాధి. రెండవది అభిమానం. ఈ రెండూ మనలను బాధిస్తాయి. వ్యాధి నయమయ్యే వరకు మరో ఆలోచన ఉండదు. వ్యాధి ఉంటె సుఖం ఉండదు. వ్యాధి పోతే సుఖం కల్గుతుంది. శరీరం వ్యాధితో, మనస్సు అభిమానంతో బాధపడతాయి. ఈ రెంటి వలన మనశ్శాంతి ఉండదు. పేరు ప్రతిష్టలు, వ్యక్తులపై విపరీతమైన బంధం, అభిమానం ఉంటె బాధ తప్పదు. మెలకువలో ఉన్నప్పుడంతా ఈ మానసిక బాధ తప్పదు. చిన్న చిన్న విషయాలు మన మనస్సును బాధిస్తాయి. ఇల్లు విడిచి బయటికి పోతున్నాం. సకాలంలో బస్సు దొరుకుతుందా? ఆఫీసుకి సకాలంలో చేరగలుగుతామా? పై ఆఫీసర్ బాగుంటాడా, అవమానపరుస్తాడా? పని సక్రమంగా చేసుకోగల్గుతానా? అని చింతిస్తాము. ఆఫీసులో ఉంటె భార్య పిల్లల గురించిన చింత. వారి ఆరోగ్య సమస్యల గురించి చింత. ప్రతి దినము మానసిక ఒత్తిడికి ఇట్లాగ లోనవుతాము. దీనికి కారణం మన బంధమే. కాని ఇది మానవ సహజం.

పసిబిడ్డ ఆకలిగా ఉంటే ఏడుస్తుంది. నిద్ర వస్తే నిద్రపోతుంది. ఆడుకొంటుంది. ఎందుకు? ఆకలిగా వుంటే అమ్మ పాలిస్తుంది. ఎటువంటి భయముండదు. తల్లిని నమ్ముతుంది. పసిబిడ్డ బాధ్యత తల్లిది. కాని పెద్దవాళ్లు చింతలలో ఉంటె, ఇంకేమైనా చిక్కులు కల్గుతాయేమోనని అనుమానాలు మనస్సులో రేగుతాయి. దాని వలన

మరింత బాధ ఎక్కువ అవుతుంది. శరీరంలో నొప్పి ఉంటె మనస్సులో నొప్పి ఉంటుంది. శరీరంపై అభిమానం ఎక్కువై, దీని వల్ల చనిపోతానా? అనే శంక. ఆ శంకతో మానసిక ఒత్తిడి ఎక్కువై కోపం చిరాకులు కల్గుతాయి. లోకాన్ని నిందిస్తాము. శరీరాన్ని శపిస్తాము.

ఆ దశలో భగవంతుని ప్రశ్నిస్తాడు "నేనెందుకు ఈ బాధలు అనుభవించాలి. ఎందరో ఉండగా నాకెందుకిచ్చావు ఈ బాధను, వ్యాధిని?" అని నిందిస్తాడు, తపిస్తాడు. చిన్న పిల్లలకు ఈ రకమైన బాధలుండవు. ప్రతి ఒక్కరిని భయం నిత్యము నీడలా వెంటాడుతూంటుంది. దేహాన్ని వదలిపోవాలంటే భయం, అయిష్టత. కాని మరునిమిషం ఏమి జరుగనున్నదో ఎవరికెరుక? అంతటి అనిశ్చితి. కానీ, ఈ నిజాన్ని ఎవరూ అంగీకరించరు. ప్రతి ఒక్కరు దీర్ఘాయుష్యులై ఉండాలని ఆశిస్తారు. ఒక యక్షుడు ధర్మరాజును ఇలా ప్రశ్నించాడు. ఈ ప్రపంచంలో విచిత్రమైన విషయమేమిటి?

ప్రతి దినము, పక్షులు, జంతువులు, మనుష్యులెందరో యముని వద్దకు పోతారు. శవాలని చూస్తున్నాము. అయినా కొందరు మాత్రం, తాము శాశ్వతంగా ఈ లోకంలో ఉండిపోవాలనుకుంటారు. ఇది విలక్షణము, విచిత్రము అయిన విషయం కాదా! అది మానవ స్వభావం కాదా!" అని సమాధానమిస్తాడు ధర్మజుడు.

దీనికి పరిష్కారమార్గమేదైనా ఉందా? ఉంది. అదే ఋషులు, జ్ఞానులు సూచించిన మార్గము. ఎంతటి గొప్ప వైద్యుడయినా సరే సమయమాసన్నమయినపుడు, రోగిని రక్షించలేడు. అంతే కాదు, వైద్యుడే చనిపోవచ్చు. వందల కొలది శస్త్రచికిత్సలు విజయవంతంగా చేసిన వైద్యునికే ఒకసారి శస్త్రచికిత్స చేయవలసి వచ్చింది. ఆ చికిత్స విజయవంతం కాలేదు. వైద్యుడు పక్షవాతంతో మంచం పట్టాడు. ఇలాంటి సంఘటనలు గురించి ఏమి చెప్పగలం.

భగవాన్ యువకుడుగా ఉన్నప్పుడు మంచి దృఢకాయుడుగా ఉండే వారు. ఒంటిపూట బిక్షతో ఎన్నో సంవత్సరాలు ఉన్నారు. నలభై యాభయ్యపడిలో ఎంతో బలహీనులయ్యారు. నడుస్తున్నప్పుడు మోకాళ్లు అంటుకొని పోయేవి. మోకాళ్ల వ్యాధితో బాధపడ్డారు. కాని ఏనాడూ దాని గురించి అసంతృప్తిని వెల్లడించలేదు. ఎవ్వరితో ఫిర్యాదు చేయలేదు. చేతికి రాక్షసపుండు వచ్చినా పట్టించుకోలేదు. ఎవరైనా అడిగితే "ఎట్లాగ వచ్చిందో అట్లాగే పోతుంది" అని బదులిచ్చేవారు. శస్త్ర చికిత్స చేస్తుంటే పట్టించుకోలేదు. తనకు కాదన్నట్లు ఊరకున్నారు, వ్యాధి మళ్లీ తిరగబడింది. ఎన్నో వైద్యాలు చేసారు. నొప్పిని చిఱునవ్వుతో భరించారు. కొంత కాలానికి పరిస్థితి విషమించింది. కాని భగవాన్ ఏ మాత్రం తొణకలేదు. భక్తులందరూ కన్నీళ్లు పెట్టుకొన్నారు. "ఎందుకు దీనిని ఇట్లాగ భరిస్తున్నారు? నాకు చాలా దుఃఖంగా ఉంది. మీరు ఈ వ్యాధి నుండి తేరుకోగలరా?" అని సూరినాగమ్మగారు ఎంతో ప్రార్థనా పూర్వకంగా ప్రశ్నించారు. "ఫరవాలేదు. అంతా సవ్యంగానే జరుగుతుంది" అన్నారు భగవాన్. భక్తులు సంతోషపడ్డారు. కాని భగవాన్ చెప్పిన దేమంటే "ఏమి జరగాలో అది జరిగే తీరుతుంది. శరీరం పడిపోతుంది. భోజనానంతరం విస్తరాకును దాచుకోగలమా? అవగానే దానిని పార వేస్తాము. అట్లాగే శరీరం కూడా" అని.

1950, ఏప్రిల్ 14వ తారీఖు సాయంకాలం 8.47 గంటలకు భగవాన్ శరీర త్యాగం చేశారు. చివరి క్షణం వరకు భక్తులందరికీ దర్శనమిచ్చారు. చివరి దినము సాయంకాలము 7.30 గంటల వరకు భక్తులకు దర్శనమిచ్చారు. మనలాంటి వారికి ఇది సాధ్యమా? కనుక శరీర అభిమానాన్ని మెల్లమెల్లగా, భగవాన్ అనుగ్రహం వలన తగ్గించుకోవాలి. అది కూడా ఆయన కరుణ వల్లనే సాధ్యం.

అరుణాచల శివ! అరుణాచల శివ! అరుణాచల శివ! *(సశేషం)*

**రచయిత, హైదరాబాదు రమణకేంద్రంలో సీనియర్ భక్తులు**

# రమణతత్త్వం

(గత సంచిక తరువాయి) జి.వి. రామకృష్ణ మూర్తి

భగవాన్ రమణులు ఆత్మానందానుభూతికి ఆత్మ విచారణకు మించిన సులువైన మార్గం లేదంటూ అందరికీ ఉపదేశించారు. కాని, ఆత్మ విచారణ చేయాలంటే సాధకునికి పరిపక్వత ఉండాలన్న విషయం ఆ ఆత్మజ్ఞానికి క్షుణ్ణంగా తెలుసు. అందుకే ఉపదేశసారంలో ఆ సాధనా ప్రక్రియను నాలుగు మార్గాలుగా విశదీకరించారు. ఈ విషయాన్ని స్వామి స్వయంగా తెలియచేశారు.

సాధకుడు ఆత్మవిచారణ మార్గాన్ని అవలింబించటం అంత సులభం కాదు కాబట్టి మొదట దేవతామూర్తులపై కాని, గురుచరణారవింద ములపై కాని, నైతిక విలువలు పాటిస్తూ మానవత్వంతో గడిపే జీవన విధానాలపై గాని దృష్టిని కేంద్రీకరించి సాధన కొనసాగించాలి. ఆ సాధన ఇంద్రియ వృత్తులను నిరోధించి విషయసుఖాల పట్ల వైరాగ్యభావన కలుగచేస్తుంది. ఆత్మవిచారణ, అనన్య భక్తి మార్గాలను అనుసరించ టానికి వీలుకానట్టయితే ప్రాణాయామం అష్టాంగయోగ సాధన ద్వారా ఆ పరమాత్మను చేరుకోవచ్చు. ఈ మార్గమే ''రాజయోగం''. ఇక ఈ మార్గాలేవీ సాధకుని సాధనకు సాధ్యం కానట్టయితే శాస్త్ర విహితమైన సత్కర్మానుష్ఠానం సరి అయినదిగా గుర్తించి కర్మయోగం ద్వారా లక్ష్యాన్ని చేరుకోవచ్చు. అలాంటి సాధన దివ్యమైన దైవీభావనలను కలుగజేసి అద్భుతమైన ఆనందాన్ని అందచేస్తుంది.

(Talks with Ramana Maharshi - Talk 27 Sri Munagala Venkata Ramaiah)

ఏడు రోజులలో పాముకాటువలన మృత్యువు ఆసన్నం కాబోతోందని తెలుసుకున్న పాండవ పౌత్రుడు పరీక్షిత్తు, శుకమహర్షిని ముక్తికి మార్గం తెలియచేయమంటూ ప్రార్థించాడు. ఆదివారం నుండి

శనివారం వరకు గల ఏడు రోజులలో ఏదో ఒక రోజు కాలమనే సర్పము చే కాటువేయబడే జీవునికి సద్గతులను అందించాలన్న శుభసంకల్పంతో ఆ శుక పరబ్రహ్మం కూడా ముక్తికి ఇవే మార్గాలను తెలియచేశాడు భాగవతంలో

**"యిచ్చ లేని యోగి యెలమి ముహూర్తార్ధ**
**మింద్రియానుషంగ మింతలేక**
**ప్రాణములను వంచి బ్రహ్మరంధ్రము చించి**
**బ్రహ్మమందుఁగలయుఁ బౌరవేంద"** (ఆంధ్ర భాగవతం 2వస్క 29.1)

ప్రాణ శక్తిని, కుండలినీ ఉద్దీపన ద్వారా ఊర్ధ్వముఖంగా ప్రయాణం చేయించి, బ్రహ్మరంధ్రము ద్వారా ఈ అనంత విశ్వంలోని ఆత్మచైతన్యంలో విలీనం చేయగలిగితే అదే ''కపాలమోక్షం''. క్లిష్టమైన సాధనా మార్గం. మొట్టమొదట శుకమహర్షి ఇదే మార్గాన్ని వివరించాడు. ''చిత్తవృత్తి నిరోధః ఇతి యోగః'' - పతంజలి. చిత్తవృత్తులను నిరోధించ గల ఈ అష్టాంగయోగ సాధన చాలా కష్టసాధ్యమైనది. అందుకే సులువైన భక్తిమార్గాన్ని సాధనం చేసుకోమన్నాడు శుకుడు.

**సంసార ప్రవిష్టుండైన వానికిఁదపోయోగాదులయిన మోక్ష మార్గంబులు పెక్కులు గలవందు భక్తిమార్గంబు కంటె సులభంబు లేదు**
(భాగవతం 2వ స్కం - 34)

''దేహధారి అయిన సాధకుడు ఆ ఘన పరబ్రహ్మ సచ్చిదానందాన్ని కరచరణాదులతో అర్చామూర్తిగా ఆరాధించటం సులభం. నిర్గుణునిగా ఆ పరమాత్మను ఆరాధించే క్రమంలో అనేక క్లేశములను ఎదుర్కుంటాడు సాధకుడు'' అని శ్రీకృష్ణ పరమాత్మ గీతాశాస్త్రంలో వివరించారు.

**"క్లేశోధికతరస్తేషాం అవ్యక్తాసక్త చేతసాం**

**అవక్తాహి గతిర్ దుఃఖం దేహవద్భిరవాప్యతే"**

(భగవద్గీత 12వ అ. 5శ్లో.)

అందుకే భక్తియోగం సాధకునికి సులభతరమైన ఉత్తమ మార్గం. భగవంతుని పట్ల ఏర్పరుచుకునే అర్పణభావమే సాధకునికి ఆత్మజ్ఞానం పొందే అద్భుత సాధనం. సాధకునిలో ఈ ''అర్పణభావం'' పెరిగే కొలది, అతనికి ఇతర ప్రాపంచిక విషయముల పట్ల ఆసక్తి సన్నగిల్లి నిరంతర భగవద్భక్తి భావన ప్రవర్థితమవుతుంది. ఆ భావనా కుసుమ పరిమళాలు అతనిని పవిత్రం చేయడమే కాకుండా, గాలితో కూడిన సుగంధం పరిసరాలను పునీతం చేసినట్లు ఇతరులకు కూడా దివ్యమైన అనుభూతిని అందచేస్తాయి. భక్తిని విష్ణుపురాణం, భాగవతం తొమ్మిది విధములుగా విపులీకరించాయి.

**శ్రవణం కీర్తనం విష్ణోః స్మరణం పాదసేవనం**
**అర్చనం వందనం దాస్యం సఖ్యం ఆత్మనివేదనం**

(వ్యాస భాగవతం సప్తమ స్కంధం)

కాని రమణులు సూటిగా భక్తిని సూత్రీకరిస్తున్నారు. పూజ చేయటం అంటే దేవుని విగ్రహం ముందు కూచుని షోడశోపచారాలు చేయటం మాత్రమే కాదని సోదాహరణంగా విశదీకరిస్తున్నారు ఈ ఐదవ శ్లోకంలో.

**జగత ఈశ ధీ**
**యుక్త సేవనం ।**
**అష్టమూర్తి భృ**
**ద్దేవ పూజనం ॥**

**అష్టమూర్తులు సర్వ**
**మాయీశ్వరుఁడను ।**
**దృష్టితోఁగృత సేవ**
**దేవతాపూజ ॥**

''జగత్తు అంతా ఆ విరాట్ చైతన్యమే ఆవరించి ఉన్నదన్న భావనతో ఆ ఈశ్వర దర్శనాన్ని కనపడుతున్న చరాచర సృష్టిలో చేయగలగటమే భగవానుని పూజ''

పంచభూతములు (భూమి, నీరు, తేజము, వాయువు, ఆకాశం) చంద్రుడు, సూర్యుడు, జీవుడు ఈ అష్టమూర్తులతో నిండిన జగత్తును ఈశ్వర భావనతో సేవించటమే నిజమైన పూజ. దేవుడు దేశ కాలము లతో ఆ దివ్య భావనను సాధించుకోవాలి. పంచభూతములు "దేశము"నకు ప్రతీకలు. సూర్యచంద్రులు కాలమునకు ప్రతినిధులు. బ్రహ్మాండమంతా విస్తరించియున్న పంచభూతములే ఈ పిండాండంలో కూడా ఆవరించి ఉన్నాయి. కనుక జీవుడు పంచభూతాత్మకమయిన తన దేహాన్ని నిమిత్తంగా చేసుకుని ప్రకృతిలోని ఆ ఈశ్వర చైతన్యాన్ని ఉపాసన చేయగలగాలి. అపుడు తరులు, గిరులు, తరంగిణులు అన్నింటిని లోన ఆ చైతన్యం ద్యోతకమవుతుంది. చల్లని గాలి, తపింప చేసే వేడి, నల్లని మబ్బు, కురిసే మేఘం, పాఱే ఏరు, పెరిగిన చెట్టు నిలిచిన కొండ అన్నింటి యందు ఆ పరమాత్మ విరాట్ స్వరూపం ద్యోతకమవుతుంది. "Nature is nothing but Reaction, Reflection and Resound".

సాధారణంగా పూజ పేరు చెప్పగానే ఒక అర్చామూర్తి, అలంకారం, షోడశ ఉపచారాలు గుర్తుకొస్తాయి. అనేక నామాలతో ఆ సర్వేశ్వరుని స్తుతిస్తూ, అనేక స్తోత్రాలతో ఆ స్వామిని కీర్తిస్తూ, సాగి పోతుంటుంది పూజా కార్యక్రమం. కాని నిజానికి పూజ అంటే అది కాదు. యాంత్రికంగా ఉపచారాలు చేస్తూ, యథాలాపంగా నామాలు జపిస్తే అర్పణ భావన అంకురించదు. ప్రపంచం అంతా వ్యాపించిన ఆ ఈశ్వర శక్తితో తాదాత్మ్యం చెందనిదే పూజ ప్రయోజనం నెరవేరదు. ఏ దైవీశక్తిని ధ్యానంతో విగ్రహంలోకి ఆవాహన చేసావో, ఏ దైవీశక్తిని షోడశ ఉపచారాలతో సేవించే ప్రయత్నం చేసావో, ఆ చైతన్యాన్ని పూజ ముగిసిన తరువాత ప్రకృతిలోని ప్రతి అణువులో చూడగలిగితే అదే నిజమైన ఆరాధన. "Close the eyes, see the God in medita-

tion and open your eyes to see the God in his creation" This is worship.

అపుడే పంచభూతాత్మకమైన ప్రకృతిలోని చైతన్యానికి పిండాండంలో అంతర్గత చైతన్యానికి అనుసంధానం ఏర్పడి ఏకతా భావన అంకురిస్తుంది. "శరీమాధ్యం ఖలు ధర్మసాధనం" తరించ టానికి మానవ జన్మను మించిన సాధనం లేదనిపిస్తుంది. దేహం దేవాలయమవుతుంది. దేవాలయంలోని దైవీశక్తిలాగా ఆరోగ్యవంత మైన శరీరంలోని బుద్ధి సక్రమంగా వికసించి ఋజుమార్గంలో ప్రయాణిస్తుంది. "అష్టమూర్తి భృత్ దేవపూజనం" అంటూ భగవాన్ తెలియచేసిన అష్టమూర్తులలోని పంచ భూతములను దేశమునకు ప్రతీకలుగా పేర్కొనటంలోని అంతరార్థమిదే. ఇక చంద్రుని ఉపా సించడమంటే సంకల్ప వికల్పాత్మకమైన మనలోని మనో చైతన్యాన్ని ఆరాధించటమే. భూచక్రంలో అత్యంత వేగంగా సంచరించే చంద్రగ్రహం అనుక్షణం చంచలంగా ఉండే మన సంకల్ప శక్తికి నిదర్శనం.

"చంద్రమా మనసో జాతః" - పురుషసూక్తం

ఈ సంకల్ప శక్తిని ప్రభావితం చేసేవాడు చంద్రుడే. అమావాస్య, పౌర్ణమి రోజులలో ఆటుపోటులతో ఊగిపోయే సముద్రం అనునిత్యం అయోమయమైన ఆలోచనలతో సాగిపోయే సాధకుని సంసార సాగరాన్ని తలపింప చేస్తుంది. సముద్రంలోని ఆ కెరటాలకు కారణభూతుడైన చంద్రుడే, నీలోని ఆలోచనా తరంగాలను ప్రభావితం చేసే అమృత కరుడు. వాడిని ఉపాసించటం అంటే వచ్చే ప్రతి ఆలోచనను, జరిగే ప్రతి కదలికను జాగ్రత్తగా గమనించటం. ఎపుడూ గతంలోనో, గమనం లోనో ఉంటే మనస్సును నిరంతరం వర్తమానంలో వర్తించే విధంగా వ్యవస్థీకరించుకోవటం.

"Past is a waste paper. Future is a Question paper. Present is a News Paper. Read and write carefully other wise LIFE will become a TISSUE PAPER"

ఏకాగ్రత, జాగరూకత, పట్టుదలతో మన ఆలోచనల సరళిని గమనించినపుడు రెండు ఆలోచనల మధ్య వచ్చే విరామంలోని "శూన్యాన్ని" మనం గుర్తించగలుగుతాం. ఈ "శూన్యమే" జీవునికి ఆనందాన్ని ఇచ్చే నిజమైన భావాతీతస్థితిగా గమనించగలుగుతాం. శరీరాన్ని, మనసుని ఆరాధించడమంటే వాటితో మమేకమయి, జీవుని అస్థిత్వాన్ని అర్థరహితం చేసుకోవటం కాదు. ఆ రెండింటినీ పరిశుద్ధంగా, పవిత్రంగా ఉంచుకోవటం కోసం అవసరమైన సాధనకు అంకురార్పణం చేయడం. అంతర్గతమైన ఆత్మచైతన్యాన్ని గుర్తెరగడానికి సాధనాలైన శరీరము, మనసులను సంస్కరించుకోవడం అత్యావశ్యకం.

సూర్యుడు జ్ఞాన ప్రకాశమునకు ప్రతీక. పరిశుద్ధమైన మనో చైతన్యం సత్యప్రకాశాన్ని ప్రతిబింబింప చేస్తుంది. ఆత్మజ్ఞాన ప్రభ నీ జీవిత పరమార్థాన్ని నీకు ప్రబోధిస్తుంది. అందుకే పంచభూతాత్మకమైన ఈ ప్రకృతిని, సూర్యచంద్రుల వెలుగు వెన్నెలతో ఉపాసించే జీవునికి ప్రపంచమంతా పరమాత్మ లీలావిలాసంగా గోచరిస్తుంది. *(సశేషం)*

**రచయిత వృత్తి: సైంటిఫిక్ ఆఫీసర్, ప్రవృత్తి: రామకృష్ణగా ఆధ్యాత్మిక వేత్త, టి.వి.లో ఆధ్యాత్మిక ఉపన్యాసకులు.**

## ఏప్రిల్ 2016 లో శ్రీ రమణకేంద్రంలో కార్యక్రమాలు

సత్సంగం: ప్రతి ఆదివారం ఉ॥ 9.00 నుండి 10.45 వరకు

14 గురువారం: పునర్వసు

17 ఆదివారం: మూడవ ఆదివారం - మౌనం

# శ్రీ శంకరాచార్య - కాలడిలో శంకరుని జననం

ఆంగ్ల మూలం: మాడుగుల ఇందుశేఖర శాస్త్రి

(గత సంచిక తరువాయి) తెలుగు అనువాదం: పింగళి సూర్యసుందరం

బిడ్డ అత్యంత విశిష్టుడవుతాడనీ, విజ్ఞానంలో, వాక్చాతుర్యంలో అనన్య సామాన్యుడవుతాడనీ జ్యోతిష్కులు చెప్పారు. మిథ్యావాదాలనీ వక్రమైన మతాలనీ ధ్వంసం చేయటంలో, అరటితోటను ధ్వంసం చేసే ఏనుగును పోలిన వాడవుతాడన్నారు. అతని సామర్థ్యం అపరిమితన్నారు. పిల్లవాని ఆయుర్దాయం గురించి శివగురువు తడబడుతూ అడిగినప్పుడు ఆ ప్రశ్నకు సమాధానం ఎనిమిదవ యేడు దాటాక చెప్పే ఆనవాయితీ ఉందంటూ దాటేశారు.

కుటుంబానికి అంతటి ఆనందాన్ని కలిగించినందుకు బాలునికి శంకరుడన్న పేరు పెట్టాడు శివగురువు. తన ఇష్టదైవం పేరు కూడా అదే. ఒకటవ యేడు దాటేలోగానే అడుగులు వేయనారంభించాడు శంకరుడు. ఆ బిడ్డ పలికిన మొదటి మాట "నేను" అని. ఉత్తరోత్రా ఆ పదం యొక్క అర్థాన్నే ప్రపంచానికి చాటి చెప్పాడు. బిడ్డ ఎంతో ప్రవీణుడని అంతా అన్నారు. అతని సహజస్థితే అది.

శంకరుడు బాల్యంలోనే భాషాప్రవీణుడయాడు. ఏక సంథాగ్రాహి ఆ బాలుడు అందువల్ల అతనంటే గురువులకు ప్రీతి. తక్కువ గ్రహణ శక్తి ఉన్న బాలురకు పాఠాలు చెప్పటానికి అతనిని ఉపయోగించుకొనేవారు. వేదాలను పలకటం గాని, పురాణేతిహాసాల వ్యాఖ్యానాలు గాని ఆ బాలునికి ఏమీ కష్టం కాలేదు. ఇదంతా ఒక్క సంవత్సరంలో పూర్తి చేసేశాడు. ఇతరులు పన్నెండు సంవత్సరాలు శ్రమిస్తేనే గాని సాధ్యం కాని పని ఇది. ఈ అద్భుతశక్తికి ఒకే ఒక కారణం కనబడింది. నేర్వవలసిన విద్యలనన్నింటినీ అతడు పూర్వజన్మలలోనే అధ్యయనం

చేశాడని. ఆ నేర్చిన విద్యలనే ప్రస్తుతం పునశ్చరణ చేసుకొంటు న్నాడు. ఈ ప్రజ్ఞ గురువులకు కొంత ఇబ్బంది కలిగించింది. ఈ విద్యల నేర్పటం యొక్క ధ్యేయమేమిటనీ, ఈ విద్య మనిషికి ఏ రకమైన విజ్ఞానాన్ని ప్రసాదిస్తుందనీ ప్రశ్నించేవాడు. ఇంకో ప్రశ్న కూడా అడిగేవాడు తానెవరో, తన చుట్టూ ఉన్న ప్రపంచపు యదార్థస్థితి యేమిటో తెలుసు కోవటానికి ఉపకరించని విజ్ఞానమెందుకని. గ్రంథాల వెలుపల ఇంకేదో జ్ఞానముండ వచ్చన్న సంశయం ఆ గురువుల కెప్పుడూ రాలేదు. క్రతు వులను సక్రమంగా నిర్వహించే విధానాన్ని తెలిపేవి వేదాలు, జీవితంలో సక్రమంగా నడచుకొనే తీరుని చెప్పేవి శాస్త్రాలు. ఇవికాక వేరే ఇంకేమైనా ఉందా? పరిస్థితుల మార్పుల ననుసరించి వారు ఉప్పొంగి పోయేవారు, కృంగిపోయేవారు, వాంఛలతో నిండిపోయేవారు. అంతకంటే వారెఱిగిన దేమీ లేదు.

తన గురువులవలె కాక, ఆ బాలుడు ఎప్పుడూ అతిలోకమైన ప్రశాంతతను కనబరచేవాడు. తన మూడవయేట తండ్రి చనిపోతే ఆ పిల్లవాడు కంటనీరు పెట్టలేదు. అయినా, చావు అంటే ఏమిటి? అది అంతమా, ఆరంభమా. దేనికి ఆరంభం. దేనికి అంతం. ఈ రెంటిలో ఒకటైతే ఎంత రోదించి ఏమిఫలం? ఈ రెంటిలో ఏదీకాకపోతే - పట్టించుకోవలసిన దేదీలేదు. విషయాన్ని తెలిసిన వారు దీని గురించి మాట్లాడరు. మాట్లాడే వారికి విషయం తెలియదు.

ఇంకా పండితులైన గురువులు చెప్పిన విషయాల బట్టి, కంటికి కనబడే దాని కంటే ఇంకా ఏదో ఉన్నదన్న అభిప్రాయం ఆ బాలునిలో ధృవపడింది. ఒక చిక్కు ప్రశ్న ఏమిటంటే - ఈ ప్రపంచాన్ని ఎవరు సృష్టించారు? ఎందుకు సృష్టించారు? తనంతట తానే పరిణామ మొందితే ఎక్కడనుంచి ఉత్పన్నమైనది? ఆ మూలస్థానానికీ, వ్యక్తికీ గల సంబంధమేమిటి. ఈ ప్రశ్నలకి సమాధానం కనుగొనాలనీ, పరమ సత్యాన్ని స్వయంగా గ్రహించాలని అనుకొన్నాడు.

ఏ విషయం గురించన్నా అధ్యయనం చేయాలంటే ఆ విషయానికి బాహ్యంగా ఉండి, తటస్థవైఖరితో అధ్యయనం చెయ్యాలి. సంసారం గురించి తెలుసుకోవాలంటే దానిని త్యజించాలి. మమతానురాగాలు దూరమవాలి. నిష్పక్షపాతబుద్ధి నలవరచుకోవాలి. బాహ్య ప్రపంచం గురించి తీక్షణంగా విమర్శించాలి. ఒక మూసలో పడిపోకూడదను కొన్న వారికి అదే లక్ష్యమవాలి. ఏడు సంవత్సరాల ప్రాయంలో గురుకులం నుండి ఇంటికి తిరిగివస్తున్న బాలుని మనస్సులో మిగిలిన భావాలివి. అతని ధ్యానమూ అదే. తన వయసు బాలురు ఆటపాటలలో కాలం గడుపుతూంటే భావి ఆచార్యుడు విశ్వనాదాన్ని వినటానికి ప్రయత్నిస్తూండేవాడు. *(సశేషం)*

– రచయిత: హైదరాబాదు రమణకేంద్రంలో సీనియర్ భక్తులు, అనువాద రచయితగా సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత

## రచనలకు ఆహ్వానం

శ్రీ రమణజ్యోతిలో ప్రచురణార్థం రచనలను ఆహ్వానిస్తున్నాం. రచనలు వ్యవహారిక భాషలో ఉండాలి. భగవాన్ శ్రీరమణ మహర్షికి సంబంధించిన గద్య/పద్య/గేయ రూపాలలో 2 లేక 3 ఏ4 పేజీలకు పరిమితమైన స్వీయ రచనలుగా ఉండాలి. రచనలకు ఎట్టి పారితోషికము లభించదు. ప్రచురణకు అంగీకరింపబడని రచనలను తిరిగి పొందగోరువారు తగినంత పోస్టేజి (స్టాంపులు) అంటించబడి తమ అడ్రసు వ్రాయబడిన కవరును జత చేయాలి. రచయితలు తమ విద్యార్హతలు, వయస్సు, అడ్రసు, రచనా వ్యాసంగంలో తమ అనుభవం, తదితర వివరాలను క్లుప్తంగా తెలియపరచాలి.

# ఆత్మసాక్షాత్కార సూత్రాలు

ఆంగ్లమూలసంకలనం: నండూరి శ్రీ రామ మోహన్

(గత సంచిక తరువాయి) తెలుగు అనువాదం: దోనెపూడి వెంకయ్య

శ్రీ భగవాన్ తమ వివరణమును ఇలా కొనసాగించారు. అనుభవము తాత్కాలికమైనది కావచ్చు. శాశ్వతమైనది కావచ్చు. ప్రథమానుభవము తాత్కాలికముగా ఉంటుంది. ఏకాగ్రత ద్వారా దానిని శాశ్వతము చేసుకోవచ్చు. ప్రథమానుభవములో బంధము పూర్తిగా నశింపదు. అది సూక్ష్మముగా మిగిలి ఉండి, క్రమంగా నిల ద్రొక్కు కుంటుంది. కాని శాశ్వతానుభవములో అది సమూలముగా నశించిపోతుంది, మరల తిరిగి యెన్నడూ తలెత్తదు. శ్రీ మద్భగవద్గీత లోని "యోగభ్రష్ట" ..... మొదటి తరగతికి చెందిన మనుషులకు వర్తిస్తుంది.

భ: అట్లయితే, తత్త్వ శ్రవణము ఏ కొద్ది మందికో ఉద్దేశింపబడిందా?

మ: శ్రవణము రెండు రకాలుగా ఉంటుంది. గురువు వివరించి, వ్యాఖ్యానించిన దానిని వినుట సామాన్య శ్రవణము. కాని 'నేనెవడను?' అని తన్ను తాను ప్రశ్నించుకొని, అన్వేషించి, అఖండమైన 'నేను-నేను' గా తన లోపల సమాధానమును పొందుట సరియైన శ్రవణము. ఈ అనుభవమును మననము చేసుకొనుట రెండవ దశ. దానిలోనే ఏకాగ్ర స్థితిలో నుండుట (నిధిధ్యాసనము) మూడవ దశ.

భ: తాత్కాలికానుభవమును 'సమాధి' అనవచ్చునా?

మ: అనరాదు. అది మూడవదశలోని భాగము.

భ: అలా అయితే, తత్త్వశ్రవణము కూడా కొద్దిమందికి మాత్రమే పరిమితమైనట్లు తోస్తున్నది.

మ: సాధకులలో రెండు తరగతుల వారు ఉన్నారు. కృతోపాసకులు, అకృతోపాసకులు. మొదటి తరగతికి చెందిన సాధకుడు నిశ్చలమయిన భక్తితో అంతకు పూర్వమే తన వాసనలను క్షీణింపజేసుకొన్నవాడు. అతని మనస్సు శుద్ధమై ఉంటుంది. అతని కేవో అనుభవములు కలిగి ఉంటాయి. కాని వాని అర్థమును అతడు గ్రహింపలేక ఉంటాడు. సమర్థుడయిన గురువు ఉపదేశించిన వెంటనే అతనికి శాశ్వతమయిన అనుభూతి ప్రాప్తమవుతుంది. రెండవ తరగతికి చెందిన సాధకుడు లక్ష్యమును చేరుటకు మిక్కిలి ప్రయత్నము చేయవలసి యుంటుంది. శ్రవణ, మనన, నిదిధ్యాసనములు అతనికి ఎలా ఉపయోగపడతాయి? సత్యమునకు అత్యంత సన్నిహితముగా ఉండే ఉపాసనలో అవి (శ్రవణాదులు) అన్నీ ఇమిడి యుండి అతని యొక్క ఆత్మసాక్షాత్కారముగా పరిణమిస్తాయి.

## 3.47 ఆత్మ శాశ్వతము, స్వతఃసిద్ధము, అన్వేషణ శ్రమ విరమణానంతరము అది సాక్షాత్కరిస్తుంది (స. 43)

మ: సరే. కృష్ణుణ్ణి కనుక్కో సమస్య పరిష్కారమవుతుంది.

భ: కృష్ణుడు సజీవుడుగా లేడు.

మ: నీవు గీత నుండి నేర్చుకొన్నది ఇదేనా? తాను శాశ్వతుడనని ఆయన చెప్పలేదా? నీవు దేనిని గురించి ఆలోచిస్తున్నావు? ఆయన దేహమును గురించియా?

భ: ఆయన జీవించి ఉండగా ఇతరులకు బోధించాడు. ఆయన చుట్టూ ఉన్నవారు ఆత్మసాక్షాత్కారమును పొంది ఉండవచ్చు. నేను కూడా అటువంటి సజీవ గురువు కోసం అన్వేషిస్తున్నాను.

మ: అయితే ఆయన తన దేహమును ఉపసంహరించుకొన్న తరువాత గీత నిరుపయోగమయిపోయిందా? ఆయన తన దేహమును కృష్ణుడు అని చెప్పాడా? 'నత్వేవాహం జాతునాస...'' (ఎప్పుడునూ నేను

ఉండక పోవటం అనేది లేదు)

భ: కాని, ప్రత్యక్షముగా సత్యాన్ని బోధించగల సజీవ గురువు నాకు కావాలి.

మ: ఆ గురువుకు కూడా కృష్ణునికి పట్టిన గతే పడుతుంది.

ఆ పృచ్ఛకుడు వెళ్లిపోయాడు. తరువాత శ్రీ భగవాన్ ఇలా చెప్పారు: దివ్యదృష్టి అంటే స్వయం ప్రకాశము. 'దివ్య' అనే పదం దానిని తెలుపుతోంది. ఆ పదం మొత్తానికి 'ఆత్మ' అని అర్థము. దివ్య చక్షువును ప్రసాదించేది ఎవరు. చూచేవాడు ఎవడు? అంతేకాక, జనులు, శ్రవణ మనన నిధిధ్యాసనముల ఆవశ్యకములు అని గ్రంథాలలో చదువుతారు. సాక్షాత్కారమునకు ముందు తాము సవికల్ప సమాధి. నిర్వికల్ప సమాధి అను వానిని పొందవలసి ఉంటుందని భావిస్తారు. అందుచేతనే ఈ ప్రశ్నలన్నీ వస్తాయి. ఈ విషవలయంలో వారు చిక్కుపడి పరిభ్రమించటం దేనికి? దీనివల్ల, చివరకు వారు సాధించేదేమిటి? అది కేవలం అన్వేషణ శ్రమను నివారించటమే. ఆత్మ శాశ్వతమైనది, స్వతఃసిద్ధమైనదనీ వారు కనుగొంటారు. ఆ విశ్రాంతిని వారు ఈ క్షణమే ఎందుకు పొందగూడదు?

చదువురాని ఒక మామూలు మనిషి జపముతోనో, పూజతోనో సంతృప్తి పడతాడు. జ్ఞాని అయిన వాడు ఎలాగూ తృప్తిని గాంచే ఉంటాడు. ఇబ్బంది అంతా పుస్తకాల పురుగులతోటే అనగా గ్రంథ మాత్రజ్ఞులతోటే. సరి, సరి, వారికి కూడా దారి దొరుకుతుంది.

*(సశేషం)*

- రచయిత, హైదరాబాదు రమణకేంద్రంలో సీనియర్ భక్తులు

**ఆత్మకు ఆలోచన లేదు - మనసు అంటే ఆలోచనే!**

# భగవాన్ - ప్రస్తుతం, భవిష్యత్తు

- డా॥ వి. రామదాస్ మూర్తి

(మౌంటెన్‌పాత్, సంపుటి 52, సంచిక 3 జూలై-సెప్టెంబరు 2015లో "భగవాన్ నౌ అండ్ టు కమ్" అన్న శీర్షికతో వ్రాయబడిన సంపాదకీయం యొక్క ఎన్నుకొన్న భాగాల స్వేచ్ఛానువాదం)

శ్రీరమణ భగవాన్ బాటలో నడిచే సాధకులకు, భక్తులకు రాబోయే కాలంలో కొన్ని సవాళ్ళు ఎదురవుతాయి. అందులో ఒకటి భగవాన్ గురించిన చరిత్ర క్రమంగా కాని, తప్పనిసరిగా కాని రూపాంతరాలు చెంది అందులో ఏది నిజం, ఏది అసత్యం అన్న మీమాంస ఏర్పడడం. కాలం గడిచే కొద్దీ, భగవాన్ భౌతిక జీవితాన్ని స్వయంగా గమనించిన వారి సంఖ్య తగ్గుతుంది. భగవాన్ జీవిత కాలంలో పరిస్థితులు ఎలా వుండేవి అన్న ప్రత్యక్ష అనుభవాన్ని కలిగినవారు అప్పుడు ఒక్కరూ వుండరు.

మహర్షి స్వీయ రచనలలో తెలుపబడిన విషయాలు అధికారిక మైనవి అవడంలో సందేహాలు అక్కరలేదు. కాని రాగలకాలంలో ఒక వ్యక్తిగా మహర్షిని గురించిన సంగతులు, వారి ఆధ్యాత్మిక వారసత్వానికి సంబంధించిన విషయాలు, వారి బోధనలలోని యదార్థతలను కించ పరిచే విధంగా వ్యాఖ్యానాలు, కట్టు కథలు ప్రచారంలోనికి రావచ్చు. వాటికి కారణాలు పరిమితమైన దృక్పథం, అంతకంటే ఉన్నతంగా ఆలోచించలేక పోవడం, అప్పటి చారిత్రిక పరిస్థితుల అవగాహన సరిగా లేకపోవడం ఇది ఏవైనా కావచ్చు. మహర్షిని మానవాతీత వ్యక్తిగా చిత్రీకరించి వారి అడుగుజాడల్లో మనం నడవలేమనే భావనను కలిగించే ప్రమాదం కూడ వుంది. అలాంటి సమయంలో ఇది సరి

కాదని అధికారికంగా చెప్పగలిగేవారు ఎవ్వరూ ఉండరు. అందుకే మహర్షిని గురించిన యదార్థాలను గ్రహించవలసిన అవసరం ఎంతో వుంది.

మహర్షిని సక్రమంగా అవగతం చేసుకోవడం మన అవగాహనను బట్టి వుంటుంది.

భగవాన్ ఒక నిర్దిష్టమైన ఉద్దేశంతో అవతరించారు. అది వేదాంతానికి ఏదో ఇంకొక వ్యాఖ్యానాన్ని చేయాలన్నది కాదు. ముక్తి సాధనకు ఒక ఆచరణీయమైన మార్గాన్ని చూపాలన్నదే వారి అవతారానికి కారణం. 1896 సం॥లో ఒక మామూలు విద్యార్థిగా వున్నప్పుడే బాలరమణకు కలిగిన అద్భుతమైన అనుభవం సాధారణ వ్యక్తి కూడ ఒక్క అంగలో మరణాన్ని అధిగమించగలడన్న దాన్ని నిరూపించింది. మరో విధంగా చెప్పాలంటే, వయసు, స్త్రీ పురుష భేదాలు, సంప్రదాయాలు, వంశపారంపర్యత, చారిత్రిక నేపథ్యం ఇవేవీ కూడ భావాతీత అనుభవానికి అడ్డంకులు కావు. మనమందరము దానికి అర్హులమే.

వ్యక్తిగా రమణులను గౌరవించడానికి, గురువుగా వారిని ఆరాధించ డానికి, ఈ రెండింటి మధ్య ఒక సున్నితమైన సమతుల్యత వుంటుంది. ఆయన ఈ ప్రపంచంలోనే వుండేవారు, కాని దాని ప్రభావానికి లోను కాలేదు. తమ భావాలను వ్యక్తపరచిన ఎందరో ఆ మహర్షి యొక్క అతి సామాన్య ప్రవర్తనను పొగిడారు. బయటికి అలా కనిపించిన వారే ఒక అసాధారణమైన వ్యక్తిగా మానవీయతా పరిధులను దాటి తమ ప్రత్యేకతను తెలిపారు. తమ నిత్యజీవితంలో అతి నిరాడంబరత, నిర్మలత్వము, దయ, కనికరాలను ప్రదర్శించారు. భగవాన్ నిజానికి ఒక ప్రజ్వలిస్తున్న జ్ఞానజ్యోతి. కాని ఒక మానవాకారంలో అంతటి

తీవ్రమైన ప్రకాశం గుప్తంగా వుండి వున్నదన్నది ఊహకు కూడ అందని విషయం. వారి వారి గ్రహణశక్తులను బట్టి వ్యక్తులకు మహర్షి అవగతమవుతారు.

ప్రతి ఒక్కరు తమ శక్తి, సామర్థ్యాలను బట్టి మహర్షిని ఆరాధించే వారు. ఎడ్లబండిని నడిపే ఒక సాధారణ వ్యక్తి మొదలుకొని గొప్ప సంస్కృత పండితుని వరకు అందరూ మహర్షిని పూజించేవారు. మహర్షి రోజూ గిరిని ఎక్కడానికి సులువుగా వుండాలని చేత్తోనే రాళ్ళను సర్ది బాటను ఒకరు ఏర్పాటు చేస్తే, మరొకరు భగవాన్‌ను శ్లాఘిస్తూ సంస్కృతంలో శ్లోకాలు అల్లేవారు. అరుణాచలం నిశ్చలంగా, స్వరూపంలో మార్పు లేకుండా అంత సులభంగా మనకు అందుబాటులో వుంటున్న దంటే అది మన అదృష్టంగా భావించాలని మహర్షి అనేవారు. దృఢంగా, మార్మికతను ఆపాదించుకున్న అరుణాచలం శరణాగతికి ఒక సంకేతంగా వున్నట్లే, భౌతిక రూపంలో భగవాన్ దైవిక కృపను ఎత్తి చూపుతున్నట్లు అనిపిస్తుంది. భక్తి సంప్రదాయంలో మర్కట కిశోర న్యాయంలో పేర్కొనబడే కోతిపిల్లలా మనం ఆయన్ను అంటిపెట్టుకుని ఆసరా తీసుకోవచ్చు.

గురువు, ఆత్మ ఒకటేనని భగవాన్ పదేపదే చెబుతూ వచ్చారు. మనకు శరీరం వున్నందున మనం గురువును కూడ ఒక శరీరంతో జోడించి గుర్తిస్తాము. సగుణరూపంలో వుండే భగవాన్ నిర్గుణ రూపం నుండి ఏమీ వేరు కాదన్న విషయాన్ని గుర్తుంచుకోవడం ముఖ్యం. మహారాష్ట్ర ప్రాంతపు మార్మిక సంప్రదాయానికి చెందిన నామ్‌దేవ్ మహరాజ్ దేవుడి పేరు దేవుడే అనడంలో ఇదే గూఢార్థం. నిష్కపటుడైన సాధకుని హృదయంలోనికి ప్రవేశించడం కోసం గురువు అనువైన రూపాన్ని ధరిస్తాడు. భగవాన్‌ను నిజమైన గురువుగా సాధకుడు

నమ్మితే ఆయనే తన ఆత్మ అని నమ్మకం కుదిరే వరకు ఆయనను ఆశ్రయించాలి. మహర్షినే తన నిజరూపంగా భావించినప్పుడే ద్వంద్వ భావన తొలగిపోతుంది. మన ప్రయత్నానికి భగవాన్ కృప తోడయి నప్పుడు 'ఏకత్వం' ఏర్పడుతుంది.

భగవాన్‌ను ఏ దృష్టితో ఆరాధిస్తామన్నది ముఖ్యమైన విషయం. ఆయనను ఒక మనిషిగా (ఏదో ఒక వృద్ధ వ్యక్తిగా) మాత్రమే భావిస్తే మనం అసలు విషయాన్ని గ్రహించలేదని అర్థం. అలాగే మహర్షి మనకు అందుబాటులో లేరు అన్న ఒక అస్పష్ట భావన ఏర్పడితే, భగవాన్ ఎవరో ప్రత్యేకమైన వారని అనుకుంటే, ఆ అగాధాన్ని అధిగమించ గలమన్న ఆశ కూడ అంతరిస్తుంది. భగవాన్‌తో ఒక సన్నిహిత బంధాన్ని ఏర్పరచుకుని మహర్షిని మన చైతన్యంలోనే సృజించుకోవాలి. పిల్లికూన తల్లిపై పూర్తిగా ఆధారపడినట్లుగా మనకు నమ్మకం కుదిరితే భగవానే స్వయంగా మన చైతన్యంతో ఏకమవుతారు. అది ఎలా సాధ్యం?

మహర్షి రూపాన్ని ధ్యానంలో నిలుపుకోవడం, లేదా అప్రయత్నంగా శ్వాస క్రియ జరుగుతున్నట్లు ఆత్మ విచారణ జరపాలి. ఆయన బోధనలను చదవడం, ఆయన జీవిత కథలను వినడం, నిత్య జీవితంలో తప్పనిసరిగా ఎదురయ్యే సవాళ్ళకు ఆయన ఎలా సమాధా నాలను ఇచ్చారో అవగతం చేసుకొనడం ఇవన్నీ ఎంతో ప్రయోజన కరంగా వుంటాయి.

ఆశ్రమంలోని పాత హాలులోనికి మొదటిసారి వచ్చిన వ్యక్తి సోఫా పై ఒక సాధారణంగా వున్నట్లు కనిపించే వ్యక్తి యొక్క ఫోటోను గమనించి అది ఒక ప్రదర్శనశాల అని భావించే అవకాశం వుంది. కాని, మళ్ళీ మళ్ళీ అక్కడ కూర్చొని ధ్యానం జరిపినప్పుడు భగవాన్ సన్నిధి ప్రత్యక్షంగా వున్నట్లు తెలియవస్తుంది. ఆ అనుభూతి ఎలా

జరుగుతుందో చెప్పడం అసాధ్యం. రమణ మహర్షి సమాధి నుండి వెలువడే ప్రకాశం కావచ్చు. లేదా స్వప్నంలో కావచ్చు లేదా సంబంధిత పుస్తకంలోని ఒక వాక్యం ద్వారా, భగవాన్ ఫోటోను ఆర్తితో గమనించడం ద్వారా వీటిలో ఏదైన ఏదో ఒక క్షణంలో ఏమి జరిగిందో తెలియకుండ కూడ సంపూర్ణంగా మారిన అనుభూతిని కలిగించవచ్చు.

ఇక క్రమేపి, భగవాన్ చుట్టూ ఏవో అద్భుతాలను గురించిన కథలు అల్లబడవచ్చు. అలాంటి వాటికీ, యదార్థానికీ సంబంధం ఏమీ వుండదు. అటువంటి పరిస్థితుల్లో భారతీయ ఆధ్యాత్మిక చరిత్రలో భగవాన్ గురించిన అధ్యాయం ఏదో మరొక సాధారణ అంశంగా మిగిలిపోయే ప్రమాదం వుంటుంది. అద్భుతాలు జరగడం గురించి గాని మానవాతీత శక్తుల ప్రదర్శన గురించి గాని ఎలాంటి నమ్మకాలను ఏర్పరచుకొనడాన్ని భగవాన్ ఎప్పుడూ ప్రోత్సహించలేదు. ఆయన అద్భుతాలను ప్రదర్శించలేదు కాని ఏదో అనుకోకుండా యాదృచ్ఛికంగా జరిగినట్లు కష్టాలు గట్టేక్కేవి. భగవాన్‌తో మన అనుబంధాన్ని దృష్టిలో పెట్టుకుని గమనించి వారిని హృదయపూర్వకంగా యాచించినప్పుడు ఇతరత్రా మరే ప్రయత్నం లేకుండ సమస్యలు పరిష్కరింపబడడమో లేదా అవి అప్రస్తుతం కావడమో సంభవించేది. అలాంటి సందర్భాలను భగవాన్ ''స్వయంసిద్ధమైన దైవిక క్రియ'' (ఆటోమేటిక్ డివైన్ యాక్షన్) గా వర్ణించేవారు. అందులో తమ ప్రమేయం ఏమీ లేనట్లు ప్రవర్తించేవారు. తమ జీవితాంతం ఈ మూలసూత్రాన్ని పాటించేవారు. తద్వారా మనం నేర్చుకొనవసలిన విషయం ఏమిటి? మనం గురువుతో సన్నిహిత సంబంధం ఏర్పరచుకొని వారి కృపకు మనకు మార్గదర్శకంగా వుండాలని ఆర్తితో కోరాలి. అద్భుతం అంటే అదే.

మనం నిరంతరం ఒకటి, రెండు కాదు, అసంఖ్యాకములైన ఆలోచనల్లో మునిగిపోతూనే వుంటాం. మనసుకు నిశ్చలత అన్నది వుండదు. కాని ఆ ఆలోచనలు, ఊహలు అన్నీ తాత్కాలికమైనవి, శాశ్వత విలువ లేనివి. అదృష్టవశాత్ భగవాన్ మనకు ఎంతో ప్రావీణ్యత, పరిజ్ఞానంతో కూడిన బీజమంత్రాల వంటి అతి శక్తివంతమైన ఆలోచనలను మన మనసుకు హత్తుకుపోయే విధంగా ప్రసాదించారు. వాటి ఆధారంగా మన ఆలోచనా స్రవంతిని సరియైన రీతిలో మార్చు కోవాలి. మన అలవాట్లు, స్వంత ఊహలను పక్కకు నెట్టి, అజ్ఞానాన్ని అధిగమించాలి. లాటరీ గెలవాలంటే మొదట టికెట్ కొని వుండాలన్నట్లే కృప ఆశించినప్పుడు మొదట గురువు వైపు అడుగు వేయాలి. కాని ఆ మొదటి అడుగు వేయడమే అంకిత భావం, శ్రమ, కన్నీళ్ళు, స్వచ్ఛమైన ప్రేమతో కూడి వుంటుంది. భగవాన్ చెప్పినట్లు ఆ మొదటి అడుగు అటువైపు పడితే గురువు మన వైపు తొమ్మిది అడుగులు వేస్తారు.

రచయిత, హైదరాబాదు రమణకేంద్రంలో సీనియర్ భక్తులు

## మనవి

రమణజ్యోతి పత్రికలో ప్రచురితమయ్యే రచనలలో వ్యక్తమయ్యే అభిప్రాయాలు కేవలం రచయితల సొంతవి మాత్రమే. పత్రిక యాజమాన్యం, సంపాదక వర్గాలకు వీటితో ఎలాంటి సంబంధం లేదు.

**జగత్తుగా వెలుగుతున్న ఈ దృశ్యంలో, చూపు, చూచే వాడు, చూడబడేది ఒక్కటే.**

## శ్రీ భగవాన్ పాద సన్నిధిలో (At the feet of Bhagawan)

ఆంగ్లమూలం: సుందరేశ అయ్యర్
(గత సంచిక తరువాయి) తెలుగు అనువాదం: జి. శ్రీహరిరావు

### దీపావళి దర్శనం

దేహ ధారులైన శ్రీ భగవాన్ మా హృదయమంతా నిండిపోయారు - తల్లిగా, తండ్రిగా, గురువుగా, సాక్షాత్తూ భగవంతుడిగా! అన్నీ వారే. ఆయన సన్నిధి విడిచి వెళ్ళడం మాకు సాధ్యమయ్యేది కాదు; అది పగలు కానీ, రాత్రి కానీ. పాత హాలు బయట పడుకునే వాళ్ళము. సోఫా మీద ఆసీనులైన శ్రీ భగవాన్ మాకు ఎల్లవేళలా కనబడుతూనే వుండేవారు.

1929 సంవత్సరము దీపావళి ముందు రోజు రాత్రి, శ్రీ భగవాన్ నన్ను యింటికి వెళ్ళి గంగా స్నానము చేసి రమ్మన్నారు. నేను ఆశ్రమం లో స్థిరపడి పోయిన మొదటి సంవత్సరమది. నాకు నాకే కాదు అందరికీ - శ్రీ భగవాన్ దర్శనమే గంగా స్నానము. మాకు వారిని దర్శించు కోవడమే శివుణ్ణి ఆరాధించడం. నోములూ, వ్రతాలూ, అన్ని తపస్సులూ, మాకు శ్రీ భగవాన్ సన్నిధి భాగ్యములోనే ఆచరించినట్లుగా నమ్మే వాళ్ళము. అయినా శ్రీ భగవాన్ ఆదేశము శిరోధార్యము కావున అర్ధరాత్రి అయినా యింటికి వెళ్ళాను. శ్రీ భగవాన్ చెంతకు వెళ్ళిపోవాలన్న ఆతురతతో, నా భార్యనూ పిల్లలనూ లేపి, రాత్రి రెండు గంటల వేళ గంగా స్నానమును ముగించుకొని వడివడిగా శ్రీ భగవాన్ సన్నిధికి చేరుకున్నాను.

శ్రీ భగవాన్ సోఫాలో ఆనుకుని కూర్చొని వున్నారు. తెల్లవారు ఝామున 3.30 గంటల సమయం అప్పుడు. వారికి సాష్టాంగ

నమస్కారం చేసి సోఫా ప్రక్కన కూర్చున్నాను. ఉన్నట్లుండి శ్రీ భగవాన్ శిరస్సు చుట్టూ ఒక కాంతి ఆవరించింది. మన దేవాలయాలలో, శ్రీ నటరాజ స్వామి విగ్రహం చుట్టూ వుండే దీప శిఖల లాగా కనిపించింది. శ్రీ భగవాన్ వదనం చిరునవ్వుతో దివ్యంగా వెలిగిపోతూ వుంది. తాండవ నృత్యం చేస్తున్న శ్రీ నటరాజ స్వామి దర్శనమే నాకు శ్రీ భగవాన్ ప్రసాదిస్తున్న అనుభవం కలిగింది నాకు. ఆ దివ్యానందములో, నాకు వేద సమము అయిన తేవారం నుండి గ్రహింపబడిన పద్యములను నేను గానం చేశాను. ఆ దృశ్యం ఒక అరగంట నిలిచి అంతర్ధానమయింది. నాలుగు గంటలకు శ్రీ భగవాన్ తమలపాకుల కోసం లేచి కూర్చున్నారు. నాకు కలిగిన అనుభవాన్ని శ్రీ భగవాన్‌కు నివేదించాను. తిరిగి శ్రీ భగవాన్ మధురంగా చిరునవ్వు చిందించారు.

సరిగ్గా యిలాంటి అనుభవమే డా. వాల్తెయిమ్ - ఆస్తవూర్ గారికి కలిగింది. ఆయన బహు ఉన్నత వంశానికి చెందిన వారు. ఈ వృత్తాంతాన్ని బౌద్ధ లామా అంగారిక గోవిందులవారు 'టిబెట్టు ఆధ్యాత్మికతకు పునాదులు' అను తమ గ్రంథంలో పొందుపరిచి వున్నారు''. శ్రీ భగవాన్ నేత్రాలలోని బంగారు లోతులు చూస్తూ నేను మైమరిచి వుండగా, ఒక అద్భుతం జరిగింది. నేనీ సంగతి యెంతో అనాసక్తతతో బయట పెడుతున్నాను. బహు వినయంగా, క్లుప్తంగా నా అనుభవం వివరిస్తాను. శ్రీ భగవాన్ దేహం క్రమంగా శ్వేత వర్ణం దాల్చింది. ఆ తెల్లటి దేహం చూస్తుండగానే, లోపలి నుంచి వెలుగు వస్తున్నట్లు దేదీప్యమానంగా ప్రకాశింప సాగింది. పులి చర్మం మీద ఆసీనులయిన శ్రీ భగవాన్ వెలిగిపోసాగారు. భక్తుల జీవితాలలో యిది సామాన్య విషయం కాక పోయినప్పటికీ, శ్రీ భగవాన్ దీనిని తేలికగా కొట్టి పారేస్తూ

వుండేవారు. ఇవన్నీ మనస్సు యొక్క పోకడలు అని, యితర యింద్రియ సంబంధ విషయముల వలెనే యెట్టి ప్రాధాన్యతా యివ్వ కుండా తీసిపారేస్తూ వుండేవారు. అది నిజమయితే అయి వుండవచ్చు. కానీ, అలాంటి మనోహర దృశ్యం మనమెక్కడ చూడగలుగుతాం? నిత్యమూ చూసే జుగుప్సాకర దృశ్యాలకు అలవాటు పడిన మన బోటి వాండ్లకు యీ అనుభవము పరమాద్భుతం కాదా? (సశేషం)

రచయిత హైదరాబాదు రమణకేంద్రంలో సీనియర్ భక్తులు

# రమణకేంద్రం వార్తలు

**ఫిబ్రవరి 7, 14, 28:** తేదీలలో రమణకేంద్రం సత్సంగ కార్య క్రమాలు భక్తుల సంభాషణలతో, గీతాలతో ఎప్పటిలాగా జరిగాయి.

ఫిబ్రవరి 21: భక్తులు మౌనంగా (ధ్యానంలో) గడిపారు. ఫిబ్రవరి 17: ప్రత్యేక సత్సంగం. అరుణాచల రమణాశ్రమ వాసి, రమణ భక్తుడు, సేవకుడు, శ్రీ చంద్రమౌళి ఫిబ్రవరి 16వ తేది హైదరాబాదుకు విచ్చేశారు. ఆ సందర్భంగా కొంతమంది రమణభక్తుల గృహాలలో ఆతిథ్యం స్వీకరించారు. మరికొంత మంది రమణభక్తుల గృహాలలో జరిగిన సత్సంగాలలో పాల్గొన్నారు. శ్రీ చంద్రమౌళి రాక సందర్భంగా హైదరాబాదు రమణకేంద్రంలో 17వ తేది బుధవారం మధ్యాహ్నం గం.3.30లకు ప్రత్యేక సత్సంగాన్ని ఏర్పాటు చేశారు. ఆయన తన ప్రవచనంలో రమణ భగవానుల సాహచర్యంలో, సేవలో తరించిన శ్రీ కుంజుస్వామి, శ్రీ గుడ్డం వెంకట సుబ్బరామయ్య, శ్రీమతి కనకమ్మ వంటి ఎందరో భక్తుల అనుభవాలను, ఆశ్రమ విశేషాలను వివరించారు. శ్రీ గుడ్డం సుబ్బ రామయ్య రచించిన గ్రంథాల నుండి తాను అనేక విషయాలు గ్రహించానని చెప్పారు. కార్యక్రమం చివర ప్రసాద వితరణ జరిగింది.

బాలల కోసం

# రమణ తాత-3

- పామరాజు వెంకట లావణ్య రావు

సరళ: సార్! రమణతాత గురించి కొన్ని కథలు చెప్పారు. కానీ ఆయన ఎవరో ఏమిటో పూర్తిగా తెలీదు. తాత చిన్నతనం విశేషాలు చెప్పండి.

సార్: సరే. అలాగే చెప్తాను. రమణ తాత అసలు పేరు వెంకట్రామన్ అని చెప్పాను గదా! ఆయన తమిళనాడులోని మధురైకి 50 కి.మీ. దూరంలో వున్న తిరుచ్చుళ్ళి అనే గ్రామంలో 1879 సం॥ డిశంబరు 30వ తేది రాత్రి పుట్టాడు. తల్లిదండ్రులు శ్రీ సుందరమయ్యర్, శ్రీమతి అళగమ్మాళ్. పుట్టగానే ఒక అంధురాలికి జ్యోతి లాగ వెలిగి పోతూ కన్పించాడట. వారి కులదైవం వేంకటేశ్వర స్వామి కనుక శిశువుకు వెంకటేశ్వర శర్మ అని పేరు పెట్టారు. తగిన వయస్సు రాగానే బడిలో వేశారు. అప్పుడు ఆయన పేరు వెంకట్రామన్‌గా మారింది. 5వ తరగతి వరకు తిరుచ్చుళ్ళిలో చదివాడు. తర్వాత డిండిగల్‌లో హిందూ స్కూల్‌లో చేరాడు. అప్పుడు చిన్నాన్న సుబ్బయ్యర్ ఇంట్లో వుండేవాడు.

సరళ: వెంకట్రామన్ బాగా చదివేవాడా! అల్లరిపనులు చేసేవాడా?

సార్: వెంకట్రామన్‌కు చదువు మీద శ్రద్ధ తక్కువ. స్కూల్‌లో తప్ప చదువు గురించి ఆలోచించేవాడు కాదు. అయితే ఏ పాఠమైనా ఒక్కసారి వింటే తిరిగి అప్పచెప్పగలిగేవాడు. అతనిది మొద్దునిద్ర. ఒకసారి వెంకట్రామన్‌ను ఇంట్లో వదలి అందరూ గుడికి వెళ్ళారు. అతనికి గాఢ నిద్ర పట్టింది. తిరిగివచ్చిన వాళ్ళు ఎంతసేపు తలుపు తట్టినా, పిలిచినా, తీయలేదు. ఎలాగో తలుపులు తెరచి లోపలికి వెళ్ళి

చూస్తే అతను నిద్రపోతున్నాడు. ఈ విషయం తెలిసిన పిల్లలు నిద్రలో ఉన్న వెంకట్రామన్‌ను బయటకు తీసుకువెళ్ళి, కొట్టి ఇదివరకు తమకు అతనిపై ఉన్న కసి తీర్చుకొనేవారు. క్లాసులో కూడా నిద్ర వస్తుంటే తన పిలకను గోడమేకుకు కట్టేసేవాడు. తూగి తల ముందుకు వాలినపుడు దారం లాగడంతో నొప్పి పుట్టి లేచేవాడు. ఇంట్లో ఎంతో అల్లరి చేసేవాడు. తిరుచ్చుళిలో ఉన్నప్పుడు వాళ్ళ నాయన ముఖ్యమైన కాగితాలు అటకపై పెట్టుకొని ఉంటే వాటిని లాగివేసి కాగితపు పడవలు చేసి స్నేహితులతో కలిసి ఆడేవాడు.

దిండ్లు పరుపు మీద పొడుగుగా పెట్టి, వాటిపై దుప్పటి కప్పి గోడ దూకి వెళ్ళి స్నేహితులను కలుసుకొనే వాడు. దేవాలయం ఎదురుగా ఉన్న తోట దగ్గర ఒక రాయి ఉంచి తాము వైఘానది వైపు వెళ్తున్నట్లు సూచించేవారు. అందరూ కలిసి కోతికొమ్మచ్చి ఆడేవారు. పిళ్ళయ్యార్ పాలెం చెరువులో ఈత కొట్టేవారు. మధురైలో వైఘానదిలో కూడా ఈ ఒడ్డునుంచి ఆ ఒడ్డుకు తిరిగి వెనక్కు ఈదే వారు. తిరుపరన్‌కుండ్రం సుబ్రహ్మణ్య ఆలయంలో ఉత్సవం సందర్భంగా ప్రసాదం చేసి ఉంచితే ఎవ్వరికీ తెలీకుండా ఆ గదిలో దూరి ప్రసాదాలను సంగ్రహించి మిత్రులందరూ ఆరగించారు. వెంకట్రామన్ మరొక విద్య ప్రదర్శించే వాడు. ఒక చెంబు నిండా నీళ్ళుపోసి ఒక చుక్క నీళ్ళు కూడా క్రింద పడకుండా దూరంగా విసిరివేసేవాడు.

సహజంగా వెంకట్రామన్ తక్కువగా మాట్లాడేవాడు. సహనం, సమత్వం ఆయన గుణాలు. ఆటల్లో ఫస్టు. ఫుట్‌బాల్ ఆటలో మంచి నేర్పరి. కోతికొమ్మచ్చి, కుస్తీ పోటీలలో పాల్గొనేవాడు. అతను ఉండే జట్టు ఎప్పుడూ గెలుస్తూ ఉండేది. ఆటల్లోనే గాక అమ్మకూ పిన్నమ్మకూ ఇంటి పనుల్లో కూడా సహాయం చేసేవాడు.

వెంకట్రామన్ ఏ పనైన ప్రారంభిస్తే చక్కగా, త్వరగా పూర్తవుతుందని వాళ్ళ నమ్మకం. అందుకే అతనిది బంగారు చెయ్యి (తంగక్కై) అనే వారు. లెక్కలు, ఇంగ్లీసు కన్నా తమిళం అంటే ఇష్టం. చక్కని ఉచ్చారణతో చదివే వాడు. కనుక టీచర్లు అతని చేత తమిళ పాఠాలు చదివిస్తుంటే మిగతా పిల్లలు సరిచూసుకొనేవారు. అన్యమత సహనం ఎక్కువ. వహాబ్ అని ముస్లిం మిత్రుడుండేవాడు. ఒకరి ఇంట్లో మరొకరు భోజనం చేసేవారు. తల్లిదండ్రులు అభ్యంతరం చెప్పేవారు కాదు. వెంకట్రామన్‌తో జట్టుకట్టిన తర్వాత అతను మాంసం తినడం మానేశాడు. డిండిగల్‌లో ఉన్నప్పుడు ఒక పాడుపడిన కోట లోనికి గోడ దూకి ప్రవేశించి ఆడుకొనేవారు. వెంకట్రామన్ స్నేహితులలో చెల్లం నారాయణస్వామి, రంగన్, అబ్దుల్ వహాబ్ ముఖ్యులు. మధురై లో చిన్నాయన ఇంట్లో మేడ మీది గదిలో ఒక వింత ఆటను ఆడేవారు. వెంకట్రామన్ తన శరీరాన్ని బంతిలాగ చుట్టుకొంటే ఆ బంతిని ఒకళ్ళ నుండి మరొకరికి విసిరేశే ఆట అది. అట్లా విసిరేసినా అతనికి దెబ్బ లేమీ తగిలేవి కావు. అలా సాగింది వెంకట్రామన్ బాల్యం.

- **'ఆత్మ' మన అహంకారంగా, మనస్సుగా, బుద్ధిగా, శరీరంగా వెలుపల ప్రకాశిస్తున్నది.**
- **అహంకారమను 'నేను' నీడ వంటిది. అహం స్ఫురణ ఆత్మలో లీనమైనపుడే, నీడ మాయమౌతుంది.**
- **అహంకారాన్ని జయించటమంటే, ప్రపంచాన్ని అన్ని వేళలా జయిస్తున్నట్లే.**

పాఠకులు తమ స్పందనలను క్లుప్తంగా, స్పష్టంగా తెలియ చేయగలరు.

# HEMALEKHA, THE SAINTLY PRINCESS

*(This story from Tripura Rahasya is continued from the March issue)*

### *Atma Vichara*

Continuing her instructions to her husband Hemachuda, Hemalekha said to him, "O Prince! Investigate the nature of the Self with a keen intellect. The Self is not an object to be perceived or described. The Self does not admit of specification and so no teacher can teach it. However, you can realize it within you as it resides in an unblemished intellect. It pervades all, from personal God to amoeba, but it is not cognizable by the mind or senses. No external agency can illumine it, but it illumines all, everywhere and always. I can only explain to you the means to Self-realization."

Prince Hemachuda was all eagerness to receive further instructions from his wife. Hemalekha continued, "As long as you are contaminated with notions of *me* or *mine,* the Self cannot be found, for it lies beyond cognition and *cannot be realized as* ***my Self****!* Analyze all those things that are cognized as mine and discard them all. What remains, transcending all - know that to be the Self."

After receiving these clear instructions, Hemachuda retired to a lonely resort and locked himself in, ordering his servants not to allow anyone inside. He started contemplating on what his wife had told him. He thought, "When the Self is not known, all else is in vain, as if done in a dream. I will now investigate the matter. My home, wealth, kingdom, treasure, women, cattle – none of these is me, they are mine. I certainly take my body to be myself but it is only a tool. This body is mine, built up of blood, flesh and bones and is constantly changing every moment. How can it be the changeless Self? I have one body in the wakeful state but take on others during dream. I am always aware, but I do not realize that pure state of awareness. The reason for this

inability is not clear to me. It seems to be obstructed by many factors pertaining to the non-Self butting in. They cannot appear without my mental imagery of them to obstruct the Self." Thinking thus, Hemachuda forcibly arrested his thoughts. Immediately, blankness superseded. He continued his meditation and with a mind in a restful state, saw a blazing light, without any circumference. He regained his normal consciousness after some time. He began to think that the experience lacked constancy and decided to repeat it and dived within himself. This time he fell into a long sleep and dreamt wonderful dreams. He woke up and felt frustrated. He wondered how he could have lapsed into a dream state. He felt that even the blankness and light experienced earlier must also have been in the nature of dream. He checked his mind once again and remained in a thought-free state for some duration. He felt blissful in that state. It was like sleep in so far as he was not externally aware. The reason for the peculiar state of bliss was not clear to him. There was nothing in that state to be a cause for imparting bliss. He asked himself whether these experiences indicated there were stages of development in the realization of the Self. He decided to ask his wife and sent for her.

**Self- Absorption**

Hemalekha came to the resort, having been summoned. She saw the prince in a peaceful frame of mind. The prince asked his wife, "My dear, as advised by you, I engaged myself in the investigation of the Self. I had diverse visions and experiences. Thinking that the constant Self-awareness is dimmed by mental activities, I forcibly suppressed my thoughts and remained calm. After many experiences, eventually a unique bliss overpowered me briefly. Is this the Self or something else? Please analyze my experiences and advise me." Hemalekha listened to him carefully and started speaking to him sweetly. She said, "Listen to me, my dear! Your efforts in turning the mind inward is a good

beginning. However, this will not produce Self-realization, for the simple reason that ***the Self remains realized at all times.*** If a product of something, it cannot be the Self. How can the Self be got anew? Is there any moment when the Self is not the Self? Control of mind alone cannot produce it.

"Though the Self is always there, it is not recognized by you even with a controlled mind, because you are not conversant with it. Attend carefully! In the short interval before blankness appeared and after the control of the mind, there remains a state free from the effort to control and the perception of blankness. Always remember that state as one of perfect and transcendental happiness. All are deceived in that state because their minds are accustomed to be turned outward. Even scholars and yogis do not realize the Self because ***it is not realizable but already realized.*** Realization is not attained by going far but only by staying still; not by thought processes but by cessation of thought. Effort towards realization is like attempting to stamp with one's foot on the shadow cast by one's head! Effort will always make it recede.

"Although people understand space, they are not aware of it because they are taken in by the objects in the space. They understand the universe in space but have no regard for space itself. Similar is the case with regard to the Self; they pay attention to the mental forms but not the consciousness underlying the mind."

Hemachuda was keenly listening to his wife, absorbing her words. Hemalekha continued, "The world consists of knowledge and objects known. The objects are non-self and perceived by the senses. Knowledge is dependent on the knower for its existence. The knower does not require any tests for knowing his own existence. The knower therefore is the only reality behind knowledge and objects. That which is self-evident without the necessity to be proved alone is real; not so other

things. Objects and their knowledge are only reflections in the eternal, self-luminous supreme consciousness which is the same as the knower and which alone is real. Therefore prince, realize with a still mind your own true nature, which is one pure, undivided consciousness, underlying the restless mind.

"Realize with a still mind the state between sleep and wakefulness, the interval between the recognition of one object after another, or the gap between two perceptions. This is the Real Self, inhering in which, one is no longer deluded. Let not your mind be outgoing. Turn it inward; control it just a little and watch for the Self, always remembering that the investigator himself is the essence of the being, the Self of the Self. Be also free from the thought, 'I see'. Remain still like a blind man seeing. What transcends seeing and not-seeing is what you are. Be quick!" Hemachuda did accordingly and having gained that state referred to by his wife, he remained peaceful and absorbed for a long time unaware of anything beside the Self.

***Hemachuda was soon to learn that this exalted state was also not the final state!*** *—To be continued*

* * *

## *WITH SRI RAMANA OF ARUNACHALA*

— Grant Duff. (Douglas Ainslie.)

***I've wandered far: yes I have been***
***From land to land to land:***
***Sages I've seen, great king and queen,***
***The lowly, wise and grand.***
***But only there, — at the Asramam***
***By Arunachalam, —***
***Have I known that joy without alloy.***
***I am! I am! I am!***

*(Reproduced from Golden Jubilee Souvenir)*

# HEART AND MIND

Nanduri Sri Ramamohan

Sri Bhagavan says that we experience two levels of existence in our waking state which are mutually exclusive. The first one is the awareness of our Absolute Existence, the Self. The other, and more common form of experience, is the awareness of the objective world. The objective knowledge obscures the experience of Consciousness. As long as we are aware of the objects, we cannot be aware of that Consciousness which is the substratum. The intent of this article is to look at this mystery.

We fail to notice the miracle of the periodic arising of our wakeful consciousness and its subsidence resulting in deep sleep, and the perfect functioning of all the internal organs and senses without any involvement from us. Thus, we are forced to consider a Source in us that is meticulously taking care of these activities. This also makes it clear to us that we do not have any existence independent of that Source. Sri Bhagavan calls this Source, the Self (Atman), by various other names, *Aham*, *'Hridayam'* (Heart), *Mula Shakthi* etc. It is that center from which *Chitta* (mind) and *Prana* (breath) arise. It is also called Brahman. It is the Absolute Consciousness that shines as the illumination 'I-I'. He says:

"The Heart is used in the Vedas and the scriptures to denote the place whence the notion 'I' springs. Does it spring only from the fleshy ball? It springs within us somewhere right in the middle of our being. The 'I' has no location. Everything is the Self. There is nothing but that.

"So the Heart must be said to be the entire body of ourselves and of the entire universe, conceived as 'I'. But to help the *abhyasi* we have to indicate a definite part of the Universe, or of the Body. So this Heart is pointed out as the seat of the Self.

But in truth we are everywhere, we are all that is, and there is nothing else' (Talk 29))

"The Heart is not physical; it is spiritual. *Hridayam* = *hrit* + *ayam* - This is the center. It is that from which thoughts arise, on which they subsist and where they are resolved. The thoughts are the content of the mind and, they shape the universe. The Heart is the center of all. *Yatova imani bhutani jayante* (that from which these beings come into existence) etc. is said to be Brahman in the Upanishads. That is the Heart. Brahman is the Heart" (Talk 97)

The mind is illumined by the light radiated from the 'Heart' to the brain, the physical seat of mind. The reflected Consciousness in the head is also known as *Abhasa Sat*. The head rises when it receives the light and we are said to be in the waking state. We become aware of our physical existence, the feeling 'I AM'. Sri Bhagavan calls this feeling "I AM' as 'I-thought', the first thought or root thought, as it arises when the mind is illumined. Other thoughts follow the 'I-thought'. The mind, *Jnanendriyas* (the instruments of perception), and *karmendriyas* (the instruments of action) are activated by the reflected light. The perception of the world takes place. When the light of consciousness is withdrawn from the head, it nods off and we are said to be in deep sleep state. Thus all thoughts including the thought of the body and bodily actions emanate from the Self. Sri Bhagavan says that the light of consciousness is never one with the body. But strangely, it appears to identify with the body and be particularized. Thus the appearance of an individual seems to take place. The individual does not have any independent existence. He appears with the arising of the light and disappears with its withdrawal. He is not real.

The positions of the Heart and the mind may be illustrated by an analogy. The Sun illumines and sustains life on earth. The moon shines by the reflected light of the Sun. In the night it

provides us cool but dim light, incapable of sustaining life or throwing clear light on all objects. The light from Heart illumines the mind. The mind derives its power of knowing from the light of consciousness radiated from the Heart. The man who has no intuitive knowledge of that center (or Heart), sees the mind as the only basis of his conscious activity, just as at night one cannot see the Sun, and has to be content to work in the moonlight. When man is aware of mind-consciousness alone he is ignorant, as he does not see the source of light, the Consciousness, the Self. He sees the objects with the help of the mind, and sees them as separate from himself. For the *Jnani* who is established in the Heart, the illumination in the mind is of little significance, as the moon is when seen in daylight.

Sri Bhagavan says that mind is a bundle of thoughts. All thoughts can be traced to one thought as their base of operations. That fundamental or root thought underlying all other thoughts is the 'I thought'. Whenever any thought arises for any one, the question is, "Does this thought exist independently of the person thinking, or does it exist only as the thought of the person? If the latter is the case, to whom does it arise?" The answers are: "This thought arises only as a person's thought and this thought arises in me". So the "I thought" may be regarded as the stem from which other thoughts branch forth and hence the "I thought" itself is the mind.

Sri Bhagavan says, "The Heart is not physical. Meditation should not be on the right or the left. Meditation should be on the Self. Everyone knows 'I am'. Who is the 'I'? It will be neither within nor without, neither on the right nor on the left. 'I am' - that is all. The Heart is the center from which everything springs. Because you see the world, the body and so on, it is said that there is a center for these, which is called the Heart. When you are in the Heart, the Heart is known to be neither the center nor the circumference. There is nothing else. Whose center could it be?"(Talk 273)

How do we to get to the source of "I thought"? Sri Bhagavan says, turn the mind within and perceive its source. There is nothing there to perceive through the senses. We have no guidance from sensation and rationalization for this search. But if we have the right *intuition*, the center *Hridayam* is felt immediately; and the "I" which inquired disappears into this "the center". A devotee asked: "Thoughts cease suddenly, then 'I-I' rises up suddenly and continues. It is only in the feeling and **not in the intellect**. Can it be right?" Sri Bhagavan replied saying, "It is certainly right. Thoughts must cease **and reason disappear** for 'I-I' to rise up and be felt. Feeling is the prime factor **and not reason**." (Talk 24)

(The author is a member of the Editorial Panel of Sri Ramana Jyothi)

* * *

## *RAMANA CORONA*

***Leave it to God to grant you release.***
***He will do this through the grace of the Sage***
***He sends as His messenger in every age***
***To those who yearn and pray for perfect Peace.***
***The Sage is liberated, here and now,***
***No longer confusing Self with mind,***
***Egoless, wise, compassionate and kind,***
***Simple yet profound. His teaching tells how.***
***He protects the welfare of His devotees,***
***Fulfilling their every spiritual need.***
***He sits in silence at perfect ease,***
***Enlightening those who His teachings heed.***
***His gracious glance and silent instruction***
***Drive the soul to Self-Realisation.***

(Sonnet XII from Ramana Corona by Alan Jacobs, President of Ramana Maharshi Foundation.)

## "I AM AWAITING YOUR COMMAND", SAYS THE LORD!

The *Bhakthi* literature is full of tales about the Lord's *Saulabhyam,* the ease with which one can approach Him. The One who is beyond bondage is easily bound by the love of the *bhaktha.* A sweet tale which demonstrates this aspect of the Lord covers a *leela* that was enacted a few centuries ago.

During the reign of Nandi Varma Pallava, when Kanchipuram was the capital of the Pallava kingdom, there lived a great Azhwar (Vaishnavite Saint), by name Thiru-mazhisai-azhwar. He was the high priest of a Vishnu temple in Kanchipuram. He spent all his time in composing verses on Lord Vishnu, in puja and in Divine contemplation. He took a young boy by name Kanikannan as his disciple and was teaching him *bhakthi yoga.* Kanikannan was an exceptional disciple and the Azhwar was rightly proud of his protégé.

One day, Kanikannan came across an old woman in the temple. She was bent with age, physically frail and weak. In spite of this, Kanikannan was amazed to see this old woman engaged in sweeping the temple premises very sincerely, with enormous effort. The sight moved Kanikannan so much that he went to her and touched her bent- back affectionately. The admiration and compassion that the boy felt for the old woman when he caressed her resulted in a miracle…before his eyes, she was transformed into a youthful, beautiful woman! She was overwhelmed to see her youthful appearance restored. Her devotion was so great that she made a resolve to continue to serve the Lord more energetically.

This lady was actually a dancing girl in the Pallava king's court when she was young. The miracle of her transformation into a young woman reached the ears of the king, who himself

was old by then. The king thought to himself how nice it would be if he also could become young again! In his mind he re-lived those happy days when he enjoyed the company of the dancing girl. The desire to become young again took root in him. He ordered that the boy who performed the miracle be brought to the court. Kanikannan obeyed the order and came to see the king. When the king expressed his desire that the boy should perform the miracle on him too and make him young, Kanikannan laughed. The fearless boy said, "Oh king! What makes you think that you deserve to have your youth restored? That miracle just happened. It was due to the Grace of my Guru that I became an instrument in transforming that woman, whose only desire is to serve the Lord. Your case is different. You have a wicked desire in your mind in asking to become young again. The miracle cannot be repeated!" The king was shocked to hear the blunt reply of the boy and flew into a rage. He ordered that Kanikannan be banished from his kingdom. To that, the boy responded saying, "I too do not want to live in your kingdom" and walked away.

Kanikannan returned to the temple and told his Guru all that had happened and started preparing to leave. The Azhwar did not want his disciple to go out of his protective care and so decided to follow him. But how can he leave his Lord behind? He went to the sanctum sanctorum, where Lord Vishnu was lying down on Adisesha and told Him through a verse, "My Lord! Kanikannan is leaving, I want to follow him. How can you stay behind? **Fold up your Snake-bed and come with us!**" It seems the Lord got up immediately on being ordered thus (!) and with Adisesha following Him with his thousand heads spread out like an umbrella, went behind the Azhwar ! The foursome- Kanikannan, followed by the Azhwar, followed by Lord Vishnu and Adisesha making up the fourth in the chain,

reached a village outside Kanchipuram, near the river Palaru when the night fell. They decided to spend the night there. (This place is now known as Oriravu-irukkai, or Resting -place -for -one -Night)

Meanwhile, in Kanchipuram, all kinds of inauspicious things started happening. No lamp could be lit anywhere; a gloom fell over the city and the citizens were gripped with an unknown fear. When people realized that Lord Vishnu's sanctum-sanctorum was empty, they all ran to the palace and reported the terrifying news to the king. The king sensed his mistake and decided to search for Lord Vishnu. In the morning they located all the four near the river. The king ran towards the Lord and fell at His feet seeking forgiveness and requesting Him to return. Lord Vishnu told the king in a matter-of-fact fashion, "Don't ask me! It is the Azhwar who will decide!" The king then fell at the Azhwar's feet. He too told him that it was Kanikannan who had to be appeased. The king had no other go but to fall at Kanikannan's feet and pray that they return to Kanchipuram. Kanikannan, realizing that the king had learnt his lesson, decided to forgive him. They all returned to Kanchipuram.

The story does not end here. After His return, the Azhwar found Lord Vishnu still standing! When asked why, the Lord replied, "You have not yet told me to lie down on my bed! I am awaiting your command!" This prompted the Azhwar to sing another verse which went like this, "My Lord, Kanikannan has returned, I will also be here. **You can now unfold your Snake-bed and have Your rest!"** Only then did Lord Vishnu lie down on Adisesha and resume his pose.

After this event Lord Vishnu here came to be known as **'Yathoktha-kari',** meaning One- who -did –as- told! Those of the readers who happen to visit Kanchipuram should not miss to see this temple.

# KITCHEN UPADESAS

Vimal Balasubrahmanyan

To get the full flavour of the kitchen *upadesas* you must read for yourself the narratives of the women who worked with Bhagavan in the kitchen. These women regarded themselves as ordinary and 'uneducated'. They were overwhelmed to find that their work was valued, they were cherished and loved, and that their welfare, material and spiritual mattered to Bhagavan. So, what were Bhagavan's teachings to them (and to us)?

Bhagavan taught by word as well as by example. When we reflect on how he lived his life, we learn how to live our own lives. Here are some of the teachings that emerge from the women's narratives:

** Bhagavan was uncompromising in refusing special treatment. Everything was to be shared equally. What was good enough for others (like sour buttermilk), was good enough for him. No-one was 'special', no-one was 'lowly'.

** Bhagavan was a 'sharer', not a mere 'giver'. During the years on the hill, when food collected as *bhiksha* was often meagre, it was always equally shared out with everyone present. In the same way, Bhagavan wants to share with us that state of supreme Peace in which he abides, by guiding us to do the *sadhana* that will lead us to that state.

** He brought perfection to every task he did, teaching us that no job is menial. If something needs to be done, it is worth doing skillfully, mindfully and whole-heartedly.

** All such work, Bhagavan says, is *sadhana,* spiritual practice. Once Kunju Swami was reluctant to wake up and cut vegetables, and he tried to hurry through the task saying he wanted to meditate, when actually he wanted to snatch a little

more sleep! Bhagavan then told him that doing the allotted work in the allotted time is the real meditation.

Subbalakshmammal felt that the long hours of kitchen work was too heavy and she yearned to have time off to meditate in the Hall. Bhagavan explained to her with great kindness that while the hands and body do the work, the mind can remain still. He said that work only seems burdensome because we work with the thought that 'I' am doing the work

** Bhagavan insisted on optimal, frugal and non-wasteful use of all resources. Asked why he was picking up spilt rice grains and mustard seeds, he said that everything belonged to God and has to be conserved for his children.

** Bhagavan discouraged devotees bringing lavish food offerings with a lot of items. Too much variety distracts the mind. Besides we should eat only simple meals and just enough to maintain health. The money spent on lavish food would be better used to feed more people. And an extravagant lifestyle, especially among people who are supposed to be *sadhakas,* arouses negative feelings in those who don't have enough to eat.

** He taught that *sattvic* food in moderate quantities is an aid to meditation. He also said that food cooked with an 'introverted' mind gets suffused with a subtle quality. In turn, the minds of those who eat such food will also get introverted.

** On orthodox food practices, this, roughly, is what I understand to be Bhagavan's teaching: He permitted the observance of the caste rule in cooking and dining only because the people of that time were not yet ready to let go of this custom. But as Annamalai Swami narrates in an anecdote, Bhagavan did not mind 'bending' the rule for a good cause! (*Power of the Presence-3,* page 205)

**Onion and garlic were items in ashram food. Bhagavan acknowledged that these were 'non-*sattvic*' but he showed that rigid observance of food practices was not desirable and these practices should not be imposed as if they were religious laws. When told that someone had not eaten the idli because it was made of boiled rice, he remarked that this was a 'foolish scruple' and that a *sadhaka* should eat what she gets. When Sampoornammal languished outside the ashram gate without food because she was in her period, Bhagavan ordered that she should be called in and properly fed. No-one should be regarded as 'impure'.

This then was Bhagavan's approach: irrational caste rules, diet taboos and 'pollution' practices should be voluntarily given up. He did not compel anyone to change their customary lifestyle. But for those in the ashram, consideration and compassion for others was a must regardless of so called tradition.

However, there was one rule which over-rode all other rules. This was the 'no-waste' rule. In Bhagavan's ashram the previous night's sambhar would be re-heated and served with the breakfast idlis. He would not compromise on this even though the orthodox felt very uncomfortable with this practice.

* * *

**All the ways to kill the ego are equally good, as they lead to the same goal, which is the merging of the ego in the Self. What the *bhakta* calls surrender, the man who does *vichara* calls *jnana*. Both are trying to take the ego back to the source from which it sprang and make it merge there.**

**-Sri Ramana Maharshi**

## NAYANA'S INTELLECTUAL POWER

On how Ramana Gita came to be composed Sri Bhagavan said, "In 1913 Nayana asked me some questions and learnt something. When what he had learnt became fully implanted in his mind, he used, whenever he gave a lecture, to recite a *sloka* extempore and say that it was from chapter so and so, *sloka* number so and so, in the Ramana Gita. And that was long before he began to write the Ramana Gita! When he bluffed thus, no one dared to call his bluff, for he was a powerful personality, full of resourcefulness. Reciting thus from time to time, he finally wrote the Ramana Gita. Even after writing Ramana Gita, do you know what he used to do? He used to quote some *slokas* which were not in the Gita and cite them as examples. If anyone had the courage to say that they were not in the printed book, he would say that they were in the Maha Ramana Gita, an enlarged version of the original. He had planned to write that also, but was finally unable to do so. He also planned to write a commentary on the "Arunachala Pancharatna", and thereby show off all his knowledge, but that too was never done."

Bhagavan continued, "There was once a conference of the Association of *Saiva Siddhantis* in this place and Nayana was invited to preside over it. They also published that he, being a great pundit, would speak at length and authoritatively on *Saiva Siddhanta.* That was in the early days of his coming here. At that time, he knew nothing of *Saiva Siddhanta.* He was informed of the exact date only four or five days before the conference. On the very morning of the conference he came to me and said, 'These people have asked me to attend *Saiva Sabha* and speak, but I do not know what that *Siddhanta* is.'

I thereupon took out Siva *Jnana Bodha*, a book in Tamil, selected twelve aphorisms from it, explained their purport and then briefly told him the essence of that *Siddhanta.* That was enough. Being very intelligent he grasped the fundamentals in no time and went to the conference. Able to compose *slokas* extempore, he recited them with great confidence and then lectured in Tamil so authoritatively that everyone present was surprised at the profundity of his thought and erudition. When Nayana returned from the Conference he said, 'It was not out of my knowledge or capacity that I spoke today. It was all due to Bhagavan's grace. The *Saiva Siddhanta* which I have never read appeared to me as though I had had it in my mind all these years'. Such was his intellectual power."

*(Letters by Suri Nagamma : No- 185)*

---

**Life Subscription (15 years): Rs.500/- Annual Subscription: Rs.50/-** (Cash/M.O./ D.D./Cheque only), favouring **Sri Ramana Kendram, Hyderabad.** Add Rs.15/- for outstation cheques. Outside India **U.S.$125. (Life) U.S. $ 10 (Annual).**

Donations in favour of Sri Ramana Kendram, Hyderabad are exempt (50%) from Income Tax under Section 80G.

Address of Sri Ramanasramam: Tiruvannamalai, Tamilnadu-606 603.
Ph.04175-237200, Office No.: 04175-236624
email: ashram@sriramanamaharshi.org
For Accommodation: email: stay@gururamana.org
Mobile: 09244937292, website: www.sriramanamaharshi.org

Printed and Published by **Sri P. Keshava Reddy** on behalf of **Sri Ramana Kendram** and printed at Reddy Printers, 1-9-809, Adikmet, Hyderabad - 500 044 and published from **Sri Ramana Kendram** at 2-2-1109/A, Batakammakunta, Hyderabad - 500 013, Editor (Telugu) : **Sri S.V. Rajeswar** and Editor (English) **Sri V. Krithivasan**

# శ్రీ రమణ జ్యోతి

మే 2016

ఈ సంచికలో ...

# Sri Ramana Jyothi

May 2016

IN THIS ISSUE ...


| | | | |
|---|---|---|---|
| 1. | సంపాదకీయం | | 2 |
| 2. | కె.యస్. గారి 31వ ప్రవచనం | తాడిమేటి సత్యనారాయణ | 4 |
| 3. | రమణతత్త్వం | జి.వి. రామకృష్ణ మూర్తి | 11 |
| 4. | శ్రీ శంకరాచార్య | పింగళి సూర్యసుందరం | 15 |
| 5. | ఆత్మసాక్షాత్కార సూత్రాలు | దోనెపూడి వెంకయ్య | 18 |
| 6. | వేల్పూరులో అలౌకిక అనుభవం | ఎస్.వి. రాజేశ్వర్ | 22 |
| 7. | శ్రీ భగవాన్ పాద సన్నిధిలో | జి. శ్రీహరిరావు | 25 |
| 8. | గురుభక్తి | పింగళి సూర్యసుందరం | 27 |
| 9. | బాలల కోసం | పామరాజు వెంకట లావణ్య రావు | 29 |
| 10. | రమణకేంద్రం వార్తలు | | 31 |
| 11. | సద్గురు రమణ | కె. యుగంధర్ | 32 |
| 12. | Cooking the mind for offering it to the lord | .... | 33 |
| 13. | Bhagavan Ramana, The poet-1 | Dr. S. Ram Mohan | 44 |
| 14. | Hemalekha, the saintly princess | | 40 |
| 15. | The true meaning of 'I' | V. Krithivasan | 43 |
| 16. | Spoiling the Guru's image | .... | 47 |


శ్రీ రమణజ్యోతి వ్యవస్థాపకులు : కీ॥శే॥ డా॥ కె. సుబ్రహ్మణియన్
(వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీరమణకేంద్రం)


**Editorial Board:** Telugu: **S.V. Rajeswar** (Editor), **P.V. Lavanya Rao, K. Subbalakshmi**
English: **V. Krithivasan** (Editor), **N.S. Ramamohan, Sneha Choudhury**

# సంపాదకీయం

విముక్తుడవదల్చుకున్న వాడు "స్వయంగా విముక్తుడైన దానిని ఆశ్రయించి, భక్తితో వానిని ప్రశ్నించి తన నిజస్వరూప, నిజతత్త్వాన్ని ఉపదేశించగలిగిన సజీవుడైన జ్ఞానిని ఆశ్రయించాలని" మన ప్రాచీన సాహిత్యం నొక్కి చెపుతుంది.

మనకు మన చేరువ కాలంలోనే "తిరుచ్చుళి" లో జన్మించి, 54 సంవత్సరాలు, అరుణాచలం దగ్గర నివసించిన శ్రీరమణ మహర్షి, తన జీవన శైలి ద్వారా, తన బోధనల ద్వారా ఆత్మజ్ఞాన మార్గాన్ని బోధించారు. మహర్షికి సంబంధించిన ఒక విశేషమేమిటంటే, ఆత్మ సంబంధితమైన పుస్తకజ్ఞానమేమి లేదు.

భగవాన్ రమణులు మన అందరిని, మన సహజస్థితిలో వుండమని ఉద్భోద చేసేవారు. అంతరాయం లేని ఆత్మానుభూతినే సహజస్థితి అంటారు.

భగవాన్ తన జీవితకాలంలో మొదటి భాగం అంతా మౌనంగా గడిపారు. కాని ఆయన సమక్షంలో వున్న భక్తులు, ఒక జీవిత కాలమంతా పఠించిన గ్రంథాల నుండి లభించనది, ఆయన మౌనం ద్వారా పొందారు.

మన రుగ్మతలను సరిగ్గా నిర్ధారించి, తగిన వైద్యాన్ని చేయగల సమర్థుడు జ్ఞాని ఒక్కడే. భగవాన్ రమణులు, ఒక పృచ్ఛకునికి ఇచ్చిన సమాధానమిట్లాగే వుంటుంది, "ప్రపంచం బాగానే వున్నది. ఉన్న దోషమంతా మనలోనే వుంది. ఆ దోషానికి మూలమేదో కనుగొని దానిని పెకలించి వేయి"

సాధకుడు ఉపనిషత్తుల బోధల కంటే సజీవుడైన జ్ఞాని బోధనలని ఎదురుచూస్తాడు. అందులోను, ఆ జ్ఞానే తన బోధలను లిఖిత

పూర్వకంగా ఇస్తే మరీ మంచిది. అవి చదువుతున్నప్పుడు కూడా ఏమైనా సందేహాలు కలిగితే ఆ రచయితనే, అంటే జ్ఞానినే అడగవచ్చు.

ఈ జగత్తు వెనుక ఒకే ఒక సత్యముందని జ్ఞానులు బోధిస్తారు. కాని, జగత్తే సత్యమని మనం నమ్ముతాం. ఈ తప్పుడు అభిప్రాయం పోతేనే కాని ఆత్మానుభవం కలుగదు. ఆ అనుభవమయిన తరువాత ఈ నామరూప రహితమై కనబడే జగత్తంతా కేవలం ఆత్మేనని తెలుసు కొంటాము. అది అవిభాజ్యం, అనామకం, అరూపం, అచంచలం, కాలాతీతం. ఆత్మ జగత్తుగా మనకి గోచరించనంతకాలమూ, ఆత్మని సాక్షాత్కరింప చేసుకోలేము (లేక, భగవంతుడే ఆత్మ అని గ్రహింప లేము) ఈ వాస్తవాన్ని తెలిసికోలేనంత వరకూ ఆ వ్యక్తి నాస్తికుడన్న మాటే పరమ సత్యమని ఉందని నమ్మినా సరే!

ఉన్నది నలుబదిలో (11వ సూత్రంలో) మహర్షి ఇట్లా సెలవిచ్చారు. "ఎరిగెడు తన్నెరుంగక నితరము నెరుంగడు అజ్ఞానమే గాని జ్ఞానమగునా? జ్ఞానేతరముల కాధారమైన తన్నెరిగినచో జ్ఞానా జ్ఞానములు నశించును".

నిరంతరంగా, ఏ మార్పు లేకుండా ఉండటమే సత్యానికి గీటు రాయి. ఇంకొక విషయం కూడా వుంది. పరమ సత్యం (లేక సద్వస్తువు) దేశకాలానికి అతీతం, కార్యకారణ విహీనం. అంతేకాక పరమ సత్యం నిరాలంబం (అంటే దేనిపైన ఆధారపడదు).

ఆత్మ సత్యమని, అదే నిత్యమని, దానిని ఎరుగుటకు శ్రీ భగవాన్ బోధించి "నిన్ను నీవు తెలుసుకో" అన్న సాధనకు మించిన దేమియు లేదని మనకు శ్రీ భగవాన్ బోధనల నుంచి తెలుస్తుంది.

*(పైన ఉదహరించిన సూచనలు, శ్రీ పింగళి సూర్యసుందరం గారు రచించిన "మహా యోగ సారము" నుంచి సేకరించ బడినవి)*

# భగవదేచ్ఛ

ఆంగ్ల మూలం: డా॥ కే.యస్. గారి 31వ ప్రవచనం

తెలుగు అనువాదం: తాడిమేటి సత్యనారాయణ

ఒకసారి శ్రీ భగవాన్‌ను ఆశ్రయిస్తే చాలు, అది శాశ్వతమయి పోతుంది. కొంతకాలము ఒకరు శ్రీరమణుని మరచినా ఆయన వదలరు. సదా జ్ఞాపకం చేస్తూంటారు. ఈ లోకం లోని ఆనందాన్ని నీ కందిస్తున్నానని జ్ఞాపకం చేస్తూంటారు. ఒక తడవ భగవాన్ ఒడిలో చేరితే ఎవ్వరూ తప్పించుకోలేరని అంటారు శ్రీ భగవాన్. అది పులి నోట్లో పడినట్లే. అంతటి అభయప్రదాత శ్రీరమణులు. గురుసన్నిధిని చేరితే నీ రక్షణ కొరకు సదా నీ వెంట వుంటారు.

ఉపవాసం మంచిదే. కొందరు భక్తులు పచ్చి మంచి నీళ్లయినా ముట్టరు ఉపవాసం రోజు. ఉపవాసం చేయని వారికి దాని అద్భుతం తెలియదు. ఏకాదశినాడు ఉపవాసం. ద్వాదశి నాడు త్వరగా భోజనం చేసి, అటుపై ఇంటికి వచ్చే అతిథులను ఎంతో గౌరవిస్తారు. ఉపవాసం కడుపుకి కొంత విశ్రాంతి నిస్తుంది. తద్వారా మనస్సుకి కూడా కొంత విశ్రాంతి లభిస్తుంది. ఏకాదశి ఉపవాసం యొక్క ముఖ్యోద్దేశ్యం ఆనాడంతా భగవచ్చింతనలో గడపటమే. భగవంతునికి అతి సమీపంలో ఉండటమే ఉపవాసం. ఏం భుజించామన్నది ముఖ్యం కాదు, ఆనాడు భగవంతుని స్మరణలో గడపటమే ముఖ్యం. అట్లాగే ఉపదేశమిచ్చిన గురువుకి సమీపంలో ఉండటం ఉపదేశం. గురువు ఒక మంత్రాన్ని, ఏది మంచిదో ఆ మంత్రాన్ని ఉపదేశిస్తారు. అందరికీ ఒకే మంత్రమని కాదు. అట్లాగే ఉపనిషత్తులు. నిషత్ అంటే ఆసీనులై యుండటమని భావం. గురువు తన అనుభవాలను శిష్యునికి అందిస్తాడు. గురు శిష్యుల మధ్య జరిగిన ఆధ్యాత్మిక సంభాషణతో ఉపనిషత్తులయి

నాయి. పై మూడు పదాలలో అంటే ఉపవాసం, ఉపదేశం, ఉపనిషత్తు లలో 'ఉప' పదమున్నది. అంటే అతి సమీపమని అర్థం. ఉపవాస మున్న దినము స్వల్పాహారంతో బాటు, మనస్సును ఈ లోక వ్యవహా రాల నుండి భగవంతుని వైపు త్రిప్పడమే. ఇది ప్రతి మతంలో ఉన్నటు వంటి ఆచారం. ఇస్లాము మతస్థులు సంవత్సరంలో ఒక నెల ఉపవా సాన్ని పాటిస్తారు. అదే రంజాన్ ఉపవాస మాసము. భోజనం లేనివారు ఎట్లాగ జీవిస్తారో, ఆకలి అంటే ఏమిటో తెలుసుకోటానికి ఈ ఉపవాస మాసము. ఉపవాసం ముగించే ముందు కొందరికి భోజనం పెట్టాలని అంటారు. బీదలపై కరుణ చూపించాలని భావం. కాని కొందరు ఇది చేయలేకపోతారు. కనుక చివరి రోజున ఇస్లామ్ మతస్థులందరూ బీదలకు అన్నదానం చేస్తారు. దాని భావం మనకున్న దానిలో కొంత భాగాన్ని లేనివారితో పంచుకోవాలని. ముఖ్యంగా భగవంతుని స్మరిం చాలి. అట్లాగ చేయటం వలన మనస్సుకి, శరీరానికి మంచిది. మనస్సునుభగవంతునిపై తీవ్రంగా లగ్నం చేయటానికి దోహద పడుతుంది. కారణం? మనం అనారోగ్యంతో బాధపడుతున్నప్పుడు కదల్లేని స్థితిలో ఉంటాము. శరీరం శక్తిలేనిదయిపోతుంది. అప్పుడు ఎంతమంది ఉన్నా, నీవు మాత్రం ఒంటరివాడవై పోతావు ఎవ్వరూ నీ దగ్గరకొచ్చి "నీకు బాగవుతుంది లేచి కదలు" అని చెప్పరు. చెప్పే వాళ్లుండరు. కాని ఈ సమయంలో నీ నిస్సహాయతను నీవు గుర్తిస్తావు. నీవు అనారోగ్యంతో పడివున్నప్పుడే నీ గురించి, ఈ లోకం గురించి ఆలోచించడానికి అవకాశముంటుంది. నీకే ఎందుకు ఇలా జరగాలని ఆశ్చర్యపోతావు. ప్రతి ఒక్కరికీ జరుగుతుందని నీవు అప్పుడే గ్రహిస్తావు. మరొక విషయం. దీని వెనుక ఒక మహాశక్తి ఉందని కూడా గుర్తిస్తావు.

ఈ విధంగా ప్రతి వ్యక్తికి అప్పుడప్పుడు అంతర్ముఖమయ్యే అవ కాశం కల్గుతుంది. ఏదో అనారోగ్యంతో మంచం పట్టడం వంటి

పరిస్థితులలోనే మనలను మనం పరీక్షించుకోగలము. ఇతర సమయాల్లో లోక వ్యవహారంలో మునిగి మనలను మనం మరచి పోతాము. లేవలేని పరిస్థితుల్లో, ఎన్నో నిజాలను గుర్తించగల్గుతాము. ప్రపంచం అంటే ఏమిటో ఇంకా బాగా అర్థం చేసుకొంటాము. అసలు ఈ రోగాలు, ఈ అవస్థలు ఎందుకు కలగాలి? అనే ప్రశ్నలు తలెత్తు తాయి. కాని వాటికి సమాధానం దొరకదు.

సమస్యల పరిస్కారాలకు జ్యోతిష్కులను సంప్రదిస్తాము. వారే మంటారు? ఈ రంగు రాయితో చేసిన ఉంగరం ధరించు, ఆ రంగు రాయితో చేసిన ఉంగరం ధరించు. అంతా బాగుంటుంది అని అంటారు. వారు చెప్పింది అనుసరిస్తే మంచి జరగవచ్చు లేదా జరగక పోవచ్చును. జరగకపోతే జ్యోతిశ్శాస్త్రాన్ని, జ్యోతిష్కుని ప్రశ్నిస్తాము. వారిపై అపనమ్మకం కల్గుతుంది కూడా. ఇది మానవ నైజం. క్లిష్టమైన పరిస్థితుల్లో, వాటిని అధిగమించడానికి ఎవరు ఏం చేయమన్నా వెంటనే చేస్తాము. ప్రయోగాలు చేయడానికి సిద్ధపడతాము కూడా.

ఇక్కడ ఒక విచిత్రమేమంటే, మన కష్టాలను మనం ఎలాగో భరిస్తాము. కాని మన పిల్లలు కష్టపడుతున్నారంటే మాత్రం భరించ లేము. ఎంతటి నిబ్బరంగల మనిషైనా పిల్లల కష్టాలను చూసి క్రుంగి పోతాడు. వారి సుఖసంతోషాలకై ఎంతయినా చేస్తాడు. శాంతి పూజలు, హోమాలు అని ఎన్నిటినో చాలా శ్రద్ధగా చేస్తాడు. కాని ఇది భగవంతుని సంకల్పమని మనం ఎందుకు స్వీకరించడం లేదు? భగవానునికి ఎందుకు వదిలివేసి శరణొందడం లేదు. సమస్తం ఆయన ఇచ్ఛ వలనే జరుగుతోందనే నమ్మకంతో అంతా ఆయనకే వదిలేయవచ్చును గదా! కాని అట్లాగ చేయటం లేదు. శాంతి పూజలు, హోమాలు వగైరాలు చేయవలసి వస్తే మాత్రం ఎంతో శ్రద్ధగా చేస్తాము. కారణం నమ్మకం. పిల్లలు బాగుండాలనీ, వారి కష్టాలు తీరాలనే బలమైన కోరికయే.

వారు అనుకొన్నవి చివరకు జరుగక పోవచ్చు. కాని ఒకటి మాత్రం నిజం. అట్టి కార్యక్రమాలు ఎంతో శ్రద్ధగా చేస్తాము. మంత్రాలను ఎంతో శ్రద్ధగా వింటాము. ఆహ్వానాన్నందుకొని వచ్చిన అతిథులందరికీ భోజనం పెట్టే గౌరవిస్తాము. కాని చిత్రమేమంటే సమస్యలు తీరినా తీరక పోయినా, ఆ కార్యక్రమం నాడు పూజ హోమాదుల వలన శాంతి కల్గుతుంది. వచ్చిన వారందరూ శాంతిని అనుభవిస్తారు. అందరిలో కొంత మార్పు ఏర్పడుతుంది. కనుక ఇట్టి కార్యక్రమాలు మంచివే. వీటివల్ల సమస్యలనెదుర్కొనే ధైర్యం, శక్తి కల్గుతాయి. చివరకు, జీవితంలో ఇవన్నీ తప్పవు, వీటిని మనం స్వీకరించవలసినదే అనే నమ్మకం కూడా ఏర్పడుతుంది. శాంతితో బాటు, అంతా భగవదేచ్ఛయే, దానిని శిరసావహించాలని నేర్చుకొంటాము. మన బంధుమిత్రు లందరూ ఈ మన మార్పును, మారిన మన వైఖరిని గుర్తించి వారూ స్వీకరిస్తారు.

భగవాన్ శ్రీరమణ అస్వస్థతకు గురైయ్యారు. భక్తులు కొందరు ''మృత్యుంజయ జపం'' చేయమా? అని అంటే అట్లాగే చేయండి అన్నారు శ్రీ భగవాన్. ''చేస్తే మంచి జరుగుతుందా? మీరు కోలుకొంటారు కదా?'' అని అడిగారు. మీరందరూ ఆ జపంలో పాల్గొని, శ్రద్ధగా చేస్తే మీ అందరికీ మనశ్శాంతి కల్గుతుందన్నారు శ్రీ భగవాన్. ఇంతకీ భగవాన్ మాటల్లోని భావమేమంటే, ''మీరు జపం చేసినందు వలనే నేను జీవిస్తాను అని భావించవద్దు. కాలం ఆసన్నమయినపుడు ఈ తనువు పోవలసిందే. ఈ పూజలో మీరు పాల్గొనుటవలన, శరీరం పోయిన తర్వాత, మీరు దానిని భరించే శక్తి, ఓర్పు కల్గుతుంది నిశ్చయ ముగా'' అని వారన్న మాటలోని భావం.

14 ఏప్రిల్, 1950 సాయంకాలం 8.47 గంటలకు జరిగిందిదే. ఏప్రిల్ 7,8 తారీఖుల్లో భక్తులందరూ తీవ్రమైన బాధకు గురైయ్యారు.

వారి ఆక్రందనలు, ఏడుపులు వినలేకపోయారు. వారి హృదయాలు బ్రద్దలయ్యాయి. కాని వారి నిర్యాణం నాడు మాత్రం ఆక్రందనలు, ఏడుపులు లేవు. ఒకలాంటి నిశ్శబ్దత, నిశ్చలత్వం అక్కడ నెలకొంది. సాయంకాలం 8.47 గం॥ ముందే భక్తులందరూ అక్షరమణమాలను ఏకకంఠంతో పారాయణం చేయడం ప్రారంభించారు. భగవాన్ తన దగ్గరలోనున్న భక్తులు కొందరిని తనను సరిగ్గా నిటారుగా కూర్చో బెట్ట మన్నారు. సుఖాసనం స్థితిలో కూర్చోబెట్టారు. వెంటనే పారాయణ చేయడం ప్రారంభించారు భక్తులు. భగవాన్ నేత్రాల నుండి ఆనంద భాష్పాలు జలజలా రాలుతున్నాయి. సమయం సరిగ్గా 8.47 గం, వారు మహానిర్యాణం చెందారు. అరుణాచలునిలో ఐక్యమైపోయారు. వేరెవరయినా మరణించేటప్పుడు ఆ వ్యక్తి శ్వాస తీసుకోడానికి కష్ట పడతాడు, అతని శరీరం వణుకుతుంది. వెంటనే అతను మరణిస్తాడు అని అక్కడున్న వైద్యులన్నారు. కాని 8 గం. 47 నిమిషాలకు భగవాన్‌లో శ్వాస లేదు. అంటే స్పృహలో ఉంటూ శ్వాస వదిలారన్న మాట. ఆ క్షణం, ఒక నిశ్చలత వ్యాపించిందక్కడ. మౌనంలోనే బోధించారు. దక్షిణామూర్తి స్వరూపులయిన రమణులు. ఆ క్షణం అందరినీ మౌనంలో ఆవరింపజేశారు. అప్పుడు అక్కడే ఉన్న విశ్వనాథస్వామి ఈ విధంగా వివరించారు. శాంతి అంతా వ్యాపించింది. ఇదివరకెన్నడూ అట్టి శాంతిని అనుభవించలేదు. భగవాన్ మీరింకా కొన్నాళ్లు మా మధ్యలో ఉండాలని కోరినపుడు, "నేను ఎక్కడికి పోతున్నాను. ఇక్కడే ఉంటాను" అని బదులిచ్చారట. కాదు పూచి యిచ్చారు. పోయింది వారి శరీరం మాత్రమే. రమణాశ్రమంలో ఉన్నా, బయట మరెక్కడో ఉన్నా, భగవానుని స్మరిస్తే చాలు అక్కడే వారున్నట్లు గ్రహించగల్గుతాం. భగవాన్ అన్నారు, భగవంతుని చిత్తశుద్ధితో స్మరిస్తే చాలు, వివిధ రీతు లలో ఆయన దర్శనమిస్తారు. అనంతమయిన శాంతినిస్తారు. కనుక

సత్సంగాలలో లభించే శాంతి మరెక్కడా లభించదని భగవాన్ తరచు చెప్తూండేవారు. ఏదో పుణ్యం చేసుకొంటేనే తప్ప సత్సంగాలలో పాల్గొనే అవకాశం, అదృష్టం లభించదు. భక్తులు కూడినపుడు అక్కడి వాతావరణం అంతా శాంతిమయమవుతుంది.

శ్రద్ధతో పై తెల్పిన విధానాన్ని అవలంబిస్తే శాంతి లభిస్తుంది. సమస్యలు ఎప్పుడూ ఉంటాయి. అయితే వాటిని ఎదుర్కొనే శక్తి లభిస్తుంది. సమస్యలు కూడా జీవితంలో సహజమనే భావం మనలో దృఢంగా నాటుకొంటుంది. జీవిత సమస్యలకి సులభమైన పరిష్కారాలు లేవు. జీవితం పలు ప్రశ్నలమయం. వాటికి సులభమయిన సమాధానాలు కావాలనుకొంటే నిరాశకు గురికాక తప్పదు. జీవితంలో ఒక విధానం ఉందని అంగీకరిస్తే, అంటే అనైతిక విలువలు లేవు, ఎక్కడ చూసినా గందరగోళ పరిస్థితులు అనే వీటి అన్నిటి యందు ఒక విధానం, క్రమం ఉందనిపిస్తుంది. ఎంతటి అయోమయ పరిస్థితుల్లో కూడా ఒక విధానం ఉందని తెలుస్తోంది.

తెల్లవారగానే సూర్యుడుదయిస్తాడు. సూర్యుడు దేనికీ ఫిర్యాదు చేయడు. సమస్త జీవరాశులపై తన కిరణాలను ప్రసరిస్తాడు. దేశంలో వర్షాలు కురుస్తాయి. ప్రజలు మంచి వారా, దుర్మార్గులా అని ఆలోచన వర్షానికి లేదు. మంచి ఏదో, చెడు ఏదో అనే మన అభిప్రాయ దృష్టితోనే ఇతరులను కూడా మంచి, చెడు అని రెండు వర్గాలుగా చూస్తాము. ఈ విశ్వంలో అందరూ ఉన్నారు. అందరికీ చోటుంది. మనుష్యులకే కాదు, సకల జీవరాశులకి కూడా చోటుంది. సృష్టికర్తకి వీటినన్నిటినీ పోషిస్తాడు. ఆయనకి హెచ్చుతగ్గులు, తారతమ్యాలు లేవు. అందరూ, అన్నీ సమానమే ఆయన దృష్టిలో పరిమితమైన మనస్సును దాటి చూసినట్లయితే, ప్రతీదానికీ ఒక స్థానం, ప్రతీది ఒక స్థానంలో వుంటుందని అంగీకరిస్తాము. అయితే ధర్మం ఒకటి ఉందని మనకి తెలిస్తే, మన

శక్తి మేరకు ఆ ధర్మాన్ని అనుష్టిస్తాము. అట్టి అనుష్టానంలో దేని గురించి ఫిర్యాదు చేయము. జయాపజయాలను మనస్ఫూర్తిగా స్వీకరిస్తాము. అట్లాగ స్వీకరించడానికి కూడా అనుగ్రహమే కారణం. మనకు అర్హత లేక పోయినా అనుగ్రహం లభిస్తుంది. అంతేగాని ఈశ్వరుని అనుగ్రహం కొరకు యాచించలేము. కనుక లభించిన దానితో తృప్తి చెందాలి. మనకి ఏది మంచిదో ఆయనకు ఎరుకయే. మనలను నడిపించే వాడతడే. సమస్తం ఆయన కృప అని స్వీకరించాలి. ఏది ఎట్లాగ జరగాలో అట్లాగే జరిగి తీరుతుంది. మన భారాన్నంతా ఆయన మీద మోపాలి. అంతే.

అరుణాచల శివ! అరుణాచల శివ! అరుణాచల శివ! *(సశేషం)*

రచయిత హైదరాబాదు రమణకేంద్రంలో సీనియర్ భక్తులు

## రచనలకు ఆహ్వానం

శ్రీ రమణజ్యోతిలో ప్రచురణార్థం రచనలను ఆహ్వానిస్తున్నాం. రచనలు వ్యవహారిక భాషలో ఉండాలి. భగవాన్ శ్రీరమణ మహర్షికి సంబంధించిన గద్య/పద్య/గేయ రూపాలలో 2 లేక 3 ఏ4 పేజీలకు పరిమితమైన స్వీయ రచనలుగా ఉండాలి. రచనలకు ఎట్టి పారితోషికము లభించదు. ప్రచురణకు అంగీకరింపబడని రచనలను తిరిగి పొందగోరువారు తగినంత పోస్టేజి (స్టాంపులు) అంటించబడి తమ అడ్రసు వ్రాయబడిన కవరును జత చేయాలి. రచయితలు తమ విద్యార్హతలు, వయస్సు, అడ్రసు, రచనా వ్యాసంగంలో తమ అనుభవం, తదితర వివరాలను క్లుప్తంగా తెలియపరచాలి.

# రమణతత్త్వం

(గత సంచిక తరువాయి) జి.వి. రామకృష్ణ మూర్తి

జగత్తునంతా జగదీశ్వరభావంతో దర్శించగలగడమే నిజమైన పూజ. మొదట షోడశ ఉపచారాలతో ఆ స్వామిని సేవించి ఆ పైన వాక్కును జపంతో పునీతం చేసి ఆ తరువాత మనసును ధ్యానము నందు నిలిపి, భావనను నిర్మలమైన భావాతీత స్థితిని చేర్చడమే ఆ నిజమైన పూజా విధాన క్రమం. ఈ సాధన మానవునికి ప్రతి వస్తువుతో అంతర్భూతంగా ఉన్న దివ్యత్వాన్ని చూడగలిగే దివ్యదృష్టిని ప్రసాదిస్తుంది.

''స భూమిం విశ్వతో వృత్వా అత్యతిష్ఠ ద్దశాంగులమ్''

పరమాత్ముడు బ్రహ్మాండమంతా వ్యాపించి ఆపై మరొక పది అంగుళాలు విస్తరించి ఉన్నాడని పురుషసూక్తం తెలియచేస్తోంది. అపరిమితమైన ఆ విశ్వవ్యాపక తత్త్వాన్ని అర్థం చేసుకోవడం కష్టం కనుక ఒక మూర్తిలో ఆ పరమాత్మను దర్శించి, నామంతో ఆ భావనను ధృఢపరచి, ధ్యానంలో ఆ పరమాత్మతత్త్వాన్ని ఆవాహన చేసుకోవాలి. ఆ పరమాత్మలో నీవు భాగస్వామినేనని, నీవూ, ఆ ఆత్మతత్త్వం వేరుకాదని గ్రహించాలి.

''భేద భావనాత్ సోహమిత్యసౌ భావనాభిదా పావనీమతా''

''నేను'' అనే అహంకారం భగవంతుని నీకు మధ్య ఒక అడ్డుగోడగా ఉంది. అతడు వేరు నేను వేరు అనే భేద జ్ఞానము కంటే అతడే నేను అన్న అభేద జ్ఞానము పావనమైనది.

''అనన్యాశ్చింత యంతో మాం యేజనాః పర్యుపాసతే

తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహమ్''- భగవద్గీత

''అనన్యచింతనం'' అంటే భగవంతుడు నాకు అన్యుడు కాదు

అన్న భావన. నేను భగవంతుడు ఒకటేనన్న అద్వైత భావన కలుగటం అంత సులభం కాదు. కాని, ఎవరికైతే ఆ భావన కలుగుతుందో అట్టివారి యోగక్షేమాలను ఆ పరమాత్ముడే చూసుకుంటాడు.

''ద్వితీయాత్ భయం భవతి'' అంటుంది వేదాంతం. పరమాత్మ కాకుండా వేరొక వస్తు భావన సాధకునికి భయం కలుగజేస్తుంది. మరి అలాంటి అద్వైత భావనాస్థితికి చేరుకోవాలంటే ఏం చెయ్యాలి.

రమణాశ్రమంలో భగవాన్ రమణులు ఒక చిన్న ఉడుత పిల్లను సంరంక్షించాలని తన మంచం పక్కనే గోడకు రంధ్రం చేసి ఆ ఉడుత పిల్లను అక్కడ పెట్టారు. ఆ ఉడుత మాటిమాటికీ బయటకు వస్తుండేది. అది బయటకు వచ్చినప్పుడల్లా రమణులు దానిని గూటిలోకి నెడుతుండేవారు. ఆ ప్రహసనాన్ని చూసిన భక్తుడు భగవాన్‌ను ఆ చర్యలోని అంతరార్థమేమిటని ప్రశ్నించారు. బయటకు వస్తే కుక్కలు, పాములు తినివేస్తాయన్న సత్యాన్ని మరచి, ఈ ఉడుత పిల్ల మాటిమాటికి బయటకు వచ్చే ప్రయత్నం చేస్తోంది. దానిని రక్షించ టానికే బయటకు వచ్చినప్పుడల్లా లోపలికి నెడుతున్నాను. అలానే జీవుడు కూడా తాను పరమాత్మ స్వరూపుడినన్న విషయాన్ని విస్మరించి, ''నేను'' అనే అహంకారభావంతో మాటిమాటికి తన ప్రతిభను చాటుకునే ప్రయత్నం చేస్తాడు. ఆ ''నేను'' బయటకు వచ్చినప్పుడల్లా లోపలికి నెడుతూ పవిత్రమైన అద్వైత భావనను అనుభవం లోకి తెచ్చు కోవాలి అంటూ సాధనాక్రమాన్ని వివరించారు రమణులు.

ఆ ''నేను'' అనేది పోవాలంటే నాది అనే భావనను త్యజించాలి. ''నేనెవరు'' అని ప్రశ్నించుకోవడం ఎంత అవసరమో ''నావికావు'' ''నాదేమి లేదు'' అని తెలుసుకోవడం కూడా అంతే అవసరం. జీవుడిని ఈ ''నేను'' అనే అహంకారం భావనలో బంధించేది మనసు ''మనసేవ కారణమితి మోక్షబంధనాత్'' బంధనానికి, మోక్షానికి కారణభూతమైన

ఆ మనసును మన స్వాధీనంలో ఉంచుకొనే రాజయోగ ప్రక్రియ వివరిస్తున్నారు భగవాన్ రమణులు.

వాయురోధనా ల్లీయతే మనః జాల పక్షివత్ ద్రోధ సాధనం

వలలో చిక్కిన పక్షి కదలక ఉన్న విధంగా వాయురోధనం చేత మనో నిగ్రహము ఏర్పడుతుంది. చంచలమైన మనసుని స్వాధీనంలోకి తెచ్చుకొనుటకు నీ శ్వాసను గమనించటం చక్కని సాధనము.

ప్రాణము, మనస్సు మనలోని ఆత్మశక్తి యొక్క రెండు రూపాలు. ప్రాణములు క్రియాశక్తిని, మనసు చిత్‌శక్తిని కలిగి వుంటాయి. ఒకే సూర్యశక్తి చంద్రుని ద్వారా ప్రసరించినపుడు రూపుమారి వెన్నెలగా బహిర్గతమైనట్టు ఆత్మశక్తి ఒకసారి బుద్ధిగా, ఒకసారి మనసుగా మరొక సారి ప్రాణముగా ప్రదీప్తమౌతున్నది. ఒక శక్తి వీనికి మూలం అగుట వలన ఈ రెండింటికీ ఒక అవినాభావ సంబంధముంది. అందుకే ప్రాణాయామం ద్వారా ప్రాణశక్తులను క్రమబద్ధీకరించగలిగితే మనస్సు చక్కగా నిగ్రహింపబడుతుంది. నిమిషానికి 72 సార్లు గాలి పీల్చే కుక్క, గుర్రంలాంటి జంతువులు 12 సం॥ ఆయు ప్రమాణం కలిగి వుంటే, నిమిషానికి 2 నుండి 3 సార్లు గాలి పీల్చే తాబేలు లాంటి జంతువులు 200 సం॥లు జీవించగలుగుతాయి. శ్వాస జీవన విధానాన్ని ఎంతగా ప్రభావితం చేస్తుందో చెప్పటానికి ఈ ఒక్క ఉదాహరణ చాలు. ప్రకృతి లోని చైతన్యాన్ని వాయువు అనే మాధ్యమం ద్వారా మనం గ్రహిస్తున్నాం.

724 ట్రిలియన్ కణములలో నిర్మితమైన ఈ దేహంలో ప్రతి కణము కొన్ని వేల జ్ఞాపకములని నిక్షిప్తం చేసుకుంటుంది. జీవుని మనస్సు ఆ జ్ఞాపకాల దొంతరల గతంలోనో, లేదా ఊహల విహారాలలోనో సంచరిస్తూంటుంది తప్పితే వర్తమానంలో ఉండదు. కాంతి వేగంకంటే మించిన వేగంలో భ్రమించే మనస్సును వర్తమా నంలో ఉంచగలిగితే మనస్సు లయమవుతుంది. ఒక పక్షి వలలో

చిక్కుకుని బందీ అయినట్టు మనస్సు నిగ్రహాన్ని పొందుతుంది.

"నాసాగ్రే వర మౌక్తికం కరత వేణుం కరే కంకణం సర్వాంగే హరి చందనంచ కలయం....." అంటూ శ్రీకృష్ణుని దివ్యమంగళ విగ్రహ వర్ణనలో "నాసాగ్రే వరమౌక్తికం" అన్న పదం ఈ యోగ రహస్యాన్ని వివరిస్తుంది. వర, నవర, పూసన శబ్దాలు యోగశాస్త్రంలో తెలియచేయ బడ్డాయి. శ్వాస మీద ధ్యాసను ఉంచే ప్రక్రియను వివరిస్తాయి. అందుకే ఆ సాధన ద్వారా "సర్వాంగే హరి" శరీర అవయవాలన్నింటినీ లోని వాసనా దోషములు హరింపబడి "చందనంచకలయం" అద్భుత సుగంధం నిన్ను ఆవరించుకుంటుంది. కనుక ప్రాణాయామ సాధన ద్వారా మనసు వర్తమానంలో ఉంచి మనో నిగ్రహమును పొందమని వివరిస్తున్నారు భగవాన్ రమణులు.

"లయ వినాశనే ఉభయ రోదనే లయగతం పునః భవతినోమృతం"

లయ, వినాశనములు రెండు మనసును నిగ్రహించే రెండు విధానాలు అయినా లయము చెందిన మనస్సు మరల ప్రకటితమవు తుంది. కాని, వినాశనమైన మనసు తిరిగి కనిపించదు.

"మనస్సును లయం చేయడం తాత్కాలిక సాధనమైతే మనో వినాశనమే సరియైన సాధనా స్థితి. ఒక విత్తనాన్ని నాశనం చెయ్యాలంటే ఏం చెయ్యాలి. ముక్కలు చేశో, పొడి చేశో విత్తనం యొక్క అస్థిత్వాన్ని నాశనం చెయ్యలేము. దానిని నేలలో నాటినపుడు మాత్రమే దానిలోని నిద్రాణమైన శక్తి వృక్షం రూపంలో బహిర్గతమై విత్తనం తన అస్థిత్వాన్ని కోల్పోతుంది. అలానే మనసులో నిద్రాణమై ఉన్న ఆ ఘన పరబ్రహ్మ సచ్చిదానందాన్ని బయటకు తెస్తే మనసు నశిస్తుంది. దానిని ఎలా బయటకు తేవాలి. *(సశేషం)*

**రచయిత వృత్తి: సైంటిఫిక్ ఆఫీసర్, ప్రవృత్తి: రామకృష్ణగా ఆధ్యాత్మిక వేత్త, టి.వి.లో ఆధ్యాత్మిక ఉపన్యాసకులు.**

# రాజశేఖర భూపాలుడు శంకరుని సందర్శించటం

ఆంగ్ల మూలం: మాడుగుల ఇందుశేఖర శాస్త్రి

(గత సంచిక తరువాయి) తెలుగు అనువాదం: పింగళి సూర్యసుందరం

ఆచార్యుని బాల్యజీవితం ప్రసిద్ధం. శంకరుడు గురుకులంలో ఉన్న మూడేళ్ళూ, వృద్ధురాలవుతున్న తల్లి ఒంటరిగానే కాలం గడిపేది. ఆమెకి తోడూ, ఆసరా అవసరమైనాయి. ఈ రెంటినీ శంకరుడు సంతోషంతో సమకూర్చాడు. "మాతృదేవోభవ" అన్న ఉపనిషద్వాక్యాన్ని అతను నేర్చుకొన్నాడు. తల్లిని ప్రేమానురాగాలతో చూచుకొనేవాడు.

అతని దినచర్య నియమబద్ధమైంది. తల్లి అభీష్టాలని తీర్చేవాడు. వేదాధ్యయనం చేసి రెండు పూటలా క్రతువు నిర్వహించి ఇతర విధులను పాటించేవాడు. అతనిని చూచినా, అతని మాటలు విన్నా గ్రామస్థులు పులకరించి పోయేవారు. వారందరి పట్లా సౌమ్యంగా ఉండే వాడు. నలుదెసలా ప్రాకుతున్న యశస్సు వలన ఎందరో అతని దర్శనార్థం వచ్చేవారు. అతని చూపే ఆదరాన్ని చాటేది. పరిసరాలలో ఉన్న పండితులతో గోష్ఠి జరిపే సమయాలలో, అతనిలో ఏ మాత్రమూ గర్వం కనిపించేది కాదు.

కొడుకు తిరిగి వచ్చిన తర్వాత తల్లి ఆధ్యాత్మిక చింతనలో, వ్యాపకాలలో పడింది. తరచూ ఉపవాసాలుండేది, స్నానాలాడేది, గంటల తరబడి పూజలు చేసేది. ఒక మండు వేసవినాడు స్నానానికై నదివైపు బయలుదేరింది. అప్పటివరకూ ఉపవాసం చేసిన కారణంగా నదివరకూ నడిచే ఓపిక లేకపోయిందామెకు. మార్గమధ్యంలోనే నీరసంతో తూలిపడిపోయింది. ఎంతసేపటికీ ఇంటికి తిరిగిరానందున ఆందోళితుడై తల్లిని వెతుక్కుంటూ పయనమయాడు తనయుడు. మండుటెండలో పడి ఉన్న తల్లిని చూచి చింతించాడు. ఇంటికి ఆమెను ఎత్తుకు వచ్చి ఆమెకు చల్లని నీళ్లతో, పళ్లతో సేదతీర్చాడు. కొంతసేపటికి

అతని సేవలవల్ల తెప్పరిల్లిన తల్లి కుమారుని వంక కృతజ్ఞతతో, వాత్స ల్యంతో చూచింది.

ఆ సంఘటన ఆచార్యుని ఎంతో వ్యాకులపరిచింది. తన తల్లిపై కరుణ చూపమంటూ ఆ నదీమతల్లిని మనసారా ప్రార్థించాడు. మాతృ భక్తితో ఆయన చేసిన ప్రార్థనను మెచ్చింది ఆ నదీమతల్లి. ఆ మర్నాడు నది తమ సమీపానికే రావటం చూచి గ్రామస్థులు ఆశ్చర్యపోయారు. వారి పొలాలకు, తోటలకు నీటి సదుపాయమింకా ఎక్కువైంది. తమకి ఉపకారం చేసినది ఆచార్యుడని తెలిసి, ఆయనకు కృతజ్ఞత చెప్పుకొన్నారు. వర్షాకాలం వచ్చిన తరువాత బయటపడిన సమస్యను ఆ బాలుడు తన ఉత్సాహంలో ఊహించలేదు. ఆ లోయలో ఉన్న కృష్ణాలయము మునిగిపోయే ప్రమాదమేర్పడింది. దీనిని తక్షణమే సరిచేశాడాయన. విగ్రహాన్ని మరికొంత ఎత్తైన స్థలంపై ప్రతిష్ఠించాడు. ఈనాటికీ కాలడికి వెళ్లే అసంఖ్యాక తీర్థప్రజలను ఆ ఆలయం ఆకర్షిస్తూనే ఉంటుంది.

రాజశేఖర భూపాలుడు స్వయంగా గొప్ప పండితుడు. ఆచార్యుని కీర్తి విని తన ఆస్థానానికి సమావేశార్థమై ఆహ్వానింప నిర్ణయించాడు. అనేక కానుకలతో ఒక దూతను ఆ బాల విద్వాంసుని వద్దకు పంపాడు. ఆ దూత బాలునితో సగౌరవంగా "కేరళ ప్రభువులు తమ పట్ల తమ గౌరవ సూచకంగా ఈ కానుకలను తమకు అర్పించమంటూ నన్ను పంపారు. ఆ ప్రభువు రణరంగంలో చూపే ధైర్యసాహసాలకు ఎట్లా ప్రసిద్ధుడో, పాండిత్యంలో కూడా అంత ప్రవీణుడే. ధర్మవర్తన విషయంలో సలహాలనిచ్చే పండితులు ఎందరో ఆయన కొలువులో ఉన్నారు. వారి వంశోత్తముడాయన. రాజస్థానానికి తాము సాధ్యమైనంత త్వరలో విచ్చేయాలని ప్రభువుల అభీష్టం. తమర్ని తీసుకొని వెళ్ళటానికి ఏనుగు అంబారీని కూడా తీసుకు వచ్చాను. తమ ప్రత్యుత్తరాన్ని అర్థిస్తున్నాను" అని పలికి మర్యాదగా ఊరుకున్నాడు.

ఈ పలుకులకు ఆచార్యుడిట్లా బదులు చెప్పారు. ''మీ శ్రమకూ, నన్ను తలచుకొన్న రాజుకూ కృతజ్ఞత. వారికి నా అభివాదములు తెల్పి, నేను రాజాస్థానమునకు రాజాలనందుకు నా క్షమాపణలను వారికి తెలియజేయండి. నేను కొన్ని విధులను నిర్వహించవలసిన బ్రహ్మ చారిని, నిత్యాగ్నిహోత్రిని. నేను వేదాధ్యయనము చేసుకోవలసిన వాడిని. ఏనుగు అంబారీలపై సవారీ, రాజమందిరాలలో నివాసమూ నా ప్రస్తుత స్థితికి అవసరము కావు. అంతేకాదు, నాకెంతో ప్రీతిపాత్ర మయిన నా తల్లిని విడువలేను. ప్రభువుల అభీష్టాన్ని తీర్చలేనందుకు చింతిస్తున్నాను.

ఆచార్యుని మనస్సును గ్రహించాడా రాజు. కాని ఎట్లాగైనా ఆ బ్రహ్మచారిని కలిసికోవాలన్న కోర్కెతో తానే స్వయంగా కాలడి వచ్చాడు. తన రాచరికాన్ని ప్రక్కకు పెట్టి ఆ ఆచార్యునికి సాగిలపడి మ్రొక్కాడు వెంటనే. ఆత్మ సాక్షాత్కారం తప్ప వేరే చింతనా, ఆపేక్షాలేనివారు ఎంతటి చక్రవర్తి కన్నా అధికులే. ఆచార్యుడు తన శక్తి మేరకు రాజుని సత్కరించి వచ్చిన పనేమిటో కనుగొన్నారు.

బంగారము, వజ్రవైఢూర్యాలు ఆదిగాగల విలువైన కానుకలను ఆచార్యుని కర్పించి, తాను రచించిన మూడు నాటకాలను వినమని కోరాడు ప్రభువు. వాటిని శ్రద్ధగా విని వాటి సారస్వత లక్షణాలను ఎంతగానో మెచ్చుకొన్నాడు ఆచార్యుడు. రాజు తిరిగి వెళ్లబోతూండగా, ఆచార్యుడు ఆ కానుకలను చూపుతూ ''రాజోత్తమా, మీరు తెచ్చిన ఈ కానుకలకు ఎంతగానో కృతజ్ఞుణ్ణి. కాని యాచకునిగా జీవిస్తున్న నాకు వీటి అవసరం లేదు. గ్రామంలోని పేదవారికి వీటిని పంచి పెట్టండి'' అన్నారు. స్వయంగా చూచి ఉండకపోతే, అంతటి మమతాదూరులుండ గలరని చక్రవర్తి నమ్మేవాడు కాడు! *(సశేషం)*

- రచయిత: హైదరాబాదు రమణకేంద్రంలో సీనియర్ భక్తులు, అనువాద రచయితగా సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత

# ఆత్మసాక్షాత్కార సూత్రాలు

ఆంగ్లమూలసంకలనం: నండూరి శ్రీ రామ మోహన్
(గత సంచిక తరువాయి) తెలుగు అనువాదం: దోనెపూడి వెంకయ్య

## 3.48 ఇంద్రియములు తమస్సులో విలీనమైతే అది సుషుప్తి వెలుగులో విలీనమైతే అది సమాధి (స. 82)

వివిధ సమాధులనడుమ ఉండే వ్యత్యాసమును గురించి ఒక ప్రశ్న అడుగబడింది.

మ: ఇంద్రియాలు తమస్సులో విలీనమైనప్పుడు, అది సుషుప్తి; ప్రకాశములో విలీనమైనప్పుడు అది సమాధి. ప్రయాణం చేసే మనిషి, బండిలో నిద్రించేటప్పుడు ఆ బండి కదలికలు, ఆగుట, లేక గుఱ్ఱములను విప్పుట అనే వానిని ఎరుగని విధంగానే, సహజ సమాధిలో ఉన్న జ్ఞాని కూడా జరుగుతున్న సంఘటనలను, జాగ్రత్ స్వప్నసుషుప్తులను ఎరుగకుండా ఉంటాడు. ఇక్కడ సుషుప్తి గుఱ్ఱములను విప్పుటతో సమానము. సమాధి గుఱ్ఱములు ఆగుటతో సమానము; గుఱ్ఱములు ఆగిన తరువాత కదలుటకు సిద్ధముగా ఉన్నట్లు, ఇంద్రియములు పనిచేయుటకు సిద్ధంగా ఉంటాయి. సమాధిలో తల క్రిందికి వంగదు. ఇంద్రియములు క్రియాశీలముగా ఉండకపోయినా, అక్కడ ఉన్నాయి. కాని సుషుప్తిలో తల క్రిందికి వంగుతుంది. అక్కడ ఇంద్రియములు తమస్సులో విలీనమైనాయి. కేవల సమాధిలో ప్రాణ వ్యాపారములు, మనోవ్యాపారములు, జాగ్రత్ స్వప్న సుషుప్త్యవస్థలు విలీనమై, సమాధి నుండి బయటకు వచ్చిన తరువాత మరల పైకి వచ్చేందుకు సిద్ధంగా ఉంటాయి. సహజ సమాధిలోనైతే, ప్రాణ మనోవ్యాపారములు, అవస్థాత్రయము నశించి

పోయి, తిరిగి మరల పైకి రావు. అయినా జ్ఞాని వ్యవహారమగ్నుడై ఉన్నట్లు ఇతరులకు గోచరిస్తాడు. అంటే, తినుట, మాట్లాడుట, కదలుట ఇత్యాదిగా గల అతని చర్యలను ఇతరులు చూస్తారు. జ్ఞాని స్వయంగా ఈ వ్యాపారములను ఎఱుగడు. అవి అన్నీ జ్ఞాని యొక్క దేహమునకు సంబంధించినట్టివి. ఆయన యొక్క సత్యాత్మకు, స్వరూపమునకు సంబంధించినట్టివి కావు. జ్ఞాని తన మట్టుకు తాను, బండిలో నిద్రించే యాత్రికుని మాదిరిగా, లేక నిద్ర నుండి మేల్కొల్ప బడి భుజించిన పసిబిడ్డమాదిరిగా, ఏమీ ఎరుగక ఉంటాడు. పసిబిడ్డ తాను పాలుత్రాగనే లేదనీ, పాలు త్రాగకుండానే నిద్రబోయినానని మర్నాడు చెబుతాడు. ఒకవేళ గుర్తుచేసినా, ఆ పసిబిడ్డ నమ్మడు. సహజ సమాధి గతుడయిన వాని సంగతి కూడా ఇంతే. 'సుషుమ్నా పరే లీనా', ఇక్కడ సుషుమ్న తపోమార్గమును సూచిస్తుంది. పరానాడి జ్ఞానమార్గ మును సూచిస్తుంది.

## 3.49 వాసనలు ఉన్నచో జ్ఞానము నిశ్చలముగా వుండజాలదు (స.141)

ఒకరు కైవల్యము నుంచి ఒక పదాన్ని చదివి ఇట్లా అడిగారు: జ్ఞానము ఒకసారి పొందబడి తరువాత కోల్పోవ సాధ్యమా?

మ: ఒకసారి వ్యక్తమయిన జ్ఞానము, తాను స్థిరపడటానికి సమయము పడుతుంది. ఆత్మ నిశ్చయముగా ప్రతి వ్యక్తి అనుభవం లోనూ వున్నదే, కాని అతను ఊహించుకున్నట్లు వుండదు. అది యథా తథముగానే ఉన్నది. ఆ అనుభవమే సమాధి. మంత్రోచ్చాటన లేదా యితర ఉపాయాల వలన అగ్ని దహించకుండా వున్నా, అవి లేనప్పుడు దహిస్తుంది. అదేవిధంగా ఆత్మ వాసనలతో కప్పబడి ఉండి, అవి లేనపుడు స్వయంగా వ్యక్తమవుతుంది. వాసనలతో నిలకడ లేకపోవడం వలన జ్ఞానము స్థిరపడటానికి కొంత సమయం పడుతుంది. అస్థిరమైన జ్ఞానము పునర్జన్మలను నిరోధింపజాలదు. అగ్ని ఇతర ఉపాయాల

వలన ఏ విధంగా దహించదో, అదే విధంగా పరమగురుని సమక్షంలో వాసనలు క్రియాశీలత కోల్పోయి, మనస్సు నిశ్చలమై సమాధి సిద్ధిస్తుంది. ఈ విధంగా శిష్యుడు గురుని సమక్షంలో యథార్థజ్ఞానాన్ని, సరి అయిన అనుభవాన్ని పొందుతాడు. దానిలో నిశ్చలమై ఉండటానికి మరింత ప్రయత్నం అవసరమౌతుంది. అది తన నిజమైన 'సత్' అని తెలుసుకుని అతడు జీవించి వుండగానే ముక్తుడవుతాడు. కళ్ళు మూసుకుని ఉన్న సమాధి స్థితి నిశ్చయముగా మంచిదే. కాని క్రియా రాహిత్యము, క్రియ పరస్పర విరుద్ధాలు కావని అనుభవసిద్ధమయ్యే దాకా పురోగమించాలి. వ్యక్తి క్రియాశీలుడై వున్నపుడు సమాధిస్థితి కోల్పోతానన్న భయం అజ్ఞాన లక్షణము. సమాధి ప్రతి వ్యక్తి యొక్క సహజ జీవితముగా ఉండాలి.

మన ప్రయత్నానికి, ప్రయత్న రాహిత్యానికి అతీతమైన ఒక స్థితి వుంది. అది సిద్ధించేదాకా ప్రయత్నం అవసరము. ఒక్కసారైనా ఆ ఆనందాన్ని రుచిచూచినవాడు దానిని తిరిగి సాధించడానికి మరల మరల ప్రయత్నిస్తాడు. శాంతియుత ఆనందాన్ని ఒకసారి అనుభవించిన వారెవరైనా, ఆ స్థితికి వెలుపల ఉండటము, లేదా, ఇతరములైన వాటిలో నిమగ్నులవటానికి ఇష్టపడరు. అజ్ఞానికి ఆలోచనా రహితు డవ్వడం ఎంత కష్టమో, జ్ఞానికి ఆలోచన చేయటం అంతే కష్టం.

సామాన్య మానవుడు తనను తాను ఎరుగనని అంటాడు. అతను ఎన్నో ఆలోచనలను చేస్తూ, ఆలోచనా రహితంగా ఉండలేడు. ఏ విధమైన కర్మా జ్ఞానిని బాధించదు. ఆయన మనస్సు ఎప్పుడూ శాశ్వత శాంతియుతమై వుంటుంది.

### 3.50 వాసనలు నిరంతర ధ్యానాన్ని సాగనీయవు (స.80)

భ: ధ్యానము అవసరమా?

మ: భూమి కూడా నిరంతర ధ్యానములో వున్నదని ఉపనిషత్తులు చెబుతున్నాయి.

భ: దానికి కర్మ ఎలా సహకరిస్తుంది? ఇప్పటికే దింపుకోవలసిఉన్న భారవంతమైన బరువుకు కర్మ మరింత బరువును జతచేయదా?

మ: నిస్వార్థముగా చేసే కర్మ మనస్సుని నిర్మలం చేసి, దానిని ధ్యానంలో స్థిరపడేందుకు సాయపడుతుంది.

భ: కర్మ చేయకుండా వ్యక్తి నిరంతరమూ ధ్యానము చేసినట్లయితే?

మ: ప్రయత్నించి చూడు, వాసనలు నిన్ను అట్లా చేయనీయవు. గురువు అనుగ్రహము వలన వాసనలు బలహీనపడి, ధ్యానము క్రమ క్రమంగా కుదురుతుంది. *(సశేషం)*

- రచయిత హైదరాబాదు రమణకేంద్రంలో సీనియర్ భక్తులు

**ప్రతి ఒక్కరు ఒక పనిచేయడానికే ఈ భూమి మీదకు వచ్చాడు. నీవు ఇష్టపడ్డా, ఇష్టపడకపోయినా నీకు విధించ బడిన పనిని భగవంతుడు నీ చేత బలవంతంగా చేయించి తీరుతాడు. కర్మయోగ రహస్యమేమిటంటే, తాను కర్తను కాదని తెలుసుకోవటమే. కర్త లేకపోతే కర్మ ఎట్లా జరుగుతుంది అని భయపడవలసిన పనిలేదు. అహంకారం లేని స్థితిలో కర్మ ఎట్లా జరుగుతుంది అని భయపడవలసిన పని లేదు. అహంకారం లేని స్థితిలో, కర్మ సహజంగా దానంతటికి అదే సాగిపోతుంది.**

# వేల్పూరులో అలౌకిక అనుభవం

- సీతంరాజు వెంకట రాజేశ్వర్

వేల్పూరులో ఆశ్రమం పేరు శ్రీరమణ నిలయాశ్రమం. ఆ ఆశ్రమం పచ్చని పొలాలు - తోటల మధ్య ప్రకృతిలో భాగమై, మానవ - ప్రకృతుల సంబంధాలకి ప్రతీకగా, సనాతనంగా వస్తున్న సంబంధాలని పునరుద్ధరిస్తూ, భగవాన్ రమణుల జీవితాన్ని నిర్వచిస్తూ భక్తులకు ఆలవాలమై ఉంది. ఈ ఆశ్రమం పశ్చిమ గోదావరి జిల్లా తణుకు పట్టణానికి 6.4 కి.మీ. దూరంలో ఉన్న వేల్పూరులో నెలకొల్పబడ్డది. ఈ ఆశ్రమం శ్రీ రమణ మహర్షి జీవితాన్ని, ఆయన జీవన బోధనలని ప్రతిబింబిస్తూ దాదాపుగా ముప్ఫయి సంవత్సరాలనుంచీ భక్తులకు జీవితంలో శాంతిని, మనస్థైర్యాన్ని ఇస్తూ వారిలో ఆధ్యాత్మికచింతనను పెంపొందిస్తూ ఉంది.

ఒక పుష్పం ఇంట్లో ఉంటే దాని సుగంధం ఇల్లంతా వ్యాపిస్తుంది. పుష్పం ఏ విధమైన ప్రయత్నం చేయకుండానే ఇంట్లో వారంతా ఆ సువాసనలను ఆఘ్రాణించగలరు. అలాగే వేల్పూరి నుంచి ఏ విధమైన ప్రయత్నముగాని, స్వోత్కర్షగాని లేకుండా దాని ప్రభావం ఆంధ్రదేశమంతటా వ్యాపించింది. తెలుగు ప్రజలు దేశపు నలుమూలల నుండి అక్కడికి వెళ్ళి తమ క్లిష్ట భూయిష్టమైన జీవితాలకు ఒక అర్థం తెలుసుకుంటుంటారు.

అరుణాచలం గుహలో ఒక చిన్న స్కందాశ్రమంలో కౌపీనం మాత్రమే ధరించి శ్రీరమణ భగవానులు తమ జీవనాన్ని ఒక ఆదర్శవంతమైన భావవైరాగ్యంతో గడిపి భక్తులకు, ప్రపంచం నలుమూలల నుండి వచ్చిన జిజ్ఞాసువులకు తత్త్వ బోధన చేసి ఆత్మచింతనాస్థాయికి చేర్చారు. అది అరుణ అచలం. దాని వల్ల చలించని వారు లేరు. కదలని భగవానుల దగ్గరికి ప్రపంచమంతా కదిలి వచ్చింది. ఇప్పుడు మళ్ళీ

అదే దృశ్యం మనకి వేల్పూరులో కనిపిస్తుంది.

వేల్పూరు అంటే వేల్పుల ఊరు. నిజంగా అందరూ అన్వేషించే వేల్పులు ఒక్క రూపంలో మనకి అక్కడ దొరుకుతారు. అది మన పూర్వజన్మ భాగ్యం. మనలను ప్రారబ్ధ, ఆగామి కర్మలనుండి విముక్తులను చేసి మోక్ష మార్గానికి తరలించే దివ్యశక్తి అక్కడ మనకు ప్రత్యక్షమవుతుంది. ఆ దివ్యశక్తి యొక్క ప్రభావాన్ని, దాన్ని అనుభవించినవారి అనుభూతులను వ్రాయటానికి సాహసించటము నిజంగా ఒక అలౌకిక అనుభవమే.

నవంబరు 21, 2014 అక్కడ ఒక మహోత్సవం జరిగింది. అది వేల్పూరు తన నామాన్ని సార్థకపరుచుకోవటం మొదలు పెట్టి 29 సంవత్సరాలు గడిచిన రోజు. దివ్యజ్ఞానం అక్కడ నుండి ప్రసరింపబడటాన్ని స్మరించుకొంటూ తెలుగు రాష్ట్రాల నలుమూలల నుండి ఇరవై అయిదు వేలు అంటే అక్షరాలా ఇరవై అయిదు వేల మంది భక్తులు ప్రొద్దున ఆరుగంటల నుండే రావటం మొదలుపెట్టారు. లింగబేధము, వయోబేధము లేకుండా భక్తులు అక్కడి దివ్యశక్తిని కొద్ది క్షణాలు దర్శించుకొని, ఆ ప్రేమరసపూరితమైన నయనాల చేత ఒక్క క్షణమైనా వీక్షింపబడి తరించేందుకు ఉత్సుకతతో వచ్చారు. కానీ ఆశ్చర్యం! త్రొక్కిసలాటగాని, తొందరపాటుగాని భక్తులు ఏ మాత్రం ప్రదర్శింపలేదు. అలాగే భక్తులను నియంత్రించటానికి నిలబడ్డ స్వచ్ఛంద సేవకులు గూడ తమ పని నిశ్శబ్దంగా చేశారు. అరుపులు, అదలింపులు బొత్తిగా అక్కడ వినిపించలేదు.

ఇంత క్రమశిక్షణ, ఓర్పు, సహనం, దర్శనానికి విచ్చేసిన భక్తులలోను, ఈ బృహత్ కార్యక్రమాన్ని నడిపించిన సేవకులలోను కనిపించటానికి మూలకారణం ఆ దివ్యశక్తి. పెదవి విప్పని ఆ శక్తిని వర్ణించనలవి కాదు. అనుభవించి తీరవలసినదే. కనుసైగలతోనే అందరికీ

సూచనలిస్తూ, చిరునవ్వుతోనే అన్ని ప్రశ్నలకి సమాధానమిస్తూ, కళ్ళ లోంచి ప్రసరిస్తున్న కృపారసముతోనే శాసిస్తూ, మనల్ని చూడగానే అర్థం చేసుకొని, చూపులతోనే మన బాధలను తొలగిస్తూ.... ఇలా కూర్చున్న చోటునుంచి కదలకుండా ఇరవైఅయిదు వేలమంది భక్తుల ఆర్తిని తీర్చిన ఆ దివ్యశక్తి ముందు నుంచి కదలటం దుర్లభం. అయినా భక్తులు తమ బాధలకన్నా, తమ తోటివారిని గురించిన స్పృహే ఎక్కువ ఉండటంతో నిశ్శబ్దంగా ప్రణామం చేసి ఆశీస్సులు పొంది కదలి వెళ్ళి పోయేవారు. అక్కడ పనిచేసిన వారంతా స్వచ్ఛందసేవకులే. స్వామి మీద అచంచల భక్తి విశ్వాసము ఉన్నవారే. ఇరవై అయిదు వేలమందికి వంటలు అంతకుముందు రోజే ప్రారంభమయ్యాయి. క్రితంరోజు రాత్రి నుంచే అక్కడ భక్తులను నియంత్రించే దడులను కట్టడం ఆరంభిం చారు. ప్రొద్దున్నే నాలుగంటలకే లేచి పూలతో అలంకరించటము ప్రారంభించారు. వచ్చిన సేవకులకు ఆశ్రమంలో ఉంటున్న భక్తులకు అల్పాహారము తయారుచేశారు.

ఇంతటి పెద్ద కార్యక్రమాన్ని నలుగురు లేక ఐదుగురు ముఖ్య సేవకులు మాత్రమే స్వామి సైగలను అర్థం చేసుకొని నడిపించడం విశేషం. అందరూ చాలా క్రమశిక్షణతో స్వామిని దర్శనము చేసుకొన్న తరువాత ప్రసాదాన్ని స్వీకరించారు. ప్రసాద వితరణ చేసిన సేవకు లందరూ భక్తి తత్పరతతో, విసుగు విరామము లేకుండా అందరికీ మృష్టాన్న భోజనము వడ్డించారు.

అంతా శ్రీరమణుల కృప, అనుగ్రహము. భగవాన్ తన అవతారం చాలించిన పిమ్మట మనకు మానసిక ప్రశాంతత కల్పించి, మనల్ని చైతన్యవంతులను చేసి ఆధ్యాత్మిక మార్గంలో నడిపించేందుకు ప్రకటిత మయిన దివ్యశక్తి ప్రభావము. మహాత్ములు మానవ జాతి శ్రేయస్సు కొరకు చేసే తపస్సు వృథాకాదు అనడానికి వేల్పూరు ఒక దివ్య నిదర్శనము.

# శ్రీ భగవాన్ పాద సన్నిధిలో (At the feet of Bhagawan)

ఆంగ్లమూలం: సుందరేశ అయ్యర్
(గత సంచిక తరువాయి) తెలుగు అనువాదం: జి. శ్రీహరిరావు

## సంపూర్ణ గ్రంథావళికి పరిచయ వాక్యాలు

శ్రీ భగవాన్ విరచిత తమిళ గ్రంథం 'నూర్ తిరట్టం' 1927 ప్రాంతంలో ముద్రణకు సిద్ధమౌతోంది. గ్రంధానికి పరిచయ వాక్యాలుండాలని ఆశ్రమ పండితవర్గ భావన. అయితే, పరిచయ వాక్యాలు వ్రాసే అర్హత వున్న మనుషులు యెవ్వరూ లేరనేది శ్రీ భగవాన్ భక్తుల అభిప్రాయం. ఎట్లా అయినా పీఠిక వుండాలనేదే పండితుల ప్రతిపాదన. కానీ యెవ్వరూ ముందుకు రాలేదు. 'నాకు అర్హత లేదు', అంటూ ప్రతి ఒక్కరూ జారుకున్నారు. ఇలా కొన్ని గంటలు గడిచి పోయాయి. ప్రతి ఒక్కరూ, యింకొకరి పేరు ప్రతిపాదించడమూ, 'నేను అర్హుడను కాను', అని వాళ్ళు వెనక్కు తగ్గడమూ - యిలా కాలం గడిచిపోయింది. శ్రీ భగవాన్ యీ తమాషా అంతా నిశ్శబ్దంగా చూస్తూ కూర్చున్నారు.

రాత్రి 10.30 గంటల ప్రాంతంలో నేను హాలు పక్కగా వెడుతూ వున్నాను. శ్రీ భగవాన్ నా వైపు చూసి, ''పీఠిక నువ్వే రాయకూడదా?'' అన్నారు. వారి ప్రతిపాదనకు నేను నివ్వెరపోయాను. అయినా, మంద స్వరంతో, ''శ్రీ భగవాన్ దీవిస్తే, రాసే సాహసం చేస్తాను'' అన్నాను. ''రాయి, చక్కగా వస్తుందిలే'' అన్నారు శ్రీ భగవాన్.

అర్థరాత్రి రాయడం మొదలుపెట్టాను. నాకే ఆశ్చర్యం వేసింది. సరిగ్గా ముప్పావు గంటలో, ఏదో అతీతమైన శక్తి ప్రేరేపించి ప్రోత్సహించినట్లుగా ఒక ముసాయిదా (చిత్తుప్రతి) తయారు చేశాను. దానిలో యెటువంటి చిన్న మార్పు చేయకుండా రాత్రి 2 గంటలకు వ్రాతప్రతి

శ్రీ భగవాన్ ముందుంచాను. విషయక్రమమూ, వ్రాసిన శైలీ శ్రీ భగవాన్ ఆమోదం పొందాయి. బాగానే వుందని చెప్పి నాకిచ్చి పంపించి వేశారు.

ఆ కాగితాలను తీసుకుని కొద్ది అడుగులు వేశానో లేదో, శ్రీ భగవాన్ నన్ను వెనక్కు పిలిచారు. రాసింది మళ్ళీ చూపించమన్నారు. పీఠికకు ముగింపు వాక్యాలు నేను యిలా వ్రాశాను, ''శాశ్వత సత్యాన్ని అన్వేషించే అందరికీ, శ్రీ భగవాన్ కరుణ, యీ గ్రంథ రూపంలో లభించి బాధలన్నీ సమసిపోయి దివ్యానందానుభూతీ, మోక్షమూ పొందుతారని ఆశిస్తున్నాము.'' 'ఆశిస్తున్నాము' అని రాశావెందుకు? అది 'తథ్యము' అని రాయి'' అన్నారు శ్రీ భగవాన్. అలా అంటూ, తనే, స్వహస్తాలతో నేను రాసిన 'నింబుకిరేన్' ను 'తిన్నమ్'గా మార్చారు.

ఆ విధంగా ఆ గ్రంథానికి శ్రీ భగవాన్ ఆమోద ముద్ర వేశారు. ఎటువంటి సందేహాలకూ తావు లేకుండా, తన భక్తులకు యీ ఉపదేశ రూపంలో మోక్షానికి మార్గం చూపించారు. (సశేషం)

రచయిత హైదరాబాదు రమణకేంద్రంలో సీనియర్ భక్తులు

**"పని చేస్తాను, చెయ్యను" అని ముందే నిర్ణయించుకోవడం మంచిది కాదు. నీకు పనిచేయవలసిన విధి లేకపోతే, నీవు పనికై ప్రయత్నించినా లభించదు. పని చేయవలసిన విధి నీకు ఉంటే కాదని తప్పించుకోవాలని చూచినా పని నీకై వేటాడి నీచేత బలవంతంగా చేయిస్తుంది. కనుక, పని చేయడానికి, చేయకుండా ఉండటానికి సంసిద్ధుడువై ఉండాలి.**

# గురుభక్తి

- పింగళి సూర్యసుందరం

ఆధ్యాత్మిక ప్రగతికి గురువుని ఆశ్రయించడం పరిపాటి, కాని గురువంటే ఎవరు? గురుని అనుగ్రహం ఆవశ్యకత ఏమిటి?

శ్రీ భగవాన్ గురువంటే ఎవరో ఇట్లా నిర్వచించారు. భగవంతుని కృపే గురురూపంలో భక్తునికి తెలిసి వస్తుంది. తాను ఆత్మసాక్షాత్కారం పొంది తన శిష్యులకు కూడ దానిని పొందటానికి అవకాశం, మార్గ దర్శకత్వం చేయగలిగినవాడే గురువంటారు. శ్రీరమణులు గురువు అనుగ్రహం లభించడానికి మనకి గురువు పట్ల అకుంఠితమైన భక్తి ఉండాలి, అంతేకాక, గురువు బోధించిన మార్గాన్ని అనుసరించి సాధన చేయాలి. గురువు అనుగ్రహం లేనిదే దేనినీ (ఆధ్యాత్మికంగా) సాధించలేం.

శ్రీ శంకరభగవత్పాదులు 'గురువాష్టకం' అని ఒక ఎనిమది శ్లోకాలని అనుగ్రహించారు. ఆ ఎనిమిది శ్లోకాల భావమూ యిది:

ఎవరికైనా ఆరోగ్యవంతమూ, సౌందర్యవంతమూ అయిన దేహ ముండవచ్చు, అందమైన భార్య ఉండవచ్చు. కీర్తి, ఆస్తీ ఉండవచ్చు కాని అతని మనస్సు గురువు పాదపద్మాలకి అంకితమవకపోతే వీటి ప్రయోజనం ఏమిటి?

ఆస్తీ, మందీ మార్బలమూ ఉండుగాక మనస్సు గురువు పాద పద్మాలకి అంకితం కాకపోతే వీటి ప్రయోజనమేమిటి?

వేదవేదాంగాలు క్షుణ్ణంగా వచ్చినా, కవిత్వ ధార ఉన్నా, అతని మనస్సు గురువు పాద పద్మాలకి అంకితం కాకపోతే వీటి ప్రయోజన మేమిటి?

"నాకు విదేశాలలో గౌరవముంది, నా దేశంలో కీర్తి ఉంది, సద్వర్త

నంలో నన్ను మించిన వారు లేరు'' అని అనుకున్నవాని మనస్సు గురువు పాదపద్మాలకి అంకితం కాకపోతే వీటి ప్రయోజనమేమిటి?

తన పాదాల చెంత ఎందరో మహానేతలు మోకరిల్ల వచ్చు, కాని అతని మనస్సు గురువు పాద పద్మాలకి అంకితం కాకపోతే ప్రయోజన మేమిటి?

''నా ఔదార్యం వల్లా, సామర్థ్యం వల్లా నా ఖ్యాతి నాలుగు దిశలకూ ప్రాకింది. వీటివల్ల ప్రపంచం నాకివ్వగలిగినవన్నీ నాకు దక్కాయి అనుకున్నా అతని మనస్సు గురువు పాద పద్మాలకి అంకితం కాకపోతే వీటి ప్రయోజన మేమిటి?

భోగం మీద గాని, సుఖానుభవం మీదగాని, ఐశ్వర్యం మీద గాని ఏం లాభం? మనస్సు నిలిస్తే ఆ మనస్సు గురువు పాదపద్మాలకి అంకితం కాకపోతే ప్రయోజన మేమిటి?

భోగానుభవం పైనగాని, ఏకాగ్రచిత్తం వల్ల గాని ప్రియురాలి పవన వీక్షణాలలో గాని ఇచ్ఛలేదు, అయినా అతని మనస్సు గురువు పాద పద్మాలకి అంకితం కాకపోతే ప్రయోజన మేమిటి?

ఈ అష్టకాన్ని పఠించి, గురువుపై, గురుబోధపై మనస్సు లగ్నం చేసిన వారెవరైనా, అంటే సాధువైనా, సామ్రాట్టు అయినా, గృహస్థు అయినా ఎవరైనా సరే బ్రహ్మాన్ని అందుకుంటారు.

శంకరభగవత్పాదుల ఉద్బోధ రమణభక్తులకందరికీ స్ఫూర్తినిచ్చుగాక!

- **సాధనకు లక్ష్యము అజ్ఞాన నివృత్తియే గాని, జ్ఞాన సముపార్జన కాదు.**

**పాఠకులు తమ స్పందనలను క్లుప్తంగా, స్పష్టంగా తెలియ చేయగలరు.**

బాలలకోసం

# రమణ తాత-4

- పామరాజు వెంకట లావణ్య రావు

సరళ: సార్! వెంకట్రామన్ బాల్యం, ఆడుతూ, పాడుతూ, సామాన్య విద్యార్థి వలె గడుస్తూ ఉండింది కదా! మరి అరుణాచలానికి రావడానికి ఎలా దారి తీసింది.

సార్: మంచి ప్రశ్నేవేశావు. చెప్తాను వినండి. దిండిగల్‌లో ఉన్న వెంకట్రామన్ చిన్నాయన సుబ్బయ్యర్‌కు మధురైకి బదిలీ అయింది. కనుక ఆ కుటుంబంతో వెంకట్రామన్, అన్న నాగస్వామి కలసి మధురైకి వచ్చి స్కూల్‌లో చేరారు. మొదట వెంకట్రామన్ అరుణాచలం అనే పదాన్ని విన్నది వాళ్ళ బంధువు రామస్వామి దగ్గర. అవి వెంకట్రామన్ 5వ ఫారం (ఇప్పటి 10వ తరగతి) చదివే రోజులు. ఒకరోజు స్కూలుకు వెళ్తూ దారిలో కలసిన రామస్వామిని పలకరించి ఎక్కడి నుంచి వస్తున్నారని అడిగాడు వెంకట్రామన్. "అరుణాచలం నుంచి" అని సమాధానం వచ్చింది. ఆ మాట వినగానే ఏదో ఉద్వేగం అనుభూతి కలిగి ఆయనలో లీనమైంది. అరుణాచలం అంటే తిరువణ్ణామలైకి మరొక పేరు అని కూడా వెంకట్రామన్ గ్రహించాడు, రామస్వామి నుంచి. వెంకట్రామన్ పెద్ద ఆధ్యాత్మిక గ్రంథాలు చదువలేదు. చదివిందల్లా ఒక్కటే. పెరియ పురాణం అనే 63 నాయనార్ల (శివభక్తుల) చరిత్ర అది. నాయనార్ల జీవన విధానం, గాఢమైన భక్తి, ఆనంద పారవశ్యం అనుభవించిన కష్టాలు వెంకట్రామన్‌పై గట్టి ఆధ్యాత్మిక ముద్రవేశాయి. తాను కూడా నాయనార్ల వలె శివభక్తి మార్గంలో నడవాలని సంకల్పించి నట్లనిపిస్తుంది. ఒకరోజు తాను మిద్దెమీది గదిలో ఒంటరిగా ఉన్నప్పుడు చనిపోతున్నాననే భయం కలిగింది. వెంటనే కాళ్ళు చేతులూ చాపి పడుకొన్నాడు. కళ్ళు మూసుకొన్నాడు. శ్వాస బిగుసుకొంది. శరీరం కట్టెలా

బిగుసుకుపోయింది చనిపోయినా కూడా ''నేను ఉన్నాను'' అని అనిపిస్తూ ఉంది. కనుక చనిపోయింది శరీరం నేను కాదు అనుకొన్నాడు. అప్పటినుంచి వెంకట్రామన్ జీవితంలో మార్పు వచ్చింది. ఎవ్వరితో కలవడు, ఆటలు మానేశాడు. యాంత్రికంగా పనులు చేస్తుంటాడు. మీనాక్షి, సుందరేశ్వరుల దేవాలయానికి వెళ్ళి ఆ విగ్రహాల ముందు, నాయనార్ల విగ్రహాల ముందు నిలబడి కన్నీరు కారుస్తూ తాను కూడా, శివభక్తుడు కావాలని వేడుకొనేవాడు.

అలా ఉండగా ఒక సంఘటన జరుగుతుంది.

అది 1896వ సం॥ ఆగస్టు 29 మధ్యాహ్నం, వెంకట్రామన్, నాగస్వామి మిద్దె మీది గదిలో ఉంటారు. వెంకట్రామన్ ఇంగ్లీషు వ్యాకరణం పాఠం చదవనందుకు టీచర్ ఆ పాఠాన్ని 3 సార్లు చూచి వ్రాయమని చెప్పాడు. ఆ పనిని వెంకట్రామన్ 2 సార్లు పూర్తి చేశాడు. 3వ సారి వ్రాయడానికి బుద్ధిపుట్టక పుస్తకం మూసేసి కళ్ళు మూసుకొని ధ్యానంలోకి వెళ్ళిపోతాడు. ''నీకు చదువెందుకు? అడవులలోకి వెళ్ళి తపస్సు చేసుకోరాదా'' అని నాగస్వామి అరుస్తాడు. ఆ కేకతో మెలకువ వచ్చిన వెంకట్రామన్ ''నిజమే, ఇంక నాకు ఇంట్లో పని లేదు'' అనుకొన్నాడు. ఎక్కడకు వెళ్ళాలి. అరుణాచలం గుర్తొచ్చింది. వెంటనే స్కూల్‌లో ఎలెక్ట్రిసిటి స్పెషల్ క్లాసు ఉందని చెప్పి బయలుదేరాడు. పెట్టెలో ఉన్న 5 రూపాయలు తీసుకొని దారిలో నా కాలేజీ ఫీజు కట్టి వెళ్ళమన్నాడు అన్న. పిన్నమ్మ భోజనం పెట్టింది తిన్నాడు. పాత అట్లాసు తీసుకొని అరుణాచలానికి (తిరువణ్ణామలైకి) దగ్గర స్టేషన్ టిండి వనం అని తెలుసుకొన్నాడు.

ఛార్జీలకు 3 రూపాయలు సరిపోతాయని అనుకొని పెట్టెలో నుంచి 3 రూపాయలు తీసుకొని ఒక చీటి వ్రాసి పెట్టెలో పెట్టాడు. ఆ చీటిలో ఇలా వుంది. ''నేను నా తండ్రిని వెతుక్కుంటూ, ఆయన ఆజ్ఞానుసారం

ఇక్కడ నుండి బయలుదేరాను. ఇది సత్కార్యము కోసమే బయలు దేరుచున్నది. కనుక ఈ విషయం గురించి ఎవ్వరూ చింతించ నక్కర్లేదు. దీనిని వెదకడానికి ఏ మాత్రం డబ్బు ఖర్చు పెట్టనవసరం లేదు. నీ కాలేజీ జీతం కట్టబడలేదు. ఇందులో రెండు రూపాయలు ఉన్నాయి'' ఇట్లు.......

అంతే బయటకు వచ్చి వేగంగా నడకసాగించాడు స్టేషన్ వైపుకు.

**- ఇంతలో స్కూల్ బెల్ మ్రోగింది. పిల్లలంతా స్కూల్ బ్యాగులు తీసుకుని నిలబడ్డారు. తర్వాత ఏం జరిగిందో వచ్చే నెలలో చెప్తాను అన్నాడు సార్. పిల్లలంతా బిలబిలమంటూ వెళ్ళిపోయారు.** *(సశేషం)*

# రమణకేంద్రం వార్తలు

**మార్చి 13, 27:** తేదీలలో సత్సంగ కార్యక్రమాలు, భక్తుల ఉపన్యాసాలతో, పాటలతో ఎప్పటిలాగా జరిగాయి.

**మార్చి 6**: ఆధ్యాత్మిక శాస్త్రవేత్త శ్రీ వల్లూరి శ్రీరామచంద్రమూర్తి రమణతత్త్వంపై ఉపన్యసించారు.

**మార్చి 20:** మౌనం (ధ్యానం)లో భక్తులు నిమగ్నులయ్యారు.

## మే 2016 లో శ్రీ రమణకేంద్రంలో కార్యక్రమాలు

సత్సంగం: ప్రతి ఆదివారం ఉ॥ 9.00 నుండి 10.45 వరకు

11 బుధవారం: పునర్వసు

15 ఆదివారం: మూడవ ఆదివారం - మౌనం

# సద్గురు శ్రీ రమణ (కీర్తన)

- కాట్రావులపల్లి యుగంధర్

**రాగం: నాట** **తాళం : ఆది**

**పల్లవి:** నిన్నే నమ్మితి శ్రీరమణా భక్తుల
కన్నీ నీవే ఓ రమణా ॥నిన్నే॥

**చరణం 1:** నిన్ను నీవు తెలుసుకొమ్మనే
దేహభ్రాంతిని వదలు కొమ్మనే
సన్నుతి నొందిన మోక్ష మార్గము
తిన్నగ తెలిపిన సద్గురువా ॥నిన్నే॥

**చరణం 2:** అరుణాచలమున స్థిరముగ నెలకొని
కరుణామృతమును కురిపించెడి స్వామీ
శరణాగతులౌ భక్తుల బాధల ని
వారణ చేసెడి ధీరుడవయ్యా ॥నిన్నే॥

రచయిత వృత్తి: సూపరింటెండెంట్ ఆఫ్ కస్టమ్స్ & సెంట్రల్ ఎక్సైజ్,
ప్రవృత్తి: ఆస్థాన విద్వాన్, కంచి కామకోటి పీఠం, కంచి.

## మనవి

రమణజ్యోతి పత్రికలో ప్రచురితమయ్యే రచనలలో వ్యక్తమయ్యే అభిప్రాయాలు కేవలం రచయితల సొంతవి మాత్రమే. పత్రిక యాజమాన్యం, సంపాదక వర్గాలకు వీటితో ఎలాంటి సంబంధం లేదు.

# COOKING THE MIND FOR OFFERING IT TO THE LORD

(Speech by Dr. K.Subrahmanian)

You use perfume or talcum powder, in order that you may smell better. When you use perfume, not only do you smell better, others too feel better because they are able to smell that perfume. What you have affects other people without any exertion on your part. There is no need for any propaganda. It is the same thing with peace and happiness. If you are happy, they too feel happy, at least for a short period, when they are in your company. If you are at peace with yourself, you are able to communicate that peace. When you are unhappy, this also communicates itself to other people. And if you are always happy- whatever might be your problems- those who come into contact with you will feel happy- whatever be their problems. And what is more, when they think of you, they become happy. That is why when we think of Bhagavan, through his grace, we become happy, since he is the very embodiment of *Ananda*, of *Shanti*.

In our life, we encounter many problems. One may say that it is due to, say, *prarabdha*. But it is not going to solve the problem, or make the sufferer feel better as all reasoning is purely intellectual. But if somebody has a problem and is in sorrow, without giving any explanation, if you just listen to that person with genuine sympathy and understanding, the burden of the other person becomes lighter. You cannot solve the problems of others, but what you can do is be attentive, understand and sympathize. This compassion itself communicates to the other person and he feels a little lighter because of your understanding.

He then finds the strength to face the problem. It is pointless to talk about *prarabdha* or anything else at such times. When people went to Bhagavan and poured out their hearts, Bhagavan never said it is your *prarabdha*. He used to listen to people. When this happened, they felt calm.

In all these matters the least we can do is show our sympathy and understanding, leaving everything to God. If somebody asks you for any solution you can give it in the light of your own experience. You don't have to offer it unless you are asked. Remember, you are not going to solve the problem at any rate. Sometimes the problem is solved for various reasons, but it is not because of your intelligence. Perhaps the higher power decided to work through you. Sometimes you say something spontaneously and you do not even know why you said it but what you say happens. On those occasions, you should be extremely careful and not feel that your saying it made it happen! You must say with humility, 'I said it because some higher power made me say it.'

It is important to realize that sometimes you may be made use of as an instrument. Do not think that you have any power. If at all you have something, it is only because of His will. In fact, if you have no will of your own, whatever happens turns out to be divine dispensation. There is no way you can explain this. That is why Bhagavan says, many things will happen to you in the course of your *sadhana*. Occult powers you may get, what you say may actually happen. But do not get distracted with all these things. Do not think that you have these powers. Do not be misled but continue with your *sadhana*. It is not powers of this nature that is important. You must ask yourself, 'Who is it that thinks he has these powers?' In that stage you will see that

there is no other, you will see yourself in others and others in yourself.

Day after day we eat, for example, rice. Raw rice itself is not directly eaten since it is very hard. We have to boil the rice in water to make it soft before it is fit for consumption. While it is boiled, the rice bobs up and down, making a lot of noise. Finally when the rice is properly cooked, there is practically no noise. The rice that was once hard becomes very soft, and is ready to be eaten. That is the process.

Similarly, when you go through problems, you make a lot of noise in the initial stages. You may say things like, "so and so is bad and corrupt, he should in fact have problems. Instead, why am I having problems?" You keep lamenting like this but all these experiences eventually make you soft, if you have the right attitude. You realize that, but for these experiences, there is no way in which your mind could have become soft and pure.

These experiences are like rice in boiling water. A stage comes when you don't make any comments. When you no longer question why certain things happen to you, that is when you don't try to find out answers for your troubles. Through the Grace of the Lord you learn to accept. The moment you accept, your mind becomes soft. The moment the mind becomes soft, it gets transformed. The rice that you put in the pot is so different from the rice that is cooked. It is still rice but it does not have the firm state it used to have. Before you put it in the boiling water, you could recognize each piece of rice but after it is cooked, the pieces merge with each other. The rice that was hard with a definite shape, loses its hardness and its shape. This is exactly what happens to a human being. The moment the mind becomes soft through His grace, then it doesn't have the firmness that it

had originally. It loses its sense of individuality or ego and therefore it is ready to be eaten. Not by one or two people, but by all.

You relish it when it is soft and what is the process? The process is a difficult one. You don't understand at first why the rice should suffer, why it should be put in boiling water. You may ask these questions but if you look at the end product, you will understand. It is the same thing with vegetables. You take a vegetable, cut it and cook it and when it becomes soft, you have a curry, fit for eating. The raw vegetable gets so transformed that you are not able to recognize it. It has now become very soft and tasty. The vegetable is the same but it has taken a new *avatar*. Similarly all the experiences that are given to us go to soften our minds just as all the ingredients that are added soften the vegetable.

And the function of the guru is to cut our mind the way we cut the vegetable and cook it and finally offer it to the Lord himself. Kavyakanta says in Chatvarimsat that Bhagavan is like a cook who cuts the mind (or ego) of those who submit to him and cooks it as we cook vegetables or rice. When it is cooked and ready to be eaten, he offers it to the Lord Himself. So, instead of resenting and complaining about our daily hardships, we must submit ourselves to the Lord. The moment we submit ourselves to the Lord, he will give us the strength to face these experiences with calmness. We get the strength to do what we have to do in these circumstances. We will not worry whether we succeed or not, but we will also not be idle. We will do our best to solve the problem with the strength that he gives.

**(The above speech was delivered on 18/12/1992)**

# BHAGAVAN RAMANA, THE POET -1

Dr. S. Ram Mohan

Bhagavan Ramana is a great non-personality of immense dimensions. He is a great *Rishi* in the glorious traditions of *Jnanis* like Suka Brahma *Rishi*. He is a great *acharya* who has initiated aspirants to spiritual awakening through his mere look and silent presence. He is a great *Karma Yogi* and is the very embodiment of *Vairagya.*

There is another engaging aspect of Bhagavan. He is an outstanding poet in the great traditions of Sankara, Thayumanavar, Sadasiva Brahmendra, to name a few, from whom flowed outstanding poetry, both on Advaitic mysticism and devotion. His poetic creations are versatile and immense. He not only presented the absolute state in his chiseled poetry, but also came down to the level of ordinary man in the dualistic state to guide him in the path of Bhakthi.

While a *Rishi* is a *Mantra Drashta,* a perceiver of divine sounds, a *Kavi* or poet is considered a *Kranta Drashta,* someone who has an expansive, all inclusive vision. Bhagavan is both a *Rishi* and a *Kavi*, as his poetry manifests the highest spiritual attainment. The Tamil grammatical work Tholkappium, which dates back to 1500 BC, refers to the poet as one endowed with clear vision, free from delusion and who has got wisdom to express what he has seen in his vision, and is beyond earthly desires and the shackles of past *karma.* Our Bhagavan is the perfect example of this.

At no time did Bhagavan seek to write poetry. Instead poetry flowed through him. His mothertongue is Tamil but he picked up Telugu, Malayalam and Sanskrit through contact with devotees. He wrote poetry in all these four languages making use of the conventions of these languages and, on occasion,

introducing innovations too! It is difficult enough to write poetry even in one's own language but Bhagavan wrote poems of exceptional beauty in four languages. To my knowledge there is no instance of a mystic composing verses in several languages. Bhagavan is thus not only a mystic but a unique mystic poet.

For several months after reaching Arunachala, Bhagavan was always immersed in the Self. He was not a scholar by tradition or training. However, during the initial period when devotees like Palaniswamy were reading Tamil *vedantic* texts and not understanding them correctly, Bhagavan, out of compassion, read those texts himself, to explain their inner meaning to them. He used to visit Jadaiswami's Ashram now and then and while there, he would go through the *vedantic* and *shastraic* books found there. Interestingly, when the disciples of Jadaiswami asked the Swami to clarify a particular text, Jadaiswami used to search for answers at times. Bhagavan used to pick up the relevant book at once and would point out the answer with his index finger. By sheer acquaintance with spiritual texts, he became a great multi-lingual expert. He thus validated the *Vedic* pronouncement *'TasminVijnanate, SarvamidamVijnatamBhavati"* which means, "When the Supreme Self is known, everything else becomes known".

Let us see how he started as a poet. During the year 1912, on a Ganesh Chaturthi day, somebody brought a clay image of Ganesha and left it in the cave. Bhagavan was in no need for a personal God, but God needed him, so He came there. It is said that God would take a physical form to visit a *Jnani*, to prompt him to compose verses or songs on Him. One of the devotees, Easwara Swami, stated that everyone present there should compose a song on Ganesha on that day. Bhagavan also agreed. Thus began Bhagavan's journey as a poet - that too aptly- with a composition on Ganesha! The poem is a satirical

praise on Lord Ganesha. Because Lord Shiva has begotten a son with a great belly, says the verse, He had to become a beggar and beg for food for Ganesha's sustenance. "Ganesha! You have thus been looking after your belly. Why don't you look after the younger one (that is me) also like that?" Thus the very first poem of Bhagavan suggests that he is the second son of Lord Shiva i.e. Lord Subrahmanya. After this verse on the 'Poet of all Poets', Ganesha, a steady stream of great poetry started flowing from Bhagavan.

Bhagavan's poems are not mere semantic creations. They reveal mystic insights, Divine Grace and the Eternal Truth. Bhagavan composed poems both on devotion and philosophy. He once stated, in responding to the query made by a devotee that the divine vision stimulated his feelings and words welled up in his heart spontaneously, compelling expression. He said: "The opening words of the Arunachala *Padhikam* came to me one morning, and even though I tried to suppress them, saying, 'what have I to do with these words?' they could not be suppressed till I composed a song beginning with that phrase; and all the words flowed easily without any further effort." A sublime emotional concept stimulated the preliminary feeling which then demanded verbal expression. Since this stimulus is divine and spiritual, his poetry becomes a mystic incantation.

Unlike prose, poetry plays a great role in awakening the spiritual aspect in man. Rhythm in mystical poetry suggests the hidden life-throb felt by a certain mode of consciousness. For, rhythm is not just a play of ordered sound; it is thrill of the heart translating itself into sound-vibration. Rhythm is the entry gate to understanding the Self, to steer the soul echoing the self-experience of the Divine. That is the effect that Bhagavan's poems have on the reader. *(To be continued)*

(Dr. S.Ram Mohan is on the editorial board of Mountain Path and is also the editor of Ramanodayam, a Tamil magazine from Chennai)

# HEMALEKHA, THE SAINTLY PRINCESS….

*(This story from Tripura Rahasya is continued from the April issue)*

This is the concluding part of the story, wherein Princess Hemalekha imparts Self-knowledge to her husband, Prince Hemachuda in a step-by-step fashion. Through her association ( *Satsang*), Hemachuda gains *Vairagya,* which leads him to make efforts to gain the Grace of the Supreme ; purifying himself thus, he becomes fit for *AtmaVichara,* which finally leads him to absorption in the Self ( *Nirvikalpa Samadhi*). His wife guides him further.

**Jivan-mukthi**

Hemalekha noticed that her husband had attained supreme peace and so did not disturb him. He opened his eyes after a while and saw his wife nearby. Eager to fall into that state once more, he closed his eyes. Immediately, Hemalekha took hold of his hands and asked him sweetly, "My Lord, tell me what makes you feel that you gain something by closing your eyes. What is it that happens, on the eyes being closed or left open?"

On being pressed for an answer, Hemachuda looked as if he were drunk and replied reluctantly and haltingly. "My dear! I have found pure, untainted happiness. I cannot find the least satisfaction in the activities of the world now. They are tasteless to me like a sucked-out orange. What a pity that people are unaware of the bliss of their own Self! They run after pleasures like cattle chewing the cud incessantly. Even I did run after sensual pleasures unaware of the boundless ocean of bliss within me. I was so infatuated, I mistook them for lasting happiness. Enough of these activities that make us pursue pleasures but which only end in sorrow! Hemalekha, my dear! I appeal to you to let me fall into that peaceful state of the bliss

of the Self. I pity you that though knowing this state, you are not in it but are ever engaged in activities!"

Hemalekha smiled on hearing this and said to him, "You do not yet know the highest state of sanctity, a state which is not besmirched by duality. Reaching this, the wise transcend duality and are never perplexed. That state is yet very, very far from you! Your small measure of wisdom is as good as no wisdom because it is not unconditional but remains conditioned by closing the eyes. "

Hemachuda was astonished to hear this. His wife continued, "Perfection cannot depend on activity or otherwise, on effort or no effort. How can that state be a perfect one, if mental or physical activity can influence it? Can displacement of the eyelid by the width of a barley grain make all the difference to it? Again, how can it be perfect if located only in the interior? It is ridiculous to think that an eyelid one inch long, can shut out the expanse in which millions of worlds revolve in one corner alone!

"You must be careful to see the knots created by the bonds of illusion that come in the way of perennial bliss. These knots give rise to mistaken ideas, the chief of which is the thought 'I-am-the body'. This in turn gives rise to endless cycle of births and deaths. The second knot is the differentiation of the world from the Self. The truth is, the being-consciousness of the Self is the mirror on which the phenomena are simply reflected. The other knots include differentiation of beings among themselves and from the Universal Self. These knots have originated from time immemorial and recur with unbroken ignorance. The man is not finally redeemed unless he extricates himself from countless knots of ignorance.

"The state which resulted in the closing of your eyes cannot be enough. Your conviction 'I shall lose it by opening my eyes' or 'I know it' is the knot waiting to be cut. It is not an attainment

though, as whatever can be attained is not the perfect state. Be strong and root out your thoughts and the deep-rooted knots like 'I will see', 'I am not this', 'This is non-self' and such like. Find wherever you turn, the one undivided, eternal, blissful Self. Watch the whole Universe reflected as it rises and subsides in the Self. See the Self both within and without. Abide in the peace of your true Self, devoid of phenomena."

At the end of her speech, Hemachuda's confusion was cleared up. He gradually became well established in the perfect Self bereft of any distinction of within or without. Being always equable, he led a very happy life with Hemalekha, his wife and Guru. He reigned over his kingdom, engaged in all activities of governance and lived the life of a *JivanMuktha* (liberated while yet alive).

His father the king, heard about the change in Hemachuda. He was amazed to see that his son was altogether a different person. Hemachuda was no longer affected by the sway of pleasures or sorrows. He treated friends and foes alike; he was indifferent to loss or gain. He engaged in royal activities like an actor in a play. He seemed like a person always intoxicated with wine; yet he performed all his duties perfectly. The king also wanted to be instructed to reach the same state as his son. Eventually, he too became a realized soul. So too all his ministers, citizens, all classes of people in his land, including children and the pet animals! The whole land was populated with sages and philosophers. It came to be known as the land of Wisdom and praised by all the *rishis*. The land owed its reputation to the wise princess Hemalekha, a teacher of extraordinary merit.

This remarkable story sees the progression of the prince Hemachuda from *Satsang, Vairagya,* Faith, Effort, Grace, *AtmaVichara, AtmaNishta* and finally to *JivanMukthi.*

# THE TRUE MEANING OF 'I'

V.Krithivasan

The word that we use most in our lifetime is the word 'I'. Everyone recognizes it as 'oneself'. But strangely- and this is the biggest puzzle - we have no clarity about what we call or refer to as 'I'. The most intimate thing, the one thing that is closest to us – and we do not know what it actually refers to! The confusion regarding its true meaning is the cause of this *samsara,* and the clear knowledge of what it truly is, is the Release or *Moksha.* Bhagavan's technique of *AtmaVichara, "Who am I",* is designed to chip away and destroy this confusion, the root ignorance, so to say.

Bhagavan says, "We take 'I' to refer to the individual that we feel we are. Individuality of the person is operative as the perceiver of thoughts; this individuality is known as the ego or the 'I'. Many such 'I's are born and die every moment. This 'I' is at the superficial level. Since no mental activity exists in sleep, this superficial 'I' does not exist in sleep. But does'I' not exist in sleep? Where does it go? It must have been there also, but not in the way we feel now. The present is only the 'I'-thought; whereas the sleeping 'I' is the Real 'I'. It subsists all through. It is Consciousness. *(Extracts of Talks 25, 49 and 43)."*

Verse 21 of UpadesaSaram says,***"The true import of the term 'I' is Pure Being. It continues always, even when the 'individual I' or ego subsides (as in deep sleep)."*** The state of being an individual, therefore, is a false or superficial state. It comes and goes and does not endure. What endures always is the impersonal, Pure Being, which is the true meaning of 'I'. It is the bodiless experience as in deep sleep. Bhagavan calls it as *"Alaya Satta",* the unchanging Reality.

Are there then two 'I's? Of course not. Bhagavan clarifies: "There is only one "I" all along, but what rises up from time to time is the mistaken 'I-thought'; whereas the intuitive 'I' always remains Self-shining, i.e., even before it becomes manifest." (Talk 139) "There is an emergence of body-consciousness in the wakeful state. This is an overgrowth of Real'I' which never changes. This overgrowth, the spurious offshoot, attached to a body, must go. The Real 'I' is always there, here and now. It never appears and disappears." (Talk 96).

In the Dakshinamurthy Stotram, Verse 7 AdiSankara states that, "In all our experiences like the alternating states of wakefulness, dream and deep sleep, and also the various phases of our life like childhood, youth, middle age, old age etc., there is one thing that persists, which is unchanging. It is continuously shining within as 'I', as the Atman."

Let us consider this example: an old man looks at a photograph of himself, taken at the age of- let us say - three. He exclaims, "This is 'me' in the photo!" What makes him say that? The body then and now is not at all the same. It has grown through various stages in life and has now started decaying. The mind or personality is again not at all the same; the child had no personality, no experiences, no knowledge. What makes the old man connect with the photo of the child to make him say this is 'me'? This is an interesting question to ponder over. Something has persisted all through, in spite of the outer and inner transformations. If we reflect deeply we will come to the conclusion that this is the unchanging Pure Being, and we have no hesitation in calling this as 'I'. This is the Real I, following us all through, never leaving us. This is what makes Bhagavan say unceasingly, untiringly, "Here and now you are That! Don't think you are going to attain something new sometime in future!"

All this background information will be useful while undertaking the practice of Self-enquiry. Giving an entirely new perspective to the traditional approach of *Sravana, Manana, Nidhidhyasana and Samadhi,* Bhagavan says in Talk 647, "*Sravana* is the enquiry 'Who am I?'. *Manana* is the **ascertainment of the true import of 'I'.** *Nidhidhyasana* is the practical application of this enquiry on each occasion. Being as 'I' is *Samadhi.*" Truly an extraordinary statement! Now, how is this useful in the practice of self-enquiry?

The question 'Who am I' is not to be accompanied by any answer; no response from the mind will be right. The purpose of this question is to stop the mind's expansion, its forays into the world and the consequent reactions and formations of impressions. It is designed to withdraw attention from the objects of the outer world and thoughts of the inner world and to make it focus on one's sense of existence or Being, the intuitive 'I' that Bhagavan refers to. This is the fundamental, Pure Consciousness from which the mind slips out and starts wandering. We are born as the 'spurious I' in this process. The enquiry 'Who am I' is designed to arrest the wandering mind and bring it back to its natural state, to the unchanging Real 'I'. **Ascertaining the true meaning of 'I'**, at least intellectually in the beginning, makes the redirection of attention a spontaneous process. As the practice develops, slowly the I-thought gives way to a deeper I-feeling, something that is purely subjective, intuitive and impersonal. This is a movement towards being the Real- I.

The real challenge lies in the application of this technique in all of the life- situations. Bhagavan says one must learn to live in this world around us, without getting carried away by its force

of attraction or repulsion. Bhagavan's constant response to *sadhakas'* innumerable variety of problems was, **"Find out who has the problem."** Thus, anyone who encountered unpleasant mental states like fear or uneasiness or anxieties would be asked to switch their attention from the experiences to the experiencer; from the mental and emotional states to the 'feeling of I' that perceived them. Bhagavan prescribed this as a panacea for all problems. Recognizing an unhappy or an uneasy situation and making the switch is easier. We are required to do this even when we encounter a pleasant, enjoyable situation – like when someone praises us or when we gain recognition for something we did and so on. This could be challenging. The 'I' which experiences pleasant emotions, more often than not goes unchallenged. Eventually, 'Who am I?' enquiry should shift from a deliberate mental process to an attitude permeating our daily awareness. While being anchored at all times on our Real-I, we must flow along with the current of life, wherever it takes us. This is *Nidhidhyasana*.

Through his Grace, and with intense practice in this manner, the next stage, which is absorption in the Real-I, is sure to follow.

Muruganar refers to the need of knowing the true meaning of 'I', in *Ramana Sannidhi Murai*, *Tiruvempavai*, verse 22: "As Venkata has entered my heart and shines forth as God within, there is no conceit in the belief that I am God. The truth is: my body, my life-breath, my mind and my very individuality have all been destroyed. Who will ever know this? Alone, as my very essence, Pure Wisdom shines as God. The distinction of a separate self is gone. I implore, **seek the meaning of 'I' in your heart,** lose the 'I' and rejoice!"

* * *

## SPOILING THE GURU'S IMAGE

The Raja of Ramanathapuram came to see Bhagavan. At the time of the Raja's arrival, Bhagavan was in the kitchen, busy cutting vegetables. He was informed about the Raja's arrival, but Bhagavan just calmly continued with his work, without any hurry or any change in his demeanour. After the job had been completed, he went to the hall and took up his seat on the sofa.

The Raja, who had been waiting patiently, prostrated to Bhagavan and sat down. The Raja spent an hour with Bhagavan, seeking clarifications for some doubts and discussing various matters with him.

When the Raja took his leave of Bhagavan, Dandapani Swami and a few other devotees accompanied him up to the Dakshinamoorthi Temple. In those days, Dandapani Swami was in charge of the Ashram administration. Before the Raja left the place, Dandapani Swami said to him, "The ashram lacks facilities, as you are aware. There is no comfortable accommodation for Bhagavan. There are days when there is no food for Bhagavan and the devotees. We do not have adequate funds and so we have to deal with a number of problems."

In effect, Dandapani Swami was asking for a donation, though he did not put it in so many words. Somehow, Bhagavan came to know about this and he became very angry. He said, "You have ruined the Raja's faith. He has a palace, lots of wealth and all kinds of luxuries. Yet, he is not happy. He feels that wealth cannot provide peace of mind. He came to me, believing that I could help him to find that peace. Though I have no wealth, he believes I have something to give him. But you shattered his faith by telling him that we have a great many problems, and that we expect him to help us out. So now he will

go back to his palace and think, ‘Bhagavan himself is not free of care! He has so many problems of his own, and lack of funds is causing so much trouble for him. So, renunciation is not the solution to life’s problems. Only money will give happiness.’ You have unwittingly **shattered a man’s faith. From now onwards,** please do not ask anyone for money.”

(From Ramana Thiruvilayadal Thirattu, a Ramashramam Publication)

* * *

**The Power that created you has created the world as well. If it can take care of you it can take care of the world as well.**

**- Sri RamanaMaharshi**

**Life Subscription (15 years): Rs.500/- Annual Subscription: Rs.50/-** (Cash/M.O./ D.D./Cheque only), favouring **Sri Ramana Kendram, Hyderabad.** Add Rs.15/- for outstation cheques. Outside India **U.S.$125. (Life) U.S. $ 10 (Annual).**
Donations in favour of Sri Ramana Kendram, Hyderabad are exempt (50%) from Income Tax under Section 80G.

Address of Sri Ramanasramam: Tiruvannamalai, Tamilnadu-606 603.
Ph.04175-237200, Office No.: 04175-236624
email: ashram@sriramanamaharshi.org
For Accommodation: email: stay@gururamana.org
Mobile: 09244937292, website: www.sriramanamaharshi.org

Printed and Published by **Sri P. Keshava Reddy** on behalf of **Sri Ramana Kendram** and printed at Reddy Printers, 1-9-809, Adikmet, Hyderabad - 500 044 and published from **Sri Ramana Kendram** at 2-2-1109/A, Batakammakunta, Hyderabad - 500 013, Editor (Telugu) : **Sri S.V. Rajeswar** and Editor (English) **Sri V. Krithivasan**

# సంపాదకీయం

జగద్గురువులైన శ్రీ శంకర భగవత్పాదులు, ఇప్పటి కేరళలోని కాలడీకి చెందినవారు. ఆయన జీవిత కాలం 32 సంవత్సరములు మాత్రమే. కాని ఆ పరిమితకాలంలోనే, ఆయన భారతదేశంలోని దాదాపు అన్ని విద్యాపీఠాలను దర్శించి, అక్కడి పండితులను తన పాండిత్యంతోను, హేతువాదంతోను మెప్పించి, అద్వైత సిద్ధాంతాలను అంగీకరించేలా చేశారు. ఆయన కాలంలో బౌద్ధం దేశం అంతటా ప్రబలి, అన్ని వర్గాల వారికి ఆమోదయోగ్యమైన జీవనసరళిగా రూపొందింది. శ్రీ శంకరులు ఆ సమయంలో అవతరించి, సనాతన ధర్మాన్ని పునరుద్ధరించారు. సనాతన ధర్మంలో వున్న వివిధ శాఖలలో వున్న విబేధాలను తన అద్వైత సిద్ధాంతంతో సమసిపోయేలా చేశారు. ముఖ్యంగా హరి, హర అభేధాన్ని వక్కాణిస్తూ భగవద్గీత, విష్ణుసహస్రనామములకు భాష్యములు, సౌందర్యలహరి, శివానందలహరి వంటి గ్రంథములు రచించారు.

శ్రీ శంకరుల తరువాత పన్నెండు శతాబ్దాములకు జన్మించిన భగవాన్ శ్రీరమణ మహర్షుల జీవితంలోని ఒక ముఖ్య ఘట్టాన్ని, శ్రీ శంకరుల జీవితంలోని ఘట్టంతో పోల్చిచూద్దాం.

శ్రీ శంకరులు ఒకనాడు ఒక విపరీత రూపి అయిన చండాలుడు, నాలుగు భయంకరమైన శునకములతో తన దారికి అడ్డురావడం గమనించి "గచ్ఛ దూరమ్" అని అరిచారు. కాని ఆ చండాలుడు ఇంకా దగ్గరగా వచ్చి "నీవు నన్ను దూరంగా వెళ్ళమనడం సరిగాదు. ముఖ్యమైన ఉపనిషద్వాక్యాలను చూడు, ఏక మేవాద్వితీయం బ్రహ్మ, నేహనానాస్తికిఞ్చన, ఏష ఆత్మ, సత్యం జ్ఞాన మనంతం బ్రహ్మ మొదలగునవి ఆత్మరూపాన్ని అనేక విధాలుగా చెబుతున్నవి. ఆత్మ త్రికాలలోను ఒకే రీతిగా శాశ్వతంగా ఉండటం చేత సత్యమై

ఒప్పుచున్నది. ''ఆత్మ అజ్ఞానరహితం, జ్ఞాన స్వరూపం అవడం చేత బోధరూపమై విలసిల్లుతున్నది'' అంటూ సాక్షాత్తు మహేశ్వరుడైన ఆ చండాలుడు, జగద్గురువైన ఆదిశంకరులకు పరిపూర్ణాత్మ ప్రబోధం చేస్తాడు.

నీ దేహమందు ఆత్మ ఎలా సాక్షీభూతంగా వున్నదో, నా దేహ మందు కూడా అట్లానే వున్నది గదా. గచ్ఛదూరమ్ అన్న ఒక్క మాటతో అజ్ఞాని వైపోయావు అంటూ చండాలుని రూపంలో, నాలుగు వేదాలను శునకరూపంతో తీసికొని వచ్చిన పరమశివుడు, జగద్గురువుగా పరిగణింపబడ్డ శ్రీశంకరులు తన ఆత్మజ్ఞానాన్ని పరాకాష్ఠకు తీసికొని వెళ్ళేందుకు దోహదం చేస్తాడు.

ఇలాంటి సంఘటనే, భగవాన్ శ్రీరమణమహర్షి జీవితంలో జరుగగా, ఆయన దానిని ఏ విధంగా ఆత్మ అద్వితీయతను బోధించేందుకు ఉపయోగించుకున్నారో చూద్దాం.

ఒక మాట ఒక భక్త బృందం వచ్చి ఆశ్రమం బయట నిలబడ్డారు. భగవాన్ వాళ్ళని లోపలికి రమ్మన్నారు. కాని వాళ్ళు భగవాన్ మాకు లోపలికి వచ్చేందుకు అనుమతి లేదు అన్నారు. అలాగా అయితే నేనే బయటకు వస్తాను, అని బయటకు వచ్చి వాళ్ళలో కలిసిపోయి, కొంత సమయం గడిపారు.

శ్రీశంకరులు, అనుభవపూర్వకంగా నేర్చుకొన్న ఆత్మజ్ఞానాన్ని, శ్రీరమణ మహర్షులు తన పూర్వవాసనతో సహజంగా సిద్ధింప జేసుకొన్నారని, మానవాళికి ఆత్మ యొక్క స్వరూపాన్ని, తెలియ జేయటానికి ఇటువంటి ఉదంతాలను సృష్టించుకొన్నారని, దీని వల్ల మనకు తెలుస్తోంది.

శ్రీ శంకరుల జయంతి, వైశాఖ శుద్ధ పంచమినాడు జరుప బడుతున్న సందర్భంగా, ఆయన, భగవాన్ శ్రీరమణ మహర్షుల జీవితాలలోని ఒక ముఖ్య ఘట్టం స్మరించుకొంటున్నాం.

# ప్రేమాభిమానాలు

ఆంగ్ల మూలం: డా॥ కే.యస్. గారి 32వ ప్రవచనం

తెలుగు అనువాదం: తాడిమేటి సత్యనారాయణ

అరుణాచలా! ఎవరికొరకు నీవు నన్నేలుకొంటివి? ఏలుకొన్న నీవే ఇపుడు నన్ను వదలివేస్తే లోకం నిన్ను నిందించునే అని భగవాన్ అరుణాచలునితో అన్నారు. ఒక్కొక్కసారి భగవంతుడు మనని స్వాధీన పరచుకొన్నాడనే భావం కల్గుతుంది. అది ఎంత కాలమయినా సరే, భగవంతుడు మనని స్వాధీనపరచుకోవాలే తప్ప మనం ఆయన్ని స్వాధీన పరచుకోలేము. అపుడు మనకెంతో ఆనందం కల్గుతుంది. కొంత కాలానికి మనం ఆయన స్వాధీనంలో లేము అనిపిస్తుంది. అపుడు, భగవంతుడా ఎందుకు నన్ను వదలివేశావు? సదా నిన్ను నీ స్వాధీనంలో ఉంచుకొంటారనుకొన్నాను అని విలపిస్తాడు. గతంలో ఎందరో యోగులు, ఋషులు, సన్యాసులు ఈ మాటే అన్నారు. వారన్నది మన కోసమే. వారందరూ భగవంతుని వశమైనవారు. అందు గర్వానికి, అభిమానానికి చోటు లేదు. ఈశ్వరుని వశమైనపుడు వ్యక్తిత్వం లేదు. ఆయన ఎట్లా గడిపేస్తాడో అట్లాగే నడవాలి. అట్టి వైఖరే అవలంబించాలి. అట్లాంటి వైఖరి మనకుందా? ఉండదు. మనం ఎదురు చూడనపుడు లభిస్తుంది. మనకు లభించిందని గ్రహించగానే పోతుంది. ఇది మాటలలో చెప్పలేని అనుభవం.

మనం స్నేహితుల మధ్యలో వున్నప్పుడు ఎంతో ఆనందంగా ఉంటాము. ఆ స్నేహంలోని మాధుర్యాన్ని ఆస్వాదిస్తాము. ఎప్పుడైనా స్వాధికారం ప్రదర్శిస్తే ఆ స్నేహం కూలిపోతుంది. స్నేహబంధంలో ప్రేమాభిమానాలు ముఖ్యం. స్వాధికారం, దర్పం పనికి రాదు. ఆ

ప్రేమలో కూడా అసంతృప్తి, వివాదాలు, లేదా నిర్బంధాలు ఉంటే అది ప్రేమ కానేరదు. మనం పిల్లలను ప్రేమిస్తున్నాము. అది సహజంగా పుట్టుకొచ్చే ప్రేమ. దాంట్లో నిర్బంధం లేదు. అది సహజమయిన ప్రేమ. ఇరుగు పొరుగు వారు మన పిల్లలను గురించి ఎటువంటి వ్యాఖ్యలు చేసినా, మన పిల్లలను మనం ప్రేమించక మానం. అది లెక్కలకి అందనిది. తర్కానికి, వాదనలకతీతమయినది ఆ ప్రేమ. ఇట్లాగ ప్రేమిస్తే నాకొచ్చే లాభం ఏమిటి? ప్రయోజనం ఏమిటి? అని తర్కించుకొంటే అప్పుడు అందు ప్రేమలేనట్లే.

ఎప్పుడు మనం ఒకరిని అభిమానిస్తాం? ప్రేమిస్తాం? అందు లెక్కలు లేవు. ఆ వ్యక్తిని గురించి రాత్రి పగలు ఆలోచిస్తాం. ఆ వ్యక్తి లేనిదే బ్రతుకలేమనిపిస్తుంది. ఒక వెలితి కనబడుతుంది. ప్రేమను వ్యక్తపరచడానికి ఏదో చిన్న చిన్న బహుమతులనందజేస్తాము. అవతల వ్యక్తి ఎంతో సంతోషిస్తాడు. ఆ వ్యక్తి ఇచ్చిన బహుమతి యొక్క విలువ ఎంత అని ఆలోచించడు. ఎంత చిరుకానుక అయినా ఎంతో సంతోషంతో స్వీకరించి సంబరపడిపోతాడు. తల్లి తన బిడ్డకి ఒక లడ్డు ఇస్తుంది. ఆ బిడ్డ ఆ లడ్డు నుండి ఒక ముక్క తీసి తండ్రికో మరెవ్వరికో ఇస్తుంది. తీసుకొన్న వ్యక్తి ఎంతో సంతోషపడతాడు. మురిసిపోతాడు. కాని మరొక వ్యక్తి ఎవరయినా ఒక చిన్న లడ్డు ముక్క ఇస్తే "ఇతను పరమలోభి. ఇచ్చేది ఏదో లడ్డు ఇవ్వచ్చుగా" అని అనుకొంటాడు. కాని చిన్నబిడ్డ ఇస్తే పొంగిపోతాడు. తిరుపతి వెళ్ళి, వెంకటేశుని దర్శించి, లడ్డు ప్రసాదాలతో తిరిగి వస్తాము. పరిచయమున్న ఒక సంపన్నునికి ఒక లడ్డు మీ కోసం తెచ్చాను అని ఇస్తే, అది దేవుని ప్రసాదమని గ్రహించి కళ్లకద్దుకొని ఎంతో భక్తిశ్రద్ధలతో తీసుకొంటాడు. అట్లాగే

దేవాలయానికి వెళ్లి అర్చన బుట్టను పూజారికి ఇచ్చి అర్చన చేయ మంటాము. అర్చనానంతరము కొంత తిరిగి ఇస్తాడు పూజారి. ఆ క్షణం అది మనది కాదనే భావం మదిలో మెదలి, ఇది భగవంతుని ప్రసాదం అని భక్తి పరవశంతో పొంగి పోతాము. ప్రేమతో ఇతరులకు ప్రసాదాన్ని పంచుతాము. నాది అన్నది పోయి, ప్రేమతో అందరితో పంచుకొంటాము. ఇందు సహజమైన ప్రేమాభిమానాలు కనబడతాయి గాని లెక్కలు, తర్కాలు కానరావు.

కనుక మన పిల్లలయినా, మరొకరయినా, మరొకరి కొరకు త్యాగం చేస్తాము. ఒక్కొక్కసారి ఈ సమాజాన్ని, ప్రపంచాన్ని కూడా త్యాగం చేస్తాము. కారణం మరొకరి ఆనందం ముఖ్యం అనే ప్రధానమయిన భావం. కాని స్వలాభం, స్వాధికారం ప్రకటిస్తే స్నేహబంధం తెగిపోతుంది. స్నేహబంధం చక్కగా నెలకొనాలంటే అందు స్వార్థం, స్వలాభం, లెక్కలు పనికి రావు. ప్రతి వారినీ వారి గుణాలని లెక్కించ అంగీకరిస్తే ప్రేమాభిమానాలు చిగురిస్తాయి. అంతేగాని వాళ్లు ఇలా గుంటే బాగుండేది, అలావుంటే ఇంకా బాగుండేది అని లెక్కలు వేస్తే, ఒకటే ఋజువవుతుంది. ఏమిటది? మనం ఎవరో మనకే తెలియదు. ఇతరులు అంటే ఎవరో కూడా తెలియదు. ఇట్లాంటి పరిస్థితుల్లో ప్రేమాభిమానాలు ఎట్లాగ చిగురిస్తాయి?

భగవాన్ శ్రీరమణ ఎవ్వరికీ సలహాలిచ్చేవారు కాదు. కాదు కూడదని ఎవరైనా బలవంతం చేస్తే ఏదో రెండు మాటలు చెప్పేవారు. తర్వాత ఎందుకు ఆ మాటలని పాటించలేదని ప్రశ్నించేవారు కాదు. దానికి కారణం ఇతరులపై ప్రేమ. ఒకరు పయనించే దారిలో అడ్డు రాకూడదనే తత్త్వం వారిది. ప్రేమాభిమానాలలో స్వేచ్ఛ ఉండాలి. స్వేచ్ఛ

నివ్వాలి. అంతేగాని నా దారిలోనే వారు పయనించాలనే నిబంధన పనికి రాదు. ప్రేమ ఉన్నచోట నిబంధనలుండవు. ప్రతి వ్యక్తి సంతోషంగా ఉండాలి అనే భావమే ప్రధానం. బదులు నాకేమి వస్తుందని ఆశించకూడదు. భగవాన్ అందరికీ, అన్నివేళలా అందు బాటులో ఉండేవారు. అనుగ్రహం కొరకు ప్రార్థించని వారికి సహితం అనుగ్రహాన్ని అందజేసేవారు. ఎందరో భక్తులు వారితో ఎన్నో ఏళ్ల తరబడి నివసించారు. అయినా శ్రీరమణుల అనుగ్రహం దొరకలేదు అని చింతించలేదు. ఎట్లాగ తెలుసు? అదే భగవాన్ ''అరుణాచలా ఎవరి కొరకు నన్నేలుకొన్నావు? ఏలుకొన్న నీవే ఇపుడు నన్నొదిలితే లోకము నిందించదా?'' అని అరుణాచలుని ప్రశ్నించారు.

కనుక ఒకరిమీద మన అభిప్రాయాలను రుద్దకూడదు. వారిని విధించరాదు. మీ అభిప్రాయాలు మీవి. ఇతరులు ఏమి చేసినా మనం విమర్శించటం కాని, తీర్పు చెప్పటం కాని తగదు. మన చుట్టూ ఉన్న మనుషులు ఎన్నో చేస్తూంటారు. వాటిని మనం పట్టించుకొని, విమర్శించి, తీర్పు చెప్పటం తగని పని. ప్రతి వ్యక్తినీ వారిని యధాతథంగా అంగీకరించి, గౌరవించి, అడిగితేనే సలహాలిస్తే సబబు. ఒకరిని మార్చాలనుకోవడం మంచిది కాదు. మార్పు కేవలం భగవంతుని కృప ఉంటేనే జరుగుతుంది. అప్పుడే స్నేహాభిమానాలకి అర్థం వుంటుంది. ఒకరిని అర్థం చేసుకొని, కరుణతో ప్రేమాభిమా నాలతో మెలగటమే నిజమైన ప్రేమ. అదొక దీప్తి. పొగ లేని జ్వాల.

అరుణాచల శివ! అరుణాచల శివ! అరుణాచల శివ! *(సశేషం)*

రచయిత హైదరాబాదు రమణకేంద్రంలో భక్తులు

# రమణతత్త్వం

(గత సంచిక తరువాయి) జి.వి. రామకృష్ణ మూర్తి

"ప్రాణబంధనాత్ లీన మానసమ్ ఏక చింతనాత్ నాశమేత్యదః" ప్రాణశక్తి సంధానంచే లీనమయిన మనస్సు విశ్వవ్యాపితమైన ఆ పరమాత్మ శక్తితో మమేకమయినపుడు నాశనమైపోతుంది. మనసనే మంచుముక్కను ఏక చింతన అంటే అద్వైత భావాన్ని అనుభూతి చెందటమనే సాధన ద్వారా వేడి చేస్తే మంచి నీరుగా మారి ఆత్మ అనే నీటిలో కలిసి పోతుంది. ఉన్న ఒకే వస్తువును చింతిస్తే మనస్సు అస్థిత్వాన్ని కోల్పోతుంది. నిజమైన గమ్యాన్ని పొంది ప్రశాంత మవుతుంది. ఏ చంచలమైన మనస్సు ఇప్పటి వరకూ మిమ్ములను ఇబ్బందులు పాలు చేసిందో అదే మనోశక్తి, నదీజలం సముద్రంలో కలిసి తన గుణమును మార్చుకున్నట్టు, ప్రశాంత స్థితిని పొందుతుంది. నిశ్చలమవుతుంది.

"మానసం తు కిం మార్గణేకృ తే నైవ మానసం మార్గ ఆర్జనాత్" నిజానికి మన బంధమునకు, మోక్షమునకు కారణమయిన ఈ మనసు అనేది ఏమిటని ప్రశ్నించుకుని, అన్వేషణ ప్రారంభిస్తే, మనసు అనేది లేదని నిశ్చయంగా తెలుస్తుంది. ఆ ఎరుకయే నీ జీవిత గమనమునకు నిజమైన దారి. ఇంత వరకు మనసే అన్ని సమస్యలను సృష్టిస్తుందంటూ తెలియచేసిన భగవాన్, ఈ శ్లోకంలో మనసనేదే లేదంటూ చెప్పటం మనకు ఆశ్చర్యం కలిగిస్తుంది. కాని మహర్షుల మాటలు అనుభవసారములు. వాటి నర్థం చేసుకోవాలంటే విశ్లేషణ కావాలి. మేఘావృతమైన ఆకాశంలో కళ్ళు మిరుమిట్లుగొలిపే కాంతి

రేఖను చూసి ''మెరుపు మెరిసింది'' అంటాం. కాని నిజానికి ''మెరుపు'' అంటూ ఏదీ లేదు. రెండు మబ్బులు ఒక దానితో ఒకటి ఢీ కొన్నప్పుడు గొప్పకాంతి ద్యోతకమయింది. అంతేకాని మెరుపునకు ప్రత్యేకమైన అస్థిత్వం లేదు. మనసు కూడా అంతే. ఇంద్రియము ఇంద్రియార్థము లతో కలిసినపుడు ''మనసు'' ప్రకటితమవుతుంది. నిన్ను పరుగెత్తిస్తుంది. నిజానికి మనసు పరుగిడుతుంది అనటంలో ఔచిత్యం లేదు. ఎందుకంటే ఏది పరుగెడుతుందో అదే మనస్సు కాబట్టి, మనలోని ఈ పరుగెత్తే స్వభావమే మనసు. అందుకే పెద్దలంటారు

భగవంతుడు + మనసు = మానవుడు

మానవుడు - మనసు = భగవంతుడు.

ఆ మనసే నీకు ''అహం'' భావాన్ని కలిగిస్తోంది. అస్థిత్వం లేని చంచలమైన మనసు అద్భుతమైన అద్వైత భావాన్ని ప్రభావితం చేసి నిన్ను అవస్థల పాలు చేస్తోందని ఈ క్రింది శ్లోకంలో వివరిస్తున్నారు భగవానులు.

అహమయం కుతో భవతి చిన్వతః

అయి పతత్యహం నిజవిచారణం

ఆ ''అహం'' భావాన్ని అంతం చేసుకోవాలంటే ఆ ''నేను'' అనేది ఎక్కడ అంటుతున్నదో అన్వేషణ చేయాలి.

ఆ అన్వేషణే ఆత్మ విచారణ. ఆ ఆత్మవిచారణతో నీలోని ఆ నేను పతనమవుతుంది అంటూ అద్భుతమైన ఆత్మజ్ఞానం ఆవిష్కరిస్తున్నారు భగవాన్.

''మరణభీతి'' ఎలా పోతుందని కావ్యకంఠ గణపతిముని అడిగిన ప్రశ్నకు మరణభీతి ఎవరికున్నదో ఆ ''నేను'' యొక్క మూలాన్ని

వెదకండి. అప్పుడు మరణభీతి పోతుందని తెలియజేశారు రమణులు. అన్ని వృత్తులు ''అహం'' వృత్తిని ఆశ్రయిస్తే ఈ ''అహం'' వృత్తి దేనిని ఆశ్రయించి ఉన్నది. ఆ విచారణ కొనసాగిస్తే మనకు విశ్వమంతా వ్యాపించిన చైతన్యమే దర్శనమిస్తుంది. అలలకు మూలం ఏమని విచారిస్తే సాగరమేనన్న సత్యం బోధపడినట్టు ''అహం'' వృత్తి మూలమే మని ఆత్మవిచారణ చేస్తే అంతా ఆ పరమాత్మ తత్త్వమే నన్న అద్వైత భావన గోచరిస్తుంది. అందుకే మూడు పదుల శ్లోకములలో విలసిల్లిన ఉపదేశసారం ఈ సత్యాన్ని తెలుసుకోవటమే నిజమైన తపస్సు అని తెలియజేసి ముగుస్తుంది.

అహమపేతుకం నిజ విభానకం
మహదిదం తపో రమణవాగియం

''నేను'' అనునది లేని స్వస్వరూపానుభవమే ఉత్కృష్టమైన తపస్సు అని భగవాన్ రమణుల దివ్యవాణి పలుకుచున్నది. మానవుడు ఆనందం కోసం ఎన్నో తపస్సులు చేస్తున్నాడు. శరీరాన్ని నానా రకాలుగా హింసించుకొనే తామసిక ప్రయోగాలు ఆచరిస్తున్నాడు. ఇలాంటి తపస్సుల కంటే విలక్షణమైన మహత్తర తపస్సు ''నేను'' అనేది లేకుండా ఉండగల నిజమైన తపస్సు. ''నేను''కు వాచ్యార్థమైన అహంకారం లేకుండా వర్తించగలిగితే అది ఒక మహత్తర తపస్సై పోతుంది.

అరుణాచల శివ! అరుణాచల శివ! అరుణాచల శివ! అరుణాచలా అరుణాచలమనుచు స్మరియించు వారల అహము నిర్మూలింపు మరుణాచలా! *(సమాప్తం)*

**రచయిత వృత్తి: సైంటిఫిక్ ఆఫీసర్, ప్రవృత్తి: రామకృష్ణగా ఆధ్యాత్మిక వేత్త, టి.వి.లో ఆధ్యాత్మిక ఉపన్యాసకులు.**

# శంకరుని పరిత్యాగం

ఆంగ్ల మూలం: మాడుగుల ఇందుశేఖర శాస్త్రి

(గత సంచిక తరువాయి) తెలుగు అనువాదం: పింగళి సూర్యసుందరం

ఆ తరువాత సంవత్సరమంతా కార్యనిమగ్నులయ్యారు ఆచార్యుల వారు. వారివద్ద సాహిత్యమూ, వ్యాకరణమూ, తర్కమూ, వేదాంతమూ అభ్యసించే శిస్యులనేకులుండేవారు. గురువుగా కూడ గొప్పకీర్తి నార్జింప నారంభించారు. వారి బోధనా పద్ధతి అందరికీ నచ్చేది. శిష్యులనే, చదువుకొని అర్థం చేసుకోవటానికి ప్రయత్నించమనేవారు. స్వతంత్రంగా విశ్లేషణ చేసుకోవటానికి ప్రోత్సహించేవారు. ఈ వివేచనాపటిమ శిష్యులకు ఉత్తరోత్రా ఎంతో ఉపయోగించేది. తన విధికృత్యాలను కూడ ఆచార్యులవారు నిర్వహించేవారు. భావికాలాలో కర్మకాండ కంటె జ్ఞానమే ఆత్మసాక్షాత్కారానికి ఉత్తమమైన సాధనమని ఆయన చెప్పటానికి పూర్వరంగం, ఈ రెండు విధానాలలో ఆయనకి గల అనుభవమే. బంధువులు వివాహ ప్రసక్తి తెస్తే అందు తనకి ఆసక్తి లేదనీ, మాతృసేవే తన ధ్యేయమనీ వారించేవారు.

ఆ బ్రహ్మచారి సంయమన సచ్ఛీలాలను దేవతలూ, ఋషులూ మెచ్చుకొన్నారు. ఒకనాడు, ఆచార్యుని గృహానికి ఉపమన్యుడు, దధీచి, గౌతముడు, అగస్త్యుడు అనే నలుగురు ఋషులు విచ్చేశారు. సామాన్యులు దివ్యచక్షువులను పోగొట్టుకొన్న ఈ కలికాలంలో అటువంటి మహనీయులు తమ నివాసానికి రావటాన్ని తల్లీ తనయుడూ ఎంతో స్తుతించారు. వారిని యధోచితంగా సత్కరించారు. పితృదేవతల లోకాల గురించీ, వారి పట్ల తమ విధుల గురించీ అడిగి ఆ ఋషుల నుండి ఎన్నో విషయాలను గ్రహించారు.

ఆచార్యుని తల్లి ఉండలేక వారిని ఇట్లా అడిగింది "మహర్షులారా-

మీ రాకతో మా ఇల్లు పావనమయింది. మీ దర్శనమే మా కల్మషాన్ని కడిగి వేస్తుంది. మా పట్ల మీ అనుగ్రహాన్ని పురస్కరించుకొని మిమ్మల్ని ఒక ప్రశ్న అడగటానికి సాహసిస్తున్నాను - నా చిట్టితండ్రి శంకరుడు సకల విద్యాపారంగతుడయ్యాడు. అలౌకిక శక్తులు కలవాడయ్యాడు. వీటిని చూస్తే నాకు భయం వేస్తోంది. ఇతడు సామాన్య బాలుడుగా నాకు తోచటం లేదు. అందువల్లనే నాకు దిగులు. ఈ దిగులుతోనే అడుగుతున్నాను - ఇతని భవిష్యత్తు ఎలాగుంటుంది. మీవంటి త్రికాలజ్ఞులు, కాలాతీతులు అన్నీ ఎఱిగి ఉంటారు. ఈ ప్రశ్నకి సమాధాన మిచ్చి నా మనస్సు కుదుటపడేటట్లు చేయండి''.

అందరి తరుపునా ప్రాతినిధ్యం పూని అగస్త్యుడు కరుణతో ''అమ్మా నీవూ నీ భర్తా త్రిచూరులోని శివాలయంలో పూనిన దీక్షవల్లనే శంకరు డుద్భవించాడని గుర్తుందా? నీ భర్తకి దర్శనమిచ్చినప్పుడు శివుడు దీర్ఘాయుష్మంతుడై అప్రయోజకుడైన కొడుకు కావాలో, అల్పాయుష్కు డైన ప్రతిభావంతుడైన కొడుకు కావాలో కోరుకోమన్నపుడు నీ భర్త రెండవకోవ కొడుకునే కోరుకున్నాడు. మీకు పరమోత్కృష్టమైన సంతతి ననుగ్రహించటానికై శివుడే నీ కడుపున పుట్టాడు - ఆయన కంటె ఉత్కృష్టులెవరు మరి? నీ పిల్లవాని అలౌకిక శక్తులకు కారణమిది. అతని భవిష్యత్తంటావా - అతను లోకంలో పదహారు సంవత్సరాల కంటె ఎక్కువ ఉండడు అయినా'' అంటూ, దయామయుడే అయినా ఔచిత్యమెఱుగని అగస్త్యుడు ఆ బాలుని భవితవ్యం గురించి ఇంకా ఎన్నో వివరాలు చెప్పబోతుంటే మిగిలిన ఋషులు తిరిగి వెళ్లే సమయ మయినదంటూ అతనికి అంతరాయం కలిగించారు. అయినా, అగస్త్యుడు వెళ్లేముందు ఆరంభించిన వాక్యాన్ని ''అయినా కొన్ని పరిణామాల వల్ల అతనికి మరో పదహారు సంవత్సరాల ఆయుర్దాయం కలుగుతుంది'' అంటూ పూర్తిచేశాడు. తాను ఎట్టి పరిస్థితులలో

మాతృమూర్తి అయినదో ఎఱుగక పోవటం వల్ల ఇప్పుడు తెలిసిన వివరాల వల్ల ఆమె కలవరపడింది.

ఆవెం నోదార్చటానికి ఆచార్యులవారు అనేక విధాల ప్రయత్నించారు. "అమ్మా నీవు దేని గురించి ఇంత కలవరపడుతున్నావో నా కర్థంకావటం లేదు. ఈ సంసారంలో బ్రతకటమే దుఃఖంతో కూడినది. అసలు పుట్టకుండా ఉంటేనే బాగుండునని మానవులు అనుకొంటూనే ఉంటారు. ఈదురు గాలుల వల్ల చినిగిపోయే పట్టుకేతనం వంటిది జీవితం. నిర్ణీతదినం నాడు ఈ తనువు రాలి పోతుందని ఎంతటి తెలివితక్కువ వారికైనా గ్రహింపు ఉంటుంది. కాని యోగులకు తెలిసిన విషయమిది. ఈ సంసార చక్రంలో ప్రతివాడూ కోటానుకోట్ల సార్లు పుట్టుతాడు గిట్టుతాడు. తనయునిగానో, తండ్రి గానో, భర్తగానో, కుమార్తెగానో, తల్లిగానో, భార్యగానో - ఏదో ఒక పాత్రలో విరామంలేని విధంగా జన్మిస్తూనే ఉంటాడు. నిజమైన శాశ్వతమైన ఆనందం పొందటానికి ఒకే ఒక మార్గం ఆత్మజ్ఞానానికి దారిని చూపే సంసార త్యాగమే నమ్మా. ఆ స్థితిని నేను ఎంచుకొని, స్వల్పమైన ఈ జీవితకాలంలో ఆత్మసాక్షాత్కారాన్ని పొందటానికి అనుమతి నివ్వు" అన్నారు.

కుమారుడు అల్పాయుష్కుడన్న తలంపు కంటె, అతని ఈ కోరిక ఆమెనింకా కలవరపెట్టింది. ఎంతో దిగులుగా ఆమె "అలా ఎప్పుడూ అనకు నాయనా. నా పేద గుండె పగిలిపోతుంది. నీవు ఎక్కువ కాలం బతకవని తెలిసినా, నిన్నొక గృహస్థుగా చూడాలనే నా కోర్కె. ఎంత తక్కువ కాలమైనా సరే నీవంటి వానికి భర్తగా పొందటానికి ఏ యువతియైనా గర్వపడుతుంది. నీ వంటివానికి భార్య అవటం వల్ల ఆ స్త్రీకి ఎంతో పుణ్యం లభిస్తుంది. నా మాటవిని ఈ వృద్ధురాలికి సంతోషం కలిగించు నాయనా" అన్నది.

తల్లి విచిత్ర వాదం ఆచార్యులకు వినోదం కలిగించింది. కొడుకుపై గల మమకారం ఆమెచే ఇతరులకు కలిగే కష్టాన్ని విస్మరించేట్టు చేసింది. యుక్తవయస్సులోనే ఒక యువతి వితంతువైనా ఫరవాలేదు, తాను మాత్రం మనుమలతో కాలం గడపవచ్చునట! మాయ అంటే ఇదే. తాను ఎంత వారించినా ఏమీ ప్రయోజనముండదని గ్రహించారు. ఆ విషయం చర్చించటానికి ఇంకా కావలసినంత సమయమున్న దంటూ మౌనం వహించారు. కాని చిక్కేమిటంటే శాస్త్ర ప్రకారం తల్లి అనుమతిలేనిదే అతడు సన్యాసికాలేడు. తగిన సమయం కొరకు వేచి యుండి, తన ప్రార్థనను మళ్లీ విన్నవించుకొందామనుకొన్నారు.

కొన్నాళ్ల తరువాత ఆయన తల్లితోసహా స్నానానికై నదికి వెళ్లారు. ఆమె బట్టలు ఉతుక్కొంటూండగా, ఆయన నీటిలో జొరబడ్డారు. ఉత్తర క్షణం ఆమెకు కుమారుని ఆర్తనాదం వినబడింది. ''అమ్మా నా కాలిని ఒక మొసలి పట్టుకొంది. ఎంత ప్రయత్నించినా కాలుని విడిపించుకోలేక పోతున్నాను. ఏమి చేయాలో తోచటం లేదు'' అప్పటికే ఎఱ్ఱబడిన ఆయన ముఖమొక్కటే నీటిపై నుండి కనబడుతోంది. ఆమె గుండెలను బాదుకోవటం తప్ప ఏమీ చేయలేకపోయింది. ''నా భర్త కొద్ది సంవత్సరాల క్రితమే పోయారు. అప్పటినుండీ ఈ కొడుకే నాకు ఆశగా మిగిలాడు. ఈ ఆధారం కూడా ఇప్పుడు పొయేట్టుంది భగవంతుడా, ఇంత నిర్దయయేల? ఏం చేయగలను? ముందుగా, నా ప్రాణాలు పోయినా బాగుండు'' అంటూ విలపించింది.

గిలగిలలాడుతున్న కుమారుని చూచి ఆమె విలవిలా ఏడ్వసాగింది. అప్పటికే బాగా నీరు మింగేసిన ఆ బాలుడు అతి కష్టమ్మీద ''అమ్మా దీనికి ఒక పరిష్కారముంది. ప్రమాదావస్థలో ఉన్నప్పుడు సన్యాసం స్వీకరిస్తే ప్రమాదం తప్పుతుందని శాస్త్రం చెపుతుంది. ఈ మొసలిపట్టు నుంచి తప్పించుకోవాలంటే నేను ఆ పద్ధతినే అవలంబించాలను

కుంటాను. ఈ సంసారాన్ని త్యజించటానికి నాకు అనుమతి అనుగ్రహించు'' అన్నాడు. పాపం, తాను సందిగ్ధావస్థలో పడింది. కుమారుని సూచనను ఒప్పుకోవలసి వచ్చింది. ఆమె అంగీకారం తెలిపిన వెంటనే ''సన్యస్తోహం'' అని మూడుసార్లు అన్నారు ఆచార్యుల వారు. ఆయన కాలు వీడింది. సంసారంతో తన బంధం తెగిపోయింద నటానికి సూచికగా యజ్ఞోపవీతాన్ని త్రుంచి వేసి నీటిలో విసరివేశారు.

శంకరునికి రెండు విధాల విముక్తి లభించింది. మొసలి పట్టు నుండి, ఆయన ఎంతగానో కాంక్షిస్తున్న సంసారబంధం నుండీను. అదంతా భగవదేచ్ఛయేనని అనుకొన్నారు. ఆఖరి సమయంలో ఆయన రక్షింపబడ్డారు, తల్లి సంతోషించింది. ఇక మనుమల ఆశలేకపోయినా, కొడుకైనా బ్రతికాడని ఆమె కృతజ్ఞురాలైంది.

తన అభీష్టం సిద్ధించినా, తన వల్ల తల్లికి సేవలు జరుగవే అనీ ఆచార్యులవారు విచారించారు. ఆమెతో ఆప్యాయంగా ''అమ్మా నేను సన్న్యాసినైనా నీవు నా తల్లివి కాకపోవు, నేను నీ కుమారుణ్ణి కాకనూ పోను. నిన్ను ఎవరు చూస్తారని భయపడకు. నా ఆస్తికి వారసులయే మన బంధువులు నిన్ను చూస్తారు. నీవు చనిపోతే అంతిమ సంస్కారాలు వారు చేస్తారు'' అన్నారు.

''సన్న్యసించటం వల్ల నీవు బ్రతికావు, నాకు అంతే చాలు. నాకు వయస్సు ముదిరిపోయింది. ఆరోగ్యము అంతంత మాత్రమే, నా ఆఖరి ఘడియలు దగ్గరపడ్డాయనుకుంటాను. ప్రతి తల్లీ, తండ్రీ కోరుకునేది ఒక్కటే, వారి ఆఖరి క్షణాలలో కొడుకు దగ్గర ఉండాలనీ, అతని చేతుల మీదుగానే ఆఖరి సంస్కారాలు జరగాలనీను. అంతే కాని ఈ పనులను ఎవరో పరాయివారు చేయాలని కోరుకోరు. నేనూ అంతే! నా అంతిమ ఘడియలలో నీవు నా దగ్గరకు రావాలి, నీవే నా అంత్యక్రియలు

జరిపించాలి. కొడుకుకి ఉన్న ముఖ్యమైన విధి ఇదే. తనకి జన్మనిచ్చిన తల్లిదండ్రుల ఋణాన్ని ఈ విధంగా కొడుకు తీర్చుకుంటాడు''.

''అమ్మా, నా కర్థమైంది నీ మాట. నీ కోర్కెని తప్పక తీరుస్తాను. నీకు జబ్బు చేసినా, ఆఖరి ఘడియ దగ్గర పడుతోందనిపించినా, నన్ను ఒక్కసారి తలచుకో, వెంటనే నీ ప్రక్కన ఉంటాను. ఆ విషయం నీవేమీ సందేహించకు. నీకు అంత్యక్రియలు నేనే జరుపుతాను. అయినా, ఇప్పుడా విషయాలన్నీ ఎందుకు? కొత్తగా సన్న్యసించిన వాడు, గురువుని సంపాదించుకోవాలి. నేను వెంటనే గురువుని వెతుక్కుంటూ వెళ్లాలి. నా నిజతత్త్వమేమిటో తెలుసుకోవాలి. బూటకపు సిద్ధాంతలనన్నిటినీ ప్రక్కకు నెట్టేయ్యాలి. నన్ను ఆశీర్వదించి సెలవీయి తల్లీ''.

''నిన్ను మనసారా దీవిస్తున్నాను, నాయనా, నీ వెక్కడికి వెళ్లినా భగవంతుడు నీకు తోడుగా ఉండి నిన్ను కాపాడుగాక. అయినా నీ భోజనం గురించీ, నీ వసతి గురించీ నాకు బెంగగానే ఉంది. ఎక్కడ ఉంటావు? నీ ప్రయాణాలలో నిన్ను ఎవరు చూస్తారు?''

''అమ్మా, ఇంతవరకూ నా ఆలనాపాలనా చూశావు. ఇంక నేను ప్రపంచంలోకి వెళ్తున్నాను. నాకెవరు ఆహారమిస్తే ఆమే నా తల్లి. ఎవరు జ్ఞానమిస్తే వారే నా తండ్రి. నా శిష్యులే నా సంతతి, శాంతమే నా వధువు, ఏకాంతమే నా ఆనందం. నేను పూనిన దీక్షకు ఇవే నియమాలు''.

ఆ సాధ్వికన్నీటితో కొడుకుని కౌగలించుకొని, అయిష్టంగానే వీడ్కోలు చెప్పింది. తన కొడుకు సాక్షాత్తూ శంకరుడంతటి వాడన్నది ఆమెకేమీ సంతృప్తి నివ్వలేదు. ఆమెకు సంబంధించినంత వరకూ, శంకరుడు ఆమె చిట్టితండ్రే! *(సశేషం)*

- రచయిత: హైదరాబాదు రమణకేంద్రంలో భక్తులు
రచయితగా సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత

# ఆత్మసాక్షాత్కార సూత్రాలు

ఆంగ్లమూలసంకలనం: నండూరి శ్రీ రామ మోహన్

(గత సంచిక తరువాయి) తెలుగు అనువాదం: దోనెపూడి వెంకయ్య

## 3.51 జాగ్రత్తు, స్వప్నము, సుషుప్తి, తురీయము, తురీయాతీతము - ఈ అయిదు అవస్థలను గురించిన అవగాహన (స. 617)

మనిషికి అయిదు అవస్థలున్నాయి: అవి 1. జాగ్రత్తు, 2. స్వప్నము 3. సుషుప్తి, 4. తురీయము, 5. తుర్యాతీతము.

వీనిలో జాగ్రత్తు మేల్కొన్న స్థితి. ఈ జాగ్రదవస్థలో జీవుడు విశ్వ దశలోను, ఈశ్వరుడు విరాట్ దశలోను, హృదయ పద్మములోని అష్టదళములయందు కలిసి నెలకొని ఉంటూ, నేత్రముల ద్వారా పని చేస్తూ, జ్ఞానేంద్రియ కర్మేంద్రియముల ద్వారా, మిగిలిన అవయవముల ద్వారా వివిధ విషయముల నుండి నిత్యనూతన సుఖములను అనుభవిస్తుంటారు. బహుదూరము వ్యాపించియున్న స్థూలములగు పంచభూతములు, దశేంద్రియములు, పంచప్రాణములు. నాలుగు అంతఃకరణములు, ఇరువది నాలుగు తత్త్వములు - ఇవి అన్నీ కలిసి స్థూలశరీరముగా ఏర్పడతాయి. జాగ్రదవస్థ యొక్క లక్షణము సత్త్వ గుణము. 'అ' అను అక్షరము దీనిని సూచిస్తుంది. దీనికి అధిష్ఠాన దేవత విష్ణువు. స్వప్నము కలలతో కూడియున్న స్థితి. ఈ స్వప్నావస్థలో జీవుడు తైజస దశలోను, ఈశ్వరుడు హిరణ్యగర్భ దశలోను హృదయ పద్మములోని కర్ణిక యందు కలిసి నెలకొని ఉంటూ, కంఠము నందు పనిచేస్తూ, జాగ్రదవస్థలో ప్రోగుచేసుకున్న సంస్కార ఫలములను మనస్సు ద్వారా అనుభవిస్తుంటారు. సకల తత్త్వములు, స్థూల పంచభూతములు, మనస్సు, బుద్ధి, మొత్తము పదునేడు కలిసి స్వప్న

దేహముగా ఏర్పడతాయి. స్వప్నావస్థ యొక్క లక్షణము రజోగుణము 'ఉ' అనే అక్షరము దీనిని సూచిస్తుంది. దీనికి అదిష్ఠానదేవత బ్రహ్మ. ఇట్లు జ్ఞానులు చెబుతున్నారు.

సుషుప్తి గాఢ నిద్రాస్థితి. ఈ సుషుప్తిలో జీవుడు ప్రాజ్ఞ దశలోను, ఈశ్వరుడు 'ఈశ్వర' దశలోను, హృదయ పద్మములో కేసరముల యందు కలిసి నెలకొని ఉంటూ, సూక్ష్మమగు అవిద్య యొక్క సాయముతో బ్రహ్మానందాన్ని అనుభవిస్తుంటారు. కోడిపెట్ట పగటిపూట అంతటా తిరిగి, తిరిగి, రాత్రి కాగానే, తన పిల్లలను పిలిచి, తన రెక్కలతో కప్పి, నిద్రించుమాదిరిగానే సూక్ష్మజీవుడు అప్పటి జాగ్రత్ స్వప్నముల యొక్క అనుభవములను పూర్తి చేసుకొని, పిదప ఆ రెండు దశలలో ప్రోగుచేసుకొన్న సంస్కారములతో కారణశరీరములోనికి ప్రవేశిస్తాడు. ఆ కారణశరీరము అవిద్యానిర్మితమైనట్టిది. దీని లక్షణము తమోగుణము. దీనిని 'మ' అను అక్షరము సూచిస్తుంది. దీనికి అధిష్ఠాన దేవత రుద్రుడు.

సుషుప్తి శుద్ధ సత్‌స్థితి యొక్క అనుభవమే కాని మరేదీ కాదు. ఈ మూడు అవస్థలకు త్రిలోకములు, త్రిదుర్గములు, త్రిమూర్తులు ఇత్యాదిగా గల విభిన్న నామములు ఉన్నాయి. స్వరూపము ఎప్పుడూ, పైన పేర్కొన్నవిధంగా హృదయంలో ఉంటుంది. జాగ్రదవస్థలో హృదయమును వీడకుండా మనోవ్యాపారము లన్నింటినీ నిశ్చలము కావించి, కేవలముగా బ్రహ్మమును ధ్యానిస్తే, అట్టి స్థితిని తురీయము అంటారు. జీవుడు బ్రహ్మమునందు విలీనమై పోయినప్పుడు ఆ స్థితిని 'తురీయాతీతము' అంటారు. వృక్షలతాది వర్గము ఎప్పుడూ సుషుప్తిలో ఉంటుంది. జంతువులకు స్వప్న సుషుప్తులు రెండూ ఉంటాయి. దేవతలు సర్వదా జాగ్రద్దశలో ఉంటారు. మనుష్యులకు మూడు

అవస్థలూ ఉన్నాయి. జ్ఞానదృష్టిగల యోగి 'తురీయము'లోనే ఉంటాడు. అత్యుత్తమ యోగి తుర్యాతీతములో ఉంటారు. అవస్థా త్రయము సాధారణ వ్యక్తులకు ఒకదాని తరువాత ఒకటి వస్తూ పోతూ ఉంటుంది. తురీయము. తుర్యాతీతము - ఈ రెండూ అభ్యాసము వల్ల సిద్ధించి, మోక్ష ప్రాప్తికి సహాయకములుగా ఉంటాయి. జాగ్రత్ స్వప్నసుషుప్తులలో ప్రతి ఒకటి మిగిలిన రెండు అవస్థలనూ పరిహరించి, దేశగత కాలనియమాలకు పరిమితమవుతాయి కనుక అవి అసత్యములు.

మన జాగ్రత్ స్వప్నావస్థల అనుభవమే, చైతన్యము ఆత్మగా ఐదు అవస్థలకు ఆధారమనీ, అది ఎప్పుడూ అఖండంగా ఉండి, వాని అన్నింటినీ సాక్షిగా చూస్తున్నదనీ నిరూపిస్తున్నది. కాని సుషుప్తిలో ఉండే ఆ చైతన్య విషయంలో, ప్రతి మనిషి, "నాకేమీ తెలియదు, నేను బాగా హాయిగా నిద్రపోయాను" అని చెప్పటం మనకు తెలిసిన విషయమే. ఈ వాక్యము వలన మనకు రెండు వాస్తవాలు తెలుస్తున్నాయి. ఏమీ తెలియక పోవటం మొట్టమొదటిది. గాఢ నిద్ర వలన కలుగు సుఖము రెండవది. ఇవి నిద్రలో ఉన్నాయి, అనుభవంలోనికి వచ్చాయి. లేకపోతే అదే మనిషి జాగ్రదవస్థలో ఆ మాటలను చెప్పలేడు. అనుమానము అంటే అనుభవాల నుండి మనం చేరగలిగే అభిప్రాయము కూడా ఇదే విషయాన్ని రూఢిపరుస్తున్నది. సమస్త విషయములను కప్పివేసే చీకటిని కన్ను చూడగలిగినట్లే, ఆత్మ కూడా దృశ్య ప్రపంచాన్ని కప్పి వేసిన అజ్ఞానాంధకారాన్ని చూస్తున్నది. ఊగుతున్న ఆకుల గుబురుల నుండి తొంగి చూచే చంద్రకిరణకాంతుల మాదిరిగా, అవిద్యాంధ కారము, అత్యంత సూక్ష్మముగా క్షణకాలము మెరసి వేగముగా పోయే బ్రహ్మానందరస బిందువుల రూపములో ఆత్మ బయటకు వచ్చినప్పుడు

ఏమీ తెలియలేదు అనే చీకటి అనుభవగోచర మయింది. అయి నప్పటికీ ఆ ఆనందానుభవము ఇంద్రియములు, మనస్సు వంటి ఏ సాధనముల ద్వారానో కలిగినట్టిది కాదు. కాని అది సుషుప్తిలో చైతన్యము ఉండనే ఉన్నదన్న సత్యాన్ని రూఢిపరుస్తోంది. సుషుప్తిలో అజ్ఞానము ఉండటానికి గల కారణం ఏమిటంటే, అక్కడ సాపేక్షజ్ఞానము లేకపోవటమే. అలాగే సుషుప్తిలో ఆనందం ఎందుకు అనుభవగోచరమయింది అంటే, కలతకు కారణమైన తలపులు లేక పోవటం వల్లనే.

సుషుప్తిలోని ఆనందానుభవము నిజమే అయినట్లయితే, మనుషుల్లో ఏ ఒక్కరూ దానిని ఆ సమయంలో గుర్తించలేరే, ఎందు చేత? నీటిలో మునిగి, తనకు కావలసిన వస్తువును నీటి అడుగున కనుగొన్న వ్యక్తి, తాను నీటిలో నుండి బయటకు వచ్చే వరకూ, గట్టు మీద తన కోసం ఎదురు చూస్తున్నవారితో, తనకా వస్తువు దొరికినదన్న సంగతి చెప్పలేదు. అదే విధంగా, నిద్రబోతున్న వ్యక్తి, తాను వాసనల వలన తగిన సమయంలో మేల్కొల్పబడేంతవరకు, వాగింద్రియ ములతో సంపర్కము పెట్టుకోలేదు కాబట్టి, సుషుప్తిలో తనకు కలిగిన అనుభవాన్ని (సుషుప్తిలో ఉన్నప్పుడే) చెప్పలేడు. అందుచేత ఆత్మ సచ్చిదానంద ప్రకాశమని సారాంశము.

జాగ్రత్స్వప్న సుషుప్త్యవస్థలలోని అనుభవాలను పొందుతున్న వానికి క్రమంగా విశ్వ, తైజస, ప్రాజ్ఞులని నామములు. ఒకే వ్యక్తి ఆ ముగ్గురికీ ఆధారంగా ఉన్నాడు. అందుచేతనే వారు శుద్ధ ఆత్మ అని చెప్పబడే సచ్చిదానంద స్వరూపులుకారు. సుషుప్తిలోని అనుభవమును బ్రహ్మానందమని చెబుతున్నారు. తలపులు లేనందువలన కలిగిన అనుభవము కనుక, అది బ్రహ్మానందము యొక్క నిషేధ్య దశ

మాత్రమే అని చెప్పవలసి ఉంటుంది. ఐనా అది తాత్కాలికమైనట్టిదే. ఆ ఆనందము ఆభాసానందము, బ్రహ్మానందము యొక్క కుహనా రూపము. అది ఇంద్రియ విషయభోగముల వలన కలుగు ఆనంద భావన కంటె వేరు అయినది కాదు. సుషుప్తిలో ప్రాజ్ఞుడు ఆత్మతో ఏకమవుతున్నాడని చెబుతారు. కాబట్టి సుషుప్తిలో జీవత్వము బీజ రూపంలో ఉంటుందని చెప్పాలి. అన్ని అనుభవములకు ఆత్మయే ఆధారంగా ఉన్నది. వాని అన్నింటికీ అది సాక్షిగానూ ఉంది, ఆశ్రయము గానూ ఉంది. ఈ విధముగా బ్రహ్మము జాగ్రత్ స్వప్న సుషుప్తులనెడి అవస్థాత్రయము కంటె భిన్నమైనట్టిది. *(సశేషం)*

\- రచయిత హైదరాబాదు రమణకేంద్రంలో భక్తులు

# రచనలకు ఆహ్వానం

శ్రీ రమణజ్యోతిలో ప్రచురణార్థం రచనలను ఆహ్వానిస్తున్నాం. రచనలు వ్యవహారిక భాషలో ఉండాలి. భగవాన్ శ్రీరమణ మహర్షికి సంబంధించిన గద్య/పద్య/గేయ రూపాలలో 2 లేక 3 ఏ4 పేజీలకు పరిమితమైన స్వీయ రచనలుగా ఉండాలి. రచనలకు ఎట్టి పారితోషికము లభించదు. ప్రచురణకు అంగీకరింపబడని రచనలను తిరిగి పొందగోరువారు తగినంత పోస్టేజి (స్టాంపులు) అంటించబడి తమ అడ్రసు వ్రాయబడిన కవరును జత చేయాలి. రచయితలు తమ విద్యార్హతలు, వయస్సు, అడ్రసు, రచనా వ్యాసంగంలో తమ అనుభవం, తదితర వివరాలను క్లుప్తంగా తెలియపరచాలి.

# శ్రీ భగవాన్ పాద సన్నిధిలో (At the feet of Bhagawan)

ఆంగ్లమూలం: సుందరేశ అయ్యర్
(గత సంచిక తరువాయి) తెలుగు అనువాదం: జి. శ్రీహరిరావు

## శ్రీ భగవాన్ వివరించిన భక్త కన్నప్ప వృత్తాంతము

తమిళ కవీ, మహాభక్తుడూ అయిన శెక్కిలార్ రచించిన 'పెరియ పురాణం' శ్రీ భగవాన్ జీవితాన్ని యెంతో ప్రభావితం చేసిందన్న విషయం భక్తులందరికీ విదితమే. ఈ గ్రంథంలో 63 తమిళ శివ భక్తుల గాథలు పొందుపరపబడి వున్నాయి. వీరందరూ తమ తమ భక్తి పారవశ్యం వల్ల గానీ, పూర్వజన్మ సుకృతం వల్ల గానీ, తిరిగి ప్రాపంచికమయిన ఊబిలోనికి రాకుండునట్లు ఉన్నత స్థితి చేరుకున్న మహానుభావులు. నిజస్థితి పొందువారల విషయంలో శ్రీ భగవాన్ దృష్టిలో భక్తిమార్గము నకూ జ్ఞానమార్గమునకూ బేధముండెడిది కాదు. ఆ స్థితి పొందినప్పుడు జ్ఞానమే భక్తి, భక్తియే జ్ఞానము. ఈ రెండిటి సారూప్యము శ్రీ భగవాన్‌కు అనుభవైక్యము.

శ్రీ భగవాన్ తన నిరంతర మౌనముద్ర ద్వారా శ్రీ దక్షిణామూర్తి ప్రతిరూపముగానే గోచరించువారు. వారి బోధనలెప్పుడూ 'కార్య-కారణ' సిద్ధాంతమునే వక్కాణించుచుండెడివి. ఈ విషయంలో శ్రీ భగవాన్ చూపు ఉద్ఘాటన యెంతో బలీయంగా వుండటం వల్ల, చూపరులకూ, శ్రోతలకూ, వారి బోధన ఆర్ద్రతా, ఆత్మీయతా లేని ఒక తర్కముగా కనిపించుట కద్దు. కానీ శ్రీ భగవాన్ దగ్గర సంచరించిన వారికే వారి హృదయము అవగతమవుతుంది. నిజానికి శ్రీ భగవాన్‌కూ హృదయా నికీ లేశమంతయూ తేడా లేదు. బాధాతప్త జీవులను చూచి శ్రీ భగవాన్ హృదయం ద్రవించి పోయెడిది. శ్రీ భగవాన్ శిష్యులలో అగ్రగామీ,

మహాతపస్వీ అయిన శ్రీ కావ్యకంఠ గణపతి ముని యిలా శలవిచ్చారు:

శ్రీ భగవాన్‌లో జగదాచార్యులయిన ఆది శంకరుల జాజ్వల్య మయిన కాంతి నిండి వున్నది. శ్రీరామానుజుల వారి నవనీత హృదయ మున్నది. శ్రీ మధ్వాచార్యుల విశ్లేషణా శక్తి నిండి వున్నది.

తమ జీవితంలో అనేక సందర్భములలో శ్రీ భగవాన్ అనితర సాధ్యమైన భక్తిభావం ప్రదర్శించారు.

ఒక సందర్భంలో ఎవరో భక్తుడు, శ్రీ భగవాన్ చేతుల్లో తమిళ పెరియ పురాణ గ్రంథాన్నుంచారు. స్వామి చదవ నారంభించారు. కథా వర్ణనలో శ్రీ భగవాన్ నైపుణ్యము అనితర సాధ్యము. కొన్ని వందల కథలు చెప్పారు శ్రీ భగవాన్. ఆయన ఏకపాత్రాభినయము చూసి భక్తులు అచ్చెరువులయ్యేవారు. పాత్రోచితమయిన వారి ధ్వన్యను కరణా, చేష్టలూ, సంఘటనలకు అనుగుణమయిన కదలికలూ అందరినీ సంభ్రమాశ్చర్యములలో ముంచెత్తి వేశేవి. అలాంటి సందర్భ ములలో, భక్తులు హాలులో వుండు అవకాశమును యెట్టి పరిస్థితుల లోనూ పోగొట్టుకొనువారు కాదు. ఆ సన్నివేశాలు భక్తులకు ఎంతో లాభదాయకముగానూ, హృద్యమముగానూ వుండెడివి.

మహా భక్తుడయిన కన్నప్ప జీవితం చదవనారంభించారు శ్రీ భగవాన్. ఆయన జీవితంలోని విశేషాలూ, చిత్తూరు జిల్లా కాళహస్తి అరణ్యంలో ఆయన శివలింగాన్ని (కుడుమి దేవర్) కనుగొన్న వృత్తాంతమూ మొదలగు వివరాలన్నీ చదివారు. శివలింగానికి ఆయన కావించిన పూజా విధానము, అభిషేక జలాలను తన పుక్కిటిలో తీసుకు వెళ్ళిన తీరూ, పూజా పుష్పాలను తన శిరోజములనుండీ తీసిన పద్ధతులూ, ప్రసాదముగా తన కోసము వండుకున్న జంతు మాంసమూ

- అన్నీ చదివారు శ్రీ భగవాన్. ఆయనకు తను ఆచరించిన పద్ధతులను మించిన మార్గాలున్నవనే ఆలోచన లేదు, అవగాహన లేదు. ఆలయ పూజారి శివ గోచరియార్, పరమ పవిత్రమయిన శివలింగాన్ని యెవరో దుష్టుడు యిలా కళంకితము గావించుట కనుగొని పడ్డ బాధ శ్రీ భగవాన్ చదివిన పద్ధతిలో శ్రోతలందరికీ కళ్ళకు కట్టినట్లుగా గోచరమయినది. పూజా విధానములో పాటించు పద్ధతులూ, పఠించు మంత్రములూ అన్నీ శ్రీ భగవాన్ విపులీకరించిన విధానము భక్తులను ఆనందాశ్చర్య ములలో ముంచివేసినది.

చివరకు కన్నప్ప శివభక్తికి పరాకాష్టగా చెప్పదగు సన్నివేశము శ్రీ భగవాన్ చదవనారంభించారు. సదాశివుడు కన్నప్ప భక్తిని పరీక్షించు నెపంతో, ఆయన గొప్పతనము శివగోచరియార్‌కు తెలియచెప్పుటకు, శివలింగము ఒక కన్నులో నుండి రక్తము స్రవించునట్టి భ్రాంతి కలిగించెను. కన్నప్ప, స్వామి కళ్ళకు వలయు వైద్యము కొరకు కావలసిన మూలికలకై అటునిటు పరుగులు పెట్టి, ఆ ప్రయత్నము లన్నీ నిష్ప్రయోజనములగుటచే, తన కన్ను ఒకటి పెకలించి వేసి స్వామి కన్నుగా అమర్చి ఆ క్రియ ఫలించుటతో ఆనందాతిశయముతో నృత్యము గావించెను.

శివుని రెండవ కన్ను నుండి కూడా రక్త స్రావము కావుట చూసి కన్నప్ప తన రెండవ నేత్రమును పెకలించుటకు ఉద్యుక్తుడగుటను గాంచి, పరమేశ్వరుడు అతనిని వారిస్తూ 'ఆగు! కన్నప్పా' అను దృశ్య మును వర్ణించు సందర్భము రాగానే శ్రీ భగవాన్ కంఠము గద్గద మయినది. శ్రీవారి దేహమంతయూ చెమటలు పట్టినవి. రోమాంచితు లయినారు. కన్నీరు ధారలు కట్టినది. మాటలాడలేక పోయినారు.

హాలంతయూ నిశ్శబ్దము చోటు చేసుకున్నది. ఆ వేటగాని భక్త్యావేశ మును తలంచుకున్న శ్రీ భగవాన్ - ఆ మహాజ్ఞాని యింత చలించి పోవటము చూసి భక్తులు నిశ్చేష్టులయ్యిరి. కొద్ది క్షణముల నిశ్శబ్దము తరువాత శ్రీ భగవాన్, 'ఇక నేను చదవలేను', అని పుస్తకము మూసి ప్రక్కన పెట్టివేసిరి.

'అక్షరమణమాల'లో శ్రీ భగవాన్ అన్న మాటల పరమార్థము ఈ ఉదంతములో గోచరిస్తుంది. "మౌన ముద్రను వహించి, ఒక రాతి రూపములోనున్న అది నిజమయిన మౌనమగునా?" పరిపక్వత చెందిన వారి హృదయమందు పరమోత్కృష్టమయిన జ్ఞానము మాత్రమే కాదు, అత్యున్నతమయిన భక్తియు నెలకొని వున్నది. (సశేషం)

రచయిత హైదరాబాదు రమణకేంద్రంలో భక్తులు

## మనవి

రమణజ్యోతి పత్రికలో ప్రచురితమయ్యే రచనలలో వ్యక్తమయ్యే అభిప్రాయాలు కేవలం రచయితల సొంతవి మాత్రమే. పత్రిక యాజమాన్యం, సంపాదక వర్గాలకు వీటితో ఎలాంటి సంబంధం లేదు.

**భక్తి, విచారం (జ్ఞానం) రెండూ ఒక్కటే, భగవద్రూప ధ్యానం ఉంటుంది. భగవద్భావన ఇతర భావనలనన్నింటినీ పారద్రోలుతుంది. అదే ఏకాగ్రత. భగవద్ధ్యాన లక్ష్యం, విచార సాధన లక్ష్యం-రెండూ ఈ రీతిగా ఒక్కటే.** - రమణ మహర్షి

# శివానందలహరిలో శ్రీ భగవాన్ ఎంపిక చేసిన శ్లోకాలు

- పింగళి సూర్యసుందరం

శ్రీ భగవాన్ భక్తుల సౌలభ్యం కోసం శ్రీమద్భగవద్గీతలో 41 శ్లోకాలని ఎంపిక చేసినట్లే, ఆదిశంకరులు అనుగ్రహించిన శివానందలహరి నుండి పదిశ్లోకాలని ఎంపిక చేశారు. శివానందలహరిలో ముఖ్యమైన అంశం - భక్తి. ఆ భక్తిని అలవరచుకోవటానికి గల ప్రాముఖ్యతని ఈ పది శ్లోకాలలో శంకరభగవత్పాదులు వివరించారు. ఆ పది శ్లోకాల భావాన్నీ ఇక్కడ చెప్పే ప్రయత్నమీ వ్యాసం. వరుసక్రమంలో చూస్తే అవి శివానందలహరిలో - 6,9,10,11,12,61,76,8,3,91 శ్లోకాలు. వాటి భావమిది.

**6వ శ్లోకం:** కుండైతేనేం, మట్టి అయితేనేం, అణువైతేనేం, పొగ అయితేనేం, అగ్ని అయితేనేం, బట్ట అయితేనేం, నూలు అయితేనేం ఈ విషయాలకి సంబంధించిన వాగ్వివాదాలు మృత్యువుని తప్పించగలవా? వీటన్నిటినీ వర్జించి, శంభుని పాదపద్మాలు ఆరాధించడానికి త్వరపడు.

**9వ శ్లోకం:** చెరువులోపలికో, అడవిలోకో, కొండశిఖరానికో వెళ్లి పువ్వులని సేకరించడానికి శ్రమించే మూర్ఖుడా, నీ మనస్సనే పుష్పాన్ని భగవంతునికి సమర్పించు. అది చాలు.

**10వ శ్లోకం:** జన్మలు వస్తే రానీ, నీవు మళ్లీ జన్మించవచ్చు, కొండ గానో, వన్యమృగంగానో, దోమగానో, చీమగానో, పురుగుగానో, పక్షిగానో ఏమైనాగానీ ఇప్పుడు ఎల్లవేళలా భగవంతుని పాదపద్మముల చింతనా నందంలో నిమగ్నమైతే అంతే చాలు.

**11వ శ్లోకం:** బ్రహ్మచారివైనా, గృహస్థువైనా, యతివైనా, ఇంకేమైనా ఏం! శంభుని పాదపద్మముల వైపు మళ్లితే, శంభుని వాడవవుతావు నీ భారాన్ని ఈశ్వరుడే వహిస్తాడు.

**12వ శ్లోకం:** గుహలో నివసించినా, ఇంట్లో ఉన్నా, బయట ఉన్నా, అడవిలో ఉన్నా, కొండశిఖరాన ఉన్నా, నీటిలో ఉన్నా, నిప్పు నడుమ ఉన్నా, అందువల్ల ఒరిగేదేమిటి! మనిషి మనస్సు నీ పాదాంకితమవడమే యోగమంటే. అదే పరమోత్కృష్టమైన యోగం, నిరంతరం ఆనందాన్నిచ్చేది అదే శంభో!

**61వ శ్లోకం:** అంకోల వృక్షపు బీజం గాలిలో తేలిపోతున్నా ఆ అంకోల వృక్షాన్నే అంటిపెట్టుకుంటుంది, ఇనుప రజను అయస్కాంతాన్ని అంటిపెట్టుకొని ఉంటుంది, పతివ్రత భర్తని అంటిపెట్టుకొని ఉంటుంది, లత వృక్షాన్ని చుట్టుకొని ఉంటుంది, నది సముద్రాన్ని ఆశ్రయిస్తుంది. ఆ విధంగానే నీవైపు తిరిగే మనస్సుతో అక్కడే ఉండి పోవడమే భక్తి అంటే.

**76వ శ్లోకం:** ఆకాశమే భగవంతుడు, భక్తి అనేది ఆ ఆకాశంలోని మేఘం వంటిది, ఆ భగవంతుడు వర్షించే ఆనందమే భక్తుని మనస్సనే తటాకాన్ని నింపివేస్తుంది అతని జీవితం పండుతుంది.

**83వ శ్లోకం:** చిల్లర దేవుళ్లకి జనన మరణాలు తథ్యం, వాళ్ళని ఆరాధించడం వల్ల ప్రయోజనమేమీ లేదు. పార్వతీపతి, ఆద్యంత రహితుడు, అయిన వానిని ఆరాధించిన వారు ధన్యులు, వారికి నిత్యానందం తప్పక కలుగుతుంది.

**91వ శ్లోకం:** చంద్రశేఖరుడా! నీ అనుగ్రహం వల్ల హృదయంలోని అవిద్య నశించింది, బ్రహ్మజ్ఞానంతో అది నిండి పోయింది. నీ పాద

పద్మాలు మంగళదాయకాలు, ముక్తి ప్రదాతలు, వాటినే నేను ధ్యానిస్తాను, ఆరాధిస్తాను.

పైన రాసిన వాక్యాలకి ఆధారం శ్రీ టి.ఎం.పి. మహాదేవన్ వ్రాసిన ''శంకరుల స్తోత్రాలు'' అనే గ్రంథం.

**'ఆత్మ' యందు సుస్థితి పొందడమే విశ్రాంతి. అంతేకాని పరిసరాలు మార్చుకోవడం విశ్రాంతి కానేరదు. బాహ్య ప్రపంచం నుండి మానసిక ప్రపంచానికి మార్పు సైతం విశ్రాంతి అనిపించుకోదు. ఆత్మస్థులైన వారికి సుఖ దుఃఖాత్మకమైన సకల ప్రపంచం ఆత్మయందే కనిపిస్తుంది.**

*- రమణ మహర్షి*

**అన్నింటినీ చూచే సాక్షి చైతన్యమే నేను అని అవిచ్ఛిన్నంగా అనుక్షణమూ ధ్యానిస్తే ఆ భావం బలీయమై, భ్రమ నశిస్తుంది, అహంకారం అదృశ్యమై పోతుంది.**

*- అష్టావక్రగీత*

***యోగంతో కూడిన సర్వత్ర సమత్వాన్ని చూచే యోగి అన్ని ప్రాణులలో తననీ, తనలో అన్ని ప్రాణులనీ చూస్తాడు.***

*- భగవద్గీత*

**అహంకారం తొలగని వైరాగ్యం నిష్ప్రయోజనం. అహంకారం అంతరించినపుడు ఎన్ని సంపదలున్నా అవి బంధ హేతువులు కావు.** *- రమణ మహర్షి*

బాలలకోసం

# గోవు లక్ష్మి

(2016 జూన్ 17వ తేది గోవులక్ష్మి దినం సందర్భంగా ఈ వ్యాసాన్ని ప్రచురిస్తున్నాము)

- పామరాజు వెంకట లావణ్య రావు

భగవాన్ శ్రీరమణ మహర్షికి అత్యంత ప్రియమైనది లక్ష్మి అనే ఆవు. మనుష్యులే కాక జంతువులు, పక్షులు కూడా భగవాన్ ఆదరణకు పాత్రులయ్యేవి. మరి ఆవు లక్ష్మి ఎలా ఆశ్రమవాసి అయిందో తెలుసుకొందాం. 1926 సం॥లో అరుణాచలం పిళ్ళై అనే భక్తుడు ఒక ఆవును, దూడను, ఆశ్రమానికి బహూకరింప చూపాడు. కాని ఆశ్రమం చుట్టూ ఉన్న కొండ ప్రాంతంలోని అడవి చిరుతపులులకు నిలయం కావడం వల్లా, ఆశ్రమంలో ఆవు, దూడల పోషణకు సరియైన వసతులు లేనందు వల్లా, మహర్షి కాని, ఆశ్రమం వారు కాని, వాటిని స్వీకరించడానికి ఇష్టపడలేదు.

అప్పుడు ఆ భక్తుడు గట్టిగా పట్టుపట్టినందు వల్ల రామనాథ బ్రహ్మచారి అనే భక్తుడు దాని సంరక్షణకు ముందుకు రావడం వల్ల వాటిని స్వీకరించడం జరిగింది. రెండు నెలలయ్యేసరికి ఆయనకు విసుగేసింది. ఎందుకంటే ఆ ఆవు చురుకైన జంతువు చెంగుచెంగున ఎగుర్తూ మొక్కలను త్రొక్కేసేది. భగవాన్ మాత్రం ఆవును ఏమీ అననిచ్చే వారుకాదు. అప్పుడు ఊళ్ళో ఉండే పశుపతి అనే పశు సంరక్షకునికి అప్పగించారు. కొన్నాళ్ళకు తల్లి ఆవు చనిపోయింది. లక్ష్మికి కోడెదూడ పుట్టింది. ఒక సంవత్సరం తర్వాత లక్ష్మిని దూడను పశుపతి ఆశ్రమానికి తీసుకువచ్చాడు. పాలతీర్థంలో స్నానం చేయించి తిరిగి తీసుకు వెళ్ళాడు. ఆశ్రమంలో ఉన్నంత సేపూ లక్ష్మి పరిసరాలను

క్షుణ్ణంగా పరిశీలించింది. దారి గుర్తుపెట్టుకొని ప్రొద్దున్నే ఆశ్రమానికి వచ్చింది. అప్పటి నుంచి అలాగే రాకపోకలు సాగిస్తూ ఉండేది. శుక్రవారం ఆశ్రమానికి రావడం చేత లక్ష్మి అని పేరు పెట్టారని తెలిసింది. లక్ష్మి మూడవసారి చూడితో ఉన్నప్పుడు భగవాన్‌ను వదలి వెళ్ళడానికి ఇష్టపడలేదు. అంటే 1930 సం॥ నుంచీ తన సంతానంతో సహా ఆశ్రమంలో స్థిర నివాసం ఏర్పరుచుకొంది.

లక్ష్మికి ఆశ్రమంలో టిఫిన్, భోజన సమయాలు బాగా తెలుసు. సరిగా ఆయా సమయాల్లో హాలు దగ్గరికి వస్తే భగవాన్ ఆహారం అందిచ్చేవారు. లక్ష్మికి కొండ అరటిపండ్లంటే చాలా ఇష్టం. భక్తులు తెచ్చిన అరటిపండ్లని గుత్తులుగానే తినేసేది. కాలక్రమేణా భక్తులు మరికొన్ని ఆవులను బహూకరించారు. దాంతో గోశాల అవసరమైంది. సుందరం చెట్టియార్ అనే భక్తుడు గోశాల నిర్మాణానికి విరాళమిచ్చాడు. వింత ఏమిటంటే, గోశాల శంకుస్థాపనకూ, ప్రవేశ మహోత్సవానికీ కూడా లక్ష్మి భగవాన్‌కు సొంతంగా దారి చూపుతూ తీసుకుని వెళ్ళింది. ఒకసారి లక్ష్మి భోజనం తర్వాత హాలులో పేపరు చదువుతున్న మహర్షి దగ్గరకు వచ్చి కాగితాలను నాకడం మొదలు పెట్టింది. భగవాన్ "ఉండు లక్ష్మీ!" అన్నా, ఆగలేదు. భగవాన్ పేపరు ప్రక్కన పెట్టి లక్ష్మి కొమ్ములపై తన చేతులను ఉంచి, తన తలను ఆమె తలపై ఆనించి, అలాగే చాలాసేపు ఉండిపోయారు. 10 నిమిషాలు గడచిన తర్వాత "లక్ష్మి సమాధిలో ఉంది" అన్నారు, ఇదంతా గమనిస్తూ ఉన్న భక్తురాలు శాంతమ్మాళ్‌తో. అప్పుడు లక్ష్మి బుగ్గలవెంట కన్నీళ్ళు కారుతూ ఉండినవి. శ్వాస ఆగిపోయింది. భగవాన్ పైనే నిశ్చలంగా ఉండినది. కొంతసేపటికి లక్ష్మి సాధారణ స్థితికి వచ్చి వెళ్ళిపోయింది.

ఒకసారి ఏదో ఒక పండుగరోజు ఆశ్రమంలో పాయసం వండి దించి పెట్టారు. ఎక్కడ నుంచి వచ్చిందో లక్ష్మి వచ్చి, మూతిపెట్టింది. అక్కడ ఉన్న వాళ్ళు అదిలించేసరికి గిన్నె దొర్లి, పాయసం నేలపాలైంది. వంట వాళ్ళు భగవాన్‌తో మొరపెట్టుకున్నారు. భగవాన్ మాత్రం "పాయసం వృథా అయిందని బాధపడేవారు తప్ప, ఆ చిట్టి తల్లికి మూతి కాలిందేమో అని బాధపడరు కదా! అన్నారు. లక్ష్మికి సంతానం 3 దూడలు. లక్ష్మి ఎప్పుడు దూడను ప్రసవించినా భగవాన్‌కు చూపించి ఆశీర్వాదం తీసుకొనేది. ఒకసారి సుబ్బలక్ష్మి అమ్మాళ్ అనే భక్తురాలు రమణులకు, ముంత మామిడిపప్పు, మిఠాయిలు సమర్పిస్తే లక్ష్మి అన్నీ తినేసింది. భగవాన్ సంతోషించారు.

ఆశ్రమంలో కనుమపండుగ రోజు, గోపూజ చేసేవారు. లక్ష్మికి అలంకారం ప్రత్యేకం. ముఖానికి పసుపు రాశి, కుంకుమ పెట్టి, చేమంతి, దవనం, గన్నేరు వంటి అనేక రకాల పూలతో కట్టిన మాలలు మెడలోను కొమ్ములకు అలంకరించి, వడమాల, చక్కిలాల మాల, అప్పాలమాల, బూరెల మాల, జంతికల మాల, అరటిపళ్ళు, చెరుకు ముక్కలు, కొబ్బరిముక్కలతో గూర్చిన మాలలు మెడలో వేసేవారు. భగవాన్ వచ్చి గోశాలలో లక్ష్మి ప్రక్కన నిలబడితే ఫోటో తీశేవారు. అలా 18 సంవత్సరాలు లక్ష్మి జీవితం గడచి పోయింది.

1948వ సంవత్సరంలో జబ్బు చేసింది. జూన్ 18వ తేది శుక్రవారం అవసాన దశ సమీపించింది. లక్ష్మిని పచ్చగడ్డి పక్కవేసి పడుకోబెట్టారు. ముఖానికి పసుపు రాసి, కుంకుమ బొట్టుపెట్టి కొమ్ములకు పూలు చుట్టారు. భగవాన్ లక్ష్మి తలమీద చెయ్యిపెట్టి కొంచెం సేపు నిమిరి

వెళ్ళి పోయారు. డాక్టరు వచ్చి చూచి సూచనలిచ్చి వెళ్ళిపోయారు. కొంచెం సేపటికి లక్ష్మి ప్రాణం పోయింది.

మరునాడు లక్ష్మిని ఆశ్రమంలో సమస్త లాంఛనాలతో, జింక, కుక్కల సమాధుల పక్కన సమాధి చేశారు. భగవాన్ విరూపాక్ష గుహలో ఉన్నప్పుడు ఆకుకూరలు తెచ్చి వండిపెట్టిన కీరపాటి (ఆకుకూరల అవ్వ) లక్ష్మిగా జన్మించిందని భక్తుల నమ్మకం. ప్రతి శుక్రవారం ఇప్పటికీ లక్ష్మికి పూజ జరుగుతుంది. ప్రతి సంవత్సరం లక్ష్మి దేహం చాలించిన రోజును గోవు లక్ష్మీ రోజుగా రమణాశ్రమంలో జరుపుతారు.

# రమణకేంద్రం వార్తలు

**ఏప్రిల్ 3, 10:** తేదీలలో సత్సంగ కార్యక్రమాలు, భక్తుల ఉపన్యాసాలతో, పాటలతోనూ యథావిధిగా జరిగాయి.

**ఏప్రిల్ 17**: భక్తులు మౌనం (ధ్యానం)లో గడిపారు.

**ఏప్రిల్ 24:** అతిథులు, రమణభక్తులు అరుణాచలవాసులు శ్రీ ఎస్.ఎస్. రమణన్, శ్రీమతి అళగమ్మ సత్సంగంలో పాల్గొన్నారు.

### జూన్ 2016 లో శ్రీ రమణకేంద్రంలో కార్యక్రమాలు

సత్సంగం: ప్రతి ఆదివారం ఉ॥ 9.00 నుండి 10.45 వరకు

8 గురువారం: పునర్వసు

18 ఆదివారం: మూడవ ఆదివారం - మౌనం

# Heart Matters in Life, not Reason

(Speech by Dr. K. Subrahmanian)

When it comes to faith in God, sometimes we have doubts. We wonder whether God really exists. We apply our reason and say the whole thing is the creation of the mind. We argue that God does not exist as we cannot see Him or experience Him. But in our day to day life, we have to have faith in people. We cannot exist even a single day if we apply our reason to everything that we do. We develop trust and confidence in people in order to simplify our lives.

We go to bed at night, with the faith that we will get up in the morning. We have faith that whatever we eat will get digested in the morning. We all trust our body to carry out its functions all the twenty four hours. But when it comes to God we want to know how He functions. We doubt if it is possible for Him to look after the entire universe and so on. But the extraordinary thing is, how many of us really know how the body functions? With very little knowledge of our own bodies we love it even though we don't know much about it. In the same way, we love a person, without knowing much about him or her. In all these things we find that we have made some assumptions.

We all think that everything is rational in science. But there also you have certain things called axioms. For scientific theories to be proved, these axioms are needed and these are assumptions which cannot be questioned. Bertrand Russell, the great mathematician, had difficulty in accepting the axioms. He asked himself, 'why should I accept the axioms?' The moment you ask such a question, you are entering into philosophy. Because he could not accept these axioms, Russell switched over to philosophy. He wanted to question the very fundamentals of everything. He is remembered now more as a

philosopher than as a mathematician! Even in science which is considered as a rational system, you have to accept certain things if you want to proceed further.

In ordinary life too, you assume and accept certain things because otherwise you will face enormous problems. We do not check up on the bio-data of the driver every time we take a train or a taxi! And yet we have confidence that the driver will take us to the destination we are interested in reaching. So, our whole life is based on faith. But when it comes to faith in God we have enormous problems; we think that we should be rational! If only we can have the same faith in God as we have in the engine driver, it would be enough. In fact, in the case of God, we will one day realize that His concern for all of us is greater than that of the driver for the passengers.

Happiness and rationality are two different things. When you are in love with another, reason does not operate but emotion. In fact where there is reason, it interferes with love. Secondly, when you help someone without expecting anything in return, you come away with a feeling of joy which you don't get when you read a book of science which is rational. What is the rationale in feeling happy when you help some stranger, without any expectations? In life we find that the more we give ourselves to others the more our happiness is. We realize that it is the heart that matters, not just reason. And so faith is something which cannot be understood by the mind. "If you have faith of the size of a mustard seed, you can do wonders. You will be able to move mountains with faith", says Christ.

In life you see you have faith in those who are prepared to do something for you. And the person in whom you have the greatest faith is your *Guru.* He doesn't have to be a learned man; knowledge has got nothing to do with this. You have faith in somebody when you realize that he has your interest at heart

and is prepared to accept you for what you are. A *Guru* is one who is fully aware of your defects or faults but still accepts you and loves you. This is the difference between a *Guru* and ourselves: we expect others to change and conform to our expectations, even though we ourselves do not like to change! *Guru* is the only one who will accept you as you are and transform you without telling you that he is transforming you.

That's why we say, *GururBrahma, GururVishnuh, Gurur-devomaheshwaraha, GuruhuSaakshaatparam Brahma tasmaiSreeguravenamaha*. *Guru* creates a new man out of you which is the function of Brahma; having transformed you, he sustains you like Vishnu and then destroys, like Siva, all your bad qualities. *Guru* appears before you, looking like another human form to make you feel comfortable. Bhagavan says, eventually you will realize that *Guru* is no different from God.

You accept someone as your Guru because you find a peace that you can't get elsewhere. Your continuous association with him leads to unshakable faith in him. The *Guru* comes to us not because we deserve it, but because of God's grace. We cannot explain why out of millions of people in this world, we are privileged to get a great *Guru*. Ultimately he will give you the experience that everybody is God. This is the highest state of *advaita*, where there is no 'other'.

It is good to have doubts, ask questions and have discussions. These are all necessary in the early stages. Sri Ramakrishna used to say that a bee buzzes a lot, makes a lot of noise while it flies from flower to flower. And then it sits on a flower and tastes the honey. When this happens, there is no buzzing. There is only silence. Similarly when the highest state is experienced, all the doubts will vanish. For the highest state to be gained, we should start with faith. And this happens through His grace. **(This speech was delivered on 15/11/91)**

## Bhagavan, The Poet-2

Dr. S. Ram Mohan

Bhagavan's poems can be broadly classified into three categories: devotional poems, philosophical works and translatory works. Interestingly, Bhagavan could locate and bring out beautiful Tamil Transcreations of two Agama works, *Devikalotharam* and *Atma Sakshatkara Prakaranam* which embody great spiritual truths.

**Akshara-mana-malai:** The uniqueness of this work lies in its being at once a transcendental poem of Self-realisation, a soul-ravishing hymn of passionate longing for Union and merging in Sat-Chit-Ananda, and a mantra to still the mind. It also embodies prayers for *sadhakas* caught in *maya*, but struggling to be free and hungering for Grace. It is an ecstatic outpouring of *Amrita-anubhava* – ambrosial beatitude beyond words. The Sovereign Saint from whom the verses welled up spontaneously was none other than He.

The verse-form, style and diction of hymn arise out of older modes in Tamil poetry. In spite of the terseness of its diction and brevity of the verses, they carry with them a melody that compels singing. The alliteration running through each couplet, while being a vital part of its music, acts as a mnemonic; so does the alphabetical order of the verses. The refrain, "Arunachala Siva" repeated eight times at the end of each verse, holds down the mind like a mantra. The verses are laminated with many layers of meanings. The grammatical structure – like in the *Rig Veda* – permits two or three interpretations, and an aspirant can take what appeals to him most. Whenever some of His intimate devotees asked Him to interpret for them any verses they could not fully grasp, Bhagavan answered, "Please interpret them for me yourselves. Like you, I too must first think over the meaning before giving it. If I had any conscious thought before writing

them I could explain them at once. All of sudden, spontaneously they poured forth".

The interwoven meanings we have spoken of accompany us from the first verse to the last – why, from the title itself. Just glance at its meanings:

1. A nuptial garland of the Eternal Being.

2. A garland of undying fragrance to the Eternal Being. 3. A nuptial garland, woven of the alphabet, to the Eternal Being. 4. The rosary (*aksha-mala*) of Ramana. 5. Taking the first three meanings simultaneously we have: "A Nuptial Garland of Immortal Fragrance, woven of letters, to the Eternal Being."

A word often occurs twice or thrice in a verse, each time with a different meaning making the hymn a marvel of verbal economy.It goes without saying that to take in the full meaning of each verse, we need a commentary. And we have one by Muruganar, an erudite Tamil Poet and scholar steeped in the great hymnodies and deeply versed in Vedantic literature who had been for long years one of the intimate devotees of Sri Bhagavan.

Akshara-mana-malai belongs to the genre of mystic poetry, wherein the devotee prays to God for Grace and Union in the manner of a maiden imploring her lover. Many verses of this sublime poem are also cast in the mode of what are called *nindastuti* – that glorify the Lord under cover of railing against Him. The central theme is a melting appeal for a Union; many verses celebrate the Union that has already taken place.

Interspersed through the hymn are verses in which the bride, unable to bear separation from her Lord, piteously entreats him to draw her to Himself and drown her in ecstasy beyond words. Some of these verses cannot be recited without a catch in our throat. How far are we from feeling that flaming passion which makes the soul cry in agony? "O Arunachala, if Thou dost not

clasp me so as to make me one with Thee, my frame will melt in unbearable grief and I shall perish in the flood of tears streaming from my eyes (v.34). If Thou dost not gather me to Thyself with Thy arms of Grace, I shall be lost. Like hail-stones falling on water, dissolve me with Thy Love in Thy transcendent Being (v.101)."

**"Grant Thou thy Grace",** may be said to be the burden of the hymn, countless number of verses invoking it directly, the others implicitly. The Nuptial Garland is at once Universal Prayer and prayer ad hominem. It addresses itself to all spiritual heights, levels and situations. The extinction of *the ego is the final goal of all sadhana.* Hence the hymn leads off with the supplication on behalf of all aspirants: "Thou dost root out, O Arunachala, the ego of those who in their minds ever dwell on their oneness with Thee". Then follows the interlude for obeisance to the Saint's parents and striking the keynote of the hymn for harking back to that Event of events: Arunachala breaking into the bride's home (the Saint's heart) and making her a prisoner in the Cave of His Heart. Voicing all our anguish Bhagavan cries out, "If Thou, O Lord, didst spurn me, alas, I should be burnt up by my *prarabdha*" (v.35). See how Sri Bhagavan in his compassion speaks like one of us! Nothing strange in this. The *Jnani* sees but himself in all beings.

The corner-stone of Sri Bhagavan's Gospel **"Turn within and ask 'who am I?' The Truth will be revealed"** – is enshrined in v.44. So thrilling are some verses that it is hard to speak of their power. It seems to me that this Nuptial Garland of Letters to the Eternal One towers high without an equal in the hymnody of Monistic Mysticism ; as a Paean of accomplished union, as an impassioned Song of Thanks-giving, as a Canticle of Divine Love, as a Prayer for all Pilgrim souls, as an Incantation against the mind, as a *sadhana* par excellence.

**(To be continued)**

# The Maha-vakyam, “There is nothing.Be”

V. Krithivasan

Major Chadwick describes how these four words, “There is nothing. Be” brings out the essence of Bhagavan’s teachings, in his article in Golden Jubilee Souvenir. He says, “The philosophy of this greatest of Sages can be summed up in the words ‘There is nothing.’ So simple and yet so supremely difficult. All this world that you see, this mad rush of people after money and existence is just a fabric-less thought. ‘There is nothing.’ You as a personality, as a petty entity striving for your own selfish ends, ever seeking so-called ‘Self-realization’ are nothing. You are like the shadow of a leaf cast by the moonlight, intangible, unsubstantial, and in fact non-existent. And as the shadow is a purely negative phenomenon, is in fact nothing but a shutting out of light, so is the ego and everything else.”

But is Bhagavan talking about a negative state? Not at all. The fourth word ‘Be’ negates the negative state. It is the fullness of joy, the totality of existence, Pure Awareness. It is the absolute clarity of Truth revealed when the false covering called ego and its effects in the form of the world are ripped off. While the first three words refer to *anatman,* the last word is the affirmation of Reality. In Forty Verses on Reality, Bhagavan says, “If the ego is, everything else is too. Indeed the ego is everything. Therefore the enquiry what it is, really means giving up everything illusory.”

“There is nothing” punctures the illusion of happiness derived from the world. It points out that this *samsaram* is actually *asaaram,* without any essence, as it does not endure.

Bhagavan says, “In the *sadhaka* stage, you have got to say that the world is an illusion. There is no other way, because

when a man forgets that he is the Brahman, who is real, permanent and omnipresent, and deludes himself into thinking that he is a body in the universe which is filled with bodies that are transitory, and labours under that delusion, you have got to remind him that the world is unreal and a delusion. He **will not turn inward to introspection unless you impress on him that all this external, material universe is unreal."** (Letters, No.69)

Understanding the true import of "There is nothing" results in Vairagya. Constant remembrance of this helps in withdrawing attention from the external world and thoughts and turns it inwards. It culminates in *jnana,* which is what the fourth word, 'Be', denotes.

Being and Stillness characterize the ultimate state of Self-Realization. One of the most popular sayings of Bhagavan is: "Your duty is **to be,** not to be this or that. 'I am that I am' sums up the whole truth. The method is summed up in 'Be Still'. (Talk No 363). The *sadhana* suggested by Bhagavan is simply this: find within yourself this feeling of being-ness and surrender yourself completely to it or abide in it. "In that state there is Being alone. There is no you, nor I, nor he; no present, nor past, nor future. It is beyond time and space, beyond expression. It is ever there." (Talk 17). Bhagavan's highest Upadesa is "Summa Iru", which is the same as what was given to Saint Arunagiri by Lord Subrahmanya. This state of mere *'asthithvam',* is the fundamental non-dual state. This is the *'Nischalatattvam'* referred to by AdiSankara. This remarkable four word statement "There is nothing. Be", therefore contains the goal and also the practice. That is why it is fit to be called as *Maha-vakyam.*

Major Chadwick ends his article with these incomparable words: "Bhagavan is a living example of the teaching. And this

gives me tremendous confidence. I realize that I have only to strive sincerely and I, too, can reach that value of peace, where there is no more sorrow or trouble, just because the objective world of sorrow and trouble has entirely ceased to exist. I see him sitting in the Hall completely detached, entirely unmoved by the happenings which seem so momentous to me, his face wreathed in the most lovely of smiles, and an expression of serenity and beauty on it. And this is an eternal source of hope and encouragement for me. Here we are on the bed-rock of certainty in an ever-changing and uncertain world. Nothing can shake our faith in Him. Questions disappear, for one gradually begins to realize that **there is nothing, nothing but He.”**

*   *   *

## Narrow Escape!

A widow arrived one day, entered the Hall and bowed to Bhagavan. He looked at her closely and started laughing. “Oh, it is you.’’ he said. The woman got confused, covered her face with her white widow’s sari and hid herself in a corner. Bhagavan continued with a broad smile: “When I was a boy her people were our neighbours and she was their little girl. It was agreed between our parents that she would be my wife in due course. I was very fond of helping my mother in the kitchen and her mother used to grumble that she would never marry her daughter to a fellow who likes to spend his day near the stove, like a woman. Anyhow I was not fated to marry. But had I married her, what would have been my fate!” Everybody had a good laugh at Bhagavan’s narrow escape.

*   *   *

## Be staunch in your faith

Vimal Balasubrahmanyan

Bhagavan's guidance on spiritual practice is well- known. If instruction was requested, he taught self-enquiry. If someone said they were doing *japa* or *puja* he would say "continue it"; perhaps suggest how they could do it more effectively.

Arvind Bose asked if doing *japa* and *puja* is 'good' even though we know we should do self-enquiry. And Bhagavan said yes, it is good, because it will lead to *vichara*. Temple-going did not appeal to Devaraja Mudaliar, was that okay? Bhagavan said it didn't matter, he could, instead, meditate on God in the Heart. In short, Bhagavan encourages any *sadhana* done with faith, devotion and earnestness – all methods would lead to *vichara*. To someone who said he could not believe in the existence of God, Bhagavan replied that it didn't matter. Surely the questioner believed in his own existence? It was enough if he turned inward and sought the Reality of his own Self.

Bhagavan declined to be drawn into debate or argument over the rightness or wrongness of *sastraic* injunctions. As I see it, it is up to us to reflect on this question and decide for ourselves whether these 'rules' should be followed – and, of course, accept the fact that when we don'tconform to what society expects of us, we will be criticized ( let what comes, come.)

One will find all this repeatedly occurring in Talks, Day by Day, Nagamma's Letters and other reminiscences. Bhagavan's teaching is unambiguous. All religious practices are meant to be aids, not commandments. I think the essence of the teaching is: Be staunch in your faith. And don't be afraid of public opinion, wrathful deities or vengeful planets.

Another thing we learn from Bhagavan: **do not disturb the faith of others.** Even if it seems to us that their practices are irrational or superstitious. Both Bhagavan and Sri Ramakrishna taught that all paths lead to the same Supreme Being. Mahendranath Gupta believed in a God 'without form' and the Master said, "be staunch in your belief but don't think that the belief of others is wrong, for God is both 'with form' and 'without form.' Both these sages lived and taught quintessential communal harmony. As have all the mystics of the past.

That is a comforting thought in the times we live in.

* * *

## The Greatest Siddhi

On one of his meetings with Bhagavan, Humphreys told him about his own interest in Siddhis. He asked Bhagavan, "Which is the highest state, and how can it be achieved?"Bhagavan replied, "The greatest siddhi is to be in the Self. We should always strive to attain this greatness. We should aim, not just for greatness, but for the very greatest, beyond which there is nothing else. That which is greater than anything else is the state of abiding in the Self. So know yourself. The knowledge of the Self can be achieved only through surrender. There is no other way."While writing about this in his diary, Humphreys remarks, "This conversation with Bhagavan made me a good Catholic."

* * *

## When Bhagavan Walked into my Life

Sneha Choudhury

**No fancy speech, no resplendent poetry,**
**No secret whispers at silent hours,**
**No endearing tone coaxing and cajoling,**
**No talks in that musical voice.**

**Grand and proud, smile inviting,**
**Confused individual, wanting to reach out,**
**A heart which yearned for love found,**
**A reflection in His heart.**

**Never knowing till he revealed his visage,**
**Living in sorrow, wasting years,**
**Who cannot feel blessed and submit in humble gratitude,**
**To be singled out, a speck in this infinite creation?**

**When a speck of dust is worthy to adorn his holy garb,**
**It cannot help but become gold,**
**And a flower so pure to offer at the altar shrine,**
**Will pine to spread its fragrance around.**

**When praises of beloved Ramana are showered**
**In verse, in prose and in song,**
**The heart soars to heights of bliss,**
**And glides free, like the eagle in blue heaven above.**

**"You are not a bubble, you are the ocean grand,**
**Burst the bubble, merge into me",**
**Says patient and serene,**
**Arunachala Ramana.**

**I beg of Bhagavan each momentless moment,**
**Since he has showered his grace on me,**
**He take my hand and lead me on,**
**Till eternal light I glimpse.**

**They say, when Bhagavan loves someone dearly,**
**He takes away all, to make you his!**
**What kith and kin, what hearth and home,**
**When he has only asked (has he?) for what he has loaned!**

**The home is where the heart is,**
**And my heart resides in Ramana,**
**Who Art my Guru, who Art my God,**
**Who Art my very self, my friend and All.**

**The long journey of exploration**
**Is adventurous and thrilling, no doubt!**
**Yet, to reach the journey's end is a pilgrim's goal,**
**And Bhagavan beloved shall lead me, to His abode.**

(Smt. Sneha Choudhury is a member of Sri Ramana Kendram, Hyderabad)

*  *  *

**"You may have a handsome body, a pretty wife, may be blessed with great fame and have huge piles of money. But if your mind is not attached to the Lotus Feet of your Guru, what is the use, what is the use, what is the use?"**

*– Gurvashtakam by AdiSankara*

**Bhagavan would never enter into an argument with anyone. What he spoke was not a view or an opinion but a direct emanation of light from within that manifested as words. The whole purpose of his reply was to turn you inwards.** *– (David Godman, Power of Presence III)*

## He breaks his own vow!

Sri T K Sundaresan Iyer and his wife were ardent devotees of Bhagavan. Every day, when TKS went to the ashram, his wife would give him some snacks to take to Bhagavan. TKS knew that Bhagavan did not approve of such practices and tried to stop his wife from making this a habit. But Mrs. TKS was not convinced and would send food for Bhagavan every day. One day, she accompanied her husband with the food she had prepared. As the food was being served, Bhagavan looked at Mrs.TKS and said quite sternly, "This is the last time I am taking your food. Do not bring food for me in future; if you do, I will not accept it." Though she was heart -broken, Mrs. TKS did not say anything. She went and sat before Bhagavan in the hall.

Bhagavan's heart must have melted when he saw his devotee's evident distress. He did not say anything to her directly. But that day, he spoke at length about preparing a particular dish! He gave such detailed instructions that even a novice could have learned how to prepare the dish, just by listening to him. Mrs.TKS was possessed by the desire to prepare the dish and offer it to Bhagavan. She cooked the food with total dedication and attention to detail, thinking of Bhagavan all the time. She came to the ashram with the food and saw to it that it was served to Bhagavan.

The devotees were amazed to see her temerity, as they had witnessed Bhagavan's words to her the previous day. Mrs. TKS stood in a corner of the dining hall, silently entreating him to accept the food she had prepared with so much love and care. Bhagavan did not scold the lady; instead, he ate the food, all the while looking at her with utmost compassion. Many of the devotees in the hall were puzzled to see that Bhagavan

was apparently breaking his own vows. But if you think deeply about this incident, you will realise that Bhagavan had only refused **'her'** food. Today the food was totally dedicated to him from the time she started the preparation to the instant that it was served on his leaf. Mrs. TKS had surrendered all of her being to Bhagavan and had no other thought than to please him with her offering. Seeing her standing with tears in her eyes, silently entreating him to accept her loving offering, Bhagavan's heart melted and he decided to reward her intense devotion by breaking his own word!

This brings to mind an incident recorded in the Mahabharatha. The Great War had been raging for four days and the casualties on the Kaurava side were mounting at an alarming rate. Duryodhana was furious. He went to Bhishma's tent and hurled insults and accusations at the old warrior. Bhishma, stung by Duryodhana's harsh words, declared, "Tomorrow, I promise to fight so fiercely that Krishna will be forced to take up arms to defend his men." Duryodhana was satisfied with this assurance and returned to his tent. But Bhishma was in a highly perturbed state of mind. He mentally prayed to Krishna, "My Lord, in the heat of the moment, I made a rash commitment. Only you can save me now. Would you be gracious enough to help me keep my word?"

The next morning, when the battle commenced, Bhishma attacked the Pandava army with such ferocity that no one could face him, except Arjuna. Krishna very skillfully maneuvered Arjuna's chariot to keep him safe from Bhishma's arrows. Bhishma felt helpless and frustrated. At that moment, Krishna decided to show compassion to this ardent devotee. He slowed down the chariot so that many of Bhishma's arrows came very close to hitting Arjuna. Now, in apparent anger, the Lord jumped down and picked up a chariot wheel

with both hands and advanced towards Bhishma, as though ready to hurl the wheel at Bhishma. The entire battle ground came to a standstill. Everybody knew about Krishna's vow to not bear arms during the war. Now here was the Lord, breaking His own word! Bhishma was overwhelmed. He laid down his bow and raised both hands in salutation, mentally praising the Lord and saying, "My Lord! Your compassion is so great that you are prepared to break your sacred vow just to uphold my rash vow! All praise to you, my Lord!" In that instant Bhishma was in ecstasy, unaware of anything beyond the knowledge that Krishna had answered his prayers and showered His Grace on him.

Mrs.TKS was in a similar state of mind when she realised that Bhagavan had considered her worthy of so much compassion as to break his own word and accept her offering. Such is the love of the Master for his true devotee. When the devotee surrenders totally, the Master shows utmost love and compassion for the devotee. May we all aspire to win His Grace through total surrender.

(Based on an article in Tamil by V.Thyagarajan in *Ramanodayam,, Jan 2006)*

* * *

## Shelter For the Lord

One of the greatest of architectural marvels is the Brihadeeswara Temple in Tanjore, built by **Raja Raja Chola** in the 11th century AD for Lord Siva. It has one of the tallest temple *gopurams,* measuring 218 feet. The architects used a novel method to build the entire structure, called 'interlock' technique. It requires the granite stones to be shaped and polished to perfection so that they can fit in with adjoining stones, without leaving a gap and at the same time, retaining

structural stability. Around 1.2 lakh tonnes of granite stones were used to build the grand temple. The temple boasts of one of the largest Nandis; the Siva Linga itself is 18 feet tall, and hence the name, Brihadeeswara. Hundreds of elephants were used to carry the stones from a quarry a few kilometers away. A ramp was built from a distance of six kilometers to haul the single stone weighing 90 tonnes to be placed precisely above the Lord in the sanctum sanctorum, called *Vimanam.* The temple occupies a huge space.

The Raja was a great *Siva Bhatkha*. When the temple was completed in 1010 AD, he was elated. Lord Siva, as is His wont, played a *leela*, to bring out some hidden fact at this time. He made the Raja think that it was he who had provided the greatest shelter for Siva in the entire land! When he was gloating over his achievement, the Raja had a strange dream one night. Lord Siva came in his dream and declared, "The grand shelter for me has actually been provided by the old lady!" The Raja woke up wondering what it was all about. He dismissed the dream, not knowing what it meant. But the same dream recurred again! Now the Raja was anxious to know the meaning. Who was the old lady? What did she do to provide the shelter as declared by the Lord?

He consulted his ministers and other advisors. No one could help him. Finally the Raja called his chief Architect or *Sthapathi* and his team and mentioned his recurring dream to them. "Do you know what this means?" , he asked.

Hearing this, the *Sthapathi* broke down, and with tears streaming from his eyes, he told this remarkable story to the King: "Oh King! The Lord's words have overwhelmed me. When we were toiling hard for several years, breaking, shaping and polishing the huge boulders, an old lady would visit us

every day. She was very poor but her *Bhakthi* was so great that she would bring a large quantity of butter milk or porridge and distribute it to us around noon. She would admire our work, enthuse us and tell us how fortunate we were in being chosen to build a great abode for Siva. Just before the completion of the temple, we learnt that she passed away. We felt very sad that she did not live to see the *Kumbhabhishekam*. We wanted to honor her memory in some way. We then decided to use the huge rock on which she sat every day to give us buttermilk, as the *Vimanam* over the Lord. This single stone marvel of a rock is right now above the Lord!"

The King now understood the Lord's words. He felt humbled and thought that the credit for providing the grandest Shelter for the Lord should indeed go to this unknown old woman.

* * *

---

**Life Subscription (15 years): Rs.500/- Annual Subscription: Rs.50/-** (Cash/M.O./ D.D./Cheque only), favouring **Sri Ramana Kendram, Hyderabad.** Add Rs.15/- for outstation cheques. Outside India **U.S.$125. (Life) U.S. $ 10 (Annual).**
Donations in favour of Sri Ramana Kendram, Hyderabad are exempt (50%) from Income Tax under Section 80G.

Address of Sri Ramanasramam: Tiruvannamalai, Tamilnadu-606 603.
Ph.04175-237200, Office No.: 04175-236624
email: ashram@sriramanamaharshi.org
For Accommodation: email: stay@gururamana.org
Mobile: 09244937292, website: www.sriramanamaharshi.org

Printed and Published by **Sri P. Keshava Reddy** on behalf of **Sri Ramana Kendram** and printed at Reddy Printers, 1-9-809, Adikmet, Hyderabad - 500 044 and published from **Sri Ramana Kendram** at 2-2-1109/A, Batakammakunta, Hyderabad - 500 013, Editor (Telugu) : **Sri S.V. Rajeswar** and Editor (English) **Sri V. Krithivasan**

| శ్రీ రమణ జ్యోతి | Sri Ramana Jyothi |
|---|---|
| జూన్ 2016 | June 2016 |
| ఈ సంచికలో ... | IN THIS ISSUE ... |


| | | | |
|---|---|---|---|
| 1. | సంపాదకీయం | | 1 |
| 2. | కె.యస్. గారి 32వ ప్రవచనం | తాడిమేటి సత్యనారాయణ | 3 |
| 3. | రమణతత్త్వం | జి.వి. రామకృష్ణ మూర్తి | 7 |
| 4. | శ్రీ శంకరాచార్య | పింగళి సూర్యసుందరం | 10 |
| 5. | ఆత్మసాక్షాత్కార సూత్రాలు | దోనెపూడి వెంకయ్య | 16 |
| 7. | శ్రీ భగవాన్ పాద సన్నిధిలో | జి. శ్రీహరిరావు | 21 |
| 8. | శివానందలహరిలో భగవాన్ ఎంపిక చేసిన కొన్ని శ్లోకాలు | పింగళి సూర్యసుందరం | 25 |
| 9. | బాలల కోసం | పామరాజు వెంకట లావణ్య రావు | 28 |
| 10. | రమణకేంద్రం వార్తలు | | 31 |
| 11. | Heart matters in life, not reason | .... | 32 |
| 12. | Bhagavan, The poet-2 | Dr. S. Ram Mohan | 35 |
| 13. | The Maha-vakyam .... | V. Krithivasan | 38 |
| 14. | Be staunch in your faith | Vimal Balasubrahmanyan | 41 |
| 15. | When Bhagavan walked into my life | Sneha Choudhury | 43 |
| 16. | He breaks his own vow! | .... | 45 |
| 17. | Shelter for the Lord | | 47 |



శ్రీ రమణజ్యోతి వ్యవస్థాపకులు : కీ॥శే॥ డా॥ కె. సుబ్రహ్మణియన్
(వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీరమణకేంద్రం)

**Editorial Board:** Telugu: **S.V. Rajeswar** (Editor), **P.V. Lavanya Rao, K. Subbalakshmi**
English: **V. Krithivasan** (Editor), **N.S. Ramamohan, Sneha Choudhury**

# సంపాదకీయం

శ్రీ రమణ మహర్షి సజీవ గురువు. ఒక మాటు భక్తుడు భగవాన్‌తో శ్రీకృష్ణుడి గురించి మాట్లాడుతూ "కృష్ణుడు బ్రతికి లేడు" అని అన్నారు. దానికి భగవాన్ స్పందిస్తూ "భగవద్గీత నుంచి మీరు ఇదేనా నేర్చుకొన్నది? తాను శాశ్వతుడనని శ్రీకృష్ణుడు చెప్పలేదా? ఆయన దేహం గురించి మీరేమనుకుంటున్నారు?" అని అన్నారు. దానికి జవాబుగా భక్తుడు "ఆయన సజీవంగా ఉన్నప్పుడు అందరికీ బోధించారు. ఆయన చుట్టూ సన్నిహితంగా వున్నవారు జ్ఞానం పొందారు. నేను అటువంటి సజీవ గురువును కోరుతున్నాను" అన్నారు. దానికి శ్రీ భగవాన్ "శ్రీకృష్ణుడు దేహాన్ని వదలిన తర్వాత గీత నిరుపయోగమా? తాను కృష్ణుడు అనే దేహధారిగా మాట్లాడాడా?" అని ప్రశ్నించారు. భక్తుడు మాత్రం తన ధోరణి విడువక "నాకు సత్యాన్ని గురువే నేరుగా బోధించే సజీవ గురువు కావాలి" అని వక్కాణించారు. దానికి భగవాన్ "అలాగైతే మీరు కోరే ఆ సజీవ గురువుకు కూడా కృష్ణుడికి పట్టిన గతి పడ్తుంది" అని పల్కారు.

మనం గురువు యొక్క అమరత్వం గుర్తించినప్పుడే శ్రీరమణ భగవాన్ల శాశ్వతత్వాన్ని గుర్తిస్తాము.

సద్గురు దేహానికి మరణం లేదు. శ్రీరమణుల ఫోటోని చూసినప్పుడు మనకి ఆయన కళ్ళలోంచి ప్రవహించే అపారమైన కరుణా రసం, అయస్కాంతంలా ఆకర్షించి మనల్ని తనతో శాశ్వతంగా కట్టిబడేసే చిరు దరహాసం, ఆ ముఖంలోంచి కురిసే వెన్నెల లాంటి చల్లని కాంతి - ఇవీ మనకు కన్పించేవి, మనకి ఆ లౌకిక అనుభూతిని కల్గించేవి.

అవి సజీవమైన వ్యక్తి వున్నట్లనిపించి, మనకు ఆయన సన్నిధానంలో శాశ్వతంగా వుండి పోవాలనే తీవ్రమైన కాంక్షను కలుగ చేస్తాయి.

రమణ తత్త్వం మనకు బోధించేదేమిటంటే, సద్గురువు దేహం చాలించినప్పుడు, ఆయనతో వున్న గురు-శిష్య బంధం సడలిపోదు. భగవాన్ శ్రీరమణుల విషయంలో ఆయన నయనాలు, అధరాలు శాశ్వతమైన ఆకర్షణీయతతో, మహర్షి మౌనంగా బోధించిన శాశ్వత సత్య స్వరూపాన్ని మళ్ళీ, మళ్ళీ మనకు గుర్తు చేస్తూ, ఒక్కమారు ఆయన పరిధిలోకి వస్తే ఇంక తిరిగిపోలేని బంధాన్ని సృష్టిస్తాయి. ఆయన దేహం త్యజించినా, ఆయన శిష్యకోటి పెరుగుతూనే వుంది. పెరుగుతునే వుంటుంది.

మనం కృష్ణుడి గురించి శ్రీ భగవాన్ అన్న విషయాలు చర్చిస్తూ మొదలు పెట్టాం. యుగ, యుగాలుగా మనం ''కృష్ణం వందే జగద్గురుం'' అని నమ్ముతూ వచ్చాము. అలాగే శ్రీరమణ భగవాన్లు, మన కొరకై ఈ యుగంలో సంభవించిన జగద్గురువు. ఆయన చూపిన మార్గంలో పయనించి మనం జన్మరాహిత్యాన్ని పొందుదాము.

## మనవి

రమణజ్యోతి పత్రికలో ప్రచురితమయ్యే రచనలలో వ్యక్తమయ్యే అభిప్రాయాలు కేవలం రచయితల సొంతవి మాత్రమే. పత్రిక యాజమాన్యం, సంపాదక వర్గాలకు వీటితో ఎలాంటి సంబంధం లేదు.

# భగవంతుని చేతిలో నేనొక పరికరాన్ని

ఆంగ్ల మూలం: డా॥ కే.యస్. గారి 33వ ప్రవచనములోని ఒక భాగం

తెలుగు అనువాదం: తాడిమేటి సత్యనారాయణ

ఒకనాడు భగవంతుని తీవ్రంగా ధ్యానిస్తాము. తర్వాత ఏదో జరుగుతుంది. మన వ్యవహారాల్లో పూర్తిగ నిమగ్నమైపోతాము. చివరకు నిత్యపూజ, జపాలకు కూడా సమయం దొరకదు. మళ్ళీ ఒకనాడు భగవంతుని స్మరిస్తాము. ఇట్లాగ జరిగిందే అని చింతిస్తాము. ఇది ప్రతి ఒక్కరి అనుభవము. తర్వాత "భగవాన్! కొన్ని దినములు నిను మరచానే" అని బాధతో భగవంతుని ప్రార్థిస్తాము. కారణం భగవంతునిపై మనకుండే సహజమైన భక్తి శ్రద్ధలు. వీలయినంత సమయం భగవంతుని స్మరించాలనే మనందరి వాంఛ.

భక్తులు, యోగుల జీవిత చరిత్రలను చదివినపుడు మనం కూడా యిలా ఉండాలి కదా అనే తలపు కలుగుతుంది. కొన్ని క్షణాలు ఆ తలపులోనే ఉంటాము. తర్వాత మనస్సు ఇతర ఆలోచనలలో మునిగి పోతుంది. ఈ విధంగా మనస్సు ఊగిసలాడుతూంటుంది. శ్రీ భగవాన్ అక్షరమణమాలలో "అరుణాచలా! ఈ నింద నుండి నీవు తప్పించు కోలేవు. ఊగిసలాడే మనసుకు నీవే కారణం. నిన్నే స్మరించునట్లు చేశావు. నీవు నాకు జ్ఞాపకం చేయడం వల్లనే నేను నిన్ను స్మరించ గల్గుతున్నాను. నా అంతట నేను నిన్ను స్మరించుటకు వీలు కాదు" అని స్తుతిస్తారు. ఏలంటే, ఆయన కరుణ చేతనే ఆయన్ని స్మరించ గల్గుతు న్నాము. కనుక భగవాన్ "నన్నేల నిన్ను స్మరించునట్లు చేశావు! అట్లా నిన్ను స్మరింప చేశావు కాబట్టి అది నీ బాధ్యత కాదా. ఇపుడు ఏల నను మరచావు? మళ్ళీ నిన్ను స్మరింప జేశావు. కాబట్టి ఓ అరుణాచలా! ఇక నిను ఎవరు విడిచెదరు?" అని అంటారు. అటువంటి భావమే మనలోనూ ఉంది. "నీ కరుణవల్లనే నిన్ను నేను

స్మరిస్తున్నాను. స్మరించకపోతే అది నీ తప్పిదమే. ఏల నిన్ను మరచిపోవునట్లు చేశావు?" ఇట్లాగని మనం భగవంతుని ప్రార్థిస్తాము. నిన్ను విడువను. నిత్యమూ జపం, పూజ, ధ్యానం చేస్తాను అని అంటాము. ఎందుకు అట్లాగ ప్రార్థించాలి? ఈ ప్రపంచంలో ఆకర్షణలు ఎన్నో ఉన్నాయి. అవి మనలను తప్పుదోవపట్టిస్తాయి. ఎన్నో ఆశలను కోరికలను రేకెత్తిస్తాయి. "అరుణాచలా! నీ కృప వలనే నేను నిను స్మరించగల్గుతున్నాను" అని భావించాలి. అంతేగాని అంతా నేనే చేస్తున్నానని భావించక సమస్తమూ ఆ భగవంతుని సంకల్పము ప్రకారమే జరుగుతోందని అంగీకరించి స్వీకరించాలి. కనుక "ఓ అరుణాచలా! నిన్నెట్లు విడువగలను?" అని అంటాము.

మరొక చోట శ్రీభగవాన్ యిలా స్తుతిస్తారు, "ఓ అరుణాచలా! ఈ ప్రపంచంలో జరిగేవన్నీ నా వల్లేయని, ఆ బరువును యిన్నాళ్లు నా తలపై మోసాను. ఇక చాలు. నన్ను నీ పాదాల చెంత చేర్చు. అట్లు చేసినట్లయితే నేను చేయవలసినదంతా చేసి అది ఆయన సంకల్పమే అని భావిస్తానంటారు".

మనం చేయవలసిన ధర్మాన్ని చేయనపుడు కర్మ ఫలితం ఎలా గుంటుందోయని ఆదుర్దాపడతాము. అట్టి పరిస్థితుల్లో దృష్టి పని మీద ఉండదు. ఫలితంపై దృష్టి లేకుండా కర్మను చేయగలమా? చేయగలము. అట్టి వైరాగ్యం బ్యాంక్ క్యాషియర్‌లోనే కనబడుతుంది. అతను ప్రతి దినము లక్షల రూపాయలు ఖాతాదారులకు ఇస్తాడు. డబ్బును ఎంతో శ్రద్ధగా లెక్కపెడతాడు. కాని ఆ డబ్బుపై ఎట్టి బంధం అతనికి ఉండదు, అది అతని ఉద్యోగ ధర్మం. ఆ ధర్మాన్ని నెరవేర్చ డానికి నెల జీతం లభిస్తుంది.

ఒకసారి ఈ శరీరం పుట్టిన తర్వాత అది ఎన్నో అనుభవాలను ఎదుర్కొంటుందని భగవాన్ చెప్పేవారు. సమస్తము భగవదేచ్ఛయని

అంగీకరించాలి. భగవాన్ కాన్సర్ వ్యాధికి గురి అయ్యారు. ఎందరో ఎన్నో సలహాలిచ్చారు. కాని శ్రీ భగవాన్ తమకు ఎటువంటి చికిత్స అవసరం లేదన్నారు. దాని దారిని దానిని వదలేయమన్నారు. భక్తులు వదిలారా? లేదు. "మా కొఱకు మీరు చికిత్స పొందవలసినదే" అన్నారు. చివరికి శస్త్ర చికిత్స భగవాన్‌కి తప్పలేదు. ఒకసారి కాదు కొన్నిసార్లు శస్త్ర చికిత్స చేశారు. శస్త్ర చికిత్స వారి దేహానికి కాదు మరెవరికో అన్నట్లు ఉదాసీనంగా ఉండిపోయారు శ్రీ భగవాన్. మనందరికీ ఇదొక పాఠం. ఈ సంఘటన నుండి మనం నేర్చుకోవలసిందెంతో ఉంది. భగవాన్‌కు వచ్చిన పుండు రోజుకు రోజూ పెద్దదవుతూనే ఉంది. అలోపతి, హోమియోపతి అని ఎన్నో వైద్య పరిశోధనలు వారిపై జరిగాయి. ఎందు వలన? ఇతరులపై వారి కరుణ వల్లనే. తమకు వచ్చిన కాన్సర్ వ్యాధి గురించి వారికి బాధ లేదు. కాని ఎవరో వచ్చి నయం చేస్తానంటే వద్దన లేదు. దానికి మరొక కారణం కూడా లేకపోలేదు. ఎవరైతే భగవాన్‌కి వైద్య చికిత్స చేశారో వారందరూ "శ్రీ భగవాన్‌కి నేను వైద్యం చేసే సదవకాశం, వారిని తాకే అవకాశం, అదృష్టం నాకు కల్గింద"ని వారు చెప్పుకోవాలి. ఎందరో హోమియో, అలోపతి, ఆయుర్వేదం డాక్టర్లు ఆఖరికి కలకత్తా నుండి ఒక కవిరాజ్‌గారు కూడా వైద్యం చేశారు. ఇదంతా ఇతరులపై వారికి గల కరుణయే, అంతేగాని వైద్యంపై నమ్మకం కాదు.

మనకు వంట్లో ఏదో నొప్పిగా ఉంటుంది. కాళ్లు, ఒళ్లు ఒత్తడానికి ఎవరో నౌకర్లు ఉండవచ్చుగాక. వాళ్లు సేవచేసి యుండవచ్చుగాక. అలా చేయడం చూసిన మన యింట్లో మనుమడో, మనుమరాలో వచ్చి తన చిన్నారి చేతులతో కాళ్లు ఒత్తితే "ఆహా ఎంత బాగుంది? నొప్పి పోయిందమ్మా! ఫలానా సేవకుని కంటే నీవే బాగా ఒత్తావమ్మా" అని మెచ్చుకొంటాము. నిజానికి అతనికంటే బాగా ఒత్తిందా ఆ చిన్నారి? లేదు. కాని ఆ పనిని వాళ్లకిచ్చిన అవకాశం వలన కలిగిన వారి ఆనందం

ఎంతో అద్భుతం. అరుదైనది. సంతోషం వారి ముఖాల్లో కనిపిస్తుంది. ఇదే మహాత్ములు సహాయం చేసినవారిపై చూపే కరుణ.

భగవాన్, వారికి మనం ఏదో సేవ చేయాలని వారు ఆశించరు. కాని భగవాన్ గురించి మనం మాట్లాడితే చాలు మన మనస్సు శుద్ధ మవుతుంది. వారి గురించి చెప్పుకోడానికే మనం ఈ సత్సంగాలకు వస్తాము. మనని పరిశుద్ధం చేసుకొంటాము. ఉన్నచోటు నుండి కదల కుండా 54 సంవత్సరాలుండి భక్తులను ఆకర్షించారు శ్రీ భగవాన్.

''ఓ అరుణాచలా! ఈ నింద నుండి నీవు విడిపడాలి. నీ గురించి నాకు జ్ఞాపకం చేయవద్దు. తరువాత నేను మరచిపోతాను. నేను నిను మరువకుండా చేయటం నీ బాధ్యత. నన్ను నీవే నిను తలపింపజేశావు. ఇప్పుడే కాదు. ఎప్పుడూను. ఇందునా గొప్పతనమేమీ లేదు. చేసినదంతా నీవే కదా'' అని స్తుతిస్తారు శ్రీ భగవాన్. ఇటువంటి వైఖరి మనం అవ లంభిస్తే ఈ లోకంలో ఎన్నో సమస్యలు పరిష్కారమవుతాయి. ఇంతకీ సమస్యలు లేని వారెవ్వరు ఈ లోకంలో? సమస్యలు మానసికం కావచ్చు. భౌతికం కావచ్చు అటువంటి సమస్యలు కలిగినపుడు ఇటు నటు పరుగెత్తక భగవంతుని స్మరించి ''ఈ సమస్య నీవు ఇచ్చావు'' అని సంపూర్ణమైన నమ్మకం భగవంతునిపై కలిగినట్లయితే, ఆ క్షణమే ఆ సమస్యని ఆయనకి సమర్పించి, జరిగేదేదో జరుగకమానదు అనే నమ్మకంతో ఉండాలి. అంతేగాని, ''నీవే నా సమస్యను ఈ విధంగా నాకు నచ్చిన విధంగానే పరిష్కరించాలి'' అని ప్రార్థించకూడదు. ఆయన చేతిలో నేను ఒక పరికరము మాత్రమే అని తలచినంత మాత్రాన్నే భగవంతుడు అసాధారణమయిన శక్తిని, శాంతిని ప్రసాదిస్తాడు.

అరుణాచల శివ!

*(డా. కె.ఎస్. గారి 33వ ప్రవచనంలో ఈ వ్యాసం ఒక భాగం మాత్రమే. రెండవ భాగము వేరొక వ్యాసరూపంలో వస్తుంది. - సంపాదకులు)*

రచయిత హైదరాబాదు రమణకేంద్రంలో భక్తులు

# గోవిందపాదుడు శంకరుని శిష్యునిగా స్వీకరించటం

ఆంగ్ల మూలం: మాడుగుల ఇందుశేఖర శాస్త్రి

(గత సంచిక తరువాయి) తెలుగు అనువాదం: పింగళి సూర్యసుందరం

విపరీతమైన పరిస్థితులలో సన్న్యాసం పుచ్చుకొనేప్పటికి ఆచార్యుని వయస్సు ఎనిమిది సంవత్సరాలే. ఇంకొక నాలుగు సంవత్సరాల వరకూ ఆయన ''ఆచార్యుడు'' కానేలేరు.

ఎప్పుడూ సన్న్యాసి కావాలనే అనుకొనే వారాయన. కాని ఇప్పుడు నిజంగానే సన్న్యాసియై, కాషాయవస్త్రాలను ధరించిన తర్వాత ఆయన అనుసరించవలసిన నియమాలు మారాయి. చేతిలో దండాన్ని, నీటితో కమండలాన్ని ధరించవలసి వచ్చింది. ఎంత దూరమైనా నడిచే వెళ్ళవలసి వచ్చింది. ఏ ఒక్క చోటా ఎక్కువ కాలం ఉండకూడని పరిస్థితి ఏర్పడింది. ఏ ప్రదేశం పట్లా మమకారం పెంచుకోకుండా ఉండటానికే ఈ నియమం.

అన్నిటికంటె ముఖ్యమైనదిది: ఇతర గురువుల వంటి వానినికాక, విజ్ఞుడైన గురువును సంపాదించవలసిన అవసరం వచ్చింది. అట్టి గురువు వద్ద విద్యనభ్యసించిన దాకా, ఆయన ఇతరులకు బోధించే అర్హత పొందరు. ఆచార్యులవారి విషయంలో ఈ నియమం అవసరం లేకపోయినా, ఆ లాంఛనాన్ని కూడా పూర్తి చేసుకోవలసిన అవసరం ఏర్పడింది.

ఆధ్యాత్మిక క్షేత్రంలో గురువు నన్వేషిస్తూ ఆ బాలుడు బయలుదేరాడు. గురువు ఎక్కడ కనబడుతాడో, ఎట్లా ఉంటాడో కూడ అతనికి తెలియదు. నిర్విరామంగా, రోజు వెంటరోజు, నడక కొనసాగించారు. పగలు భిక్షాటనం, రాత్రిళ్లు చెట్ల నీడన విశ్రమం. ఒకసారి

మండుటెండలో, నీడ ఏ మాత్రమూ లేని ప్రదేశంలో నడువవలసి వచ్చింది, కొద్దిగా నీడ ఉన్న ఒక పెద్ద బండరాయి మాటున తలదాచు కొన్నాడా బాలుడు. అక్కడ ఒక చిత్రం జరిగింది. సమీపాననే ఒక త్రాచు పడగ నీడను కొన్ని కప్పలు తలదాచుకొన్నాయి. సహజంగా వైరమున్న రెండు రకాల ప్రాణులు అట్లా శాంతియుతంగా ఉండటం ఆ సమీపాన ఒక మహాయోగి ఉన్నప్పుడే సాధ్యమన్న ఆర్యోక్తి ఆయనకు గుర్తు వచ్చింది. విచారించగా కొన్ని శతాబ్దాల క్రితం ఋష్యశృంగుడనే మహాతాపసి ఆ పరిసరాలలో నివించేవారని, అప్పటి ప్రశాంతతే ఇంకా అక్కడ ఉన్నదనీ తెలిసికొన్నారు. ఈ విషయాన్ని మనసులో పెట్టు కొన్నారు. ఆ తరువాత కొన్ని నెలలపాటు కొన్ని వందల మైళ్ళు వెళ్ళగా, వెళ్ళగా నర్మదానదీ తీరాన్ని చేరుకొన్నారు. అక్కడికి చేరినంతనే తాను గమ్యాన్ని చేరుకొన్నానన్న భావమేర్పడింది. తాను చేరుకొన్న తీర్థస్థానం, ఓంకారనాథ్ అనీ, అక్కడ అనేకమంది యోగులూ, సిద్ధపురుషులు ఉంటారనీ గ్రహించారు. వారిలో ఎవరైనా తనకి సహాయపడక పోతారా అని అనుకున్నారు. సూర్యుని తీవ్రత తగ్గేవరకూ ఆ చల్లని ప్రదేశంలో విశ్రమించారు. అక్కడికి వచ్చిన యాత్రికులను విచారించారు. వారి ఎఱుకన ఏ గురువైన ఉన్నారేమోనని. ఆ బాలుని చిత్తశుద్ధికి అంతా ఆశ్చర్యపోయే వారేగాని, ఎవ్వరు సహాయ పడలేకపోయారు. తన అన్వేషణ కొనసాగించటానికి, దేవాలయాన్ని సమీపించారు. అక్కడ ఎవరో చెప్పగా విన్నారు: సమీపాననే ఒక గుహలో గోవిందపాదుడనే ఋషి ఉన్నారనీ, ఆయన ఆత్మసాక్షాత్కారం పొందిన వారనీను. శంకరులా గుహను చేరుకొనేప్పటికి సూర్యుడస్తమిస్తున్నాడు. దరి చేరుకొన్నానని అనుకొన్నారు.

గోవిందపాదుడుండే గుహ చిన్నది. ముఖ ద్వారం కూడా చిన్నదే. ఆ ఋషిని చూచిన వారు గాని, పలుకరించిన వారుగాని ఎవ్వరూ

లేరు. పరిసరాలలో ఉన్న ఎందరో యోగులు, యాత్రికులు ఆ ఋషిని కలసికొని తమ అభివాదములను తెలుపుకోవాలని అనుకొన్నవారే, కాని ఎవ్వరికీ ఆయన దర్శనమే దొరకలేదు. ఎవ్వరినీ చూడటానికి ఇష్టపడ లేదు ఆ ఋషి. ఆ బాలునికి ఏమి చేయాలో తోచలేదు. గుహలో ఉన్న ఋషి పట్ల గౌరవసూచకంగా, గుహచుట్టూ మూడు ప్రదక్షిణలు చేసి, గుహ ఎదుట సాగిలపడి, ఆ ఋషిపట్ల అత్యంత భక్తి శ్రద్ధలతో ఒక స్తోత్రాన్ని ఆలపించాడు. "గోవిందపాదా, మహనీయా, నా ప్రణామ ములు. సకల విద్యాపారంగతుడైన ఆదిశేషుని అవతారమే మీరు. మీ ఖ్యాతి విశ్వమంతా వ్యాపించింది. దీనికి కారణం మీ అంతరాంతాల లోకి మీరు చేసిన యానమే. ఈ ప్రపంచంలో ఆత్మసాక్షాత్కారాన్ని పొందిన మహనీయులు మీరే. మాండుక్యోపనిషత్తుకు భాష్యకారుడూ, అద్వైత సిద్ధాంతానికి మూలపురుషుడూ అయిన మీ గురుదేవులు గౌడ పాదుని యొద్దనుండే మీరు బ్రహ్మజ్ఞానము గురించి శిక్షణ పొందారు. గౌడపాదుడు వ్యాసుని తనయుడైన శుకుని శిష్యుడు. ఇక వ్యాసుడో వేదాలను క్రోడీకరించి, బ్రహ్మసూత్రాలను రచించిన వాడు కదా. వ్యాసుడు, స్మృతికర్తయైన పరాశరుని పుత్రుడు. ఈ రీతిగా మీ గురు పరంపర ఉత్కృష్టమైనది మహనీయా. అల్పుడైన ఈ సన్న్యాసిని తమ శిష్యునిగా స్వీకరించి, దేవతలు సైతం సముపార్జింపగోరే బ్రహ్మజ్ఞానాన్ని అనుగ్రహించండి".

గోవిందపాదుడు జాగృత్-స్వప్న-సుషుప్త్యవస్థలకు ఆవలకల చేతన త్వంలో ఉండి, శంకరుని ప్రార్థనలో కొంతభాగాన్నే ఆలకించారు. ఆ విన్న కాస్తా ఆయనని ఆకర్షించింది. ఆ బాలుడు అసాధారణ ప్రజ్ఞాశీలి అని గ్రహించారు.

"ఎవరు నాయనా నీవు?"

ఈ ప్రశ్నకి ఆ బాలుడిచ్చిన సమాధానం భావనలో, భావప్రకటనలో

అపూర్వమైనది. ఆ చిన్ని సన్న్యాసి అసాధారణుడన్న భావం గురువులో ధృడపడింది.

'మహనీయా నేను పృధివ్యాకాశాలను కాను, నీరును కాను, అగ్నిని కాను, వీటన్నిటి సమ్మేళనమూ కాను. వాటి లక్షణాలేవీ నాకు లేవు. నేను శివుడనే ఏకాత్మమైన చేతనత్వాన్ని. స్వచ్ఛమూ నిర్మలమూ, అభేద్యమూనైన చేతనత్వాన్ని. నేను కులానికీ దాని కట్టుబాట్లకూ అతీతుడను, యోగానికీ దాని అభ్యాసానికీ అతీతుడను. స్వప్నరహితమైన సుషుప్తిలో మనమంతా అనుభవించే చైతన్యాన్ని నేను. తండ్రితోగాని, తల్లితోగాని, దేవతలతో గాని, లోకాలతో గాని, వేదాలతో గాని, యాగాలతో కాని, తీర్థంతోగాని నాకు తాదాత్మ్యం లేదు. నేను శూన్యాన్ని కాను లేమినీ కాను. నేను ఒక్కడనే శివుడను. కేవలుడను.

నమాతా పితా వాన దేవానలోకాః
నవేదా న యజ్ఞో న తీర్థం బ్రువన్తి.

నాకు సాంఖ్య, శైవ, జైన, పాంచరాత్ర మీమాంసాది వాదాలతో నిమిత్తం లేదు. *(సశేషం)*

- రచయిత: హైదరాబాదు రమణకేంద్రంలో భక్తులు
రచయితగా సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత

## జూలై, 2016 లో శ్రీ రమణకేంద్రంలో కార్యక్రమాలు

సత్సంగం: ప్రతి ఆదివారం ఉ॥ 9.00 నుండి 10.45 వరకు

5 మంగళవారం: పునర్వసు

17 ఆదివారం: మూడవ ఆదివారం - మౌనం

# ఆత్మసాక్షాత్కార సూత్రాలు

ఆంగ్లమూలసంకలనం: నండూరి శ్రీ రామ మోహన్

(గత సంచిక తరువాయి) తెలుగు అనువాదం: దోనెపూడి వెంకయ్య

## కర్మ - క్రియ - కర్తృత్వం

"ఒక ఉన్నత వక్తికి నిన్ను నీవు అర్పించుకుంటే సరి. ఆ శక్తే నీ వ్యవహారాలన్నిటినీ చూచుకుంటుంది. కర్తని నేనే అనుకుంటే ఫలితాలని కూడా నీవే అనుభవించాల్సి వస్తుంది. అట్లా కాకుండా నిన్ను అర్పణ చేసుకొని, ఆ ఉన్నత శక్తి చేతుల్లో ఒక పనిముట్టుగానే నిన్ను నీవు భావించుకుంటే ఆ శక్తే నీ వ్యవహారాలనూ, వాటి ఫలితాలనూ కూడా చూసుకుంటుంది. వాటి వల్ల నీవేవిధంగానూ ప్రభావితం కావు, పని మాత్రం సాగిపోతూంటుంది. నువ్వా ఉన్నత శక్తి ఉన్నట్టు గ్రహించినా, గ్రహింపకపోయినా, జరిగే పనుల క్రమం ఏమాత్రమూ మారదు. ఎటొచ్చీ, నీ దృక్పథమే మారుతుంది. రైలులో ప్రయాణం చేసేప్పుడు నీ సామాన్ల భారాన్ని నీ నెత్తిమీద పెట్టుకోవడ మెందుకు? ఆ రైలే నిన్నూ, నీ సామాన్లనీ మోసుకొని వెళ్తుంది కదా - ఆ సామాను నీ తలమీద ఉన్నా, రైలు డబ్బా మీద ఉన్నా సరే. ఆ సామాన్లని నీ నెత్తిమీద ఉంచుకున్నంత మాత్రాన రైలు లాగే బరువేమీ తగ్గదు. నీవు మాత్రం అనవసరంగా శ్రమపడుతావు. లోకంలో వ్యక్తుల కర్తృత్వమనే భావం ఇటువంటిదే" (స. 503).

## ప్రవేశిక

కార్యనిమగ్నమైన దేహాన్నే నేను అని ప్రతివారూ భావిస్తారు. "నేను కాకపోతే ఈ పనిని ఎవరు చేస్తున్నారు?" అని తనని తానే ప్రశ్నించు కుంటాడు. దేహం పని చేస్తూన్నా అతడు కర్త కాడని చెప్తే విస్తు పోతాడు.

కేవలం చైతన్యమే అయిన మనం దేహంతో తాదాత్మ్యం చెందడం వల్ల, దేహపు కదలికలన్నీ మనవే అనుకుంటామంటారు శ్రీ భగవాన్.

మేల్కొనియున్న స్థితి ఆత్మ యొక్క పరివర్తిత కాంతి వల్లనే కలిగినా, ఎద్దుబండిలో నిద్రిస్తున్న ప్రయాణీకుని వలె, ఆత్మ ఎప్పుడూ ఎరుకగానే ఉంటుంది కాని, దేహమపుడు కార్యాలతో సంబంధం కలిగి ఉండదు (3.07). నిత్యం ఉండే సూర్యుని వంటిది ఆత్మ. ఆ సూర్య కాంతి పడితే పగలవుతుంది. పడకపోతే రాత్రవుతుంది. సూర్యకాంతిలో మొక్కలు పెరుగుతాయి, నీరు ఆవిరైపోతుంది, వగైరా. భూమిపై తన సమక్షాన జరిగే ఈ కార్యకలాపాలని తనకి ఆపాదించుకోడు సూర్యుడు.

**కర్మ చేసేది మనమేనా?**

ఆధ్యాత్మిక ప్రస్థానంలో మన ఉనికి గురించే మనం సందిగ్ధంలో పడతాం. ఆకలి, దాహం వంటి అనివార్యమైన భౌతిక అవసరాలు ఎంత వరకు నిజం? మనకెన్నో సంకల్పాలుంటాయి, వాటిననుసరించే మనం పనులు చేస్తున్నామనుకుంటాం. కాని కర్తలం మనం కామంటారు శ్రీ భగవాన్. అందువల్ల మన దేహం చేసే కర్మల గురించిన ప్రశ్న యిది: కర్త ఎవరు? ప్రశ్న అడిగిన వాని ఆధ్యాత్మిక స్థాయిని బట్టి శ్రీ భగవాన్ ఇటువంటి ప్రశ్నలకు సమాధానాలిచ్చేవారు. అంతేకాక, కేవల దృక్పథం నుంచి కూడా సమాధానాలిచ్చేవారు. జ్ఞానం దృష్ట్యా (లేక సద్వస్తువు దృష్ట్యా) ఆకలి వంటివన్నీ స్వప్నతుల్యమే (4.04). జ్ఞాన నిష్ఠులై ఉండేవరకూ ఆకలి వంటి సమస్యలు నిజమే ననిపిస్తాయి, వాటి సంగతి చూసుకోవలసిందే.

మన అనుభవమే ఇందుకు దృష్టాంతమంటారు శ్రీ భగవాన్. కడుపు నిండా భోజనం చేసి మనిషి నిద్రపోవచ్చు. కాని కలలో తాను రోజంతా మండుటెండలో కాయకష్టం చేసినట్టు చూస్తాడు. అలసిపోతాడు, బాగా తినాలనుకుంటాడు. మెలకువరాగానే మాత్రం కడుపు నిండుగా

ఉన్నట్టూ, తన పక్కమీద నుంచి కదలనట్టూ తెలుసుకుంటాడు. కలలో ఉన్నంతసేపూ బాధ నిజమేననిపిస్తుంది. కలలోని ఆ ఆకలిని తీర్చేది, కలలో తీసుకున్న ఆహారమే - కలలోనే కనబడే ఆకలిగొన్న ఇతరులకు కూడా కలలోనే ఆహారం పెట్టాల్సి వస్తుంది. కలలోని స్థితినీ, మేల్కొని ఉన్న స్థితినీ కలిపేసి కలగాపులంగా చేయకూడదు. మేల్కొన్నప్పుడు కూడా ఆత్మ నిష్ఠుడయ్యేవరకూ, అంటే మాయ నుండి విముక్తమయ్యే వరకూ, సామాజిక సేవ చేసి ఇతరుల బాధని వారించడానికి ప్రయత్నించాలి. దానిని కూడా అహంకారం లేకుండా, అంటే కర్తృత్వ భావం లేకుండా చెయ్యాలి - 'నేను భగవంతుని పనిముట్టును' అను కుంటూండాలి (4.04).

దేహపు కార్యకలాపాలు మనవే అనుకుంటాం. ఈ విషయమై శ్రీ భగవాన్ ఒక భక్తుడు తిరువణ్ణామలైకి ప్రయాణమవడం గురించి చెప్పారు. శ్రీ భగవాన్ ఇట్లా అంటారు: ''మీ ఇంటి దగ్గర బండి ఎక్కి ఆ తరువాత రైలు ఎక్కి, స్టేషన్‌లో దిగిన తర్వాత మరొక బండినెక్కి ఆశ్రమానికి వచ్చారు. ఎవరైనా అడిగితే, మీ ఊరు నుంచి ఇంత దూరమూ ప్రయాణం చేసానంటారు ఇది నిజమేనా? మీరు మీరుగానే ఉన్నారు. కదలికలన్నీ వాహనాలవే కదా! ఆ కదలికలన్నీ మీవే అని ఎట్లా తప్పుగా అనుకుంటున్నారో అదే విధంగా మీ ఇతర చేతలన్నీ మీవే అనుకుంటారు- అవి మీవి కావు (4.14)

చైతన్యపు పరివర్తిత కాంతిలోనే మేల్కొన్న స్థితి ఉదయిస్తుంది. దానితోబాటు మనస్సూ, జ్ఞానేంద్రియాలూ, కర్మేంద్రియాలూ సచేతన మవుతాయి. మనం మాత్రం ఏ మాత్రమూ మార్పు చెందని ఆత్మే. కదిలేదల్లా దేహంతోబాటు ఇంద్రియాలే -శ్రీ భగవాన్ ఇట్లా అంటారు ''దేహంతో తాదాత్మ్యం చెందడం వల్ల పనినంతా నేనే చేశానను

కుంటావు. కాని దేహంగాని, దాని కార్యకలాపాలు గాని ఆత్మకి భిన్నం కావు. ఏదైనా కార్యం చేస్తేనేం, చేయకపోతేనేం? ఒకచోటు నుంచి మరొక చోటుకి నడిచి వెళ్లేప్పుడు ప్రతి అడుగునూ గమనించవు కదా. కొంతసేపటికి గమ్యాన్ని చేరినట్టు గ్రహిస్తావు. నడవటం అనే కార్యం దానిపై నీ అవధానం లేకపోయినా సాగిపోయింది. అట్లాగే, మిగిలిన కార్యాలు కూడా'' (3.07)

శ్రీ భగవాన్, అన్నిటికంటే ముఖ్యమైనది హృదయమేనంటారు. ఆ కేంద్రం నుంచే క్రియాశక్తీ, చిత్‌శక్తీ మెదడుకి ప్రసరిస్తాయి. అందువల్లే అది పని చేయగలుగుతుంది (ఉపదేశసారం శ్లో.12). చిత్‌శక్తి వలన మనస్సు ప్రపంచాన్ని గ్రహించడం, శరీరపు వ్యాపారాలను తెలిసి కోగలగడం జరుగుతుంది. క్రియాశక్తి వల్లే అంటే ప్రాణం వల్లనే దేహపు లోపలి కార్యకలాపాలూ, దేహంతో జరిగే కార్యకలాపాలూ సాగుతాయి.

ఆత్మ చైతన్యం వల్లనే మనస్సుకీ, ప్రాణానికీ చైతన్యం ఆపాదించ బడి, శుద్ధ చైతన్యానికీ, జడమైన దేహానికీ సంబంధ మేర్పడు తుంది. ఈ రెండూ కలసి (చిత్ శక్తి, క్రియాశక్తి) మానవుడవుతాడు. అందువల్ల ఇంద్రియాల ద్వారా గ్రహింపులోగాని, కార్యకలాపాల నిర్వహణలోగాని ఒక వ్యక్తి అంటూ ఎవ్వరూ లేరు.

మన మెదడు పని చేస్తోందంటే అది కేవలం హృదయం నుండి ప్రసరించే క్రియాశక్తి, చిత్‌శక్తుల వల్లనే. శ్రీ భగవాన్, వాసనలని హృదయం తనకు అత్యంత సమీపంలోనే అతి సూక్ష్మ రూపంలో ఉంచుకుంటుందంటారు - ఒక లోభి తన సంపదనంతా తనకి దగ్గరగా, అందుబాటులో ఉంచుకున్నట్లే. వాసనలు హృదయంలో నుండి ఎగిసి మెదడుకి ప్రవహిస్తాయి. వాటినే పెద్దవిగా చేసి చూపుతుంది మెదడు సినిమా ప్రదర్శనలోవలె. అందువల్లే లోకం సినిమా వంటిదేనంటారు.

ఆ వాసనలు మనిషిని ఒక నిర్దిష్ట పద్ధతిలో పనిచేయ ప్రేరేపిస్తాయి. అవన్నీ మనమే చేస్తున్నామనుకుంటాం.

అంటే, అన్ని కార్యాలూ ఆత్మ నుండే, ఆత్మానుసారమే జరుగుతాయి. ఆత్మ నిష్ఠులమైతే ఆ మాటల సత్యం అర్థమవుతుంది. కేవల సమాధ్యవస్థలో తాత్కాలికంగా ఆత్మ అనుభవమవుతుంది. తిరిగి అహంకారస్థితి వస్తుంది. ఆ కేవల సమాధిలో తాత్కాలికంగా మెలకువ, కల, సుషుప్తులలోని వ్యాపారాలు (చిత్ క్రియాయుత) ఆత్మలో కలిసిపోతాయి. కాని సమాధి స్థితి ముగియగానే తిరిగి వెలికి వస్తాయి.

సహజ సమాధిలో (అంటే నిరంతర సమాధ్యవస్థ) చిత్క్రియాయుత వ్యాపారాలూ, మూడు అవస్థలూ, అన్నీ మరల గోచరమవకుండా నాశనమయిపోతాయి. తిరిగి ఉదయించవు (3.48). సహజ సమాధిలోని జ్ఞానికి దేహపు కర్మలు తెలియవు, కాని సత్కర్మే జరుగుతుంది. ఇతరులు మాత్రం జ్ఞాని చర్యలు కూడా మనవంటివిగానే భావిస్తారు. తాను కర్త అనే భావం ఉండదు జ్ఞానికి.

మనిషి ఏదైనా పని చేయాలంటే, ఆ తలంపు ఉదయించకముందే, మనస్సు తగిన దేహసంబంధమైన సన్నాహాలను చేస్తుందని శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. ఒక ఆలోచన రాకముందే, ఆ సన్నాహాలు ఎవరు చేశారు అనే ప్రశ్న వస్తుంది. (మౌంటెన్ పాత్ జనవరి-మార్చి 2010లో గారివెబర్ రాసిన "అన్ని ముందే నిర్ణయింపబడ్డాయి" అనే వ్యాసాన్ని చూడండి). ఈ ఉదాహరణ చూడండి: గ్లాసుడు నీళ్లు తాగాలని మనిషి లేస్తాడు. అతని మనస్సులో నీళ్లు తాగాలి అనే భావం ఉదయించకముందే లేచి, నీటి వద్దకు వెళ్లే పనిని దేహం మొదలుపెట్టేస్తుంది. తాగాలన్న భావం ఆ తరువాత కలుగుతుంది. *(సశేషం)*

- రచయిత హైదరాబాదు రమణకేంద్రంలో భక్తులు

# గురువు

- పామరాజు వెంకట లావణ్య రావు

(జూలై 19, 2016 గురుపూర్ణిమ (ఆషాఢ శుద్ధ పూర్ణిమ) సందర్భంగా ఈ వ్యాసాన్ని అందిస్తున్నాము)

గురుబ్రహ్మ గురుర్విష్ణు గురుర్దేవో మహేశ్వరః ।

గురుసాక్షాత్ పరబ్రహ్మ తస్మైశ్రీ గురవేనమః ॥

గురువు జ్ఞానాన్ని అంకురింప చేస్తాడు (బ్రహ్మ), అంకురించిన జ్ఞానాన్ని వ్యాపింపచేసి పోషిస్తాడు (విష్ణు), అజ్ఞానాన్ని హరింప చేస్తాడు (మహేశ్వరుడు), మహోన్నతమైన పరబ్రహ్మ స్వరూపుడు. గురు స్తోత్రాలలో ఈ శ్లోకం భక్తాదరణ పొందింది.

అలాంటి గురువును విశిష్ఠంగా పూజించే రోజే గురుపూర్ణిమ. ఇటీవల స్కూళ్ళల్లో ఉపాధ్యాయులను ఈ రోజే పూజిస్తున్నారు. ఆధ్యాత్మిక సాధకునికి ఉగాది లాంటిది. సాధకుడు తాను సాధించినది, సాధించవలసినది, అంచనా వేసుకొనే రోజు. హిందువులకూ, బౌద్ధులకు పవిత్రమైన రోజు. భారతదేశంలోనూ, నేపాల్‌లో కూడా గురుపూర్ణిమ ఉత్సవాన్ని జరుపుకుంటారు. గురుకటాక్షం గురుపూర్ణిమ రోజు ఎన్నో రెట్లు ఎక్కువ. గురుపూర్ణిమ నాడే పరమశివుడు సప్తఋషులకు యోగ మార్గాన్ని ఉపదేశించినది. వ్యాసుడు ఆషాఢ శుద్ధ పూర్ణిమ నాడే జన్మించాడు కనుక దీనిని వ్యాసపూర్ణిమ అని పిలిచేవారున్నారు. వ్యాసుడు బ్రహ్మసూత్రాలను ఆషాఢశుద్ధ పాడ్యమి నాడు ప్రారంభించి పౌర్ణమినాడు పూర్తి చేశాడట. గురుపూర్ణిమ నాడే బుద్ధుడు తన ప్రథమ ఉపదేశాన్ని శిష్యులకు సారనాథ్‌లో అనుగ్రహించాడు.

గురు శబ్దంలో 'గు' అంటే చీకటి, 'రు' అంటే తొలగించడం. అనగా

గురువు అంటే శిష్యుని అజ్ఞానాన్ని (చీకటి) తొలగించేవాడని అర్థం. మరొక అర్థాన్ని కూడా పెద్దలు చెప్తారు. 'గు' అంటే గుణాతీతుడు 'రు' అంటే రూపరహితుడు. అంటే గుణములకు అతీతుడైనవాడు, నిరాకారుడు అయిన ఆ పరబ్రహ్మమే గురువు. మరొక వివరణలో గురువు అంటే గురిని నిర్దేశించేవాడు. గురి దేనిపైన అంటే లోపల ఉండే ఆత్మపైనే. ఆర్తిని తీర్చే కార్తికేయుడు కలియుగానికి గురువు. గురువులను ఏడు రకాలుగా వర్గీకరించారు. 1. సూచక గురువు: అక్షరాభ్యాసం చేయించిన వారి నుంచి, శాస్త్రాలు నేర్పిన వారి దాకా సూచక గురువులే. 2. వాచక గురువు: దీక్షనిస్తాడు. మంత్రాన్నిస్తాడు. వర్ణాశ్రమ ధర్మాలననుసరించి విద్యలు నేర్పుతాడు. శిష్యుడి జీవితంలో మార్పు వస్తుంది. 3. బోధక గురువు: వివిధమైన బోధలు చేస్తాడు. 4. నిషిద్ధ గురువు: నిషేధింపబడిన స్తంభన మోహన, వశీకరణ, మారణ వంటి క్షుద్ర విద్యలను నేర్పుతాడు. 5. విహిత గురువు: ఇహలోక సుఖము లందు వైరాగ్యాన్ని కల్గిస్తాడు. 6. కారణ గురువు: మహా వాక్యాలను ఉపదేశించి సన్యాసాన్నిస్తాడు, 7. పరమగురువు: సంశయములను తీర్చి మోక్షమార్గాన్ని సుగమం చేస్తాడు.

గురువును దీపంతో పోలుస్తారు. దీపం 1. తాను తన కాంతిలో అందరికీ కనిపిస్తుంది. 2. తన కాంతి విస్తరణ మేరలో నున్న అన్నింటిని కన్పించేటట్లు చేస్తుంది. 3. ఇతర దీపాలను వెలిగిస్తుంది. గురువు కూడా 1. తాను ఆత్మజ్ఞానాన్ని సంపాదించి ఆత్మలో ఉంటాడు. 2. తన వద్దకు వచ్చిన శిష్యులందరూ ఆత్మ యొక్క రూపాలే (తన వంటి) అని తలచి ఆత్మజ్ఞానాన్ని వారికి బోధిస్తాడు. 3. తాను అనుభవిస్తున్న ఆత్మస్థితిని శిష్యులకు కూడా కల్గించి తనకు ప్రతిరూపంగా తీర్చిదిద్దు తాడు.

తన స్వస్థితి నుంచి పతనమై ఇంద్రియ సుఖం కోసం విషయ వస్తువుల వెంట పరుగిడే ఆత్మ యొక్క సంకల్ప స్థితినుంచి బయట పడవేయ గలిగింది ఒక్క గురువే అని ఉపనిషత్తులు చెప్తున్నాయి. జగద్గురువు శ్రీకృష్ణుడు సైతం సాందీపుని గురువుగా ఆశ్రయించాడు.

"గురు లేక తెలియగ బోదు ఎటువంటి గుణికియైనా" అన్నాడు త్యాగరాజు. భగవాన్ శ్రీరమణ మహర్షి గురువు అవసరం లేదని ఎప్పుడూ అనలేదు. గురువు దేహధారియై మానవరూపంలో ఉండ నవసరం లేదని మాత్రమే అన్నారు. రమణులకు మానవరూపంలో ఉన్న గురువు లేరు. వారి గురువు అరుణాచలేశ్వరుడే, ఆత్మే. గురువు ఒక మహోన్నత బ్రహ్మీస్థితి. ఆత్మ యొక్క అంతరాళాలలో ఎప్పుడూ ఉండే వారే గురువు. వారు తనకూ ఇతరులకూ బేధాన్ని చూడరు. తాను జ్ఞానిననీ, తన చుట్టూ చేరిన వారంతా అజ్ఞానాంధకారంలో మునిగి ఉన్న వారేననీ తలంపరు. మానవుడు తన కోర్కెలు తీర్చమని భగవంతుని ప్రార్థిస్తాడు. క్రమేణా ఒక పరిపక్వ దశలో కోర్కెలు కూడా వదిలేసి భగవంతుని కోసమే ప్రార్థిస్తాడు. అప్పుడు భగవంతుడే ఏదో ఒక రూపం దాల్చి గురువుగా అతనికి సత్యాన్ని బోధిస్తాడు. తనతో సన్నిహితంగా మెలగడం వల్ల అతడి మనసు నిర్మలమవుతుంది. అంతర్ముఖ మవుతుంది. ధ్యానంలో ఇంకా నిశ్చల స్థితికి చేరుతుంది. మనస్సు ఆత్మ వైపుకు లాగబడుతుంది. ప్రశాంతత లభిస్తుంది. కనుక గురువే ఆత్మ. భగవంతుడున్నూ. అలా భగవాన్ భక్తులకు బోధించేవారు.

జై శ్రీరమణ.

**అహం భావ రహితంగా చేసే కర్మ చిత్త శుద్ధిని కల్గించి ఏకాగ్రతకు దారి తీస్తుంది.**

# భగవాన్ బోధ - అహంస్ఫురణ

- శ్యామసుందరి

భగవాన్ బోధలలో చాల ముఖ్యమయినది ఆత్మవిచారము. ఆత్మ విచార సాధన ద్వారా మనకు లభ్యమయ్యేది, అంతకు ముందు మనకు పరిచయం లేని, ఒక వినూత్నమయిన విషయం కాదు, మనకు బాగా సుపరచితమయిన "నేను" మాత్రమే.

"నేను" మనకు ఇప్పుడు అనుభవంలోనే ఉన్నదే. అయితే మన సాధన అంతా "నేను"ను ఇంకొంత స్పష్టంగా అంటే పరిపూర్ణమయిన స్పష్టతతో అనుభవంలోకి తెచ్చుకోవటం. ఇప్పుడు మన అనుభవం లోని నేను అస్పష్టంగా ఉంది. నేను కాని శరీరమును, మనస్సునూ కూడ పొరబాటుగా నేను అనుకుని, వాటిని అసలు 'నేను'తో కలపటం వల్ల, ఇప్పటి 'నేను' అనుభవం తారుమారుగానూ, భ్రమలతో నిండి ఉంది. "నేను ఉన్నాను" అని నాకు తెలిసినా "నేను ఏమిటి?" అనేది నాకు తెలియటం లేదు. అందువలనే భగవాన్ ఆత్మ విచారము ద్వారా నువ్వెవరో తెలిసికోమని బోధించారు.

భగవాన్ తరచుగా 'స్ఫురణ' అనే పదం ఎందుకు వాడేవారు? దాని అర్థం ఏమిటి? స్పష్టమైన 'నేను' యొక్క ఎఱుకయే స్ఫురణ దానిని గమనించమనే భగవాన్ చెప్పేవారు. స్ఫురణ 'నేను'కు భిన్నం కాదు కాని పరిపూర్ణమయిన, స్పష్టమయిన 'నేను'యే స్ఫురణ.

భగవాన్ బోధలో విచారము అంటే ఆత్మవిచారము. స్ఫురణ అంటే 'అహం స్ఫురణ'యే. దేవరాజ్ మొదలియార్, భగవాన్‌ని 'స్ఫురణ' అర్థమేమిటని అడిగారు. అప్పుడు భగవాన్ తమిళంలో 'విలంగువడు'

'విలక్కువడు' అని అన్నారు. విలంగువడు అంటే 'వెలిగేది' లేక 'వెలుగు నిచ్చేది' అని విలక్కువడు అనగా 'స్పష్టంగా ఉండేది' లేక 'స్పష్ట పరచేది'. అహంస్ఫురణ అనగా 'నేను' యొక్క వెలుగు లేక 'నేను' ను స్పష్టపరచుట.

అయితే భౌతికమైన కాంతి వెలిగినట్లు 'నేను' వెలుగదు. ఇక్కడ వెలుగుట అంటే అనుభవంలోకి వచ్చుట. ఏదైనా ఒక విషయం అనుభవమయినప్పుడు ఆ సమయంలో అది వెలిగినట్లుంటుంది. సర్వకాలాలలోనూ 'నేను' ఉనికి ఉంటోంది ఆ ఉనికి యొక్క అనుభవమూ ఉంటుంది.

విలక్కువడు అనగా స్పష్టంగా ఉండేది. అన్ని వస్తువుల కన్నా మనకు స్పష్టంగా అనుభవంలో ఉండేది, అన్నింటి కన్నా ప్రకాశ వంతంగా వెలిగేది "నేను" మాత్రమే. పరిపూర్ణమైన స్పష్టతలో వెలగాలి అంటే ఇతరమైన ఏ అనుభవాలు లేక 'నేను ఒక్కటే' వెలగాలి. అలా స్పష్టంగా వెలుగుతున్న 'నేనే' అహం స్ఫురణ.

భగవాన్ చే వ్రాయబడిన ఉపదేశసారం 20వ శ్లోకంలో "అహంత నశించగా 'నేను', 'నేనా' అనుచూ ఆత్మయే స్వయంగా స్ఫురించును. అదే పరిపూర్ణమగు సద్వస్తువు అన్నారు.

భగవాన్ 'స్ఫురణ' గురించి వివరించిన తర్వాత, దేవరాజ్ ముదలియార్ ఇలా అడిగారు. "నేను" ఎల్లప్పుడూ ప్రకాశిస్తూ తనను తాను తెలియపరుస్తూనే ఉన్నది కదా! ఇప్పుడు మా అనుభవంలోని 'నేను' కంటే అహంస్ఫురణ ఏ విధంగా భిన్నంగా ఉన్నది".

సామాన్యంగా అనుభవంలోని 'నేను' కంటే స్వచ్ఛమైన, ప్రకాశ వంతమైన ఎఱుకయే అహంస్ఫురణ అని చెప్పి ఉంటారు భగవాన్.

"కొత్తదైన స్పష్టమైన ఎఱుక" యే స్ఫురణ అంటారు. సాధు ఓమ్. Englishలో New clear అనాగా కొత్తదైన, స్పష్టమైన అని Nuclear అంటే అణుశక్తి సంబంధమైన అని అర్థం. ఒక అణుకేంద్ర విస్ఫోటన వల్ల చాలా వినాశకరమైన శక్తి విడుదలవుతుంది. అహంత లేక అహంకారమనే చిజ్జడగ్రంథి (చైతన్యవంతమైన నేను, జడమైన శరీరానికి మధ్య గలముడి)ని నిశితమైన ఆత్మ విచారణ ద్వారా విచ్ఛేదనం చేస్తే, నవ్యమైన, స్పష్టమైన ఎఱుక అనే స్ఫురణ అనుభవమవుతుంది. ఆ ఎఱుక, మనస్సును వాని కల్పనయే అయిన ఈ సృష్టిని మొత్తాన్ని నాశనం చేస్తుంది.

అహంకారం పూర్తిగా నశించి, కేవలమయిన ఎఱుక అనుభవం అయేవరకు చిజ్జడ గ్రంథి ఛేదనం జరుగదు. అయితే పూర్తి సావధానతతో సాధన చేస్తున్న సమయంలో ఈ చిజ్జడ గ్రంథి విడివడటం మొదలయి కొంత వరకు స్పష్టతతో స్ఫురణ అనుభవంలోకి వస్తుంది. మనలోని వాసనలు బలహీనపడతాయి. కాని మనోనాశనం జరగటానికి అవసరమయిన శక్తి ఇంకా కలుగదు.

సాధన లేక ఆత్మ విచారణ చేయగా, చేయగా పరిపూర్ణమయిన, స్వప్రకాశమయిన స్వప్రకటితమయిన ఎఱుక (స్ఫురణ) అనుభవమయి, మనస్సును దాని సృష్టిని నాశనం చేస్తుంది.

భగవాన్ "జ్ఞానమనే నిప్పు రవ్వ ఈ సృష్టి అనే దూది కొండను క్షణంలో దగ్ధం చేస్తుంది. జ్ఞానమనే ఆటంబాంబు పడినప్పుడు అహంకారమనే బలహీనమైన పునాది పై ఏర్పడిన కోట్లాది ప్రపంచాలు తలక్రిందులవుతాయి" అని చెప్పారు.

# శ్రీరమణ & భక్త ప్రహ్లాదుడు

- తాడిమేటి సత్యనారాయణ

కేంద్రంలో పెద్దవారయిన ఒక భక్తునితో "భాగవతం" గురించి ప్రస్తావన వస్తే "భాగవతం చదివితే బాగవుతాం" అని వారన్నారు. ఆ మాట ఛలోక్తిగా అనిపించినా అది వాస్తవమనిపించింది. "అవి పురాణ కథలండి, దాంట్లో ఏముంటాయి కనక? అంతా కట్టుకథలే తప్ప" అనే వారూ ఉంటారు. ప్రవచనాల సభకు విచ్చేసిన ప్రజలకు జనరంజకముగా రసవత్తరంగా కథలు వినిపిస్తారు పౌరాణికులు. ఆ కథలో ఏ ఆధ్యాత్మిక రహస్యబోధలు దాగి వున్నాయో ఏమిటో చెప్పకపోతే భక్తులకు వారి సందేశాలు ఎట్లు లభిస్తాయి? కనుక ఇట్టి గ్రంథాలను ఒకసారి చదవటంలో తప్పేమీ లేదనిపించింది. చదివితే ఎన్నో అద్వైత బోధలు అందుతాయి. మూలతత్త్వము ఒకటే అయినపుడు వాటికీ శ్రీరమణులు చెప్పిన బోధలకీ తేడా ఏముండగలవు?

భాగవతంలో ఒక చక్కటి కథ "శ్రీ ప్రహ్లాద చరిత్ర". అయిదేళ్ల పసికూనతో భక్తి అంటే ఏమిటో వివరించారు, అద్వైతాన్ని బోధించారు శ్రీ వ్యాసులవారు నారదమహర్షి నోటితో ధర్మజునికి. ఈ సంసారం ఒక మహాసాగరం. దానిని దాటడానికి ఒక జీవి పడే అవస్థ అంతా ఇంతా కాదు. ఈ సంసార కూపంలో పడిన వాని స్థితి ఎట్టిదంటే - మండిపోతున్న ఎండలో ప్రయాణిస్తున్నారు కొందరు బాటసారులు. దాహం తీరడానికి బాటసారులందరు ఓ చెట్టునీడను చేరి దగ్గరే చలివేంద్రంలో కలుసుకొంటారు. దాహం తీరాక కొంత సమయం ముచ్చట్లు చెప్పుకొని ఎవరిదారిని వారు వేర్వేరు దిక్కులలో వెళ్లిపోతారు. అలాగే ఈ సంసారం కూడా ఎవరు ఎక్కడ నుండి వస్తారో

తెలియదు. కాని వారితో అనుబంధాలు పెంచుకొంటాము. చివరకు ఎవరూ ఉండరు. శరీరాలు పుడతాయి, పోతాయి. మరణం నుండి తప్పించుకొన్నవారెవ్వరూ లేరు. ఎచటి నుండి వచ్చామో తిరిగి అచటికే పోతాము. పోయిన వారిని సాగనంపడానికి శ్మశానం వరకు వెళ్లి చివరి క్రియలు జరిగినాక తిరిగివస్తాము. ఆశ్చర్యం ఏమిటంటే మనం మాత్రం వెళ్లమని అనుకొంటాము. ఇదే చిత్రం. ఒక్క క్షణం శ్మశాన వైరాగ్యం కలుగవచ్చు. కాని ఏమిటీ ఈ సృష్టి రహస్యం? ఈ రహస్యం వెనుక ఎవరున్నారు? ఎవరు జరిపిస్తున్నారు? ఇది తెలుసుకోవడమే ఈ జీవిత ధ్యేయం. ప్రహ్లాదునికి ఈ రహస్యం తెలిసింది అతి పిన్న వయసులోనే. కాని అహంకారంతో మితిమీరి ప్రవర్తిస్తాడు హిరణ్యకశిపుడు. అట్టి వానిని భగవంతుడు శిక్షిస్తాడు, నీతి ఏమిటంటే మనం సాధువర్తనం నేర్చుకోవాలి. ఈ పురాణ కథ చెప్పేది ఇదే.

హిరణ్యకశిపుని పెద్ద కుమారుడు ప్రహ్లాదుడు. నారాయణుని సేవయే నిత్యకర్మగా ఉండే ప్రహ్లాదుడు బ్రహ్మజ్ఞాని. తనలోని ఆత్మ వస్తువును అన్ని ప్రాణులలోను చూసిన మహా భక్తుడు. అందరి లోనూ తననే చూసిన వారు శ్రీరమణులు. సమబద్ధియై ప్రవర్తించిన వారు శ్రీరమణులు, ప్రహ్లాదుడు. ప్రహ్లాదుడు తన 5వ యేటనే బ్రహ్మజ్ఞాని అయ్యాడు. శ్రీరమణులు 16వ యేటనే బ్రహ్మజ్ఞాని అయ్యాడు. మరణ భయాన్నే జయించారు ఇద్దరూ. ఎంతో మర్యాద గలవారు, వీరిద్దరూ గుణనిధులు. సహచరులు ఆటపాటలతో ఆనందిస్తుంటే ప్రహ్లాదుడు మాత్రం జడపదార్థం వలె ఒక చోట కదలక మెదలక కూర్చొని భక్తిసాగరంలో మునిగి ఉండేవాడు. శ్రీరమణులు తమకు జ్ఞానము కలిగిన క్షణం నుండి వారికి ఆటపాటలపై మక్కువ పోయి,

అరుణాచలం వచ్చిన తర్వాత కూడా కొన్నాళ్ల వరకు జ్ఞాన సాగరంలో మునిగి వున్న విషయం తెలిసినదే.

ప్రహ్లాదుని విద్యాభ్యాసం ప్రారంభమయింది. చండామార్కులు అతనికి గురువులు. పాఠాలు శ్రద్ధగా వినేవాడు. కాని ఈ చదువులన్నీ ''నేను నీవు'' అనే అభిమానాన్ని ఆశ్రయించే ఉంటాయని ఆ విద్యలు అతనికి రుచించ లేదు. ఒకసారి ''చదువుల్లో నీకు నచ్చింది ఏమిటో?'' చెప్పమన్నాడు తండ్రి హిరణ్య కశిపుడు. దానికి కుమారుడు ఇచ్చిన సమాధానం తండ్రినే కాదు, పాఠకులను కూడా ఆశ్చర్యపరుస్తుంది.

''అశాశ్వతం సంసారం. ఎండమావుల వంటి ఈ సంసారంలో ఎంత కాలమున్నా ఆత్మదాహం తీరదు. జీవరాశి ఆనందప్రాప్తికై ప్రాకులాడు తుంది. అది దాని ప్రభావం. అట్లాగ కోరటం కూడా తప్పుకాదు. కాని శాశ్వతానందాన్ని కోరుకోవాలి. శాశ్వత వస్తువునే ఆశ్రయించాలి. ఈ విషయం తెలియక జీవరాశి సంసారమే ఆనందాశ్రయమనే భ్రాంతిలో పడతారు. అదొక ఎండమావి. శాశ్వత పదార్థం హరిపాదం తప్ప వేరొకటి లేదు. అదే ఉత్తమమైన విద్య'' అన్నాడు ప్రహ్లాదుడు.

పై మాటలు వినగానే తండ్రి కన్నెర్ర చేశాడు. ఆగ్రహంలో ఊగి పోయాడు. గురువులనే మందలించాడు. గురువు శిష్యుడు సంవాదం లోనికి దిగారు. ఒక మెట్టు అయినా దిగలేదు ప్రహ్లాదుడు. పసివాణ్ణి బెదిరించారు. మళ్లీ విద్యను నయానో భయాన్నో భోదించారు. రోజులు గడిచాయి. మళ్లీ తండ్రి రెండోసారి కలిసి ''నాయనా ప్రహ్లాదా! ఇంత వరకు విద్యను అభ్యసించావు కదా! నీవు నేర్చుకొన్న పాఠమేమిటో చెప్పు!'' అన్నాడు తండ్రి హిరణ్య కశిపుడు. ప్రహ్లాదుడు యధావిధిని ఈ విధంగా బదులిచ్చాడు.

తండ్రీ! ఈ లోకం నుండి లభించే ఆనందం ఎంతో పరిమితము, క్షణికమైనది. కాబట్టి శాశ్వతానందాన్నే కోరాలి, దానికై ప్రయత్నించాలి. దానికి భక్తి పరమ సాధనం. భక్తితో బుద్ధిని కమ్ముకొని వుండే మలినాలు పోయి స్వచ్ఛమవుతుంది. అటువంటి స్వచ్ఛమయిన బుద్ధి నిశ్చయించిన విషయాన్ని అహంవృత్త గ్రహించి, అనుభవిస్తే అది శాశ్వతంగా పరిఢవిల్లుతుంది. అట్టి భక్తికి భజనీయమయిన వస్తువే శ్రీనారాయణుడనే పరమార్థ వస్తువు. వేరొకటి కాలేదు తండ్రీ! ఇదే నా చదువుల సారం'' అని తేల్చి చెప్పాడు ప్రహ్లాదుడు.

హిరణ్యకశిపుడు ఆగ్రహంతో పండ్లు పటపటకొరికి ''ఈ బుద్ధి నీకెక్కడి నుండి పుట్టిందిరా?'' అని గద్దించాడు. తనయుడు జంకలేదు.

తండ్రీ! ఇంద్రియాలకు లొంగి, సంసార కూపంలో పడిన వానికి భగవంతునిపై భక్తి కోటి జన్మలెత్తినా రాదు. ఆ బుద్ధి ఎక్కడినుండి వచ్చిందో ఇదివరకే చెప్పాను. అయినా మళ్లీ చెప్తాను. చలి చీమ మొదలు బ్రహ్మ పర్యంతం సకల శరీరాలలోను దీపం వలె భగవంతుడు వెలుగుతూంటాడు. ఆ జ్యోతిని అంతఃకరణం కప్పి యుంచుతుంది. అంతఃకరణం శుద్ధమయితే దానిలోని దీపపుకాంతి వెలికి ప్రసరిస్తుంది. ఆ వెలుగులో స్వరూపజ్ఞానం కలుగుతుంది.

మలినమైన అంతఃకరణములను మోహం ఆవరిస్తుంది. వివేకం కోల్పోయి చెడును మంచిగా పొరబడటం జరుగుతుంది. తద్వారా ఆనందం పొందాలనుకోవడం విషయాశక్తికి కారణం అవుతుంది. అలాంటి వారు విషయ ప్రపంచంలో తిరుగుతూంటారు. అట్టివారు మహాత్ముల పాదాలనాశ్రయిస్తే చాలు అంతఃకరణ మాలిన్యం తొలగి, భగవత్ప్రకాశం వెలుగొందుతుంది. ఆ వెలుగు వలన ఆముక్తాలను

వదాంయుక్తాలను స్వీకరించాలి. అంటే విషయ విరక్తి, భగవద్భక్తి కలుగుతుందని చెప్పి ఊరుకొన్నాడు.

ఈ మాటలతో ఉగ్రుడయ్యాడు తండ్రి. కొడుకని, వాడు పసివాడని చూడక ప్రహ్లాదుని వధించమన్నాడు. ఎన్నిసార్లు నరకినా అతని శరీరం ముక్కలు కాలేదు. ఎన్నో బాధలు పెట్టారు ఆ పసివానిని. అవి అతనిని ఏమీ చేయలేక పోయాయి. హిరణ్యకశిపుడు మనోవ్యధకు గురి అయ్యాడు. గురువులు అతనిని ఊరడించారు, మళ్లీ పాఠాలు మొదలయ్యాయి. ఆ బోధలన్నీ అసద్వస్తు విషయాల గురించే అని భావించాడు ప్రహ్లాదుడు. చింతించాడు. ప్రతిదినం బడిపాఠాలు ముగియగానే విద్యార్థులందరూ ఆటపాటలలో నిమగ్నులై యుండేవారు. కాని ప్రహ్లాదుడు మాత్రం వారితో ఆటలలో పాల్గొనేవాడు కాదు. కొంత మంది తోటి విద్యార్థులను చేరదీసి వారికి తత్త్వబోధన చేసేవాడు. అదొక సత్సంగం. వారి తత్త్వ రహస్యాల గురించి చర్చించేవాడు. సాధారణ చర్చలలో అసాధారణమయిన తత్త్వాలు చర్చల్లో పైకి వచ్చేవి. అవి ఏమిటో చూద్దాము. *(సశేషం)*

***శరీరమే 'నేను' అనుకున్నపుడే, 'నీవు' 'అది' అనే భావాలు ఏర్పడుతున్నాయి. ఆత్మను 'నేను' గా భావించినపుడు 'నీవు' 'అది', రెండూ మాయమవుతాయి.***

***జాగ్రదవస్థలో ఆత్మ సాక్షాత్కారం దుర్లభం. కానీ ఆ అవస్థ లోనే జీవన్ముక్తికి మార్గం గోచరిస్తుంది.***

## శ్రీ భగవాన్ పాద సన్నిధిలో (At the feet of Bhagawan)

ఆంగ్లమూలం: సుందరేశ అయ్యర్
(గత సంచిక తరువాయి) తెలుగు అనువాదం: జి. శ్రీహరిరావు

### మౌనోపదేశము

ఆ రోజు శివరాత్రి. మాతృభూతేశ్వరాలయంలో సాయంకాల పూజ ముగిసింది. శ్రీ భగవాన్ సహపంక్తిన భక్తులు రాత్రి భోజనం చేశారు. శ్రీ భగవాన్ తన ఆసనంలో ఉప విష్టులయి వున్నారు. భక్తులు వారి పాదాల చెంత, చుట్టూ కూర్చొని వున్నారు.

ఎనిమిది గంటల సమయంలో ఒక సాధువు లేచి శ్రీ భగవాన్‌కు ప్రణామము చేసి యిలా ప్రార్థించారు: "ఈ రోజు శివరాత్రి. శ్రీ దక్షిణా మూర్తి స్తోత్ర వివరణ శ్రీ భగవాన్ మాకు ప్రసాదించాలి" సరే కూర్చోండి, అన్నారు శ్రీ భగవాన్.

ఆ సాధువు కూర్చున్నారు. అందరూ శ్రీ భగవాన్ వైపు ఆర్తితో, ఆత్రంగా చూస్తున్నారు. శ్రీ భగవాన్ వారి వైపు చూస్తున్నారు. తన సహజమైన ఆసనంలో శ్రీ భగవాన్ కూర్చునే వున్నారు. మాట లేదు కదలిక లేదు. ఎటువంటి చేష్టా లేదు. అంతా నిశ్శబ్దం. శ్రీ భగవాన్ నిశ్చలంగా కూర్చున్నారు. అందరూ నిశ్శబ్దంగా కూర్చున్నారు. గడియారం గంటలు కొడుతూ వుంది. తొమ్మిది, పది, పదకొండు, పన్నెండు, ఒంటి గంట, రెండు, మూడు. శ్రీ భగవాన్ కూర్చునే వున్నారు. ఎవ్వరూ కదలనే లేదు. అలాగే వున్నారు. అంతా మౌనం. నిశ్శబ్దం. నిశ్చలం. దేహ స్పృహ కానీ, కాలగమనం కానీ యెవ్వరికీ లేదు. ఎక్కడున్నారో కూడా తెలియని అపూర్వ స్థితి. అలా ఎనిమిది గంటలు గడిచిపోయాయి. ఎల్లెడలా

శాంతి, నిశ్శబ్దం, తాదాత్మ్యం. అలా శ్రీరమణ దక్షిణామూర్తి దివ్య సత్యాన్ని మౌనంలో ఉపదేశించారు.

నాలుగు గంటలయ్యే సరికి, శ్రీ భగవాన్, నెమ్మదిగా అన్నారు, ''మీ అందరికీ శ్రీ దక్షిణామూర్తి స్తోత్ర వివరణ జరిగింది కదా!'' భక్తులందరూ లేచి, శ్రీ భగవాన్ దివ్య రూపానికి ఆనంద పారవశ్యంలో ప్రణమిల్లారు. (సశేషం)

రచయిత హైదరాబాదు రమణకేంద్రంలో భక్తులు


## గమనిక

శ్రీరమణ జ్యోతి చందాదారులు, పాఠకులు, ఉత్తర ప్రత్యుత్తరాల సౌలభ్యం కోసం తమ e-mail id లను **ramanakendram.hyd@gmail.com** కు తెలుప కోరుతున్నాము.



## రచనలకు ఆహ్వానం

శ్రీ రమణజ్యోతిలో ప్రచురణార్థం రచనలను ఆహ్వానిస్తున్నాం. రచనలు వ్యవహారిక భాషలో ఉండాలి. భగవాన్ శ్రీరమణ మహర్షికి సంబంధించిన గద్య/పద్య/గేయ రూపాలలో 2 లేక 3 ఏ4 పేజీలకు పరిమితమైన స్వీయ రచనలుగా ఉండాలి. రచనలకు ఎట్టి పారితోషికము లభించదు. ప్రచురణకు అంగీకరింపబడని రచనలను తిరిగి పొందగోరువారు తగినంత పోస్టేజి (స్టాంపులు) అంటించబడి తమ అడ్రసు వ్రాయబడిన కవరును జత చేయాలి. రచయితలు తమ విద్యార్హతలు, వయస్సు, అడ్రసు, రచనా వ్యాసంగంలో తమ అనుభవం, తదితర వివరాలను క్లుప్తంగా తెలియపరచాలి.

బాలలకోసం

# రమణ తాత - 5

సరళ: వెంకట్రామన్ ఎలా రమణ మహర్షిగా పరివర్తన చెందారో చెప్పారు సార్. రమణ తాతకు జంతువుల పట్ల అపారమైన ప్రేమ ఉండేదన్నారు గదా. మరి తాత ఆదరణ పొందిన మరికొన్ని జీవాల గురించి చెప్పరా.

సార్: అలాగే. ఇవాళ నెమళ్ళు, ఉడుతలను గురించి చెప్తాను.

నెమళ్ళు: రమణాశ్రమంలో ఎన్నో నెమళ్ళుండేవి. ఆ నెమళ్ళ ఉనికికి ఒక ప్రత్యేకత ఉంది. భగవాన్ రమణ మహర్షి సుబ్రహ్మణ్యుని అవతారమని భక్తుల విశ్వాసం. సుబ్రహ్మణ్య స్వామి వాహనం నెమలి కనుక నెమళ్ళు ఆశ్రమంలో ఉండడం తగినట్లుగా ఉంటుంది. ఒక నెమలి ఎప్పుడూ తాత వెంటే ఉండేది. ఎక్కడా తాతను ఎక్కువ సేపు ఉండనిచ్చేది కాదు. తాతను రమ్మన్నట్లుగా ముందు నడుస్తూ దారి చూపేది. ఒకసారి బరోడా మహారాణి రెండు తెల్ల ఆడ నెమళ్ళను ఒక తెల్ల మగ నెమలిని ఆశ్రమానికి బహుమతిగా పంపింది. మగ నెమలి భగవాన్ వెంట ఉండాలని చూచేది. పాత హాలు ప్రక్కన ఉన్న షెడ్డులో రమణ తాత పడకకు ప్రక్కన ఆ నెమలికి ఒక మంచె ఏర్పాటు చేశారు. అది రాత్రిళ్ళు అక్కడే పడుకొనేది. అది గత జన్మలో రమణుల సేవకుడైన మాధవస్వామి అని అందరూ అనుకొనేవారు. అందుకు తగ్గట్టుగా దాన్ని 'మాధవా' అని పిలిచేవారు. తాత దాని రెక్కలలో పేలు ఏరిపార వేసి, దానిని పురుగులను తినకుండా చేసి, శాఖాహారిగా మార్చారు. శ్రీ గుజ్జం సుబ్బరామయ్య నెమలి నుద్దేశించి మయూరాష్టకం అని 8 పద్యాలు రాశారు. వాటిని ఒక భక్తురాలు వీణ మీద పలికిస్తుంటే

మాధవుడు అటువైపే చూపు నిలిపి విన్నాడు. రమణ మహర్షి నిర్యాణం చెందేటప్పుడు ఆ నెమలి, వారి గది పైకి ఎక్కి ఏడుస్తున్నట్లుగా కూస్తూ ఉండింది.

ఉడుతలు: రమణాశ్రమంలో ఎన్నో ఉడుతలు తిరుగుతుండేవి. రమణ తాతకు వాటిపై ఎనలేని ప్రేమ. తాత శరీరం వాటికి ఒక మైదానం. దాని మీద ఇష్టం వచ్చినట్లు ఆడుకొనేవి. ఉడుతలకు పప్పు నోటికి అందించడం, విసరడం చేసే వాడు తాత. ఒకసారి ఒక ఉడుతకు పప్పు ఇవ్వడం ఆలస్యమైంది. ఉడుతకు కోపం వచ్చి తాత వేలు కొరికింది. తాత నొప్పి నటిస్తూ పప్పులను అందించకుండా దూరంగా కిటికీలో పెట్టాడు. ఉడుత అలిగింది తినలేదు. తాతను బతిమిలాడు తున్నట్లు సూచనలు చేసింది. తాత కరుణించాడు. ఉడుత పప్పులు తినింది. ఒక్కొక్కసారి 50, 60 ఉడుతలు హాలులోకి వచ్చి వరుసగా కూర్చునేవి. తాత అన్నింటికీ పప్పులను విసరి వేశేవాడు. అవి ఆప్యాయంగా తినేవి. కొన్ని ఉడుతలు తాత కూర్చునే సోఫాకు పైగా ఉన్న పై కప్పులో తాళ్ళు, టెంకాయ పీచు, తురిమి గూడు కట్టాలని ప్రయత్నించేవి. క్రింద ఉన్న వాళ్ళు వాటిని తరుముతూ ఉండేవారు. భగవాన్ ముఖంలో బాధ కన్పించేది. అంతకు ముందు ఉడుతలకు ఒక గూడు ఉండేది. పై నుంచి దుమ్ము ధూళి రాల్తున్నందు వల్ల దాన్ని గూడ తొలగించారు.

***నేను, నేను, నేను అంటూ అన్వేషణ ప్రారంభించి, అసలు 'నేను'ను హృదయగుహలో కలిగినపుడే 'అహం' నశిస్తుంది. పూర్ణమైన విశ్వంభర గోచరిస్తుంది.***

# రమణకేంద్రం వార్తలు

**మే 1 :** హైదరాబాదు శ్రీరమణ కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షులు, శ్రీరమణ జ్యోతి వ్యవస్థాపకులు డా॥ కె. సుబ్రహ్మణియన్ గారి జీవిత విశేషాలు, అనుభవాలు, సేవలూ విపులీకరిస్తూ, శ్రద్ధాంజలి ఘటించే దిశలో జనవరి, 1999 లో ఆంగ్లంలో ప్రచురితమైన "A Tribute" అనే పుస్తకం యొక్క తెలుగు అనువాదం "స్మరణాంజలి" పేరుతో హైదరాబాదు శ్రీరమణ కేంద్రం వారు ప్రచురించారు. దానిని డా॥ కె. సుబ్రహ్మణియన్ గారి సతీమణి ఆవిష్కరించారు.

**మే 8, 22, 29**: తేదీలలో సత్సంగ కార్యక్రమాలు భక్తుల సంభాషణలతో, గీతాలతో ఎప్పటిలాగా జరిగాయి.

**మే 15:** 3వ ఆదివారం భక్తులు మౌనం (ధ్యానం)లో గడిపారు.

## విన్నపము

రెండు తెలుగు రాష్ట్రాలు, మరియు దేశం లోని రమణ సత్సంగాల చిరునామాలు, జరిగే కార్యక్రమాల వివరాలను క్లుప్తంగా ఆయా నిర్వాహకులు తెలియ చేస్తే వీలుని బట్టి రమణ జ్యోతి ఏదైనా ఒక సంచికలో ప్రచురింప గలము.

***'బంధం' అన్న ఆలోచనలోనే 'మోక్షం' అన్న భావం ఉంది. బంధం శరీరానికే గాని ఆత్మకు లేదు. కనుక ఆత్మకు ఉన్నదంతా మోక్షమే. ఆత్మే మోక్షం.***

# Real Guru Does Not Bind You To Him

(Speech by Dr. K. Subrahmanian on Guru Purnima Day, 1991)

Guru Purnima is the day we express our gratitude to our *gurus*. The first Guru for Hindus is Vyasa. It would take a whole lifetime to understand all that Vyasa has written. To simplify the study of the Veda that existed in a composite form, he divided it into four Vedas. 'Vyasa' literally means a person who classifies, who divides. He also wrote the Mahabharata, which is the biggest epic in the world. There is hardly anything that you don't find in the Mahabharata. Bhagavad Gita forms part of the Mahabharata.

But in spite of all these great works, Vyasa could not find peace of mind. He did *tapas* and Brahma appeared before him and asked him why he was doing *tapas.*Vyasa said, 'I have divided the Vedas into four, I have written the *puranas*, the Mahabharata and so on but still I don't have peace of mind." Brahma said to him, "Though your Mahabharata is a great epic, it is all about jealousy and hatred and about other human failings. So, to get peace of mind you must write something about Lord Vishnu and His devotees". This is how Vyasa came to write the Bhagavata. The Bhagavata is considered a very moving work; it describes the life of the devotees. When we read the Upanishads and the Vedas, our mind will become very sharp. But when we read the Bhagavata our hearts will become very soft. Our heart melts when we listen to the stories of various devotees and when our heart melts, we get purified. After all, what we all require in life is love. And love is not an intellectual thing.

Kavyakanta, while praising Bhagavan, says, *'kathaya nijaya kalusham harata',* meaning, the sins of those who

listen to the life story of Bhagavan will be removed. Here was a person who was in our midst all the twenty four hours, who lived and ate like us, was accessible to us and yet he was so different from us. His compassion for human beings, plants and animals was extraordinary. When we read the anecdotes in the life of Bhagavan, we are deeply touched and we feel supremely happy because the heart is touched.

Bhagavan has said that there is no difference between God, *guru* and the Self. The *guru* comes before you in a human form, at an appropriate time, so that you can associate with him. After sometime you feel that he is inside you, not outside of you. Finally, you realize that the *guru* is not different from God or the Self. These are the various stages you have to go through. But always remember that you are able to think of him only through his grace. The *guru's* concern is greater than the concern of a mother for her own children. We see this even in the early stages of our acceptance of our *guru*. When you accept someone as your *guru* and depend totally on him, and believe that he will guide you whether you see him or not, through his grace, he will guide you in the right direction. If you say I have several *gurus* it means that you don't have total faith in any one of them. Eventually when we realize ourselves, you will know that all *guru*s are the same.

To begin with, it is not humanly possible to think of everyone at the same time. And that is why, our sages and saints have asked us to accept someone as our *guru* and follow him implicitly. But a great *guru*, a real *guru* is one who will not ask you to do anything, who will give you tremendous freedom to do what you want to do. In other words, **a real *guru* is one who will not bind you to him,** who will not make you feel - due to his extraordinary grace- that you have to depend

on him all the time. Yet constantly and silently he guides you without your being aware of it. A *guru* who binds you to him is an ordinary *guru*.

It is very easy to guide people to do this and that, but Bhagavan, the supreme *guru*, is guiding people without asking them to do this or that. What is more, he is guiding you without your being aware of it. He is the one who transforms you without your asking for any transformation. A real *guru* is one who accepts you as you are and then transforms you without your knowledge. The real *guru* will give the same freedom to you that he enjoys all the time but will not bind you. And this kind of *guru* you will get only through His grace. Others who say do this, come and see me and so on, may be *guru* of a kind but they bind you.

Sometimes you wonder why it is that progress is not seen. This is because transformation is going on without your knowledge. Not claiming credit for what he is doing to you is the highest, the best and the greatest act of the *guru*. Can we act like that even for a single day? Each one of us would like to tell others what we have done for them. In fact we want to take credit even for what we have not done!

Bhagavan used to say self-realization is not something that is going to come from outside. We can't seek that stage; it will come about through his grace. We cannot imagine the extraordinary powers the *guru* has; it is best to leave our progress in *sadhana* to him. He knows what is best for you; do not command him. Do not ask for hastening of the process. A mango starts as a small flower, gradually matures into a raw mango and then ripens into a mango fruit. What started off as a bitter flower becomes sour at some stage but finally ripens into a sweet mango. There is no way the process of ripening can be hastened.

Do your *sadhana* to the best of your ability.

Leave the end result to him, as this alone is surrender. Bhagavan says, the guidance and grace is always there. If we are not aware of it, it is not the fault of the *guru.*

Adi Sankara had several *sishyas* and one of them was called Giri. Among all the *sishyas*, he was considered very dull. But he served the *guru* with extraordinary devotion. Other *sishyas* used to make nasty comments about his dullness. One day, when Sankara was about to begin his classes he found that Giri was not there and so decided to wait for him. Padmapada, another *sishya*, pointing to a wall nearby told Sankara, 'Giri and the wall are the same, so you can begin the lesson'. When Sankara heard this, he was filled with compassion for Giri and felt sorry that others were thinking ill of him. Sankara's compassion immediately started working on Giri, He became a poet instantaneously! He started reciting the praise of the *guru* in a Sanskrit metre never employed before. He came and recited eight verses in praise of his *guru*. When the other *sishyas* listened to these eight verses, they were completely taken by surprise. Sankara was pleased; he did not say that it was due to his *kripa* that this miraculous transformation happened.

Giri came to be called Totakacharya. He became a great *acharya* himself, and the metre used by him is called *Totaka* metre. The extraordinary thing is, when any Sankaracharya visits any place, he is received with all honors and these eight *slokas* known as Totakashtakam are recited. Giri is remembered even today. This is what happens when *guru kripa* operates; there is no way in which we can measure it. The first verse goes like this: "My Lord! You are the ocean of nectar; you are the ocean of all *sastras*, of all knowledge. You are the very meaning of all the great Upanishads. I think

of you my Lord, in my Heart and I surrender to your spotless Lotus feet."

The extraordinary *bhava* in these eight verses is: "I have nothing to offer to you as I am an ordinary fellow, but how gracious you have been to me O Lord! I surrender to you, I surrender to you."

*   *   *

## Reflections on Pre-determination and Free Will

D. Samarender Reddy

"Yes, everything is predetermined. … As for freedom for man, he is always free not to identify himself with the body and not to be affected by the pleasures or pains consequent on the body's activities."

— Sri Ramana Maharshi (*Day by day with Bhagavan*, 4-1-46 Afternoon)

There is a dilemma in accepting what Bhagavan is saying in the above quote, that is, everything is predetermined but we have freedom to identify or not with the body. That leads to a contradiction and paradox, because when we exercise the freedom to identify or not with the body that changes the texture of our thoughts and desires, which in turn affects the bodily actions, and so bodily actions cannot be predetermined, or at least not all of them. For commonsensical and logical consistency, one of the two propositions has to be wrong - that is, either everything is not predetermined or we do not have the freedom to identify or not with the body (i.e., that also is predetermined). I can present one scenario (which can be extrapolated in many different directions and dimensions) which would persuade one that everything is predetermined, including, the spiritual *sadhana* you would

put in in this life and when and how you will become enlightened. Later I will try and present an argument as to why that need not deter us from putting in the effort or more correctly that will not deter us in doing what we “want” to do.

Venkataraman Iyer (future Ramana Maharshi) was born in 1879. He attained self-realization in 1896 at the age of 17. Now, let us say someone was born in 1884, that is, when Venkataraman was 5 years old. Let us say this person, upon hearing about Ramana Maharshi in 1925, decides to pay a visit to him in Tiruvannamalai. This person’s bodily actions are predetermined as per Ramana’s contention at the time of his birth. Which would mean, his going to meet Ramana Maharshi in 1925 was already predetermined in 1884 at the time of his birth, when Venkataraman was only 5 years old. So, when Venkataraman was only 5 years old it was already predetermined that he would be Ramana Maharshi, the realized sage, in 1925, which would entail that he must have realized his Self before that, otherwise this person would not go and meet him. So, Venkataraman’s self-realization, was also predetermined. That would also be entailed even if seen from Venkataraman’s body perspective. If he was predetermined to leave his house at the age of 17 and go and settle in Tiruvannamalai at the foothills of Arunachala, he would have done that only if he had realized his Self, so his Self-realization was already predetermined at the time of his birth. Which shows that he did not really have the “freedom” to identify or not with his body, but was carried along a divine current into self-realization.

Now, two questions arise: (1) Why did Bhagavan say we have freedom to identify with the body or not, when we clearly know through reasoning that we do not, and (2) Where

does such a reasoning leave us with regard to effort and striving in our lives.

(1) Bhagavan did not have the freedom to say otherwise; that is, it was God himself speaking through Ramana those words, which are less of a lie and more of a truism and noble lie because by saying so, we are motivated to put in the effort, through God's guile or *leela*, if you will. That is how God accomplishes his plan through us, by creating the illusion that we are in control and not by putting a gun to our heads and forcing us to do what he wants. God acts in the world where we are made to see illusory causes and effects for actions that he himself does through us. So, it is just a game that God is playing. That is why the world is said to be God's *leela*.

(2) Where does that leave us with regard to effort? Strictly speaking, if one takes on board that everything is predetermined, then one surrenders completely and utterly to God at once (of course, you could ask at this point do we have that freedom - yes, in the sense that the very understanding that everything is predetermined occasions or causes the surrender) and that is the end of story - you will be liberated and ego, the locus of free will and fate, will be at an end. If not, if one does not believe it fully, then through the illusion that we are in control we will put in effort as per God's plan and we will carry on. If one is caught in between, that is, one is fatalistic about life without surrendering fully, life (or God, if you will) will correct that attitude in us through other series of causal mechanisms and understandings.

So, yes, everything is predetermined, including the spiritual sadhana and effort that one puts forth in one's life and so it is already predetermined when one will realize the Self, though the knowledge of "what is predetermined" in our lives is

hidden from us, but sometimes we get glimpses of it through a good palmist or astrologer.

(The author is a freelance editor and writer and regularly contributes articles and poems to Mountain Path. He lives in Hyderabad)

*  *  *

## Universality of Ramana Maharshi's Teachings

V. Krithivasan

There are two dimensions to any religion. One is its prescribed forms of worship, the rituals, the ethics of living etc. The other dimension is the practices associated with the path to Enlightenment, or the spiritual dimension. These two dimensions remain largely integrated in all religions. But with respect to Hinduism, in the last two centuries, these two have started getting separated, a process culminating in the truly universal teachings of Bhagavan Ramana. What this means is, people from all walks of life, following diverse methods of worship and belonging to any religion - can independently pursue their spiritual dimension, by following his teachings. In a manner of speaking, Bhagavan Ramana has presented the ancient revelations in a fashion that is suited for the modern society. His core teachings can be followed by a Christian, a Jew, a Buddhist or a Muslim (and even the so called agnostic) as comfortably as a Hindu, without having to dissociate from their core beliefs. They can receive guidance through his teachings, without integrating themselves into Hinduism.

In the modern world, which has become so materialistic that it has broken away from religion, desperation for spiritual guidance outside the realm of religion has increased. The influence of science makes it difficult for most to accept a

‘belief system’ demanded by religion. People need answers that are logical and rational, answers that will satisfy reason. Spiritual guidance, outside the structure of formal religion is what Bhagavan Ramana has given through his teachings. Not that he discourages religious practices or beliefs – far from it. He recognises the importance of religious practices for their ability to purify the mind and speed up the spiritual development. But according to him, not following them will not prove detrimental, as long as one takes to the spiritual dimension sincerely. His core teachings are direct and simple, free from philosophical technicalities.

An understanding of Verse 2 of Bhagavan Ramana’s ‘Reality in Forty Verses’ will reveal this: All religions deal with the three entities called the individual (that is, you), the world and God. The mutual relationship defined between these three entities forms the basis of any religion. And every religion has defined this relationship differently owing to their historical circumstances, geographical conditions and other factors. This is the reason why they all seem to be at logger heads with each other. But there can be better understanding when one notices that the Ultimate Reality which has to be One by its very definition, forms the basis of the individual, the world and the notion of God. This One Reality has in fact, manifested as these three. By knowing this One Reality, one can resolve all the differences.

The usual approach in all religions is to start with the knowledge of God. Whereas, the scientist aims to reach the goal by analyzing the world. But Bhagavan Ramana contends that the best place to start the quest is with the individual self, or ‘you’. Everyone experiences himself as ‘I am’. This is the fundamental experience or knowledge because, you know ‘you are’ without anyone else’s certification. This is not so

with the world or God; to know about them or experience them, 'you' must first exist. In this way the other two are dependent experiences. Whereas your experience of 'I am' is self-supporting, fundamental and first-hand. It is an undeniable experience because, even to deny it you must be there! So Bhagavan Ramana says, "By knowing the real nature of the individual, one will be led to the nature of Ultimate Reality."

In every conversation recorded in Talks or Day by Day or Letters, one sees this emphasis that Bhagavan Ramana lays on the need to know the truth of oneself. By doing this, he deftly moves away from endless discussions and arguments about God as defined in various religions, and also about social practices and imperfections perceived about the world.

*"Leave God alone, let us talk about you"

*"Did the world come and tell you that it is full of suffering? Is it not you reaching this conclusion?"

*"Why worry about Brahman (Universal Self) when you do not know about yourself?" …….One comes across these counter questions again and again as one goes through these marvellous records.

The nature of his realization itself enabled Bhagavan Ramana to break free from the confines of religion. He says, "I had never heard of Brahman, manifestation and so forth. I did not yet know that there was an impersonal Real underlying everything and God and I were identical with It. After coming here, as I listened to ancient scriptures and sacred books, I learnt all this and found that the books were analysing and naming what I felt intuitively without analysis or name" *(Sri RamanaMaharshi and the Path of Self Knowledge by Arthur Osborne)*

Thus, he had attained to the final perfection of unbroken identity with the Universal Self, transcending religion. This freedom from forms and names showed in his teachings.

***"Ask yourself 'who am I?' Seek the true Self of you. Abide as that Self which you eternally are! It is not a question of becoming but being. Just be!"***

He repeatedly drew attention to the everyday experience of waking, dreaming and sleep and challenged the assumption of the reality of the individual self. He shattered the notion that waking state is the standard of reality through sheer logic. The modern mind, so attuned with scientific thinking, could only marvel at the force of his reasoning. He did not stop with that; when the questioner was ready for it, he gave a taste of the Ultimate State by his mere look and silent Presence. His unique method of initiation through silence or through look is legendary. He says, "The Cosmic Mind, manifesting in some rare being, is able to effect the linkage of the individual mind with the universal mind of the inner recess. Such a rare being is called a Guru or God in manifestation." (Talk 188). And he demonstrated this truth very often!

Because of their utter simplicity and directness, his teachings are Universal; not the exclusive approach of any one religion. Bereft of technicalities, his teachings do not clash with any faith. On the contrary, those who could follow him sincerely, felt they understood their own religion better. Bhagavan Ramana could throw light on the intricacies of every faith, since he is at the very Source of human thought.

The first meeting between Major Chadwick and Bhagavan Ramana illustrates this point: "Alan Chadwick's most urgent need was to solve the burning riddle of the Gospels which had perplexed him since his youth. He and Bhagavan Ramana

discussed the symbolism of the Crucifixion, Christ's cry of despair from the cross, the conversion of St. Paul and the mystery of the Trinity. And Bhagavan Ramana pronounced on these Christian mysteries with a **supreme authority** that left no room for further doubt" *(Lois Buss, Mountain Path Oct-Dec 2015)*

Arthur Osborne says, "Sri Ramana came neither to found a new religion nor to give guidance strictly within an existing one, but to open up a Path to those who seek, in all religions the world over.**This Path requires no ritual or forms of worship, no priesthood or congregation, no outer signs or special observances, but can be practiced in the workshop, kitchen or city office, as well as in the monastery or hermitage."** This precisely sums up the teachings of Ramana Maharshi, the Universal Master.

* * *

## Bhagavan, the Poet -3

Dr. S. Ram Mohan

In all of Bhagavan's poetry, the recurring theme is the extinction of the ego and complete surrender. His outpouring of *para bhakti* is amply brought out in the verses of Arunachala Pathikam and Ashtakam:

*Heaven of my refuge, Let Thy pleasure be mine, There lies my joy, Lord of my Life* (Pathikam, v.2)*Do what You Will, my darling, only, Grant me a flood of Love For Thy Feet, Arunachala.*(Navamanimalai, v.7)

Bhagavan's poetry reveals that his love of Arunachala is the same as love for the Absolute; it teaches how the ego can be destroyed if one realizes Self as God. Just as all mystics, Bhagavan uses symbolism and imagery to give expression to his unique personal experience. His words,

though chaste and simple, are charged with sublime feelings that tend to intensify contemplative love and become a means of making the reader receptive to the bliss of mystical experience.

Bhagavan reveals the nature of Lord Siva in terms of opposites in Navamanimalai:

*"Though He is the ever unmoving one, in the temple Hall (of Chidambaram) He dances before The Mother, rendering Her motionless. With that power withdrawn within His motionless Form here, He soars as Aruna Hill (v.1)."* Confirming that Arunachala is his Guru in *Ashtakam. he says, "From my unthinking childhood, The immensity of Arunachala has shown in my awareness (v.1)."* Bhagavan equates Guru with Self, God and Arunachala. In truth, God, Guru and the Self are the same.Another traditional mystical-poetic device is the theme of the journey or quest. The journey is humbly undertaken with strong faith in the grace of the Divine. Bhagavan describes life itself as a journey in *Ekanma Panchakam*. Further, in *Ashtakam*, Bhagavan compares life to a running brook which is on its way to merge with the ocean:

*"The raindrops showered down by the clouds, risen from the sea cannot rest until they reach, despite all hindrance, once again their ocean home. The embodied soul from You proceeding may through various ways self-chosen, Wander aimless for a while. But it cannot rest till it rejoins You, the Source. A bird may hover here and there but cannot in mid-heaven stay. It must come back the way it went, to find at last on earth alone its resting place. Even so the soul must turn to You, O Aruna Hill, and merge again In You alone, Ocean of bliss. (v.8)."*

Just as the journey of the river ends in the ocean so also the quest of human life ends in the merging of the soul with

the Absolute. In the course of the journey men are called to the inward journey. Bhagavan encourages us to join the quest to merge with Arunachala in *Pathikam*:

*"How many are there who like me have been destroyed for regarding this Hill as the Supreme Being. Men who disgusted with this life of endless misery, Seek some means of giving up the body. There is on earth a medicine rare which kills without killing anyone, who thinks of it but only once, Know that this rare medicine is the mighty Aruna Mountain, this and nothing else. (v.11)"*

Simile and metaphor bring out the various shades of experience of the mystic union. Bhagavan has used similes which are appropriate to emphasize his idea. The presence of Arunachala as the basis of all, the binding force of all things in the Universe, is compared by Bhagavan to the thread in a garland that binds and runs through every gem. Every stanza is a string of similes for describing the experiences concerning the Absolute:

*"Like the string that holds together gems in a necklace, You penetrate and bind all beings of the various religions. If like a gem that is cut and polished, the separate mind is whetted on the Grindstone of the pure Universal Mind, it will acquire the light of Your grace And shine like a ruby whose brightness is not flawed by any other object. When once the light of the Sun has fallen On a sensitized plate, Will the plate register another picture? Apart from You, O, Aruna Mountain bright, Auspicious, does any other thing exist? (v.5)".*

Similes used by Bhagavan are beautiful and telling 'like magnet and iron', 'like a statue nodding its head', 'like a deer trapped in the net', 'like a drunkard who asks who am I and Whence am I'', 'like a pearl diver', and 'like rain water

dissolving into the ocean'. Apart from these similes, Bhagavan used Tamil and Sanskrit terms with the same meaning to convey the oneness of the bride and bridegroom like *Azhagu Sundaram pol*. Both words mean 'beauty' while *pol* means 'like'.

Bhagavan is at once hoary and modern. Bhagavan also drew similes and metaphors from modem sources that were not well known at the time of his writing. These expressions were strikingly used to illustrate his concept of non-dualism. For instance, Bhagavan explains how Self alone exists and other things appear and disappear in it due to perception of the world apart from the Self. Bhagavan says:

*"You alone exist, O Heart, the radiance of Awareness. In You a power mysterious dwells. A power which without You is nothing. From It (this power of manifestation) there proceeds, along with a perceiver, a series of subtle, shadowy thoughts which, lit by the reflected light of mind amid the whirl of Prarabdha, appear within as a shadowy spectacle of the world, And appear without as the word perceived by the five senses As a film is projected through a lens, whether perceived or unperceived. These (thoughts) are nothing apart from you, O, Hill of Grace. (v.6)".*

Bhagavan compares sense-perception to projecting film through a lens. He also used the cine-screen in *Ulladhu Narpathu* and viewing it as a metaphor to illustrate the unitive nature of soul and Self, i.e., the whole world is but the manifestation of the One Reality.*"Because we perceive the world, The acceptance of a multi-powered First Principle is settled. The picture of name and form, the observer, The basic canvas and the revealing light – All these are He Himself. (v.1)".*

## Consorts of Skanda-Ramana

We all know that Kavyakanta had once an experience, in which he saw a divine spark coming from above and touching Bhagavan Ramana's forehead six times. He felt that this signified that Bhagavan Ramana was none other than Lord Skanda (Subrahmanya). From then on, Kavyakantha described Bhagavan Ramana as an avatar or manifestation of Skanda, the son of Siva, whenever he had an opportunity. In the last chapter of Ramana Gita, he refers to this firm conviction of his, several times. He says that Bhagavan Ramana is the third manifestation of Skanda, the other two being Kumarila Bhatta (famous as the greatest interpreter of *Mimamsa*, which expounds Vedic rituals) and Jnana Sambandha (the child poet who sang thousands of devotional songs on Siva after drinking the Divine milk of Goddess Parvati).

What is interesting is, Kavyakantha goes to the extent of projecting the other aspects of the legend of Skanda on to Bhagavan Ramana. In the South, Skanda is depicted as having two consorts- Valli and Devasena. According to the legend, Devasena is the daughter of Indra, the king of Devas, while the earthy Valli is the adopted daughter of a tribal Chief. Kavyakantha says that Bhagavan Ramana also has Valli and Devasena as his consorts! Who are they?

4th verse of the 18th chapter in Ramana Gita goes like this:

परिणत आम्र-फल प्रभ विग्रहम्
चलतरेन्द्रिय निग्रह सग्रहम् ।
अमृतचिद्घन वल्लि परिग्रहम्
मित वचो रचितागम संग्रहम् ।।

*ParinataAamraphala- prabha Vigraham*
*chalatharendriya nigraha sagraham*
*Amrita-chidghana Valliparigraham*
*Mitha-vacho rachitaagama sangraham*

Bhagavan's form (*Vigraham)* shines like the color of a ripe mango; His firm grip (*sagraham*) on the control (*nigraha)* of the senses is legendary; He is perennially (*Amrita*) enveloped or embraced (*parigraham*) by the Valli (creeper) known as Pure Consciousness (chid-ghana) ;the entire collective (*sangraham)* Wisdom of the scriptures has been expounded by him in pithy, terse, simple words (*Mitha-vacho*) . The great poet that he is, Kavyakantha uses the word graham five times and each time it gives a different meaning when combined with different prefixes. What an exquisite verse! The first consort Valli is Pure Consciousness, who embraces Bhagavan Ramana without a break!

14h verse is about Devasena :

यस्य अधुनापि रमणी रमणीय भावा
गीर्वाण लोकपृतना शुभवृत्ति-रूपा ।
संशोभते शिरसि नापि मनोजगंधस्तत्ताद्दशम्
गृहिणमप्यधिपम् यतीनां ।।

*Yasyaadhunaapi Ramani Ramaneeya Bhavaa*
*Geervana lokapruthana Shubhavrithiroopa*
*Samshobhate Shirasi Naapi Manojagandhas*
*Tattadrusam Grihinamapyadhipamyatheenaam*

Here, the word *Geervanaloka-pruthana* (daughter of the Heavens) refers to Devasena. Full of endearing qualities, *(Ramaneeya Bhavaa)* this charming damsel *(Ramani)* shines in the face of Bhagavan Ramana *(yasyaSirasi Samshobhate)* as Auspicious emanations *(Shubhavrithiroopa)***.** Even so,

Bhagavan Ramana is the Lord of Ascetics (Adhipam Yatheenam). Thus, the other consort Devasena is the ***perennial emanation of auspiciousness*** that surrounds Bhagavan.

In the words of Kapali Sastry, ' Striding like the Emperor amongst the poets, our Master, Kavyakantha, who knows the greatness of the Maharshi, praises the Guru of Self-Knowledge in this last chapter of Ramana Gita.'

* * *

---

**An appeal to Sri Ramana Jyothi subscribers: In order to serve you better, we would like to have your email id. Please respond by mailing to:**

**ramanakendram.hyd@gmail.com**

---

**Life Subscription (15 years): Rs.500/- Annual Subscription: Rs.50/-** (Cash/M.O./ D.D./Cheque only), favouring **Sri Ramana Kendram, Hyderabad.** Add Rs.15/- for outstation cheques. Outside India **U.S.$125. (Life) U.S. $ 10 (Annual).**
Donations in favour of Sri Ramana Kendram, Hyderabad are exempt (50%) from Income Tax under Section 80G.

Address of Sri Ramanasramam: Tiruvannamalai, Tamilnadu-606 603.
Ph.04175-237200, Office No.: 04175-236624
email: ashram@sriramanamaharshi.org
For Accommodation: email: stay@gururamana.org
Mobile: 09244937292, website: www.sriramanamaharshi.org

Printed and Published by **Sri P. Keshava Reddy** on behalf of **Sri Ramana Kendram** and printed at Reddy Printers, 1-9-809, Adikmet, Hyderabad - 500 044 and published from **Sri Ramana Kendram** at 2-2-1109/A, Batakammakunta, Hyderabad - 500 013, Editor (Telugu) : **Sri S.V. Rajeswar** and Editor (English) **Sri V. Krithivasan**

శ్రీ రమణ జ్యోతి
జూలై 2016

Sri Ramana Jyothi
July 2016

ఈ సంచికలో ...

IN THIS ISSUE ...

| | | | |
|---|---|---|---|
| 1. | సంపాదకీయం | | 1 |
| 2. | కె.యస్.గారి 33వ ప్రవచనం-1 | తాడిమేటి సత్యనారాయణ | 3 |
| 3. | శ్రీ శంకరాచార్య | పింగళి సూర్యసుందరం | 7 |
| 4. | ఆత్మసాక్షాత్కార సూత్రాలు | దోనెపూడి వెంకయ్య | 11 |
| 5. | గురువు | పామరాజు వెంకట లావణ్య రావు | 16 |
| 6. | భగవాన్ బోధ | శ్యామ సుందరి | 19 |
| 7. | శ్రీ రమణ & భక్త ప్రహ్లాదుడు | తాడిమేటి సత్యనారాయణ | 22 |
| 8. | శ్రీ భగవాన్ పాద సన్నిధిలో | జి. శ్రీహరిరావు | 27 |
| 9. | బాలలకోసం | | 29 |
| 10. | రమణకేంద్రం వార్తలు | | 31 |
| 11. | Real Guru does not .... | Dr. K. Subrahmanian | 32 |
| 12. | Reflections on Pre-deter.... | D. Samarender Reddy | 36 |
| 13. | Universality of Ramana Maharshi's Teachings | V. Krithivasan | 39 |
| 14. | Bhagavan, The poet-3 | Dr. S. Ram Mohan | 43 |
| 16. | Consorts of Skanda-Ramana | | 47 |

శ్రీ రమణజ్యోతి వ్యవస్థాపకులు : కీ॥శే॥ డా॥ కె. సుబ్రహ్మణియన్
(వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీరమణకేంద్రం)

**Editorial Board:** Telugu: **S.V. Rajeswar** (Editor), **P.V. Lavanya Rao, K. Subbalakshmi**
English: **V. Krithivasan** (Editor), **N.S. Ramamohan, Sneha Choudhury**

# సంపాదకీయం

అనాదికాల మారభ్యకోఽహ మిత్యపి న స్మరన్ ।
నిర్విచారణయా బుద్ధ్యా సంసారైకపరస్సదా ॥
అద్వైతం స్వాత్మతత్త్వం తు న సస్మార కదాచన
స్వాత్మనః స్మరణాభావ ఏవాజ్ఞాన మితీర్యతే ॥

అనాది కాలము నుండి, మనిషి నాగరికతను వృద్ధి చేసికొని లోకమును పరిశీలించుట మొదలు పెట్టినప్పటి నుంచి ఈ ప్రకృతి, సృష్టి, జరుగుతున్న కార్యములన్నియు తన సంకల్పము వల్లేనని, తన శక్తివల్లేనని భావించి అహంకారముతో నిండి యుండెను.

ప్రతి జీవికి స్వతంత్రమయిన ఉనికి, ఆలోచనా శక్తి, మనస్సుగల వనియు, ఈ దేహమే తాను అన్న భ్రాంతితో, ఆత్మను స్మరింప కుండా అజ్ఞాన స్థితిలో వుండెను. తనకు ఉన్నవి చాలక, ఇంకా ఇది ఉండ వలెను, అది కావలెను అన్న కోర్కెలు చెలరేగిన మనస్సుతో వ్యవహరిస్తు "నేను ఎవడను" అని ఆలోచించకుండా, విచారణా రహిత మయిన బుద్ధితో నిరంతరము సంసారము నందే ఆసక్తుడయి అద్వితీయమయిన తన ఆత్మ తత్త్వమును ఎప్పుడును స్మరింప కుండెను.

ప్రతి జీవి తాను ఈ దేహము కాదని, తనకు చెందవలసిన దేమియు లేదని, తాను పొందవలసినవన్నియు తాను పొంది యుండె ననియు కనుక తనకు దుఃఖ హేతువు లేదనియు గ్రహించుటకు, ఆత్మ విచారణ చేసికొనవలయుననియు, దానికి ప్రథమ సోపానము "నేను ఎవడను" అని ప్రశ్నించుకొనుటయు, వచ్చిన తలపు నల్లా "ఇది

ఎవరికి వచ్చుచున్నది" అని గమనించుటయే, ఆత్మజ్ఞానమునకు దారి తీయుననియు, శ్రీ భగవాన్ రమణ మహర్షి మనకు బోధించారు.

అహో శాస్త్రమహో శాస్త్రమహో గురురహో గురుః ।
అహో జ్ఞానమహో జ్ఞానమహో సుఖమహో సుఖం ॥

ఈ విధంగా ప్రతి సాధకుడు ఈ శాస్త్రమెంత అద్భుతమైన శాస్త్రము, దీని వైభవము ఎంత ఆశ్చర్యమైనది. నా గురుదేవుడు ఎంత మహిమ గలవాడు, ఆయన ప్రకాశిస్తున్న జ్ఞానము. అది పరమాశ్చర్యమైనది, దాని వల్ల కలుగుతున్న సుఖము ఎంత అద్భుతమైనది అనుకొనుచు ఆత్మ విచారణ ప్రతి సాధకుడు నిరంతరము జేయవలయును.

ఇదియే ఆత్మజ్ఞానమునకు, జన్మరాహిత్యమునకు దారితీయును.

(పై విషయములు అద్వైత బోధ దీపిక శ్రీ పన్నాల రాధకృష్ణ శర్మగారి ఆంధ్ర వివరణ నుంచి, అవధూతోపనిషత్తులో అంతర్గతమైన ధన్య సప్తకము నుండి సేకరింపబడినవి).

## మనవి

రమణజ్యోతి పత్రికలో ప్రచురితమయ్యే రచనలలో వ్యక్తమయ్యే అభిప్రాయాలు కేవలం రచయితల సొంతవి మాత్రమే. పత్రిక యాజమాన్యం, సంపాదక వర్గాలకు వీటితో ఎలాంటి సంబంధం లేదు.

- **అహంకారాన్ని నరికి వేయుటకు నేనెవరు అను విచారణయే గొడ్డలి.**

# మహాత్మాగాంధీగారు, వారి ఆత్మబలం

ఆంగ్ల మూలం: డా॥ కే.యస్. గారి 33వ ప్రవచనములోని రెండవ భాగం
తెలుగు అనువాదం: తాడిమేటి సత్యనారాయణ

గాంధీగారి శరీర శక్తి ఎంత? చాలా సన్నటి, పల్చటి మనిషి. కొందరు ఆయన్ని పరిహసించేవారు. మిక్కి మౌస్ అని వేళాకోళం చేసేవారు. శ్రీమతి సరోజినీ దేవిగారు గాంధీగారిని ఎమ్.ఎమ్. అనే వారు. రోమన్ రోలండ్ అనే ఆయన ఒక మాట అన్నారు వారి గురించి. బక్క మనిషి, శరీర బలం లేని వారు, చూడ్డానికి బాగుండేవారు కాదని. గాంధీగారు తమ పెద్ద చెవులను తామే పరిహాసం చేసుకొనేవారు. కాని ఒకటి మాత్రం గుర్తించుకోవాలి. ఆయన ఎంతో శుచిగా ఉండేవారు. తాను భగవంతుని చేతిలో ఒక పరికరం అని నమ్మేవారు. నమ్మకం ఒకటే కాదు. అది చాలా దృఢమయిన నమ్మకం. తన సంకల్పమంటూ ఏదీ లేదనే మనస్తత్వం ఆయనది. శారీరకంగా ఎంత దుర్బలుడో, అంతకు ఆంగ్ల సామ్రాజ్యాన్నే ఎదుర్కొన్న మహాశక్తిమంతుడు. సూర్యుడస్త మించనట్టి ఆంగ్ల సామ్రాజ్యం అనే అభిప్రాయముండేది ఆ రోజుల్లో. అట్టి సామ్రాజ్యాన్ని ఎదురించి పోరాడిన ఆ వీరుడు ఆ గొప్ప వ్యక్తి దక్షిణాఫ్రికాలో అవమానాల పాలయ్యారు. ఎందుకు అట్లాగ జరిగిందోయని ఆయన ఆలోచించి ఉండవచ్చు. కాని అది భగవదేచ్ఛ. అలాగ జరగటం వలన ఆంగ్లేయులను ఎదుర్కొనే మనోబలం కల్గుతుందని వారి నమ్మకం.

ఆయన ఒక పేద కుటుంబం నుండి వచ్చిన వారు కాదు. తండ్రి ఒక దివాన్. సర్వసుఖ సంపదలను త్యజించి ఒక పేదవాని వలె జీవించారు. దక్షిణాఫ్రికా నుండి వచ్చిన గాంధీగార్కి భారత దేశ ప్రజలు నీరాజనాలు పల్కారు. అక్కడ వారు చేసిన సేవలను, త్యాగాలను

గుర్తించారు భారతీయులు. స్వాతంత్ర్య సమరయోధులయిన శ్రీ గోఖలే, శ్రీ రానడే వంటి గొప్ప నాయకులున్న దేశమిది. గాంధీగారు వచ్చారు వారి రాక మందమారుతం పుష్ప పరిమళాలను కూర్చి చల్లగా వీచినట్లనిపించింది భారతదేశానికి. ధైర్య సాహసాలు కలిగి ఉండాలని ప్రజలకు పిలుపు నిచ్చారు శ్రీ గాంధీగారు. ఎవరికీ భయపడొద్దన్నారు. స్వపరిపాలన ముఖ్యమన్నారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించాలన్నారు. అందరు ఏకమై పోరాడితే స్వతంత్రం తప్పకుండా లభిస్తుందన్నారు. వారు వారి చర్యలు పర్యవసానాల గురించి ఆలోచించలేదు. వారి చర్యలలో రహస్యమంటూ ఏమీ లేదు. సత్యాగ్రహ పోరాటాన్ని ప్రారంభించారు. ఎన్నో నిరాహార దీక్షలు అవలంబించి, ఈ బక్క మనిషి ఆంగ్లేయుల చెరనుండి దేశాన్ని విముక్తి చేశారు. స్వాతంత్ర్యాన్ని సాధించారు.

ఈ బలం ఎక్కడి నుండి వచ్చింది ఆయనకు?

అది శరీర బలం కాదు. అదొక గొప్ప ఆధ్యాత్మిక శక్తి. ఈ ఆధ్యాత్మిక శక్తి గాంధీగార్కి ఎట్లా లభించింది?

త్యాగేనైకే అమృతత్వమానసుః

తలపాగ ధరించి గుజరాతీ వస్త్రధారణలో ఉండే గాంధీగారు ఒకసారి దక్షిణ భారతదేశంలోని మదురై నగరానికి వెళ్లినపుడు, అక్కడ నిరుపేద వ్యవసాయదారులను చూశారు. వారి వంటిపై ఒక్క కౌపీనం తప్ప మరెటువంటి దుస్తులు లేవు. అట్లానే పొలాలలో పనిచేయడం చూశారు గాంధీగారు. ఆ క్షణమే వారిక కర్షకులతో మమేకమై వారివలె నిరాడంబరంగా జీవించాలని కంకణం కట్టుకొన్నారు. నిరాడంబరమైన వస్త్రధారణతో ఆయన ప్రజల నాయకుడయ్యారు. ఇటువంటి అభిప్రాయాలు కలిగి వుండాలని, ఇట్టి నిర్ణయాలు తీసుకోమని వారిని ఎవరు ఆదేశించారు? ఆ భగవంతుడే.

ఆ స్వాతంత్ర్య సమరంలో దేశమంతా ఒక్క మనిషియై కదలింది. త్యాగం చేసిన ఒక వ్యక్తిని ఈ భూమి ఎందుకు గౌరవంతో ఆరాధిస్తోంది? పేద, మధ్యతరగతి, ధనిక ప్రజలందరూ ఆ త్యాగిని ఎంతో గౌరవించింది. త్యాగం చేయడం అంటే ఎంతో కష్టం. అయినా నకిలీ త్యాగులను కూడా ఈ దేశం గౌరవిస్తుంది. రేపు మీలో ఎవరయినా ఒకరు సమస్తమూ త్యజించి, కౌపీనధారియై తిరుగుతూంటే తప్పక వారికి ఒక పూట భోజనం దొరకడం ఖాయం. ఒక అద్భుతము, అసాధారణ మయిన దేశమిది.

గాంధీగారు తమ 40వ ఏట ఒక జీవిత భీమా తీసుకొన్నారు. తర్వాత దానిని వదలుకొన్నారు. భీమాను వదలుకొంటే కట్టిన డబ్బంతా పోయినట్లే ఆ రోజుల్లో 1955, 56 సంవత్సరం తర్వాతనే భీమాను వదలుకొంటే కొంత విలువ కట్టి డబ్బును తిరిగిచ్చే పథకం వచ్చింది. గాంధీగారు అన్నారట ఇలాగ ''జీవిత భీమా తీసుకొంటే, నాకు భగవంతుని పై విశ్వాసం లేనట్లే. నేను పోతే భగవంతుడు నా కుటుంబాన్ని ఆదుకొంటాడు'' అని తన భీమాను వదలుకొన్నారు. ఆయన పోయిన తర్వాత ఆయన ఆస్తి విలువ కేవలం 5 డాలర్లు. అంటే ఆ రోజుల్లో 25 రూపాయలు. ''న్యూయార్క్ టైమ్సు'' పత్రికలో ఒక సంపాదకీయం వచ్చింది దాని గురించి. గాంధీగారు తన కొడుకులను ఎవ్వరినీ తన వ్యవహారాల్లో తల దూర్చనీయలేదు. వారిని రాజకీయాల్లోనికి ప్రవేశపెట్టి పదవులు ఇవ్వలేదు. అటువంటి వైరాగ్యం వారిది. ఎటువంటి బంధాలు, బంధుప్రీతి లేని గొప్ప వ్యక్తి ఆయన. తాను దేశానికి ఏదో గొప్ప సేవ చేస్తున్నానని భావించలేదు. భగవంతుడే తనను ఇట్లు ఉపయోగించుకొంటున్నాడని భావించేవారు. ఎక్కడ బహిరంగ సభలకు వెళ్లినా తన ప్రసంగాన్ని ముందే తయారు చేసుకొనే వారు కాదు. అంతా ఆ భగవంతుడే పలికిస్తాడనే నమ్మకంతో వెళ్లే

వారు. ఇదే ఆయన ఆత్మబలం. ఆత్మ బలం ఉన్నవాడే సమస్తం జయించిన వాడు. శత్రువులూ లేని వాడతడు.

ఆ రోజుల్లో ఎక్కడ చూసినా హింసలు చెలరేగేవి. పాకిస్థాన్, ఇండియాలో అల్లర్లు గొడవలు ఉండేవి. భారత ప్రభుత్వం గాంధీగార్కి రక్షణ సిబ్బందిని ఏర్పాటు చేస్తామన్నా ఆయన దానికి అంగీకరించ లేదు. అల్లర్లు, హింసలు చెలరేగిన నౌకాలి అనే పట్టణంలో గాంధీగారు ఒంటరిగా నడచివెళ్లారు. ఎవ్వడు ప్రాణం పోసాడో, ఆ భగవంతుడే సమయమాసన్నమయినపుడు ప్రాణాన్ని తీసుకొని పోతాడు. ఒకసారి భగవంతుడు ఆ నిర్ణయం తీసుకొన్న తర్వాత ఈ రక్షణ వలయాలు ఏ మాత్రం పనిచేయవు అనేవారు వారు.

ఒకసారి బాంబు పేలింది. సర్దార్ పటేల్‌గారు గాంధీగార్కి రక్షణ కల్పించాలనుకొన్నారు. కాని వారు ఒప్పుకోలేదు. కాని ఒక ప్రార్థన సభలో గాంధీగారు తుపాకి తూటాలని ఎదుర్కోవలసి వచ్చింది. అయ్యో అని అనలేదు. "హే రామ్" అన్నారు. ప్రతి క్షణం రామనామాన్ని జపించే వారు. ఆయన్ని తూటాలతో కాల్చినపుడు 'హేరామ్' అన్నారు. అది దేశం యొక్క మహాత్ముల వైఖరి. ఒకసారి గాంధీగారు "భగవంతుడు నా కంటే సత్యము. ఒకవేళ ఇది నా భ్రాంతియని ఎవరయినా అనుకొంటే ఆ భ్రాంతినే అంటిపెట్టుకొని ఉంటా"నన్నారు. ఈ భ్రాంతే నాకు నిజమయిన సత్యము అని ముగించారు వారు.

గాంధీగారు ఆసక్తి గలవారయివుంటే ఈ దేశానికి ప్రధాని అయి వుండేవారు. స్వతంత్ర్యం రావడానికి పది సంవత్సరాలకు ముందే పార్టీ నుండి బయటకు వచ్చేశారు. సభ్యత్వాన్ని వదలేశారు. ఒక పార్టీ సభ్యుడుగా గాక, బయటి వ్యక్తిగా ఆయన సలహాలిచ్చారు. ఇలాంటి మహాత్ములు పుట్టిన దేశమిది. గాంధీగారు తుపాకి తూటాలకు బలయి పోయారన్న వార్త శ్రీ భగవాన్‌కి తెల్పినపుడు వారు మౌనంగా ఉండి పోయారు. అప్పట్లో టి.వి.లు లేవు. రేడియోలో వార్తలు వినేవారు.

హత్యానంతరం క్రతువులు ముగిసాయి. అప్పుడు శ్రీ భగవాన్ లేచి కొండవైపు నడచి వెళ్లారు. శ్రీ రాజేంద్ర ప్రసాద్‌గారు శ్రీ భగవాన్‌ను అడిగారు "శ్రీ గాంధీగార్కి ఏదైనా సందేశము ఇస్తారా" అని. గాంధీగారే శ్రీ రాజేంద్రప్రసాద్ గార్ని భగవాన్ వద్దకు పంపారు. భగవాన్ ఎదుట మూడు రోజులు మౌనంగా కూర్చుండి పోయారు. "ఏముంది సందేశ మివ్వడానికి? హృదయం, హృదయంతో సంభాషించింది" అన్నారు ఇదే ఆత్మబలం. దీనిపై నమ్మకమున్నపుడు ఏదీ మనలను నిరాశ పరచదు.

గాంధీగారు ఎంతో శ్రమించారు. స్వతంత్ర్యం ఈ దేశానికి వస్తుందని ఆయనకు తెలుసు. "నేను కేవలం భగవంతుని చేతుల్లో ఒక పరికరాన్ని. ఆయనే పని చేయిస్తున్నారు. సమయం వచ్చినపుడు ఈ భూమిని వదలి వెళ్లిపోతాను" అని భావించే గాంధీగారి త్యాగం అత్యంత ఉత్కృష్టమయినది. "వారు తనువు చాలించినపుడు ఒక సామాన్య వ్యక్తి మాత్రమే". విజ్ఞాని ఐన్‌స్టీన్ అన్నారు ఈ మాటలను. రాబోయే తరాలు ఇలాంటి వ్యక్తి ఈ భూమిపై నడిచాడంటే నమ్మరు. మన దేశంలో ఇలాంటి వారుండేవారని కూడా నమ్మరు. గాంధీగారు అన్నిటినీ మరచిపోయినా, సాహిత్యం కాలి దగ్ధమయినా నా కనవసరం. నాకొక శ్లోకం గుర్తుకు వస్తోంది. ఆ శ్లోకమే నా జీవితాన్ని నడిపిస్తుంది. అది ఈశావాశ్యోపనిషత్" లో మొదటి శ్లోకం.

ఈశావాశ్యమిదగ్ం సర్వం యత్కించ జగత్యాం జగత్
తేన త్యక్తేన భుంజీథాః మాగృథః కస్య స్విద్ధనమ్ ॥

ప్రతి అణువుతో కూడిన ఈ విశ్వమంతా భగవంతుడు వ్యాపించి యున్నాడు. ఈ విశ్వాన్ని ఆస్వాదించి ఆనందించటమే. దానికి త్యాగ మొక్కటే మార్గం. అంతేగాని దాన్ని కబళించి పరిగ్రహించడం కాదు. ధనం వుంటే దానం, శక్తి వుంటే సేవ, లేదా ఒక మంచి మాట పల్కాలి. అహంకారాన్ని త్యజించాలి. త్యాగం చేసినవారు త్యాగి. ఆయన

మహారాజుతో సమానం. అట్టి మహాత్ములను మనం స్మరించు కొంటాము. మనకున్న దానిలో కొంత ఇతరుల కివ్వటం ద్వారా ఆధ్యాత్మిక సంపద కల్గుతోంది అంతేగాని తీసుకోవటం కాదు. ఇదే గాంధీగారి జీవిత రహస్యం. అదే వారి విజయానికి కారణం. అట్టి మహోన్నతమయిన వ్యక్తిని ఈనాడు దేశం దాదాపు మరచిపోయినట్లే. అంతా భగవంతుని లీల. ఎందుకు ఇలా జరిగిందని ప్రశ్నిస్తే జవాబు దొరకదు. కాని ఇది వాస్తవము. బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదుర్కొనే శక్తి ఆయనకు లభించింది. తాను చేస్తున్నాననే కర్తృత్వ భావం లేదు వారికి. భారతదేశానికి స్వతంత్రం రాగానే బ్రిటిష్ సామ్రాజ్యం అస్తమించింది. మరుగైపోయింది. ఎవరు దీనికి కారణం? రోమన్ రాజ్యం పోయింది. బ్రిటిష్ సామ్రాజ్యం పోయింది. కారణమెవరు? ఒక సన్నటి బక్క మనిషి. అతని బలం ఆత్మబలం.

అరుణాచల శివ!

రచయిత హైదరాబాదు రమణకేంద్రంలో భక్తులు

# రచనలకు ఆహ్వానం

శ్రీ రమణజ్యోతిలో ప్రచురణార్థం రచనలను ఆహ్వానిస్తున్నాం. రచనలు వ్యవహారిక భాషలో ఉండాలి. భగవాన్ శ్రీరమణ మహర్షికి సంబంధించిన గద్య/పద్య/గేయ రూపాలలో 2 లేక 3 ఏ4 పేజీలకు పరిమితమైన స్వీయ రచనలుగా ఉండాలి. రచనలకు ఎట్టి పారితోషికము లభించదు. ప్రచురణకు అంగీకరింపబడని రచనలను తిరిగి పొందగోరువారు తగినంత పోస్టేజి (స్టాంపులు) అంటించబడి తమ అడ్రసు వ్రాయబడిన కవరును జత చేయాలి. రచయితలు తమ విద్యార్హతలు, వయస్సు, అడ్రసు, రచనా వ్యాసంగంలో తమ అనుభవం, తదితర వివరాలను క్లుప్తంగా తెలియపరచాలి.

## గోవిందపాదుడు శంకరుని శిష్యునిగా స్వీకరించటం

ఆంగ్ల మూలం: మాడుగుల ఇందుశేఖర శాస్త్రి

(గత సంచిక తరువాయి) తెలుగు అనువాదం: పింగళి సూర్యసుందరం

న సాంఖ్యం న శైవం నతత్ పాంచారాత్రం
న జైనం న మీమాంసకా దేర్మతాం వా ॥

నేను ఊర్ధ్వమందున గాని, అధమమందున గాని, అంతరమందున గాని, బాహ్యమందునగాని, మధ్యమమందునగాని, తీరమందునగాని, పూర్వమందునగాని, పశ్చిమమందున గాని లేను - నేను సర్వాంత ర్యామిని, నేను శివుడను.

న చోర్ధ్వం నచాదోః న చంతర న బాహ్యం
న మధ్యం న తీర్యాన్ న పూర్వాపరా దిక్ ॥

నా వర్ణం శుక్లం కాదు, కృష్ణం కాదు, అరుణం కాదు, హరితం కాదు, నేను పొట్టి కాదు, పొడవు కాదు, ఒంగినవాడను కాదు, నిటారుగా ఉండను, - నేను రూపరహితమైన తేజస్సును.

న శుక్లం న కృష్ణం న రక్తం న పీతం
న కుబ్జః న పీనం న హ్రస్వం న దీర్ఘం ॥

నా నిజతత్త్వం గురువును గాని, శాస్త్రాన్ని గాని, బోధననుగాని, శిష్యునిగాని, నన్ను గాని, దృశ్యమానమైన ప్రపంచాన్ని గాని ఎఱుగదు.

న శాస్తా న శాస్త్రం న శిష్యో న శిక్షా
న చత్వం న చాఽహం న చఽయం ప్రపంచః ॥

మనం చూచి, తాకి, అనుభవించే వాటికన్నిటికీ భిన్నమైన ఆత్మను. అందులో గోవిందపాద మహాశయా మీ ప్రశ్నకు ఒక్క వివరణతో, ఒక్క పేరుతో సమాధానమెట్లా ఈయగలను?"

ఆ ఋషి పుంగవుడు ఆ బాలుడిచ్చిన సమాధానాన్ని విని తన ప్రశ్నకు వేరే సమాధానముండనేరదని ఎఱిగి, ఆ బాలుని విశిష్టతను గ్రహించాడు. ఈ పదిశ్లోకాలను ఆచార్యులవారు ఆశువుగా చెప్పారు. తదాది అద్వైత సిద్ధాంతానికి అవే మూలమయినాయి. తమ శిక్షణను ప్రారంభించే ముందు నిత్యమూ విద్యార్థులు ఈ శ్లోకాలని వల్లిస్తూంటారు.

''నాయనా, నీ సమాధానం నాకు నచ్చింది. మానవాళికి మహోపకారం చేసే ఏ మహనీయ సందేశాన్నో ఇవ్వటానికి మానవ రూపం దాల్చిన మహితాత్ముడు అని నా ఊహ. నిన్ను శిష్యునిగా అంగీ కరిస్తున్నాను. నీ లక్ష్యసిద్ధికి సహాయపడతాను'' అంటూ గుహ వెలుపలికి తన పాదాలను చాచాడు. ఆ పాదాలకు ప్రణామములర్పించాడు ఆ బాలసాధకుడు. గురువుతో వీడని బంధమేర్పడింది. సర్వవిధాలా యోగ్యుడైన ఆ శిష్యుని పట్ల అత్యంత వాత్సల్యాన్ని చూపాడా గురువు. ఆ శిష్యునకు పరబ్రహ్మ తత్త్వాన్ని ఈ రీతిగా బోధించారు.

| | |
|---|---|
| ప్రజ్ఞానం బ్రహ్మ | - బ్రహ్మము స్వచ్ఛమైన చేతనత్వము |
| అయమాత్మా బ్రహ్మ | - ఈ ఆత్మా బ్రహ్మము |
| తత్త్వమసి | - నీవు అదే |
| అహం బ్రహ్మాస్మి | - నేను బ్రహ్మమును. |

ఈ సూత్రాల విశదీకరణ రమారమి ఒక సంవత్సరకాలం సాగింది. ఆత్మ జ్ఞాన సముపార్జనకి చివరి సోపానంగా బ్రహ్మ సూత్రాలను కూడ ఆచార్యులవారు అధ్యయనం చేశారు.

గురూపదేశము ననుసరించి ఆత్మ సాక్షాత్కారానికి కావలసిన ధ్యానం చేస్తూ ఒకనాడు వర్షాకాలంలో, నది ఒడ్డున కూర్చున్నారు ఆచార్యులు. కొన్నిదినాలుగా వర్షాలు పడుతూనే ఉన్నాయి. ఆనాడు

మరీ ఉధృతమయింది వర్షం. ఆకాశం నీలి మేఘాలతో నిండి పోయింది. ముందు చిన్న జల్లుగానే ప్రారంభించింది. ఆకాశాన్నీ భూమినీ కలిపే వంతెనవలె నీరు జాలువారుతోంది. పెనుగాలి వచ్చి, వర్షపు నీటి బిందువులను కలిపి ధారలుగా చేసింది. క్రింద ఒక నది పరవళ్లు త్రొక్కుతోంది పై నుండి మరొక నది దూసుకువస్తోంది. ఈ రెంటి సమ్మేళనానికీ తాళలేక పోయాయి నది గట్లు, ఉరుములతో మెరుపులతో ప్రకృతి అంతా వికృతమైంది. చెట్లూ గుడిసెలూ నేలమట్టమయాయి. వరదలో కొట్టుకు పోతున్నాయి. అంతా గందరగోళం, హాహా కారాలు, ఇళ్లనూ, తమ సర్వస్వమును పోగొట్టుకొన్న వారి ఆర్తనాదాలు!

ప్రకృతి వికటాట్టహాసం కంటె ఈ దీనుల ఆక్రందనలే ఆచార్యుని ఈ లోకంలోకి తీసుకువచ్చాయి. అస్తవ్యస్తత ఆయనకి కనబడింది. సురక్షిత ప్రాంతాలకి చేరటానికి పెద్దలూ పిన్నలూ స్త్రీలూ పురుషులూ ఒకరిపై ఒకరు పడి పారిపోవటానికి ప్రయత్నిస్తున్నారు. తన గురువుండే గుహవైపు నుండి ఇంకా ఎత్తైన ప్రదేశాన్ని చేరుకోవటానికి జనం ఎగ బడుతున్నారు. కాని ఆ సమూహంలో తన గురువు లేడు. నీరు గుహ ముఖాన్ని చేరుకొంది. గురువు గారెట్లా ఉన్నారో అనుకొంటూ గుహని చేరుకున్నారు ఆచార్యులు. ఆయన నిశ్చలంగా, కళ్ళు మూసుకొని, పద్మాసనంలో కూర్చున్నారు. బయట జరిగే గందరగోళమేదీ ఆయనను సోకలేదు. గురువుగారినీ, భయకంపితమైన ప్రజానీకాన్ని రక్షించే బాధ్యత తనదనుకొన్నారు ఆచార్యులవారు. అప్పుడే ఒక పెద్ద వెల్లువ కొట్టుకు వచ్చి గుహను సమీపించింది. ఆచార్యులవారు ఒక మంత్రాన్ని మూడు సార్లు పలికి గుహ ముఖద్వారం వద్ద తన కమండలాన్ని ఉంచారు. అంతటి వెల్లువా ఆ కమండలంలో ఇమిడి పోయింది. వరద తగ్గు ముఖం పట్టింది. అందరూ ఆశ్చర్యపోయారు.

గోవిందపాదుడు మామూలుగా ఉన్నప్పుడు జనం ఆయనకు జరిగిన విశేషం చెప్పారు. తాను రక్షింపబడటం, రక్షింపబడక పోవటమంత ముఖ్యం కాకపోయినా, జరిగినదానికి ఆయన సంతసించారు. ఆ సంతోషానికి కారణం పూర్వం హిమాలయాలలోని వ్యాసమహర్షి ఆశ్రమం వద్ద జరిగిన ఒక సంఘటన గుర్తురావటం. ఆచార్యునితో ఇట్లా అన్నారాయన "బ్రహ్మం యొక్క అమరత్వాన్ని గురించి వ్యాసుల వారు ఋషులందరకూ బోధిస్తున్నప్పుడు నాకొక సందేహం కలిగి అడిగాను, వ్యాఖ్యానము లేకుండా బ్రహ్మ సూత్రాలను ఎవరు అర్థం చేసుకోగలరని ఆయన, "గోవిందా నిజమే. నేను తేలికైన ఇతిహాసాలు వ్రాశాను. వేదాలను సంస్కరించాను. అతి సూక్ష్మాలైన బ్రహ్మసూత్రాలని వ్రాశాను. అయినా నీవు చింతించనవసరం లేదు. కొంతకాలం తరువాత నీ వద్దకు ఒక చిన్న పిల్లవాడు సన్యాసి, శిష్యుడుగా వస్తాడు. నీవు కోరిన పని అతను చేస్తాడు. అంత వరకు ఓపిక పట్టు. ఈ అసాధారణమైన శిష్యుడు తన కమండలంలో నర్మదానదిని పట్టుతాడు. దానిని బట్టే అతనిని నువ్వు గుర్తిస్తావు" అన్నారు. అంటే, వ్యాసుడు చెప్పిన బాలుడవు నీవేనని ఇప్పుడు గ్రహించాను. ఈ మహానదిని నీ కమండలంలో ఇమిడ్చి నట్టే వేదాలసారాన్ని బ్రహ్మసూత్రాలపై భాష్యంగా వ్రాయి. ఇది వ్యాస మహర్షి కోరిక. ఇంకా ఏమైనా నీవు అడగవలసినవి ఉన్నాయా?"

"మహనీయా, నిరంతరమూ బ్రహ్మానందంలో ఉండటం కన్నా నేను కోరేది ఏమీలేదు".

"నాన్నా అది అసాధ్యం. అటు పండితులకూ ఇటు పామరులకూ నిజమైన జ్ఞానదానం చేయవలసిన బాధ్యత నీపై ఉంది. పండితులు స్వానుభవంతో నిమిత్తం లేకుండా చర్చలతోనే అన్నీ సాధించగలమను కొంటున్నారు. ఇక పామరులో, మూఢనమ్మకాలకు బానిసలు. ఈ

రెండు రకాల అవిద్యనీ పోగొట్టు "ఆత్మజ్ఞానం ప్రతిజీవికీ అవసరమని నీవు బోధించాలి". వారి కోసం నీవు నిరంతరమూ మామూలుగా వ్యవహరించాలి". కాస్సేపాగి గోవిందపాదుడు "ఈ దేహ రూపంతో ఉండే ఆఖరి రోజు నాకు ఇది. దేహము నిత్యమనిగాని, మృత్యువు చరమమని గాని మోసపోరు విజ్ఞులు. తన విధిని నిర్వహించిన ఈ రూపాన్ని విసర్జిస్తున్నానంతే. ఇదంతా నాకు సుపరిచితమే. నా అభీష్టాన్ని విను. వెంటనే కాశీకి వెళ్ళి అక్కడ నిజతత్త్వాన్ని తెలుసుకొనే విధానం గురించి ప్రచారం చెయ్యి. కాశీలో అన్ని మతాలలోనూ ప్రవీణులైన పండితులున్నారు. వారందరితో చర్చలు జరిపి వారిని సరియైన మార్గంలో పెట్టు. చర్చల వల్ల పెద్ద ప్రయోజనం లేకపోయినా, ఆదిలో అవీ అవసరమే. నీవు చేయవలసిన పనికి వెంటనే ఉపక్రమించు. ఆలస్యం చేయకు. ఇక నేను కూడ నా జీవిత ప్రస్థానానికి ఉపక్రమించాలి. పరమశాంతి నీకు తోడుగా ఉండుగాక" అంటూ ఆ మహర్షి ఆశీఃపూర్వకంగా చేయినెత్తి కళ్ళు మూసుకొన్నారు. అలౌకికమైన ప్రశాంతత నెలకొని, ఆయన ముఖంలో కనబడింది. దీర్ఘశ్వాసని తీసుకొని ప్రణవనాదాన్ని ఉచ్ఛరించారు. అంతా నిశ్శబ్దం. మెల్లగా ఆయన చేయి క్రిందికి జారి పడింది. *(సశేషం)*

- రచయిత: హైదరాబాదు రమణకేంద్రంలో భక్తులు
రచయితగా సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత

## ఆగష్టు, 2016 లో శ్రీ రమణకేంద్రంలో కార్యక్రమాలు

సత్సంగం: ప్రతి ఆదివారం ఉ॥ 9.00 నుండి 10.45 వరకు

1, 29 సోమవారాలు: పునర్వసు

21 ఆదివారం: మూడవ ఆదివారం - మౌనం

# ఆత్మసాక్షాత్కార సూత్రాలు

ఆంగ్లమూలసంకలనం: నండూరి శ్రీ రామ మోహన్

(గత సంచిక తరువాయి) తెలుగు అనువాదం: పింగళి సూర్యసుందరం

## ఆత్మ సాక్షాత్కారానికి సన్యాసం అవసరమా?

లోకంలో మన వర్తనానికి సంబంధించి - ముఖ్యంగా కార్యమూ, కర్మల గురించి ఎన్నో ప్రశ్నలుదయిస్తాయి. ఆత్మజ్ఞానానికి లోకం ప్రతిబంధకమేమో, దానిని విడిచిపెట్టాలేమోననే సందేహం కూడా రావచ్చు.

ఈ సందర్భంగా శ్రీ భగవాన్ ఇట్లా అంటారు ''నీవు ఇంట్లో ఉన్నా, సన్న్యసించి అడవిలో ఉన్నా నీ మనస్సు నిన్ను వెంటాడుతూనే ఉంటుంది. ఆలోచనకి మూలం అహంభావమే. అదే నీ దేహాన్నీ, లోకాన్నీ కల్పించి నీవొక గృహస్థువి అనుకునేట్టు చేస్తుంది. నువ్వు సన్యసిస్తే సంసారాన్ని త్యజించానన్న భావమేర్పరుస్తుంది. అట్లాగే ఇంటి పరిసరానికి బదులు అడవి పరిసరాన్ని కల్పిస్తుంది. ఏమైనా మానసిక అడ్డంకులు నీకెప్పుడూ ఉంటూనే ఉంటాయి. పైగా, కొత్త పరిసరాలలో ఇంకా ఎక్కువే అవుతాయి. పరిసరాల మార్పిడి వల్ల పెద్ద ప్రయోజనం లేదు. ప్రధానమైన అడ్డంకి మనస్సే. ఇంట్లో ఉన్నా, వనంలో ఉన్నా దానినే అధిగమించాలి. అడవిలో ఏదైనా చేయగలిగితే, ఇంట్లో ఎందుకు చేయలేవు? పరిసరాన్ని మార్చడమెందుకు? ఏ వాతావరణంలోనైనా నీ కృషిని చేస్తూండవచ్చు'' (స.54) ఆత్మని అనాత్మతో తాదాత్మ్యం చెందనీయకపోవడమే సన్యాసమంటే. అవిద్యపోతే, అనాత్మ కూడా పోతుంది. అదే అసలు సన్యాసమంటే.

## మనిషికున్న స్వేచ్ఛ అంతా, దేహం యొక్క కర్మలతో తాదాత్మ్యం చెందకుండా ఉండటమే

శ్రీ భగవాన్ ఇట్లా అంటారు "నీ నిజస్వరూపాన్ని గ్రహించి, ఏ పనైనా చేసేది నీవు కాదని తెలుసుకుంటే శరీరం ద్వారా జరిగే ఆ కర్మఫలం నీకు అంటదు - దాన్ని గత జన్మల కర్మ వల్లనో లేక దైవ సంకల్పం వల్లనోనని - దాన్ని ఏ పేరుతో పిలిచినా సరే. నీవు సదా అపరిమితమైన స్వేచ్ఛాయుతుడవి" (4.01).

మనిషికి తన సంకల్పానుసారం వ్యవహరించడానికి స్వేచ్ఛ వుంది అని అనుకునే వ్యక్తికి శ్రీభగవాన్ చెప్పేదిది: దేహం చేసే కర్మలను నీవి అనుకోకుండా ఉండటం వరకే స్వేచ్ఛ ఉంది నీకు.

మనిషి చేసే ప్రతిదీ పూర్వమే నిర్ణయింపబడిందంటారు శ్రీ భగవాన్. ఈ మాట ముఖ్యమైన వాటికే, అంటే జీవిత భాగస్వామిని ఎంచుకోవడం, వృత్తి వంటివాటికే పరిమితం కాదు. స్వల్ప విషయాలకీ - అంటే గ్లాసుడు నీళ్లు తాగడానికీ, గదిలో ఒక చోటు నుండి వేరొక చోటుకి వెళ్లడానికీ - కూడా వర్తిస్తుంది. "అన్నీ పూర్వమే నిర్ణయింపబడ్డాయి. జీవితంలో ఏయే పనులు దేహం చేయవలసి వున్నదో దాని కనుగుణంగా అది తయారు చేయబడింది. కార్యక్రమమంతా ముందే నిర్ణయింపబడింది. - ఏది చేయ నిర్ణయింపబడిందో దాని కొరకే దేహం వస్తుంది అసలు. ఈశ్వరేచ్ఛతో తప్ప ఒక్క రేణువు కూడా కదలదు. ఇదే సత్యం. ఒక మనిషి స్వేచ్ఛ అంతా దేహపు చేష్టలతో తాదాత్మ్యం చెందకుండా ఉండటంలో, వాటి వల్ల కలిగే సుఖ దుఃఖాల వల్ల ప్రభావితం కాకపోవడంలోనే ఉంది" (4.02)

మనమేమి చేయాలో ఏమి చేయక్కర్లేదో అనే విషయం మనమేమీ అర్థం చేసుకోనక్కర్లేదంటారు శ్రీభగవాన్. మనకి నచ్చినా నచ్చక పోయినా మనచేత ఏది చేయ రాసిపెట్టి ఉందో ఆ కార్యం జరగాల్సిందే.

శ్రీ భగవాన్, ప్రశ్నించే వానికి, మనిషి కర్తకాడనీ, అతడు మనస్సూ-దేహమూ కాడనీ అతడు కేవలం ఆత్మేననీ చెప్తారు. ఆత్మ సమక్షంలోనే పని జరుగుతుంది. అతనికి తాను ఆత్మనని ఎరుక ఉన్నా లేకపోయినా తన దేహం చేసే కర్మల విషయలో అతని ప్రమేయం లేదు. ఆత్మ సాక్షాత్కారమైనంత మాత్రాన జరిగేవి జరగకమానవు. ఎటొచ్చీ అతని దృక్పథంలోనే మార్పు వస్తుంది.

**చైతన్య హీనుడు కర్మ చేయగలడా?**

ఆత్మ అంటే ఉనికి - చైతన్యమూను. చైతన్యం లేకపోతే కర్మ చేయలేడు. శ్రీభగవాన్ ఇట్లా అంటారు ‘‘అంతా ఆత్మమయమే. నీవు ఆత్మ కన్నా భిన్నమా? ఆత్మ లేకుండా కార్యం కొనసాగగలదా? లేక నీ దేహం ఆత్మ కన్నా వేరా? ఏదీ ఆత్మకి భిన్నం కాలేదు. ఆత్మ విశ్వమయం. అందుచేత అన్ని కర్మలూ, నీవు స్వచ్ఛందంగా చేసినా చేయకపోయినా, కొనసాగుతాయి. కార్యం దానంతట అదే సాగిపోతుంది. ఆత్మపై దృష్టి పెట్టడమంటే, కార్యంపైనా దృష్టి పెట్టడమే’’ (4.08)

దీన్ని బట్టి మనకి అర్థమయ్యేది ఇది: ఎట్లా చేయాలో విశ్వమట్లాగే చేస్తుంది. ప్రపత్తిలో ముఖ్యమైన అంశమిదే. శ్రీ భగవాన్ మనకి, మనమే కర్తలమని భావించవద్దని ఉపదేశిస్తారు.

తరువాతి విభాగంలో శ్రీ భగవాన్ పై విషయాల గురించి ఇచ్చిన సంభాషణలుంటాయి. *(సశేషం)*

- రచయిత హైదరాబాదు రమణకేంద్రంలో భక్తులు

# శ్రీరమణ & భక్త ప్రహ్లాదుడు

(గత సంచిక తరువాయి) - తాడిమేటి సత్యనారాయణ

ప్రహ్లాదుడు: మిత్రులారా! మనలో కొందరు తోడి విద్యార్థులు కనబడటం లేదు!! వారేరి? చనిపోయారట కదా! దీనిని బట్టి మనకు తెలిసేది ఏమిటి? శరీరాలు శాశ్వతం కావు. మరణం ఎప్పుడు సంభవిస్తుందో తెలియదు. కనుక ఈ బొందిలో ప్రాణమున్నప్పుడే మనకు ఏది శ్రేయమో దానిని సంపాదించాలి. ఎప్పుడు ఏమరి ఉండకూడదు. తస్మాత్ జాగ్రత్త.

బాలకుడు: మనిషికి నూరేళ్లు ఆయుష్షు అంటారే. అటువంటప్పుడు మన స్నేహితులు కొందరు అతి పిన్న వయసులోనే చనిపోయారెందుకు?

ప్ర: మిత్రమా, అనుభవించవలసిన కర్మఫలాలు ఒక శరీరంలో ఎంత కాలం అనుభవింప వలసి ఉన్నదో అంతకాలం ఆ శరీరంలో ఉంటాడు. దానినే ఆయుష్కాలం అంటారు. ఫలం అనుభవించిన మరుక్షణమే ఆ శరీరం పతనమైపోతుంది. ఎవరి కర్మఫలం ఎంత కాలం భోగ్యమవుతుందో ముందరే చెప్పలేము. మన దృష్టిలో బోధపడదు. నూరేళ్ల ఆయుష్షు అన్నది సామాన్య వాక్కు. కనుక మన తోడి విద్యార్థులు కొందరు వారి శరీరాలలతో అనుభవించవలసిన కర్మ ముగిసింది కాబట్టి వారి శరీరాలను చిరుప్రాయంలోనే వదిలారు. శ్రీరమణుల సన్నిధిలో జరిగిన ఒక సంఘటనను ఇక్కడ జ్ఞాపకం చేసుకొందాం:

శ్రీ గుర్రం సుబ్బరామయ్యగారి జీవితం అంతా భార్య, చుట్టాలు, వారి తల్లి, వారి ఉద్యోగం చుట్టూ తిరుగుతూండేది. సుఖంగా సాగి

పోయింది వారి జీవితం. దురదృష్టవశాత్తు ఆయన రెండేళ్ల వయసు కుమారుడు చనిపోయాడు. పసితనంలోనే పోయిన కుమారుణ్ణి తలచు కొని తలచుకొని కృంగిపోయాడు. బాధని మరువలేక పోయారు. స్థలం మార్పు శాంతినిస్తుందని దక్షిణాది యాత్రలకై తల్లిగారితో శ్రీ సుబ్బ రామయ్య గారు బయలుదేరి కాంచీపురం చేరారు. అక్కడే ప్రథమంగా శ్రీరమణుల గురించి చెప్పగా విన్నారు. ఆయనకు శ్రీరమణుల దర్శనం చేసుకోవాలనే కోర్కె కలిగింది. తల్లిగారిని కంచిలోనే ఉండమని చెప్పి, తాను మాత్రం తిరువణ్ణామలై వెళ్లి వస్తానని బయలుదేరి శ్రీరమణా శ్రమం చేరారు. శ్రీ భగవాన్ ఎదుట మౌనంగా ఒక గంట కాలం నిలబడి పోయారు. ఏదో తెలియని అనుభూతికి లోనయ్యారు. అది 1933వ సంవత్సరం. ఆ అనుభూతి ఎంతో ఆనందాన్ని కలుగజేసింది. శ్రీ భగవాన్ తో మాట్లాడే మనోధైర్యం కలిగింది. ఇంతలో భగవద్గీతను క్షుణ్ణంగా చదివిన సుబ్బరామయ్యగారి మనస్సులో ఒక సందేహం మెదలింది. శ్రీ భగవాన్‌ను ఇలా ప్రశ్నించారు.

‘‘భగవాన్! సామాన్య మానవులు వారి మరణానంతరం ఒక వస్త్రం వదలి మరొక వస్త్రం ధరించునట్లు, మరొక శరీరాన్ని తీసుకొని జన్మిస్తారని భగవద్గీత చెబుతోంది అని, ఎంతో పుత్రశోకంతో తన బాధను చెప్పుకొన్నారు. రెండేళ్ల పసివాడు జీర్ణమయిన శరీరాన్ని వదలి కొత్త శరీరాన్ని ధరించి వస్తాడంటుంది గీత. అంటే రెండేళ్ల పసిప్రాయంలోనే వాని శరీరం జీర్ణమయిందా? ఎల్లాగ? అని ప్రార్థించారు ఎంతో వినయంతో, బాధతో (శ్రీరమణునితో సంభాషణలు-270వ సంభాషణ). వారి ప్రశ్నకు భగవాన్ ఇట్లు బదులిచ్చారు. ‘‘పోయినటువంటి పసివాని కర్మ ఫలం పూర్తి కాలేదని నీకెట్లా తెలుసు? కర్మఫలం పూర్తి అవ్వనిదే శరీర త్యాగం జరుగదు. అదే ప్రకృతి నియతి అని ముగించారు శ్రీ భగవాన్. ప్రహ్లాదుడు క్లుప్తంగా

చెప్పిన విషయానికి శ్రీ భగవాన్ ఈ విధంగా వివరించారు. దీనికి సమాధానం ఒకటే. మనం దానిని సరిగ్గా అర్థం చేసుకోలేదు. స్థూల దృష్టితో గాక జ్ఞానదృష్టితో చూస్తే తెలుస్తుంది. అందుకే అర్జునునికి దివ్య చక్షువులిచ్చాడు శ్రీకృష్ణుడు. అట్టి దృష్టి స్థూలం కాలేదు (సంభాషణ 364).

ప్రహ్లాదుడు, శ్రీరమణుల వంటి జ్ఞానులు మరణించిన వారిని తిరిగి బ్రతికించలేరా? అనే ప్రశ్న పలువురిలో ఉదయించవచ్చు. కాని అట్టి ప్రయత్నాలు జ్ఞానులు చేయరనటానికి ఒక ఉదాహరణ:

1945లో శ్రీ పి.వి. శాస్త్రి గారనే ఒక భక్తుని పెద్ద కుమారుడు మరణించాడు. అప్పుడు అతనికి 23 సంవత్సరాల వయసు. ఆ వయసు లోనే అతనికి వివాహమయింది. అతడు భగవద్భక్తి గలవాడు, మంచి తెలివితేటలు కలిగినవాడు. శాస్త్రిగారు అతని మరణంతో తేరుకోలేక పోయారు. గుండె ఆగి తానూ పోతాడేమోనన్న బాధ కల్గింది శాస్త్రిగారికి. ఆయన తన గృహ, వ్యక్తి ధర్మాలన్నిటినీ మరచాడు. ఒకనాడు కుటుం బంతో సహా శ్రీరమణాశ్రమం చేరాడు. అట్టి పరిస్థితులలో శాంతి కొరకు ఆశ్రమం చేరతారు ఎందరో. కాని ఈయన మాత్రం ఆ వుద్దేశ్యంతో ఆశ్రమం చేరలేదా. గురువైన సాందీపనిగారి కుమారుని శ్రీకృష్ణుడు బ్రతికించెను కదా. అట్లాగే శ్రీరమణులు తన కుమారునికి ప్రాణం పోయలేరా? అందుకు తాను ఏ త్యాగానికైనా సిద్ధమనుకొన్నారు శాస్త్రిగారు.

ఉదయం 11 గంటలకి హాలులోనికి ప్రవేశించారు. చనిపోయిన తమ కుమారునికి ప్రాణం పోయమని బ్రతికించమని వేడుకోవాలని పించినా శాస్త్రిగారు ఏమీ పలుకలేక పోయాడు. నోరు తెరువలేక పోయాడు. రాత్రి భోజనం సమయం వరకు మౌనంగా అక్కడే

కూర్చుండి పోయారు. అటుపై దంపతులు వారి బస చేరుకొన్నారు. మరుసటి రోజు మళ్లీ హాలులోనికి వెళ్లారు. ఏమీ ప్రయోజనం లేక పోయింది. అట్లాగ ఎనిమిది రోజులు గడచాయి. ఆ ఎనిమిది రోజులలో ఒక్క మాట మాట్లాడలేకపోయారు శాస్త్రిగారు. దంపతులిద్దరూ ఇక ప్రయోజనం లేదని తిరుగు ప్రయాణానికి సిద్ధమయ్యారు. మరుసటి రోజు ఉదయము బయలుదేరుచున్న సమయంలో సుబ్బారావుగారనే రమణాశ్రమవాసి వారిని కలిసారు. ఇద్దరికీ పరిచయమైంది. శాస్త్రిగారు ఆశ్రమం ఎందుకొరకు వచ్చారో చెప్పారు సుబ్బారావుగారితో. భగవాన్ సమక్షంలో ఎంతో శాంతిని అనుభవించిన మాట నిజమే కాని హాలు బయట రాగానే ఆ శాంతిపోయి దుఃఖం ఉవ్వెత్తున లేచేది. అయినా తమ కోరికను భగవాన్‌తో చెప్పుకోలేకపోయారు.

సుబ్బారావుగారు సహాయం చేస్తానన్నారు. వారిని భగవాన్‌కు పరిచయం చేసారు. శాస్త్రి తమ మనోవేదనను, పుత్ర వియోగం వలన కల్గిన శోకాన్ని వెలిబుచ్చి సహాయాన్ని అర్థించారు. అనుగ్రహాన్ని కోరారు. భగవాన్ తలూపి "సరి సరి" అన్నారు. అయినా శాస్త్రిగారు తన అసలు విన్నపమేమిటో చెప్పలేకపోయారు. మాటలు రాక కూర్చుండి పోయారు. ఆ సాయంకాలమే బయలుదేరి సొంత వూరు ప్రయాణమయ్యారు. సుబ్బారావుగారు సహాయం చేయలేదు. కాని శ్రీ భగవాన్ అట్లాగే వదిలేస్తారా? బయలుదేరే ముందు పుస్తకాల షాపులో కొన్ని గ్రంథాలు కొందామని ఆశ్రమ పుస్తకాల షాపులోనికి ప్రవేశించారు. ఆ షాపులో వ్యవహారాలను చూసుకొనే వ్యక్తి ధ్యానంలో ఉండటాన్ని చూశారు శాస్త్రిగారు. షాపు ఆయన మెల్లిగ కళ్లు తెరచి వారిని లోనికి ఆహ్వానించారు. ఆశ్రమం రావడానికి కారణమేమిటని అడిగారు. తన మనస్సులోనున్న కోరికను బయట పెట్టారు ఎట్టకేలకు శాస్త్రిగారు. ఆ షాపు ఆయన ఇలా బదులిచ్చారు:

“భగవాన్ మీ కుమారునికి తప్పక ప్రాణం పోసి బ్రతికించగలరు. కాని ఆ యువకుడు దైవభక్తి, శ్రద్ధ గలవాడు కనుక తప్పక అతను పై లోకాలకి వెళ్లి ఉంటాడు. తిరిగి ఈ భూమిపై రావడానికి ఇష్టపడడు. అని చెప్పి మరొక ప్రశ్న శాస్త్రిగారిని అడిగాడు - ఒకవేళ భగవాన్ అతనికి ప్రాణం పోసి తిరిగి బ్రతికించినట్లయితే, ఆ క్షణం మీరు ఇద్దరూ చని పోయినట్లయితే పరిస్థితి ఏమిటి? అన్నాడు.

ఆ ప్రశ్నతో వారిని ఆవరించిన మాయ అనే తెర తొలగిపోయింది. కొడుకుని తిరిగి బ్రతికించమని కోరడం అవివేకం అనిపించింది దంప తులకు. తమ కళ్లు తెరిపించినది పుస్తకాల షాపు ఆయన కాదు. ఆ భగవాన్ రమణులే అన్న దృఢమైన నమ్మకం కుదిరింది. ఇంక ఆ ఆలోచనను విరమించుకొన్నారు. ఊరుకి తిరిగి వెళ్లకుండా మరొక పన్నెండు రోజులు ఆశ్రమంలో గడిపారు. శ్రీరమణులు “సరిసరి” అని చెప్పడం ఈ విధంగా జ్ఞాని అయిన గురువు సహాయపడటానికే యని అర్థం చేసుకొన్నారు శాస్త్రి దంపతులు. భగవాన్ అనుగ్రహం వారి విచార మేఘాలను పారద్రోలాయి. దుఃఖం పోయింది. శాంతి లభించింది. వారిని ఏమి ప్రార్థించాలో దానిని అడగకుండా చేశారు శ్రీ భగవాన్. పరమాత్ముని సంకల్పం కాదని, విధివ్రాతలను తప్పించడం జ్ఞానులు ఇష్టపడరు అని తెలుస్తోంది ఈ సంఘటన వలన. *(సశేషం)*

## గమనిక

శ్రీరమణ జ్యోతి చందాదారులు, పాఠకులు, ఉత్తర ప్రత్యుత్తరాల సౌలభ్యం కోసం తమ e-mail id లను **ramanakendram.hyd@gmail.com** కు తెలుప కోరుతున్నాము.

# కావ్యకంఠ వాశిష్ఠ గణపతి ముని

- కాట్రావులపల్లి సుబ్బలక్ష్మి

మహాయోగి, కవి, సాహితీవేత్త, స్వాతంత్ర్య సమరయోధులు, సామాజిక సంస్కర్త మరియు పండితులు అయిన గణపతి ముని విజయనగరం జిల్లాలో బొబ్బిలి ప్రాంతంలోని కలువరాయి అనే గ్రామంలో 1878వ సంవత్సరములో జన్మించారు. తల్లి నరసమ్మ సూర్య ఉపాసకురాలు అవడంతో గణపతి ముని గర్భంలో పడటానికి ముందే 'సూర్యశక్తి'ని కలశరూపంలో అందుకుంటున్నట్లుగా ఆవిడకి కల రావడము జరిగింది. ఆమె గర్భవతి అయిన తర్వాత ప్రసవం జరిగే సమయానికి కాశీలో గణపతి ఉపాసనలో ఉన్న ఆమె భర్త నరసింహ శాస్త్రికి గణపతి విగ్రహం నుండి ఒక శిశువు తనకి ఎదురుగా కనబడటం, ఆ సమయంలోనే వీరు జన్మించడం జరిగింది. అందువల్ల వీరికి ''సూర్య గణపతిశాస్త్రి'' అని నామకరణం చేశారు. వీరికి చిన్న తనంలో ఆరేండ్ల దాకా మాటలు రాకపోతే తండ్రి కాల్చిన లోహాన్ని వీరి నాడీబంధంలో తాకించడంతో వెంటనే మాటలు ప్రవాహంలో వచ్చాయి. భగవదనుగ్రహంతో జన్మించిన కారణంగా చిన్నతనంలోనే అష్టసిద్ధులు వీరిని వరించాయి. వీరు ముందుగానే జోస్యం చెప్పినట్లుగా వీరికి 10 ఏండ్లు ఉన్నప్పుడు తల్లి సిద్ధిపొందారు.

వీరికి 12వ ఏటనే విశాలాక్షమ్మను ఇచ్చి వివాహం చేశారు. తండ్రి వలన పదమూడవ యేటనే వీరు పంచాక్షరి మొదలుగా 12 మహా మంత్రములను పొందారు. మొదటినుంచి సహజంగానే తపస్సు చేయాలనే కోరిక కలిగివున్న వీరికి దీనితో ఇంకా తపస్సు మీద కాంక్ష అధికమవసాగింది. కాలక్రమంలో కోడలిని కాపురమునకు తెచ్చుటకు ప్రయత్నించుచున్న తల్లిదండ్రులతో ఆరు మాసములు ఇంటి వద్ద,

ఆరు మాసములు తపోయాత్రకు పోవుటకు తన భార్య అంగీకరింప వలెనని వీరు నిబంధన పెట్టారు. భార్య కూడా ఒకరిద్దరు పుత్రులు కలిగిన తరువాత తపస్సు చేయుటకు భర్త అంగీకరించవలెనని చెప్పింది. ఇద్దరి ఆలోచనలు ఒకే తీరుగా ఉండటాన్ని చూసి పెద్దలు సంతోషించారు. ఈ దంపతులు ఋషి సాంప్రదాయ పద్ధతిలో జీవనాన్ని సాగించేవారు. విశాలాక్షమ్మ గృహస్థ ధర్మాలను నిర్వహిస్తూనే ఆధ్యాత్మిక సాధనలో నిమగ్నమయ్యేవారు. భర్త నుంచి మహాగణపతి మంత్రం మరియు శ్రీవిద్యాదీక్షను స్వీకరించి ఉపాసన చేయడంతో మహా తపస్సంపన్నురాలు అయ్యారు. గణపతిమునికి 18 ఏండ్లు వచ్చేసరికి పురాణ, ఇతిహాసాలు, శాస్త్ర, సాహిత్యాలలో పండితస్థాయికి చేరు కున్నారు.

1897లో అంటే 20 ఏళ్ళ వయస్సులో ప్రయాగలోని హంసతీర్థంలో తపస్సు చేసి అటు నుంచి కాశీ వెళ్ళి తండ్రి యొక్క మేనమామ గారింట్లో కొంతకాలం ఉన్నప్పుడు అక్కడి ప్రధానోపాధ్యాయుడైన శివ కుమార్ పండితుడిని దర్శించి వీరి కవితా వైభవంతో వారిని ముగ్ధుడ్ని చేశారు. దీనితో ఆయన నవద్వీపంలో జరిగే విద్వత్ పరీక్షకు వీరిని వెళ్ళమని ప్రోత్సహిస్తూ ఒక పరిచయపత్రం ఇచ్చారు. తరువాత త్రయం బకము దగ్గర కుశావర్తము, నాశిక్ దగ్గర నవచూతి మొదలైన ప్రదేశా లలో తీవ్రమైన తపస్సు చేసి తిరిగి కలువరాయికి చేరారు. 1899లో మహాదేవుడు అనే కుమారుడు జన్మించాడు. 1900లో మందసా సంస్థానాధిపతిని దర్శించి అష్టావధానము చేశారు. అచ్చట రాజగురువు ను వాదమున జయించి రాజకుమారునకు శివపంచాక్షరిని ఉపదేశించి రాజు ప్రోత్సహింపగా వీరు నవద్వీపమునకు వెళ్ళారు. ఇంతకుముందే శివకుమార పండితుడు ఇచ్చిన పరిచయపత్రముతో నవద్వీపంలోని కార్యదర్శి శితికంఠ వాచస్పతిని కలిసి అతని ఆదరాభిమానాలకు పాత్రుడై అతని ఇంటనే బసచేసెను. నవద్వీపంలో జరిగే పండిత

పరిషత్తు పరీక్షలో నెగ్గి తన పాండిత్యంతో అందరినీ మెప్పించి వారి నుంచి 'కావ్యకంఠ' బిరుదును పొందారు. ఇంటికి రమ్మని తండ్రి కబురు చేయగా (లేఖ ద్వారా) అక్కడి నుండి కలువరాయికి చేరి నేత్రవ్యాధితో బాధ పడుతున్న తండ్రికి సేవ చేయుచూ అక్కడ కొంత కాలము ఉండి ఆయుర్వేదాన్ని మథించి దానితో చికిత్స చేసి దృష్టిని చక్కబరిచారు.

తండ్రి అభిప్రాయంతో 1902లో భార్య సమేతంగా మందసా రాజు ఆతిథ్యంలో కొంతకాలం గడిపిన తదుపరి భార్య పుట్టింటికి వెళ్లింది. వీరు తరువాత భువనేశ్వర్‌లో కొంతకాలం తపస్సు చేసి శివపంచాక్షరి మంత్రాన్ని జపించారు. తరువాత అరుణాచలం చేరి అపీతకుచాంబ, అరుణాచలేశ్వరులను సేవించారు. ఆ స్థలాన్ని చూసిన వెంటనే తన తపస్సు ఫలించే ప్రదేశమని స్ఫురించింది. అక్కడ అన్న వసతి లేక పోవడంతో కించిత్ కోపానికి గురి కావడంతో వీరికి మృష్టాన్న భోజనాన్ని అక్కడి అపీతకుచాంబ, అరుణాచలేశ్వరులు అందించినట్లు ప్రశస్తి. దీనితో వీరు సంతోషించి హరస్తుతి కావ్యం రచించి ఈశ్వరునికి వినిపించారు. వేయిశ్లోకాల హరస్తుతి కావ్యం రచించి అరుణాచలేశ్వరుని సన్నిధిలో వినిపిస్తున్న సమయంలో అక్కడ ఉన్న కొంతమంది యోగులతో పాటు మౌనస్వామి (రమణ మహర్షి) ఆ కావ్యం విని చాలా ఆనందించారు. తరువాత అరుణాచలంలోని పాఠశాలలో సంస్కృత ఉపాధ్యాయ పదవి లభించింది. 10 దినాలలో తమిళం నేర్చుకొని ఆ భాషలోనే బోధించేవారు. వీరి కీర్తి తమిళదేశం నలుమూలలా వ్యాపించింది. ఎందరో వీరికి శిష్యులైనారు. (సశేషం)

- **మహాత్ముని సాన్నిధ్యంలో ఉన్నట్లు తెలుపుటకు ప్రశాంతతయే ఏకైక సూచిక.**

## శ్రీ భగవాన్ పాద సన్నిధిలో (At the feet of Bhagawan)

ఆంగ్లమూలం: సుందరేశ అయ్యర్
(గత సంచిక తరువాయి) తెలుగు అనువాదం: జి. శ్రీహరిరావు

### చిట్లిన గుడ్డును పొదిగించుట సాధ్యమా?

అది ప్రాతఃకాల సమయం. స్నానానంతరం శ్రీ భగవాన్, హాలులో ఒక చివర, వాసం మీద ఆరవేసిన తుండుగుడ్డ తీసుకోవడానికి వెళ్ళారు. అదే వాసం మీద ఒక పిచ్చుక తన గూడు కట్టుకుంది. గూడులో మూడు, నాలుగు గుడ్లున్నవి. తుండుగుడ్డ తీసుకునే ప్రయత్నంలో, శ్రీ భగవాన్ చేయి గూడును తాకింది. గూడు కదిలిపోయి ఒక గుడ్డు కింద పడి పోయి చిట్లింది. శ్రీ భగవాన్ నిర్ఘాంత పోయారు. తన పరిచారకుడు మాధవన్‌ను కేక వేసి, "చూడు, నేనివ్వాళ యేం చేశానో?" ఈ మాట అంటూ ఆ చిట్లిన గుడ్డును తన చేతిలో తీసుకుని తన కరుణాపూరిత మయిన దృక్కులు ఆ గుడ్డుపై సారించి "అయ్యో! పాపం ఆ తల్లి పిచ్చుక చిట్లిపోయిన గుడ్డును చూసి యెంత బాధపడుతుందో కదా! నా మీద చాలా కోపం వస్తుందేమో? చిట్లిపోయిన యీ గుడ్డును అతికించగలమా? ప్రయత్నించి చూద్దాం" అన్నారు శ్రీ భగవాన్.

ఒక గుడ్డ తీసుకుని, తడిపి, చిట్లిన ఆ గుడ్డు చుట్టూ కప్పారు. గుడ్డును తిరిగి ఆ తల్లి గూట్లో అమర్చారు. ప్రతి మూడు గంటలకూ ఆ గుడ్డును తన చేతిలోనికి తీసుకొని, కప్పిన గుడ్డను తొలగించి యెంతో సాదరంగా, కొన్ని నిముషాల పాటు, దాని వంక చూశేవారు. వారా సమయంలో యేం చేస్తున్నారో? మన ఊహకందని విషయం. తమ కరుణాపూరితమయిన దృక్కులతో, ఆ చిట్లిన గుడ్డుకు ప్రాణం పోస్తున్నారా? ఈ రహస్యాన్ని యెవ్వరూ బేధించలేరు. మాటి మాటికీ,

“ముందు యీ చిట్లిన గుడ్డు బాగుపడాలి. బీటుపూడ్చు బడాలి. ఇట్లాగా పొదగడం సాధ్యం కాదా? బీటులో నుండి పసి పిచ్చుక బయటకు రావాలి” అంటూ వచ్చారు.

ఒక వారం రోజుల బాటు, శ్రీ భగవాన్ ఆర్ద్రతా, ఆందోళనా కొన సాగుతూ వచ్చాయి. ఆ గుడ్డు అదృష్టం. తడి గుడ్డతో చుట్టబడి, శ్రీ భగవాన్ దివ్యహస్తాలతో నిమరబడుతూ, వారి కారుణ్యపూరిత వీక్షణా లతో జీవం పోసుకుంటున్నట్లుగా వుంది. ఏడవ రోజున, శ్రీ భగవాన్ గుడ్డును చేతిలోనికి తీసుకొని, పాఠశాల విద్యార్థి వలే ఆశ్చర్యం ప్రకటిస్తూ “చూడు! ఎంత అద్భుతమో! బీటు పూడుకు పోయింది. ఇప్పుడు తల్లి పిచ్చుక సంతోషిస్తుంది. తన గుడ్డును పొదుగుకుంటుంది, ఒక ప్రాణం పోవడానికి కారకుడు కాకుండా దైవం నన్ను కాపాడారు. ఇక ఓపికతో చిన్న పిచ్చుక బయటకు రావడం కోసం వేచి వుందాం” అని సంతోషపడి పోయారు.

మరికొన్ని రోజులు గడిచాయి. చివరకు ఒక రోజున పొదగబడిన పిచ్చుక బయటకు రావడం చూశారు శ్రీ భగవాన్. ఆ బుల్లి పిచ్చుకను అరచేతిలో తీసుకొని ముద్దుపెట్టుకొని, తన మృదువైన చేతులతో నిమిరి దగ్గరున్న వారందరూ చూడటానికి వారి కందించారు. చివరకు మళ్ళీ తన చేతులలోకి తీసుకొని జరిగిన ఆపదను అధిగమించి, ఒక జీవి రక్షింపబడిందని యెంతో అబ్బుర పడి పోయారు.

అతి స్వల్ప జీవులపట్ల కూడా వారి కరుణ యెంత అపారమో! బుద్ధుడు కూడా యింతే కదా! ఒక గుడ్డు చిట్లినప్పుడు కంట నీరుపెట్టు కున్నారు. జీవి బయటకు వచ్చినప్పుడు ఆనంద భాష్పాలు రాల్చారు. ఇంతకంటే మధురమైన ప్రేమా, కారుణ్యమూ మనం చూడగలమా?

(సశేషం) రచయిత హైదరాబాదు రమణకేంద్రంలో భక్తులు

# తెలుగు రాష్ట్రాలలోని రమణ సత్సంగాలు

- పామరాజు వెంకట లావణ్య రావు

రెండు తెలుగు రాష్ట్రాలలో భగవాన్ శ్రీరమణ మహర్షి బోధనలను వివరిస్తూ భక్తులు రమణ మార్గంలో పయనించడానికి దోహదం చేసే కొన్ని రమణ కేంద్రాలు, రమణ సత్సంగాలు, రమణ కేంద్రక సంస్థల వివరాలు అందిస్తున్నాం.

**1. శ్రీ రమణ కేంద్రం,** 2-2-1109/A, బతుకమ్మకుంట, శివంరోడ్, హైదరాబాదు-500 013. ఫోను: 040-27424092.
email: ramanakendram.hyd@gmail.com,
website: www.sriramanakendram.org

రమణ భక్తాగ్రేసరులు, రమణ సేవతాతత్పరులు, రమణమార్గంలో జీవించినవారైన కీ.శే. ప్రొఫెసర్ కె. సుబ్రహ్మణియన్ గారు పత్రికా ప్రకటన ద్వారా కొద్దిమంది భక్తులను పోగుచేసి నల్లకుంట హిందీ మహావిద్యాలయంలో తే 19-7-1979 ది రమణ సత్సంగ కార్యక్రమాలను ప్రారంభించారు. కాలక్రమేణా భక్తుల సంఖ్య దినదినాభివృద్ధి చెంది విశాలమైన స్వంత భవనం అవసరమై, రమణభక్తులు కీ.శే. నిడిముసిలి బలరామి రెడ్డిగారి ప్రోత్సాహంతో, భక్తుల సహకారంతో బతుకమ్మకుంటలో శ్రీరమణకేంద్రాన్ని స్థాపించారు. అప్పటినుంచి శ్రీరమణకేంద్రంలో రమణ సత్సంగాలు నిరాటంకంగా నిర్వహింపబడుతున్నాయి. ప్రతి ఆదివారం ఉదయం గం॥ 9.00 నుంచి 10.45 వరకు రమణ సత్సంగం అనేక అనుభవజ్ఞులైన భక్తుల ప్రసంగాలతో, ప్రముఖ ఆధ్యాత్మికవేత్తల ప్రవచనాలతో, రమణగీతాలతో జరుగుతుంది. ప్రతి మాసం మూడవ ఆదివారం మౌనం (ధ్యానం)లో భక్తులు సమయం సద్వినియోగం చేసుకుంటారు. ప్రతి నెలలో పునర్వసు నక్షత్రం రోజు నెలకొక్క భక్తుని ఇంట్లో సత్సంగం జరుగుతుంది. భగవాన్ జయంతి,

భగవాన్ అరుణాచల ప్రవేశ దినోత్సవం, కృత్తికా దీపోత్సవం, కేంద్రం వ్యవస్థాపకులు డా. కె. సుబ్రహ్మణియన్ గారి స్మారక దిన నిర్వహణ వంటి కార్యక్రమాలను నిర్వహిస్తారు. పై అన్ని కార్యక్రమాల చివర అన్న సంతర్పణ జరుగుతుంది. శీతాకాలంలో బీదలకు వస్త్రదానం చేస్తారు. భక్తుల సౌకర్యార్థం గ్రంథాలయము, ధ్యానమందిరం ఉన్నవి. కేంద్రం, రమణులకు సంబంధించిన గ్రంథాలను ప్రచురిస్తుంది. శ్రీరమణజ్యోతి మాసపత్రిక ప్రచురణను నిర్వహిస్తుంది. భక్తులకు అందుబాటులో గ్రంథ విక్రయశాల కూడా ఉంది. ప్రతి సంవత్సరం కార్య నిర్వహణ కమిటీ ఏర్పడి కేంద్రం కార్యక్రమాల బాధ్యత వహిస్తుంది.

**2. రమణ సత్సంగం మెహిదీపట్నం:** డోర్ నెం. 50, ఎమ్.ఐ.జి.హెచ్ కాలనీ, మెహిదీపట్నం హైదరాబాదు-28.

ఈ సత్సంగాన్ని శ్రీరమణ కేంద్రం హైదరాబాదు, శ్రీరమణజ్యోతి వ్యవస్థాపకులు డా॥ కె. సుబ్రహ్మణియన్ గారు తేది. 22-2-1991 ది ప్రారంభించారు. విశ్రాంత కంటివైద్య నిపుణులు డా. ఎ.వి. నరశింహా రావుగారి నివాసంలో వారి అధ్వర్యంలోనే, ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం గం. 6.00 నుంచి 8.00 వరకు రమణ సత్సంగ కార్య క్రమాలు జరుగుతున్నవి. ప్రతి మంగళవారం సాయంత్రం గం. 6 నుంచి 8 వరకు మేధా దక్షిణామూర్తిగారి ప్రవచనం వుంటుంది. వివరాలకు ఫోను 040-23531651, మొబైల్: 7842208639.

**3. రమణ మహర్షి హెరిటేజ్ మరియు వాసిష్ఠ గణపతిముని మెమోరియల్ ట్రస్టు.** డోరు నెం. 30-276/13/25 రమణ నివాస్, పి.బి.డి.ఎ.వి. పబ్లిక్ స్కూలు ఎదురుగా, ఓల్డ్ సఫిల్‌గూడ, హైదరాబాదు - 500 056. పై సంస్థ తరపున పరాశర ముంగమూరు నరసింహం గారి రమణ నిలయంలో వారి నిర్వహణలో ప్రతి మంగళవారం సాయంత్రం గం॥ 6 నుంచి 8 వరకు రమణ సత్సంగం జరుగుతుంది.

రమణ భగవాన్, కావ్యకంఠులవారి, జయంతి, ఆరాధనోత్సవాలు, కార్తీక దీపోత్సవం నిర్వహిస్తారు. ఫోన్: 040-65992340

**4. మహర్షి రమణ పరిశోధన కేంద్రం / రమణ సత్సంగం:** గీతా మందిరం, దుగ్గిశెట్టి రమణయ్య, కల్యాణ మంటపం, విజయమహల్ గేటు వద్ద, నెల్లూరు-524 002. నెల్లూరులో రమణ సత్సంగ కార్య క్రమాలు 1924 సం॥ నుంచి కూడా జరుగుచున్నవి. పై సత్సంగాలు రమణ మహర్షికి ప్రత్యక్ష, సన్నిహిత భక్తులు శ్రీ కృష్ణభిక్షు, శ్రీ గుబ్బం సుబ్బరామయ్యల నిర్వహణలో కొంతకాలం జరగడం విశేషం. ప్రతి ఆదివారం సాయంత్రం 6 గం॥లకు రమణ సత్సంగం గోష్ఠి జరుగు తుంది. భగవాన్ జయంతి వైభవంగా జరుపుతారు. ఆ సందర్భంగా కొన్నిసార్లు రమణ నగరోత్సవం కూడా నిర్వహించారు. ప్రతి జయంతికి బాలబాలికలకు, ఉపన్యాస, వ్యాసరచన, ఉపదేశసార పఠనం, యోగాసన పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేస్తారు. జయంతి రోజు పూజాదికార్యక్రమాలు బీదలకు అన్నదాన కార్యక్రమం ఉంటాయి. భగవాన్ ఆరాధన రోజు వేద పారాయణం చేయించి వేద పండితులను సత్కరిస్తారు. రమణ సత్సంగం తరఫున కొన్ని రమణ మహర్షికి సంబంధించిన పుస్తకాలు ప్రచురించారు. భక్తుల సౌకర్యార్థం ఒక చిరుగ్రంథాలయం ఉంది. భగవాన్ జయంతిరోజు సాయంత్రం జరిగే సభలో ముందుగా రమణ మహర్షి జీవితం పై చలన చిత్ర ప్రదర్శన జరుగుతుంది. (సశేషం)

# రమణకేంద్రం వార్తలు

**జూన్ 5, 12, 26 :** సత్సంగ కార్యక్రమాలు ఎప్పటిలాగే భక్తుల సంభాషణలతో, పాటలతో జరిగాయి.

**జూన్ 19:** మూడవ ఆదివారం - మౌనం (ధ్యానం)లో భక్తులు సమయాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

బాలలకోసం

# రమణ తాత - 6

సరళ: సార్! రమణతాత ఆశ్రమంలో కుక్కలు ఉండేవని విన్నాం. వాటి గురించి చెప్తారా!

సార్: అవును 10, 15 కుక్కలు దాకా ఉండేవి. వాటి ఆశ్రమ ప్రవేశం గురించి చెప్తాను. ఒకరోజు తాత స్కంధాశ్రమంలో ఉన్నప్పుడు ఒక కుక్కపిల్ల అక్కడికి వచ్చింది. అక్కడి వాళ్ళు ఎంత తరిమినా పోలేదు. తాతదాన్ని తరమవద్దని, దగ్గరకు తీసుకుని లాలించి 'కమల' అనే పేరుపెట్టి ఆశ్రమంలో నివాసం ఏర్పరిచాడు. కమల పెద్దదై పిల్లలను కనింది. మొదటిసారి కన్నప్పుడు దానికి పురిటి స్నానం చేయించి పుణ్యా వచనం జరిపించి, విందు భోజనం ఏర్పాటు చేశాడు తాత. కమల పిల్లలకు నీల, జాక్ అని పేర్లు పెట్టారు. వాటికి కూడా సంతానం కలిగి శునక సంతతి వృద్ధి చెందింది.

ఒక నల్లకుక్క తాత కొండ ఎక్కేటప్పుడు తోకాడిస్తూ ఆయన దగ్గరకు చేరి, ఆయన ప్రేమను పొంది ఆశ్రమంలో వారితో పాటు ఉండి పోయింది. దాని పేరు కరుప్పన్. ఒంటరితనం ఇష్టం. విరాగిలా ఉండేది. ఎంతో స్నేహ స్వభావం కలది. అయితే ఎవరైనా కసరితే అలిగి వెళ్ళి పోయేది. అప్పుడు బుజ్జగించి పిలుచుకు వచ్చేవాళ్ళు. కమల మాత్రం ఎంతో సహనంతో తాతకు సహకరించేది. ఎవరైనా సందర్శకులు ఆశ్రమానికి క్రొత్తగా వస్తే వాళ్ళకు ఆశ్రమాన్ని, అరుణగిరిని చూప మని తాత కమలను పురమాయించేవాడు. జాక్ అనే కుక్క దైవభక్తి కలది. పూజారితో పాటు గుడికి వెళ్ళేది. తర్వాత ఇంకా ఎత్తులో ఉన్న విరూపాక్ష గుహలో మహర్షిని దర్శించేది. గుడిలో

ప్రసాదం తీసుకునేది. కుక్కలు తాతతో పాటు గదిలో పడుకొనేవి. గదిని పాడు చేస్తాయని పరిచారకులు వారించేవారు. వాటి శారీరక అవసరాల కోసం తాతే స్వయంగా వాటిని బయటకు రాత్రిపూట తీసుకువెళ్ళేవాడు. ఒకసారి ఒక కుక్కకు గజ్జి వచ్చింది. దానికి మరణ సమయం ఆసన్నమైనపుడు భగవాన్‌ను దర్శించుకోవాలనుకొని వస్తే ఆశ్రమ అధికారులు లోపలకు రానీయలేదు. అప్పుడు తాత రాత్రిపూట తానే బయటకు వెళ్ళి పొదల చాటున ఉన్న ఆ కుక్కను కలిశాడు. కుక్క తాత చేతిని తృప్తిగా ఎన్నోసార్లు నాకింది. తర్వాత తాత తిరిగి వచ్చేశారు. పొద్దున చూస్తే పొదల చాటున కుక్క చచ్చిపడి ఉండినది. చివరి క్షణాల్లో భగవాన్ ప్రేమపూర్వక స్పర్శ కలగడం ఆ జీవి అదృష్టం.

జాకీ అనే కుక్కకు జబ్బు చేస్తే మెత్తటి పరుపు మీద పడుకోబెట్టి తాత స్వయంగా సేవచేశాడు. దాని శరీరం నుంచి భరింపరాని చెడ్డ వాసన వస్తున్నా దానిని తాత లోపలే ఉంచమన్నాడు. చివరకు భగవాన్ చేతిలోనే అది చనిపోయింది. దాన్ని ఆశ్రమ ఆవరణలోనే సమాధి చేశారు. నేటికీ ఆ సమాధి ఉంది. జంతువులను మనుష్యుల వలె తాత చూచేవాడు. 'అది', 'ఇది' అని పిలిచేవాడు కాదు. వారు అని గౌరవంగా చెప్పేవారు. కమల ముసలిదై అవసానదశలో ఉన్నప్పుడు చిన్న కుక్కపిల్లలను పిలిచి, ''మీ అమ్మమ్మ మిమ్మల్ని విడిచి వెళ్ళిపోబోతుంది, మీరు వెళ్ళి చూచిరండి'' అని పంపారు. ఆశ్రమ ఆవరణలో కుక్కలు మల, మూత్ర విసర్జన చేస్తే ఆశ్రమ అధికారులు తరిమివేయమనే వారు. తాత ఒప్పుకొనేవారు కాదు. ఒకసారి ఒక కుక్క మలాన్ని తిని ఆశ్రమంలోకి వస్తే, మురికిగా ఉన్న దాని మూతిని తాత తన టవల్‌తో తుడిచి, తానే స్వయంగా ఆ టవల్‌ను ఉతుక్కొన్నాడు. అంతటి దయామయుడు ప్రేమమూర్తి రమణతాత.

## The Importance of Satsang

(A speech by Dr. K.Subrahmanian)

Bhagavan used to say that the easiest thing, the best thing is Satsang. Going on a pilgrimage or going to temples, reading the Vedas, the *puranas*, are all important but the greatest and the best, says Bhagavan, is Satsang. He gives this example: when it is very hot, you take a hand fan and create an air flow by moving it this way and that way. When there is a pleasant breeze in the evening, you put down the fan. There is no need for it any more. Similarly, going on a pilgrimage etc. is like fanning yourself when it is hot. There is some effort involved in this. Bhagavan says that Satsang is like the cool breeze. Without any effort on your part you find yourself comfortable. It just elevates you to a higher level without your effort. When you are part of a group of people chanting UpadesaSaram or any sacred names, something happens to you which you cannot explain.

When somebody says something during the course of his speech in a Satsang- it doesn't matter what he says- one finds that someone in the audience is influenced by it. Very often, you say something without your being aware of saying these things. The only explanation is, you are made to say certain things, because somebody or the other in the audience needs that particular thing that particular day. Moreover, what you say is one thing but the interpretation of that is made by Bhagavan in that person's mind, as an answer to his problems. And therefore each one benefits in some way or the other from Satsang. When like -minded people get together then the force of the Lord works through them. Unless we are very lucky we can't get Satsang. One may be able to collect a lot of people by paying them money for a public meeting. Is it possible to get people for Satsang? Even if you say that for attending Satsang every week, we will pay you something, do you think people will be interested?

They will feel bored. People attend Satsang not due to any compulsion from anyone. Attending Satsang is a result, again, of His Grace. We all think that we think of the Lord. Bhagavan says you can't think of the Lord, only He makes you think of Him. And we are made to think intensely about Him when we are in Satsang. And therefore, whenever there is any opportunity for Satsang we should not miss it, when it is possible for us. It has got nothing to do with numbers. Even when only two people sit and think of the Lord, it is Satsang.

Satsang is the greatest cleanser. We use soap while taking a bath at home. But when we stand under a waterfall, even the effort of soaping oneself becomes unnecessary. All the dirt and even oil gets removed rapidly when we stand under a waterfall. In Satsang, Grace flows like the water in a waterfall and cleanses the mind. Sometimes people complain about bad thoughts arising in one's mind during Satsang. This is nothing to worry about because bad *samskaras*, accumulated in past lives are forced out in the Satsang. Unless they come out, by the tremendous force of the Satsang, there is no way of getting rid of them. A time will come when you will have that kind of mind which will be free from all kinds of *samskaras,* of *vasanas.* This is the assurance that Bhagavan has given.

Beyond all this, when you meditate in Satsang, meditation becomes easier. All these are the reasons why Satsang is precious.

When do we need Satsang? Till such time as we can sit by ourselves without the company of other people. In other words, when we can experience the Self within. That is the highest stage. That stage is described in the *Vedic chant* "*Na Karmana Na prajayadhanenatyaagenaike…..*" That is the stage which can be reached only through total renunciation (*Tyagenaike*); renunciation of the ego. It is not to be attained by getting children (*Prajaya*); nor through money (*dhanena*).

None of these things will give us the peace that we want. The peace that we want we can get only through *tyaga.* What is this *tyaga*? That is the *tyaga* of the mind, *tyaga* of the individuality. When the ego is completely annihilated. The rest of the chanting means this:

Someone established in '*dahram*'or '*hridayaakasa*' (the Heart space) finds supreme joy in himself and not in anything outside. He is enjoying constant Satsang with himself. A person who has realized Parmeshwara within himself in his *hridayakasa*, that person is a *Sthitapragna.* That *Sthitapragna* does not seek anything. In that stage, he finds extreme joy within himself. He has a shanti of a kind that is unique.

विहाय कामान् यस्सर्वान् पुमांश्चरति निस्स्पृहः।
निर्ममो निरहंकारः सः शान्तिमधिगच्छति ॥

*Vihaaya Kaamaan yassarvaan pumanscharati nisprihah;*
*nirmamo nirahankaarah sa shanthimadhigacchati'*

says Bhagavad Gita.

He is the one who has given up all desires (*sarvaan kaamaan*) - including the desire for moksha. Bhagavan himself says the same thing in Upadesa Saram:

बंध मुक्तयतीतं परं सुखं । विन्दतीह जीवस्तु दैविकः ॥

'*Bandha-muktyateetam param sukham; Vindateeha jeevastu daivikah*

If you have no desires of any kind whatsoever,there is no seeking of any kind whatsoever! When you talk about '*bandha*'there is moksha. But that is the stage which is beyond these '*dwandas*' (polarities). You don't talk about the light and the shadow; that is the stage where there is only light and no shadow. Therefore he says that it is an extraordinary stage where you do not seek even *moksha*! It is something that we cannot understand because that state can be understood only when this mind doesn't operate.

## The Purpose of Rituals

Vimal Balasubrahmanyan

Bhagavan did not ever say that people should, or should not perform traditional religious rituals. But he did give some specific instructions on this issue to a few close devotees. It is helpful for us to study these, since Bhagavan gave such teachings only to those who lived surrendered lives in his presence. Consider these examples:

** Soon after he came to Bhagavan, Annamalai Swami asked whether he should continue doing the elaborate pujas and anushtanas that had been part of his spiritual practices. Bhagavan's reply was: 'You need not do any of these pujas any more. If you practice self-enquiry, that alone will be enough. (*Living by the Words of Bhagavan*, David Godman, page 26)

** Natesa Iyer was a kitchen helper who daily did a ritual worship of a set of idols, even after he had been living in the ashram for some time. Bhagavan did not stop him but after a few years one day he asked this devotee,' Are you still doing all this?' Taking this to be a direct spiritual instruction, Natesa Iyer immediately gave up his ritual practice. Bhagavan's casual question had convinced him that 'having come to Bhagavan, he no longer needed to do such rituals.' (*Power of the Presence*-3, David Godman, page 211)

That's about pujas. There are similar examples regarding the performance of rituals for departed souls.

** Bhagavan asked Ramanatha Brahmachari one morning why he wasn't eating his breakfast idlis. Ramanatha said he was fasting, as he had to do a ritual for ancestors on that particular day. Then Bhagavan told him: 'Now you have come to me, you need not perform these ceremonies any longer. Eat your breakfast. In fact, eat two extra idlis. You are not bound by these rituals any more.'(*Power of the Presence*-3, page 2)

** A similar incident occurs in T.K. Sundaresa Iyer's reminiscence. (At the Feet of Bhagavan, pages 6-7) On an *amavasya* (new moon) day, he stood by, not joining the others at breakfast time. Bhagavan asked him to sit and eat, but he declined because, he said, he had to perform the ritual ceremony for his father. Bhagavan retorted that Sundaresa's father was already in heaven and there was nothing more to be done for him. Eating breakfast would do no harm to the departed soul. This devotee writes that from that day he gave up doing rituals for ancestors.

Kanakkamma records a similar instance in the life of Muruganar, in her reminiscence, *Cherished Memories*.

This is what I understand from the above instances:

The purpose of all religious disciplines, including traditional rituals, is to purify the mind, make it focused, and lead it towards one-pointedness. Elsewhere, Bhagavan has said that only the purified mind is strong enough to turn inwards to do self-enquiry. Through the above examples Bhagavan clearly indicates that 'association' with him purifies the mind, and therefore, all the other practices become redundant. I believe it is this 'association' with him which is the Satsang that Bhagavan has extolled in several verses of *Ulladu Narpadu Anubandham.* In one of the verses he says: 'If one gains association with sadhus, of what use are all religious observances?'

*   *   *

M: When the real, effortless, permanent, happy nature is realised it will be found to be not inconsistent with the ordinary activities of life. The samadhi reached after efforts looks like abstraction from the external activities. A person might be so abstracted or live freely among people without detriment to his Peace and Happiness because that is his true nature or the Self.

(TALK 597)

*   *   *

# Gems from Sri Ramana Gita

V. Krithivasan

Kaavyakantha started composing Sri Ramana Gita in 1916, exactly 100 years back. It is in the form of questions from various aspirants on a variety of subjects and answers from Bhagavan Ramana. This work is fashioned after Bhagavad Gita and contains 18 chapters. Though some questions were very intricate in nature, Kaavyakantha has excelled himself in capturing the essence of the questions and the typically brief answers of Bhagavan Ramana and presenting them in exquisite Sanskrit verses. The most popular verse, "Hridaya Kuhara Madhye" in the second chapter has not been taken up in this article, as it needs an elaborate treatment. This article is based on "Sri Ramana Gita" published by Sri Ramanashramam in 1997, which includes a commentary by Kapali Sastriar.

In the first chapter of Ramana Gita, Kaavyakantha fires a series of questions at Bhagavan. One of them is: 'by what sign can a jnani be recognized?'

ज्ञानिनं केन लिंगेन ज्ञातुं शक्ष्यन्ति कोविदाः।

*Jnaninam kena lingena jnatum shakshyanti kovida: ?*

Bhagavan's answer is typical; he says that the sign by which one can recognize or intuit it is by the presence of *Samathvabhavam* – equality of vision- towards all creatures.

सर्व भूत समत्वेन लिंगेन ज्ञानमूह्यताम् ।

*Sarvabhuta samatvena lingena jnanamoohyatam*.

It is interesting to note that Nayana's question was for recognition of a jnani. Bhagavan's answer is about jnanam. By this subtle difference Bhagavan probably wants to indicate that strictly speaking, there is no jnani or 'possessor of jnana'. There is only jnanam; no individual exists there to claim any ownership! This shows the mighty, impersonal state that Bhagavan was

in. (In other places Bhagavan uses the word jnani as the context may have demanded this conventional use.)

In chapter 3, there is this question from Daivarata (Gajanan), a close disciple of Nayana :

Question: किं कर्तव्यं मनुष्यस्य प्रधानमिह संसृतौ?

*Kim kartavyam manushyasya pradhanamiha samsruthau?*

What is the primary action that a person should undertake in this world?

Pat comes the answer from Bhagavan :

स्वस्य स्वरुपं विज्ञेयं प्रधानं महदिच्छता :

*Svasya svaroopam vijneyam pradhanam mahadicchata*.

If one desires to achieve the highest, then he should engage in knowing his *Svaroopam* (Self).

"Turn within" and know who 'you' are. What is the use in knowing the objective world without knowing who the subject is? Make self-knowledge as the centre-piece of all your activities, aspirations and ambitions. Nothing else can give you the fullest satisfaction. You will continue to feel incomplete even after achieving whatever the world holds out as the greatest achievement.

In Chapter 5, responding to questions on how a jnani sees and interacts with the world, Bhagavan gives these extra-ordinary answers :

हृदि सन्निहितो ज्ञानी लीनं हृदय तेजसं
ईक्षते मानसं तेजो दिवा भानाविव इंदवम्

*Hridi sannihitau jnani leenam hridaya tejasam;*
*Eekshate maanasam tejo divo bhanaviva Indavam.*

For a jnani who is established in the Effulgence of the Heart, the world appears dimly, as the moon would during the day!

दृग्दृश्य भेदधीरेषा मनसि प्रतितिष्ठति।
हृदये वर्तमानानाम् दृग्दृश्येनैकताम व्रजेत् ।।

*Drig-drishya bhedadheeresha manasipratithishtati;*
*hridaye vartamaanaanaam drig-drishyenaikataam vrajet*

The perception of the separation of 'seer' and 'seen' is caused by the mind ; for the jnani established in the Effulgence of the Heart, the seer becomes one with the sight! Bhagavan's answer indicates that the perceived world and its objects are not seen as separate entities by the jnani, whose mind has ceased to function. He sees the whole world in himself and himself in the world.

In chapter 9, Kaavyakantha starts a discussion about *Chid-jadagranthi* and how to **remove the obstacles** that prevent the light of Consciousness to flow back into the Heart via the *AtmaNadi,* from the other *Nadis* where it is tied up. Bhagavan's answer is :

अग्नि-तप्तमयो गोलं दृश्यते अग्निमयं यथा ।
स्वविचराग्नि सन्तप्तं तथेदं स्वमयं भवेत् ।।

*Agni-taptamayo golam drishyate agnimayam yatha;*
*svavichaaraagni santaptam tathedam svamayam bhavet*

Bhagavan says, all obstacles in the form of *vasanas* will get burnt in the fire of self-enquiry. Just as a ball of iron which is heated looks like fire, the mind fully engaged in self-enquiry, assumes the form of fire that is nothing but the Self! In other words, self-enquiry which turns the mind away from the world of objects, finally subsumes the mind itself in the Self. The light of Consciousness which has a natural tendency to flow though innumerable *Nadis* seeking fulfilment in the world outside, gets untied from them and flows back through the *AtmaNadi*, and finally rests in the Heart. This explanation of Bhagavan has been acknowledged as the greatest help to *sadhakas* following Raja Yoga, who believed that the final resting place of the light of Consciousness was Sahasrara(the brain); Bhagavan emphatically

states that the final resting place must be made the Heart, the Source of all Existence.

Chapter 11 is about the reconciliation between Jnana and *Siddhi*. Kaavyakantha wants to know if there exists a mutual contradiction between Knowledge and *Siddhi*. Bhagavan gives an elaborate answer. He says that *Tapas* is the very nature of the jnani and there is nothing that remains to be done by him. *Siddhis*, though not specifically sought by him, may result if that is destined to happen. The jnani, established effortlessly in the Self, does not consider Siddhis as great; he is not deluded by them. The effortless state of *Tapas* is called *Sahaja Stithi* and it is the birthplace of all powers.

अप्रयत्नेन तु तपः सहजा स्तिथिरुच्यते

*Aprayatnena tu tapa: sahajaa stithiruchyate.*

Kavyakantha is at his poetic best in his description of Bhagavan's extraordinary qualities in the last chapter of Ramana Gita. All the verses flow majestically with the most pleasing usage of epithets. He describes how qualities that generally do not go together get blended and harmonized in Bhagavan :

शक्तिमन्तम् अपि शांति संयुतं भक्तिमन्तम् अपि भेदवर्जितं ।
वीतरागं अपि लोकवत्सलं देवतांशमपि नम्रचेष्ठितम् ।।

*Shaktimantam api shanti samyutam;*
*bhaktimantam api bhedavarjitam*
*Veetaraagam api lokavatsalam;*
*devataamshamapi namracheshtitam*

Bhagavan is very powerful (*Shaktimantam*) but exceedingly peaceful ( *Shantisamyutam)*. In general, power and peace do not go together in this world. The so called "powerful" people of the world are generally paranoid and can't rest peacefully, as they unfailingly collect enemies. Not so in the case of Bhagavan, who is truly an *AjaataShatru*!

Bhagavan is a great Bhaktha. But an unusual one: he does not see any separation between himself and Easwara (*bhedavarjitam)*. He is totally detached from everything (*veeta-raagam*); but shows boundless compassion to every creature around him (*lokavatsalam*). He is truly Divine (*devataamsham)* but has matchless humility (namra-cheshtitam). The word '*api*' in Sanskrit which means even though / in spite of, comes alive in the tongue of this greatest of Sanskrit poets of modern times and dances in joyous celebration of the qualities of one of the greatest sages that the world has seen.

*          *          *

## Being Still

D.Samarender Reddy

Let the body do what it will
Through such actions
You will not find the Truth;
Let the mind think what it will
Through such thinking
You will not find the Truth.
When you understand this
Your mind will fall silent
And Truth will shine forth.

*          *          *

M.: Daily puja as prescribed in the Dharma sastras is always good. It is for the purification of the mind. Even if one feels oneself too advanced to need such puja, still it must be performed for the sake of others. Such action will be an example to one's children and other dependents. ( Talk 564)

*          *          *

# See Eye to Eye with the absolute "I"

Katravulapally Tejaswi

Ever wondered who we are? Is this world, where we live in, real? What is the seen and who is the actual seer? Of course, we must have, at one point of the time or the other. This article draws the ideas mainly from Sri Sankaracharya's "*Drik Drushya Viveka*" and also the teachings of Bhagavan ("Know Thyself").

Before we begin our investigation, we need to define and differentiate the real and unreal or truth and falsehoods. That which seems to be, if it is as is, it is real / truth. If it is not as it seems to be, it is false. For example, consider an apple fruit and an apple toy. Though the toy fruit looks like apple, it doesn't smell and taste like the fruit apple. Thus, we are able to say one is real fruit and the other is a toy (unreal). Now, let us see by an example, how the senses make us believe the unreal or apparent real as the real Real.

Sight: When we look at a tree, physics tells us that the sun rays after getting scattered from the tree falls on our retina as an image with the help of our cornea. Then, retina sends few electrical signals to our brain. Brain decodes the information with the help of a powerful instrument called mind which tells the brain that what it sees is a "TREE" of so and so dimension. By common sense, everyone knows that the image of the tree that forms on our eye is just as big as our eyeball (of course it can't be greater). Then what brain is receiving is actually the image of a big tree but shrunk to a size of an inch or so. Then how are we able to see/feel the tree to be so big?

Similarly with any other senses. For example, take touch. When a mosquito bites us at feet, the electrical impulses go to the brain from the feet. But the information is processed in the

brain. So, why are we not feeling the itch of the bite in the brain? We feel it at the exact place where mosquito bites, right?

The answer to all these apparent paradoxes lies in the concept of "Mind". Mind helps the brain to scale the things to "proper" dimensions. So, what we perceive from this world is nothing but a bunch of electrical signals received by the brain tinkered by the mind beforehand. So, if we hear our mother singing us lullaby, it is an electrical impulse. If we see a photo of Bhagavan, it is nothing but an electrical impulse. So, what we perceive is not what actually is (i.e. we perceive the song, but it is electrical signal in its mundane reality).

So, if we think deeper one should automatically get a question "if perception be just an electrical impulse, who is the perceiver and what is the perceived— in its Absolute Reality?"

Here we must define Absolute Reality: it is that which is Real always, everywhere; it is not something that comes and goes. It must also be independently Real. It must not depend on something else for its Reality.

With this done, let us approach the problem from a different angle. It is based on the principle that the "seer" is of a higher Reality than the "seen". If world is the seen, sense organs are the seers. If sense organs are the seen, mind is the seer. But very often, we see that our mind depends on how we want it to be. That is to say, there is another entity in humans that oversees the mind and controls it. We call this "EGO" or the sense of "I am". Can we say, this is the absolute reality? I say that we cannot. The reason is, this sense "I am" is not constant. It feels different at different states that one passes through, namely, waking, dreaming and deep sleep. It seems to be in a constant flux, judging by its responses to various stimuli. That which is not constant, cannot be absolute reality as we already pointed out and hence ego sense is also not the absolute perceiver/perceived.

So, where is the Absolute Reality finally? It must be somewhere still deeper than this ego, right?

If one observes, we have gone from outward to inward in the search of Absolute Reality. We established that neither the perceived world, nor the sense organs, nor the mind, nor the ego form the Absolute Reality. After eliminating the options as mentioned above, we are left with an entity that which is deeper than the ego. It should form the substratum of everything and everyone. This final supporter of every ego sense in all of us is what we call Absolute Reality or the "I AM" in all of us.

One who realizes this, sees the world not through his senses nor through his mind, nor through his ego, but only as the very self – "I AM" of everything or everyone. All the world visible and invisible is filled with just "I AM" or the only SELF. This leads him to experience and tap into the state of existence what we call as "Advaita" or "Non-Dual" – there is no 'other' in his perception; what all he perceives or experiences is "HIM-self" alone. This is the import of "I am that I AM" or "Aham Brahmasmi". As there is no duality in this state, *one sees eye to eye with the absolute "I"* and thus lives in eternal BLISS.

(The author is an IITan, and is currently a PhD Scholar at DCU, Ireland )

* * *

D: Is the enquiry into the Self the same as Faith in the Omnipotent ?

M.: The enquiry into the Self is inclusive of all, faith, devotion, jnana, yoga and all.

D.: Is an intellectual understanding of the Truth necessary?

M.: Yes. Otherwise why does not the person realise God or the Self at once, i.e., as soon as he is told that God is all or the Self is all? That shows some wavering on his part. He must argue with himself and gradually convince himself of the Truth before his faith becomes firm. (Talk 596)

## Adi Sankara and Bhikshu Sastry

There is a temple town, a few kilo meters from Kumbakonam in Tamilnadu, called Thiru-Vidai-Marudur and the Lord here is called Mahalinga Swami. This Siva temple is at least 2000 years old. It has an interesting story to tell, connected with Adi Sankara. We all know that Adi Sankara travelled the length and breadth of the country by foot, three times. While he was able to convince by the sheer force of logic and his spiritual power the rest of the land about the validity of Advaita, the Brahmins of Thiru-Vidai-marudur gave his philosophy a cold shoulder! They were unconvinced. On coming to know about this, Sankara decided to visit this temple town. The Brahmins there told him that they will accept the validity of Advaita only if the Lord in the Temple, Mahalinga Swamy, gives an indication that He has accepted it! They told the Acharya to not use his logical and intellectual powers in convincing them! Sankara accepted this. He walked into the temple and sang a few verses in praise of Mahalinga Murthy.

This is when the miracle happened. A hand rose above the Lingam and a Divine voice proclaimed, "Satyam Advaitam! Satyam Advaitam! Satyam Advaitam! (Advaita is indeed True)". The entire assemblage of those dull but arrogant Brahmins witnessed the thrice uttered proclamation and the Divine hand held above in the posture of promise! The Acharya thus succeeded in converting them to Advaita outlook.

**Tamil Ribhu Gita**

There is an interesting follow-up to this story. What is more delightful is its connection with Bhagavan !

As though to make amends for the initial attitude of the Brahmins of Thiru-vidai-marudur to Advaita, an Advaitin par excellence was born in their clan, several centuries later. He was called Bhikshu Sastry. He translated Ribhu Gita into

excellent Tamil verses, in 44 chapters. His work is so outstanding that Bhagavan used to rate the translation higher than the original. Bhagavan recommended the chanting of this Tamil book to ardent *sadhakas*. He used to say that the 26th chapter, while being recited, has the power to take one to Samadhi. Chanting of the Tamil Ribhu Gita was a regular feature in the Ashram in the early 30s. Ashram re-printed this book in 1996.

Bhikshu Sastry was such an intense Advaitin that he talked only about *Nirguna Brahman* (Brahman without attributes) in his translation. Gods like Siva, Vishnu etc., were for him part of *Mithya* (falsehood) and so he never referred to them. Easwara, the *Saguna Brahman* had other plans for him! To drive home the point that Easwara's Grace alone can bestow the fragrance of Advaita on a soul ( *Easwara Anugrahadeva Pumsam Advaita Vasana* says Viveka Chudamani) the Lord played this *Leela* : Bhikshu Sastry, though very young, lost his eyesight completely ! He thought about this calamity deeply and came to the conclusion that he was sending out a wrong message to the people by omitting to mention *Saguna Brahman* or Easwara. So to make amends, at the end of each chapter he added a verse in praise of that manifestation closest to *Nirguna Brahman*, namely the deity depicting Akasa or space -the Lord in Chidambaram . One will find the summary of each chapter in a crisp verse added at the end of the chapter, which is also in praise of Lord Nataraja. The story goes that Bhikshu Sastry got back his eyesight after this!

* * *

D.: Is a Jnani different from a yogi? What is the difference?

M.: Srimad Bhagavad Gita says that a Jnani is the true yogi and also a true bhakta. Yoga is only a sadhana and jnana is the siddhi. (Talk 580)

## The Right Person

It was 1956. TP Ramachandra Iyer was travelling from Tiruvannamalai to Vellore by train. BV Narasimha Swami was also in the same first class compartment. The two were childhood friends who had not seen each other for a long time. Now this chance meeting gave them a chance to catch up with each other.

BV Narasimha Swami had been with Bhagavan for a long time. He was the author of the first English biography of Bhagavan. However, he left Bhagavan's ashram after a while and went to Shirdi. He became an ardent devotee of Shirdi Sai Baba and was instrumental in spreading Shirdi Sai Baba's fame all over the country. Bhagavan's devotees could not understand this apparent change of heart on the part of BV Narasimha Swami. Now TP Ramachandra Iyer had an opportunity to unravel the mystery.

TP Ramachandra Iyer came straight to the point. He asked bluntly, "You were fortunate enough to learn directly from Bhagavan. You were privileged to know Bhagavan so well. What made you leave Bhagavan and go over to Shirdi Baba?"

BV Narasimha Swami replied, "So many people have asked me this. I never answer this question. It is something very personal that I do not want to share with anybody." But Ramachandra Iyer could not be put off. He said, "I am not just anybody. We have known each other from childhood. You know you can trust me. Tell me what happened." BV Narasimha Swami was persuaded to break his long silence and to reveal the secret he had maintained for many years.

He told his friend, "It was Bhagavan himself who told me to go to Shirdi. One day, when I was alone with him, I told Bhagavan about my deep love for *namasankirtan*. Immediately

Bhagavan said, ‘Go to Shirdi. Sai Baba is your true guru. You must write his biography and spread his fame all over India. Devote all your time and energy for this noble cause. Do not go around singing and dancing. Go to Shirdi immediately and commence your life’s work.’

I valued Bhagavan’s command, but I was reluctant to go to Shirdi. Sai Baba had left this world in 1918 itself. I felt skeptical about gaining anything by accepting him as my guru. I wandered around, looking for a guru. My search was in vain. Every journey, every attempt ended in disappointment.

One day, as I was just standing on the road, unable to decide where to go, a stranger came up and told me, ‘Shirdi is very close by. Go to Sai Baba’s Samadhi and offer your prayers.’ When I stood before Baba’s Samadhi, I felt a great peace. I heard Bhagavan’s voice in my head, telling me about my life’s purpose. I was convinced I had come to the right place. And I knew, in that instant, that it was Bhagavan’s blessings that had led me my guru. I am eternally grateful to Bhagavan, more than I can ever express in words.” Saying this, BV Narasimha Swami was overwhelmed with emotion and tears of gratitude flowed from his eyes.

Once when devotees were in the old hall with Bhagavan, the matter of BV Narasimha Swami leaving the Ramanasram and going to Shirdi was mentioned. Bhagavan said, “That is where he belonged. He went to the right place.”

(From Ramana Thiruvilayadal Thirattu, Ramanashram Publication)

* * *

## Vedantic thoughts in Sufism

He who has arrived at the reality, the *Wacil*, is allowed to say, “I am the True Divine” or “Glory to me, how great is my exaltation!” Such a *Wacil* has not arrived at such a stage without

having seen that his attributes are those of Allah and that his inmost being is the inmost being of Allah, without any transformation of attributes, without any entry into Allah and without any exit out of Him. He sees that he is not extinguished in Allah any more than he persists with Allah. He sees that his soul does not exist at all; he sees that there is neither soul nor existence save Allah.

*(Ibn Arabi, a great Sufi mystic of Spain in 12th century.)*

* * *

---

**An appeal to Sri Ramana Jyothi subscribers: In order to serve you better, we would like to have your email id. Please respond by mailing to:**

**ramanakendram.hyd@gmail.com**

---

**Life Subscription (15 years): Rs.500/- Annual Subscription: Rs.50/-** (Cash/M.O./ D.D./Cheque only), favouring **Sri Ramana Kendram - General Fund, Hyderabad.** Add Rs.15/- for outstation cheques. Outside India **U.S.$125. (Life) U.S. $ 10 (Annual).**

Donations in favour of Sri Ramana Kendram, Hyderabad are exempt (50%) from Income Tax under Section 80G.

Address of Sri Ramanasramam: Tiruvannamalai, Tamilnadu-606 603.
Ph.04175-237200, Office No.: 04175-236624
email: ashram@sriramanamaharshi.org
For Accommodation: email: stay@gururamana.org
Mobile: 09244937292, website: www.sriramanamaharshi.org

Printed and Published by **Sri P. Keshava Reddy** on behalf of **Sri Ramana Kendram** and printed at Reddy Printers, 1-9-809, Adikmet, Hyderabad - 500 044 and published from **Sri Ramana Kendram** at 2-2-1109/A, Batakammakunta, Hyderabad - 500 013, Editor (Telugu) : **Sri S.V. Rajeswar** and Editor (English) **Sri V. Krithivasan**

శ్రీ రమణ జ్యోతి
ఆగష్టు 2016
ఈ సంచికలో ...

Sri Ramana Jyothi
August 2016
IN THIS ISSUE ...

| | | | |
|---|---|---|---|
| 1. | సంపాదకీయం | | 1 |
| 2. | కె.యస్.గారి 33వ ప్రవచనం-2 | తాడిమేటి సత్యనారాయణ | 3 |
| 3. | శ్రీ శంకరాచార్య | పింగళి సూర్యసుందరం | 9 |
| 4. | ఆత్మసాక్షాత్కార సూత్రాలు | పింగళి సూర్యసుందరం | 14 |
| 5. | శ్రీ రమణ & భక్త ప్రహ్లాదుడు | తాడిమేటి సత్యనారాయణ | 17 |
| 6. | కావ్యకంఠ వాసిష్ఠ గణపతి ముని | కాట్రావులపల్లి సుబ్బలక్ష్మి | 22 |
| 7. | శ్రీ భగవాన్ పాద సన్నిధిలో | జి. శ్రీహరిరావు | 25 |
| 8. | రమణ సత్సంగాలు | పామరాజు వెంకట లావణ్య రావు | 27 |
| 9. | రమణకేంద్రం వార్తలు | | 29 |
| 10. | బాలలకోసం | | 30 |
| 11. | The importance of Satsang | Dr. K. Subrahmanian | 32 |
| 12. | The purpose of Rituals | Vimal Balasubrahmanyan | 36 |
| 13. | Gems from Sri Ramana Gita | V. Krithivasan | 37 |
| 14. | Being Still | D. Samarender Reddy | 41 |
| 16. | See Eye to Eye ... | Katravulapally Tejaswai | 42 |
| 17. | Adi Sankara and Bhikshu Sastry | | 45 |
| 18. | The Right Person | | 47 |

శ్రీ రమణజ్యోతి వ్యవస్థాపకులు : కీ॥శే॥ డా॥ కె. సుబ్రహ్మణియన్
(వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీరమణకేంద్రం)

**Editorial Board:** Telugu: **S.V. Rajeswar** (Editor), **P.V. Lavanya Rao, K. Subbalakshmi**
English: **V. Krithivasan** (Editor), **N.S. Ramamohan, Sneha Choudhury**

# శ్రీ రమణ జ్యోతి
సెప్టెంబర్ 2016
ఈ సంచికలో ...

# Sri Ramana Jyothi
September 2016
IN THIS ISSUE ...


| | | | |
|---|---|---|---|
| 1. | సంపాదకీయం | | 3 |
| 2. | కె.యస్. గారి 34వ ప్రవచనం | తాడిమేటి సత్యనారాయణ | 5 |
| 3. | శ్రీ శంకరాచార్య | పింగళి సూర్యసుందరం | 13 |
| 4. | ఆత్మసాక్షాత్కార సూత్రాలు | పింగళి సూర్యసుందరం | 16 |
| 5. | శ్రీ రమణ & భక్త ప్రహ్లాదుడు | తాడిమేటి సత్యనారాయణ | 20 |
| 6. | కావ్యకంఠ వాసిష్ఠ గణపతి ముని | కాట్రావులపల్లి సుబ్బలక్ష్మి | 24 |
| 7. | శ్రీ భగవాన్ పాద సన్నిధిలో | జి. శ్రీహరిరావు | 28 |
| 8. | బాలలకోసం | పామరాజు వెంకట లావణ్య రావు | 30 |
| 9. | తమిళ అక్షరమణమాల | డి.వి.ఎస్. శాస్త్రి | 31 |
| 10. | Bhagavan Sri Ramana.... | Dr. S. Radhakrishnan | 34 |
| 11. | On this Golden Jubilee day | Ethel G. Merston | 37 |
| 12. | Desirelessness alone leads.... | Dr. K. Subrahmanian | 38 |
| 13. | The Question "Who am I?" | Donepudi Venkaiah | 41 |
| 14. | Effort and Grace | V. Krithivasan | 43 |
| 15. | Pitfalls in Seeking 'Precedents'.. | Balasubrahmanyan | 47 |
| 16. | An 'I' for an 'I-I' | Ms. Suchitra | 49 |
| 17. | Bhagavan's Logic | | 49 |



శ్రీ రమణజ్యోతి వ్యవస్థాపకులు : కీ॥శే॥ డా॥ కె. సుబ్రహ్మణియన్
(వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీరమణకేంద్రం)

**Editorial Board:** Telugu: **S.V. Rajeswar** (Editor), **P.V. Lavanya Rao, K. Subbalakshmi**
English: **V. Krithivasan** (Editor), **N.S. Ramamohan, Sneha Choudhury**

# సంపాదకీయం

ధర్మరాజు అంపశయ్య మీద వున్న భీష్ముడిని శాంతి పర్వంలో ఇలా అడుగుతాడు.

ఉత్తమ మెయ్యది? నావుడు। నత్తటినీ నందనుఁడు సమాదర సమ్య
క్చిత్తుఁడగుచు నక్కురు భూ। పోత్తమునకు నిటులనియె నుర్వీనాథా।

ఏది సర్వోత్తమ ధర్మం? అనే ధర్మజుడి ప్రశ్న విన్న వెంటనే ఆ గంగా తనయుడైన భీష్ముడు మంచి ఆదరంతో తన మనస్సును తేట పరచుకొని ఆ కురుశ్రేష్ఠుడితో ఇట్లా అన్నాడు.

విను మనేక విధంబుల విస్తరిల్లు ।
ధర్మములయం దొకండును దలప నిష్ప
లంబులే: ధాత్మ మోక్షావలంబి యైన ।
ధర్మ ముత్తమ మండ్రు తత్వజ్ఞు లధిప

రాజా! వినుము. ధర్మం అనేక విధాలుగా విస్తరిల్లి ఉన్నది. దానిలో ఎంతగా వైవిధ్యమున్నా, మరెంతగా విస్తృతి ఉన్నా, మొత్తం మీద సర్వమూ ఆచరణ యోగ్యమే. దానిలో ఒక్కటి కూడా ఫలితం సాధించ లేనిది లేదు. కాని, ధర్మతత్వం తెలిసిన వారు మాత్రం తమకు ముక్తిని ప్రసాదించ గలదే శ్రేష్ఠ ధర్మమని పలుకుతారు.

ప్రియములు నప్రియములను హృ
దయమునఁ బొరయమియ మోక్షదంబగు ధర్మం
బయమహితా తద్బోధ వి
షయ మగు నితిహాసముం బ్రసన్నా కృతిగన్

ఓ రాజా! ఇష్టాయిష్టాలను హృదయంలో కలుగకుండా చూడగల గటమే మోక్ష ప్రదమయిన ధర్మం. శుభకరమైన కార్యాల యెడ ప్రీతి గల ఓ ధర్మనందనా! ప్రియాప్రియాలు మనస్సులో కలుగకుండా జీవించటం సాధించాలి. ఇష్టాలు కోరికలను కలుగజేస్తాయి.

అయిష్టాలు ద్వేషాన్ని కలిగిస్తాయి. కనుక ఇష్టకామ్యాలు లేకుండా కర్మ చేయటం అవసరం.

ఇందులో విశేషమేమిటంటే, ఇది చెప్పటానికి సులభంగా వున్నా, సామాన్య జనం ఆచరణలో పెట్టటానికి కష్టం. శుభాశుభాలు, ప్రియాప్రియాలు, సుఖదుఃఖాలు వంటి ద్వంద్వాలు సృష్టిలో జీవరాశులన్నిటి వలే మానవునకు కూడా సంక్రమిస్తాయి. అయితే జ్ఞాన బలం గల విశిష్ట మానవుడు మాత్రం ఈ ద్వంద్వాలకు అతీతంగా తన మనస్సును నిలుపగలుగుతాడు.

దీనికి భగవాన్ శ్రీరమణ మహర్షి, తనదైన సులభశైలిలో, సామాన్య భక్తులకు తేలికగా అర్థమయ్యేలా ఇలా బోధిస్తారు.

ఈశ్వరార్పితం నేచ్ఛయా కృతమ్
చిత్తశోధకమ్ ముక్తి సాధకం

భగవదర్పితమగు నిష్కామ్యకర్మము అనగా ప్రతిఫలమును గోరక ఈశ్వరార్పణము చేసి లోకసంగ్రహ నిమిత్తమే చేయబడిన కర్మము చిత్తశుద్ధికరమై ముక్తి సాధకమగును. ఎందుకన, మనస్సు ఫలము వెంట జనుట చేత కల్మషయుక్తమగును. అట్లు చనకుండిన నైర్మల్యము వహించును. అందువలన నిష్కామ్య కర్మము ముక్తి సాధకమగును. మనము నైర్మల్యము వహించుటకు ఫలాపేక్షా రాహిత్య మొక్కటియే గాక, వేఱు ఫలమును లేని సత్కర్మల బలము గూడ కారణమగును.

భగవాన్ శ్రీరమణ మహర్షి నిజమైన పరిత్యాగి. మోక్షసాధనకు బోధనలు, ప్రవచనములు అనవసరమని తెలిసినా, సామాన్య భక్తులను తరింప చేయటానికి తన మౌనమును వీడి, అరుణాచలము దిగివచ్చి ఆత్మజ్ఞానము సాధించు మార్గము తన జీవనశైలితో ప్రస్ఫుటము చేశారు. ఆయన చూపిన మార్గంలో జీవించటమే మనల్ని జన్మరాహిత్యానికి చేరువ చేస్తుంది.

# చంచలమైన మనస్సు

ఆంగ్ల మూలం: డా॥ కే.యస్. గారి 34వ ప్రవచనము

తెలుగు అనువాదం: తాడిమేటి సత్యనారాయణ

ఊరూరు తిరుగక యుల్లము నినుగని
యణగ నీద్యుతి జూపుమరుణాచలా ॥

అరుణాచలా! నా మనస్సు ఈ ప్రపంచవ్యవహారాల్లో పడి తిరుగుతోంది. మనస్సుకి స్థిమితం లేదు. అది నిశ్చలంగా ఉండాలంటే దానికి ఒకే మార్గముంది. దాని సౌందర్యాన్ని దానికి చూపితే చాలు. నీ సౌందర్యాన్ని చూస్తే చాలు నా మనస్సు బంధింపబడి నిశ్చలమవుతుంది.

మనం ఒక అందమైన వస్తువునో, దృశ్యాన్నో చూస్తే చాలు, అక్కడి నుండి కళ్లు మరొకవైపు మరల్చలేము. ఆ అందమైన దృశ్యాన్నో, వస్తువునో చూస్తూ నిలబడిపోతాము. సౌందర్యం అనే చెరలో బంధింపబడతాము. దానికి వశమైపోతాము. భగవాన్ ప్రార్థిస్తాడు. ''నా మనస్సంతా అంతటా తిరుగుతోంది. దేనికొరకో ప్రాకులాడుతూ నా మనస్సు అటు నిటు పరుగెడుతోంది. దాన్ని నియంత్రించలేకపోతున్నాను. నీ సౌందర్యాన్ని చూపించు. దానికి వశమై నా మనస్సు అటునిటు తిరుగక నిశ్చలంగా ఉంటుంది. లోకంలో కనిపించే వింత వింత దృశ్యాలపై నా మనస్సు పోదు'' అని అరుణాచలుని వేడుకొంటారు.

చంచలమయిన మనస్సు మానవ లక్షణం. ఉదయాన్నే పూజలో కూర్చొంటాము. జపం చేస్తాము. కాని ఆ సమయంలో మనస్సు సహకరించదు. ఎక్కడికో పోతూంటుంది. తొందరగా పూజ జపాదులు ముగించుకొని మరో పని చేసుకోవాలనుకుంటాము. ఇట్లాగే

దినమంతా గడచిపోతుంది. మనస్సు ఒకదానిపై స్థిరంగా ఉండదు. ఎక్కడ ఆకర్షణలుంటాయో అక్కడికి మనస్సు పరుగెడుతుంది. ఆకర్షణలకు కారణం వర్తమానంలో జరిగే వాటిపై విసుగు! కొత్త ఒక వింత, పాత ఒక రోత. ఇదే మనస్సు పరిపరి విధాలుగా పోవడానికి కారణం. అట్లాగే ఒక గురువు విషయంలో కూడా. ఒకే గురువుని అంటిపెట్టుకొని ఉండటము ఎంతో కష్టమనిపిస్తుంది. కాని ఉండలేము. బహుజాగ్రత్తగా ఉండాలి. కొందరు మనతో శ్రీ వేంకటేశ్వర స్వామిని గురించి, వారి మహిమల గురించి ఏకధాటిగా చెప్తూంటారు. లేదా గురువాయూర్ శ్రీకృష్ణుని గురించి, ఆ దేవాలయం గురించి చెబుతారు. లేదా ఫలానా ప్రదేశంలోని వినాయకుని గురించి, అది చాలా శక్తివంతమయిందని, కోరినవన్నీ ఘడియల్లో నెరవేరుతాయని అంటారు. అంతే మనస్సు వెంటనే అక్కడికి వెళ్లాలనుకుంటుంది. ఆ ప్రదేశానికి వెంటనే పరుగిడుతాము. కారణం? ఒకే గురువుపై, ఒకే దైవంపై భక్తిశ్రద్ధలు లోపించడం వలనే. మనకేదో కావాలి. ఏవో కోరికలు తీరాలి. భక్తి శ్రద్ధలున్నట్లయితే, ఒకటి మంచిదని, మరొకటి కాదనే భావం ఉండదు. ఒక గురువునే ఆశ్రయించి, ఆయననే అనుసరించాలి. దేనినీ వెతుక్కుంటూ ఊళ్లు తిరుగక్కరలేదు. అట్లాగ చేయటం నిరుపయోగం.

కనుకనే ''ఊరూరు తిరుగక'' అని ప్రార్థించారు శ్రీ భగవాన్. మనశ్శాంతికై జీవితమంతా తిరుగుతూంటాము. మన చుట్టూ, మన కళ్లముందే ప్రకృతి సౌందర్యముంది. కాని దానిని చూడక, సౌందర్యాని కొరకు వెతుకుతూ తిరుగుతూంటాము. కారణం మనం సావధాన మతులై ఉండకపోవటం చేతనే. ఒకసారి సావధానమతులై మన చుట్టూ అవలోకిస్తే అంతా సౌందర్యంగానే కనబడుతుంది. ఒకటి అందమయి నది, మరొకటి కాదనే భేదాభిప్రాయాలు ఒక్క మనిషికే వుంటాయి.

అసలు అటువంటి ద్వంద్వాలకు తావులేదు. కేవలం మన వ్యక్తిగత అనుభవాలే ద్వంద్వాలను పుట్టిస్తాయి. వాస్తవమేమంటే ప్రతి వస్తువుకి ఈ ప్రపంచంలో ఒకచోటు ఉంది. దాని నుండి ఏదో ఆశించడం వలనే మనకు నిరుత్సాహం కలుగుతుంది.

తరతరాలుగా మనం ప్రకృతితో సామరస్యంగా జీవిస్తున్నాము. సూర్యుని చూస్తే నమస్కరిస్తాము. నేల మీద కాగితాన్ని త్రొక్కితే, వంగి కాగాతాన్ని తాకి కళ్లకు అద్దుకొంటాము. అట్లాగే మరో వ్యక్తి కాలు త్రొక్కితే అదే చేస్తాము. పుస్తకం, కాగితం సరస్వతీ దేవితో సమానం అని ప్రగాఢమైన మన నమ్మకం. ఒక విశ్వాసం. సంక్రాంతి పండుగ నాడు సూర్యుని ఆరాధిస్తాము, మరుసటి రోజు పాడి పశువులను పూజిస్తాము, మూడవరోజు మనము ఉపయోగించే సమస్త పరికరాలను పూజిస్తాము. సంధ్యావందనం చేసేవారు నీటిని పవిత్రంగా చూస్తారు. ఎంతో ప్రాధాన్యమిస్తారు. ఏ జలం నీ భూమిని పవిత్రం చేస్తోందో అదే వారిని పవిత్రం చేయాలని ప్రార్థిస్తారు. ఇవన్నీ ఆధునిక కాలంలో మాయమయిపోతున్నాయి. అన్నం పరబ్రహ్మ స్వరూపం అని మన నమ్మకం. ఎవరు అన్నం పెట్టినా దానిని విమర్శించక భక్తితో స్వీకరిస్తాము. వంట అవగానే భోజన పదార్థాలను భగవంతునికి నైవేద్యం చేస్తాము. పదార్థాలన్నీ కలిపి ఒక ముద్ద బయట పెడతాం. ఇతర జంతువులు, పక్షులు, క్రిమికీటకాదులు తింటాయని మన ఆచారం. దానికి కారణం లేకపోలేదు. ప్రతీ ప్రాణికి ఈ లోకంలో ఒక ప్రత్యేక స్థానముంది. ఆ భావన మనలో నాటుకు పోయింది. భూమి మన మాత అని పూజిస్తాము. పాశ్చాత్యులు ప్రకృతిని జయించాలని అంటే, మనం ప్రకృతిని గౌరవించి, రక్షించి దానితో సామరస్యంగా జీవించాలంటాము. ఈ భూమికి కేంద్రబిందువు మనిషే కదా! అతడే ఈ వాతావరణాన్ని కలుషితం చేస్తున్నాడు, అరణ్యాలను

నాశనం చేస్తున్నాడు, నదులను అపవిత్రం చేస్తున్నాడు. పారిశ్రామీ కరణ వాతావరణాన్ని మనం అనుభవిస్తున్నది తెలిసినదే. కాని దాని పర్యవసానమేమిటో మనం తెలుసుకొన్నాము. ఇప్పుడు ప్రకృతే మనలను శిక్షిస్తోంది. ప్రకృతిని మనం జయించలేము. బదులుగా దానితో సామరస్యంగా జీవించాలి. ఈ మధ్య రియో డి జెనీరోలో జరిగిన శిఖరాగ్ర సమావేశంలో ఈ ధరిత్రిని ఎలాగ రక్షించుకోవాలనే అంశంపై చర్చించారు. పర్యావరణ రక్షణ, మానవునికి, ప్రకృతి సంపదకి మధ్య ఒక సమతుల్యం ఉండాలనే విషయాలపై చర్చ జరిగింది.

భగవాన్ పర్యావరణాన్ని గురించి మాట్లాడేవారు కాదు. మనం మన సహజ వనరులను ఎంతో వృధా చేస్తున్నాము. నీటిని క్రమమైన రీతిలో వినియోగించాలని మన పిల్లలకు చెబుతున్నామా? ఒక వైపు నీటిని వృధా చేస్తూ, మరొకవైపు నీటి ఎద్దడి గురించి గోలచేస్తున్నాము. శ్రీ భగవాన్ నీటిని ఎంతో జాగ్రత్తగా ఉపయోగించేవారు. సహజ సంపద అయిన నీటిపై ఎంతో భక్తి, గౌరవాలు చూపించాలి. అట్లాగే చెట్లు, చేమలు, వృక్షాలలో ప్రాణం ఉందంటారు శ్రీ భగవాన్. వాటిని కోయ కుండా, కొట్టేయకుండా అహింసను పాటించాలి. ప్రతీ వస్తువుపైనా, ప్రతి మొక్కపైనా, చెట్టుపైనా అందులో ఉన్న సౌందర్యాన్ని చూడ గలగాలి.

కనుక ''ఊరూరు తిరుగక'' అన్నారు శ్రీ భగవాన్. చంచలమైన మనస్సుతో పై నుదహరించిన వాటినన్నిటినీ చేస్తుంటాము. ప్రతి మనిషికి మనోవ్యగ్రత, దేని మీద ధ్యాస లేకపోవటం ఒక అలవాటయి పోయింది. శ్రీ భగవాన్ ప్రార్థిస్తారు ఈ విధంగా ''ఓ అరుణాచలా! ఈ ప్రపంచంలో ఎన్నో ఆకర్షణలున్నాయి. నా మనస్సును నిలువరించలేక పోతున్నాను'' అని. భగవంతుడు సృష్టించి పోషిస్తున్న ఈ ప్రపంచంలో ఒక నియమం రీతి కనబడుతుంది. అందు ఒక క్రమం, విధానం మన

ఇష్ట ప్రకారముండదు. ఆ రీతి, క్రమములు, ఈ రీతి మన కుటుంబం లో, మన చుట్టు ప్రక్కలలో, మనలో కనబడదు. అది కనబడక పోవడంతో నిరుత్సాహపడి బయట వెదకుతూ తిరుగుతూంటాము. కనుకనే శ్రీ భగవాన్ 'వెదికేవాణ్ణి వెదుకు' (Seek the Seeker) అంటారు. మనం ఎవరో తెలుసుకోమంటారు. మనస్సు చంచలమై అనేక మానసిక మార్పులకు లోనవుతుంది. ఒక క్షణం శాంతి, మరుక్షణం అశాంతి, ఒకసారి జాలి, మరొకసారి ద్వేషం యిట్లాగ మనస్సు ఊగిస లాడుతుంది. ఈ మార్పులు చెందే "నెనెవరు?" మార్పు నా సహజ లక్షణమయితే ఇట్లాంటి ప్రశ్న ఉదయించదు. మనమెవరో తెలియ నందువలన మనస్సు ఊగిసలాడుతుంది. భగవాన్ అరుణాచలుని ప్రార్థించినది ఇదే. "అరుణాచలా! ఈ మనస్సుకి స్థిమితం లేక అటు నిటు తిరుగుతూంటుంది. అది నిలకడగా ఉండాలంటే ప్రకాశవంత మైన నీ సౌందర్యాన్ని చూపించు" అని ప్రార్థిస్తారు. మనస్సు నిలకడగా ఉండాలంటే మన సామర్థ్యం వల్ల కాదు. కేవలం భగవంతుని అనుగ్రహం చేతనే వీలవుతుంది. "అరుణాచలా! నీవే తల్లివి, తండ్రివి. నన్ను ఈ లోకంలో పుట్టించావు. ఈ సంసార సాగరంలో మునిగి పోకుండా కాపాడి నీ పాదాల చెంత పడవేశావు. నేను ఎట్లు నా కృతజ్ఞతను నీకు తెల్పుకోగలను? కృతజ్ఞత తెలుపుకోడానికి కూడా నీ కృప కావాలనే! నీ కృప వలనే కదా నేను ఈ సంసారం నుండి రక్షింప బడ్డాను. నా మనస్సును నీ పాదాల క్రింద త్రొక్కి దానిని నాశము చేసితివి గదా! నీ ఈ కార్యాన్ని ఎట్లాగ వర్ణించగలను అరుణాచలా! నేను నిన్ను శరణొందలేదు. కాని నీ అనంతమైన కరుణతో, అనుగ్రహంతో నన్ను లాగి నీ పాదాల చెంత చేర్చావు. మళ్లీ మనస్సు లేకుండా చేశావు. నేను నిను కోరకుండానే నను నీ దరి చేర్చావే! అంతా నీ కృపయే కదా!" అని ప్రార్థించారు.

ఎందరో అరుణాచలుని స్మరిస్తారు. వారి దరిచేరతారు. వారిని దర్శిస్తారు. అరుణగిరి ఒక అయస్కాంతం. ఆ అయస్కాంతం ఎందరినో తన వైపు ఆకర్షిస్తుంది. ఒకమారు అరుణాచలం వెళ్లిన వారు మరల మరల వెళ్లి దర్శిస్తారు. మానసికంగా, భౌతికంగా అరుణాచలుని చెంతనే ఉంటారు. ఆయనలో ఐక్యమయ్యే వరకు ఈ అయస్కాంతం ఆకర్షిస్తూనే ఉంటుంది. ఆయన పేరు తలవగనే ఎందరో వారి వ్యక్తిత్వాన్ని పోగొట్టుకొని, అహంకారరహితులై పోతారు. అప్పుడు ఆ స్థితిలో వారి శక్తి అపారము. ఆస్తులు, అంతస్తులు, అధికారాలు వస్తాయి, పోతాయి. మర్యాదలు, గౌరవాలు వస్తాయి పోతాయి. కాని అహంకార రహితునికి ఆ శక్తి, అధికారం నిరంతరం అతనిలో ద్యోతక మవుతుంది.

బుద్ధుని ఈనాటికీ స్మరిస్తాం. అతడు ఒక మహారాజు అని భావించడం లేదు. కాని ఆయన శక్తి ఎందరినో ప్రభావితం చేస్తోంది. కారణం ఆయన రాజు అని కాని, వారి సంపదలు గాని కాదు. వారి త్యాగం. అహంకారాన్ని త్యాగం చేసిన వారు శ్రీ బుద్ధ భగవానుడు. అహంకారముంటే శక్తి కూడా పరిమితమైనదే. అహంకారాన్ని త్యాగం చేసిన వారికి అపారమైన భగవచ్ఛక్తి వుంటుంది. అది అనంతము. కనుకనే అట్టి వారిని భగవంతుడన్నారు. అట్లాగే ఏసుక్రీస్తు సాధారణ కుటుంబంలో జన్మించినా, వినయాన్నే ప్రచారం చేశారు. బోధన లెన్నో చేశారు. అయితేనేమి వారిని శిలువపై నిలబెట్టారు. ఈ నాటికీ వారి ప్రభావం ప్రజలపై ఇంతా అంతా కాదు. భగవంతుని ఆజ్ఞ ప్రకారం సేవ చేయడానికే వచ్చానన్నారు వారు. ఆయన అహంకార రహితుడు. భగవంతుని కుమారుడయినాడు. ఈ నాటికీ భక్తులు వారిని మరువ లేదు. అట్లాగే శ్రీరామకృష్ణ పరమహంస గారు. ఎంతో మహిమాన్విత మైనది వారి చరిత్ర. భగవాన్ రమణ పదహారేండ్ల ప్రాయంలో అరుణా

చలం వచ్చారు. ఒక కౌపీనం తప్ప ఒక్క నూలుపోగు కూడా ఆయన శరీరం మీద లేదు. ఉన్నచోటనే కదలకుండా 54 సంవత్సరాలు అరుణచాలాన్ని అంటిపెట్టుకొని ఉండి పోయారు. వారేమీ చెప్పలేదు. వ్రాయలేదు. వారు చెప్పిన వాక్కులనే ఇతరులు వ్రాశారు. భక్తుల కోరికపైనే వారు రచించారు. ప్రపంచం నలుమూలలనుండీ భక్తులను ఆకర్షించారు. సంపూర్ణ నిరహంకార స్థితిలో ఉండిపోయారు. వారి శక్తి అపారము, వర్ణనాతీతము. ఋషులు, యోగుల చరిత్రలు చాటించేవి ఇదే. మనకందించే సందేశాలు ఇవే.

కనుక మనస్సు ఏదో చేయమని ప్రేరేపిస్తుంది. కాని మనస్సు లేని స్థితిలో అంటే మనోరహిత స్థితి ఎంతో గొప్ప వస్తువుని సాధిస్తుంది. మనస్సును ఎక్కువ ఉపయోగించే కొద్దీ అది ఎంతో పదునుగా తయారవుతుంది. అట్టి వాడిని ఎంతో తెలివైన వాడని మెచ్చుకొంటాము. మారుగా, ఈ చురుకుదనం, పదును ఎవరికి అని విచారించగా విచారించగా మనస్సు అంతర్గతమై, మెల్లమెల్లగా పదును చురుకుదనం కోల్పోయి, తలపులు తగ్గిపోతాయి. ఇదంతా గుర్వనుగ్రహం వల్లనే జరుగుతుంది. అట్టి మనస్సులేని వాడు భగవంతునితో సమానము. అతడు ఏమి పల్కినా అందు ఒక సందేశముంటుంది.

శ్రీ కంచిపరమాచార్యులు వారు ఒక తడవ మహారాష్ట్రలో మకాం పెట్టారు. బంధువు ఒకరు తమిళనాడులోని విల్లిపురం వాసి, పరమాచార్యులను దర్శించి ప్రణమిల్లాడు. "సరే ఈ రాత్రే బయలుదేరి వెంటనే నీవు మా వూరు వెళ్లు" అన్నారు. అంతకంటె వారిద్దరి మధ్య ఎటువంటి సంభాషణ జరుగలేదు. బంధువు ఎంతో నిరాశకు గురైయ్యాడు. వారి వద్ద కొంత సమయం ఉండాలనుకొన్నాడు. నిరుత్సాహంతో శ్రీ జయేంద్ర సరస్వతిగారి యొద్దకు పోయి జరిగిన విషయాన్ని తెలియబరచినాడు. శ్రీ జయేంద్రసరస్వతి గారు అంతా విని

"పరమాచార్యులు వెళ్లమన్నారంటే వెళ్లు" అని బదులిచ్చారు. బంధువు మర్నాడు సాయంకాలం నాలుగున్నర గంటలకు ఇల్లు చేరాడు. ఇంట్లో ఎవ్వరూ లేరు. ఎవరో "వెంటనే శ్మశానానికి వెళ్ల"మన్నారు. అతని తాతగారు మరణించారన్న విషయాన్ని గ్రహించారు. శ్మశానంలో దహన కార్యక్రమాలు జరగబోతున్నాయి. తండ్రి చితిపై కొరివిపెట్టడానికి సిద్ధ మవుతున్న తరుణంలో, ఇతను తాతగారి శరీరాన్ని చూడగల్గినాడు.

అట్టి మహాత్ములు భవిష్యత్తులో ఏమి జరగబోతున్నదో తెలుసు కోగలరా? అని ప్రశ్నిస్తాము. ఒక జ్ఞానికి, ఒక సామాన్యునికి గల తేడా అదే. జ్ఞాని మనోరహిత స్థితిని ఒక సామాన్య మానవ మనస్సు ఎట్లాగ అర్థం చేసుకోగలదు? ఆ స్థితి అవాఙ్మానస గోచరం. సత్యాన్ని ఈ పరిమితమయిన మనస్సుతో అర్థం చేసుకోలేము. జ్ఞానులు ముందే గ్రహించగలరు. వారి మాటలు వారి తలపుల నుండి వచ్చేవి కావు. అవి ఐచ్ఛికంగా వచ్చే మాటలు. వారు భగవత్స్వరూపులు. అవి మంచివా, కావా అని ఆలోచించి చెప్పే మాటలు కావు. అది భగవంతుని వాణి.

అరుణాచల శివ!

రచయిత హైదరాబాదు రమణకేంద్రంలో భక్తులు

## మనవి

రమణజ్యోతి పత్రికలో ప్రచురితమయ్యే రచనలలో వ్యక్తమయ్యే అభిప్రాయాలు కేవలం రచయితల సొంతవి మాత్రమే. పత్రిక యాజమాన్యం, సంపాదక వర్గాలకు వీటితో ఎలాంటి సంబంధం లేదు.

# శంకరుడిప్పుడు ఆచార్యుడు

ఆంగ్ల మూలం: మాడుగుల ఇందుశేఖర శాస్త్రి

(గత సంచిక తరువాయి)  తెలుగు అనువాదం: పింగళి సూర్యసుందరం

నన్ను శిష్యునిగా ఆచార్యులు స్వీకరించిన తరువాత కొద్ది కాలానికే ఆయనకు అనేకులు శిష్యులు సమకూడారు. అంతేకాక, కాశీలోని పుణ్యాత్ములనేకులు, పరమసత్యాన్ని ఎఱుకపరచే జ్ఞానాన్ని పంచుకోవటానికి ఆయన చెంత చేరేవారు. ఆచార్యుని బోధన ఆచరణీయము, సహేతుకము, శాస్త్రీయమూనని వారు గ్రహించారు. గ్రుడ్డిగా దేనినీ వారు నమ్మవలసిన అవసరమే లేకపోయింది.

శాస్త్ర బోధనకి ఉపక్రమించే ముందు అందరికీ శారీరకంగాను, మానసికంగాను సంయమన ముండాలని ఆచార్యులు నిర్దేశించారు. ఒకనాడు మిట్టమధ్యాహ్నపు వేళ మాధ్యాహ్నికానికై మేము గంగవైపు వెళ్తున్నాము. భౌతిక బంధం లేని ఆచార్యునికైతే కష్టమనిపించలేదు గాని, యోగాభ్యాసాన్ని అప్పుడే ప్రారంభించిన మాకు ఆ ఎండతీవ్రత దుస్సహమయింది. ఆయనని వెంబడిస్తున్న మాకు, ఆయన ఏమీ పట్టించుకోకుండా అట్లా నడిచిపోవటం ఆశ్చర్యం కలిగించింది. నీటిలో మునగగానే మాకు ప్రాణాలు లేచి వచ్చాయి, బయటకు రావాలనిపించ లేదు. కాని చేయవలసిన పనులెన్నో ఉండటం వల్ల, తిరుగు ప్రయాణం ప్రారంభించాం.

ప్రాచీనమైన నగరాలన్నిటిలో వలె కాశీలోని వీధులు కూడా ఇరుకుగా ఉండేవి. మేము వెళ్తున్న సందు ఎంతో ఇరుకైనది, కొద్ది అడుగులే దాని వెడల్పు. మేమా సందులో వెళ్తూండగా ఒక ఛండాలుడు, నాలుగు కుక్కలని పట్టుకొని, చేతిలో కల్లుముంత పెట్టుకొని ఎదురయినాడు. అతను దూరం నుంచి వస్తూండగా

చూశాం, అతనికి మాకు దారినివ్వాలని అనిపించలేదు. పైగా అడ్డగించాడు. ఆనవాయితి ప్రకారం ఎదురుగా వచ్చేవారికి దారి ఇచ్చి ఛండాలులు ప్రక్కకి తప్పుకోవాలి, అంతేకాదు, ఉత్తమ జాతి వారి పట్ల గౌరవసూచకంగా వారు కొంత యెడంగా కూడా ఉండాలి. కాని ఈ మోటు మనిషి మా వైపే నడుస్తూ వచ్చాడు.

మా అందరికీ ముందుగా నడిచే ఆచార్యులు ఈ మనిషి తటస్థ పడటం గురించీ, అతని కుక్కలు సమీపించటం గురించీ కలవరపడ్డారు. అతనినిగాని, ఆ కుక్కలని గాని ప్రమాదవశాత్తూ తాకినా, మళ్ళీ స్నానానికి వెళ్లవలసి వచ్చేదే శుద్ధి చేసుకోవటానికి. "దారి నుంచి తప్పుకో" అంటూ ఆచార్యులు ఆదేశించారు. మామూలుగా ఏ ఛండాలుడయినా వెంటనే దారి విడచి, క్షమాపణ కోరుకొనేవాడు. కాని అతను మాత్రం ఆచార్యునికొక సమస్యని ఇచ్చాడు. మర్యాదగా ఇట్లా అన్నాడు: "బ్రాహ్మణోత్తమా! నన్ను వైదొలగమంటున్నావు కదా - పదార్థం నుండి పదార్థం వైదొలగాలా - ఆత్మ నుండి ఆత్మా? ఆకాశంలో మణి వలె మెరిసే సూర్యుడు గంగాజలంలో ఒక విధంగానూ, నా ముంత లోని కల్లులో వేరొక విధంగానూ ప్రతిబింబిస్తున్నాడా? సర్వవ్యాప్తమైన చైతన్యం దృష్టిలో బ్రాహ్మణునికీ, కుక్కమాంసం తినే ఛండాలునికీ ఏమైనా తేడా ఉన్నదా? అద్వైతమైన బ్రహ్మమొక్కటే పరమ సత్యమనీ, దానికి మార్పుగాని మైలపడటమంటూగాని ఏమీ లేదని బోధిస్తావే ఆచార్యా. ఆ ఆత్మ వాగాతీతమనీ, భావాతీతమనీ, నిరాకారమనీ, ఆద్యంతరహితమనీ, పవిత్రమనీ నీవు విస్మరించటం లేదా? నీవూ నేనూ విడివిడిగా కనబడే ఈ దేహాలమనే గాని, అభేద్యమైజ్యోతిర్మయ మైన ఆ ఆత్మే మనమని విస్మరిస్తున్నావే. అందరిలో ఉత్తముడు కూడా ఈ ద్వైతభావాన్నీ, ఈ భేదభావాన్నీ విడనాడక పోవటం "మాయ" ముసుగు వల్లనే కదా!"

తన అంతరంగంలోని భావాలకు విరుద్ధమైనా, సాంఘిక ఆచార ప్రభావం వల్లా, తన పెంపుదల వల్లా కలిగిన దోషాన్ని ఆచార్యులు గ్రహించారు. ఆ ఛండాలుని పలుకులతో ఏకీభవిస్తూ "మీరన్నది నిజమే. నాలోనూ, మీలోనూ ప్రవహించే రక్తమొక్కటే. మీలోనూ, నాలోనూ ఉండే అంతరాత్మ ఒక్కటే. ఆచార ప్రభావం వల్ల ఒక్క క్షణంపాటు మైమరచాను. నా తప్పిదాన్ని మీరు గుర్తు చేయటం ముదావహం. ఎందరో వేదాంతం గురించి చర్చిస్తారు, ఆత్మ గురించి ధ్యానం చేస్తారు కాని భావనలో ఉండే ద్వైతాన్ని కొందరే అధిగమిస్తారు. సృష్టిలో మహావిష్ణువు నుండి క్రిమికీటకాదుల వరకూ దృశ్యమానమైన ప్రపంచంలో భిన్నభిన్నంగా కనబడే చేతనత్వం అసత్యమనీ, అంతటిలో అంతర్లీనమైన ఆత్మ ఒక్కటే సత్యమని ధృఢ విశ్వాసం కలిగిన మహనీయుడే నాకు గురుతుల్యుడు. ఆయన విప్రుడైనా, ఛండాలుడైనా సరే. మనందరిలో ఉన్న సత్యమొక్కటే. అంతటి అవగాహనను ప్రదర్శించిన మీరే నాగురువులు. మీకు నా ప్రణామములు" అంటూ తలవంచి ఆ ఛండాలునికి అంజలి ఘటిస్తున్నప్పుడు తనని ప్రశ్నించిన మనిషి పరమశివుడేననీ, తనలో ఇంకా లవలేశమై మిగిలి ఉన్న ద్వయీభావాన్ని పోగొట్టి వేదాంత సారాన్ని కార్యరూపేణా బోధించటానికి విచ్చేసిన వాడనీ, ఆచార్యునికి తోచింది. ఆ నాలుగు శునకాలూ చతుర్వేదాలే అనిపించింది. పరమాత్ముడు ఇంతటి అధమునిగా వచ్చి వేదాంత లక్ష్యాన్ని ప్రస్ఫుటంగా తనకి విశదపరచటం తన భాగ్యమని ఆచార్యులు భావించారు. ముక్కంటి నట్లా స్తుతించారు. *(సశేషం)*

- రచయిత: హైదరాబాదు రమణకేంద్రంలో భక్తులు
రచయితగా సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత

# ఆత్మసాక్షాత్కార సూత్రాలు

ఆంగ్లమూలసంకలనం: నండూరి శ్రీ రామ మోహన్
(గత సంచిక తరువాయి) తెలుగు అనువాదం: పింగళి సూర్యసుందరం

## కర్మ - క్రియ - కర్తృత్వము

ఈ భాగంలో "కర్మ-క్రియ-కర్తృత్వము" అనే విషయం 'శ్రీ రమణ మహర్షితో సంభాషణములు' నుండి గ్రహించిన సంభాషణములతో విశదీకరింపబడింది.

**4.01 జీవితం స్వప్నతుల్యమని తెలుసుకొని దానినుండి బయట పడేందుకు ప్రయత్నం చేయవలసిన కర్తవ్యం నీకు నిర్దేశింపబడి వున్నది (అ.ర. 3.1.46)**

"పరిణామ వాదము వాస్తవమేనా?" అనే ప్రశ్నకు భగవాన్ ఇలా సమాధానం ఇచ్చారు: మన అందరితో వచ్చిన చిక్కు ఏమిటంటే, మనము మన గతాన్ని గురించి తెలుసుకోవాలనుకుంటాము. గతంలో మనం ఎలా ఉన్నాము, భవిష్యత్తులో మనం ఎలా ఉండబోతున్నాము, అనే విషయాలను తెలుసుకోవాలనుకుంటాము. నిజానికి మనకు గతాన్ని గురించి గాని, భవిష్యత్తును గురించి కానీ ఏమీ తెలియదు. మనకు వర్తమానము మాత్రము తెలుసు, అంటే మనము ఇప్పుడు ఉన్నాము అని తెలుసు. నిన్న రేపు అనేవి నేడును బట్టే ఉన్నాయి. నిన్న దాని సమయంలో నేడు అనే పిలువబడింది; రేపు కూడా దాని సమయంలో నేడు అనే పిలువబడుతుంది. నేడు అనేది నిత్య వర్త మానము, అనగా నిత్య సిద్ధము. అది ఎల్లప్పుడూ ఉంటుంది. నిత్య సిద్ధంగా ఉండేది శుద్ధ సత్‌స్థితి, దానికి భూత భవిష్యత్తులు లేవు.

వర్తమానము యొక్క సత్య స్వరూపమును కనుగొనుటకు ప్రయత్నించ రాదా?

భ: వర్తమానము గత కర్మల ఫలమే అని చెబుతారు. మన పురుష ప్రయత్నముతో ఇప్పుడు గత కర్మలను దాటగలమా?

మ: నేను చెప్పినట్లుగా వర్తమానము అన్నది ఏమిటో చూడు. అప్పుడు, ఏది బాధింపబడుతుందో, దేనికి భూత భవిష్యత్తులున్నాయో, ఏది నిత్యసిద్ధముగా, నిత్యముక్తముగా, గతముచేగాని, భవిష్యత్తుచే గాని, గత కర్మచేగాని బాధింపబడనిదిగా ఉంటుందో నీకు తెలుస్తుంది.

శ్రీ జోషి ఐదు ప్రశ్నలు వేశాడు. ఆ ప్రశ్నలూ వానికి భగవాన్ చెప్పిన సమాధానాలు క్రింద ఇస్తున్నాను.

భ: ''నేనెవడను?'' అంటూ నిరంతరం ప్రశ్నించుకుంటూ ఉండాలా, సమాధానం చెప్పుకోకుండానే? ఎవరు ఎవరిని ప్రశ్నిస్తున్నారు? మనస్సులో విచారణ చేసే సమయంలో ఏ భావన ఉండాలి? (ప్రశ్నిస్తున్న) 'నేను' ఆత్మయా, అహంతయా?

మ: 'నేనెవడను'? అన్న విచారణలో 'నేను' అన్నది అహంత. ఈ అహంత యొక్క మూలము ఏది అని ప్రశ్నకు అర్థము. మనస్సులో నీకు ఏ భావనా ఉండనక్కరలేదు. చేయవలసినదల్లా ఒకటే. ''నేను ఫలానా పేరు మొదలయినవి కలిగినట్టి, ఫలానా రూపురేఖలు కలిసినట్టి ఈ దేహము మాత్రమే'' అనే భావనను విడిచిపెట్టాలి. నీ స్వస్వరూపాన్ని గురించిన ఎట్టి భావన ఉండవలసిన అవసరం లేదు. అది ఎల్లప్పుడూ ఎలా ఉన్నదో అలాగే ఉంది; అది సత్యవస్తువు, భావన కాదు.

భ: నేను ఎల్లప్పుడూ ఈ విచారణ చేస్తూనే ఉండలేను. ఎందుకంటే

నాకు ఇతరములైన పనులు ఎన్నో చేయవలసినవి ఉన్నాయి. ఆ పనులు చేస్తున్నప్పుడు, ఈ విచారణను మరచిపోతాను.

మ: నీవు ఇతరమయిన పనులు చేసేటప్పుడు నీవు లేకుండా పోయినావా? నీవు ఎప్పుడూ ఉన్నావు? ఉండలేదా?

భ: కర్తృత్వ భావన అంటే, 'నేను చేస్తున్నాను' అనే భావన - లేకుండా పనిచేయటం సాధ్యపడదు.

మ: చేయటం సాధ్యమే అనాసక్తితో పని చేయి. నీవు కర్తవు అనే భావనతో పనిచేసినప్పటికంటె కూడా, పని అప్పుడు ఇంకా చక్కగా సాగిపోతుంది.

భ: నేను ఏ పని చేయాలో, ఏ పని చేయకూడదో నాకు తెలియటం లేదు.

మ: దానిని గురించి పట్టించుకోవద్దు. ఈ జీవితంలో నీవు ఏ పని చేయవలయునని నిర్దేశింపబడి ఉన్నదో ఆ పని నీ ద్వారా జరిగితీరుతుంది - నీకు అది యిష్టమైనా సరే, ఇష్టం కాకపోయినా సరే.

భ: సాక్షాత్కారము పొందటానికి నేను ఎందుకు ప్రయత్నం చెయ్యాలి? కల గాంచి మేల్కొన్న మాదిరిగా నేను ఈ స్థితి నుండి బయటకు వస్తాను. కలలోనుండి బయటకు వచ్చేందుకు మనము ప్రయత్నమేమీ చేయటం లేదు కదా!

మ: కలగంటున్నప్పుడు, అది ఒక కల మాత్రమే అన్న భావమే నీకు ఉండదు. అందుచేత ప్రయత్నము చేసి, దాని నుండి బయట పడాలన్న కర్తవ్యము నీకు ఉండదు. కాని, ఈ జీవితంలో నీకు ఒకానొక అంతరజ్ఞానము, (సహజస్ఫురణము) ఉన్నది. నీ నిద్రానుభవము వల్ల, గ్రంథపఠనము వల్ల, శ్రవణము వల్ల, ఈ జీవితం స్వప్నతుల్యమైనదనీ, అందుచేత దీని నుండి బయటపడేందుకు నీవు ప్రయత్నం చేయవలసి

ఉన్నదనీ, ఆ కర్తవ్యము నీకు నిర్దేశింపబడి ఉన్నదనీ నీకు అనిపిస్తుంది. అయినా, ఆత్మసాక్షాత్కారం కోసం ప్రయత్నం చేయవలసిందని నీకు ఎవరు చెప్పారు? నీకు అది అక్కరలేకపోతే పోనీ? నీవు కలలోనే ఉండటం మేలు అనుకుంటే, అలాగే, ఇప్పుడు ఉన్నట్లుగానే ఉండు. దానికేముంది?

భ: భగవద్గీతను ఉదహరిస్తూ, భగవాన్‌ను ఇలా అడిగింది: (అర్జునుడికి చెప్పినట్లు) ప్రతివానికీ అతడు చేయవలసిన పని విధినిర్దిష్టమై ఉండి, మనం చేయరాదని ఎంతగా కోరుకున్నా, లేక చేయకుండా ఉండాలని ఎంతగా వ్యతిరేకించినా, దానిని చివరకు ఏదో విధంగా చేసి తీరతామని చెబితే, ఇక పురుషకారము (పురుష ప్రయత్నము) అనేది అసలు ఉన్నదా?

మ: మనచే చేయబడవలసి ఉన్న పనిని మనము చేస్తామన్న మాట నిజమే. అయితే మనకు ఒక స్వేచ్ఛ ఉన్నది. మనము చేసే పని యొక్క సత్ఫలితాల నుండి, దుష్ఫలితాల నుండి ఆ పనివల్ల కలిగే సుఖదుఃఖముల నుండి మనము విడివడవచ్చు; అందుకోసం మనము మన శరీరముతోను లేదా ఆ పనిని చేసే తత్త్వముతోను తాదాత్మ్యం చెందకుండా ఉండవచ్చు. నీవు నీ స్వరూపమును సాక్షాత్కారింప జేసుకొని, పని చేస్తున్నది నీవు కాదని తెలుసుకుంటే విధి నిర్ణయం ప్రకారం, లేదా ప్రారబ్ధకర్మానుసారం, లేదా దైవగతి ననుసరించి - దానిని నీవు ఎలా పిలిచినా సరే - శరీరము ఏ పని చేయటంలో నిమగ్నమయి ఉన్నా, ఆ పని యొక్క ఫలితాల వల్ల నీవు ఏ మాత్రమూ బాధింపబడవు. నీకు ఆ స్వేచ్ఛ ఎప్పుడూ ఉంది, ఆ స్వేచ్ఛకు పరిమితి అంటూ లేనేలేదు. *(సశేషం)*

**రచయిత హైదరాబాదు రమణకేంద్రంలో భక్తులు**

# శ్రీరమణ & భక్త ప్రహ్లాదుడు

(గత సంచిక తరువాయి) - తాడిమేటి సత్యనారాయణ

తిరిగి ప్రహ్లాదుని బోధనలను చూద్దాం.

బాలకుడు: ప్రహ్లాదా! ఈ జీవితంలో చూస్తుంటాము. కొందరు ధనవంతులు, కొందరు మందమతులు, కొందరు కోటీశ్వరులు, కొందరు నిత్యదరిద్రులుగా ఉంటారు. కొందరు ఎంతో ఆరోగ్య వంతులుగాను, కొందరు ఎప్పుడూ వ్యాధిగ్రస్తులై ఉంటారు. దీనికి కారణమేమిటి?

ప్రహ్లాదుడు: మీరు చెప్పిన భేదాలన్నీ పూర్వజన్మలో చేసుకొన్న వారి వారి సంకల్ప, కర్మ భేదాలే కారణం. ఈనాడు తెచ్చుకొన్నవి కావు. విత్తనం ఒకటి నాటితే చెట్టు ఒకటి మొలుస్తుందా?

ప్ర: మనం చేసే ప్రయత్నాలన్నీ ఫలకారులవుతున్నాయా? అహంకార పూర్వకంగా చేసే ప్రయత్నాలన్నీ మానవ ప్రయత్నాలు కావు. ధనం కోసం ఎన్నో సాహసాలు చేస్తాము. అంత మాత్రం ధనికులవు తున్నారా? ఒక్కొక్కరికి అనుకోకుండా సంపద సమకూడుతుంది. కనుక మనం గ్రహించవలసిందొకటే. ఫలాఫలాలు యత్నాధీనాలు కావని.

బా: అలాగని ఊరుకోమంటావా? ఒళ్ళు బాగోలేకపోతే మందు తీసుకోవటం లేదూ? నయమయితే అది పురుష ప్రయత్నఫలం కాదా?

ప్ర: సరే మందు తీసుకొన్న వారందరూ రోగనివృత్తి చెందుతున్నారా? వైద్యులు కూడా రోగం వచ్చి చనిపోవటం లేదా? అలాగని వారు మానవ ప్రయత్నం చేయటం లేదని అనుకోవాలా? కనుక కర్మఫలం అనుభవించాక నశించాలే గాని దానికి మార్పు కలిగించగలమా? వీలు కాదు. ఇటువంటి స్థితిలో ఒకే ఒక సాధన ఉంది. దానిని సాధిస్తే

సమస్త దుఃఖాలు ఉపశమిస్తాయి. అదేమిటి? భగవదనుగ్రహమే పరమౌషధం.

శ్రీ భగవాన్ కూడా భక్తుల ప్రశ్నలకు ఇలాగే అనేకమార్లు జవాబిచ్చారు. దుఃఖాలన్నీ దేనికి కల్గుతున్నాయి? శరీరానికి, మనస్సు శరీర పరమైనపుడే దుఃఖాలు అవగతమవుతున్నాయి. నిద్రలో ఎట్టి బాధలూ తెలుస్తున్నాయా? లేదు. కారణం ఆ సమయంలో మనస్సు శరీర విముఖమై ఉండటమే. కనుక తెలిసేది ఒకటే. సుఖ దుఃఖాలన్నీ మనస్సుకే. మనస్సు భగవన్ముఖమైనప్పుడు (విచారణ ద్వారా అంతర్ముఖ మయినపుడు) అది శరీరాన్ని మరచి పోతుంది. శరీర బాధలు దానికి తెలియవు. దాని ఫలితంగా మనస్సుకు శాంతి, సుఖమూ కలుగుతాయి. అదే భగవదనుగ్రహ ఫలం. ఇంకా ప్రహ్లాదుడు ఇలా బదులిచ్చాడు. మనస్సును అట్లు భగవత్పరం చేయడమే పురుష ప్రయత్నం. శ్రవణ మననాలు, సాధువుల సేవ, గురూపదేశాల వలన అహంకార రహితం వస్తుంది. అహంకార రహితం వలన పురుష ప్రయత్నం వీలవుతుంది. వీటి అన్నిటికీ పూర్వం ఎప్పుడో ఒకప్పుడు చేసిన శుభకర్మ ఫలం కొంత ఉండాలి. శుభకర్మఫలం చేకూరినపుడు లేదా ఉదయించినపుడే అట్టి బుద్ధి కల్గుతుంది. ప్రయత్నించటమూ జరుగుతుంది కూడా.

బా: సరే పూర్వ కర్మ శుభఫలం బొత్తిగా లేకపోయిన వారి గతేమిటి?

ప్ర: అంతో ఇంతో పూర్వకర్మ శుభఫలం ఉంటేనే గాని అసలు మానవ జన్మ కలుగదు. ఆ ఫలం ఆసన్నమైనపుడు మానవుడు శుభామతి అయి, భగవన్మార్గాన్ని అనుసరించి, చివరకు గమ్యస్థానం చేరుకొంటాడు. ఇక నిరుత్సాహం ఎందుకు?

బా: గురూపదేశం మేలు చేస్తుంది కదా! అయితే ఎందుకు చేయకూడదు?

ప్ర: గురువాక్యాలు తప్పక మేలు చేస్తాయి. కాని అందరూ కారు. ఆత్మజ్ఞాని అయిన వాడే గురుపదవికి తగినవాడు. అతని మాటలను శిరసావహించాలి.

బా: అట్టి గురువు ఎట్లా లభిస్తాడు?

ప్ర: అట్టి గురువును వెతకనవసరం లేదు. భగవానుడు మనలోనే అంతర్యామిగా ఉంటూ సదా మనకు ఉపదేశిస్తూనే ఉన్నాడు. అహంకారంతో, అజ్ఞానంతో ఆ ఉపదేశాలను చెవిపెట్టక భ్రష్టులవు తున్నాము. ఆ గురువును శరణొందితే చాలు.

బా: ప్రహ్లాదా, ఇంతకీ నీ ఉపదేశాల సారమేమిటి?

ప్ర: సుఖదుఃఖాలు పూర్వకర్మ ఫలాలు. వాటిని అనుభవించి తీరాలి. ఆ అనుభవం శరీరానికే గాని దేహంలో ఆత్మకి కాదు. అతను నిత్యానంద స్వరూపంలో ఉంటాడు. ఆ స్వరూపజ్ఞానాన్ని పొందటమే ప్రతి వ్యక్తికీ ప్రథమ విధి లేదా కర్తవ్యం (ప్రస్తుత జన్మ యొక్క ఉపయోగ కరమైన ఏకైక లక్ష్యం, ఉద్దేశ్యం, ప్రయోజనం ఒకటే. అదే అంతర్ముఖమై ఎఱుగుటయే. అంతకంటే చేయవలసినదేదీ లేదు - సంభాషణలు - ఆంగ్లము - సంభాషణ 219 పేజీ 189. అంతేగాక మరొక సందర్భంలో భగవాన్ నీవు అహంకారం మనస్సు కాదని చెప్పి నపుడు సత్యాన్ని తెలుసుకో. ఇంకా ఎందుకు మనస్సుతో తాదాత్మ్యం చెందుతావని సంభాషణ 146, పుట 133లో అన్నారు).

అయితే శరీర పోషణ మానుకోవాలా అని ప్రశ్నిస్తావేమో? సర్వాత్మ సమర్పకుల యోగక్షేమాలను భగవంతుడే సమకూరుస్తాడు. అందుకు ఏ మాత్రం చింతించక్కరలేదు. మనుష్య జన్మ లభించడం ఎంతో దుర్లభం. అలాంటి జన్మ పొంది ధర్మాన్ని ఆచరించకపోతే అంతకన్నా దుష్కర్మ ఏముంటుంది? కాబట్టి ఈ శరీరం ఉన్నప్పుడే ఆత్మ సాక్షాత్కా

రాన్ని పొందాలి. ఇదే నా సందేశం. ఇదే అత్యంతికం. అంతకు మించినది లేదు. ఇంద్రియాలను జయిస్తేనే ఇది సాధ్యం. జీవుల జీవితకాలం నిద్రచేత, సగం బాల్యాదవస్థల చేత పోతోంది. కాలమంతా తీరని కోరికలతో గడచి పోతుంది. చివరకు బూడిదలో పోసిన పన్నీరవుతుంది, అని ముగించాడు ప్రహ్లాదుడు.

(ఈ వ్యాసానికై సంప్రదించిన గ్రంథాలు, కృతజ్ఞతాపూర్వకంగా: (1) శ్రీరమణ భాషణము (Talks with Sri Ramana Maharshi) శ్రీరమణాశ్రమం. (2) భాగవతం: శ్రీ ఏల్చూరి మురళీధరరావు, శ్రీరామకృష్ణమఠం, హైదరాబాద్, వాల్యూమ్ 2. (3)Fragrant Petals: Sri Ramanasrama Second Edition 2005. Page 58-61. శ్రీ పి.వి. శాస్త్రి, (4) శ్రీ చాగంటి కోటేశ్వర రావు గారి "భక్త ప్రహ్లాద" పై ప్రవచనం.

## రచనలకు ఆహ్వానం

శ్రీ రమణజ్యోతిలో ప్రచురణార్థం రచనలను ఆహ్వానిస్తున్నాం. రచనలు వ్యవహారిక భాషలో ఉండాలి. భగవాన్ శ్రీరమణ మహర్షికి సంబంధించిన గద్య/పద్య/గేయ రూపాలలో 2 లేక 3 ఏ4 పేజీలకు పరిమితమైన స్వీయ రచనలుగా ఉండాలి. రచనలకు ఎట్టి పారితోషికము లభించదు. ప్రచురణకు అంగీకరింపబడని రచనలను తిరిగి పొందగోరువారు తగినంత పోస్టేజి (స్టాంపులు) అంటించబడి తమ అడ్రసు వ్రాయబడిన కవరును జత చేయాలి. రచయితలు తమ విద్యార్హతలు, వయస్సు, అడ్రసు, రచనా వ్యాసంగంలో తమ అనుభవం, తదితర వివరాలను క్లుప్తంగా తెలియపరచాలి.

# కావ్యకంఠ వాశిష్ఠ గణపతి ముని

- కాట్రావులపల్లి సుబ్బలక్ష్మి

ఎంత తపస్సు చేసినా తృప్తి కలుగక ఆత్మానందం కోసం పరితపిస్తున్న వీరికి బ్రాహ్మణ స్వామిని (రమణ మహర్షిని) గురించి తెలిసి ఆయనను దర్శించాలనే ఉద్దేశ్యం కలిగింది. వెంటనే విశ్వనాథ అయ్యరు అనే వ్యక్తితో రమణ మహర్షి వద్దకు వెళ్లారు. అంటే వీరు మొట్టమొదటిసారిగా 1903లో కొండపైన ఉన్న 22 ఏళ్ల బ్రాహ్మణ స్వామిని (రమణమహర్షిని) దర్శించారు. మరి వీరు కాషాయం ధరించలేదు. చేతిలో కమండలం లేదు కాబట్టి సన్యాసికాదు, మెడలో యజ్ఞోపవీతం లేదు కాబట్టి బ్రహ్మచారి కాదు అని పరిపరి విధములైన విషయాలను గురించి అనేక సందేహాలు కలిగిన మనస్సుతో అక్కడి నుంచి వెళ్ళడం జరిగింది. 1904లో వేలూరు క్రైస్తవ కళాశాలలో తెలుగు పండితులుగా చేరి సకుటుంబంగా అక్కడే కాపురం ఉన్నారు. ఎందరో స్త్రీ పురుషులకు మంత్రదీక్షను ఇచ్చారు. అట్టి వారిలో డా॥ సర్వేపల్లి రాధా కృష్ణుల పినతండ్రి నరసింహం (గుడివాడ ప్రణవానంద స్వామి) ఒకరు. గణపతి ముని బహిరంగ సభల్లో వేదాల గొప్పతనాన్ని చాటి చెప్పడంతో హిందువుల్లో వేదం పట్ల అభిమానం పెరిగింది. దీనితో వీరు ఇంద్ర సంఘంను స్థాపించి ఇందులోని సభ్యులకు ఉమాం వందేమాతరం అనే మంత్రాన్ని ఉపదేశించారు.

తపస్సు తీవ్రంగా చేయాలనే కోరికతో 1907లో ఉద్యోగాన్ని వదిలేసి తిరువణ్ణామలై చేరారు. అక్కడ కొంత కాలము తపస్సు చేసిన తరువాత ఇంతకు ముందు బ్రాహ్మణ స్వామిని గురించి తన మనస్సులో కలిగిన సందేహాలకు సమాధానం దొరికినట్లు అనిపించడంతో వెంటనే ఇక ఆగలేక మధ్యాహ్నం అయినను అంతటి మండుటెండలో వడివడిగా

బ్రాహ్మణ స్వామిని దర్శించడానికి విరూపాక్ష గుహకు వెళ్లారు. వారి తేజోమయమైన ముఖమును చూచిన వెంటనే అపరిమితమైన ఆనందంతో తనలోని సాధనా కొరతని తీర్చమని అనగా ఎంత తపస్సు చేసినా తృప్తి కలగటం లేదని విన్నవించుకొని శరణుపొందారు. వారి నుండి ఆత్మవిద్యను పొంది 'నేను' మూలాన్ని విచారణ చేయటమే 'తపస్సు' అని గ్రహించారు. తర్వాత విరూపాక్ష గుహలో తపస్సు చేసి ఆత్మానందాన్ని అనుభవించి మౌనస్వామిని భగవంతుని అవతారంగా గుర్తించి ఆయనను 'భగవాన్ రమణమహర్షి' అని సంభోదించారు. తరువాత 'రమణ పంచకం' రచించి ఆ రచనను 'గురుదక్షిణ'గా ఇవ్వడంతో దానిని స్వీకరించి అప్పటిదాకా మౌనంగా ఉన్న స్వామి సరే 'నాయనా' అని పిలిచారు. అప్పటి నుండీ మౌనస్వామిని 'భగవాన్ రమణమహర్షి' అనీ, గణపతిమునిని 'నాయన' అనీ అందరూ పిలవడం జరిగింది. స్వామి మౌనాన్ని వీడి మాట్లాడేలా చేసిన గణపతి మునిని అందరూ కొనియాడటమేగాక, వీరి అసాధారణ గొప్పతనాన్ని, పాండిత్యాన్ని అరుణాచలవాసులు గుర్తించారు.

ఆ తరువాత నుంచి శ్రీరమణ భగవానుల ఆశీస్సులతో అనేక గ్రంథాల రచన, వేదాన్ని విస్తరింప చేయడం, దేశం నలుమూలలా భగవానుల సందేశాన్ని (ఆత్మవిద్యను) వ్యాపింపచేయడం మొదలగు కార్యక్రమాలను నిర్వహిస్తుండేవారు. వారి అనుమతితో నాయన చూత గుహలో తపస్సు చేస్తూ 20 దినాలలో ఉమాసహస్రం (1907) వ్రాయ డానికి పూనుకొన్నారు. చివరన 250 శ్లోకాల కొరతతో వ్రాయడం ఆగి పోవడంతో భగవాన్ నాయన హృదయంలో సూక్ష్మంగా ప్రవేశించే సరికి పూర్తి చేయగలిగారు. వీరి ఆదేశంతో కొండ శిఖరంపై సప్తర్షురిలో ఉంటూ ఆత్మవిద్యను సాధన చేసి భగవాన్ సమక్షంలో చేసిన సాధనతో దూరదృష్టి, దూరశ్రవణ మొదలగు విద్యలు వీరికి సిద్ధించాయి. వీరి

లేఖ వలన ఈ విషయాలన్ని తెలుసుకున్న విశాలాక్షమ్మ ముప్పై మంది శిష్యులతో తిరువణ్ణామలై వెళ్లారు. ఆమెను చూసిన భగవాన్ అమ్మ వచ్చింది, అని నాయనతో చెప్పగానే నాయన కూడా ఆమెను అమ్మా అని సంభోదించారు. ఆమె కూడా భర్తను 'నాయన' అని సంభోదించారు. పిదప ఆమె శిష్యులతో కూడి భగవాన్‌కు వందనం చేసి శరణాగతి చేశారు. అమ్మను గుహలోకి పిలిచి గణపతి ముని 'తారా మంత్రమును' ఉపదేశించారు. దానిని వ్యాపింప చేయమని చెప్పారు. నాటి నుండి వీరిద్దరూ తమకు భగవాన్ వలన వానప్రస్థాశ్రమము అనుగ్రహింపబడింది అని తలచారు. తరువాత ఆదిశంకరుల జన్మస్థలం కాలడికి వెళ్లి అక్కడ నాయన భార్యతో కలసి పంచదశీ మహామంత్రాన్ని జపిస్తూ కొంతకాలం ఉండి, తర్వాత కర్నాటకలోని గోకర్ణాన్ని దర్శించి ఉడిపి వెళ్లారు.

1908లో వజ్రేశ్వరి అనే కుమార్తె జన్మించింది. తరువాత పడైవీడు వెళ్లి తపస్సు చేశారు. 'పడైవీడు'లో 'సప్తశతి'ని ధారాళంగా పఠించడం వలన 'రేణుకాదేవి' దర్శనం అవడంతో ఒక శక్తి ఆయుధం ('అస్త్రవిద్యా మహామంత్రం') తనకు లభించిన అనుభూతిని పొందారు. దీనితో వేదసూత్రాలను పరిశోధించడమే తన లక్ష్యంగా ఎంచుకొని వేదాల గొప్పతనాన్ని దేశం నలుమూలలా ప్రచారం చేయసాగారు. వీరి తపశ్శక్తి అమోఘం. వీరు ప్రయాగ, కాశీ, నాసిక్, భువనేశ్వరం, ఉడిపి, వైద్యనాధ్ మొదలగు పుణ్యక్షేత్రాలలో తీవ్రంగా తపస్సు చేశారు. భువనేశ్వరంలో తపస్సు చేస్తున్నప్పుడు భువనేశ్వరీదేవి ప్రత్యక్షమయి బంగారు గిన్నెతో తేనె త్రాగించడంతో ఆనాటినుంచీ కవితామాధుర్యం వీరిలో ధారాళంగా ప్రకటితమయింది. వైద్యనాధ క్షేత్రంలో తపస్సు చేస్తున్నప్పుడు 'సురేశ మిత్రుడు' అనే మహానుభావుని వద్ద 'తారా' మంత్రసిద్ధిని పొందారు.

ఈ మంత్రము వీరి ద్వారానే వింధ్యపర్వతాలను దాటి దక్షిణభారతానికి వ్యాపించింది.

వీరి తపశ్శక్తి ఎంత గొప్పదంటే పరాశరుని అగ్ని మంత్రం ప్రయోగించి నిప్పంటుకున్న పాకను క్షణంలో కాపాడారు. ఇంకొకసారి మహాదేవుని (కుమారుడు)తోపాటు కారులో ప్రయాణిస్తుండగా కారు దొర్లిపడటంతో మహాదేవుని మోచేయి విరిగింది. అప్పుడు వీరు 'అస్థి సంధానమంత్రం' పఠించి క్షణంలో మోచేయి అతికించారు. ఎందరినో 'మశూచి', 'టైఫాయిడ్' మొదలగు భయంకర రోగాల నుండి క్షణాలలో విముక్తులను గావించేవారు. ఇలాంటి నిదర్శనాలు ఎన్నో వీరి జీవితం లో జరిగాయి. ఇంతేగాక 'ఉడిపి' పీఠాధిపతులు, 'కంచి' పరమాచార్య చంద్రశేఖర సరస్వతీ స్వామి మొదలైన మహానుభావుల మన్ననలను, సన్మానాలను పొందారు. 'ఉమాసహస్రం', 'లఘుసంహిత', 'రాజయోగ సారం', 'ఇంద్రాణీసప్తశతి' మొదలగు అనేక గ్రంథాలను రచించిన వీరిని నడిచే ఆర్షగ్రంథాలయంగా చెప్పుకుంటారు. దశమహావిద్యల సారంగా 475 సూత్రాలతో 'రమణగీతను' రచించారు. 1910లో వేలూరికి వచ్చి కుమారునికి ఉపనయనం చేసి కుటుంబముతో అరుణాచలం వెళ్లారు. 1910-1912 వరకు చెన్నైలో సకుటుంబంగా ఉన్నారు. ఉడిపి, బలరామ క్షేత్రాలలో కొన్ని దినాలు నాయన ఒంటరిగా తపస్సు చేశారు. తరువాత గోకర్ణం చేరి దంపతులు అక్కడ తపస్సు చేశారు. తండ్రికి అవసానదశ వచ్చిందని తెలియడంతో వెంటనే కలువరాయికి వెళ్లి తండ్రి దేహానికి అంత్యక్రియలు చేసి తరువాత అరుణాచలం లోని భగవాన్‌ని దర్శించి తిరిగి గోకర్ణం చేరారు.

(సశేషం)

## శ్రీ భగవాన్ పాద సన్నిధిలో (At the feet of Bhagawan)

ఆంగ్లమూలం: సుందరేశ అయ్యర్
(గత సంచిక తరువాయి) తెలుగు అనువాదం: జి. శ్రీహరిరావు

### చెట్టుకు మాత్రం బాధ కలగదా?

ఒకరోజు ఉదయం, శ్రీ భగవాన్ గోశాల నుండి తిరిగి వస్తుండగా, 'కె' అనే ఆయన చెట్ల మీద నిల్చుండి కొబ్బరి కాయలు కొడుతున్నాడు. కాయలు కోయడానికి ఎటువంటి కఱ్ఱ వాడుతున్నావని 'కె'ను అడిగారు శ్రీ భగవాన్. కఱ్ఱ చివర వెదురు ముక్క వున్నదా లేక ఇనుప ముక్క పెట్టి కోస్తున్నాడా అన్నది శ్రీ భగవాన్ ప్రశ్న. కఱ్ఱకు ఇనుప కొడవలి కట్టానని జవాబిచ్చాడు 'కె'.

ఆ పదునైన ఇనుప ముక్క వల్ల చెట్టుకు బాధ కలగదా అని ప్రశ్నించారు శ్రీ భగవాన్. కాయలు కోయడానికి వాసానికి చివర ఒక చెక్క ముక్క పెడితే సరిపోదా అని ప్రశ్నించి, జవాబుకు వేచియుండ కుండా వెళ్ళిపోయారు శ్రీ భగవాన్.

'కె' తన పని చేసుకుపోయాడు. తన పని ముట్టును మార్చలేదు. ప్రతిరోజూ అదే కొడవలి వాడసాగాడు.

ఒక వారం రోజుల తరువాత, దాదాపు అదే సమయానికి, కొబ్బరి కాయలు కోస్తుండగా, ఒక కాయ 'కె' నుదురు మీద పడి, ముక్కుకు బాగా దెబ్బతగిలింది. ఈ విషయం శ్రీ భగవాన్‌కు తెలియపరిచారు.

అతనికి సానుభూతి వ్యక్తపరుస్తూనే, శ్రీ భగవాన్, ''నొప్పి అంటే యిప్పుడు తెలిసి వస్తుందతనికి. మాటలాడలేని ఆ చెట్లను అతని కొడవలి యెంత బాధపెట్టి వుండాలి?'' అన్నారు.

చరాచర ప్రపంచమంతటిలోనూ, జీవాన్నీ, వెలుగునూ చూడగలిగిన శ్రీ భగవాన్‌కు మాత్రమే ఆ బాధ తెలుస్తుంది సుమా!

ఆశ్రమంలో తోటపని చేసే అతను మామిడికాయలు కోస్తూ,

ఆకులన్నీ రాల్చేస్తుంటే, శ్రీ భగవాన్ యెంత బాధపడ్డదీ, శ్రీమతి సూరి నాగమ్మగారు రాసివున్నారు.

## నా మరుపు పోగొట్టిన శ్రీ భగవాన్

ఒక రోజు ఉదయం, అల్పాహారం తరువాత, శ్రీ భగవాన్ భక్త సమూహంతో బాటు వారి సన్నిధిలో కూర్చొని వున్నాను. శ్రీ భగవాన్ ఏదో ఆధ్యాత్మిక విషయ సూక్ష్మాలు వివరిస్తున్నారు. దాదాపు 10.45 వరకూ శ్రీ భగవాన్ బోధిస్తూనే వున్నారు. మేమందరమూ కాలగమనం మరిచిపోయి మైమరిచి వింటూనే వున్నాము.

10.45కు శ్రీ భగవాన్ నావైపు తిరిగి, "ఏమోయ్! ఇంకా బడికి వెళ్ళ లేదా నువ్వు?" అన్నారు "ఈ వేళ ఆదివారము కదా భగవాన్" అన్నాను నేను. పకపకా నవ్వుతూ, శ్రీ భగవాన్, "నీ ఉపాధ్యాయ పదవిని గొప్పగా నిర్వహిస్తునట్లున్నావే నువ్వు! ఈ వేళ సోమవారము. పరుగున వెళ్ళు. మీ ప్రధానోపాధ్యాయులు గారు నీ కోసం గేటు దగ్గర యెదురు చూస్తున్నారు" అన్నారు.

నేను గబగబా స్కూలు చేరుకునేసరికి, విశ్రాంతి గంట మోగింది. ప్రధానోపాధ్యాయుల వారు, గేటు దగ్గర, వారి అలవాటు ప్రకారము చేతిలో నశ్యము పట్టుకుని, గుడివైపు దృష్టి సారిస్తూ, నా కొరకు ఆతురతతో వేచి యున్నారు.

నేను దగ్గరకు చేరగానే అక్షరాలా శ్రీ భగవాన్ అన్నట్లుగానే, "ఏమండీ, ఈ వేళ సోమవారం అన్న సంగతే మరచి పోయి నట్లున్నారు! ఈ రోజు స్కూలుకు రావాలని శ్రీ భగవాన్ చెబితే కాని గుర్తు కొచ్చినట్లు లేదు మీకు" అన్నారు.

నేను గుంభనంగా, "నిజంగా అలాగే జరిగింది సర్. శ్రీ భగవానే నన్ను బడికి పంపించారు" అని జవాబిచ్చాను. వారు హృదయపూర్వ కంగా నవ్వి, వెళ్ళండి, మీ క్లాసుకు" అన్నారు.

(సశేషం) రచయిత హైదరాబాదు రమణకేంద్రంలో భక్తులు

బాలలకోసం

# రమణ తాత

సరళ: సార్! రమణతాతకు పక్షులతో ఎలాంటి సంబంధం ఉణ్ణింది?

సార్: రమణతాతకు పావురంతో ఎలాంటి సంబంధం ఉణ్ణిందో చెప్తాను మొదట. తాత ఒక పావురాన్ని కాపాడటం జరిగింది. ఒకసారి తాత అలా అలా తిరిగి వస్తూ ఉండినాడు. ఎక్కడ నుంచి వచ్చిందో ఒక పావురం తటాలున తాత కాళ్ళ ముందు పడింది. దాన్ని చేతుల లోకి తీసుకుని నెమ్మదిగా నిమిరుతూ అన్ని వైపులా చూశాడు. దూరంగా ఒక కుర్రాడు కన్పించాడు. అతని చేతిలో ఒక వడిశాల ఉంది. తాతకు అర్థమైంది, అతను పావురాన్ని తన వడిశాలతో కొట్టినందువల్లే అది దెబ్బతిని వచ్చి పడిందని. దాన్ని తీసుకెళ్ళి వండుకు తిందామను కొన్నాడు అతను. కాని తాతను చూచి భయపడ్డాడు. అప్పుడు అక్కడ ఉన్న ఒక భక్తుడు అతనికి రెండు అణాలు ఇచ్చి వేరే ఏదైనా ఆహారం కొనుక్కోమని పంపేశాడు. ఆ పావురం మాత్రం తాత చేతిలో దీనంగా పడి ఉంది. తాత హాలు లోపలికి వచ్చి, పచ్చి ద్రాక్ష పళ్ళ రసం మెడకు పూస్తే పావురం తట్టుకుంటుందని అన్నాడు. అలా అన్నాడో, లేదో అప్పుడే ఒక భక్తుడు పచ్చి ద్రాక్షపండ్ల గుత్తితో లోపలికి వచ్చాడు. అవి భగవాన్‌కు సమర్పించాలని అతని ఉద్దేశ్యం. భగవాన్ వెంటనే గుత్తి అందుకొని పావురం మెడపై కొన్ని పండ్లను పిండారు. పావురం తేరుకుని కదిలింది. కొంతసేపట్లో రెక్కలు విదిలించి తుర్రుమనింది. అలా రమణతాత ఒక పావురాన్ని రక్షించాడు.

మరి ఇంకో పక్షి కాకి. ఆశ్రమానికి కాకులు వస్తూ ఉండేవి. అవి సిద్ధపురుషులనీ, ఆ రూపంలో తిరుగుతున్నాయని అనేవారు శ్రీ భగవాన్. ఒకరోజు రమణ తాత వరండాలో కూర్చుని ఉన్నపుడు, ఒక కాకి వచ్చి ఆయన కాళ్ళ వద్ద పడింది. తాత దాన్ని చేతులలో తీసుకొని చూస్తే ఒళ్ళంతా గాయాలతో రక్తం కారుతూ కన్పించింది. దానికి సేద దీర్చి స్వస్థత చేకూర్చే ప్రయత్నం చేశాడు తాత. కాని ఆ కాకి ఆయన చేతులలోనే ప్రాణం విడిచింది. ఎవరో సిద్ధపురుషుడు అలా మోక్షం పొందాడని తాత భావించి, ఆశ్రమ ఆవరణలోనే జింక సమాధి ప్రక్కన ఖననం చేయించి సమాధి కట్టించారు. రాముడు జటాయువుకు మోక్షం ఇస్తే, రమణుడు వాయసానికి మోక్షం ఇచ్చాడని ప్రణవానందులు స్తుతించారు.

# తమిళ అక్షర మణమాలా పారాయణ ప్రాముఖ్యము

- డి.వి.ఎస్. శాస్త్రి

అద్వైత చక్రవర్తి అయిన భగవాన్ శ్రీరమణమహర్షి అరుణాచలము ప్రపంచానికి ఆధ్యాత్మిక కేంద్రమని అభివర్ణించారు. భక్తుల కోసం మహర్షి ద్వైత దృష్టి అవలంబించి అరుణాచలునిపై తమిళ భాషలో స్తుతి పంచకాన్ని రచించారు. భగవద్రచితములైన ఈ స్తోత్రరాజములు భక్త్యావేశములో హృదయంలో నుండి ఉప్పొంగి వచ్చిన పీయూష ధారలు. వేదమంత్రములతో సరితూగే ఈ స్తుతిపంచకము అద్భుతా వహమైన శైలిలో రచింపబడింది. ముఖ్యముగా 'అక్షరమణమాల'లో మనకు పదపద స్వారస్యం, వివిధార్థస్ఫురణ, అమేయమగు ధ్వని, మహోన్నత భావములు దర్శనమిస్తాయి. చదివేవారి గ్రహణశక్తి

ననుసరించి వానిలో మహార్థాలు స్ఫురిస్తాయి. మాధుర్యం, హృదయాన్ని కరగించే భావోద్రేకం, మితాక్షరముల చేత ఆకర్షించే శక్తి ఈ గీతములో ఉన్నాయి. ఈ అక్షరమణమాలలో విరహార్త అయిన వధువు ప్రియుని వీడినట్లుగా మహర్షి రచించారు. విరహిణి దీనోక్తులు - అందుననూ భక్తి పరిపుష్పమయినశైలి, వివిధ భావములు - ఒకచో దీన, ముగ్ధ నాయిక; ఒకచో ప్రౌఢ, ఖండిత, ఒకచో స్తుతి, ఒకచో నింద; అంతటా రసబంధుర సుమనోహర భక్తి శృంగార మేళనం.

ఇటువంటి దివ్యమైన 'అక్షరమణమాల'ను తమిళభాషలోనే ఎందుకు పారాయణం చెయ్యాలి అన్న అంశమును విచారించుటయే ప్రస్తుత వ్యాసము యొక్క ఉద్దేశ్యము.

1. మనకు స్తోత్రములు వివిధ భాషలలో వ్రాయబడినవి ఉన్నాయి. వాటిని ఆయా భాషలలోనే పారాయణ చేయటం అలవాటు. ఉదాహరణకు వివిధ దేవీదేవతా స్తోత్రములు, సహస్రనామములు, అష్టోత్తరశతనామములు సంస్కృతభాషలో ఉన్నాయి. శ్రీ హనుమాన్ చాలీసా హిందీభాషలోను, షిరిడీసాయిబాబా హారతులు మరాఠీ భాషలోను ఉన్నాయి. అట్లే శాబరమంత్రములు మిశ్రమ భాషలో ఉన్నాయి. వీటిని ఆయా భాషలలోనే పారాయణ చెయ్యాలి. ఎందు కంటే శబ్దముల ప్రభావము అవి వ్రాయబడిన భాషలోనే ఉంటుంది. పారాయణకు అర్థము ప్రధానము కాదు. అక్షరధ్వని మాత్రమే, మంత్రాక్షర నాదమే ప్రధానము. అనువాదమునకు ఆ శక్తిగాని, పదముల బిగువుగాని రాదు. హనుమాన్ చాలీసాను, సాయిబాబా హారతులను అనువదించారు. అయినా వాటిని ఎవరూ కూడ అనువాద ములలో పారాయణ చెయ్యారు. ఏలననగా ఫలితము మూలభాషలో

పారాయణమునకే ఉంటుంది.

2. వేదమంత్రములను కేవలం పారాయణ చేస్తారు. దానిని ఘన, జట విధానములలో పఠిస్తారు. అక్కడ కేవలము మంత్రోచ్ఛారణమే ప్రధానము. స్వరము-ఉదాత్త, అనుదాత్తములు-ప్రధానము. స్వరస్థాయి ప్రధానము. అంతేకాని అర్థము కాదు. అర్థము తెలిసి వేద పారాయణ చేయువారు చాల అరుదు.

3. అక్షరమణమాలలో 108 గీతములు ఉన్నాయి. ఈ గీతములు వేదమంత్ర తుల్యములు మరియు నిత్య పారాయణ యోగ్యములు. వివిధ శబ్దములు శ్రవణానుభాగములుగా ప్రయోగింపబడినవి. ఈ గీతముల యందలి శబ్దములయందు ప్రాస, అనుప్రాసలు ఉండి పారాయణ చేయునప్పుడు ఒక 'రిథమ్'కు అనుసరించి వ్రాయబడిన ట్లుంటాయి. ఈ శబ్దతరంగ ప్రభావము వలన పాఠకుల హృదయాలు స్పందిస్తాయి. పారాయణము వలన ఆధ్యాత్మిక భావములు పఠించు వారల హృదయపు లోతులలోనికి చొచ్చుకొనిపోయి వారిని అంతర్ముఖులుగా చేసి, దివ్యలోకములకు కొనిపోతాయి. ఇది మంత్రాక్ష రములకున్న అద్భుతమైనశక్తి.

4. ఇటువంటి మహాద్భుతమైన స్తోత్రరాజమును భక్తి వాఙ్మయములో ఇంతవరకు చూడలేదని ఒక భక్తుడు చెప్పాడు. దానికి కారణం కేవలము అతడు పారాయణ చేయునప్పుడు పొందిన దివ్యానుభూతి.

5. అక్షరమణమాల శరణాగతి శాస్త్రము మరియు అనుగ్రహ శాస్త్రము అనగా యిందులో భక్తిమార్గమునందలి రెండు ముఖ్య విధానములు. *(సశేషం)*

# Bhagavan Sri Ramana, Sustainer of Spiritual Reality

Dr. S. Radhakrishnan, Former President of India

It is somewhat surprising that many students of religion assume that the religious seers, the true representatives of religious genius, belong wholly to the past and we to-day have to live on the memory of the past. If religion is a living truth, if it has any vitality, it must be capable of producing men who from time to time bear witness to the truth and confirm and correct from their own experience the religious tradition. In the Indian tradition, religion has not meant an imaginative or intellectual apprehension of Reality but its embodiment in regenerated living. Religion should energise our consciousness, transform our character and make us new men. The truly religious are those who have solid hold of the unseen Reality in which we ordinary men merely believe. They tell us that they have a direct knowledge of the Real of which we have indirect or inferential knowledge. For them God is an Abiding Fact, a Living Presence, and in the consciousness of this fact their whole existence is transformed.

It is our good fortune that we have with us to-day a living embodiment of God-centred life, a perfect image of the life divine in the mirror of human existence. Sri Ramana Maharshi is not a scholar; he has no erudition, but he has wisdom that comes from direct experience of Reality. The possession of this wisdom yields the fruits of spirit, love and purity, courage and humility, courtesy and holiness.

Sri Ramana speaks to us of the Divine which is the pure subject from which all objectivity is excluded. The "I" is different from the "me." The Self is not the body which perishes, not the senses which suffer the same fate as the body,

not life, mind or intellect. It is the pure Spectator, the Sakshin, which is the same in all. We get to realise it not by metaphysical theorising but by spiritual discipline. Reality impinges on the unreality of life and to discover reality, absolute concentration and consecration are essential. We have to still our desires, steady our impulses, tread the ethical path. We cannot see so long as our vision is engrossed in outer forms, but those who turn their gaze inwards behold it. No one can see properly so long as he remains divided and disintegrated in his consciousness. We must become inwardly whole and free. We cannot acquire this wholeness or integrity if we do not root out our selfish impulses. To see the Real and not merely the things of the world, the eye must be inverted. God is within us. Not comfort but control is happiness. "If any man will come after me, let him deny himself," says Jesus. Dedication to God means denial of the ego. We must empty the self in the abyss of God. This process is helped by the practice of unselfish service (*Nishkama Karma),* devotion (Bhakti), mind-control (Yoga), and inquiry (*Vichara*). Inquiry into self, religious worship, ethical service are means to this realisation. The end of all worship, *puja, japa, dhyana,* is communion with God. With increasing intensity in our devotion, the distance between the human and the Divine diminishes.

Indian thought believes in four stages of God-realisation: *salokya,* where God and the worhsipper dwell in the same world, *samipya,* where the devotee is near the Divine, *sarupya,* where the devotee assimilates more and more the forms and attributes of the Divine, and *sayujya*, where the devotee is united to the Divine.

When one discovers the Divine within oneself, one must discover it also in the outer world of men and things. God is both eternal silence and perpetual activity, the unmoved witness and the ground of all that is, the metaphysical Absolute and the

personal Lord. The Divine reveals itself anew in all life and existence. Nothing on earth is excluded from the Divine Consciousness.

Sri Ramana dwells not only in a world of pure subjectivity but has also a sense of the Infinite that is in all. As he has no selfish desires and no sense of agency, he enters into the world movement and carries out the functions expected of him by that Universal Spirit. Honour and dishonour, praise and blame, do not move him. Actions are not subject to the necessity of nature but are centred in the freedom of the Divine.

His very presence radiates peace and joy. He refashions the souls of those who look to him for help. With keen psychological insight he understands the needs of those who approach him and satisfies them. He loves all beings as he loves himself and cannot rest until everyone mirrors the Divine in his life.

If the world is to be saved, it can only be by the intrusion of another world into it, a world of higher truth and greater reality than that which is now submerged by the overwhelming discords and sufferings of the present time. Our failure to develop contact with this world of Reality is the cause of our malady. Men like Sri Ramana recall us to that larger dimension of Reality to which we really belong, though we are generally unaware of it.

(This is an abridged version of the article that appeared in The Golden Jubilee Souvenir, published by Sri Ramanashramam on 1st September 1946).

* * *

# ON THIS GOLDEN JUBILEE DAY
## 1st September, 1946

Ethel G. Merston

**This day, just fifty years ago,**
**What did it to the world portend?**
**Who marked it when one slender youth**
**From out his home slipped? Did it send**

**A ripple through the Cosmic Mind**
**Of joy that once again a man**
**Was formed who knew his destiny,**
**And would fulfil his Self-Lord's plan?**

**The slender youth, who trudged on foot,**
**For lack of fares, towards his goal,**
**Kept straight, nor looked to right nor left**
**Until the happy day His Soul,**

**His Self, dissolved his mind's mirage**
**And spread in all-pervading-ness**
**Throughout the world of forms,**
**Absorbing them. How then, address**

**Him from this world of forms? There is,**
**He says, but one and only way:**
**"Seek ME, thy SELF, within the depths**
**Of thine own heart." And so, one day,**

**He promise makes, that by His Grace,**
**If effort is made and will is used**
**To focus mind on Self alone,**
**Our minds will sink and vanish, fused**

**With Him, and me, and selves of all.**
**Thus on this Jubilee of His We thank Bhagavan, our Lord, our Self,**
**The only "I" we know that IS.**

**We thank Him, and are fain to wish**
**His form may long with us remain,**
**Although we know He is within,**
**The Lord of all, Immortal, One.**

(Golden Jubilee Souvenir, 1946)

* * *

## Desirelessness alone leads one to Shanti

Speech by Dr.K.Subrahmanian

In Bhagavatam, there is this interesting story about Yayati. Yayati was a king and he was married to the daughter of Sukracharya, the Guru of Asuras. On knowing that Yayati was unfaithful to his daughter, Sukracharya cursed him. He said, "Oh king, you will lose your youth. You will become an old man." Yayati, realizing his mistake, begged Shukracharya to relax his curse as he still wanted to enjoy life. Sukracharya relented and said, "I can't re-call my curse but if somebody is prepared to take your old age in exchange of his youth, it is all right."

So, Yayati requested all his children one by one to take his old age but no one was prepared to do it. Why would they do it? The person who in the end agreed to do this was the youngest son named Kuru. Yayati was grateful to Kuru for exchanging his youth and Yayati made him his successor, in spite of being the youngest in line. Yayati enjoyed himself for many many years, and finally decided to give back his youth to Kuru and take on his old age. The son was so marvelous, he said, 'Father, why don't you enjoy yourself for some more time, till you feel

satisfied fully? I am alright as I am!" This is when Yayati utters these extraordinary words:

न जातु कामः कामानां उपभोगेन शाम्यति।

हविषा कृष्णवर्त्मेव भूय एव -अभिवर्धते।।

*Na jaatu kamah kaamaanaam upabhogena shaamyati; havishaa krishnavartmeva bhooya eva abhivardhate.*

(Bhagavatam-9th Canto)

When you pour ghee into Agni, it leaps up. When you pour more ghee, then the flame is higher. You cannot quench the fire by pouring more and more ghee. In the same way, if you try to fulfill one desire, another one comes up. If you fulfill that desire, another one comes up. Yayati used the term *Havis*; Bhagavaan used the modern term when he said, " if you think that you can put out desires by fulfilling them, it is like trying to extinguish fire by pouring petrol into the fire. If the petrol is too much you yourself may be destroyed!"

In great jnanis there is no desire of any kind whatsoever. Talking about them, Sankara says :

वेदान्त वाक्येषु सदा रमन्तो भिक्षान्न मात्रेण तु तुष्टिमन्तः

*Vedaanta vaakyeshu sadaa ramanto;*

*bhikshaanna matrena tu tushtimantah* (YatiPanchakam)

The jnani appears to be like any one of us, he sits under a tree, does not worry about anything. We think he is wasting his time. Can we waste time like that even for one hour, sitting under a tree? We should not think that he is wasting time because Sankara says he is always very happy, *sadaaramanto,* absorbed in the *Vedaanta Vaakyaas* like " *Tat tvamasi! Aham Brahmaasmi!*"…..

He is happy to beg for food - *Bhikshannam* - and whatever is given, he eats. He does not go to the same house twice. He finds supreme happiness not from outside but from within.

Who are these people? These are the people who don't have any desire of any kind whatsoever. Their only motive is compassion for us. They are not interested in this, or that. They concentrate on that *Maheshwara* within. And such people are very rare.

Last seventeen *slokas* of the second chapter of the Bhagavad Gita talk about the characteristics of a ***sthitapragna***, a jnani. Krishna, himself being a jnani, is able to describe who a *sthitapragna* is, in the last but one sloka :

**आपूर्यमाणं अचलप्रतिष्ठं समुद्रमापः प्रविशन्तियद्वत्**

**तद्वत्कामाः यं प्रविशान्ति सर्वे स शान्तिं आप्नोति न काम कामी**

*Aapuryamaanam achalapratishtham Samudramaapah pravishyanti yadvat*

*Tadvatkaamaa yam pravishanti sarve Sa shantim aapnoti na kaama kamee*

So many rivers go and enter the ocean, (*samudra*), but there is no change in its level, it is always full, (*Aapuryamaanam*). The rivers lose their identity and become one with the ocean.

Vedaanta Desika , the great Vaishnavite Acharya, has written that though he is repulsive like the drainage water, on joining the Ganges, he has also become Ganges ! Great people, out of humility, refer to themselves in this fashion.

Desires from outside come to a jnani and join him - he has no desires of his own. The desires coming from outside become part of him but they do not affect him just as the rivers do not make a change to the level or the nature of the ocean (*tadvatkaamaa yam pravishanti*)

*Sashantim aapnotina kaama kaami,* that jnani is always peaceful. Not others who are all the time affected by desires.He is always calm, full of shanti. He does not want anything.

* * *

## The Question "Who am I?" - A spring Board

Donepudi Venkaiah

Reality is literally indescribable, but it can nevertheless be indirectly pointed to. Basically this is done in three different ways – the analogical, the negative and the injunctive ways. The first way, the analogical way describes reality in terms of what it is like. It uses positive and finite qualities to hint at or point to the absolute, like omnipotence, omnipresence, omniscience, infinite being, infinite Consciousness, Supreme bliss and so on. The second way, the negative, describes in a negative way – not this, not this (*neti, neti*) and explains that *Brahman* is without any describable qualities. This is likened to sculpture – the finished product is arrived at only by chipping away all obstructions. These two ways are attempts to define or discuss Reality which will not submit, however, to analysis or codification.

The third way is the injunctive way, which is an invitation in the form of a set of experimental rules to discover Reality as one's own self. This way is comparable with cookery. The taste of a cake, although literally indescribable, can be conveyed in the form of a set of instructions called recipe. It is also comparable with music. The composer writes down a set of commands, which if obeyed can result in a reproduction of the composer's original experience. The third way is not a description, not an analysis or an argument to be proven. It is an instruction to make an experiment which awakens the non-dual mode of knowing, i.e., experiencing Reality intimately and directly.

These three ways, the analogical, the negative, and the injunctive, suggest respectively what Reality is like, what it is not, and what one can do to reach it or realize it. None can say what reality is like, because any statement about reality must be meaningless or self-contradictory as the statement itself is a

part of Reality i.e., referring to itself as well. Any statement that tries to say something about itself will contradict itself e.g., "This statement is false." Therefore, all these ways are like the finger pointing to the moon and therefore one should not confuse the finger with the moon itself (1).

Bhagavan Sri Ramana Maharshi taught mainly the third way, the injunctive way, which is the way of Self-enquiry carried on in the form of the question, "Who am I?" The question "Who am I?" acts like a spring board for the mind to jump high so as to dive deep into the waters of the Heart. It is a device, like a rocket-launcher, to shoot the mind high, beyond the gravitational pull of the ego, viz., 'I am the body idea'. The question lands us, as it were, on a vantage point (2) and brings about a paradigm shift in the field of our vision, a shift from our earlier tunnel vision to an infinitely enlarged vision. There is dramatic change in our entire outlook towards everyone and everything around us. Our fleshy eye is transformed into the infinite eye of wisdom the eye of grace, through an inner gesture.

We find the power of attention with its four dimensions - attention to seen, attention to the seer, attention to itself (Self-attention), and attention remaining as it is – becomes a doorway to Self- experience. We live in the body as though it belongs to someone else, like Sankara in Amaruka's body.

(1) Spectrum of Consciousness by Ken Wilbur

(2) The vantage point is the universal stand point, (Mountain Path – July – September 2012)

* * *

**"What is Maharshi's Gaze but a magical wand, which evokes a hidden world of unexpected splendour before my profane eyes ?"** - Paul Brunton

* * *

# Effort and Grace

V.Krithivasan

In Mundakopanishad, there is a famous passage which goes like this: "This Atman cannot be obtained by expounding the Vedas (or by the study of Vedas); nor by intellect ; not even by much hearing of the sacred lore.".

**नायमात्मा प्रवचनेन लभ्यः न मेधया न बहुना श्रुतेन**

**(**Naayamaatma pravachanena labhyah,

Na medhayaa , Na bahunashrutena)

Then it goes on to say,

**यमेवैष वृणुते तेन लभ्यः**

***Yamevaisha Vrunute tena labhyah***

This is a key sentence, central to our theme. There can be two interpretations to this statement, but they contradict each other!

1. He who chooses to seek the Atman, obtains It.
2. By him it is attainable whom It (Atman) chooses.

According to scholars, Sri Sankara has interpreted it to mean the former and Sri Ramanuja the latter.

The first interpretation implies that if a seeker makes efforts, he will be able to get Self-Realisation. The second one implies that Atman chooses whom It will and Realization is bestowed by Grace, not achieved by effort. The first interpretation raises the question, "Is Grace needed at all?" And the second interpretation raises the question, "If Grace alone bestows Mukthi, why make efforts?"

After Bhagavan's *Mahanirvan,* it seems Sri N. Balarama Reddy visited Maa Anandamayi in Calcutta and posed this question to her, "Which interpretation is correct?"

Though she was not a person known for erudition in scriptures, being a jnani, she replied with a smile, "Both are correct!" Well,

this answer appears to add to the confusion! But not when we carefully analyse Bhagavan's statements on various occasions.

To start with, we need to understand the nature of 'effort' or sadhana that Bhagavan advocates. Self-realization is not something new to be achieved but an eternally existent state to be discovered or revealed. Just like clouds hiding the sun or moss covering up clear water, Reality remains covered up by ignorance. Bhagavan says, "We loosely talk of Self-realization, for lack of a better term. But how can one realize or make real that which alone is real? **All we need to do is to give up our habit of regarding as real that which is unreal.** All religious practices are meant solely to help us do this. When we stop regarding the unreal as real, then reality alone will remain, and we will be that." (Day by day with Bhagavan).

Again, he says, "*Sadhana* is necessary but for what purpose? The Self is there at all times and at all places. So there is no need to try and get it from somewhere else. *Sadhana* is only to get rid of the bodily and other illusions which are in the way of the self standing up as Self. This delusion arises only by thinking that this bodily world is real, instead of looking at the Self, which is real. ***Sadhana* is only to get rid of this illusion"**( Letters, 68)

Hence, efforts pertain to removal of ignorance. In other words, the obstruction called ego has to be removed. In order to do that, one has to develop understanding and 'will-power' to engage persistently, determinedly and skilfully in identifying all the ingredients that have created the illusory ego and remove them. Sounds logical - but immediately it can be pointed out that the individual self that is tasked with removing the ego is none other than the ego! It amounts to saying that the ego sets up the hunt to catch itself and destroy itself and in the process, discover something beyond itself! Paradoxical, is it not? Bhagavan says, "The 'I' casts off the illusion of 'I' and yet remains as 'I'. Such

is the paradox of Self-Realisation. The realised do not see any contradiction in it." (Talks 28).

Let us now move on to Grace. When Kapali Sastriar asked this question, "Can I dispense with outside help and by my own effort get to the deeper truth by myself?"Bhagavan's answer was, " The very fact that you are possessed with **the quest of the Self, is a manifestation of divine Grace**. It is effulgence in the Heart, the inner Being, the real Self. It draws you from within. You have to attempt to get in from outside. Your attempt is the earnest quest, the deep inner movement is Grace. That is why I say, **there is no real quest without Grace nor is there Grace active for him who does not seek the Self. Both are necessary.**" (Sat - Darsana Bhashya)

He emphasizes it again in these words: "**Divine Grace is essential for Realisation.** It leads one to God-realisation. But such Grace is vouchsafed only to him who is a true devotee or a yogin, who has **striven hard and ceaselessly on the path** towards freedom."(Talk 29)

From these utterances, it is reasonable to conclude that as long as one feels that he is an individual with limitations, he will have to begin making efforts to know the Truth behind himself and the world in which he moves about and has his stay. This is because, sooner or later he will find imperfection in his circumstances. All his desires and expectations will not come to fruition, as this is the way of life. When he begins the quest for total satisfaction or happiness, he has to necessarily take up spiritual pursuits and to engage in s*adhana* that will remove all obstructions to his total happiness. As *sadhana* progresses, he reaches a stage where he finds that he is helpless to complete the journey without divine help.

Referring to this stage Bhagavan says, "When the mind comes to the end of its resources and stands baffled before the

unanswerable question, then **a Higher Power takes charge of the mind and the Self stands revealed, the Real, the Wonderful."** (Krishna Bhikshu's reminiscences). The last of the *vasanas* cannot be eliminated by the individual's efforts.

Again, in a conversation with a Parsi devotee, Bhagavan says, "All you need to do is find the source of the ego and abide there. **Your efforts can extend only thus far**. Then the Beyond will take care of Itself. You are helpless there. No effort can reach it" (Talks 197)

In the final stages of *sadhana* the *sadhaka* has to be aware of the fact that ego's existence only gets prolonged by the desire to make efforts to 'get Realisation'. Now, the mind has to necessarily give up all further efforts; it merely has to remain still. When all desires, including the desire for Moksha are given up, the Higher Power takes over. Grace, in the end, burns up all the props of the ego. The salt doll dissolves in the ocean. The unreal, which never had any existence to begin with, is transcended to reveal the Glory of the Self.

The initial stage of the quest is characterized by persistent effort and the final stage is defined by patient wait for Divine Grace.

We can see that the reply of Maa Anandamayi that 'both are right', is no longer a puzzle.

* * *

**One may be born a man, or a god or an animal or a mosquitoe or a cow or a worm or a bird or any other creature. What does the body matter if the mind takes delight in the flood of supreme bliss brought by the remembrance of Thy Lotus Feet?**

( Sivananda Lahari by AdiSankara –V10)

* * *

# Pitfalls in Seeking 'Precedents' from the Dialogues

Vimal Balasubrahmanyan

When we seek answers to our own questions and doubts by reading Bhagavan's dialogues with devotees, a word of caution is needed. His response to one person may be the very opposite of what he said to someone else. Which of the two would be the answer for us?

Only by acknowledging our own motives (and bias) can we recognize the answer meant for us. If we merely want an 'endorsement' from Bhagavan to justify some rigid ego-driven opinion we already have, we fall into error— the error of latching on to whichever answer says we are 'right' and someone else is 'wrong'. This does not help our growth or increase our understanding.

Besides, we cannot assume that Bhagavan's instructions to certain devotees, in specific situations, are his 'universal' teachings to all people. Without knowing the context, why he said something, and to whom, if we mechanically 'look up' the dialogues We cannot fruitfully seek and find the teachings we need. To proclaim that 'Bhagavan says so' just to 'prove' a point is as dogmatic as saying 'the sastras say so'.

To one person Bhagavan said it is 'good' to do traditional religious rituals. To another he said it is not necessary. And to yet another he actually said, 'you can stop doing all this'.

Bhagavan encouraged Annamalai Swami to observe 'mouna' for a while during his sadhana. Chadwick too at a certain stage wanted to take a vow of silence to discourage the people who were bothering him. But Bhagavan discouraged him. Perhaps Chadwick needed to face and deal with the irritations, perhaps

Annamalai Swami benefited by avoiding unnecessary conversation.

Annamalai Swami recalls that Bhagavan ignored the custom of fasting during an eclipse, while Chadwick writes that Bhagavan did not eat during eclipse time! In the first instance Bhagavan told the devotees present, 'let's eat, this eclipse cannot harm us'. In the second instance he explained that the stomach does not digest well during eclipse time.

As I understand it, Bhagavan says that eclipses are not to be feared, the planets have no power against us. He also says fasting during an eclipse is good for health, and like other food disciplines, it is a helpful aid but not a religious 'law' to be imposed on everyone. Obviously Bhagavan himself did fast at some point of time and himself ignored the 'rule' at some other point of time.

Times change, and old questions emerge in new forms, and we cannot always find 'precedents' in Bhagavan's dialogues to give us solutions. However, by reflecting constantly on Bhagavan's life and teachings we can imbibe and absorb his own approach to all issues. This enables us to have that 'gut feeling' which tells how to respond appropriately in different situations. Bhagavan shouldn't be 'consulted' like an encyclopedia, by 'looking up' the index of the books in a mechanical way. Learning from him is a continuous process of study and reflection.

* * *

**Renunciation and Realisation are different aspects of the same state. Giving up the non-Self is Renunciation. Inhering in the Self is Realisation**

**– Sri Ramaana Maharshi**

* * *

## An ‘I” for an ‘I-I’

By Ms.Suchitra

**Having barked up so many wrong trees,**
**At the sense of “I-I-I-I”, NOW**
**happily freeze,**
**Through that tiny keyhole, blows the**
**immortal breeze**
**That knows no sloth, and doth not cease,**
**No need to go 'fore it on bended knees,**
**In it are all the Golden Keys,**
**To magic doors and silver cities**
**Of atmajnanas natural ease,**
**What can one say of it? But that, “it IS, it IS ... it IS”**
**This mystic “I” cloud, do prayerfully seize!**

(The author is an active participant in Harsha Satsang, a mail group dedicated to Bhagavan’s Teachings)

* * *

## Bhagavan’s Logic

A long term inmate of the ashram somehow formed an illicit relationship with a woman in the town. Her relatives came to know of this, and decided that he deserved to die. So they caught him and shut him up in a room, planning to kill him at an opportune time. He managed to escape from confinement, and ran to Bhagavan. His enemies chased him, but did not dare enter the ashram premises. Bhagavan assured the man that he would be safe in the ashram and enquired about the circumstances that resulted in his having to run for his life. The man confessed all his sins and stood trembling before Bhagavan. Bhagavan looked at him with great compassion and said, “There is no need for fear now. Go and sleep.”

But the other people in the ashram were against sheltering this man in the ashram premises. They were afraid that it might tarnish the reputation of the ashram. So they tried to convince Bhagavan to throw him out.

Bhagavan said to the man, “You did something wrong, and you got caught. Many of the people here have also committed mistakes, but they did not get caught. Now that your mistake has been found out, these people refuse to let you stay here, fearing for their own safety and reputation. What to do!” Hearing Bhagavan’s words and feeling rather ashamed of themselves, the others dispersed, but the man felt uncomfortable in the ashram. He left the place and went to Kumbakonam, where he stayed for a while.

In a few months, however, the man returned to Tiruvannamalai. Hesitant to meet Bhagavan or his devotees, the man stayed in Palakothu. One day, on a visit to Palakothu, Bhagavan saw him there and said, “Why are you staying here? Come to the ashram and stay with me in the hall.” So the man came to the ashram and took up the job of a hall attendant. When the other devotees protested against this, Bhagavan said firmly, “See, this man came to us in search of the truth. All he wanted was to devote himself to spiritual pursuits. But we put him in charge of the ashram stores, and this made it necessary for him to go to town regularly, for purchasing vegetables and groceries. It was because of these frequent visits to the town that he developed the relationship with that woman.So actually, we are responsible for his bad behavior. If only we had allowed him to stay peacefully in the hall, he would have been content to devote his time to spiritual matters, listen to some spiritual advice, and would never have gone astray. So we should accept our responsibility, and allow him to stay here.” Nobody could refute Bhagavan’s logic! (From RamanaThiruvilayadal Thirattu, a Ramanashramam publication)

**Following are the Executive Committee Members of Sri Ramana Kendram for the year 2016-17**


Sri. P.Raghavender (President)
Sri. M.Hari Krishna Reddy (Vice President)
Sri. J.Vivek (Secretary)
Sri. A.V.S. Sridhar ( Jt.Secretary)
Sri. N.S.Rammohan (Treasurer)

**Members**

Sri. J.Krishna Rao
Sri. K.Gopala Krishna Gokhale
Sri.J.Yadaiah
Smt. Sneha Choudhury
Smt.K.Sireesha
Sri. DurgaPrasada Rao Gorti
Sri.M.Venugopal
Sri Sarath Chandra


---

**Life Subscription (15 years): Rs.500/- Annual Subscription: Rs.50/-** (Cash/M.O./ D.D./Cheque only), favouring **Sri Ramana Kendram - General Fund, Hyderabad.** Add Rs.15/- for outstation cheques. Outside India **U.S.$125. (Life) U.S. $ 10 (Annual).**

Donations in favour of Sri Ramana Kendram, Hyderabad are exempt (50%) from Income Tax under Section 80G.

Address of Sri Ramanasramam: Tiruvannamalai, Tamilnadu-606 603.
Ph.04175-237200, Office No.: 04175-236624
email: ashram@sriramanamaharshi.org
For Accommodation: email: stay@gururamana.org
Mobile: 09244937292, website: www.sriramanamaharshi.org


Printed and Published by **Sri P. Keshava Reddy** on behalf of **Sri Ramana Kendram** and printed at Reddy Printers, 1-9-809, Adikmet, Hyderabad - 500 044 and published from **Sri Ramana Kendram** at 2-2-1109/A, Batakammakunta, Hyderabad - 500 013, Editor (Telugu) : **Sri S.V. Rajeswar** and Editor (English) **Sri V. Krithivasan**

**శ్రీ రమణ జ్యోతి**
అక్టోబర్ 2016

**Sri Ramana Jyothi**
October 2016

ఈ సంచికలో ...

IN THIS ISSUE ...

| | | | |
|---|---|---|---|
| 1. | సంపాదకీయం | | 3 |
| 2. | కె.యస్. గారి 35వ ప్రవచనం | తాడిమేటి సత్యనారాయణ | 5 |
| 3. | శ్రీ శంకరాచార్య | పింగళి సూర్యసుందరం | 9 |
| 4. | ఆత్మసాక్షాత్కార సూత్రాలు | పింగళి సూర్యసుందరం | 12 |
| 5. | కావ్యకంఠ వాసిష్ఠ గణపతి ముని | కాట్రావులపల్లి సుబ్బలక్ష్మి | 17 |
| 6. | శ్రీ భగవాన్ పాద సన్నిధిలో | జి. శ్రీహరిరావు | 21 |
| 7. | భగవాన్ అష్టోత్తర శతనామావళి | దుర్గా రామమూర్తి | 24 |
| 8. | తమిళ అక్షరమణమాల | డి.వి.ఎస్. శాస్త్రి | 29 |
| 9. | బాలల కోసం | పామరాజు వెంకట లావణ్య రావు | 32 |
| 10. | Compassion is the Heart.... | Dr. K. Subramanian | 34 |
| 11. | The Omniscient one | | 37 |
| 12. | Who are you, Friend? | Swami Sivananda | 38 |
| 13. | "Can there be two 'I's ?" | V. Krithivasan | 41 |
| 14. | Bhagavan's teaching to .... | Vimal Balasubrahmanyan | 44 |
| 15. | Heart *Mantras* | | 46 |
| 16. | Swamy is Everywhere | .. | 48 |
| 17. | The Lion and the Mouse | Sneha Chowdhury | 50 |

**శ్రీ రమణజ్యోతి వ్యవస్థాపకులు : కీ॥శే॥ డా॥ కె. సుబ్రహ్మణియన్**
**(వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీరమణకేంద్రం)**

**Editorial Board:** Telugu: **S.V. Rajeswar** (Editor), **P.V. Lavanya Rao, K. Subbalakshmi**
English: **V. Krithivasan** (Editor), **N.S. Ramamohan, Sneha Choudhury**

# సంపాదకీయం

శ్రీ శంకర భగవత్పాదులు తన మాయా పంచకమ్ మొదటి శ్లోకంలో ఇలా అంటారు.

నిరుపమ నిత్య నిరంశకేఽప్యఖండే
మయిచితి సర్వవికల్పనాది శూన్యే
ఘటయతి జగదీశజీవ భేదం
త్వఘటిత ఘటనాపటీయసీ మాయా ॥

తా॥ నేను నిత్యుడను; నిరుపముడను; నిరంకుశడను; అఖండ స్వరూపడను; జ్ఞానస్వరూపడను. ఇట్టి సంకల్ప వికల్పనాది శూన్యుడనగు నా యందు మాయ జగత్తు, ఈశ్వరుడు, జీవుడు అను త్రిపుటీ భేదమును కలుగ జేయుచున్నది. మాయ అఘటిత మైన దానిని ఘటింప జేయుటలో పటియసి గదా!

ఈ సర్వ వ్యాప్తమైన మాయను అధిగమించ గలగటం మహా పురుషులకు, కారణజన్ములు అయిన భగవాన్ శ్రీరమణ మహర్షి వంటి జ్ఞానులకు మాత్రమే సాధ్యమవుతుంది. శ్రీ అరుణాచల క్షేత్రంలో వారు నాలుగైదు చోట్ల వుంటూ చేసిందేమిటి? ఈ విషయంగా భగవానే చెప్పిన మాటలున్నాయి.

“నేను ఎన్నడూ ఏ సాధనా చేయలేదు. సాధన అంటే ఏమిటో నాకు తెలియదు. చాలాకాలం తర్వాతనే సాధన అంటే ఏమిటో దానిలో ఉన్న వివిధ విధానాలూ, నేను తెలిసికోవడం సంభవించింది. వేరే వస్తువు నాకంటే భిన్నంగా ఉంటేనే దాన్ని చింతించడం జరుగుతుంది. పొందడానికి ఒక గమ్యం ఉంటేనే నేనా గమ్యాన్ని చేరుకునేందుకు సాధన చేయాల్సి ఉంటుంది. నేను కోరదగింది ఏదీ లేదు. నేనిప్పుడు కళ్ళు తెరిచి కూర్చున్నాను. అప్పుడేమో కళ్ళు మూసికొని కూర్చుండే

వాణ్ణి. అంతే తేడా. అప్పుడు కూడా నేనేమి సాధన చేయలేదు. నేను కళ్ళు మూసుకొని కూర్చోవడం చేత నేను సమాధిలో ఉన్నానని జనం తలచేవారు. నేను మాట్లాడకపోవటం చేత వారు నేను మౌనంలో ఉన్నానని అనేవారు. వాస్తవం ఏమిటంటే నేనేమి చేయలేదు. ఒకానొక మహోన్నత శక్తి నన్ను వశం చేసికొంది. నేను సంపూర్ణంగా దాని చేతిలో ఇమిడి ఉన్నాను. ఆత్మ నిశ్చలంగా ఉన్నట్లుగా ఉంటే లభిస్తుంది కానీ, కర్మ వలన కాదు''.

ఇదీ భగవాన్ చేసినాడని మనం అనుకుంటున్న 'సాధన'లోని అంతరార్థం. వారికి ఒక సుముహూర్తంలో అది సిద్ధించింది. ఇక దాన్ని విడువకుండా అందులోనే ఉండిపోయారు. అందుకని వారికి చేరడానికి, పొందడానికి ఒక గమ్యం లేకపోయింది.

భగవాన్ అందుకే తాను ఎవరి శిష్యుడనని చెప్పలేదు. అలాగే తాము ఎవరికీ గురువునని చెప్పలేదు. అంతా ఆత్మయే అయినప్పుడు, గురు-శిష్య ద్వైత మెక్కడుంటుంది?

ఆయన ఎప్పుడూ బాధించలేదు కాని ఆయన సమక్షంలో ఆయన మౌనంలో ఆత్మజ్ఞానాన్ని పొందినవారు ఎందరో.

తాను ఆత్మ లేక బ్రహ్మ వేరు అన్న భావాన్ని కలుగజేసే మాయను ఛేదించగలిగే వరకు జీవికి జీవన్మరణ వలయము నుంచి ముక్తి దొరకదు. తానే ఆత్మయని సత్యమును గ్రహించి, జరుగుతున్న కర్మలు వేనికిని తను కర్త కాదని ఎరుక గలిగి నప్పుడు సాధన లేకుండానే తన సహజ స్థితిని మానవుడు పొంద కలుగుతాడు.

(పై విషయాలు డా. పోతుకూచి సుబ్రహ్మణ్య శాస్త్రి గారి ''శ్రీ మచ్ఛంకర భగవత్పాద చరిత్ర'' మరియు శ్రీ ముదిగొండ వీరభద్రయ్య గారి ''భగవాన్ స్వీయ కథనాలతో శ్రీరమణ మహర్షి జీవిత చరిత్ర'' నుంచి సేకరింపబడినవి).

# నిన్నెవరెఱుగు వారరుణా చలా

ఆంగ్ల మూలం: డా॥ కే.యస్. గారి 35వ ప్రవచనము
తెలుగు అనువాదం: తాడిమేటి సత్యనారాయణ

ఓంకార వాక్యార్థయుత్తమ సమహీన ।
నిన్నెవ రెఱుగు వారరుణాచలా ॥

అరుణాచలా! నీవు ఓంకార స్వరూపుడవు. నీకు సమానులెవ్వరూ లేరు. నిన్నెవరు ఎఱుగగలరు? నిన్ను ఎవరైనా ఊహించగలరా అరుణాచలా?

అంటే భగవంతుని మనం అర్థం చేసుకోగలమా? పరిమితమైన మనస్సుతో అర్థం చేసుకోలేము. ఎవరైనా సాగరాన్నంతా చూశాను అని చెప్పుకోగలరా? సాగరం యొక్క ఒక భాగాన్ని మాత్రమే చూసి సముద్రాన్ని వర్ణించగల్గుతున్నాము. భగవంతుడు ఓంకార స్వరూపుడు. ఓమ్ ఒక శబ్దం. అందుండి జనించిందే ఈ జగత్తు. ఆ శబ్దమే లేకపోతే ఈ లోకమే లేదు. ప్రథమమయిన శబ్దం ఓంకారమని మన నమ్మకం. ఆరంభంలో (In the beginning is the word) మాట అని బైబిల్ చెబుతున్నది. అదే శబ్దం. శబ్దం లేని ఈ లోకాన్ని ఊహించుకోగలమా? దాని వల్లనే ఎన్నో పనులు జరుగు తున్నాయి. శబ్దం లేనిదే సందేశాలు, వార్తలు ఏమీ ఉండవు. ఉండజాలవు? దిశా నిర్దేశాలు కూడా ఉండవు. అంతేకాదు మనలో వినికిడి లోపం ఉంటే మన వెనుక ఎవరు వస్తున్నారో, ఒక వాహనం ఏదైనా (car/vehicle) వస్తున్నదా ఇవేమీ తెలియవు. చెప్ప వచ్చేదేమంటే ఈ లోకమంతా శబ్దమయం.

నిశ్శబ్దం గురురూపమంటారు. ఆ పదాలను అర్థం చేసుకోవాలంటే దీనికి అతీతంగా పోయి ఈ విశ్వాన్ని అర్థం చేసుకోవాలి. కారణం శబ్దం నిశ్శబ్దం నుండి జనిస్తోంది. నిశ్శబ్దం నుండి శబ్దం అది తరిగి నిశ్శబ్దంలో

లయమైపోతోంది. నామ రూప మయం ఈ ప్రపంచం. ప్రతి వ్యక్తికి ఒక రూపం, ఒక నామం ఉంది కదా! కనుకనే శ్రీ భగవాన్ "నానా రూపమయమైన లోకమే నీది ఓ అరుణాచలా!" అని అంటారు. విశ్వమంతా చూడబడినవి, చూడబడనివి, నక్షత్రాలు, సూర్యులతో నిండినది. అట్టివి ఎన్నో ఉన్నాయి. మనకి దీని వలన అర్థమయింది ఏమిటి? తెలిసి కొన్నది కొంచమే యని. మనకి తెలిసిన విషయ జ్ఞానం అతిస్వల్పం.

ఈ భూమిపై కొన్ని ప్రాంతములలో వర్షాలు, కొన్ని ప్రాంతాల్లో వర్షం లేమి. ఆఫ్రికాదేశంలో విపరీతమయిన వర్షాలు అందువల్ల ప్రజలు ఎంతో ఇబ్బందికి గురి అవుతున్నారు. వేలకొలది పిల్లలు సూడాన్, సొమాలియా, కెన్యా, జాంబియా, జింబాబ్వే దేశాలలో మరణిస్తున్నారు. దానికి కారణం క్షామం, దుర్భిక్షం, అనావృష్టి. యూరోప్ దేశంలో వేసవి కాలం. కాని యూరోప్ అంతా వర్షపాతం. సూర్యుడు కనబడతాడేమో ననే ఆశ యూరోపు వాసులకు. సూర్యకిరణాలు సోకాలని ఎదురు చూస్తారు అక్కడి ప్రజలు. ఇంగ్లండులో అదే సమయం చాలా వేడి. వర్షం రాకూడని సమయంలో వర్షం పడటం, కావాలనుకొన్నప్పుడు వర్షాలు లేకపోవడం. ఇదీ సమస్య కాదు ఇది రహస్యం. ఇందు మన విషయజ్ఞానమెంత? ఉపగ్రహాల నుండి తీసిన ఫోటో ద్వారా రాబోయే రెండు మూడు దినాలలో వాతావరణం ఫలానా విధంగా ఉంటుందని కొంత మేరకు చెప్పగల్గుతున్నారు. జరుగబోయే దాన్ని ఊహించి చెప్పడం కష్టం. అట్లాగే మనిషి ఇంకొక మనిషిని అర్థం చేసుకోగలడా? చాలా కష్టం. మన కుటుంబ సభ్యులని అర్థం చేసుకోవటమే అత్యంత కష్టమైన పని. ఇక ఇతరులని అర్థం చేసుకోవటం ఎట్లాగ? ఇదే సమస్యలను సృష్టిస్తుంది. దీనికి పరిష్కారం ఉన్నదా?

ధనికుడయినా పేదయినా ప్రతి ఒక్కరూ సమస్యలతో బ్రతుకు తారు. కాని ఇతరుల సమస్యలు మనకు అతి స్వల్పమనిపిస్తాయి.

ఒకనికి మాత్రం తన సమస్య చాలా క్లిష్టమయినదంటాడు. మన సమస్యలను ఇతరులతో పంచుకొని మాట్లాడితే కొంతవరకు ఊరట కల్గుతుంది. మన సమస్యలను ఇతరులతో పంచుకొంటే సగం భారం తీరుతుందట. ఆనందాన్ని పంచుకొంటే అది రెండింతలు పెరుగుతుందని ఒక ఆంగ్లసామెత. అంటే మన సమస్యను ఇతరులతో చెప్పుకొనకపోతే మనకు ఎంతో ఉద్రిక్తతగా ఉంటుంది. క్రుంగి పోతాము. అపుడు పూజ, జప, ధ్యానాదులను ఆశ్రయిస్తాము. అవి మనస్సుకు ఊరటనివ్వటానికి ఏర్పరచినవి. మన సమస్యలలో మునిగి పోయి ఇతరులను మరచి పోతాము. ఇతరులకు ఏదో కొంత సహాయం చేయాలనే ఆలోచన కూడా ఉండదు. మన చుట్టూ ఎందరో నిస్సహాయులుంటారు, లేని వారుంటారు వారికి ఏదైనా చేయగలిగితే మనకు, వారికీ కూడా కొంత ఉపశమనం కల్గుతుంది. వీలయినంత వరకు ఇతరులకు ఎంతో కొంత చేయగలగాలి. అది చాలా ఉపశమనాన్నిస్తుంది. మన సమస్యలను మరువగల్గుతాము. మన సమస్యలను గురించే ఆలోచిస్తూంటే ఉపశమనము కలుగదు. మరొకరికి ఇవ్వడం వలన వారి ఆశీస్సులు మనకు లభిస్తాయి. అవి మనం ఆశించకుండానే లభిస్తాయి. ఎదుటివాడు భగవత్స్వరూపం కాబట్టి ఆ ఆశీస్సులు భగవంతుడిచ్చినట్లే. భగవాన్ శ్రీరమణులు ఈ మాటే అన్నారు. ఒకనికి ఏదైనా ఇస్తే అది నీకు నీవు ఇచ్చు కొన్నట్లే యని అది ఏదైనా సరే. అది ఇతరుల దయవలనే కల్గుతుంది. కనుక ఇతరులకు అవసరమైన సమయంలో చేయడానికి భగవంతుడు మనకు ఇచ్చిన ఒక సదవకాశమనుకోవాలి. ఆ నమ్మకం కూడా భగవంతుడే ఇవ్వాలి. అంతేకాని నా కుంది కనుకనే నేను ఇతరులకు ఇస్తున్నాననే భావం కాదు. భగవంతుడే మన చేత చేయిస్తున్నాడని భావించాలి. అది ఎందుకు జరుగుతోంది అని మనం అర్థం చేసుకోలేము ఈ స్వల్పమైన మనస్సుతో. కాని సత్సంగాలలో పాల్గొనే

వారు వీటిని అర్థం చేసుకోగలరు. మన నమ్మకాల వల్లనే ఇట్టి అనుభవాలు కలుగుతాయి కూడా.

కనుకనే "నిన్నెవరు ఎఱుగ గలరు అరుణాచలా?" అని స్తుతించారు శ్రీ భగవాన్. ఒకరిని అర్థం చేసుకోవటం అంత సులభం కాదు. కాని ప్రేమాభిమానాలు ఉన్నప్పుడు మనస్సుతో అర్థం చేసుకోవలసిన అవసరం లేదు. ప్రేమ హృదయం నుండి పొంగేది. హృదయమున్న చోట మనస్సు తనంతట హృదయంలో లయమై పోతుంది. ఈశ్వరుని అర్థం చేసుకోవటం కాదు, హృదయాన్ని ఈశ్వరునికి అర్పిస్తే, ఆయనే మనకి శాంతిని ప్రసాదిస్తాడు. ఆ శాంతిని ఎట్లాగ వివరించగలము?

అరుణాచల శివ!

రచయిత హైదరాబాదు రమణకేంద్రంలో భక్తులు

# రచనలకు ఆహ్వానం

శ్రీ రమణజ్యోతిలో ప్రచురణార్థం రచనలను ఆహ్వానిస్తున్నాం. రచనలు వ్యవహారిక భాషలో ఉండాలి. భగవాన్ శ్రీరమణ మహర్షికి సంబంధించిన గద్య/పద్య/గేయ రూపాలలో 2 లేక 3 ఏ4 పేజీలకు పరిమితమైన స్వీయ రచనలుగా ఉండాలి. రచనలకు ఎట్టి పారితోషికము లభించదు. ప్రచురణకు అంగీకరింపబడని రచనలను తిరిగి పొందగోరువారు తగినంత పోస్టేజి (స్టాంపులు) అంటించబడి తమ అడ్రసు వ్రాయబడిన కవరును జత చేయాలి. రచయితలు తమ విద్యార్హతలు, వయస్సు, అడ్రసు, రచనా వ్యాసంగంలో తమ అనుభవం, తదితర వివరాలను క్లుప్తంగా తెలియపరచాలి.

# సనందనుడు పద్మపాదుడగుట

ఆంగ్ల మూలం: మాడుగుల ఇందుశేఖర శాస్త్రి

(గత సంచిక తరువాయి) తెలుగు అనువాదం: పింగళి సూర్యసుందరం

పరమశివుడూ, వ్యాసమహర్షీ ఆదేశించినట్టు, ఆచార్యులవారు తన భాష్యాలని, ముఖ్యంగా బ్రహ్మసూత్రాలపై భాష్యాన్ని రచించటానికి ఉపక్రమించారు. కాశీనగరంలో జనసమర్థమెక్కువ. పైగా అక్కడ చర్చలతో కాలం అధిక భాగం పోతుంది. అందువల్ల, హిమాలయాల లోని బదరికి పోదామని వారు తీర్మానించారు. ఆ తరువాతి మూడు సంవత్సరాలూ మా నివాసమక్కడే. అలకనందా తీరాన, కొండవాలులో ఉండే సుందరప్రదేశం బదరీ. పరిసరాలన్నీ అతిరమణీయం. అక్కడ ఆచార్యుల వారి బృహత్కార్యానికి అనుకూలమైన ప్రశాంతతా, సమయమూ లభించాయి. ఆ ప్రాంతపు పాలకుడు మా అవసరాలని, - ఆఖరికి వ్రాసుకొనే సామగ్రితో సహా - తీర్చటానికి సన్నద్ధుడయాడు.

రోజంతా రచనా వ్యాసంగంలో గడచినా, ఆచార్యులవారు కొంత సేపైనా శిష్యులకు బోధన చేయటంలో గడిపేవారు. ఈ ప్రవచనాలు ఆహ్లాదకరంగా, విజ్ఞానదాయకంగా ఉండేవి.

ఆధ్యాత్మిక విద్యనిగాని, లౌకిక విద్యనిగాని గరపే ఏ గురువైనా, వివేకి అయిన శిష్యుని మెచ్చుకొంటాడు. అతని పట్ల కొంచెం పక్షపాత వైఖరి చూపుతాడు. ఆచార్యులవారు బోధించే క్లిష్టమైన వేదాంత సూత్రా లను ఇతరుల కంటె నేను శీఘ్రంగా గ్రహించటం వలన వారికి నాపై మక్కువ ఏర్పడింది. కాని నా సహాధ్యాయులకు ఇది నచ్చలేదు. నా పట్ల ఆచార్యుల వారి ప్రత్యేక శ్రద్ధకి కారణం వారికి తెలియలేదు. వారి అసూయను ఆచార్యుల వారు గమనించినా ఏమీ అనక ఊరుకొన్నారు.

ఒకనాడు ఆచార్యునితో ఇతర శిష్యులు వేదార్థాన్ని దేనినో చర్చిస్తున్నప్పుడు, నేను కార్యార్థినై నదికి ఆవలి ఒడ్డున ఉన్నాను. హఠాత్తుగా నన్ను పిలుస్తున్నట్లు కేక వినబడింది. తల ఎత్తి చూడగానే ఆచార్యుల వారు నన్ను వెంటనే రమ్మంటూ సంజ్ఞ చేశారు. వారి గొంతులోని తొందరపాటుని గ్రహించి నా అవసరమేదో ఏర్పడిందనుకొన్నాను. కారణం తెలుసుకొందామని ఆచార్యుని చెంతకు పరుగెట్టాను. నాకు సమాధానం చెప్పకపోగా ఆచార్యులవారు నన్ను చిరునవ్వుతో చూస్తున్నారు. మిగిలినవారంతా నా వైపు తేరిపార చూస్తున్నారు, నన్ను మొదటిసారిగా చూస్తున్నట్టు! వారి వింత ప్రవర్తనా, నా సంభ్రమమూ ఒకింత గడిచాక ఆచార్యుల వారు నా భుజము మీద చేయివేసి, నన్ను నది వైపు తిప్పారు. వేగంగా ప్రవహించే ఆ నదిలో రెండేసి అడుగుల కొకటి చొప్పున తెల్లని పద్మాలు నిటారుగా నిలబడి ఉండటం గమనించాను. ఆ పువ్వులకీ, నాకూ సంబంధమేమిటో అర్థంకాక వారి వైపు మళ్లీ చూచాను. ఆచార్యుల వారు జరిగిన దానినిట్లా విశదీకరించారు.

‘‘సనందనా - నీకై కేకవేసి నిన్ను ఇక్కడికి రమ్మని నేను పిలువగానే ఇక్కడికి రావటానికి అడ్డదారి ఎంచుకొన్నావు - ఏమి చేస్తున్నావో కూడ తెలియక నదిమీదుగా నడచి వచ్చావు. నీవు ఒక్కొక్క అడుగు వేస్తూంటే ఒక్కొక్క పద్మమే లేచి నీ పాదానికి ఆధారమైంది. నీ మనస్సు నా ఆజ్ఞను పాలిద్దామన్న విషయం పైనే కేంద్రీకృతమవటం వల్ల దేనినీ నీవు గమనించలేదు. మామూలుగా అయితే, నది ఒడ్డున ఒక వంద గజాలు నడచి వెళ్ళి అక్కడున్న వంతెన మీదుగా ఇక్కడికి చేరేవాడివి. నీ పాదాలకి పద్మాలు ఆధారాలయినాయి కాబట్టి, ఇక నుండి నీవు ‘పద్మపాదుడు’గా చెలామణి అవుతావు’’.

ఇదంతా నాకు కొత్తగా, వింతగా తోచింది. ఆచార్యులవారి అనుగ్రహమే లేకపోతే ఆ మహత్కార్యాన్ని చేసే శక్తి నాకు లేదని గ్రహిం

చాను. తీవ్రమూ నిస్సంకోచమూ నైన భక్తియుంటే అనుగ్రహ ప్రాప్తి కలుగుతుందని ఇతర శిష్యులకు చూపటానికి దీనినుద్దేశించారేమో కూడా. వారంతి సిగ్గిల్లి ఆచార్యుల వారినీ నన్నూ కూడా క్షమించమని వేడుకొన్నారు. ఇక నుండి నా వలనే భక్తి భావాన్ని అలవరచుకొంటా మన్నారు. ఈ సంఘటన మాత్రం నాకు ఇబ్బంది కలిగించింది. నా వలన నా సహాధ్యాయులకు కష్టం కలగటం నాకే మాత్రమూ ఇష్టం లేకపోయింది. అయినా, నాలో ఏ చిన్న సుగుణమున్నా దానిని పెద్దగా చేసి చూపటం ఆచార్యుని అభీష్టం, దానికి నేనేమీ చేయలేక పోయాను.

*(సశేషం)*

- రచయిత: హైదరాబాదు రమణకేంద్రంలో భక్తులు
రచయితగా సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత

## గమనిక

శ్రీరమణ జ్యోతి చందాదారులు, పాఠకులు, ఉత్తర ప్రత్యుత్తరాల సౌలభ్యం కోసం తమ e-mail id లను **ramanakendram.hyd@gmail.com** కు తెలుప కోరుతున్నాము.

## మనవి

రమణజ్యోతి పత్రికలో ప్రచురితమయ్యే రచనలలో వ్యక్తమయ్యే అభిప్రాయాలు కేవలం రచయితల సొంతవి మాత్రమే. పత్రిక యాజమాన్యం, సంపాదక వర్గాలకు వీటితో ఎలాంటి సంబంధం లేదు.

# ఆత్మసాక్షాత్కార సూత్రాలు

ఆంగ్లమూలసంకలనం: నండూరి శ్రీ రామ మోహన్
(గత సంచిక తరువాయి) తెలుగు అనువాదం: పింగళి సూర్యసుందరం

## 4.04 జ్ఞాన దృష్ట్యా క్షుద్బాధ నిశ్చయముగా కలయే (అ.ర. 5.1.46)

భ: మనం ప్రపంచంలో బాధలు చూస్తున్నాం. ఒక మనిషి ఆకలితో వున్నాడు. ఇది శారీరక సత్యం. వానికి అది పచ్చి నిజం. మనము దానిని కలగా భావించి బాధని పట్టించుకోకుండా వుండవచ్చా?

మ: జ్ఞాన దృష్ట్యా నువ్వు బాధ అంటున్నది, ప్రపంచము, దానిలో అణుమాత్రమైన బాధవలే, నిశ్చయముగా కలే. కలలో కూడా నీకు ఆకలి వేస్తుంది. ఇతరుల ఆకలి బాధని చూస్తావు. నువ్వు తిని, జాలితో ఆకలితో బాధపడుతున్న వారికి పెడతావు. ప్రస్తుతం నీవు ప్రపంచంలో చూస్తున్న బాధలు ఎంత నిజమో, కలగంటున్నంత సేపూ ఆ బాధలు అంతే నిజము. నీవు మేల్కొన్న తరువాతే కలలోని బాధ నిజం కాదని తెలుస్తుంది. నువ్వు కడుపు నిండా తిని నిద్రపోయి వుండవచ్చు. కష్టపడి, ఎంతోసేపు మండుటెండలో పనిచేసి, అలసిపోయి, బాగా ఆకలి వేసి, ఎంతో తినాలని కలగంటావు. మెలకువ వచ్చి చూస్తే యింకా పొట్ట నిండుగా వుందనీ, పక్క లోనించి కదలనే లేదనీ గమనిస్తావు. ఇంతకీ చెప్పేది ఏమిటంటే, ఇలా చెప్పినంత మాత్రాన నువ్వు కలలో వున్నప్పుడు నీకు తోస్తున్న బాధ నిజం కాదన్నట్టు ప్రవర్తించలేవు. కలలోని ఆకలిని కలలోని భోజనంతోనే తీర్చాలి. కలలో నీకు ఆకలితో కనిపించిన వారికి కలలోనే భోజనము పెట్టాలి. నువ్వు ఎప్పుడూ కల, మెలకువ అన్న రెండు స్థితులను ఒకటన్నట్లు చూడలేవు. నీవు జ్ఞాన

స్థితిని చేరి, ఈ మాయ నుంచి మేల్కొనేదాకా, దుఃఖాన్ని చూసి నప్పుడల్లా దాని నివృత్తి కోసం సంఘసేవ చేయవలసిందే. అప్పుడు కూడా మనకి బోధింపబడ్డట్టు, అహంకారం లేకుండా, అంటే 'నేను చేస్తున్నాను' అనే కర్తృత్వ భావం లేకుండా, ఆ పరమాత్ముని ఉపకరణాన్ని అన్న భావంతో చెయ్యాలి. అదే విధంగా, నాకన్న తక్కువ స్థితిలోని వానికి సహాయం చేస్తున్నాను, అతనికి సహాయం అవసరం, నేను సహాయం చేయగల స్థితిలో వున్నాను, నేను వున్నతుణ్ణి, అతడు తక్కువ వాడు అన్న మనో ప్రలోభానికి లోను కాకూడదు. అతనికి, అతని లోని భగవంతుణ్ణి పూజిస్తున్నట్లు సహాయం చేయాలి. అలాటి సేవలన్నీ మరెవరికో కాదు ఆత్మకే. నీవు నీకే తప్ప మరెవరికీ సహాయ పడటం లేదు.

భ: దీనికి శ్రేష్టమైన వుదాహరణ అబ్రహాం లింకన్. అతను బురద గుంటలో నుంచి బయట పడేందుకు ఒక పందికి సహాయం చేస్తూ తన బట్టలు మురికి చేసుకున్నాడు. ఎందుకయ్యా అంత కష్టపడ్డారని అని అడిగితే "నేను చేసింది దాన్ని ఇబ్బంది నుంచి తప్పించడం కన్న అది గుంటలోనించి బయటపడటానికి పడుతున్న యాతన చూస్తూ నాకు కలిగిన బాధను అంతమొందించుకోవడానికి" అన్నాడు.

### 4.05 నిన్ను నీవు తెలుసుకో, కర్మను దాని అంతట దానిని పూర్తికానీ (స. 39)

మ: ఆత్మజ్ఞాని మాత్రమే నిజమయిన కర్మ యోగి కాగల్గుతాడు. కర్తృత్వ భావన నశించిన తరువాత ఏమి జరుగుతుందో చూడండి. శ్రీ శంకరులు నైష్కర్మ్యమును బోధించారు. కాని ఆయన భాష్యములు వ్రాయలేదా, తర్కవాదములు చేయలేదా? కర్మాచరణమును గురించి,

కర్మ పరిత్యాగమును గురించీ ఊరక కలత చెందవద్దు. నిన్ను నీవు తెలుసుకో. అప్పుడు అది ఎవరి కర్మ అవుతుందో చూడవచ్చు. అది ఇంతకూ ఎవరి కర్మ? కర్మ దాని అంతట అది పూర్తి కానీ. కర్తగా ఉన్నంత వరకూ, ఆ కర్మఫలములను అనుభవింపవలసియే ఉంటుంది. తనను తాను అతడు కర్తగా భావించకపోతే, అతనికి ఇక కర్మయే లేదు. అతడు ప్రాపంచిక జీవితమును త్యజించిన సన్న్యాసియే.

**4.06 కర్తృత్వ భావం తొలగిపోయేదాకా నీవు పని చేయటానికి బద్ధుడవు (స. 58)**

భ: గీత కర్మానుష్ఠానము కొరకు బోధింపబడింది.

మ: గీత ఏమి చెప్పింది? అర్జునుడు యుద్ధము చేయుటకు నిరాకరించాడు. కృష్ణుడు అప్పుడు ఇలా చెప్పాడు : నీవు యుద్ధము చేయను అని నిరాకరించినంత కాలమూ, నీకు కర్తృత్వ బుద్ధి ఉన్నట్లే. కర్మ చేయుటకు గాని, కర్మ చేయకుండా ఉండటానికి గాని నీవు ఎవడవు? కర్తృత్వభావనను వదలిపెట్టు. ఆ కర్తృత్వభావన నీలోనుండి తొలగిపోయేంతవరకు నీవు పని చేయక తప్పదు. ఒక మహాశక్తి నిన్ను నడిపిస్తోంది. ''దానికి నేను లొంగను'' అని నీవు చెప్పుట ద్వారానే అది ఉన్నట్లు నీవు అంగీకరిస్తున్నావు. దానికి బదులుగా ఆ శక్తిని గుర్తించు, దానికి ఒక ఉపకరణముగా ఉండి, లొంగిపో. (మరో విధంగా చెప్పాలంటే) నీవు (యుద్ధము చేయనని భీష్మించుకొని) నిరాకరించా వంటే, నీవు బలవంతంగా (యుద్ధరంగంలోనికి) ఈడ్చుకొనిపోబడ తావు. అయిష్టంగా పని చేయటం ఎందుకు? ఇష్టంగానే (మనః పూర్వ కంగానే, స్వేచ్ఛాయుతంగానే) పని చేయి. అనగా ఆత్మనిష్ఠుడవై ఉండు. కర్తృత్వభావన లేకుండా, స్వభావానుసారము కర్మ ఆచరించు. అప్పుడు కర్మ ఫలములు నిన్ను బాధించవు. మగతనం అంటే అది,

శౌర్యము అంటే అది. ఆ విధంగా, ఆత్మ నిష్ఠయే గీతోపదేశము యొక్క సారసర్వస్వం. చివరకు మహర్షి యిలా చెప్పారు: "మనిషి ఆత్మనిష్ఠా రతుడై ఉంటే ఈ సంశయములు ఏవీ రావు. అతడు ఆత్మరతుడై యుండేదాకానే యివన్నీ తలెత్తుతుంటాయి."

భ: మనస్సు ఇంద్రియాల ద్వారా ప్రపంచాన్ని తెలిసికొంటుంది. ఇంద్రియాలు క్రియాశీలాలుగా వున్నప్పుడు ప్రపంచం వున్నదన్న భావన లేకుండా వుండలేము. శుద్ధమైన ఎరుకకు కర్మయోగము ఎట్లా ఉపయోగపడగలదు?

మ: మనస్సు ప్రపంచాన్ని ఇంద్రియాల ద్వారా గ్రహిస్తోంది. అది మనోగతమైనది. ద్రష్ట మనస్సునీ, ఇంద్రియాలనీ, ఆత్మలోని వానిగానే గాని, ఆత్మకంటే వేరుగా చూడడు. కర్మల ప్రభావానికి లోనుగాకుండా కర్త ఆత్మను అనుభవగోచరం చేసుకొనేంతవరకూ, మరింత శుద్ధుడౌతాడు. (స. 444).

**4.07 కర్మ ఎవరిదో చూడు, నీవు కర్తవు కాదని తెలుసుకుంటావు. (స.116)**

భ: జీవుడు కర్మ(పాశ) బద్ధుడు అంటారు. అది నిజమేనా?

మ: కర్మ తన ఫలమును తాను అనుభవించనీ, నీవు కర్తగా ఉన్నంత కాలము, (కర్మఫల) భోక్తవు కూడా అవుతావు.

భ: కర్మ నుండి విముక్తి పొందటం ఎలా?

మ: ఆ కర్మ ఎవరిదో చూడు. నీవు కర్తవు కాదు అని తెలుసుకుంటావు. అప్పుడు నీవు ముక్తుడవు అవుతావు. ఇందుకు నీకు దైవానుగ్రహము అవసరమవుతుంది. దానికోసమై నీవు దైవాన్ని ప్రార్థించాలి, పూజించాలి, ధ్యానించాలి. అప్రయత్నంగా జరిగే పని, అనగా అసంకల్పిత కర్మ బంధకారకము కాదు. జ్ఞాని సైతము పనులు

చేస్తుంటాడు. అతని దేహవ్యాపారములనుబట్టి అది తెలుస్తున్నది. అయితే ప్రయత్నము లేకుండా లేక సంకల్పము లేకుండా కర్మ అనేది ఉండదు. కాబట్టే అందరికీ సంకల్పములు ఉంటున్నాయి. సంకల్పములు రెండు రకములు. 1. బంధహేతువులు, 2. ముక్తి హేతువులు. మొదటి వానిని త్యజించాలి. రెండవ వానిని అలవరచుకోవాలి. పూర్వ (కృత) కర్మలేనిదే (కర్మ) ఫలము ఉండదు. పూర్వ సంకల్పము లేనిదే కర్మ ఉండదు. కర్తృత్వ భావన నిలిచి ఉన్నంత కాలమూ, ముక్తి కూడా ప్రయత్న (సాధనా) ఫలమనియే భావించవలసి ఉంటుంది.

భ: అయితే మనిషి కర్మాచరణశీలియై, తృష్ణారహితుడై, ఏకాంత వాసియై ఉండాలి. అంతే కదా? (స.20)

మ: అవును. కామ్యకర్మయే బంధము. నిష్కామకర్మ కర్తను బాధించదు. కర్మరతుడై ఉన్నా కూడా, అట్టి వాడు ఏకాంతంలో ఉన్నట్లే.

*(సశేషం)*

రచయిత హైదరాబాదు రమణకేంద్రంలో భక్తులు

## అక్టోబర్, 2016 లో శ్రీ రమణకేంద్రంలో కార్యక్రమాలు

సత్సంగం: ప్రతి ఆదివారం ఉ॥ 9.00 నుండి 10.45 వరకు

16 ఆదివారం: మూడవ ఆదివారం - మౌనం

22 శనివారం: పునర్వసు

# కావ్యకంఠ వాశిష్ఠ గణపతి ముని

(గత సంచిక తరువాయి) - కాట్రావులపల్లి సుబ్బలక్ష్మి

వీరు 1913లో సికింద్రాబాదు వచ్చి జంటనగరాల్లో చాలామందికి మంత్ర దీక్షనిచ్చారు. అనేక సభల్లో భగవాన్ ఉపదేశాన్ని గురించి ప్రసంగించారు. తరువాత తండ్రి సంవత్సరీకమునకు కలువరాయికి వెళ్లి అక్కడి నుండి తిరువణ్ణామలై చేరారు. పిదప కొన్ని రోజులలో (1914) సికింద్రాబాదు వచ్చి సమీపాన గల కార్కేళి వద్ద 4 నెలలు తపస్సు చేశారు. తరువాత మందసా రాజకుటుంబం కోరిక మేరకు చాలాకాలం మందసాలోనే ఉన్నారు. తరువాత భార్య కోరిక మేరకు మందసా నుండి కలమూరి వేంకటశాస్త్రి అను శిష్యునితో కొంతకాలం కాశీ, గయా, ప్రయాగ, అయోధ్య మొదలైన ఉత్తరదేశ యాత్రలు చేసి తిరిగి మందసాకు వచ్చి అటునుంచి కలువరాయికి చేరారు.

1917లో నాయన భార్యతో అరుణాచలం వచ్చి విరూపాక్ష గుహలో ఉండాలనుకున్నప్పుడు పళని స్వామి పడనీయకపోవడంతో క్రోధాగ్నికి గురై శపించడం జరిగింది. వెంటనే పశ్చాత్తాపం చెంది ఆ ప్రాంతానికి శాపాగ్ని తగులకుండా ఉండుటకు ఇంద్రస్తుతి చేయడంతో వర్షం కురిసింది. ఇదంతా గమనిస్తున్న భగవాన్ లేచి ఆకాశం వంక చూస్తూ వానలో నిలుచున్నారు. అప్పుడు దేవాలయం వద్ద ఉన్న రథంపై మాత్రమే పిడుగుపడి దానిని దహించింది. భగవాన్ అప్పుడు అమ్మయ్య బ్రతికితిమి అనుకొని స్కందగుహనుండి దిగి విరుపాక్ష గుహవద్దకు వచ్చి నాయనకు మండుచున్న రథంను చూపించారు. అప్పుడు బాధ పడుచున్న నాయనను చూసి క్రోధము పనికిరాదు అనడంతో వీరు ఇహ క్రోధమునకు వశము కాను అనే ప్రమాణమును చేశారు. జరిగిన

ఈ సంఘటనకి నాయన తెగ దుఃఖించడాన్ని గమనించిన భగవాన్ నాయనను ఓదారుస్తూ గుహలోనికి తీసుకొనిపోయి పెరుగన్నం తినిపించారు. కొన్ని రోజులకు పళని స్వామి మరణించెను.

వీరిలో చిన్నతనం నుండి ఆధ్యాత్మికత ఎంతగా చోటుచేసుకున్నదో అంతకంటే ఎక్కువగానే దేశం పట్ల అమితమైన భక్తి, సామాజికసేవలో అంకితభావం చోటు చేసుకున్నాయి. స్వాతంత్ర్య ఉద్యమం తారాస్థాయిని అందుకుంటున్న రోజులలో అనగా 1918వ సంవత్సరంలో వీరు సికింద్రాబాదు వచ్చి ఉద్యమంలో పాల్గొని యువకులను ప్రోత్సహించారు. ఈ ఉద్యమం కోసం నడుంకట్టిన గాంధీమహాత్ముని 'మైత్రేయ మహర్షి'గా గుర్తించారు. వీరు 'శ్రీరమణమహర్షికి' వ్రాసిన లేఖలను గమనిస్తే వీరికి మాతృదేశం పట్ల ఉన్న భక్తి అర్థమవుతుంది. భారతదేశ బానిసత్వానికి తపిస్తూ రచించిన శ్లోకాలను గమనిస్తే దేశ వైభవం కోసం వీరు ఇచ్చిన ప్రాధాన్యత మనకు స్పష్టంగా అర్థమవుతుంది. దేశభక్తిని చాటి చెప్పే 'రాష్ట్ర నిబంధన' సంస్కృతం ప్రపంచభాష కావాలనే వీరి తపనని తెలియచేసే 'లాలిభాషోపదేశః', వేదపురాణాలను సమన్వయించే 'భారతచరిత్ర పరీక్ష' మొదలైన దేశభక్తి గ్రంథాలను రచించారు. సంస్కృతం ప్రపంచభాష కావాలనేది వీరి తపన.

1923వ సంవత్సరంలో కాకినాడలో జరిగిన అఖిలభారత కాంగ్రెస్ సభలో పాల్గొని పురుషులతో పాటు స్త్రీలకు కూడా ఉపనయన, హోమ, శ్రాద్ధకర్మలలో సమానహక్కుందని వేదశాస్త్ర ప్రమాణాలతో నిరూపించారు. ఆలమూరు సభలో అస్పృశ్యతా నివారణ గూర్చి ఉపన్యసించి అనేకమంది పండితులను ఓడించారు. 1925లో బందరులో జరిగిన సనాతన ధర్మ సభలో పాల్గొని సాంఘిక సంస్కరణల గురించి ఉపన్యసించి అనేకమందిని ఉత్తేజితులను గావించారు. వీరు దేశం నలు

మూలలలా సంచరిస్తూ భగవాన్ శ్రీ రమణమహర్షి సందేశాన్ని అందరికీ వినిపిస్తూ కొన్ని వేలమందికి మంత్రదీక్షను ప్రసాదించిన మహాను భావులు. భగవాన్ తల్లికీ, సోదరునికీ 'సన్యాసదీక్షను' ఇచ్చింది వీరే. అంతేగాక తల్లి సమాధిపై భగవాన్ స్థాపించిన లింగానికి 'మాతృభూతే శ్వర లింగం' అని పేరు పెట్టింది వీరే. ఇంకా చెప్పాలంటే భగవాన్ బోధించిన ఆత్మవిద్యాసారాన్ని మరియు భగవాన్ గొప్పతనాన్ని దేశం నలుమూలలా చాటి చెప్పింది వీరే.

తదుపరి కాలంలో అనగా 1927వ సంవత్సరములో సికింద్రా బాదుకు వచ్చి జంటనగరాల్లో చాలామందికి మంత్రదీక్షలు ఇచ్చి ఆ సమయంలో జరిగిన శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాషానిలయం రజతోత్స వాలకు అధ్యక్షత వహించారు. దీనితో హైదరాబాదులోని ఆదిహిందూ సంఘంవారు వీరిని పల్లకిలో ఊరేగించి 'ముని' అనే బిరుదునిచ్చారు. అందుకే వీరి పూర్తి పేరు కావ్యకంఠవాశిష్ఠ గణపతి ముని అయింది. 1928లో తనకంటే వయస్సున్న పెద్దవాడు, తపశ్శాలి, పూర్వజన్మ తపస్స ఖుడైన శ్రీ అరవిందులవారిని వారి జయంతిరోజున (ఆగష్టు 15న) దర్శించారు. రెండు నిమిషములు ఒకరినొకరు చూచుకొన్న తరువాత శ్రీ అరవిందుడు నాయనను వినాయకాంశగా గుర్తించారు. శ్రీ అర విందుల వారిని, అద్భుత శక్తి తేజము కలవాడని నాయన కూడా అనుకొన్నారు. తరువాత నాయన తిరువణ్ణామలైకి తిరిగివెళ్లారు. తరువాత 1929 మే నుండి 1931 ఫిబ్రవరి వరకు గోకర్ణం దగ్గర కుళువే అనే గ్రామంలో తపస్సు చేశారు. తరువాత అక్కడికి దగ్గరలోని శిరసి వద్ద ఆనందాశ్రమంలో కొంతకాలం ఉండి అక్కడ పెక్కుమందికి మంత్ర దీక్షను ఇస్తూ భగవాన్ ఉపదేశాన్ని గురించి ప్రసంగించేవారు. ఈ ఆశ్రమం లోనే వీరికి తపస్సు పరిపక్వమై, అహంకారము నశించి

మనస్సు సహజ స్థితియందు స్థిరమై, ఇంద్రియ సమూహమంతయు భగవదాయత్తమై యుండగా సర్వము సాధింపబడినట్లు పరిణామము కలిగినట్లుగా వ్యక్తీ కరించుచూ మొదలైన విషయాలతో ఇక్కడినుండే నాయన భగవాన్‌కు చాలా ఉత్తరములు వ్రాసేవారు.

1933లో కుళువేలో నాయన ఋగ్వేదమును మథించి భారతము నందు వర్ణింపబడిన చరిత్రను విమర్శించుచు 'భారతచరిత్ర పరీక్ష' అను పెద్ద గ్రంథమును రచించారు. ఈ కాలంలోనే నాయన వేదాలన్నీ సశాస్త్రీయంగా పరిశోధించారు. నాయన సరస్వతీ మంత్రాలను ఇక్కడే దర్శించారు. 1934 (ఫిబ్రవరిలోనో, మార్చిలోనో)లో నాయన శిరసి నుంచి కలువరాయికి చేరి ఆయన ఆంధ్ర విశ్వవిద్యాలయ వార్షికోత్సవ ములకు విశాఖపట్టణమునకు పోయినపుడు ఆంధ్రవిశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ డా॥ సర్వేపల్లి రాధాకృష్ణ పండితులు వీరి పాండిత్యానికి ముగ్ధులై ఆచార్య పదవిలో నియోగిస్తానంటే తమ తపస్సే దీనికంటే ముఖ్యమని తలచి ఆ పదవిని వదులుకున్నారు.

దీని అర్థము మోక్షసాధనకు ఉత్తమమైనది భగవాన్ కృపయని, అది అహంకారము నశింప జేసి, కర్తృత్వ భావం విడనాడి, కర్మలు ఆచరించుట చేత కల్గునని మనకు శ్రీరామచంద్రుడు, హనుమంతు డిని, మహాత్ముడని సంబోధిస్తూ మనకు తెలియచేస్తారు.

ఈ విషయమే శ్రీ శంకర భగవత్పాదుల వారు తమ సౌందర్య లహరిలో, దేవిమాత కృపను పొందటం గురించి ఇలా చెప్తారు.

''భవాని త్వం దాసేమయి వితర దృష్టిం సకరుణామ్
ఇతి స్తోతుం వాంఛాన్ కథయతి భవాని త్వమితయః
తదైవ త్వం తస్మాదిశసి నిజసాయజ్య పదవీమ్
ముకుంద బ్రహ్మేంద్ర స్ఫుటమకుట నీరాజిత పదమ్''
- సౌందర్య లహరి శ్లో. 22

తనను, తనలో లీనం చేసుకో అని అమ్మను ప్రార్థిస్తున్న భక్తుడి కోరిక తీర్చటానికి తల్లి ఎంత తొందర పడిందంటే, ఆమె త్వం అంటే నీవు అనే మాటకి ముందు విరామాన్ని పట్టించుకోక, భవానిత్వమునే

ప్రార్థనగా తీసుకొని వెంటనే తనలో లీనం చేసుకొని అతనికి భవానిత్వాన్ని అనుగ్రహించింది.

దీని వలన అద్వైతానుభూతికి శరణాగతి మరియు దాని ద్వారా సంక్రమించు భగవత్కృపయే మార్గమని, పాండిత్యము కాదని తెలుస్తుంది. ఈ విషయాన్నే శ్రీరామకృష్ణ పరమహంస ఒక ఉపాఖ్యానము ద్వారా తెలియజేస్తారు.

ఒక తోటమాలి, చాలా కష్టపడి, తోటను అభివృద్ధి చేస్తాడు. దానికి అతని యజమాని చాలా సంతోషించి, అతనిని తన ఆసనంలో కూర్చో బెట్టుకొని "నీవు నాకు సముడవు" అంటాడు. ఇక్కడ మనకు తోటమాలి కృషి కన్నా, యజమాని కృపయే ముఖ్యమని అర్థమవుతుంది.

సాధకునికి గల మార్గాల గురించి శ్రీ ధూళిపాళ చంద్రశేఖర శాస్త్రి గారు, తన భగవద్దర్శనం గ్రంథంలో ఇలా అంటారు.

"నీవు ఏ మార్గాన్ని అనుసరించినా నీ సాధన నిన్ను కొంత వరకే చేర్చగలదు. ఈశ్వరానుగ్రహం మాత్రమే నిన్ను చివరి మజిలీకి చేరుస్తుంది. ఆ అనుగ్రహం నిరంతర ప్రార్థన, శరణాగతి, గురువు లేక భగవంతుని ఎడల భక్తి వలననే ప్రకటితమవుతుంది. నీ అహంకారాన్ని నీతోనే ఉంచుకొని గురువుకు చేసే నమస్కారం నిజమైన నమస్కారం కాదు. అందువలన నీ అహంకారంతో పాటుగా అన్నీ భగవంతునికి అర్పించి, అట్టి శాంతిలో ప్రశాంతంగా ఉండటమే నీ కర్తవ్యం. నమో హిరణ్య బాహవే".

(మొదటి వ్యాసం - నమో హిరణ్య బాహవే)

మనశ్శరీరాల అడుగున ఉన్న అన్నిటికీ మూలమైన విషయమేది అని నీవు అన్వేషింపదలచినట్లయితే, నీవు నీలోని మూలం వైపు తిరగాలి. నిరంతరం నీవు దానిని ధ్యానించినట్లయితే, అప్పుడు నాశ

రహితము, విశ్వవ్యాప్తము అయిన ఆ విషయం నువ్వే అవుతావు. మూలం వైపు తిరగటం అంటే ఏమిటి? ఒకసారి భగవాన్ శ్రీరమణ మహర్షులు అన్నారు "శరీరంలో మనస్సు ఉందనుకోవటం కన్నా, మనస్సులో శరీరం వుందనుకోవటం మేలు" అని. అందుచేత మనస్సు వెనుక ఏమున్నది అని అన్వేషించుటయే, మూలం వైపు తిరగటం. నీవు నీ మనః ప్రవృత్తి ఎడల జాగరూకతతో వున్నప్పుడు ఏం జరుగుతుంది? మనస్సు ఎంతటిదైనా, పరిమితులు కలది. అది నామ రూపాత్మకమైనది. కాని జాగరూకత, అవధులు ఎరుగనిది. దానికి పరిమితులు లేవు. ఎప్పుడు సాధకుని స్థానాన్ని, అతని జాగరూకత ఆక్రమిస్తుందో, అది పరిమితమైన మనస్సుని మ్రింగివేస్తుంది.

(ఏడవ వ్యాసం - యంత్రంలో భూతం)

కాని ఆయన అనుగ్రహం తప్ప, నీ ప్రయత్నమేది అట్టి స్థితికి కారణం కాలేదు. ఆత్మ తాను ఎన్నుకొన్న వాడికి మాత్రమే సాక్షాత్కరిస్తుందన్న మాట నీవు వినే వుంటావు. నిరంతర ప్రార్థనా ఫలం నిరంతర ప్రార్థనే. అందుచేత, ఎడ తెరిపి లేకుండా, నిండా మునిగిపోయి ప్రార్థించు. మిగిలింది నీ ప్రియ బాంధవుడు భగవంతునికి వదిలి పెట్టు.

(ఇరవయి తొమ్మిదవ వ్యాసం - నిరంతర ప్రార్థన)

ఈ ఉపాఖ్యానం వల్ల మనకు గురువు లేక భగవంతుని కృప ముఖ్యమని తెలుస్తోంది. మనకు స్వయంగా భగవదవతారమైన శ్రీరమణ మహర్షి గురువుగా లభించారు. మనమే ఆయన బోధన చేసిన విధంగా సాధన గాని, ప్రార్థన గాని చేసి నిరంతరం ఆత్మ విచారణలో వుంటే, జన్మరాహిత్యం సాధించవచ్చునని తమ భగవద్దర్శనంలో శ్రీ ధూళిపాళ చంద్రశేఖర శాస్త్రిగారు అంటారు.

# వారణాసిలో డా. కె.ఎస్.

ఆంగ్ల మూలం: డా॥ కే.యస్. గారి 35వ ప్రవచనములోని రెండవ అంశం

తెలుగు అనువాదం: తాడిమేటి సత్యనారాయణ

ఎందుకు కొన్ని అలాగ జరుగుతాయో మనకి తెలియదని 35వ ప్రవచనంలో "నిన్నెరుగు వారెవరరుణాచలా" అన్న వ్యాస భాగంలో వివరించబడింది. డా. కె.ఎస్. గారి వారణాసి ప్రయాణం గురించి వారి మాటల్లోనే చూద్దాం.

వారణాసి వెళ్లాలనే ఆలోచన వారికి లేకపోయింది. ఎవరో వారణాసి రావలసిందని ఆహ్వానించారు. వారి ఆహ్వానం మేరకు డా. కె.ఎస్. గారు వెళ్లారు. అప్పుడు విశ్వ సంస్కృత భాషా సభలు జరుగుతున్నాయి. సంస్కృత పండితులెందరో ప్రపంచం నలుమూలల నుండి వచ్చి ఆ సభల్లో పాల్గొన్నారు. సంస్కృతం గురించిన పలు అంశాలు చర్చించారు. డా. కె.ఎస్. గారి విద్యార్థి ఒకరు వారిని వారణాసి అంతా త్రిప్పి చూపించారు. డా. కె.ఎస్.గారు ఎన్నో మార్లు గంగాస్నానం చేశారు. ఇక తిరుగు ప్రయాణానికి సిద్ధమవుతున్న రోజు ముందు చివరిగా మరొక మారు గంగాస్నానానికి రేవు చేరారు. మెలమెల్లిగా రేవు గట్టున మెట్లు దిగుతున్నారు. వారి మదిలో ఎటువంటి ఆలోచనలు లేవు. కాని ఆ దినము ఆదివారమని గుర్తొచ్చింది వారికి. ఉదయం 9 గంటల సమయమది. శ్రీరమణ కేంద్రం సత్సంగం జ్ఞాపక మొచ్చింది. ఇక ఒక మెట్టు దిగితే గంగానదిలో కాలుపెట్టినట్లే. ఏదో తెలియని ఒక ఉద్వేగభరితమయిన ఆలోచన. వారికి గంగానదిపై ఒక బంధం ఏర్పడింది. వారణాసి గంగానది ఒడ్డున సాయం సమయం హారతి ఇస్తారు. ఆ సమయం ఎందరో భక్తులు భజనలు చేస్తారు. లక్షల

జీవితాలను ప్రభావితం చేసింది ఆ గంగమ్మ తల్లి. ఇక నీటిలో మునిగి ఒక మునక తీసుకొందామన్న తరుణంలో ఇది చూడండి. ఎంతటి ఆశ్చర్యకరమైనమ్మండి. కేంద్రంలో సభ్యుల ముఖాలన్నీ ఆ నీటిలో కనిపించాయి వారికి. వారినే వారు నమ్మలేక పోయారు. నిశ్చేష్టులై నిలబడిపోయారు. ఒక అసాధారణమయిన, అద్భుతమయిన క్షణం అది. వారి కళ్లను అక్కడినుండి మరల్చలేక పోయారు. ఏమిటిది? ఈ అనుభవం ఎట్టిది? గంగాస్నాన మాచరించేది వారా? కాదు. కేంద్ర సభ్యులందరూ కలిసి స్నానమాచరిస్తున్నారు. వారి కుటుంబ సభ్యులో, వారి బంధువులో ఆ క్షణం వారికి కనబడలేదు. కాని రమణ కేంద్ర సభ్యులే వారికి కనుపించారు. ఈ అనుభవం ఎందుకు కల్గిందో వారికి అర్థం కాలేదు. ఇలాంటి అనుభవాలు ప్రతి ఒక్కరికీ కల్గుతాయి.

శ్రీ భగవాన్ సత్సంగాల గురించి ఎంతగానో చెప్పారు. కనుక ఎవరి కైనా ఏదైనా చేసినా, ధ్యానం చేసినా మనకు మనం సహాయం చేసుకొనే అవకాశమే గాని మరొకటి కాదు. మనం ఇతరులకు ఏదో సహాయం చేస్తున్నామని అనుకోకూడదు. అది మనకు మనమే చేసుకొనే సహాయం. మళ్లీ రెండేళ్ల తర్వాత వారణాసి వెళ్లారు శ్రీ కె. ఎస్. ఒక హోటల్‌లో బస చేసారు. విచిత్రంగా ఆ హోటల్ మేనేజర్ వారిని కలవడానికి వచ్చారు. వారితో మాటల సందర్భంలో భగవాన్ గురించి వారితో చెప్పారు. భగవాన్ గురించి గతంలో ఎంతో విన్నానని ఆ మేనేజర్ బదులిచ్చారు. ఒక క్షణం భక్తితో పరవశులైయ్యారు. ఆ సాయంకాలం తాను గంగానది సమితి అధ్యక్షుని కుమారుడనని శ్రీ కె.ఎస్. గారితో చెప్పారు. సాయంకాలం గంగానది ఘాట్‌కి తీసుకొని వెడతానన్నారు. అనుకొన్న ప్రకారం ఇద్దరూ ఘాట్‌కి వెళ్లారు. ఇదివరలో ఎన్నోమార్లు హారతి చూశానన్నారు శ్రీ కె.ఎస్.గారు. హారతి సమయంలో సమితి

సభ్యులందరూ అక్కడే కూర్చొని ఉంటారట. శ్రీ కె.ఎస్.గారిని వారితో ముందర కూర్చోమన్నారు. ఆ దృశ్యం ఎంతో భక్తిరస ప్రదమయినది. సమితి సభ్యులందరికీ కె.ఎస్. గార్ని పరిచయం చేసారు. గంగ నీటిని చేత్తో వారికిచ్చి చేతులు శుభ్రం చేసుకోమన్నారు వారు. సాయంకాలపు హారతి అయ్యాక శ్రీ కె.ఎస్. గార్ని హోటల్‌లో దిగబెట్టారు. ఆ రోజుల్లో ఏకాదశి నాడు శ్రీ కె.ఎస్.గారు ఉపవాసముండేవారు. హోటల్ మేనేజర్ శ్రీ కె.ఎస్. గార్ని భోజనానికి పిలిచారు. ఆ రోజు ఉపవాసం అన్నారు అతిథి అయిన శ్రీ కె.ఎస్. గారు. ఇంటికి వెళ్లి కొన్ని ఫలములను పంపించారు. మేనేజర్ గారు తిరిగి వచ్చి అర్థ రాత్రి వరకు మాటల్లో మునిగి పోయారు కె.ఎస్. గారితో, మరుసటి దినం మీరట్ వెళ్లాలి. వారు 10-12 చిన్న చెంబుల్లో గంగాజలాన్ని ఇచ్చి బంధుజనానికి ఇవ్వమన్నారు. శ్రీ కె.ఎస్. గారి హోటల్ ఖర్చులు, ఇతర ఖర్చులన్నీ వారే భరించారు. ఇదంతా భగవానుని అనుగ్రహమే. ఇలా ఎందుకు జరిగిందో చెప్పలేము. ఏది జరగదని అనుకొంటామో అది జరుగుతుంది. అంతా నా వల్లనే జరిగిందనుకోవటము అజ్ఞానము. భగవంతుని లీలలు ఎన్నో! మనం అర్థం చేసుకోలేము. అందుకే భగవాన్ అన్నారు "అరుణాచలా! నిన్నెవరు ఎఱుగ గలరు?" అని.

అరుణాచల శివ!

రచయిత హైదరాబాదు రమణకేంద్రంలో భక్తులు

# ఆచార్యుని వ్యాసమహర్షి పరీక్షించుట

ఆంగ్ల మూలం: మాడుగుల ఇందుశేఖర శాస్త్రి

(గత సంచిక తరువాయి) తెలుగు అనువాదం: పింగళి సూర్యసుందరం

ఎన్నో ఉద్గ్రంథాలనూ, భాష్యాలనూ ఆచార్యులవారు రచించారు. ఉపదేశ సహస్రి, ఆత్మబోధ వంటి లఘు గ్రంథాలనే కాక వారు భగవద్గీతపై, ప్రధాన ఉపనిషత్తులపై బ్రహ్మ సూత్రాలపై విపులమైన భాష్యాలు వ్రాశారు. వేదవిదితమైన, సర్వవ్యాప్తమైన మతాన్ని అవన్నీ సమర్థించాయి.

ఈ రచనలు దేశంలోని పండితులందరికీ అందజేయాలన్న ఉద్దేశంతో మేము దక్షిణ ముఖంగా ప్రయాణం సాగించాం. గంగాతీరాన ఉత్తరకాశీలో ఆగాము. అది ఒక చిన్న పట్టణం. మనోహరమైన ఆ ప్రదేశంలో కొంతకాలం గడుపుదామనుకొన్నాం. మాకు బోధన యథావిధిగా సాగుతూనే ఉంది. ఒకనాడు మరీ ఆసక్తి దాయకమైన చర్చ సాగింది. దీనిని ముగించుకొని లేవబోతూండగా ఒక వృద్ధ బ్రాహ్మణుడు ఆచార్యుని సమీపించి, అతివినయంగా, "మీరే విషయం చర్చించుకొంటున్నారు, తమరెవరు" అని అడిగాడు.

ఈ అంతరాయానికి మాకెంతో విసుగు కలిగింది. అప్పటికే జరిగిన చర్చవల్ల అలసిపోయి యున్నామేమో లేచివెళ్ళి పోవటానికి ఆతురతలో ఉన్నాం. ఈ వృద్ధబ్రాహ్మణుడు బాగా చదువుకొన్న వానివలెనే కనబడ్డాడు. మా ఆచార్యుని గురించి చిన్నపిల్లలతో సహా అన్ని బ్రాహ్మణ కుటుంబాలకూ తెలుసు. అటువంటి వారి గురించి ఈయన వినలేదా అనిపించి కొంచెం పరుషంగానే అన్నాను "అయ్యా, ఈయన ప్రసిద్ధుడైన శంకరాచార్యులు. అద్వైత సిద్ధాంతానికి ప్రవక్త, బ్రహ్మసూత్ర భాష్యకారుడు. మీరు అంతరాయం కలిగించినప్పుడు మేమా సూత్రాలనే చర్చించుకొంటున్నాం".

నావైపు మొగమై, ముదుసలి, చిరునవ్వుతో, "మీకు అంతరాయం కలిగించినందుకు చింతిస్తున్నాము. నేను ఈ దారిన వెళ్తూ పాండిత్యం తొణికిసలాడే మీ చర్చను విన్నాను. ఏమిటి అసలు విషయమని తెలిసి కోవాలనిపించింది. శంకరుని స్వయంగా కలుసుకోవటం నాకెంతో సంతోషదాయకం. ఆచార్యులవారు ఏ సూత్రాన్నైనా, నా కొరకు వివరిస్తే సంతోషిస్తాను" అన్నాడు.

పూజనీయుడైన ఆ అభ్యాగతునితో సవినయంగా ఆచార్యుడిట్లా అన్నారు. "సూత్రకారునికి పాదాభివందనములు. సూత్రవాఙ్మయమంత టిని నేను కూలంకషంగా గ్రహించానని చెప్పుకోను. అయినా, తమరే సూత్రం గురించి అయినా అడిగితే నాకు చేతనయినంత వరకూ ప్రత్యుత్తర మీయటానికి ప్రయత్నిస్తాను".

మూడవ అధ్యాయంలోని మొదటి సూత్రాన్ని "తదంతర ప్రతిపిత్తౌ రమ్హతి సంపరిస్వక్తః ప్రశ్నే నిరూపనాభ్యాం" చెప్పి ఆ బ్రాహ్మణుడు మిన్నకున్నాడు.

ఆచార్యులు మెల్లగా నిర్దుష్టంగా చెప్ప నారంభించారు "జీవి ఒక దేహాన్ని ఆక్రమించుకోవటానికి సన్నద్ధమైనప్పుడు వాసనల సూక్ష్మ రూపంలో పరివృతమై వెళ్తుందేకాని, వాసనలతోనే కాదు. ఇదే ఆ సూత్రం అసలు ఉద్దేశం. దీని గురించి ఉపనిషత్తులలో ఒక చర్చ కూడా ఉంది".

ఆ బ్రాహ్మణుడు ఈ వ్యాఖ్యానానికి అభ్యంతరం ఇట్లా చెప్పాడు "కాదు స్వామీ ఆ సూత్రం అర్థమిది. ప్రాణం పోయింతరువాత జీవి తాను చేసిన కర్మల ఫలితంగా ఏర్పడిన వాసనలన్నిటితోనూ మరొక దేహం దొరికే వరకూ జలగవలె చాచుకొంటుంది. స్పష్టంగా కనబడే ఈ అర్థాన్ని విడిచిపెట్టి, కేవలం మేధాశక్తితో రకరకాల సిద్ధాంతాలను చెప్తూంటారు. కొందరు ఇంద్రియాలు కూడా ఆత్మతో బాటు కొత్త

దేహానికి వెళ్తాయంటారు. మరికొందరు, ఆత్మతో బాటు మనస్సు వెళ్తుందంటారు. ఇంకా మరికొందరు ఒక దేహం నుండి మరొక దేహానికి కోతివలె గెంతుకుంటూ తనంతట తానే ఆత్మ పోతుందంటారు. వేదాలుగాని ఉపనిషత్తులు గాని ఈ సిద్ధాంతాలని బలపరచవు'' ఇంతేకాక, ఆ బ్రాహ్మణుడు ఇంకా ఎన్నో సహేతుకమైన అభ్యంతరాలను చెప్పాడు. కాని వాటినన్నిటినీ ఆచార్యులవారు విజయవంతంగా మార్కొన్నారు.

''పాతదేహాన్ని విడిచిపెట్టేటప్పుడు ఆత్మను నీరు పరివేష్ఠించి ఉంటుందంటారు''.

''కాదు. అక్కడ ''నీరు'' అన్న మాటలో గాలి, అగ్ని కూడా ఇమిడి ఉన్నాయి. అన్ని జీవరాశులలోనూ, రక్తము, వీర్యము ఇత్యాది రూపాలలో నీరు ఉండటం వల్ల, అధికాంశం నీరే. అందువల్లనే 'నీరు' అన్న పదాన్ని వాడుతారు. అంతేకాక, సూక్ష్మరూపంలో అంగాలన్నీ కూడా ఆత్మతో బాటు ప్రయాణం చేస్తాయని శాస్త్రాలు చెప్తున్నాయి''.

మామూలుగా ప్రారంభమయిన ఆ సంభాషణ ఎంతో విజ్ఞానయుతమైన వాగ్వివాదంగా, శాస్త్రాల ఉటంకింపులతో, మారింది. ఆచార్యునకు తారసిల్లిన ఇతరుల వలె కాక, ఆ బ్రాహ్మణుడు అతి ప్రశాంతంగా ఉన్నాడు. అతని జ్ఞానసంపద అనంతం. ఇదంతా గమనిస్తూ కూర్చున్నాను. మొదట ఆ ఆగంతకుని పట్ల నాకు కలిగిన వైరిభావం పోయి, ఆయన వాదనాపటిమ వల్ల, ఆయన పట్ల గౌరవమేర్పడింది. హిమాలయాలలో అమరుడై నివసించు వ్యాసుడేమో ఆయన అని స్ఫురించి, ఆచార్యునికి ఆ మాట చెప్పాను. నా అనుమానాన్ని ధృవపరచారు ఆచార్యులు. వ్యాసునికి నమస్సులర్పిస్తూ ''ఋషిపుంగవా! దేశికోత్తమా! మీతో వివాదానికి పూనుకొన్న నా అహంకారాన్ని మన్నించండి. నా జ్ఞానమంతా మీరు పెట్టిన భిక్షే. మీ రాకవల్ల నేనూ,

నా శిష్యులూ, ధన్యమైనాము. మీరు అన్యధా భావించకపోతే, నేను వ్రాసిన బ్రహ్మసూత్ర భాష్యాన్ని చూచి, వలసిన మార్పులను చేయండి'' అన్నారు.

వ్యాసుని ఔదార్యం నిరుపమానం. ''నాయనా శంకరా నీ గురించీ, నీ విద్వత్తు గురించీ విన్నాను. నా రచనపై నీవు భాష్యం చెప్పావని కూడా విన్నాను. నిన్ను స్వయంగా చూద్దామని వచ్చాను. ఇప్పుడు నేను చూచినదీ, విన్నదీ - నాకెంతో ఆనందాన్నిచ్చాయి. నీవు వ్రాసిన భాష్యాన్ని చూడాలనే నా ఉద్దేశం - ఇప్పటి వరకూ జరిగిన చర్చ కేవలం కాకతాళీయం'' అన్నారు.

వ్యాసమహర్షి ఆ భాష్యాన్ని ఏకాగ్రతతో, శీఘ్రగతిని చదివారు. సంతృప్తి చెందిన మనస్సుతో ఆయన, ''శంకరా, నీ కృతిని సాంతం చదివాను. ఒక్క దోషమూ నాకు కనబడలేదు. అయినా, గోవిందపాదుని శిష్యుని రచనలో దోషమెట్లా ఉంటుంది? నీవు చెప్పిన తీరూ, చెప్పటానికి అనుసరించిన విధానము చాలా బాగున్నాయి. మొదట సూత్రానికి శాస్త్రానుసారమైన విశ్లేషణ ఇచ్చి తరువాత దానికి గల విపరీతాలను చెప్పి, ఆ పిదప యదార్థమేమిటో నిరూపిస్తాను - వీటన్నిటిలో కనబడే నీ తార్కికదృష్టి అసాధారణము. అన్నిటికంటె విశేషమేమంటే - నా సూత్రాలలో నిక్షిప్తమైన గంభీరార్థాలని కూడ అతి సరళమైన శైలిలో నీవు విశదీకరించటం. నీకూ, నీ అంతే వాసులకూ నా ఆశీస్సులు. అంతేకాదు నీవు ఇంకా కొన్ని ముఖ్యమైన పనులు చెయ్యాలి. పనికిమాలిన సిద్ధాంతాలను ఖండించాలి. ఈ పనులు చేయటానికి వీలుగా, నీ ఆయుర్ధాయాన్ని మరో పదహారు సంవత్సరాలు పొడిగిస్తున్నాను. నీవు తలపెట్టిన ఈ భాష్యరచన పూర్తవటం వల్లా, నీ నిర్ణీత ఆయుర్దాయం కూడ ముగియటం వల్లా, ఈ దేహం నుండి గంగానదీ తీరాన నా సమ్ముఖాన విముక్తి పొందాలని

అనుకొంటున్నావని నాకు తెలుసు. కాని దారితప్పిన అన్యమతా వలంబుల సరిదిద్ది అద్వైత సిద్ధాంతాన్ని సుస్థిరం చేయవలసిన బాధ్యత కూడా నీదే''.

తనకీ ప్రపంచంలో ఉండాలన్న ఇచ్ఛ లేదని ఆచార్యులు చెప్పబోయారు కాని వ్యాసమహర్షి ''ఈ జీవితానికి, ఈ దేహానికీ ఒకే ఒక ధ్యేయమున్నది, అది పరోపకారం. ఇప్పుడు దేశ ప్రజలకు ఆత్మజ్ఞానం బోధించవలసిన అవసరమెంతైనా ఉన్నది. రాబోయే పదహారు సంవత్సరాలూ - నీవు జీవించేది నీ కోసమే కాదు''.

ఋషి పుంగవుని ఆజ్ఞను శిరసావహిస్తున్నట్లు ఆచార్యులు అధోముఖులై నిలబడ్డారు. ఆచార్యుని మార్గదర్శకత్వంలో ప్రజలు సఫలులై, సంతుష్టులై మనుగడ సాగిస్తారన్న తృప్తితో మహర్షి నిష్క్రమించారు. *(సశేషం)*

- రచయిత: హైదరాబాదు రమణకేంద్రంలో భక్తులు

## రచనలకు ఆహ్వానం

శ్రీ రమణజ్యోతిలో ప్రచురణార్థం రచనలను ఆహ్వానిస్తున్నాం. రచనలు వ్యవహారిక భాషలో ఉండాలి. భగవాన్ శ్రీరమణ మహర్షికి సంబంధించిన గద్య/పద్య/గేయ రూపాలలో 2 లేక 3 ఏ4 పేజీలకు పరిమితమైన స్వీయ రచనలుగా ఉండాలి. రచనలకు ఎట్టి పారితోషికము లభించదు. ప్రచురణకు అంగీకరింపబడని రచనలను తిరిగి పొందగోరువారు తగినంత పోస్టేజి (స్టాంపులు) అంటించబడి తమ అడ్రసు వ్రాయబడిన కవరును జత చేయాలి. రచయితలు తమ విద్యార్హతలు, వయస్సు, అడ్రసు, రచనా వ్యాసంగంలో తమ అనుభవం, తదితర వివరాలను క్లుప్తంగా తెలియపరచాలి.

# ఆత్మసాక్షాత్కార సూత్రాలు

ఆంగ్లమూలసంకలనం: నండూరి శ్రీ రామ మోహన్
(గత సంచిక తరువాయి) తెలుగు అనువాదం: పింగళి సూర్యసుందరం

**4.08 నీవు ప్రయత్నపూర్వకముగా చేసినా, చేయకపోయినా, పనులన్నీ సాగిపోతుంటాయి (స. 313).**

భ: "అంతరంలోని ఈశ్వరుణ్ణి" అన్వేషించటంలో మనిషి నిమగ్నుడై ఉన్నా కూడా బాహ్యమయిన క్రియాకలాపములన్నీ వాటి అంతట అవి కొనసాగుతుంటాయని భగవాన్ నిన్న చెప్పారు. శ్రీ చైతన్యుల జీవితంలో ఒక ఘట్టం ఉంది. ఆయన కృష్ణుని (ఆత్మ) అన్వేషణలో ఉండి, విద్యార్థులనుద్దేశించి ఉపన్యసిస్తున్నప్పుడు, తన దేహం ఎక్కడ ఉన్నదో మరచిపోయి, కృష్ణుని గురించే మాట్లాడసాగారు. దీని వల్ల ఒక సందేహం ఉత్పన్నమవుతున్నది. పని దానంతట అది జరుగ గలదని ఊరక వదలి వేయవచ్చునా? భౌతికమయన క్రియాకలాప ములపై కొంత అయినా దృష్టి నిలుపవలసి ఉంటుందా?

మ: అన్నీ ఆత్మయే. ఇప్పుడు నేను నిన్ను ఒక మాట అడుగు తున్నాను: నీవు ఆత్మ కంటె వేరుగా ఉన్నావా? ఆత్మకంటె వేరుగా పని కొనసాగగలదా? లేక దేహము ఆత్మకంటె వేరుగా ఉన్నదా? అవి ఏవీ ఆత్మ భిన్నముగా లేవు. ఆత్మ సర్వతోముఖమైనట్టిది. కాబట్టి సర్వకర్మలూ నీవు ప్రయత్నపూర్వకముగా చేసినా, చేయకపోయినా - కొనసాగిపోతాయి. పని దాని అంతట అది కొనసాగిపోతుంది. ఆత్మ నిష్ఠలో కర్మనిష్ఠ కూడా ఇమిడి ఉంది.

**4.09 ప్రపంచము కేవలము ఒక చలన చిత్రము వంటిదే (స.402)**

సూర్యకాంతి చంద్రుని మీద ప్రతిఫలించడం వలన భూమి ప్రకాశించింది. అట్లాగే హృదయంనుంచి ప్రసరించిన చైతన్యంతో

మెదడు పనిచేయడం, తద్వారా శరీరము రక్షించబడటం జరుగుతోంది. భగవాన్ యొక్క ఈ బోధ రమణగీతలో గూడా కనిపిస్తుంది. హృదయము అత్యంత ప్రధాన కేంద్రము. దానినుంచి ప్రాణశక్తి, వెలుగు, మెదడుకు ప్రసరించి దాన్ని క్రియాశీలము గావిస్తాయి. వాసనలు మిక్కిలి సూక్ష్మరూపంలో హృదయంలో దాచబడి వుంటాయి. తరువాత మెదడులోకి ప్రవహిస్తాయి. మెదడు వాటిని ప్రతిదశలోనూ, చలనచిత్ర ప్రదర్శనలో వలె ఎన్నో రెట్లు పెంచి ప్రతిఫలింపచేస్తుంది. ఇందువలన ప్రపంచము ఒక చలన చిత్ర ప్రదర్శన కన్న మిన్నకాదని చెప్పడమౌతుంది. శ్రీ భగవాన్ తదుపరి ఇలా చెప్పారు. వాసనలు హృదయములో కాక మెదడులో వుంటే, తలను నరికితే వాసనలు నశించడము వలన పునర్జన్మలు అంతమొందాలి. కానీ అది అట్లా వుండదు. ఒక లోభి తన పెన్నిధి ఎప్పుడూ దూరంకాకుండా, తనతోనే వుంచుకుంటాడో, అదేవిధంగా ఆత్మ వాసనలను తనకు అతి దగ్గరలో, అంటే తనలోనే, హృదయంలో పదిలపరుస్తుంది. కనుక వాసనలు వుండే స్థలము ఆత్మ, అంటే, హృదయము, కానీ మెదడు కాదు. (మెదడు, హృదయమనే నేపథ్య గృహం నుంచి వచ్చే వాసనల నాటక ప్రదర్శనకి రంగస్థలము మాత్రమే).

"వాసనలు హృదయం నుంచి ప్రసరింప చేయబడినప్పుడు, అవి ఆత్మకాంతితో కూడివుండి, వ్యక్తి ఆలోచిస్తున్నాడని అంటారు. అణు రూపంలో పాతుకుని వున్న వాసనల పరిమాణము హృదయం నుంచి మెదడుకి వెళ్ళే దారిలో పెరుగుతుంది. వాసనల బొమ్మలు తెర అయిన మెదడు మీద పడతాయి. మెదడు వాసనల కార్యవిభజన స్థలము. మనస్సుకి స్థానము మెదడు, అది మెదడు ద్వారా పనిచేస్తుంది." (స.614).

## 4.10 శరీరం పని లేకుండావున్నా, మనస్సు వాసనలతో నిండి

**ఉంటే, పనిచేస్తున్నట్లే లెక్క (అ.ర. 2.1.1946 మధ్యాహ్నం)**

శ్రీ భగవాన్, మనస్సులేకుండా జ్ఞాని చేసే పనుల గురించిన ప్రశ్నకు సమాధానమిచ్చారు: మనస్సు నశించిపోతే ఏపనీ చేయలేవని నీ వూహ. పని చేయించేది కేవలము మనస్సేనని నీవెల్లా అనుకుంటున్నావు? పనులను వుత్పత్తి చేసే కారణాలు ఎన్నో వుండవచ్చు.

ఉదాహరణకు, ఈ గడియారాన్ని చూడు. ఏ మనస్సూ లేకుండానే ఇది పనిచేస్తోంది. జ్ఞానికి మనస్సు వుందనే అనుకుందాం. అది సామాన్యుడి మనస్సుకన్న చాలా వేరైనది. ఎక్కడో దూరపు వస్తువు మీద మనస్సుంచి ఇక్కడ ఒక కథను వింటున్నవాని వంటిది అతని మనస్సు, వాసనారహితమైన మనస్సు పని చేస్తున్నా, చేయటం లేదు. అలాకాక, వాసనాభరితమైన మనస్సు, శరీరము కదలకున్నా కర్మ చేయకుండా వున్నా, పనిచేస్తున్నట్లే.

## 4.11 వాసనలు మనస్సుని బహిర్ముఖం చేసి, దాన్ని విషయాల మీదకు మరలుస్తాయి (అ.ర.11.1.46 మధ్యాహ్నం)

భ: జె. కృష్ణమూర్తిగారు ప్రయత్నంతో చేసే ధ్యానానికి విరుద్ధంగా, ప్రయత్నరహితమైన, ఇష్టాయిష్టాలతో ప్రమేయంలేని ఎరుకను సాధించే పద్ధతిని ఉపదేశిస్తారు. ధ్యానాన్ని ఏ విధంగా చేస్తే మేలో, ధ్యేయ వస్తువు ఏ రూపంలో వుండాలో శ్రీ భగవాన్ దయచేసి వివరిస్తారా?

మ: ప్రయత్నరహితమైన, కేవలమైన ఎరుకే మన స్వభావము. దాన్ని మనం పొందగలిగినా లేక ఆ స్థితిలోనే వుండగలిగినా మంచిదే. ఆ స్థితిని ప్రయత్నం చేయకుండా చేరలేము. ప్రయత్నం అంటే కోరి చేసే ధ్యానం. అనాదిగా వస్తున్న వాసనలన్నీ మనస్సుని బహిర్ముఖం చేసి, దానిని విషయాల మీదకు మళ్ళిస్తాయి. అల్లాటి ఆలోచనలను వదిలివేసి, మనస్సుని అంతర్ముఖం చెయ్యాలి. దానికి చాలా మందికి ప్రయత్నం అవసరం.

## 4.12 లోపల దాగివుండి ఆలోచనల రూపంలో వస్తున్న వాసనల ఒత్తిడికి మనస్సు బహిర్గతమవుతుంది. (స.326)

మ: "ప్రతి ఒక్కరూ మనస్సు యొక్క చంచలత గురించి ఫిర్యాదు చేస్తారు. మనస్సుని కనుక్కుంటే, వారికి తెలిసివస్తుంది. ఒక మనిషి ధ్యానానికి కూర్చున్నప్పుడు ఎన్నో ఆలోచనలు ఉబికి వస్తాయి. మనస్సు కేవలం ఆలోచనల మూటయే. ఆలోచనల ప్రవాహాన్ని తోసుకుని ముందుకు వెళ్లటం విజయవంతం కాదు. వ్యక్తి ఏదోవిధంగా ఆత్మనిష్టలో వుండగలిగితే మంచిదే. అట్లా చేయలేని వారికి జపమో, లేక, ధ్యానమో నిర్దేశింపబడింది. అది ఒక ఏనుగు తొండముతో పట్టుకోవడానికి ఇవ్వబడ్డ గొలుసులాంటిది. మామూలుగా ఏనుగు తొండము చంచలంగా వుంటుంది. దాన్ని వీధులలోనికి తీసుకు వెళ్ళినప్పుడు తొండాన్ని అన్ని వైపులకు తిప్పుతూ వుంటుంది. పట్టుకోవడానికి ఒక గొలుసునివ్వగానే ఆ చంచల్యం ఆగుతుంది. మనోచాంచల్యం గూడా అటువంటిదే. జపంలోనో ధ్యానంలోనో నిమగ్నమయితే, ఇతర ఆలోచనలు తొలుగుతాయి. మనస్సు ఒకే ఆలోచనమీద కేంద్రీకృతమవుతుంది. ఆ విధంగా ప్రశాంతమౌతుంది. దీర్ఘప్రయాసలేకుండా శాంతి సిద్ధిస్తుందని దాని అర్థము కాదు. ఇతర ఆలోచనలతో పోరాడి తీరవలసిందే.

మరొక ఉదాహరణ: ఒక ఆవు తిరుగుబోతై, పక్కవాని పొలంలో మేస్తోందనుకో. దాని దొంగ అలవాటు నుంచి మరల్చటం అంత తేలిక కాదు. దాన్ని కొట్టంలో వుంచడం ఎట్లాగో ఆలోచించు. దాన్ని బలవంతంగా కొట్టంలో కట్టేస్తే దొంగతనంగా పారిపోయేందుకు తగిన సమయం కోసం ఎదురుచూస్తుంది. దాన్ని కొట్టంలో లేతగడ్డితో ప్రలోభపరిస్తే మొదటిరోజు కొంచెం మేసి, మళ్ళీ పారిపోవడానికి అవకాశం కోసం చూస్తుంటుంది. రెండో రోజు రెండుసార్లు మేయడం, రానురాను రోజుకి మరిన్ని ఎక్కువసార్లు మెయ్యడం అలవాటు అవుతుంది.

చివరకు దాని దురలవాటు నుంచి బయట పడుతుంది. దాని దురలవాటు నుంచి పూర్తిగా విముక్తి అయినప్పుడు, దాన్ని స్వేచ్ఛగా వదలివేసినా, అది పక్కవాని పొలంలో మేతకు వెళ్ళదు. దాన్ని కొట్టంలో కట్టివేయకపోయినా ఆపైన అది కొట్టంవదలి వెళ్ళదు.

మనస్సు గూడా అటువంటిదే. ఆలోచనల రూపంలో తోసుకు వస్తున్న గుప్తవాసనల బలంవల్ల అది బహిర్గతమౌతుంది. లోపల వాసనలు దాగివున్నంత వరకూ అవి బయటకు వచ్చి క్షయము కావలసిందే. మనస్సు ఆలోచనల సముదాయము. మనస్సు ఏమిటని శోధిస్తే ఆలోచనలు వెనక్కిమళ్ళుతాయి. అప్పుడు సాధకుడికి అవి ఆత్మ నుంచి ఉదయిస్తున్నట్లు తెలుస్తుంది. ఆలోచనల సముదాయాన్నే మనము మనస్సంటున్నాము. ఆలోచనలు ఆత్మ నుండి ఉద్భవిస్తున్నా యని తెలుసుకొని, వాటి అమూల్యమైన ఆత్మలో నిష్ఠతోవుంటే, మనస్సు అదృశ్యమవుతుంది. మనస్సు నశించి శాంతియుత ఆనందము అనుభవగోచరమైనప్పుడు, ఇప్పుడు ఆలోచనలని తొలగించుకోవడం ఎంత కష్టమో, అప్పుడు ఆలోచనలు కలిగించడం గూడా అంతే కష్టమని తెలుస్తుంది. ఇక్కడ మనస్సే తిరుగుబోతు ఆవు. ఆలోచనలు పక్కవాని పచ్చిక పొలము. ఆలోచనారహితమైన మనిషి యొక్క ప్రథమ స్థితియే కొట్టము.

శాంతియుత ఆనందము భంగపరచగోరని ఉత్కృష్టస్థితి. గాఢ నిద్రలో వున్న వ్యక్తిని ఎవరైనా మేల్కొలిపి, నీ పని చేయవలసిందని అంటే, అతను అసహ్యాపడతాడు. గాఢనిద్రలోని ప్రశాంతత ఎంత ఆనందదాయిని అంటే, అది ఆలోచనలవలన కలిగే పనికోసం వదులు కోలేనిది. ఆలోచనారహిత స్థితి వ్యక్తి యొక్క ఆనందభరితమైన ఆదిస్థితి. చింతాభరితమైన స్థితి కోసం ఆలోచనారహిత స్థితిని వదలు కోవడం దుఃఖదాయకము కాదా. *(సశేషం)*

రచయిత హైదరాబాదు రమణకేంద్రంలో భక్తులు

# శ్రీ భగవాన్ పాద సన్నిధిలో (At the feet of Bhagawan)

ఆంగ్లమూలం: సుందరేశ అయ్యర్
(గత సంచిక తరువాయి) తెలుగు అనువాదం: జి. శ్రీహరిరావు

## శ్రీ భగవాన్‌తో పీఠాధిపతి

1948 ప్రాంతంలో, పూరీ గోవర్ధన మఠం పీఠాధిపతి శ్రీ శంకరాచార్యుల వద్ద నుండి ఆశ్రమానికి ఒక జాబు వచ్చింది. శ్రీ భగవాన్‌ను దర్శించి కొన్ని సందేహాలను నివృత్తి చేసుకోవాలని శ్రీ శంకరాచార్యుల వారు కోరిక వ్యక్తపరిచారు. జాబులో ఆ సందేహాలను కూడా ఉల్లేఖించి, వాటి వివరణలు తిరుగు టపాలో తెలియపరిచినా ఫరవా లేదని రాశారు. కొన్ని ఆగమ శాస్త్రాలకు సంబంధించిన సందేహాలవి.

"హర గౌరీ సంయోగాత్...

అవచ్ఛాయః యోగః"

"అవచ్ఛాయః యోగః అంటే యేమిటో విశదీకరించాలని శ్రీవారు కోరారు.

ఉత్తరాన్ని శ్రీ భగవాన్ పాదాల వద్ద వుంచి జవాబు యేమి రాయాలని ప్రార్థించాను. శ్రీ భగవాన్ నవ్వి, ప్రశ్నించిన వారికి సంగతంతా తెలుసుననీ, ప్రత్యేకించి తెలుపవలసినదేమీ లేదని అంటూ, ఆచార్యుల వారే స్వయంగా వస్తే వివరణ యింకా బాగుంటుందని తెలిపారు. ఆ విధంగానే జవాబు రాయబడింది.

కొద్ది రోజుల తరువాత ఆచార్యులవారు ఆశ్రమానికి విచ్చేశారు. వారి స్థాయికి తగ్గ గౌరవమర్యాదలతో ఆహ్వానించు ఏర్పాట్లు చేయాలని శ్రీ భగవాన్ ఆదేశించారు. ఆశ్రమ యాజమాన్యం వారి వసతికీ, యితర అవసరాలకూ యెట్టి లోపమూ లేకుండా ఏర్పాట్లు చేశారు.

శ్రీ భగవాన్ స్వర్ణోత్సవ సందర్భంగా కట్టిన హాలులో రాతి సోఫా మీద ఆసీనులై వున్నారు. వందలకొద్దీ భక్తులు, జరగబోయే సమావేశాన్ని చూడాలని ఎంతో ఆతురతతో వారి చుట్టూ గుమికూడి వున్నారు. శ్రీ భగవాన్ ఆసనానికి కొద్ది దూరంలో ఒక చిన్న మంటపం లాంటిది, ఎత్తులో కట్టి దానిపై పీఠాధిపతి ఆసీనులు కావడానికి ఒక జింక చర్మం పరిచి వుంచారు. శ్రీ భగవాన్ సన్నిధికి వారిని తీసుకువచ్చినప్పుడు, సన్యాసధర్మంగా వారు తమ దండాన్ని పైకెత్తి గౌరవపురస్కారంగా శ్రీ భగవాన్‌కు వందన మర్పించారు. తమకు ఏర్పాటు చేసిన ఆసనం చూపించినప్పుడు, ఆ ఆర్భాటానికి ఆశ్చర్యపడి, ఎత్తైన ఆసనాన్ని తీసి వేయమని, జింక చర్మాన్ని నేలపై వేయించుకుని అక్కడ కూర్చున్నారు.

కొద్దిసేపు ప్రాథమిక సంభాషణ జరిగిన తరువాత, ఆచార్యుల వారు, తమ ఉత్తరంలో వ్యక్తపరిచిన సందేహ నివృత్తి గావించవలెనని శ్రీ భగవాన్‌ను మళ్ళీ ప్రార్థించారు. శ్రీ భగవాన్ తమ కరుణాపూరితమయిన దృష్టి వారి వైపు ప్రసరించి మౌనం వహించారు. పీఠాధిపతి ఏకాగ్రతతో చూస్తున్నారు. వారిద్దరి మధ్యా యెటువంటి సంభాషణా లేదు. పూర్తి నిశ్శబ్దం నెలకొన్నది. అలా ఒక అరగంట గడిచింది.

శ్రీ భగవాన్ చిరునవ్వుతో ఇలా అన్నారు, విశదీకరించడానికి ఏమున్నది? మీకంతా తెలుసు. భగవత్సంబంధమయిన జ్ఞానమంతా ఆ శ్లోకంలో ఇమిడి వున్నది. ప్రకృతి పురుషునిలో లీనమయినప్పుడు దృశ్యమానమయిన బాహ్య ప్రపంచమంతా నీడలుగా మారిపోతుంది. మనము సినిమా చూసినప్పుడు తెరమీద కనిపించు బొమ్మలు యెంత నిజమో, యీ దృశ్యములు కూడా అంతే నిజము. ఈ సత్యము తెలిసిన తరువాత అంతా ఆత్మస్వరూపమే. సత్-చిత్-ఆనంద స్వరూపమయిన ఆ వస్తువు, తననే మొదట బహిర్గతం చేసుకొని తరువాత మళ్ళీ

అంతర్గతం చేసుకుంటుంది. సృష్టి-స్థితి-లయ కారకములన్నిటికీ మూలము ఒక్కటే. నీడలాంటి ప్రపంచాన్నంతా కబళించి వేసిన తరువాత ఆనందపయోనిధి అయిన ఆ సత్య స్వరూపము తన్మయత్వం తో నాట్యమాడుతుంది. భూత, వర్తమాన, భవిష్యత్కాలాలన్నిటిలోనూ వర్తించు సత్యమిదే. అదే 'నేను' అనబడే ఆత్మ స్వరూపము''.

ఆచార్యుల వారికి ఒక కొత్త కాంతీ, ఒక కొత్త ఉత్తేజమూ లభించి నట్లయినది. ఆనందముతో నిండి పోయారు. ఈ నిగూఢ సత్యము తెలుసుకోవటానికి దేశమంతా తిరిగానని చెప్పారు. రమణాశ్రమ మునకు వచ్చిన తరువాతనే తమకు వేదములలో తెలుపబడిన ఈ పరమ సత్యము పూర్తిగా అవగతమయినదని సంతోషము వ్యక్త పరిచారు. వారు పొందిన ఈ అనిర్వచనీయమయిన ఆనందము వల్లనే, తిరిగి శ్రీ మాతృభూతేశ్వరాలయ సంప్రోక్షణ సందర్భములో ఆశ్రమానికి వచ్చి యాగశాలలో జరిగిన కార్యక్రమాలన్నిటినీ స్వయంగా పర్యవేక్షించి, అంతా సవ్యంగా జరిగేటట్లు చూశారు. (సశేషం)

రచయిత హైదరాబాదు రమణకేంద్రంలో భక్తులు

## వాట్సాఆప్‌లో రమణ సత్సంగం

శ్రీరమణాశ్రమం తిరువణ్ణామలై వారు వాట్స్ ఆప్ లో రమణ సత్సంగాన్ని ప్రారంభించారు. దానిలో చేరి ఆశ్రమంలో జరుగు వివిధ కార్యక్రమాల వివరాలు, పోటోలు, చూడవచ్చు. ఆసక్తి గలవారు +919442228196 నంబరును మొబైల్ కాంటాక్ట్స్‌లో చేర్చి, ఆ నంబరుకు RAMANA అని వాట్స్ ఆప్ మేసేజి పంపితే సభ్యత్వం లభిస్తుంది.

# ఆత్మ - ఒక అనుశీలన

- యెడవెల్లి భరతయ్య

నేటి మానవుడు ప్రతి రంగంలో ఎనలేని కృషి సలిపి అత్యంత మేటియైన వ్యక్తిగా నిలబడుతున్నాడు. ప్రతి శాస్త్రంలో ఎప్పుడూ లేని విధంగా దృష్టాంతాలతో, బహుజాగరూకతతో, అత్యంత చాకచక్యంతో శీఘ్రగతిన ప్రయోజనాలను పొందుతున్నాడు.

భూగర్భశాస్త్రం మొదలుకొని అంతరిక్షం వరకు ఉన్న అన్ని శాస్త్రాలలో అపరిమిత పరిజ్ఞానం సంపాదించి ఆకాశంలోకి సాటిలైట్లను పంపించే విషయ పరిజ్ఞానం వరకు మానవుడు కొత్త కొత్త పుంతలు తొక్కుచున్నాడు. అమితమైన భౌతిక సంపదలను సమకూర్చుకొంటూ రాకెట్‌లాగా దూసుకుని వెళ్తున్నాడు. నేను ఎవరికి తక్కువ కాదని నిరూపిస్తున్నాడు. ఆధ్యాత్మిక ప్రపంచంలో కొద్దిమంది తప్ప ప్రస్తుత మానవుని పరిస్థితి ఇహలోకంలో అపరిమితంగా ఇంకా కావాలీ ఇంకా కావాలీ అనే తపనతో ఉంది.

భౌతిక ప్రపంచంలో పెనవేసుకుపోతున్నాడు. ఏంకావాలి? అందమైన దేహము, అతికిపోయిన భార్య, హితము కలిగించే పుత్రులు, కొండంత కీర్తి ప్రతిష్టలు, తరగని ధన సంపద, కేంద్రీకరించ బడిన వ్యక్తిగత పురోభివృద్ధిని కాంక్షిస్తున్నాడు. కానీ వాస్తవంగా ఈ సంపద స్థిరంగా ఉండేది కాదన్న విషయాన్ని మరిచిపోతున్నాడు. రోమన్ చక్రవర్తుల సంపద ఏమైంది? గ్రీకు నాగరికత, సుమేరియన్, మెసపటోమియా, సింధూనాగరికత, చైనా నాగరికతలు ఏమైనాయి? అన్నీ కాలగర్భంలో కలిసిపోయాయి. మిగిలినది ఏమిటంటే ఆధ్యాత్మిక జీవన విధానం.

'సర్వం ఖల్విదం బ్రహ్మ' వేదాలలో, వేదాంగాలలో, పురాణాలలో ఇతిహాసాలలో ప్రతి సాహిత్యంలో శాశ్వతమైనది పరబ్రహ్మమే అని చెప్పబడింది. అదే "తత్వమసి", "అహంబ్రహ్మాస్మి" "ప్రజ్ఞానం బ్రహ్మ" "అయం ఆత్మ బ్రహ్మ" అని ఆయా వేదాలలో చెప్పబడినాయి. అంటే బ్రహ్మ సత్యం (జగత్ మిధ్య) ఇది మాత్రమే శాశ్వతమైనది, కానీ దానిని మరిచి ముందుకెళుతున్నాము.

క్రీ.శ. 788 లో ఆదిశంకరులవారు భారతదేశాన్నంతటా తిరిగి షణ్మతాలను సంస్కరించి అద్వైతాన్ని బోధించి, స్థాపించి నలుదిశలా పీఠాలను స్థాపించారు. దైవము, ఆత్మ, పరబ్రహ్మముల తత్వాలను ప్రభోదించారు. కానీ 20వ శతాబ్దిలో శ్రీరమణ భగవానుడు ఆత్మ అనగా, బ్రహ్మం అనగా ఏమిటో అవలీలగా పామరుడు మొదలుకుని పండితుని వరకు అర్థమయ్యేటట్లు 54 సం॥రాల పాటు గిరిపైన, కింద నివశిస్తూ, ఆచరిస్తూ తెలియజేశాడు. ఆత్మ పరబ్రహ్మం అని తెలియ బడింది. మూఢనమ్మకాలతో ఉన్న మనం దానిని తెలుసుకుని జ్ఞాన మార్గంలో ప్రయాణించవలయును. ఉన్నదే అది (ఉన్నదే ఆత్మ) అని ఇంకొకటి లేదు అనీ చాలా సులువుగా తేటతెల్లంగా తెలియజేశారు శ్రీరమణులు.

కస్తూరి ఏ విధంగా అయితే దుప్పిలో (మగజింక) నిక్షిప్తమై, నిగూఢమై ఉన్నదో అదే విధంగా మనలోనే "ఆత్మ" ఉంది. దాన్ని పొందాలంటే మనస్సును లయం చేయాలి. మనస్సు అనగా కోటాను కోట్ల ఆలోచనలు. చిత్తము, బుద్ధి, అహంకారము, మనస్సులన్నింటిని దాటి వెళ్తే "ఆత్మ" లభ్యమవుతుంది. అంటే పరబ్రహ్మంలో కలిసిపోవ డానికి ఆస్కారం ఉన్నది.

సూర్యుడికి ప్రకాశము, నీటికి చల్లదనము, నిప్పునకు వేడి ఎట్లా స్వాభావికమో అట్లే ఆత్మకు చిద్రూపము, సద్రూపము, ఆనందము,

నిత్యత్వము, నిర్మలత్వము, చైతన్యము, స్వాభావికము. ఆత్మ నిత్యమైనది, సత్యమైనది, స్వయం ప్రకాశమైనది, ఏకమైనది. ఇంకా చెప్పాలంటే ఆత్మే సర్వాంతర్యామి. ఆత్మ సర్వశక్తివంతమైనది, చైతన్య వంతమైనది. అది అంతము లేనిది. పరిశుద్ధమైన అంతఃకరణ కలిగినది. సర్వకాల సర్వావస్థలలో ప్రకాశించునది, విలక్షణమైనది, చైతన్యమైనది. ఆత్మ స్థూల, సూక్ష్మ కారణదేహాలకు, పంచకోశాలకు, త్రిపుటికి, తుర్యావస్థలకు అతీతమైనది. వీటి ఆవల తాను తానుగా ఉన్నది. పూర్ణమైనది, శుద్ధజ్ఞాన చైతన్యమైనది, సత్యమైనది.

ఆత్మ అవిచ్ఛిన్నమైనది. బుద్ధికి సాక్షీభూతంగా ఉంటుంది. ఆత్మ శుద్ధ, బుద్ధ, ముగ్ధ స్వరూపమైనది. ఆత్మ బంధరహితమైనది. సుఖ దుఃఖాది ద్వంద్వరహితమైనది. ఆత్మ అవ్యక్తరూపుడు, ఆత్మ అస్త్ర శస్త్రాల చేత నాశనం చేయబడదు, తడుపబడదు. జగత్తు మాయతో కూడినది. దీనికి అతీతమైనదే ఆత్మ. ఆత్మ చిత్తు, శాంతమైనది. చైతన్య స్వరూపమైనది. సంపూర్ణ సంబంధ రహితమైనది. ఆత్మకు వర్ణాశ్రమ ధర్మాలు లేవు. ఆత్మ అనగా చేష్టారహితమైనది. ఆత్మ హృదయంగా కోటి సూర్యప్రకాశంగా, స్వయం ప్రకాశంగా, శుద్ధచైతన్యంగా, స్ఫటి కంగా, సుస్థిరంగా, నిశ్చలంగా, నిత్యోజ్వలంగా ఉంటుంది. శ్రీరమణుని జీవితం దీనికి నిదర్శనం.

ఆత్మ పుట్టేది కాదు, మరణించేది కాదు, వృద్ధి చెందేది కాదు, కృశించునది కాదు, వికారం చెందేది కాదు, నశించేది కాదు, నిర్వికల్ప మైనది, అచలమైనది. ఇది సనాతనమైనది. శాంతము, సచ్చిదా నందము, అభయము, సకలధర్మరహితమైనది. సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు, అగ్ని, ఇత్యాదులన్నీ ఆత్మ వలనే ప్రకాశించు చున్నవి. ''నతాద్భా నయతే, సూర్యోన శశాంఖో అనపాపకః'' అంటే ఎంతటి అంధకారమైనా భానోదయంతో పటాపంచలు కావలసిందే. అట్లాగే

పరమానందము సాక్షాత్కారమైనప్పుడు బంధాలు, దుఃఖాలు, వాసనలు, మనలను కప్పివేసిన మాయ, మోహం, అహంకారం మొదలైనవన్నీ మాయమౌతాయి. మానవుడు జీవించి ఉన్నప్పుడే కైవల్యప్రాప్తి పొందాలి. అంటే ఆత్మ సాక్షాత్కారం జరగాలి.

ఇంద్రియ నిగ్రహము లేకుండా మనో నిగ్రహము సాధ్యంకాదు. మనో నిగ్రహము లేకుండా చిత్తశుద్ధి సాధ్యంకాదు. చిత్తశుద్ధిలేని వాడు ఆత్మను దర్శించలేడు. ఆత్మ అమృత స్వరూపము. సంకల్ప వికల్ప వాసనాక్షయమే మోక్షము. ఆత్మయే భగవంతుడు అనగా సర్వశక్తి మంతుడు. సహజ ప్రకాశవంతుడు, కోటానుకోట్ల సూర్యులకన్నా సహజ ప్రకాశవంతుడు, వీర్యవంతుడు, సమగ్ర ఐశ్వర్యవంతుడు, యశస్సు, జ్ఞాన వైరాగ్యాదులు కోకొల్లలుగా కలవాడు.

ఆత్మ అన్న ఎరుక జ్ఞానం వలనే లభిస్తుంది. తద్వారా కైవల్యం సిద్ధిస్తుంది. స్వాత్మ స్వరూపం తెలిసిన విద్వాంసుడు అమృత స్వరూపుడవుతాడు. ఆత్మ సచ్చిదానంద స్వరూపముగా భావించ బడింది. నామరూపాలు కలిగిన నదులు వాటి పేర్లను వదిలి సముద్రంలో కలిసినట్లు జ్ఞానులు వారి రూపాలను వదిలి దివ్య పరాత్పర పురుషునిలో లీనమై పోతున్నారు.

రచయిత : విశ్రాంత కళాశాల అధ్యాపకుడు, హైదరాబాదు

## మనవి

రమణజ్యోతి పత్రికలో ప్రచురితమయ్యే రచనలలో వ్యక్తమయ్యే అభిప్రాయాలు కేవలం రచయితల సొంతవి మాత్రమే. పత్రిక యాజమాన్యం, సంపాదక వర్గాలకు వీటితో ఎలాంటి సంబంధం లేదు.

# శ్రీ రమణ గీతము

## ('కస్తూరి రంగరంగా' అను పాట సరళి)

- బి. నరసయ్య

1. ఓం రమణ! రమణ! రమణా!
నా స్వామి అరుణగిరి నిలయ రమణా!
భక్తులను రక్షింపగా
అవనిపై అవతరించిన స్కందుడా

2. తిరుచుళీ గ్రామంబునా
గురుదేవ! అళఘమ్మ సుందరులకూ
పుణ్యాల ఫలముగానూ
రెండవా పుత్రుడై పుట్టితివిగా

3. షోడశాబ్దము నాటికి
ఒకనాట మృత్యుభయమట కలుగగా
భావనలో మరణంబునూ
ఓ రమణ! అనుభూతి పొందితివిగా

4. కాయంబు కాష్టంబులా
గురుదేవ! కాలి బూడిదిగ మారినా
మారనీ సత్యమైనా
నీలోని "నేను"గా నిలిచితివిగా

5. శాశ్వతుడ ఆ "నేను"ను
నేనింక సచ్చిదానందమయుడా
అను ఎఱుక మెరుపువలెనూ
నీలోన తళుకుమనె క్షణములోనా.

6. తిండి తిప్పల మీదనూ
ఓ రమణ! చదువు సంధ్యల మీదనూ
నిర్లక్ష్యభావ మొదలవా
మనసంత లోనికే మరల జొచ్చే

7. పితృ సందర్శనమ్మూ
నీలోన చేయు కోరిక తీవ్రమై
అరుణాచలంబుచేరి
నీ తండ్రి శివునిగని తరించితివిగా.

8. ఉపవీత వస్త్రంబులా
ఓ రమణ! దూరాన పారవైచీ
కౌపీనధారి వగుచూ
గుడిలోన తపమునకు పూనితివిగా.

9. పాతాళలింగ గుహలో
ఓ రమణ! కారు చీకట్లు గమిలో
ఆత్మ వెలుగే తోడుగా
నిష్ఠమై చేతివి కష్ట తపమూ.

10. తేళ్ళు, జెఱ్ఱులు ప్రాకినా
కాయంబు రక్తసిక్తంబైననూ
బాహ్య విస్మృతి కలిగియూ
నీవుండ ఎన్నో మాసాలు గడిచే.

11. నిశ్చల ధ్యానంబున
నీవుండ తుంటరులు నిను చేరి
రాయిరప్పలు రువ్వగా
శేషాద్రిస్వామి కన్గొనె అంతటా

12. ఆయన యోగి యగుటా
గుర్తించె నీ స్థితిని సులువగానూ
గుర్తించి నిన్నాతడూ
కొండపై నాశ్రమంబున చేర్చెనూ
13. చూతగుహలో మౌనిగా
ఓ రమణ! ధూళి కల్మషదేహిగా
నీవుండ నీతల్లియూ
వచ్చినిన్గాంచి పరితపించే
14. బ్రతిమాలి రోదించియూ
నిన్నామె గొంపోవ యత్నించెనూ
స్థిరధీర చిత్తుండవై
యోగీశ చలియింపవైతి నీవూ
15. జీవులను భగవంతుడూ
తమ తమ ప్రారబ్ధమును బట్టి
ఆడించుచుండు నంతే
జరిగేది జరుగకా తప్పదిలలో.
16. జరుగరానిది ఎంతగా
మానవుడు బాధపడి యత్నించినా
జరుగబోదది తథ్యమూ
మౌనంబె ఉత్తమంబైన తెరువూ.
17. అని నీవు వ్రాతలోనా
అమ్మకును చేసితివి ఉపదేశమూ
విగతాశయగుచు నామే
మధురకున్ వెళ్ళ లేకనె వెళ్లెనూ.

*(సశేషం)*

# భగవాన్ - బాలురు

రచన: హంఫ్రీస్, సేకరణ: పామరాజు వెంకట లావణ్యరావు

పిల్లల హృదయాలు పవిత్రంగా ఉంటాయి. వారి హృదయాలలో భగవంతుడు ప్రతిఫలిస్తూ ఉంటాడు. పిల్లల ప్రేమ నిస్వార్థంగా ఉంటుంది. ప్రవక్తలను పెద్దలనుకునేవారు పరిహసిస్తే పిల్లలు వారిని ఎంతో ప్రేమించారు. ఏ ప్రవక్త జీవితంలోనైనా ఈ విషయాన్ని స్పష్టంగా చూడవచ్చు. ప్రవక్తలు కూడా పిల్లలను అమితంగా ప్రేమించారు. ముద్దు చేశారు. ఒకసారి భగవాన్ పసిపిల్లల వంక చూస్తూ, ‘‘యోగు లందరూ ఆ పిల్లల వలే కావాలని ప్రయత్నిస్తున్నారు’’ అని అన్నారు.

రమణ భగవాన్ జీవితంలో ప్లిలలు అత్యంత ప్రముఖస్థానాన్ని అలంకరించారు. సహజంగా శ్రీరమణులు మౌనగంభీరులు. అత్యంత ఆత్మీయులైన భక్తులకు కూడా భగవాన్ని సమీపించటానికి స్వతంత్రం చాలదు. పసిపిల్లలకు మాత్రం భగవాన్ దగ్గర వల్లమాలిన స్వతంత్రం. భగవాన్ కూడా తన గంభీర ముద్రను వదిలి పిల్లలలో పిల్లవాడై ఆడు కుంటారు... ఈ దృశ్యాన్ని దేవతలే చూడాలి.

భగవాన్ని చూడగానే కారణం తెలియకుండానే పిల్లలకు ప్రేమ పొంగి వచ్చేది. కొందరు తల్లి వడిలో నుంచి భగవాన్ చేతుల్లోకి దూకే వారు. భగవానుని తమ ఇంటికి రావలసిందిగా పట్టుపట్టేవారు. కొందరు భగవాన్ కౌపీనధారుడై ఉండటం చూసి తాతయ్యకు బట్టలు కుట్టించ వలసిందిగా తల్లిదండ్రులతో మారాం చేసేవారు.

రమణభగవాన్ విరూపాక్ష గుహలో ఉన్న రోజుల్లో పిల్లలు భగవాన్ దగ్గరకు వచ్చి భగవాన్ ఎడల తమకు గల ప్రేమను అనేక రీతుల్లో వ్యక్తీకరించేవారు. ఆయన కౌపీనంతో అలా కూర్చోవటం చూసి,

కొందరు వలవలా విలపించేవారు. కొందరు తమ ఇంటి వద్ద నుంచి తినుబండారాలను రహస్యంగా తెచ్చి భగవాన్‌తో కలిసి తినేవారు. కొందరు తమ సహజమైన ఆటపాటలను మరచి భగవాన్ సన్నిధిలో గంటలు తరబడి యోగుల వలె మౌనంగా కూర్చునేవారు. కొందరు పిల్లలు పండగలకు వారికి ఇచ్చిన వస్తువులు భగవాన్‌కు ఇచ్చేవారు. దీపావళి టపాసులతో సహా!

పిల్లలకు రమణభగవాన్ ఎవరో తెలియదు ఆయన గొప్పతనం తెలియదు. భగవాన్ని అమితంగా, అకారణంగా, సహజంగా ప్రేమించే వారు. భగవానుల ఆత్మవైభవం ఆ పసివాళ్ళ హృదయాల పై పనిచేసేది. వారి మనస్సులు స్వచ్ఛమైన అద్దాల వలె ఉండేవి. పెద్దల మనస్సులు మలినపూరితాలు గనుక భగవానుల అనుగ్రహాన్ని వెంటనే గుర్తించేవి కావు. పిల్లలు భగవాన్ సన్నిధిలో మౌనంగా కూర్చోవటం హంఫ్రీస్‌ను ఎంతగానో ఆశ్చర్యపరిచింది. రమణభగవానుల దివ్య వైభవాన్ని గురించి ఆంగ్లదేశంలోని తన మిత్రులకు ఉత్తరాలు వ్రాస్తూ, భగవాన్ సన్నిధిలో తాను చూసిన అపూర్వ విషయాలలో ఈ పిల్లలు మౌనంగా కూర్చో వటమే తనను ఎంతో ఆశ్చర్యపరిచిందని ఈ విధంగా వివరించాడు.

“ఏడు, ఎనిమిది సంవత్సరాలు పసిబాలురు ప్రయాసతో కొండ ఎక్కి వచ్చి శ్రీరమణమహర్షి సన్నిధిలో మౌనంగా కూర్చుంటారు. పోనీ మహర్షి వారిని దగ్గరకు పిలిచి లాలిస్తారా? అంటే అదీ కాదు. శ్రీమహర్షి వారి వంకైనా చూడడు. ఆ పసివాళ్ళు తమ సహజమైన ఆటపాటలను మరచిపోయి శ్రీరమణుల సన్నిధిలో చాలాసేపు బొమ్మల్లా ఉండిపోతారు. ఆ బాలురు ఎట్టి ఆనందాన్ని అనుభవిస్తున్నారో ఆ మహర్షికే ఎరుక! ఆ సన్నిధి వైభవం అట్టిది కాబోలు! బాలురు కూడా భగవాన్‌తో పాటు సహజంగా సమాధిలో ఉండిపోయేవారు కాబోలు!

భగవాన్ కొండల్లో ఒంటరిగా ఉండటం చూసి పిల్లలు విలపించిన అనేక సందర్భాలను భగవాన్ మహదానందంతో, అభినయపూర్వకంగా వర్ణించి వర్ణించి చెప్పేవారు. శ్రీరమణులను అంతగా ఆనందపరిచిన ఆ పసిబాలురు ఎంత ధన్యులో కదా. భగవాన్ ఇట్లా చెప్పారు, ''ఒకనాడు గుహ బయట పెద్ద రాతిబండ పై కూర్చున్నాను. ఇంతలో పది సంవత్సరాల లోపు గల బాలుడు వచ్చి నన్ను చూశాడు. ఈ కొండల్లో తిండి, తిప్పలూ లేకుండా కఠోరమైన తపస్సులో నేను ఉన్నాను అని ఊహించుకుని వెక్కివెక్కి ఏడుస్తున్నాడు. కొంతసేపటికి దుఃఖాన్ని ఆపుకోలేక కన్నీళ్లతో తడిసిపోతూ బిగ్గరగా ఏడవడం మొదలు పెట్టాడు. ఇట్లా అనేక మంది పిల్లలు నన్ను చూసి జాలిపడి విలపించేవారు.''

ఒకసారి పది సంవత్సరాల కుర్రవాడు వచ్చి భగవాన్ని చూసి కన్నీళ్ళు కారుస్తూ భగవాన్‌ను సమీపించి ఇట్లా అడిగాడు.

''నీవు ఒంటరిగా ఈ గుహలో ఉండటానికి కారణం ఏమిటి. నీకు ఎవరూ లేరా? నీకు ఆహారం ఎవరు పెడతారు? బట్టలు నీకు ఎవరూ కుట్టించరా? నీవు శరీరం మీద బట్టలు ఏమీ లేకుండా గోచీ మాత్రమే ఎందుకు ధరించావు? చలి వేయదా? ఎండకు కందిపోవా? నీకు ఇల్లు లేదా?''

''ఇంటి వద్ద బాధలు పడలేక పారిపోయి వచ్చి ఇక్కడ ఉంటున్నాను.''

''అయితే నీకు ఇచ్చట అన్నము ఎవరు పెడతారు?''

''ఎవరు ఏమి పెట్టినా తింటాను, లేకపోతే అదీ లేదు.''

ఆ పసి హృదయం ద్రవించింది. అతడు ఎంతో జాలితో రమణ భగవాన్నే లాలిస్తున్నట్లు ఇట్లా అన్నాడు.

''నాకు ఒక మంచి ఆసామితో పరిచయం ఉంది. నీకు ఆయన వద్ద పని కుదురుస్తాను అయితే ఒక షరతు. నీవు కొన్ని రోజులు జీతం

లేకుండా పనిచేయాలి. నీ పని ఆయనకి నచ్చితే రోజుకు మూడు కాసుల జీతం ఇస్తాడు. క్రమంగా 6 కాసులదాకా జీతం పెరుగుతుంది'' అన్నాడు.

భగవాన్ ఎంతో ఆశపడ్డట్టు నటిస్తూ ''బాబూ! తప్పకుండా నాకు ఆ ఉద్యోగం కుదుర్చు. నన్ను మరచిపోవద్దు'' అన్నారు. ఇట్లా అనేక మంది బాలురు శ్రీరమణులను అనేక విధాలుగా పలకరించే వారు, ప్రేమ చూపించేవారు.

పిల్లలు తనను ఇట్లా ప్రేమించటానికి సంబరపడిన శ్రీరమణుడు ఆశ్చర్యాన్ని నటిస్తూ ''నన్ను చూసినంత మాత్రంతో కన్నీళ్ళతో విలపించ టానికి గల కారణం ఎవరు ఊహించగలరు?'' అనేవారు, అందరి ఊహలు ఎరిగిన శ్రీరమణ భగవాన్. ఒకసారి ఒక జమిందారు శ్రీరమణు లతో, ''మీరు పిల్లలను, ఇతర జీవరాశులైన పశుపక్ష్యాదులను అమితంగా ప్రేమిస్తారు. మమ్మలను మాత్రం ప్రేమించరు!'' అని నిష్ఠూరంగా మాట్లాడాడు. శ్రీరమణులు జవాబుగా, ''అవునండీ! వారికి అహంకారం ఉండదు. వారి ప్రేమ సహజం, వారు ఏ కోరికలతోనూ రారు, కేవలం ప్రేమతో మాత్రమే వస్తారు. ప్రతిఫలం ఆశించరు!'' అన్నారు. ఆ జమిందారుకు సమాధానం దొరికింది, నిజం గ్రహించి మౌనం వహించాడు. *రచయిత: భగవాన్‌కు తొలి పాశ్చాత్య భక్తుడు.*

*సేకరణ: శ్రీరమణస్థాన్‌వారి సౌజన్యంతో శ్రీ గిద్దలూరి కృష్ణమూర్తి సహకారంతో*

# గమనిక

శ్రీరమణ జ్యోతి చందాదారులు, పాఠకులు, ఉత్తర ప్రత్యుత్తరాల సౌలభ్యం కోసం తమ e-mail id లను **ramanakendram.hyd@gmail.com**కు తెలుప కోరుతున్నాము.

## What is important is Experience and not knowledge

(A Speech by Dr.K. Subrahmanian)

We look down on people who try to accumulate more and more money or property. We say it is not good. We wonder what anyone can do with so much money or property. The fact is, people acquire money or property not because money itself is of any value, but because it gives them more power. We see this happening in politics. We feel bad that money or power is used to influence others and so we look down upon this.

There is another kind of accumulation which is equally bad. It is the accumulation of knowledge for the sake of gaining control over others. Here mind operates in a very subtle manner. When you try to acquire knowledge of sacred scriptures like Gita or the Upanishads, on the face of it, it appears to be good. But unless you are extremely careful, you may end up doing the same thing that a man with money or power does – use the knowledge to influence and control others. If you do this, it is even worse than using money or power. It is disgusting because it is nothing but hypocrisy. Hypocrisy and spirituality do not go together. If I acquire knowledge that I might consider myself superior to the other person, then it is not knowledge. If you think acquiring property is bad beyond a certain limit, then even this is bad. There is very little difference between these two. What is important is not the acquisition of knowledge, or reciting *slokas*, talking about Upanishads, or about Bhagavan Ramana, but what is important is to experience.

All of us know much more about the Upanishads and the Vedas than Sri Ramakrishna ever did. He could not recite *slokas* from the Gita. Whatever he learnt was from the devotees. Same thing with Bhagavan Ramana. He learnt all that he had to learn from the devotees. When somebody spoke about

the Upanishads, he listened. His was a mind without any distraction. When a person is in the Self, with an undistracted mind he absorbs whatever people say. He does not need to consciously memorize anything. We, on the other hand, find it very difficult to memorize a *sloka*, as we keep forgetting the lines and feel frustrated. It is because there is distraction. The moment one thinks of how one is going to make use of it, part of the attention is diverted and learning becomes labored. When someone is not interested in acquiring knowledge in order to have power over others, he can grasp better.

*Jnanis* are like children, they remember whatever you tell them and repeat it immediately. There is no self-consciousness about this. The way children learn a language is extraordinary. In the course of two or three years they know the structure of the language. The learning of the child is spontaneous. It is not conscious of the fact that it is learning a language. Similarly, when a *jnani* quotes from the Gita or from any scripture, he is not trying to impress you; it comes to him spontaneously. When he listens to something, he hears it and it is there for the rest of his life. He sees someone or something and it remains in his memory thereafter. There have been many instances in Bhagavan Ramana's life when he astounded everyone with his phenomenal memory.

So, when we go to a discourse or listen to a *jnani,* our main objective should be to make the knowledge so gained to be useful for *sadhana* and not for impressing others. Knowledge of this kind leads to pride. A real *sadhak* is not interested in accumulating anything, be it knowledge, be it property or anything. He realizes that the important thing is to divest himself from all the things that he has. He realizes that study without *anubhava* is useless. Bhagavan Ramana always used to say, "A time will come when you will have to forget everything; one

instance of *anubhava* is better than tons of precepts. Once when I was reading a text, I was surprised to see that my experience was recorded there."

We know all about the Upanishads but not their essence and we want the experience. But here was a person who found his experience recorded in the Upanishads! Which is better? All these scriptures are very good, but they are not the truth; they are only pointers to the truth. Otherwise, you must become a realized person the moment you read the Upanishads. Take this example: there is a map of India in which there is a dot that says Hyderabad. It means that the map indicates where Hyderabad is, in reference to other cities. For a person wanting to travel to Hyderabad, it gives the directions. The person looking at it cannot say I have seen or experienced Hyderabad. In order to experience Hyderabad I have got to go there. After I go there I don't worry about the map because I am already there. So also, to a person who has read the Upanishads, it tells him this is the way to go and nothing more. Learning about God or talking about Him is entirely different from experiencing Him. When I talk about my knowledge of the Upanishads and the Vedas, I am talking about Hyderabad in a map. So, Bhagavan Ramana says, reading is good up to a point, beyond that it is useless. Because it only increases your problems. It will be another kind of pride. But if it comes to you of its own accord, it is a different matter – you can neither seek it nor reject it.

Bhagavan Ramana says find out who you are, through *puja, japa, dhyana,* surrender or self- enquiry, whatever it is that comes to you very naturally. The moment you find out what is suitable for you, spend as much time on this as possible. When you look at the mirror in the morning and find that you need to shave, do you go around checking in various mirrors before shaving? The moment you feel that the most important thing is

*anubhava* you will do *sadhana* instead of going from one book to another, form one guru to another. Bhagavan Ramana was not against learning, but there should be no interest in learning for its own sake. In the case of Bhagavan Ramana, experience came first then his extraordinary knowledge, acquired effortlessly. Talking about Saint Thyagaraja, Bhagavan Ramana said that Thyagaraja did not realize God through music; he expressed his *anubhava* of God –realization through his music. So if we feel that I can realize God through learning, we are greatly mistaken.

Natanananda, one of the devotees of Bhagavan Ramana, didn't know Sanskrit, he was an elementary school teacher. In the presence of Kaavyakantha, he would feel very inadequate. Kaavyakantha's amazing intellectual power, his brilliance as a scholar and his tapas used overwhelm Natanananda. Listening to lengthy conversations between him and Bhagavan Ramana on intricate topics, Natanananda reached the conclusion that his own knowledge was very limited and so there was no hope at all for him. When he expressed these feelings to Bhagavan Ramana, Bhagavan Ramana graciously told him, "Why do you worry? If there was no hope, you would not have come to me. Kaavyakantha and the others know a great deal about the Upanishads and other works but what did I know when I left Madurai? I did not know anything. What is important is sadhana and Guru *kripa*. Then if it is the will of the God, you will get this knowledge also, but do not seek it" This reply thrilled Natanananda. Wisdom is different from knowledge. Knowledge is acquisition of something, wisdom is the result of the ability to see the oneness of everything. Knowledge is the result of the ability to analyze and wisdom is the ability to integrate your whole life. Some of the illiterates like Sri Ramakrishna had this wisdom.The important thing we learn from this is we must concentrate on *sadhana*, realize that there is a higher power, and surrender to it. There is Grace and it is always flowing.

# Adi Sankara's moving prayer to Divine Mother

*(Devi-aparadha-kshamaapana-stuti)*

*"Mother, I know neither mantra nor yantra, nor how to invoke you or how to meditate on you. I do not know your story or your glory or your various postures, and I do not even know how to cry for you. But one thing I do know is that seeking your protection is definitely going to end all afflictions. I know not how to worship and neither have I resources nor temperament, for I am callous by nature; in rendering service to you, if I have committed any lapses or mistake, forgive me Mother.* ***For there could be a bad child but never a bad mother****.*

*O Mother, this earth is full of your many simple hearted children but among them I am the most fickle and of unsteady mind. Rarely there may be one like me. But still, your casting me away is not proper for in this world, there could be a bad child but never a bad mother. O Mother! I never rendered any service to you and never did I offer any wealth to you, but still you shower affection on me, because in this world there could be a bad child but never a bad mother! Who else but you should I seek protection from, for I have no hope from any other.*

*Goddess Durga, Mother of mankind, ocean of compassion, take it not as a proof of rascality on my part that I think of you only when I am thus immersed in misery. Children cry for their mother only when hungry or thirsty.*

# "Block of Wood"

V. Krithivasan

After his arrival on 1st September, 1896, it is recorded that Bhagavan Ramana went straight to the sanctum sanctorum of the Arunachaleswara temple and reported to the Lord about his arrival. He then went out of the temple premises and threw all his belongings into the Ayyankulam pond, tore his *dhoti* to make a cod piece *(Kaupeena)* and wearing this, he proceeded towards the temple. Someone approached him and offered to shave off his thick tuft of hair. The lad nodded his assent. That done, as he started out again, a thought arose about the need to have a bath after the hair-cut. Immediately, another thought came, "Why the luxury of a bath for this block of wood?" What an extraordinary thought it was! Though the boy-sage did not know it at that time, he was proclaiming his *Sahaja Stithi*, a state so very rare that the scriptures describe it only in cryptic terms! This attitude about his body being a block of wood - an inert object - in the full vigor of the waking state, came naturally to him from then on. This was to define the earthly life he lived thereafter. It is also the main plank on which he bases his teachings. Fifty four years in that state was a live demonstration to the world at large about the highest state of a *Jnani*, a *Sahaja Nishta*.

Nirvikalpa Samadhi of the Yogi is generally held to be the peak of spiritual attainment – a state of pure Consciousness, of utter bliss, where the world and also the body are totally forgotten and blocked out ; a state similar to sleep but unlike the darkness of ignorance enveloping sleep, this is a state full of the pure light of Consciousness. When a Yogi inheres in Consciousness, he does so by total withdrawal from body consciousness and consequently from world consciousness.

But even more difficult to reach is the state of *Sahaja Samadhi* of a *jnani* which is full of the blissful light of Pure Consciousness from which the body and the world are not excluded but seen for what they are : mere appearances, but not apart from the Self.

Bhagavan Ramana says, "The mind is alive but sunk in light in Nirvikalpa Samadhi. It is like a bucket with the rope left lying in the water in a well; it can be drawn out of the water sometime or the other. In *Sahaja Samadhi*, the mind is dead and resolved into the Self. It is like the river discharged into the ocean with its identity lost. It cannot be redirected from the ocean ever." (Talk 187)

When Bhagavan Ramana spent several days in the Patala Linga cave, he allowed the 'block of wood', his body, to be eaten by ants and vermin. Again, there was no urge to protect the offending leg that disturbed the hornets' nest a few years later. He stood patiently, allowing his leg to be punished by the hornets. He returned with his leg swollen, with hundreds of tiny stings stuck to the leg. (The interesting thing was, even the hornets seemed to intuit that Bhagavan Ramana considered his body as a block of wood – they did not attack the person but only the offending leg!) The same utter unconcern was shown to the body in the ant-infested Gurumurtham . Later when two tamarind thieves chanced upon him in their act of stealing, one of them wanted to blind Bhagavan Ramana's eyes for their safety. Bhagavan Ramana calmly watched on, not even blinking his eyes! The other thief stepped in to save Bhagavan Ramana's glorious eyes for posterity. There are ever so many such incidents including those that occurred during his final months of this earthly life when a cruel form of cancer ravaged his body. He would say things like, "Pain is there but who is there to suffer?"

Bhagavan Ramana points out that 'I-am-the-body' notion itself is the root I-thought which constitutes the mind. For the *jnani*, this notion is absent in all the three states of waking, dream and deep sleep. The state he is in, is the very basis of these states. It is called as *Turiya*, the fourth state, to distinguish it from the usually experienced three states, but Bhagavan Ramana says this is actually the only Real state. Waking, dream and deep sleep are mere appearances that come and go leaving the *jnani* unaffected. For the on-lookers, trapped in the mind - identified state, the *jnani's* behavior in the world is deeply puzzling and totally beyond understanding.

Trying to make sense of Bhagavan Ramana's *Sahaja Nishta,* Swami Siddeswarananda quotes a verse from Viveka Chudamani, in his article in the Golden Jubilee souvenir:

**लीनधीरपि जागर्ति यो जाग्रद्धर्म विवर्जितः ।**

**बोधो निर्वासनो यस्य स जीवन्मुक्त ईष्यते ॥**

*leenadheerapi jaagarti yo jaagraddharma vivarjitah*
*Bodho nirvaasano yasya sa jeevanmukta eeshyate*

(Verse 429)

Adi Sankara says here, "The *jeevanmukta* may appear to be lost to the world (as he is absorbed in Brahman always); but still, he is always alert as if he is awake". Those who have had the good fortune to have seen Bhagavan Ramana during the *Veda Paraaayanam* in the evening have noticed the deep absorption of Bhagavan Ramana and a far-away look he wore at such times. If one concluded that Bhagavan Ramana was totally unaware of his surroundings, he would be wrong. At the end of the *Paaraayanam* he would occasionally beckon one boy out of the group of boys chanting the Vedas, and gently correct a mistake the boy made in the recitation. Bhagavan Ramana was not only aware of the mistake but also knew which one in the group made the mistake! Such was his alertness.

Having said that, Adi Sankara quickly adds that "He is however devoid of *Jagrat-dharmam* (the characteristic of wakeful state)"  What is the *jagrat-dharmam* that the Acharya is referring to? It is being centered in the body.  Waking state is defined or characterized by wearing a body. Without this, we, normal humans, cannot interact with the world.  A *jeevanmukta* is never aware of his body, whatever he may be doing. As stated earlier, only in the sight of the on-looker he appears to have a body, but that is not the experience of the *jnani* himself.

This article will not be complete without this additional piece of puzzle. Bhagavan Ramana was not only aware of the external happenings in spite of his deep absorption, he was also acutely aware of the inner needs of those around him. Frank Humphreys, the first Westerner who happened to visit Bhagavan Ramana when he was on the Hill relates this experience: in one of his visits, Humphreys was ravenously hungry. Bhagavan Ramana sensed it as soon as Humphreys sat down and arranged for some tender coconut and coconut water to be given to him. Humphreys was wonder-struck and asked himself, "How did he know that I needed to be fed?" Incidentally, without knowing that he was referring to the *Jeevenmuktha's* state, Humpheys records that the Maharshi was "like a corpse, from whose body God was radiating terrifically" What an intuitive statement from this  Westerner!

The enigma that is Bhagavan Ramana is beautifully portrayed by the divine words of Kaavyakantha in the 18th Chapter of Sri Ramana Gita :

**अविरतं परसौख्य धृतोद्यमं ;**

**निजतनू विषयेषु अलसालसं**

Aviratam parasaukhya dhritodyamam;

nijatanoo vishayeshu alasaalasam (Verse 3)

"Unceasingly Bhagavan Ramana undertakes effort for others' welfare; when it came to matters in relation to his own body, he is utterly indifferent and indolent!"

Dr. K.S. used to say, "We cannot understand Bhagavan Ramana because we are used to using the mind; we can only love Bhagavan Ramana, and that too with his Grace!"

* * *

## *Manana* on Who Am I

D. Samarender Reddy

There is the body and there is the mind – two things, not one. Now, I cannot be two things at once, so I can be either the body or the mind, not both. If I am the body, I cannot be the mind. But, such a body, divorced from the mind, would not be sentient, and I cannot be an insentient thing because I know myself as a conscious being. So, I cannot be the body.

So, am I the mind? Even if I were the mind, I the mind am now thinking "I am the body" erroneously. But, the above intellectual reasoning has established that I am not the body. So, I could be only the mind. What is the mind but a series of thoughts? Now I cannot be a mere thought, though what I am taking myself as "I" now, seems to be akin to a thought or the "I-thought". But this "I-thought" is absent in deep sleep and springs up again upon waking. Whoever I truly am, I cannot thus appear and disappear. My experience of sleep as restful and happy proves that I exist in sleep but not as "I-thought", which is absent in deep sleep. So, I cannot be the "I-thought" or mind either.

If I am not the body or mind, who then am I? I must be the awareness that is conscious of the body and mind, and exists in all the three states of waking, dreaming, and deep sleep.

* * *

# “What Is There in Family Life?” Bhagavan’s teaching to Meenakshi

Vimal Balasubrahmanyan

I’ve thought a lot about what Bhagavan said to Meenakshi when she had tried, and failed, to persuade Muruganar,her husband, to return home and live with her. I won’t go into the details, I urge you to read it for yourself and experience Meenakshi’s pain and the soothing comfort of Bhagavan’s parting words to her (David Godman, Power of the Presence-2, p. 103-108)

These words are *upadesa* for all of us. Though they were spoken in the context of a breakdown in relationship between husband and wife, I believe they are applicable in any situation where such a breakdown occurs between any two members of a family. It could be between parents and grown-up children, brothers and sisters, and indeed in any sort of close connection between blood relatives or relatives by marriage.

I’m treading on thorny ground here, so let me say at the outset, this is how I see it, it is my own interpretation. We study Bhagavan’s words and try to apply them in our own lives. His teachings, like the parables in the Bible, have many layers of meaning which gradually unfold themselves as we try to walk on the path that he has shown us, by his words and actions. That said, let’s look at Bhagavan’s teaching to Meenakshi.

Meenakshi must have felt insecure, perhaps also humiliated, at being abandoned. Bhagavan helps her in her efforts towards reconciliation and when she herself realises that she has failed, he says,”I tried in so many ways. It is of no use, God alone will look after you”

There’s a psalm in the Old Testament (I don’t have the exact quote) in which the Supreme Being assures his devotee, “even

if your own parents abandon you, I will take you up and look after you." Substitute any relationship for that word 'parents', appropriate for one's own context, and we have this eternal teaching in a nutshell.

It is a source of hope and promise. Who among us has not experienced the trauma and despair of an irreconcilable parting? Even the smallest rifts and misunderstandings have the power to make us feel wounded and rejected. Bhagavan's words are there to help us through these experiences.

It's not just about insecurity, it's also about a feeling of loss, and a feeling of being left in the lurch, feeling let down and betrayed.

Bhagavan reminds Meenakshi that she herself must be knowing that what she is seeking is not to be found in family life. And he asks, most memorably, "What is there in family life? Your father has ten children but they are not helping him."

So, then, must we feel that we are all alone? No, for here are Bhagavan's golden words: "I am always here with you. Nothing will happen. Don't worry."

These are words I have often affirmed to myself, saying, this is what Bhagavan said to Meenakshi, this is what he is saying to me. This is what I told my sister on one occasion when she felt she had to cope with a very challenging situation all by herself. None of us is ever all alone. Even relatives and family members with whom we have a good relationship may not be physically available to give us the help and moral support we need. But when I look back on my own life, I know that even in the most devastating situations I've always received the help I needed, and it has come from friends, neighbours and total strangers. This, I have learnt, is Bhagavan's way of confirming that he is always with us.

Bhagavan always sees to our welfare. He uses whomsoever he chooses as his instrument,and it is not necessarily a family member who we imagine 'ought' to play this role. And when Bhagavan tells Meenakshi, "the Ashram will take care of you", surely he means that he himself is the 'ashram', the refuge, the one who, when we have turned to him, never abandons us, never lets us down. He chooses his own wondrous ways to give us that refuge, for no other reason except that we have sought him and he has unconditionally and eternally accepted us.

And finally, consider these cryptic closing words that Bhagavan spoke to Meenakshi,"Go only to the house where you are called affectionately, 'Meenakshi'."

He means, associate only with those who welcome you with warmth. And further, I suggest it also implies: when you feel abandoned and rejected, don't make the mistake of trying to please and appease the ones who have rejected you or the ones who condemn you. Don't make the next mistake of seeking refuge in another set of reluctant relatives. This, I must stress, is how I see it, make of it what you will. I must also add a rider:

Bhagavan does not tell us to be cynical about family ties. When devotees(usually male!) asked for advice on leaving the family to pursue a 'spiritual' life, he would ask, "what harm does the family do?'

The teaching to Meenakshi is in the context of an irredeemable breakdown in a family bond. And this is happening to everyone, all around us. All of us need this teaching, to recall and affirm to ourselves, to strengthen our faith and confidence and know for sure that Bhagavan is, indeed, "always" with us.

* * *

## “I have decided to go begging”

Ferroze Taleyarkhan

*Feroze Taleyarkhan, born in 1898, came from a rich Parsi family. She was spiritually inclined from her childhood. She had formed a great attachment to the Buddha and his teachings and spent a few years in Bodh Gaya. Later on, when she met Bhagavan, she felt a great pull to be in his presence. One night, while staying in Tiruvannamalai, she had a vision of Bhagavan as Lord Buddha. Her vision convinced her that in Bhagavan she had found her own living Buddha. Initially, Mrs. Taleyarkhan stayed in the Bose compound, but after a brief stay there, Munagala Venkataramiah offered her a plot of land which he owned in Ramana Nagar. She built her own house there and lived in it for the rest of her life. All her family members, including her husband and son, did not approve of her earlier move of staying in Bodh Gaya nor did they approve of her subsequent decision to move to Tiruvannamalai. The following account is extracted from her book"Sages, Saints and Arunachala Ramana"*

I would go to the old hall to sit in Bhagavan’s presence to enjoy the deep ineffable peace radiating from him. I noticed that his powerful, bright and shining body sometimes seemed to tremble a bit, and then become immobile and motionless, as if he were in deep *samadhi*. When he emerged from it the same trembling motion would be noticed. I felt that the greatest power on earth was not with its kings and statesmen but with this man here whose only earthly possessions were the bamboo staff and *kamandalu,* lying beside him on the floor, and his loin cloth. This man had plunged into his inmost depths to find and be the truth that we are, which men of giant intellect may try to explain in learned ways. His love and humility were heroic. Utterly unassuming, he never tolerated any fuss being made about him. Gentle yet firm, his calm could never be disturbed. Pure in heart

and mind, having realised the Self of all, there was no Guru or *sishya* for him.

It was said that Bhagavan would not permit a married woman to live away from her family and home and that he would not view with favour the idea of my building a residence for myself. I was very happy that day when he asked me as I entered the hall, 'So, you are going to build yourself a house here'. My way of life and attitude to it, along with the yearnings of my heart, were in dissonance with that of all my relations. Treading the path I did, I was quite alone in my family. All the other members of my family followed worldly ways and ridiculed me for what I had chosen to do. Although they just about tolerated me, I was once the recipient of a 'stinker' of a letter from one of my sisters who, so I thought at the time, might have had a greater appreciation for my chosen life. I took that letter to Bhagavan. He remarked that if one member of a family chose to tread the path of spirituality, by that very act the rest of the family would derive immense benefit and be protected from evil. I informed my sister that far from riling at me for my ways, my family had every reason to thank me as they were being protected from unknown and unseen dangers.

I was about this time oppressed with the thought of the lack of money for the ordinary comforts of life. My family, with a view to forcing me to return to their walk of life, had withheld from me all my personal property. I walked one day into the *ashram,* thinking I must tell Bhagavan of my dilemma. I felt it might, ultimately, oblige me to leave the ashram. I did not, however, want to tell Bhagavan in public. That day Bhagavan looked at me with such benign glances, I felt he knew my situation. As was typical of him, Bhagavan offered me advice when he spoke to someone else in the hall.

A gentleman in the front row asked Bhagavan what he should do if he wanted seriously to lead a *sadhu's* life, but had no money. Bhagavan's reply was, 'If your intentions are serious,

then, for the sake of a little morsel of food, do not give up your good intentions. Go for *bhiksha*. That will be a rich and rewarding experience. First, the ego will subside. You can collect a lot more food than you can consume yourself, and then you can share it with others. That has been my experience too. You can do that as well.'

After he had said these words Bhagavan asked that his reply be translated for my benefit. I knew immediately that Bhagavan had, in his inimitable way, offered the solution for the dilemma posed in my mind. I made up my mind that it would be quite a wonderful *sadhana* for me. But Bhagavan had other plans, it turned out!

My son Sohrab was visiting me around that time. It so happened that Sohrab's birthday fell during his stay in Tiruvannamalai. That day I gave a party for my friends at my residence. Major Chadwick, Mr McIver, and Shri Devaraja Mudaliar were among those present. It was an enjoyable party. The next afternoon, as we were resting at home after lunch, Sohrab put me the question: 'Mother, how do you manage?' 'Manage what?' I asked in reply. 'For upkeep,' said Sohrab. 'Thanks to your father and you, I have nothing, so I intend to go about with a begging bowl.'

He was astounded, and asked if I was off my head. He could not understand how any member of his family, particularly his mother, could voluntarily decide to be a beggar. The Taleyarkhans are a great and influential family, and he was quite upset that one of them would choose this option.

On the day of his departure he asked if I would accompany him to Madras to see him off. With Bhagavan's permission, I accompanied him. I was hoping that he would tell me of his reactions to the *ashram* and his impressions of Bhagavan. Up till the moment that the train was about to leave, he had not spoken a word. At the last minute, though, he took hold of me, kissed me and said, 'Mother, I am very happy. You are right!'

Without any further explanation he jumped on the train and returned home. Four days later a telegram arrived from my sister in Bombay, asking me for instructions for the disposal of my jewels and other valuables which had been handed over to her by my son. Thus did it please Bhagavan to put an end to my alarms on the material plane as well.

* * *

## Dream water to quench dream thirst

There was a time when Rangaiyer's financial situation was very bad. He was deep in debt and could not find a good job. While on the way to Chennai to look for employment, he came to Tiruvannamalai to see Bhagavan. He prostrated to Bhagavan, and even before he said anything, Bhagavan remarked, "Ranga! You are a man and can go anywhere and do anything. But your wife and children do not have such freedom. Have you made adequate arrangements for their comfort while you are travelling around in search of a job?"

Rangaiyer said, "Yes. I have given them some money." Bhagavan did not seem to be quite convinced. Rangaiyer left for Chennai. A couple of days later, Rangaiyer's brother came to Tiruvannamalai. Bhagavan enquired about Rangaiyer's family and found out that they were in a very difficult situation. Rangaiyer himself returned Tiruvannamalai, having failed to secure a job in Chennai. As soon as he saw Rangaiyer, Bhagavan said, "Ranga, you said that you had made arrangements for your family, but your brother told us your family is struggling." Rangaiyer did not say anything, but it was obvious that he was highly distressed. That night, while Rangaiyer was lying sleepless and worrying about his pathetic situation, he suddenly heard Bhagavan's kind voice enquiring, "What, Ranga, can you not sleep?" Bhagavn came and sat down beside him. Rangaiyer immediately sat up. Bhagavan said, "Are you worrying about

your finances? All this is just like a dream. Sometimes you dream that you are being beaten up and in the dream you feel the pain. But when you wake up, you laugh at the dream pain. This life is like a dream."

Saying this, Bhagavan got up. As he was walking away, Bhagavan said, "Would ten thousand rupees be sufficient?" Rangaiyer felt comforted by Bhagavan's concern and his loving words. In a few days, Rangaiyer found a job as a sales agent in a bus dealership. He proved to be a good salesman and was able to sell quite a few buses. When he added up all the commission he had earned, he found that he had made exactly ten thousand rupees!(From Ramana Tiruvilayadal Thirattu)

* * *

Discussions on Updadesa Saram are held in Kendram premises on Saturdays between 4 - 6pm. All are welcome.

**Life Subscription (15 years): Rs.500/- Annual Subscription: Rs.50/-** (Cash/M.O./ D.D./Cheque only), favouring **Sri Ramana Kendram - General Fund, Hyderabad.** Add Rs.15/- for outstation cheques. Outside India **U.S.$125. (Life) U.S. $ 10 (Annual).**

Donations in favour of Sri Ramana Kendram, Hyderabad are exempt (50%) from Income Tax under Section 80G.

Printed and Published by **Sri P. Keshava Reddy** on behalf of **Sri Ramana Kendram** and printed at Reddy Printers, 1-9-809, Adikmet, Hyderabad - 500 044 and published from **Sri Ramana Kendram** at 2-2-1109/A, Batakammakunta, Hyderabad - 500 013, Editor : **Sri V. Krithivasan**

Address of Sri Ramanasramam: Tiruvannamalai, Tamilnadu-606 603.
Ph.04175-237200, Office No.: 04175-236624
email: ashram@sriramanamaharshi.org
For Accommodation: email: stay@gururamana.org
Mobile: 09244937292, website: www.sriramanamaharshi.org

శ్రీ రమణ జ్యోతి
డిసెంబర్ 2016
ఈ సంచికలో ...

**Sri Ramana Jyothi**
December 2016
IN THIS ISSUE ...


| | | | |
|---|---|---|---|
| 1. | సంపాదకీయం | | 3 |
| 2. | కె.యస్. గారి 36వ ప్రవచనం | తాడిమేటి సత్యనారాయణ | 5 |
| 3. | శ్రీ శంకరాచార్య | పింగళి సూర్యసుందరం | 13 |
| 4. | ఆత్మసాక్షాత్కార సూత్రాలు | పింగళి సూర్యసుందరం | 19 |
| 5. | శ్రీ భగవాన్ పాద సన్నిధిలో | జి. శ్రీహరిరావు | 26 |
| 6. | శ్రీరమణ గీతము | బి. నరశింహయ్య | 28 |
| 7. | తెలుగు అక్షరమణమాల | డి.వి. సుబ్బారావు | 32 |
| 10. | Grace is always flowing | Dr. K. Subramanian | 34 |
| 11. | The Man Called Ramana | Arthur Osborne | 37 |
| 12. | Association with the body | V. Krithivasan | 41 |
| 13. | I won't help you | Vimal Balasubrahmanyan | 45 |
| 14. | Reply to a Challenge | B.N. Datar | 47 |
| 15. | In God's Service | Translated by K. Lalitha | 49 |
| 16. | What is "I am" .... | D. Samarender Reddy | 50 |
| 17. | Bhagavan's Upadesa to Smt. Khanna | | 51 |


శ్రీ రమణజ్యోతి వ్యవస్థాపకులు : కీ॥శే॥ డా॥ కె. సుబ్రహ్మణియన్
(వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీరమణకేంద్రం)


**Editorial Board:** Telugu: **S.V. Rajeswar, P.V. Lavanya Rao, K. Subbalakshmi**
English: **V. Krithivasan, N.S. Ramamohan, Sneha Choudhury**

# సంపాదకీయం

శ్రీ మద్భాగవతము తృతీయ స్కందము - 32వ అధ్యాయములో కపిల భగవానుడు ఇలా అంటారు.

ఏతద్వై శ్రద్ధయా భక్త్యా యోగాభ్యాసేన నిత్యశః

సమాహితాత్మా నిస్సంగో విరక్త్యా పరిపశ్యతి (30వ శ్లో)

భక్తుడు వైరాగ్యముచే సంసారము నందలి ఆసక్తిని విడిచి పెట్టి, నిత్యము యోగము నభ్యసించుటచే ఏకాగ్రము అంతఃకరణము గలవాడై ఈ జగత్తును నిశ్చయముగా బ్రహ్మరూపముగా దర్శించును.

ఈ సంసారాసక్తిని త్యజించుట ముఖ్యము. అవసరము. అలాంటప్పుడు సంసారమంటే ఏమిటనే ప్రశ్న ఉదయిస్తుంది.

శ్రీమతి సూరినాగమ్మగారు తను రాసిన 1-12-45 లేఖలో ఒక ఆంధ్ర భక్తుడు భగవానుని ఎంత నియమంగా జపం చేస్తున్నా, తలపులు వచ్చి జపాన్ని మరిచి పోయేలా చేస్తున్నాయని వాపోతూ, వీటికి కారణం సంసారం, కాబట్టి సంసారాన్ని వదిలేద్దామనుకొంటున్నాని చెపుతాడు. సంసారమంటే భార్య, పిల్లలు ఇత్యాదులే కదా, వాళ్ళని వదిలేద్దామను కొంటున్నాని చెపుతాడు. అప్పుడు శ్రీ భగవాన్ కరుణాదృష్టితో చూస్తూ ''సంసారమంటే, మనస్సంసారమే, ఆ సంసారాన్ని విడిస్తే ఎక్కడ ఉన్నా ఒకటే, ఏది బాధించదు'' అంటారు. అంటే మనస్సే సంసారం అని అర్థం.

ఇప్పుడు మనకి ఇంకొక ప్రశ్న పుడుతుంది. మనస్సంటే ఏమిటి! జ్ఞానులకు మనస్సు ఉంటుందా దీనికి కూడా జవాబు మనకు శ్రీమతి సూరినాగమ్మ గారి లేఖలో లభిస్తుంది. ఆవిడ యొక్క 8-2-47 లేఖలో,

ఒక భక్తుడు భగవానుని "స్వామీ జ్ఞానులకు మనస్సు ఉన్నదా, లేదా" అని అడిగినట్లు చెప్తారు.

శ్రీ భగవాన్ ప్రసన్న దృష్టితో, అతని వైపు చూచి "మనస్సు లేనిదే బ్రహ్మమును తెలుసుకొనుట అనేది ఉండదు. మనస్సంటూ ఉంటేనే తెలుసుకొనుట అనేది ఉన్నది. మనస్సు ఒక ఉపాధి నాశ్రయించి ఉంటుంది గాని, ఉపాధి లేనిదే మనస్సు లేదు. ఉపాధిని నిర్దేశించి గదా జ్ఞాని అని చెప్పగలం. ఉపాధి లేకుంటే ఇతడు జ్ఞాని అనటం ఎట్లా? అయితే మనస్సే లేనిదే ఉపాధి ఏ విధంగా పని చేస్తుంది? చేయదు. అందువల్ల జ్ఞాని యొక్క మనస్సే బ్రహ్మమని చెప్పబడు తుంది. జ్ఞాని సదా బ్రహ్మమునే చూస్తుంటాడు. మనస్సు లేనిదే చూడటం లేదు గదా? అందుకే, జ్ఞానుల మనస్సు బ్రహ్మాకారంగా ఉంటుందని చెపుతారు. వాస్తవానికి వారి మనస్సే బ్రహ్మము.

అజ్ఞానికి, బ్రహ్మములోనే తాము ఉన్నప్పటికీ అది తోచక, వెలి వృత్తులు గోచరించినట్లు, జ్ఞానికి శరీరం వెలి వృత్తిలో వర్తించినా, బ్రహ్మమే సదా గోచరిస్తుంది. ఆ బ్రహ్మములో లీనమైన వెనుక, బ్రహ్మాకారమైన మనస్సనటం, సముద్రాకారనది అన్నట్లుంటుంది. నదులన్నీ సాగరంలో చేరిన వెనుక ఒకే జలమయం గదా?

అందులో ఇది గంగ, అది గౌతమి, ఇది అంత వెడల్పు, అంత పొడుగు అని నిర్ణయించగలమా? అట్లాగే ఇదీను" అన్నారు.

ఈ విధంగా శ్రీ భగవాన్ అపారమైన కరుణతో, మనకు కలిగే సంసారం అంటే ఏమిటి, సంసార త్యాగం అటే ఏమిటి, మనస్సు, దానిని నిగ్రహించటం అంటే ఏమిటి, ఇత్యాది ప్రశ్నలకు మనకు అర్థమయే రీతిలో సరళమైన బాషలో తెలియజేసి మనం కప్పుకొన్న అజ్ఞానమనే మాయను తొలగించుకొనేందుకు బోధ చేసారు.

# ఆ సమస్య కూడా గడచి పోతుంది

## (THAT TOO SHALL PASS)

ఆంగ్ల మూలం: డా॥ కే.యస్. గారి 36వ ప్రవచనం

తెలుగు అనువాదం: తాడిమేటి సత్యనారాయణ

మనందరమూ కలలు కంటాము. కాని కలలు ఎందుకు వస్తాయో మాత్రం తెలియదు. కలలో ఎన్నో చూస్తాము. అది కూడా కళ్లు మూసుకొని. ఆశ్చర్యకరమైన విషయమేమంటే, మెలకువ రాగానే చూసినవన్నీ మనలోనే జరిగాయని గ్రహిస్తాము. బాహ్యంలో చూస్తున్నా మనే భ్రమ పోతుంది. ఉదాహరణకు కలలో ప్రతి ఒకటి మనలను వెంటాడుతున్నట్లు చూస్తాము. భయంతో పరుగెత్తుకొని పోతున్నాము. ఇంతలో ఎవరో వచ్చి ఆ పులిని కాల్చి చంపేశారు. మనం చెట్టు ఎక్కినట్లు కూడా చూస్తున్నాము. ఎప్పుడూ కలువని వారిని కలలో చూస్తాము. ఇలాగ ఎన్నో వింత దృశ్యాలను చూస్తాము కలలో. భయం, కోపం, దాహం వంటి వాటిని కలలో అనుభవిస్తాము. కొన్నిసార్లు భయపడి మేల్కొంటాము. మేల్కొన్న తర్వాత "ఇది నిజం కాదు. ఇది కేవలం ఒక కల మాత్రమే" అని గ్రహించి ఊపిరి పీల్చుకొంటాము. కలలో అది నిజమనిపించినా అది అవాస్తవమని ప్రశ్నించము. మేలుకొన్న తర్వాతనే తెలుస్తుంది అది కలయని. కలలో కొన్ని మంచివి, కొన్ని చెడ్డవి కలుగుతాయి. ఆ రెండు రకాల కలలు మేలుకొన్న తర్వాత మనపై ప్రభావం చూపుతాయి. అపుడు అవి నిజం కాదని సమాధాన పరచుకొంటాము. ఈ కలలన్నీ తర్కానికి పనికిరావు. అంటే తర్కానికి అందనిది.

అలాగే మెలకువలో ఉన్నప్పుడు ఎన్నో జరుగుతాయి. కోపం, సంతోషం, నిరుత్సాహం వంటివన్నీ మనం అనుభవిస్తున్నాము. ఎవరిని

కలుస్తామో, ఏం జరుగుతుందో ఎప్పుడు కోపం కల్గుతుందో, ఎప్పుడు సంతోషం కల్గుతుందో చెప్పలేము. కనుక వీటిలో ఒక పద్ధతి (pattern) అంటూ ఏదైనా కనుగొనగలమా? దినమంతా జరిగే వ్యవహారాల్లో ఒక విధానం, ఒక నిరంతరత, ఒక క్రమం కనబడుతుంది. ఇలాగే రోజులు గడచి పోతాయి. జీవితమంతా మార్పుల మయం. జీవితంలో జరిగే సంఘటనలు అన్నీ ఒక ప్రవాహం వలె కనిపిస్తాయి. కలలోనైనా, మెలకువలోనైనా ఈ క్రమం తెలుస్తుంది. ఈ రెండు అవస్తలోనూ జరిగేవి ఒకే విధంగా ఉంటాయి. దానికి కారణాలంటూ ఏమీ ఉండవు. కానీ జరిగేవి జరుగుతూనే ఉంటాయి.

మనం అనారోగ్యంతో బాధపడుతూంటే ఈ ప్రపంచం గురించి అంత సదభిప్రాయం కలుగదు. ఇదేమి ప్రపంచం? అని భావిస్తాము. రోజు మంచిదే కానీ సంతోషం ఉండదు. మనస్సు యొక్క స్థితిని బట్టి ఈ లోకాన్ని అంచనా వేస్తాము. అసలు విషయమేమంటే లోకం గురించి మన అభిప్రాయం గాని, నిర్ణయం గాని ఎల్లప్పుడూ ఒకే రీతిగా ఉంటుందా? ఉండదు. అట్లాగే మన కుటుంబం గురించి కూడా. క్షణక్షణం మారుతూనే ఉంటాయి మన అభిప్రాయాలు. ఈ లోకాన్ని అర్థం చేసుకోవాలని అనుకొంటాము. అంతేగాని నాలో వున్న వానిని అర్థం చేసుకోవాలనే ప్రయత్నం చేయము. నన్ను నేను అర్థం చేసుకోను గాని ఇతరులను అర్థం చేసుకోవాలనుకొంటాను.

శ్రీ శంకరులు, శ్రీ భగవాన్ రమణ చెప్పింది ఒకటే. జాగ్రత్ స్వప్నావస్థలకు మధ్య భేదము ఏమి ఉండదని. పరిమితమైన మన మనస్సుతో దీనిని అర్థం చేసుకోలేము. వాటి మధ్య ఒక పొందిక కనబడదు. స్వప్నం నుండి మేల్కొనగానే గ్రహించగల్గుతారు. అట్లాగే మన నిత్య జీవితంలో ఎన్నో భేదాలను చూస్తాము. ఆ కారణంతో ద్వేషాలు, పగలు మనలో రేగుతాయి. ఎంతో నిస్సహాయత,

నిరుత్సాహం గోచరిస్తుంది. అట్లాగే స్వప్నంలో కూడా ఇట్టి ద్వేషాలు కల్గుతాయి. మరి ఏమి చేయాలి? ఒకటే మార్గం. స్వప్నాన్ని చూసినట్లే ఈ లోకాన్ని ఒక స్వప్నంగా చూడాలి. భగవాన్ ఒక మాట అన్నారు. ఒక సినిమాను చూసినపుడు అందుగల పాత్రలు, కథా గమనము మనలను బాధకు గురి చేస్తాయి. కాని మనస్సులో ఒక మూల బాధ పడొద్దు, ఇది కేవలం సినిమా. నిజం కాదనే మాట వినిపిస్తూనే ఉంటుంది. తెరపై కథలో ఎవరో హత్యకు గురి అవుతారు. అంత మాత్రాన మనం లేచి ఆ వ్యక్తిని రక్షించడానికి ప్రయత్నిస్తామా? ప్రయత్నించము. కారణం మనం సాక్షిమాత్రంగా ఉంటున్నాము. ఇది కూడా కలతో సమానమే యని ఎట్లు గ్రహించగలము? కాని ఎప్పుడో ఒకప్పుడు ఇది మనకు తెలియక మానదు.

పసిపిల్లలు బొమ్మలంటే ఇష్టపడతారు. బొమ్మల పెళ్లిళ్లు చేస్తూంటారు. పెళ్లి అయిన వెంటనే భోజనాలు వడ్డించినట్లు ఆడతారు. అప్పుడు అది చూస్తూ మనం ఏమంటాము? అబ్బో పెళ్లికూతురు ఎంత అందంగా ఉందో, పెళ్లి కొడుకు ఎంత అందంగాడో అని పిల్లలతో సహా మనం కూడా ప్రవర్తిస్తాము. పిల్లలకు ఆ ఆట నిజము. పెద్దలకు అది నిజము కాదు. ఒక ఆట. మనం కూడా చిన్నతనంలో ఇటువంటి ఆటలే ఆడివుంటాము. ఇపుడు పెద్ద వాళ్లమయి, వివాహాలు జరిగి, సంతానం, సంసారం పెరిగి అనుభవిస్తూ జీవిస్తున్నాము. ఇట్టి పెద్దవారితో మన సమస్యలను గురించి ప్రస్తావిస్తే, వారు చలించరు. కారణం ఒకప్పుడు వారు ఇట్టి పరిస్థితుల్లో ఇరుక్కొన్నవారే. ఆ సమయం ఏమి జరిగాయో, సమస్యలు ఎట్టివో వారికి తెలుసు. కనుక విని నిర్లిప్తతగా చూస్తారు. మనం చిన్నపిల్లలుగాను, ప్రతి విషయాన్ని గోరంతలు కొండంతలుగా చేసి చూడటం, అట్టి విషయాలతో మమేకమై పోవడం పెద్దవాళ్లకు తెలుసు. మనం సమస్యల నుండి విడిపడలేక

సమస్యలను నిష్పక్షపాతంగా చూడలేక పోతున్నాము. ఒక చిన్న ఉదాహరణ చూద్దాము.

నాటకరంగంపై ఒక నటుడు ధుర్యోధనుని పాత్రలో లీనమై నటిస్తున్నాడు. అతని భార్య, పిల్లలకు అతను కేవలం నటిస్తున్నాడని అసలు ధుర్యోధనుడే కాదని వారికి తెలుసును. నాటక రంగంలో తన శక్తి కొలది ఆ పాత్రకు న్యాయం చేకూర్చుచున్నాడు. నాటకం పూర్తి అయ్యాక ధుర్యోధనుడు చనిపోయాడన్న వేదన ఏ మాత్రం లేదు అతనికి. తాను మరణించలేదని తెలుసు. అంటే భగవదనుగ్రహం చేత ప్రతి యొక్కరు తమ ధర్మములను ఒక నటునివలె నిర్వర్తించాలని గ్రహిస్తే చాలా బాగుంటుంది. కనుకనే శ్రీ భగవాన్ ఇట్లంటారు. మన జీవితంలో జరిగే ప్రతి సంఘటనకు ప్రభావితమైనపుడంతా, అందుండి విడివడి, ఇది నా పాత్ర, నా పాత్రను శక్తివంతంగా పోషించాలి. పాటించవలసిన ధర్మాన్ని ధర్మబద్ధంగా పోషించాలి అనే వైఖరిని మనం కలిగియుంటే లేదా కలిగి ఉండాలంటే మన గురించి అవగాహన మనకు ఉండాలి. ఒక నటునిగా మన జీవిత పాత్రలను పోషిస్తే ఇట్టి వైఖరి సహజంగా కల్గుతుంది. లేకపోతే ఆ పాత్రలో లీనమై, మమేకమై బాధలకు గురి అవుతాము.

శంకరులు, రమణులు ఇద్దరూ జాగ్రదావస్థకు, స్వప్నావస్థకు భేదము లేదని చెప్పారు. కారణం స్వప్నంలో సంఘటనలు కొద్ది సమయమే వుంటాయి. మెలకువలో ఎక్కువ సమయం వుంటాయి. కనుక జీవితమనే స్వప్నం నుండి మేల్కొంటే ఇవన్నీ అర్థమవుతాయి. స్వప్నంలో మనం ఎటువంటి ప్రశ్నలు అడగము. మెలకువలో ఉన్నప్పుడే ప్రశ్నిస్తాము. జీవితంలో జరిగే ప్రతి సంఘటనతో మమేకమైతే, అందుండి మేల్కొంటేనే అది అసత్యమని గ్రహించ

గలుగుతాము. మనలను మనం అర్థం చేసుకొన్నప్పుడే మేల్కొనడం జరుగుతుంది. అది కూడా శరణొందడం ద్వారా లేదా ఆత్మ విచారణ ద్వారానే జరుగుతుంది.

సొక్రటీస్ అనే తత్త్వవేత్త యొక్క సిద్ధాంతం ఏమిటంటే: ఈ ప్రపంచంలో జరుగకూడనిది అంటూ ఏదీ లేదు. కనుక ఏదైనా జరిగితే ఆశ్చర్యపడనవసరం లేదు. ఏమి సంభవించినా దానిని మనస్ఫూర్తిగా అంగీకరించి స్వీకరించాలి, ఒప్పుకోవాలి. ఉదాహరణకు ఎవరో ఒకరిని వైద్యశాలలో చేర్పించారు. రెండు రోజుల్లో ఇంటికి తిరిగి రావచ్చును. లేదా అక్కడే మరణించ వచ్చును.లేదా కాన్సర్ వ్యాధి అని నిర్ధారణ చేయవచ్చు. ఇట్టివి జరుగుతాయి. జరుగవు అని పరిమితమైన బుద్ధితో నిరాకరిస్తాము. కాని ఇట్టివి ప్రపంచంలో ఎక్కడయినా, ఎవరికైనా సంభవించవచ్చు. మన కలలో కూడా ఇటువంటివి చూడవచ్చును. కాని మెలకువ రాగానే జరుగవు అని కొట్టిపారేస్తాము. శంకరులు అంటారు, మనం అందరమూ కలలు కంటాము. కారణం అహంకారము, మనస్సుతో మమేకం అవుతాము కాబట్టి మన అభిప్రాయాలు, లోకంలో జరిగేవి పరస్పర విరుద్ధంగా ఉంటాయి. కనుక గ్రీకు దేశపు తత్త్వవేత్త సొక్రటీస్ ఇచ్చే సలహా ఇదే: ఏది జరిగినా ఆశ్చర్యపడక, అన్నిటినీ స్వీకరించే మనస్తత్వాన్ని అలవాటు చేసుకో మంటారు ఆయన. ఇలాగ జరగాలి అలాగ జరిగి వుండవలసిందని చెప్పే హక్కు ఎవ్వరికీ లేదు. నేను ఇది చేసాను కాబట్టి ఇది రావాలి. నాకు తొంభై శాతం మార్కులు వచ్చాయి కాబట్టి ఇది రావాలి. ముప్పై శాతం వచ్చినవారికి వచ్చిందే అనే అభిప్రాయానికి తావు యివ్వవద్దు. ఇలా జరిగినపుడు వ్యవస్థ మీదే ఆగ్రహం కలుగవచ్చు. వ్యవస్థనే మార్చేస్తాము అనే ధోరణి పనికిరాదు. మన వైఖరి ఎలాగుండాలంటే

ఏదైనా జరిగితే దానిని చక్కగా ఆమోదించి స్వీకరించాలి. ఇతరులకి అలాగ జరిగితే, అది అర్థం చేసుకొని వారికి న్యాయం జరిగేలా ప్రయత్నించాలి. అపుడే మార్పు సాధ్యం.

జ్ఞాని దృష్ట్యా చూస్తే, అవన్నీ స్వప్నములే అంటారు వారు. కలలో జరిగిన వాటిని త్రోసిపుచ్చేలాగున వాటిని కాదనరు. జ్ఞానులను దర్శించి మన సమస్యలను మొరపెట్టుకొంటాము. వారు ఎంతో కరుణ చూపిస్తారు. అవి అన్నీ స్వప్నములు అని కొట్టి పారెయ్యరు. వారికి తెలుసు చివరకు మనం ఆ సమస్యల నుండి బయట పడతామని. సంఘటనలతో కలసిపోయి తప్పు చేశామనే గ్రహింపు కలిగి పశ్చాత్తాపం చెందుతామని కూడా జ్ఞానులకు తెలుసు. మరొక ముఖ్యమైన విషయ మేమంటే, ఎంతటి క్లిష్టమయిన పరిస్థితి అయినా సరే అది కూడా గడచి పోతుంది (that too shall pass). ఇది కూడా గుర్తించుకోవాలి. హాయిగా జీవించడానికి ఇవన్ని చిన్న చిన్న చిట్కాలు.

ఒకసారి వెనుతిరిగి గతంలోనికి చూస్తే, ఎన్నో క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కొని వుంటాము. వాటిని దాటగలమా? దాటలేకపోతానేమోనన్న దిగులు ఉండి ఉంటుంది. ఇక ఆశ ఏ మాత్రం మిగిలి వుండని స్థితి అది. కనుక ప్రస్తుతం జరిగేవన్నీ ఒక కలగా భావించి, చేయవలసినది చేయాలి. చివరకు ఇది కూడా గడచి పోతుంది. సొక్రటీస్ అంటారు. నీకు ఎన్నో జరిగి వుంటాయి. ఆ సంఘటనల బరువు క్రింద పడి నలిగి పోయి వుంటావు. కాని అవి కూడా దాటిపోయే ఉంటావు. నీవు ఇపుడు ఆనందంగా జీవించి వున్నావు అని. ప్రతి విషయాన్ని కలగా భావించు, అప్పుడే అందుండి మేల్కొంటావు అన్నారు శంకరులు. మనస్సుతో తాదాత్మ్యం చెందకు అని కూడా బోధించారు వారు.

నీలో ఒక మహత్తర శక్తి వుంది. అదే మనస్సును గమనిస్తోంది.

మరొక విషయమేమంటే కూర్చొని లేనిపోనివి ఊహించుకొని ఈ మాంసపు నేత్రాలతోగానీ, మరొక నేత్రాలతో చూస్తుంటాయి. కలలో కూడా మరో నేత్రాలతో చూస్తాము. చూసేది భౌతిక నేత్రాలు కావు. వినేది భౌతిక చెవులు కావు. ఉపయోగించుకొనేవి భౌతిక నేత్రాలు, భౌతిక కర్ణములు (చెవులు). ఈ భౌతిక నేత్రాలే చూసేది అయితే మరణానంతరం నేత్రాలు చూడాలి. కనుక మనలో ఉన్న శక్తి అన్నిటినీ చూడటానికి దోహదపడుతున్నది. కన్ను వెనుక ఉన్న కన్ను, చెవులు వెనుక చెవులు, అదే భగవంతునిది. మనిషి అదృశ్యంగా అంతరంగంలో వున్న వానిని చూడగలడు. తెలుసుకొనగలడు. ఒకసారి ఈ కన్ను తెరచు కొంటే చూచేవాడు, చూడబడే వస్తువు, చూచుట వంటివి ఉండవు. అంతటా ఆయనే. ఆయనే అంతర్యామి. కనుక ఈ (పూర్వాపర) సంబంధంలో చూస్తే అన్నిటినీ అనిత్యములుగా చూడగలుగుతాము. ఇది గుర్తించుకోవాలి. తద్వారా సమస్యలకు అతీతంగా ఉండగలుగు తాము. సరి అయిన దృష్టికోణం అలవడుతుంది. దీనిని గ్రహించడానికి మనం జ్ఞానులము అవనక్కర లేదు. నిత్య జీవితంలో ప్రతిదీ గడచి పోతుందని గ్రహించాలి.

అంతా ఆ భగవంతుని సంకల్పమేయని, ప్రసాదమని వచ్చిన దానిని స్వీకరించినట్లయితే జీవితం ఆనందమయంగా ఉంటుంది. నిత్య సంఘటనలతో తాదాత్మ్యం చెందితే దుఃఖమే మిగులుతుంది. మరోసారి సంతోషం కల్గుతుంది. ఈ సుఖ దుఃఖాలు పరంపరలతో మనస్సు బలహీనమై పోతుంది. దీనిని నివారించడానికే శ్రీకృష్ణ భగవానుడు ఇట్లన్నారు.

శీతోష్ణ సుఖదుఃఖేషు సమస్సంగ వివర్జితః అని బోధించారు.

దారి చూపమని భగవంతుని ప్రార్థిస్తే

'మానావమానయో' అని సమదృష్టిని ప్రసాదిస్తాడు (భ.గీ. 12-18). దీనినాచరిస్తే ప్రశాంతముగా ఉండగలుగుతాము. ఎట్టి పరిస్థితుల్లోను మనస్సు తారుమారుకాక, చెదరకుండా ఉంటుంది. పొగడినా నిందించినా స్థిరముగా ఉంటాము. శీతోష్ణములకు బాధపడము. ఇది ముఖ్యం. అట్టివాడే సంతోషంగా ఉండగలడు. ఇతరులకు సంతోషాన్ని పంచగలడు. ఇతరులు మనకు ఆనందాన్నివ్వలేరు. యోగులు, ఋషులు చెప్పింది ఒకటే, మనకు సంతోషం కావాలంటే మనకున్నది ఇతరులకు ఇస్తే సంతోషం కల్గుతుంది. సాధువులను, యోగులను సందర్శిస్తే, వారు మన యొద్ద నుండి ఏదీ ఆశించరు. బదులుగా తమకున్నది ఇస్తారు. వారికి మన బాధలను ఏకరవుపెట్టుకొంటే ప్రశాంత చిత్తులై విని మౌనంగా ఉంటారు. ఆ మౌనం నుండే ఎంతో ప్రశాంతత లభిస్తుంది. ధనం అంత ప్రశాంతతను ఇవ్వలేదు. కారణం యోగులు, సాధువులు సచ్చిదానంద స్వరూపులు. కనుక మనము తెలిసికోవలసినది ఒకటే. మన స్వప్నావస్థకి, జాగ్రదావస్థకి ఎటువంటి భేదము లేదు. ఈ అభేదస్థితి అహంకార రహిత స్థితిలో లభిస్తుంది. రెండవది, ప్రతి సంఘటన భగవంతుని నిర్ణయమే యని స్వీకరించ వలెను. ఎట్టి సమస్య అయినా అది కూడా గడచి పోతుంది. ఇక మూడవది మనం ఇతరులకు ఏ స్వల్ప సహాయం చేసినా చాలు మనకు సంతోషం కల్గుతుంది.

త్యాగేనైకే అమృతత్వ మానసుః

ఇట్టివారు అమరత్వాన్ని పొందుతారు. ఎట్లాగ? సర్వమునూ త్యాగం చేస్తే. అత్యంత గొప్ప త్యాగం ఏమిటంటే తన వ్యక్తిత్వాన్ని త్యాగం చేయటమే.

అరుణాచల శివ!

రచయిత హైదరాబాదు రమణకేంద్రంలో భక్తులు

# గురుశిష్యుల లక్షణాలు

ఆంగ్ల మూలం: మాడుగుల ఇందుశేఖర శాస్త్రి

(గత సంచిక తరువాయి) తెలుగు అనువాదం: పింగళి సూర్యసుందరం

కాశీనగరానికి మొదటిసారిగా ఆచార్యులు వెళ్ళినప్పటినుండి వారి మేధాసంపత్తికీ, వాగ్వివాదపాటవానికీ ప్రజలు చకితులవుతూనే ఉన్నారు. నేను వారిని కాశీలో ప్రథమంగా కలిసికొన్నప్పుడు వారి వయస్సు పన్నెండు సంవత్సరాలే. అప్పటికే, అటువంటి దేశికుడు లేడన్న ప్రఖ్యాతి పొందారాయన. విచ్చినపూవు తేనేటీగలను ఆకర్షించినట్లు వారిలో ఏదో సమ్మోహనశక్తి ఉండేది. దానికీ, మహోన్నతమైన వారి వేదాంతం కూడా తోడయింది. మానవుని - ప్రతి మానవుడినీ భగవంతునితో సరిసమానం చేశాడాయన. ఇది ఎవరో ఇచ్చిన వరం కాదు. గ్రహింపు ఉండాలేగాని, మానవుడెప్పుడూ భగవత్స మానుడే, అంతేకాదు ఎప్పటికైనా సరే ప్రతిమానవుడూ తన నిజతత్త్వాన్ని తెలిసికోవటం, ఆత్మ సాక్షాత్కారాన్ని పొందటం, తథ్యం. కాని, చిత్త శుద్ధితో, సరియైన మార్గాన్ని అనుసరిస్తే ఒక జన్మలోనే దీనిని సాధించ వచ్చు. మానవాళి పట్ల ఆయన అభిమానమూ, ఇందులో ఆయన చూపిన సాహసమూ అందరినీ ఆకర్షించాయి. అంతకు పూర్వం, ప్రవక్తలు, సాధువులు, ద్రష్టలూ మోక్షసాధనకై ప్రజలు అవలంబించ వలసిన వర్తన గురించీ, ఆచరించవలసిన క్రతువుల గురించీ, చేయవలసిన త్యాగాల గురించీ చెప్పేవారు. అంతేకాక, సహజంగా మనిషి పాపి అనీ, భగవంతునికి సంధాత అవసరమనీ, మానవునికి, భగవంతునికీ నడుమ దుర్భేధ్యమైన అంతరమున్నదనీ చెప్పేవారు.

ఈ ఉపదేశాలకు ప్రయోజనమున్నది నిజమే. కాని అవి అథమస్థాయికే పరిమితం. భగవంతునితో తన తాదాత్మ్యం గ్రహించి,

అనుభవించే వరకు మానవుడు విశ్రాంతి చెందడు, చెందకూడదు. తన వాదనాబలంతో ఇది సుసాధ్యమేనని ఆచార్యులు నిరూపించారు. మన పవిత్రగ్రంథాలు మహనీయుల స్వానుభవాలకూ, వారికి గోచరించిన సత్యాలకూ నిలయాలు. వాటినే ఆచార్యుల వారు విశ్లేషించారు. ఇతరులకు ఇట్టి విశ్లేషణ చేయటం చేతకాలేదో, లేక వారు చేయటానికి వెనుకాడారో, కాశీపురవాసులు ఆ బాలకుని సాక్షాత్తూ విశ్వనాధుడే అని కొనియాడటంలో విశేషమేముంది? అటువంటి ఆచార్యుడు 'నభూతో నభవిష్యతి' అన్నారు.

పరాయి వారు వెళ్ళిపోయిన తర్వాతనే తన శిష్యులకు బోధన ప్రారంభించేవారు. అప్పుడు జ్ఞాన ప్రదాత అయిన దేశికుని వలెకాక, ప్రియమిత్రునిగా గోచరించే వారాయన. మా సూచనలను త్రోసిపుచ్చక స్వీకరించేవారు. కాని మన మాటలు అసమర్థనీయాలైతే సమస్యని విపులీకరించేవారు. నిజజీవితంలో తారసిల్లే అనుభవాలను ఉదాహరణలుగా చెప్పి వేదాంత రహస్యాలను సులభ గ్రాహ్యము లుగా, ఆచరణ యోగ్యములుగా చేసేవారు. ఆయన చెప్పే వరకూ ఏ విషయమైనా అంత తర్కబద్ధమైనట్టు మాకు గోచరించేది కాదు.

నాకు మా తరగతి మొదటి సమావేశం బాగా గుర్తుంది. ఆచార్యులు, వారి శిష్యగణమైన మేమూ గంగాతీరాన ఇసుక తిన్నెలపై కూర్చున్నాము. చల్లని గాలి వీస్తోంది. గంగానది రవళులు తప్ప వేరే శబ్దాలే లేక అంతా ప్రశాంతంగా ఉంది. కొంతసేపు మౌనం పాటించాక ఆచార్యులవారు ఈ ఉపనిషద్వాక్యాన్ని ఉచ్చరించి, తన తరువాత మమ్మల్ని కూడా పలుకమన్నారు.

''సహనా వవతు
సహనౌ భునక్తు

సహవీర్యం కరవావహై
తేజస్వి నావధీతమస్తు
మా విద్విషావహై"

"పరమేశ్వరుడు మమ్ములను కాపాడుగాక! మేమందరమూ కలిసి విద్యను సుఖముగా స్వీకరింతుముగాక. ఈ విద్యాభ్యాసానికి మాకు శక్తి ఉండుగాక. అమరులైన ఋషులు మాపట్ల దయాళులగుదురు గాక మాలో భేదభావము లేకుండు గాక!"

ప్రతి సమావేశ ప్రారంభమందూ ఈ శ్లోకాన్ని పఠించేవారం. పఠనం ప్రారంభింపక పూర్వం ఆచార్యులవారు ఇట్లా అడిగారు. "మిత్రులారా ఎవరికైనా బోధన చేయబూనే గురువుకి ఉండవలసిన లక్షణాలేమిటో తెలుసా?"

ఆయనవలె ఉండాలని తప్ప వేరేమీ మాకు తెలియదన్నాము. "నా ప్రశ్నకు సమాధానమది కాదు. ఏ సమస్యకైనా పూర్వాపరాలను చర్చించగల సమర్థుడై ఉండాలి గురువు. శిష్యుల ప్రశ్నలను అర్థం చేసుకోగలగాలి, జ్ఞాపకముంచుకో గలగాలి. అతనికి ఆత్మ నిగ్రహం, కరుణ, శాంతం, శిష్యులకు సహాయపడవలెనన్న కోరికా ఉండాలి. పవిత్ర గ్రంథాలన్నిటినీ క్షుణ్ణంగా అధ్యయనం చేసి ఉండాలి. తాను చూచినదైనా, చూడనిదైనా, ఏ పదార్థంపట్లనైనా మమకారం ఉండ కూడదు. బ్రహ్మజ్ఞానం కలిగి దానితో తాదాత్మ్యం చెందినవాడై ఉండాలి. దర్పము, కాపట్యము, అసూయ, అసత్యమాడటం, అహంకారం వంటి సామాన్య లోపాలు లేకుండా ఉండాలి. శిష్యులకు బోధన చేయటమొక్కటే లక్ష్యంగా కలిగి ఉండాలి. అవే ఉత్తమ గురువు లక్షణాలు"

ఆసక్తి కొద్దీ నేనడిగాను "ఆచార్యా! మీరు వివరించిన లక్షణాలు

కల గురువు మాకు లభ్యం కావటం మా అదృష్టం. శిష్యునికి కూడా కొన్ని అర్హతలు కావాలా?"

ఆచార్యులిట్లా అన్నారు "తప్పకుండాను, నీవీ ప్రశ్న అడిగినందుకు సంతోషిస్తున్నాను. అసలు శిష్యునికి ఉండవలసిన మొదటి లక్షణం జ్ఞానాన్ని సంపాదించాలన్న తపన. ప్రాపంచిక విషయాలపై ఆసక్తి లేక, ఆస్తిపాస్తులను సన్న్యసించినవారై ఉండాలి. మనోనిగ్రహమూ, సకల జీవరాశులపై కరుణా ఉండాలి. గురువుగారిని ఉచితరీతిని సమీపించాలి. పవిత్రగ్రంథాలను అర్థం చేసుకోగలగాలి, వాటిని జ్ఞాపకముంచుకోగలగాలి". ఇంకా ఆచార్యులిట్లా కొనసాగించారు "మీకూ, నాకు మనమే విధంగా ఉండాలో తెలిసింది కాబట్టి ఇంక అధ్యయనానికి ఉపక్రమిద్దాం. దేనినైనా అధ్యయనం చేయటమంటే, అసలు విషయమంటూ ఒకటి ఉండాలి కదా. మనకి విషయం - ఆత్మజ్ఞానం. ఈ ఆత్మజ్ఞానం కలిగితే అన్నీ తెలిసినట్టే".

ఆ తరువాత 'ఆత్మ' అన్న భావం గురించి క్రమబద్ధంగా, నెమ్మదిగా విశదీకరించారు. "ఆత్మజ్ఞానాన్ని మించిన సాధన ఏదీ లేదు. ఏ ఇతర పరిజ్ఞానమైనా నిజమైన జ్ఞానం కానేరదు. అది అవిద్యే. కర్మఫలాలు తాత్కాలికాలు. ఆత్మజ్ఞానం చిదానంద హేతువు. ఆ ఆత్మయే అస్తిత్వం అదే చిత్ అదే సత్యం కూడా. అదే పరమము. మనకి కనబడే రూపాలన్నీ ఆత్మేతరములైన మనస్సూ, ఇంద్రియాలు, బుద్ధీ, కల్పించినవే. అందువల్లనే ఇవన్నీ మిథ్య! ఆత్మ వాటి ద్వారా ప్రకటితమైనంత వరకే అవి ప్రకాశిస్తాయి. వీటికి అస్తిత్వం లేదని చెప్పటానికి మరొక దృష్టాంతం కూడా ఉంది. చేతనత్వమున్నా, అవి కలలులేని గాఢ నిద్రలో ఉండవు. ఆత్మ ఒక్కటే అన్నిటినీ గ్రహించేదీ, చూచేదీ అన్నిటికీ సాక్షీభూతమైనదీను. దానిని గ్రహించటానికి వేరే సాధనమేమీ అవసరం లేదు - ఒక దీపాన్ని చూడటానికి మరొక దీపమవసరం

లేదు కదా? మెలకువగా ఉన్నప్పుడు స్థూలరూపంలోనూ కలలలో సూక్ష్మరూపంలోనూ పడే ఇంద్రియాల ముద్రలకు దూరంగా ఉండటం వల్ల ఆత్మ యొక్క స్వరూపం గురించి సూచనప్రాయంగా తెలుస్తుంది. నిరంతరం ఇంద్రియ నిగ్రహాన్ని, ఇతర సంయమనాన్ని అలవర్చు కోవటంతో, ఆత్మ సాన్నిహిత్యం లభిస్తుంది. అటువంటి వ్యక్తే - విముక్తుడు- అతనికి పునర్జన్మ అంటూ ఉండదు. అతడు పాపపుణ్యా లకు అతీతుడు - అసలు భయానికి కారణం, ఆత్మకి భిన్నంగా మరొకటి ఉన్నదన్న తలంపే. ఒకే ఒక ఆత్మ ఉన్నదనీ, అది నీవేననీ గ్రహించిన తరువాత భయానికి తావెక్కడ? ఆత్మ ఇతరులను స్వీకరించటం గాని, తిరస్కరించటంగాని అంటూ జరగదు''.

బ్రహ్మము విశ్వవ్యాప్త మనటానికి ఆయన ఒక దృష్టాంతాన్ని చెప్పారు ''బ్రహ్మమునకూ విశ్వానికీ కల సంబంధం, ఒక కలపముక్కకీ దానితో చేయబడిన ఏనుగు ప్రతిమకీ ఉన్నటువంటిదే. ఆ ప్రతిమలోని కలపనే చూస్తే ఏనుగు మాయమౌతుంది. అట్లాగే బ్రహ్మమే విశ్వం. అప్పుడు విశ్వం బ్రహ్మంలో లీనమై పోతుంది.

''ఆత్మ సాక్షాత్కారాన్ని పొందిన వ్యక్తికి మనస్సంటూ ఏమీ ఉండదు. పదార్థం ఏమైనా దాని రంగునే ప్రతిబింబించే నిర్మలమైన స్ఫటికం వంటిది అతని మనస్సు. అతడు మసి అయిపోయిన తాడుకి గల బాహ్య ఆకారం వంటివాడు - లోపల ఏమీ ఉండదు. అతడు స్వచ్ఛం దంగా దేహాన్ని విడువగలడు. ఈ దేహాన్ని ధరించి ఉన్నంత కాలమూ సామాజిక కట్టుబాట్లకు లొంగే ఉంటాడు, తాను ఉండే సమాజానికి ఆమోదయోగ్యం కాని పనులు చేయడు. కేవలం పరోపకారానికే జీవిస్తాడు. అతడు ఏమైనా చేసినా చేయక పోయినా అతని ఉదార బుద్ధి అంతటినీ ప్రభావితం చేస్తుంది. ఏదో ఒకటి చేయాలన్న నిర్బంధం అతనికి ఉండదు''.

కొద్ది నిముషాలలో, కొద్ది వాక్యాలలో వేదాల సారాంశాన్ని మా ముందు నిలిపారు ఆచార్యులవారు. ‘‘మనమధ్యయనం చేయబోయే గ్రంథాలలో, బాష్యాలలో కూడా ఈ విషయాన్నే పదేపదే చర్చిస్తాం. అంతా ఒక్కసారే గ్రహించగలమని అనుకోకండి, జ్ఞానోదయమవటానికి కొంతకాలం పడుతుంది. ఆ జ్ఞానానికి కనుగుణంగా వర్తించటానికి, చేసే ప్రతిపనిలో అది ప్రతిబింబించటానికి, ఇంకా ఎక్కువ కాలం పడుతుంది. ప్రస్తుతానికి, నేను చెప్పిన విషయాన్నే మననం చేసుకుందాం. తరువాతి సమావేశాలలో మీరు వేయదల్చుకొన్న ప్రశ్నలు చేయవచ్చు మీకున్న సందేహాలు వెలిబుచ్చవచ్చు. ప్రశ్నించటం మాత్రం ఆపకండి. ఆత్మని అనుభవపూర్వకంగా తెలిసికోండి. ఈనాటినుండే, ఈ క్షణం నుండే ఆ పని ప్రారంభించండి’’.

సాయంకాలపు అనుష్ఠానానికి సమయమైంది. లేచివెళ్లే ముందు ఈ ప్రార్థనని చెప్పుకొన్నాం. ఇదే మాకు నిత్యకృత్యమయింది.

‘‘స్వస్తి ప్రజాభ్యాః పరిపాలయన్తాం
న్యాయేనమార్గేణ మహీం మహేశా ।
గోబ్రాహ్మణేభ్యః శుభమస్తు నిత్యం
లోకాః సమస్తా సుఖినో భవన్తు
కాలే వర్షతు పర్జన్యః పృధివీ సస్యశాలినీ
దేశోయం క్షోభ రహితో బ్రాహ్మణాఃసన్తు నిర్భయా
అపుత్రాపుత్రిణస్సన్తు పుత్రిణస్సన్తు పౌత్రిణః
అదనాస్సధనా స్సన్తు జీవన్తు శరదాంశతమ్’’
ఓం శాంతిః శాంతిః శాంతిః *(సశేషం)*

– రచయిత: హైదరాబాదు రమణకేంద్రంలో భక్తులు

# ఆత్మసాక్షాత్కార సూత్రాలు

ఆంగ్లమూలసంకలనం: నండూరి శ్రీ రామ మోహన్
(గత సంచిక తరువాయి) తెలుగు అనువాదం: పింగళి సూర్యసుందరం

## 4.13 ఆత్మనిష్ఠలో కర్మనిష్ఠకూడా వుంది (స.313)

భ: నేను పనిపై దృష్టి ఉంచకపోతే, ఆ పని దెబ్బ తినవచ్చును.

మ: నీవు నీ దేహముతో తాదాత్మ్యము చెంది ఉన్నావు కనుక, ''నేను పని చేస్తున్నాను'' అని నీవు భావిస్తున్నావు. కాని దేహము, దాని క్రియాకలాపములు, చేసే పనితో సహా - అన్నీ ఆత్మ కంటె వేరుగా లేవు. నీవు పని మీద దృష్టి పెడితే నేమి, పెట్టకపోతే నేమి? దానివల్ల ఏమి అయింది? ఉదాహరణకు, నీవు ఒకచోటి నుండి ఇంకొక చోటికి నడుస్తున్నావు. నీవు వేసే ప్రతి అడుగుపైన నీవు నీ దృష్టిని నిలుపు తున్నావా? కాసేపు అయిన తరువాత, ఎలాగూ, నీవు పోవలసిన చోటికి నీవు చేరుకొని వుంటావు. అంటే నీవు చేసే పని, అనగా నీ నడక - నీ దృష్టి దానిపై నిలిపి ఉండకపోయినా, ఎలా కొనసాగిపోతున్నదో గమనించి చూడు. ఇతరములయిన పనుల విషయమూ అంతే.

భ: అప్పుడు అది నిద్రలో నడుస్తున్నట్లు ఉంటుంది.

మ: సరిగా అంతే. పసిబిడ్డ నిద్రిస్తూ ఉంటుంది. అది నిద్రిస్తుండ గానే, తల్లి అన్నం తినిపిస్తుంది. బిడ్డ అన్నం తింటుంది. మెలకువతో ఉన్నప్పుడు ఎలా తింటుందో అలా బాగానే తింటుంది. కాని మర్నాడు ఉదయం లేవగానే బిడ్డ తల్లితో, ''అమ్మా! నిన్న రాత్రి నేను అన్నం తినలేదు'' అని చెబుతుంది. తల్లీ, మిగిలిన వాళ్లూ బిడ్డ అన్నం తిన్నట్లు చూశారు. కాని ఆ బిడ్డ తాను అన్నం తినలేదనే చెబుతుంది. ఆ బిడ్డకు తెలియకుండానే అన్నం తినటం జరిగింది. నిద్రలో నడక నిజంగానే

చక్కని ఉపమానము. ఈ విధముగా పనిచేయటాన్ని అది చక్కగా వివరిస్తుంది.

మరొక దృష్టాంతమును చూడు. ఒక ప్రయాణీకుడు బండిలో నిద్ర బోయినాడు. ప్రయాణ సమయంలో ఎద్దులు నడుస్తుంటాయి, లేక ఎక్కడైనా నిలిచి ఉంటాయి, లేదా బండి నుండి విప్పబడతాయి. ప్రయాణీకునికి ఈ సంఘటనలో ఏ ఒక్కటి తెలియదు. కాని అతడు మేల్కొన్న తరువాత చూస్తే, తన ప్రయాణం పూర్తి అయిందని తెలుస్తుంది. అదే రీతిగా మనిషి యొక్క ఆత్మ విషయం కూడా ఉంటుంది. అతడు దేహంలో నిద్రించాడు. అతని జాగ్రదవస్థ ఎద్దుల నడక. అతని సమాధి ఎద్దులు నిలిచి ఉండటం. (ఎందుకంటే సమాధి = జాగ్రత్ సుషుప్తి). అంటే అతనికి ఎరుక ఉన్నది కాని పనుల పట్ల అతడు అనాసక్తితో ఉంటాడు. ఎద్దులు బండికి కట్టబడే ఉంటాయి. కాని కదలకుండా నిల్చి ఉంటాయి. అతని సుషుప్త్యవస్థ ఎద్దులను బండి నుండి విప్పటం. ఎందుకంటే, కాడి నుండి ఎద్దులను విప్పినట్లు గానే క్రియాకలాపములన్నీ నిద్ర సమయంలో ఆగిపోతాయి.

ఇది కాక మరొక దృష్టాంతం ఉన్నది. సినిమాలో తెరమీద చిత్రములు ప్రదర్శింప బడతాయి. తెరమీద ఆడుతున్న చిత్రములు తెరను ఏ మాత్రమూ బాధించవు, అవి తెరలో ఏ మార్పును తీసికొని రావు. సినిమా చూచే ప్రేక్షకుడు చిత్రములను చూస్తాడు, తెరను ఉపేక్షిస్తాడు. అయితే చిత్రములు తెరను విడిచి ఉండజాలవు. అయినా గాని, తెరయొక్క ఉనికి ఉపేక్షింపబడుతుంది. అదే విధంగా, ఆత్మ ఒక తెర. దాని మీద చిత్రములు, అనగా అనేక క్రియాకలాపములు సాగిపోతుంటాయి. మనిషికి ఈ క్రియాకలాపములు తెలుస్తాయి, ఆత్మ తెలియదు, దానిని అతడు ఉపేక్షిస్తాడు.

అయినప్పటికీ అతడు ఆత్మకంటె వేరుగా లేనేలేడు. తెలిసినా, తెలియక పోయినా, పనులన్నీ జరిగిపోతూనే ఉంటాయి.

భ: సినిమాలో ఆపరేటర్ ఉంటాడు.

మ: సినిమా ప్రదర్శన యావత్తూ జడపదార్థాలతో చేయబడింది. తెర, తెరపై ఆడే చిత్రములు, దీపము ఇత్యాదులన్నీ జడవస్తువులు. వానిని నడిపించేందుకు, చేతనుడైన ఒక కర్త, ఒక ఆపరేటర్ ఉండాలి. ఆత్మ విషయంలో అలా కాదు. అదే స్వయముగా చైతన్యము, అందు వలన స్వయంపూర్ణము. దానికి వేరుగా చాలకుడు ఎవడూ అక్కరలేదు.

భ: పై జవాబులో తనకాభావము ఉన్నట్లు చెప్పబడినదనీ, అయితే తాను దేహమను చాలకునిగా భ్రమించుట లేదనీ అతడు చెప్పాడు.

మ: దేహవ్యాపారములు మనస్సులో ఉన్నాయి. వానికి ఒక ఆపరేటర్ అవసరము కదా! దేహము ఉన్నది. అది జడ పదార్థము. దానిని నడిపించేందుకు చేతనుడైన ఒక కర్త, ఒక చాలకుడు ఉండాలి. జనులు తాము జీవులమని భావిస్తున్నారు. కనుక జీవులను నడిపించేందుకు హృదయంలో చాలకునిగా భగవంతుడు ఉన్నాడని కృష్ణుడు చెప్పాడు. నిజానికి జీవుడూ లేడు, చాలకుడూ లేడు. ఆత్మలోనే అన్నీ ఉన్నాయి. తెర, చిత్రములు, ప్రేక్షకుడు, నటుడు, చాలకుడు, దీపము, ఇతరములన్నీ ఆత్మయే. ఆత్మను దేహముగా భ్రమించటం, నిన్ను నీవు ఒక నటునిగా ఊహించుకోవటం - సినిమాలో ప్రేక్షకుణ్ణి నటునిగా నిరూపించటం వలె ఉంటుంది. తెర లేఉండా తాను ఒక దృశ్యములో నటించవచ్చునా అని అడిగే నటుణ్ణి ఊహించుకో. ఆత్మ కంటే వేరుగా తాను పని చేస్తున్నట్లు భావించే మనిషి సంగతి కూడా అలాగే ఉంటుంది.

భ: సినిమాలో నటించవలసిందిగా ప్రేక్షకుని కోరినట్లు ఇది ఉన్నది. నిద్రలో నడక కోరదగినది అన్నట్లు తోస్తున్నది.

